
సంపుటి : 77 సంచిక: 01 పుటలు : 262

# జాగృతి

కలి 5126 - శ్రీ క్రోధి ఆశ్వయుజ బహుళ ఏకాదశి

28 అక్టోబర్-03 నవంబర్ 2024

వెల : ₹ 125/-



## దేశమే దేవాలయం

దీపావళి ప్రత్యేక సంచిక

*With Best Compliments from :*



# PRATHIMA INFRASTRUCTURE LIMITED

## Infrastructure Planners and Developers

**Regd. Office :**

**"Prathima" Jubilee Hills, Plot No.213, Road No.1,**

**Filmnagar, Hyderabad - 500 096**

www.jagritiweekly.com

కలి 5126 - శ్రీ క్రోధి ఆశ్వీయుజ బహుళ ఏకాదశి

28 అక్టోబర్ - 03 నవంబర్ 2024

దీపావళి ప్రత్యేక సంచిక


# జాగృతి

సంపుటి : 77 సంచిక : 01 పుటలు : 262

వెల : ₹125/-




Baby Doctor
baby Soap
Cool
HE-MAN
Rose
NEW
Cool
NEW
Royal
HE-MAN
Ayurveda for Skin Care
Enriched with Ashwagandha & Neem Extracts
Royal
Rose
Delicate Rose Perfume
Royal
Festive Collection
Quality & Price Everlasting
TGV
TGV SRAAC LTD KURNOOL.


KAPSTON
SERVICES LIMITED
GENERAL STAFFING
SECURITY
NAPS
HOUSE KEEPING
Yes
We do
PERMANENT HIRING
ENGINEERING
HTD
IT STAFFING
Facilitating
Talent
to Empower
Business
KAPSTON SERVICES LIMITED
(Formerly known as Kapston Facilities Management Limited)
Website: www.kapstonservices.com
REGISTERED OFFICE: # 287, MIG – 2, IX Phase, KPHB, Hyderabad, Telangana - 500 072
CORPORATE OFFICE: Plot # 75, Kavuri Hills, Madhapur, Hyderabad, Telangana - 500034
Control Room: +91 96 4050 4050 (24X7) Email: info@kapstonservices.com

# SRI VIJNANA VIHARA

(REGD.NO.247/1983)

SATYANARAYANAPURAM, VIJAYAWADA-520011.

(AFFILIATED TO VIDYA BHARATI - ANDHRA PRADESH)

Website : https://srivijnanaviharavja.com/

## దీపావళి శుభాకాంక్షలు

SRI VIJNANA VIHARA SCHOOL
SATYANARAYANAPURAM, VIJAYAWADA. Phone: 0866-2533634, 6305915328

SRI VIJNANA VIHARA SCHOOL (Affiliated to CBSE)
ENIKEPADU, Vijayawada. Phone:0866-2842298,7330733642

SRI VIJNANA VIHARA SCHOOL
BHAVANIPURAM, Vijayawada. Phone:9391454525

SRI JAYARAMA VIJNANA VIHARA SCHOOL
UNGUTURU, Krishna District. Phone: 08676-284344, 9281447291

SRI AUROBINDO INTEGRAL VIJNANA VIHARA SCHOOL
ADDADA, Krishna District. Phone: 9281447294

SRI VIJNANA VIHARA SCHOOL
AVANIGADDA, Krishna District. Phone:08671-273457, 9281447293

SRI GUTTA SRI RAMARAO & SMT.LAKSHMI NARASAMMA MEMORIAL
VIJNANA VIHARA SCHOOL,
ELURU, Eluru District. Phone: 9281447292

NIVEDITA GURUKULAM, UNGUTURU
UNGUTURU, Krishna District(For Girls only) Phone:08676-284344, 8341153131

## Salient features of our schools

- Value based and Stress free Education
- Conceptual and Activity based Education
- Qualified and Experienced Faculty Promoting culture and tradition
- Along with regular curriculum 5Angled Education
  (Sareerak, Yoga, Music, Sanskrit & Naithika Adhyathmika)
- Student Centric Education
- Opportunity to participate in all India level competitions

# జయ భారత్ హాస్పిటల్

## (సింహపురి వైద్య సేవా సమితి)

( రిజిష్టర్డ్ ట్రస్టు )

16/2884, సోమశేఖరపురం, నెల్లూరు - 524003, ఫోన్ నెం.(0861)2326204,2338838

### ప్రజాసేవలో మాచే నిర్వహించబడుతున్న పథకాలు

**జయభారత్ హాస్పిటల్**

- అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్య సేవలందిస్తున్న మల్టీ స్పెషాలిటీ 200 పడకల ఆసుపత్రి.
- 24 గం॥ OP, ల్యాబ్, క్యాజువాలటీ, ఎక్స్‌రే, మెడికల్ షాపు, అంబులెన్స్ సౌకర్యం కలదు.
- అత్యాధునిక పరికరాలతో 12 పడకల I.C.U. సదుపాయము.
- అన్ని సౌకర్యాలతో 3 ఆపరేషను థియేటర్లు (జనరల్, "C" ARM మరియు కంటి).
- ల్యాప్రోస్కోపిక్ మరియు ఆర్థోస్కోప్‌లతో ఆపరేషన్లు చేయబడును.
- అల్ట్రాసౌండ్ స్కాన్ మరియు ఎండోస్కోప్ & సి.టి స్కాన్ సదుపాయము కలదు.
- యాక్సిడెంట్ ట్రామాకేర్ సెంటర్ సౌకర్యము కలదు.

**18 పడకల డయాలసిస్ విభాగము.**

**గిరిజనుల కొరకు 10 పడకల ఉచితవైద్య విభాగము.**

**గ్రామీణవైద్య సేవా పథకం :** ప్రతిరోజు ఒక్కొక్క గ్రామానికి వెళ్ళి రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు పంపిణీ చేయబడును.

**DBCS ద్వారా ఉచితంగా కంటి శుక్ల ఆపరేషన్స్ చేయబడును.**

**డా.ఎన్.టి.ఆర్. వైద్య సేవా పథకము :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మరియు పింఛనుదారులకు & ఎంబార్స్‌మెంట్ సదుపాయం కలదు.


**డా॥ మల్లెల రామయ్య కాలేజ ఆఫ్ నర్సింగ్ :** బిఎస్‌సి నర్సింగ్ కోర్సు బాలికలకు.

**సంజీవని వైద్య సేవా పథకం :** 1. దాత రూ.10,000/లు ఇస్తే సంవత్సరం వారు కోరిన రోజున వారి పేరుమీద వైద్యసేవలు అందిస్తాం. 2. దాత రూ.1,50,000/లు ఇస్తే శాశ్వతంగా ప్రతి సంవత్సరం వారు కోరిన రోజున వారి పేరుమీద వైద్య సేవలు అందిస్తాం. 3. మీ కుటుంబ, ఆప్తుల సభ్యుల జన్మదిన, వివాహ వార్షికోత్సవాల సందర్భంగా పేదలకు వైద్యసేవ చేసేందుకు ఈ పథకంలో భాగస్వాములు కావాలని కోరుచున్నాము.

**బాలసంస్కార కేంద్రాలు :** నెల్లూరు జిల్లాలోని 55 గిరిజన కాలనీలలో బాల సంస్కార కేంద్రాలు నిర్వహిస్తున్నాము. ప్రతిరోజు సాయంత్రం 2 గం॥ల పాటు ఈ కేంద్రం నిర్వహణ జరుగుతుంది. ఈ కేంద్రాలలో పిల్లలకు చదువుతో పాటు దేశభక్తి, సంస్కారం నేర్పటం జరుగుతుంది.

### నిర్వహణ ట్రస్టు

1. పి.సీతారామిరెడ్డి - అధ్యక్షులు
2. బి.సుబ్బారావు - ఉపాధ్యక్షులు
3. ఎన్.హరికుమార్‌రెడ్డి - ప్రధానకార్యదర్శి
4. జి.వి.కృష్ణారెడ్డి - సభ్యులు
5. పి.వేంకటేశ్వరరెడ్డి - సభ్యులు
6. జి.వి.సుధాకర్‌రావు - సభ్యులు
7. వై.జయరామిరెడ్డి - సభ్యులు
8. డా. సి.వి. సుబ్రహ్మణ్యం - సభ్యులు




# ఈ సంచికలో...


- గుడి.. గుండె (సంపాదకీయం) – 10
- దేవాలయం – హైందవ ధర్మదీపం! – 12
- ఆలయం–భారతీయ ఆత్మ – 14
- భావములోన బాహ్యమునందున..!! – 20
- జై సోమనాథ్! – 26
- అంతా రామమయం – 28
- శక్తిపీఠాల మహా శక్తిపీఠం 'భారత్' – 32
- సర్వం సర్వలోకేశ్వరీశ్వరం – 38
- 'త్రైలోక్య పూజితం–త్రిగుణాత్మ రూపం' – 46
- పంచారామాలు – శివకేశవ ఏకత్వానికి ప్రతీకలు – 50
- గ్రామదేవతలకు మూలాధారం యోగశక్తి – 53
- భూతనాథునికి నీరాజనం పంచభూత క్షేత్రాలు – 58
- అగ్ని మీళే పురోహితం – 78
- శిల్ప విలాపం – 86
- ఇంద్రకీలాద్రిపై కల్పవల్లి కనకదుర్గమ్మ – 90
- ఉలి హొయలు పాషాణాలకు ప్రాణాలు.. – 94
- వరవీణా మృదుపాణి... – 98
- ఆలయాల రీతులు అనుభూతిని ప్రసాదిస్తాయి! – 104
- జగన్నాథస్వామీ! నయన పథగామినీ... – 112
- త్రివిధ ద్వార దర్శినీయుడు 'అనంత' – 115
- గ్రహదోష పరిహార క్షేత్రం మందపల్లి... – 116
- విఘ్నరాజా! నమో నమః – 120
- మందిర ఆర్థికవ్యవస్థ సారం ధర్మమే – 123
- సర్వ సమానత్వం అయ్యప్ప తత్త్వం – 128
- ఆలయ ప్రతిష్ఠ – 138
- ప్రభుత్వ జోక్యం పెద్ద అనర్థం – 141
- విద్య ఆకలి తీర్చాలి, వ్యక్తిని మార్చాలి! – 148
- దక్షసంహార ప్రదేశం పట్టిసం – 162
- యునెస్కోలో మణిహారం 'రామప్ప' – 164
- హిమసానువులలో దర్శనీయ క్షేత్రాలు – 170
- భగవన్నివేదితం 'మహా' ప్రసాదం – 176
- జాగృతి 'ఆత్మ' జాగృతి దీపావళి 'కథ' – 184
- అనంత విధ్వంసం – 187
- జయ జయ నృసింహ సర్వేశా...!! – 192
- అత్యంత పురాతన ఆలయాలు విరూపాక్ష, హంపి – 200
- శ్రీ వైష్ణవ ఆగమము అర్చామూర్తి ప్రాధాన్యము – 226
- 'చిన్ని' కృష్ణా! నిన్ను చేరి కొలుతు... – 230
- రామేశ్వరానికి రాముడి పాదస్పర్శ – 232
- ఆలయం కళ, సామాజిక సేవాకేంద్రం – 234
- మీరు దేవుడిని చూశారా! – 238
- ఆ గోడలన్నీ చరిత్ర పుటలే – 252


**కథలు**


- దీపావళి కథల పోటీ – 2024 ఫలితాలు – 70
- మనిషికి మనిషి (ప్రథమ బహుమతి) – 72
- సనాతన (విశిష్ట బహుమతి) – 132
- వారసత్వ సంపద – 205
- తప్పెవరిది? – 244



Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**


nEDFi
Welcome to the North East
NEDFi PAVES THE WAY FOR ENTREPRENEURSHIP GROWTH IN NORTHEAST INDIA
Providing credit to Industries
Capacity Building and Market Linkages
Advisory and Consultancy Services
Shri P.V.S.L.N. Murty
Chairman & Managing Director
For Investment Opportunities In The North East, Please Contact Us.
North Eastern Development Finance Corporation Limited
www.nedfi.com
0361 2222200

అసతో మా సద్గమయ
తమసో మా జ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతంగమయ
– బృహదారణ్యకోపనిషత్

# జాగృతి

శాలివాహన 1946 - శ్రీ క్రోధి ఆశ్వీయుజ బహుళ ఏకాదశి
28 అక్టోబర్ 2024 సోమవారం



సంపాదకీయం

# గుడి.. గుండె

పంట ఆకలి తీరుస్తుంది. గుడి ఆధ్యాత్మికతను ప్రసాదిస్తుంది. మనిషికొక గుండెను ఇచ్చింది ప్రకృతి. భారతభూమిలో ప్రతి పల్లెలోను ఒక ఆలయాన్ని ప్రతిష్ఠించింది నాగరికత. మన వరకు ఆలయాలంటే అవని మీద నక్షత్రాలు. అవొక వెలుగు. అవొక దిశానిర్దేశకాలు.

కాలపరీక్షకు నిలిచిన చింతనతో కలసి నాగరికత శిఖరాల వైపు సాగిపోయిన సమాజం ఆ చింతనతోనే తరాలపాటు ప్రయాణించడానికి చేసుకున్న ఏర్పాటు హిందూ దేవాలయం. ఆ వ్యవస్థలో కొన్ని సంప్రదాయాలు లుప్తమైపోయాయి. కొన్ని ఆచరణలో ఉన్నా గమనించాలన్న దృష్టి లేదు. మన నేల మీద ఏ పల్లెకైనా ఇద్దరు తల్లులట. ఒక తల్లి చెరువు. మరొక తల్లి కోవెల. ఇహపరాల పట్ల హిందువులు పాటించే సమతౌల్యం ఎలాంటిదో వినిపించేది జేగంట కాదా! ఈ భావన! గుడి ఎప్పుడూ పూజనీయ స్థలమే. తనలోని సత్వరజస్తమో గుణాలలో సత్త్వము (నిశ్చలత)ను నిరంతరం పరిరక్షించుకుంటూ, మనిషి మనీషిగా ఆవిర్భవించాలన్న సమున్నత భావనను సదా నిలిపి ఉంచేందుకు కాలం మీద శిల్పించుకున్న ఆదర్శమే ప్రతి భవ్య మందిరం. ఇంకా– అది విద్యాలయం, సామాజిక కేంద్రం. కళావేదిక. వైద్యాలయం. ఆఖరికి అవసరం వచ్చిన వారికి ధర్మవడ్డీకి డబ్బులు సర్దే బ్యాంక్. ఉరుముల ప్రభావం నుంచి, పిడుగుల దాడి నుంచి అటు ఊరినీ ఇటు గుడినీ రక్షించే ధ్వజస్తంభం ద్వారా గుడి అంటే ఒక వేధశాల. అంతరిక్షాన్నీ (బ్రహ్మాండ) మూలవిరాట్టునీ (పిండ) గోపురాలు, కలశాలు అనుసంధానిస్తాయి. కాబట్టే భారతీయమైన పిండ బ్రహ్మాండ భావనకు కళాత్మక ఆవిష్కృతి ఆలయం. లాటిన్ పదం టెంప్లమ్ నుంచి వచ్చిన టెంపుల్ అన్న పాశ్చాత్య భాషాపదం కల్పించే భావన నుంచి చూస్తే భారతీయ ఆలయ తాత్త్వికతలోని విశ్వరూపాన్ని, సాగర గర్భం వంటి రహస్యాన్నీ దర్శించడం సాధ్యంకాదు. వాళ్ల 'టెంపుల్' అంటే పవిత్రస్థలం. కానీ మన గుడి అంతకు మించి ఎంతో. ఎంతెంతో. ఒక్క మాటలో చెప్పాలంటే సనాతన ధర్మం ఎంతకాలం నిలిచి ఉంటుందో, అంతకాలం ఆలయమూ ఉంటుంది. ఆ ధర్మానికి అద్దం ఆలయమే కదా!

ఆలయం అంటే పరిశుభ్రత. హిందువులకు పరిశుభ్రత నేర్పిన చోటు. పరిశుభ్రత నాగరికతను మలుస్తుంది. అదే ఎదుగుదల. గురుశిష్య సంబంధానికి ఆలయమే ఆలవాలం. శాస్త్రీయతనూ, పటిష్ట సామాజిక దృష్టినీ ఇచ్చిన ప్రతి విలువకూ ఆలయంలోని ప్రతి ప్రతిమ ప్రతీక. వివాహం, కుటుంబం, సంతానం ఎలా ఉండాలో ప్రతిమల ద్వారానే తరం తరువాత తరం నేర్చుకోవడం లేదా! సమాజం ఏకత్రాటి మీదకు వచ్చే కళను నేర్పుతుంది రంగమంటపం. మన కుటుంబ, సామాజిక బంధాన్ని ఆలయంలోని 'పరివార దేవతలు' అనే సముదాయం నుంచి మనం నేర్చుకున్నాం. అసలు జీవ పరిణామాన్ని బోధించే దృశ్యాలు గుడిలో ఎన్ని ఉంటాయో కదా! మన మహాకావ్యాలన్నీ ఈ పుణ్యక్షేత్రాలలోనే పురుడు పోసుకున్నాయి.

విధర్మీయుల మొదటి దాడి ఆలయం మీదే కేంద్రీకృతం కావడానికి మూలం ఇదే కదా! హిందువుల పండుగలలో, పర్వదినాలలో ఆలయాల కూల్చివేత వెనుక ఉద్దేశం అది కాదూ! హిందూ ఆలయాలను ధ్వంసం చేయడం ద్వారా కొన్ని వర్గాలు నాగరికతకు అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేశాయి. ఇప్పటికీ అలాంటి ప్రయత్నం సాగడమే విషాదం. తాము ధ్వంసం చేస్తున్నది అనన్యమైన భౌతికశాస్త్ర, పర్యావరణ పరిరక్షణ సూత్రాలనేననీ, తాళపత్రాల రూపంలోని విశ్వశ్రేయో కావ్యాలనేననీ, అన్నింటికీ మించి కొన్ని తరాల శ్రమ అనీ, వారి మహోన్నత సృజనకు ఆనవాళ్లననీ పశుప్రాయమైన మూకకి ఎలా తెలుస్తుంది? అసలు ఇస్లాం ఇంకా పొలిమేరలలో ఉన్న కాలానికి చాలా ముందే వైభవ స్థితికి చేరుకున్న ఆలయాల మీద హక్కు మాదే అంటూ వక్ఫ్ అస్త్రాన్ని ప్రయోగిస్తున్న దుండగీడుతనం ఇంకానా?

మన ఆలయ భావన తరాల మధ్య కనిపించని వారధి. భావనల వారసత్వమే తరాలను కలుపుతున్నది. తరం తరువాత తరం భుజం మార్చుకుంటూ అదే దేవుడి పల్లకీని మోస్తుంది మన సమాజం. ఆ వారసత్వం నిలబెట్టుకునే ప్రయత్నమే కంచి పీఠం వారు చేస్తున్న జీర్ణోద్ధరణ. కొందరు హిందువులు చేస్తున్న న్యాయ పోరాటమైనా అందుకోసమే. వారు చెబుతున్నదానిని బట్టి దాదాపు నలభయ్ వేల ఆలయాలు విముక్తి కోసం ఎదురు చూస్తున్నాయి. అయోధ్య రామమందిర నిర్మాణం, ప్రతిష్ఠ ఈ సంవత్సరం జరగడం, ఆలయాల మీద ప్రత్యేక సంచికను వెలువరించాలనుకోవడం యాదృచ్ఛికమే అయినా, ఎక్కడో ఆ స్ఫూర్తి ఉందనే అనిపిస్తుంది.

ఈ దీపావళి ప్రత్యేక సంచిక ద్వారా హిమాలయాలంత పెద్దదైన భారతీయ ఆలయాల ఔన్నత్యాన్ని పరిచయం చేసే ప్రయత్నం చేశాం. ఇది కొండను అద్దంలో చూపించే చిన్న ప్రయత్నం. ఆ శిల్పకళ, వాస్తు శైలులు, ఆ వైవిధ్యం చెప్పడానికి ఇవాళ వ్యాఖ్యాతలు ఉన్నారా? అంటే అనుమానమే. అయినా ప్రయత్నం ఎంత చిన్నదైనా జరగాలన్నదే మా చిరు కోరిక. ఈ ప్రయత్నంలో ఎందరి సహకారమో కోరి తీసుకున్నాం. ఎన్నో అద్భుత చిత్రాలను అనుమతి లేకుండా ఉపయోగించుకున్నాం. వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాం.

కథల పోటీని నిరాఘాటంగా సాగించడానికి ముందుకు వచ్చిన స్వర్గీయ భండారు సదాశివరావు కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు చెబుతూ, బహుమతులు గెలుచుకున్న రచయితలకు అభినందనలు తెలియచేస్తున్నాం.

పాఠకులకు, ఏజెంట్లకు, ప్రకటనకర్తలకు దీపావళి శుభాకాంక్షలు

# VIJNANA VIHARA

(Registered Under Societies Registration Act XXI of 1860)
Affiliated to Vidya Bharati, New Delhi

## GUDILOVA

Sontyam (so), Visakhapatnam Dist. - 530059.







**OUR INSTITUTIONS :**

**VIJNANA VIHARA RESIDENTIAL SCHOOL - GUDILOVA**
Courses offered from classes - V to XII
(English Medium, Affiliated to C.B.S.E., New Delhi)

**SRI SARASWATHI VIDYA VIHARA - GUDILOVA**
English Medium High School (Recognised by the Govt. of A.P.)

**BHARATI KALA VIHARA - GUDILOVA**
A School of Classical music & Dance

**SRI ALLURI SEETARAMARAJU VOCATIONAL JR. COLLEGE**
**Seetampeta, Srikakulam Dist.**
Intermediate Level Health & Paramedical Courses are being offered to the Tribal Youth

**Smt. POTLURI VARALAKSHMI HIGH SCHOOL**
**Vathsavalasa, Srikakulam**
English Medium High School for children of fisherman community

**SERVICE ACTIVITIES :**

- Vijnana Vihara Medical & Health Services
  Dr. Hedgewar Hospital is dedicated to the medical care and Health Education in surrounding villages by holding camps and providing ambulance services.
- Conducting 10 - Balasamskara Kendras, 1 - Tailor Training Centre for Women.







**VIJNANA VIHARA**
Sri P.V. Narayana Rao
Chairman

Sri G. Subrahmanyeswara Rao
Secretary

Sri G. Venkatappadu
Treasurer

**RASHTRA SEVA SAMITHI**
Sri P. Ramakrishna Murthy
President

Sri O.Srinivas
Secretary

Sri M.V.V. Sivaprasad
Treasurer

**VIJNANA VIHARA,** GUDILOVA - 530 059
Sontyam (so), Visakhapatnam Dist., Andhra Pradesh
Mobile: 7601009329 | email: vv_rs@yahoo.com | www.vijnanavihara.org

దేవాలయం–హైందవ ధర్మానికి కేంద్ర బిందువు.

***''దేహోదేవాలయ ప్రోక్తస్సనాతనః''*** –అని ఉపనిషద్వాక్యం.

మానవదేహం ఒక దేవాలయం.

మన దేహ నిర్మాణం–దేవాలయ నిర్మాణానికి ప్రాతిపదిక.

***''దేవానామాలయం యస్మాత్ తస్మాత్ దేవాలయం విదుః''***–

దేవతల నిలయమే దేవాలయం.

మన ఆత్మ నివసించే దేహాన్ని అందుకే మనం పరమపవిత్రంగా భావించాలి. పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

ప్రతి గ్రామంలోనూ తప్పకుండా నాలుగు ఆలయాలుండి తీరాలి

లేకపోతే అది గ్రామమే కాదట!

విద్యాలయం– వైద్యాలయం– గ్రంథాలయం – దేవాలయం.

అసలు భారతీయ సంస్కృతిలో ప్రతి వ్యవస్థ ఒక ఆలయమే– అన్న పవిత్ర భావన అంతర్లీనంగా ఉంది. 'శౌచాలయం'– ఇందుకు చక్కని ఉదాహరణ.

భారతీయ సమాజం చాతుర్వర్ణ వ్యవస్థ అనే నాలుగు స్తంభాలపై పటిష్ఠంగా నిలబడింది. ఈ కులాల నడుమనొక సమన్వయం సమత ఒక సమరసత సాధించే ధార్మిక కేంద్రం దేవాలయం. ఈ కులాల నడుమ సమత సాధించే ఉన్నత లక్ష్యంతో సంఘ సంస్కరణోద్దేశంతో చాపకూడు ఏర్పాటు చేసేవారు, దేవాలయాల్లోనే.

సుపుత్రుడు–కావ్యం–చెరువు– నిధి–అగ్రహారం–వనం–దేవాలయం అనే ఏడింటిని మన ధర్మ శాస్త్రాలు 'సప్త సంతానాలుగా' పేర్కొంటున్నాయి.

మన ఆలయాలు ధననిక్షేపాలు.

అనంత పద్మనాభస్వామి దేవాలయం–ఒకప్పటి సోమనాథ దేవాలయం ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

ఆలయాలన్నీ సకల కళా సంగమ క్షేత్రాలు. శిల్పకళకి, సంగీత సాహిత్యాలకి, కుడ్యచిత్రాలకి ఒకప్పుడివే కేంద్రాలు. దేవదాసి వ్యవస్థ నాట్యకళకి ప్రాణం పోసింది.

గుడి శృంగారాది నవరసాలకి నాణ్యమైన కూడలి. మన ఆలయాల్లోనే భారతీయ నిర్మాణశాస్త్ర మహాద్భుత కౌశలం బహిర్గతమవుతుంది. బృహదీశ్వరాలయం– రామప్ప దేవాలయం– హంపీ ఆలయ శిల్పాలు ఇట్లా ఎన్నైనా పేర్కొనగలం.

ఆలయమన్నది ఆధ్యాత్మిక ప్రయోగశాల! ఆధ్యాత్మిక శక్తి చైతన్య కేంద్రం ఆలయం.

భక్తి భావ నిలయాలు ఆలయాలు. ఏదో పవిత్ర భావన ఆలయం చుట్టూ ఆవరించుకుని ఉండటం వలన అవి హింసకి తావునీయవు. ఆలయాల్లో దాగున్న విప్లవకారుల్ని వచ్చిన ప్రభుత్వ సైన్యాలు– వారు గుడి బయటకు వచ్చేదాకా వేచి ఉండటం మన ఎరిగిన అంశం.



"అడుగడుగున గుడి ఉంది, అందరిలో గుడి ఉంది, ఆ గుడిలో దైవం ఉంది!"–అనే చక్కని పాట మన అభిమాన గీతమే!

"The temple of God is holy; which temple ye are!" – అని ఆంగ్లోక్తి.

ఆలయాలలోనే ప్రార్థనలు పూజలు ఎందుకు చేయాలి?– ఇంట్లోనే చేసుకోవచ్చు కదా!– అని కొందరు అడుగుతారు. ఆలయాల్లో వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిత్యపూజలు నిర్వహిస్తారు. ఆ మంత్ర ప్రకంపనలు శబ్దతరంగాలై అక్షరాత్మకాలై గుడిగోడలకి హత్తుకుపోతాయి. అందువల్ల మనం చేసే ప్రార్థనలకి పూజలకి ఆ ప్రకంపనల తరంగదైర్ఘ్యం (Wavelength) సంవదించి అవి దైవీయ స్పందనలకి కారణభూతములవుతాయి. అందుకే "ఇంటికన్నా గుడి పదిలం!"– అనే సామెత ఏర్పడింది.

ఆలయాలు కళా సౌందర్య దీపాలు– ఒకప్పటి విద్యాకేంద్రాలు. పూర్వం ఆలయాల్లో 'చరణాలు' అనే వ్యాకరణ మంటపాలుండేవని జగద్గురువుల అనుగ్రహ భాషణ. ఈ మధ్య ఒక సినీతార–ఒక సినీ హీరో వనపర్తి రంగనాయకస్వామి వారి గుడిలోనే పెళ్లి చేసుకున్నారు అన్న వార్త మనందరికీ తెలిసిందే. అపర భారతంగా పేరు గాంచిన పల్నాటివీరుల ఆయుధాలు చెన్నకేశవస్వామి ఆలయంలోనే ఉండేవట! కవులకావ్యాల ఆవిష్కరణాదులు గుడిలోనే జరిగేవి. రాజులు రణవిజేతలై సమీప దేవాలయాల్లో రత్న తులాపూరుష మహాదానాలు చేసేవారు. నాట్యాల ఆరంగేట్రం గుడిలోనే జరిగేది. అది ఈశ్వరార్చనగా భావించేవారు. చిదంబరంలోని నటరాజస్వామి ఆలయంలోనే పతంజలిమహర్షి పాణినీయ వ్యాకరణానికి మహాభాష్య రచన గావించారు. మహేశ్వర సూత్రాలనే 14 వ్యాకరణ సూత్రాల ద్వారా సకల భాషలకును జననియైన సంస్కృతభాష ఆ విధంగానే సుస్థిరపడింది.

ఒక రాయికి, ఒక చెట్టు మోదుకి లేని ఆకర్షణ శక్తి ఆ రాతితో చెక్కిన లేదా మోదుతో నిర్మించిన విగ్రహానికి నిశ్చయంగా ఏర్పడుతుంది.

చిన్న సరదా మాట– గుడి ముందర ఒక గుండ్రాయిని కొబ్బరికాయలు కొట్టేందుకు ఉపయోగించేవారు. ఆ రాయి "ఒకనాడు శిల్పి కొట్టే ఉలి దెబ్బలు భరించలేక ఈ ప్రక్కన దాగున్నాను. ఆ దెబ్బలు భరించిన నా తోటి రాయి విగ్రహమై పూజలందుకుంటోంది. ఉలి దెబ్బలు తప్పించుకొని ఇప్పుడు ఈ కొబ్బరికాయల మొత్తుళ్లు తింటున్నాను– ఛీ! నా ఖర్మ! అని వాపోయిందట ఆ గుండ్రాయి!!!

నాకీ కథ వినగానే– విగ్రహమయిన శిల– ఆస్తికుడు!

ఈ గుండ్రాయి నాస్తికుడని అనిపించింది–

# దేవాలయం– హైందవ ధర్మదీపం!



ఒప్పో? తప్పో?!!

యంత్ర మంత్ర బలములచే విగ్రహాల్లోకి ప్రాణశక్తి ప్రతిష్ఠితమౌతుంది.

స్వయంవ్యక్త మూర్తుల తేజస్సే– ఈ ఆలయాల కేంద్రశక్తి.

ఆలయాల్లో వెలిగే అఖండ దీపమే ఆత్మతేజం అన్నారు ఆంధ్రవాల్మీకి శ్రీ వాసు దాసుగారు.

***"కదలెడివేల్పుల రూపులు వదలెడి కన్నీరు వాని వలనం జెమటల్***
***పొదలెడిప్రతిమలు వెలిచని***
***మెదలెడి నొక్కొక్క గుడిని మేదిని యందున్"***
అని భాగవతం.

గుడికి ఆగమశాస్త్రాలు పరమ ప్రామాణికములు. భగవదారాధన చేసేవారు భగవంతునిలోనే లీనమగుదురని భగవద్గీత!

ఆలయపూజ మనధర్మం.

"స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః"!

దేవాలయోద్ధరణ అంటే సాంస్కృతిక పునర్వికాసమే. ***"శ్రీశైల శిఖరం దృష్ట్వా పునర్జన్మ న విద్యతే"***– శ్రీశైల ఆలయ శిఖర దర్శనం వల్ల పునర్జన్మ రాహిత్యస్థితి కల్గుతుందట!

శ్రీకాకుళంలోని జీర్ణదేవాలయోద్ధరణకై కాసుల పురుషోత్తమ కవి ఆంధ్ర నాయక శతకాన్ని నిందాస్తుతి ధోరణిలో రచించినాడట!

ఆలయంలో ప్రార్థన చేస్తాం. కొందరు ధ్యానమూ చేస్తారు. ప్రార్థన మనం భగవంతునికి చేసే నివేదన! ధ్యానం భగవంతుడు మనతో చేసే మౌన భాషణం!!

ఆలయాలు మనం నమ్మగలిగితే ఎన్నో మహిమలకి ఆలవాలాలు. కొప్పు లింగేశ్వరస్వామి ఆలయంలోని శివలింగంపై కొప్పుని చూపి పూజారి మాటని వాస్తవం గావించాడట భగవంతుడు.

ఒక పూజారి అమాయకత్వాన్ని నిరూపించటానికి తంజావూరు ఆలయంలోని అమ్మవారు తన ముక్కెరతో సాక్షాత్కరించి పూజారి నిర్దోషిత్వాన్ని నిరూపించినదట! "సౌందర్యానికి రూపమొసంగుటకు దివ్యత్వానికి ప్రేరణమిచ్చుటకు విశ్వాసానికి ఆధారమిచ్చుటకు హైందవ దేవాలయ నిర్మాణం జరిగినది" అంటారు Will Durant!

ఆధ్యాత్మిక యోగులకు ఆలయ నిర్మాణం పైనే దృష్టి. సంపూర్ణంగా త్రికరణ శుద్ధిగా దైవీయ భావనలతో లయమయ్యే ప్రదేశమే దేవాలయం!

సమాజంలో ధనిక పేద వర్గాలు నడుమ ఏదో పోరు ఉందని కొందరి మతం. కాని పూర్వం శ్రీమంతులు – తమ దబ్బుతో ఆలయాల్ని నిర్మించే వారు. అందువల్ల ఎందరో పేదవారికి జీవనోపాధి లభించేది..

సమాజంలో ఒక వర్గం దగ్గరే ధనం చేరకుండా పదిమందికి బ్రతుకు తెరువునిచ్చేది. అటువంటి ఆలయాలు సమాజ సమతకి, సమైక్యతకి నిశ్చయంగా కేంద్రస్థానాలు. దుష్టకార్యాలు ఆచరించి గుడికి వెళ్లి పూజలు చేసేసి తీర్థాల్లో మునిగిస్తే ఆ పాపాచరణ ఫలం రెట్టింపు అవుతుందని తెలుసుకోవాలి!

కనుక ఆలయాల బాగుంటే దేశం బాగు. ప్రజలు హాయిగా జీవిస్తారు. సమాజ దీపం అఖండజ్యోతి లాగా ప్రకాశిస్తుంది. అజ్ఞానాన్ని తొలగిస్తుంది. అసహనాన్ని దూరం చేస్తుంది.

అసమానతల్ని రూపుమాపుతుంది.


"దేవాలయ ఆరాధన మానవుని ఆధ్యాత్మికాన్వేషణకి మూలం. మన మాతృ భూమిని పరమ పావనం గావించే వేలాది పవిత్ర దేవాలయాల్ని సంరక్షించు శక్తిని ఆభగవంతుడు మనకి ప్రసాదించుగాక!" అన్న గాంధీజీ మాట మనకి శిరోధార్యం!

***"ఆనో భద్రాః క్రతవో యన్తు విశ్వతః!"***

ఉదాత్త భావనలు మనకు అన్ని (ఋగ్వేదం) లభించుగాక!!

అందుకు ఈ దీపావళీ పర్వదినం అన్నివిధాలా సహకరించుగాక!!

శుభం భూయాత్.



**పొన్నపల్లి శ్రీరామారావు**
**9849021056**



శ్రీమహావిష్ణువు, ఆయన పరమభక్తులు తిరుమల్‌సై ఆళ్వార్, కణికన్నన్ ఒక రాత్రి నివాసమున్న ఊరు– ఒరిక్కై. ఆగస్ట్ 11, 2024, ఉషోదయంలో కంచి నుంచి బయలుదేరి ఒరిక్కై వెళ్లాం. ఇటీవలి అద్భుత నిర్మాణంగా పేర్గాంచిన కంచి మహాస్వామి శతాబ్ది మణిమంటపంలో అడుగుపెట్టాం. పవిత్రతను సంతరించుకున్న ప్రదేశంలో వేకువ ప్రశాంతత.. పూజామంటపానికి ముందు బాటంతా ముగ్గులు, చలువ పందిళ్లకు తాజా మామిడి తోరణాలు. ఆ ఆహ్లాదాన్ని ఆస్వాదిస్తుంటే, 'మిమ్మల్ని కూర్చోమన్నారు స్వామి!' అని తీసుకువెళ్లాడు ఒక యువకుడు. కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామివారితో ఈ దీపావళి 'జాగృతి' కోసం ముఖాముఖీ. ముందురోజే జరగాలి. క్షణం తీరిక దొరకలేదు వారికి. చాతుర్మాస దీక్ష కోసం కంచి నుంచి వేంచేశారు స్వామి. ఇతర పనులు, ప్రయాణ వేళల గురించి మా గోడు వినిపిస్తే ఆ వేకువ ఆరుగంటలకి సమయం ఇచ్చారు. జాగృతికి ఆయన ఇచ్చిన గౌరవం అద్భుతమే.

అప్పుడే అనుష్టానం ముగించుకువచ్చిన స్వామివారు ఆ ఉషోదయంలో గొప్ప నిశ్చలతతో ముచ్చటించారు. మన ధర్మంలో ఆలయానికి ఉన్న స్థానం, నాగరికతను ఆలయం ముందుకు నడిపిన తీరు, జీర్ణోద్ధరణ అవసరం గురించి చిరునవ్వుతో సమాధానం ఇచ్చారు. ఆలయం భారతీయ ఆత్మ అని ప్రకటించారు. ఆ అమృతవాక్కులలో కొన్ని...

# ఆలయం –

**ఏటా దీపావళికి జాగృతి వారపత్రిక ప్రత్యేక సంచికగా వెలువడుతూ ఉంటుంది. ఒక ప్రత్యేక అంశం తీసుకుంటుంది. ఈ సంవత్సరం అంశం దేవాలయాలు. హిందూధర్మం ఆలయానికి సమున్నత స్థానం ఇస్తుంది. ఆ నేపథ్యం మీ ద్వారా మా పాఠకులకు అందించాలని కోరుతున్నాం.**

భగవంతుడు అన్నిచోట్ల ఉన్నాడనేది శాస్త్ర సిద్ధాంతమే. దాన్ని తెలుసుకునే మనశ్శక్తి, తపశ్శక్తి అందరికీ సాధ్యం కాదు. కనక మూర్తిపూజ ద్వారా ఆ పరమాత్మ విజ్ఞానం అందుకోవచ్చుననే ప్రక్రియ సనాతన వైదిక ధర్మంలోనే ఉన్నది. నిజాన్ని స్వీకరించిన ధర్మం ఈ ధర్మం. నిజాయితీని నమ్ముకున్న ధర్మం. మానవుడి శక్తి పరిమితం. అందుకే 'తరలకరణానామ సులభా' అని శంకరాచార్యులు సౌందర్యలహరిలో చెప్పినట్టు అమ్మవారి కటాక్షం కలగాలంటే మన కర్మేంద్రియాలు, జ్ఞానేంద్రియాలు అన్నీ మంచి ఉద్దేశంతో ఉండాలి. ఇంద్రియా వ్యాపారం అంటే ప్రవర్తన – చూసేదీ, వినేదీ, ఆఘ్రాణించేది. చేయి చేసే పనిగానీ, నడకతో చేస్తున్న సంచారంగానీ గతి ప్రాదక్షిణ్యం కావడం. 'అనలా జాగృతి విధిః ప్రణామ సంవేశః అనియదృత్ కర్మ కరోమి తత్తదఖిలం శంభోతవారాధనం.' మంచి ప్రవృత్తి కలగాలి. చేతులు ఉన్నాయంటే పూలు కోయాలి, కాళ్లు ఉన్నాయంటే ప్రదక్షిణం చేయాలి. నోటితో భగవన్నామ జపం చేయాలి. చెవులతో మంచి విషయాలు వినాలి. 'వృథా కంఠక్షోభం వహసి తరసా తర్క వచసా' అంటారు. 'పదాంభోజం శంభోర్భజ పరమ సౌఖ్యం వ్రజ సుధీః' అని శంకరాచార్యులు అన్నారు. కానీ అనవసరమైన తర్క, వాద ప్రతివాదాలు చేయకుండా సమయాన్ని వ్యర్థం చేసుకోకుండా ఉండటానికి మన హిందూధర్మం మంచి ఆచరణ విధానం చెప్పింది. అదే గుడి. మనుషుల్ని మంచిదారిలో పెట్టటానికీ, మానవతా విలువలతో ఉండటానికీ ఏర్పడినవి మందిరాలు.

***నిత్య జీవితంలో హిందువు జీవితానికీ, గుడికీ ఉన్న బంధం ఎలాంటిది?***

హిందూధర్మంలో జీవితం అనేది ఒక ఆచరణ విధానం. జీవనవిధానమే హిందూధర్మం. లైఫ్ స్టయిల్ అంటారు. సరిగా ధర్మప్రచారం కాకపోతే అది స్టయిల్ లైఫ్ అయిపోతుంది. ధర్మప్రచారం జరిగితే లైఫ్ స్టయిల్‌గా ఉంటుంది. మనం పుట్టిన నాటి నుంచి జీవిత కాలపర్యంతం సాత్విక ప్రవృత్తితో ఉండి, సత్యాన్వేషణలో ఉండి ఏదైతే ఉపనిషత్తులలో చెప్పారో –పరమాత్మ విజ్ఞానం– బ్రహ్మ సత్యం జగన్మిథ్య, ఈ అద్వైత దర్శనాన్ని తెలుసుకోవటానికి ప్రయత్నం చేయాలి. ఆ తెలుసుకొనే ప్రక్రియ కొందరికి పుట్టుకతోనే వస్తోంది. అందరికీ సులభసాధ్యం కాదు. కనుక పరమాత్మ విజ్ఞానం తెలుసుకోవడానికి కావలసిన తపస్సు, భక్తి, సదాచారం కోసం మనుషునికి మూర్తి ఉపాసన ముఖ్యం. ఆ మూర్తిపూజ లేదా విగ్రహారాధన చేయటానికి ఏర్పడిన స్థలమే ఆలయం. ఆలయంలో మనం భగవంతుణ్ణి ప్రతిష్ఠ చేసి– అది మట్టి విగ్రహం కావచ్చు, రాతి విగ్రహం, పంచధాతు విగ్రహం, బంగారు విగ్రహం గానీ, జగన్నాథపురిలో ఉన్నట్టుగా చెక్క విగ్రహంగానీ... ఇంట్లో పూజ కోసం పెట్టుకున్న పటాలు– అది చిత్ర ప్రతిష్ఠ... అలాంటి అనేక ధాతువుల చేత, ద్రవ్యం

చేత మూర్తిని భావించి, ఆ మూర్తిని పూజించటం, షోడశోపచారం చేయటం, ఇంకా వీలైతే 64 ఉపచారాలు చేస్తున్నాం. జీవితంలో అపచారం చేయకుండా ఉండేందుకు చేస్తున్నాం. ఛత్రఛామర ఉపచారాలు చేసి, భగవత్ స్తోత్రాలు పఠించి మనుషులు పునీతులు కావాలి. అలా పునీతుడు అవ్వటానికే మందిర సందర్శనం, అభిషేకం, ఉరేగింపు.

***ఉరేగింపుల అసలు తత్త్వం ఏమిటి?***

గర్భగుడిలో ఉండే భగవంతుడు ఉత్సవమూర్తిగా గ్రామ ప్రదక్షిణం చేస్తూ, భక్తులు ఉండేచోటికి ఆయనే దిగివచ్చి, దర్శనం ఇస్తాడు. భక్తులు కలసి మెలసి వీధులలో ముగ్గులు వేసి స్వాగతిస్తారు. కొబ్బరి కాయలు, తాంబూలం, కర్పూరహారతి ఇచ్చి, తెలిసిన పాటలు పాడి, ప్రదక్షిణం చేసి భక్తిని చాటుకుంటారు. ఒక గ్రామం ఐకమత్యంతో ఉండటానికి ధార్మిక ప్రవృత్తి ద్వారా, ధర్మ శ్రద్ధ ద్వారా సన్మార్గంలో పెట్టటానికి వచ్చినదే గుడికి సంబంధించిన ఈ ఆచారం.

***అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ ద్వారా ఆలయం, నిర్మాణం, ప్రతిష్ఠ వంటి అంశాలు బాగా చర్చకు వచ్చాయి. వాటిని ఎలా గౌరవించుకోవాలి?***

మందిరమంటే మన ఇష్టం వచ్చినట్లు కట్టేదో, ఇష్టం వచ్చినట్లు పూజలు చేసేదో కాదు. అందుకు మనం చేసినాము. పదిమందికి మనం ఉపకారంగా పని చేసినాము అన్న తృప్తి పొందగలగాలి. ఈ సృష్టి సారాన్ని గ్రహించాలి. మన కోసం ఇన్ని పంటలు, పూలు, పండ్లు... మన కోసం ఇన్ని నదులు అన్నీ భగవంతుడు సృష్టించాడు. దీన్ని మనం కలుషితం చేయకుండా మన సమయాన్ని, మన సామర్థ్యాన్ని, మన సంపదల్ని సద్వినియోగం చేసుకోవాలి. ఈశావాస్యోపనిషత్తులో ఏం చెప్పారంటే, అన్నీ భగవంతుడు ఇచ్చినవే. త్యాగ జీవితం ద్వారా అందరు పంచుకోండి. 'తేనత్యక్తేన భుంజీతాః'. అలాంటి త్యాగ జీవితాన్ని నేర్పడం కోసం, ధర్మ ప్రచారం కోసం వచ్చిన కేంద్రాలే మందిరాలని గమనించాలి.

***మందిరాల ద్వారా మనశ్శాంతి కలుగుతుందనీ, ప్రశాంతత లభిస్తుందనీ చాలామంది అనుభవం. అదెలా?***

గుడి అంటే భగవంతుడికీ, మానవుడికీ బంధం ఏర్పరిచే కేంద్రం. అందుకోసమే వేదపారాయణం జరిపించాలి. మహాభారతం, రామాయణం, భగవద్గీత వంటి ధర్మగ్రంథాల ప్రవచనం, వీధి నాటకం, బుఱ్ఱకథ, అష్టావధానం, హిందూస్తానీ సంగీతం కావచ్చు, కర్ణాటక సంగీతం కావచ్చు– డానికి ఒక మందిరం ద్వారా అవకాశాన్ని కల్పిస్తున్నారు. అందుకనే మన పూర్వీకులు ప్రతి గ్రామంలో మందిరం నిర్మించి పెట్టారు. అందరికీ శాంతి, భద్రత, సుభిక్షం కలగాలని ప్రార్థించే అవకాశం కల్పించారు. సంఘం కోసం మనమేం చేయాలి, సమాజం కోసం మనమేం చేయాలి అని




# భారతీయ ఆత్మ

ఆగమాలూ, శాస్త్రాలూ ఉంటాయి. మయా, కాశ్యప వంటి శిల్పశాస్త్రాలు ఉన్నాయి. శాస్త్రం చెప్పినట్టు నిర్మాణం చేయాలి. శైవ ఆగమాలున్నాయి, వైష్ణవ ఆగమాలున్నాయి. ఆగమం పాంచరాత్రమని, వైఖానసమని ఉంటుంది. అట్లా ఆగమం ప్రకారం పూజలన్నీ చేసి, భగవదనుగ్రహం మనకు కలిగి, చిత్తశుద్ధి కలిగాలి. అందరూ కూడా అసూయ, ద్వేషం, మదమాత్సర్యాలు, దురాశ, అత్యాశ ఇవన్నీ దరిచేరనివ్వరాదు. మనుషులు గనుక అవన్నీ ఉంటాయి. సత్సంగం ద్వారా వాటి సమూల నాశనం జరగాలి. మనం ఎందుకోసం మనుషులుగా పుట్టినామో, ఆ ఆంతర్యాన్ని గ్రహించి, మళ్లా మనం ఈ గర్భవాసం చేయకుండా 'పునరపి జననం, పునరపి మరణం, పునరపి జననీ జఠరే శయనం, ఇహసంసారే బహుదుస్తారే, కృపయాపారే పాహి మురారే, భజగోవిందం భజగోవిందం..' అని శంకరాచార్యులు చెప్పిన ఉపదేశాన్ని దృష్టిలో పెట్టుకుని, ఈ మనుష్య జన్మ చరితార్థమవ్వటానికి, మానవుడు కృతకృత్యుడవ్వటానికి, చేయవలసిన పనిని మంచి సంగీతం ద్వారా... సన్నాయి, నాదస్వరం ద్వారా, భజన, నామసంకీర్తన ద్వారా ధర్మానికీ, ప్రజలకీ సత్సంబంధాన్ని కలిగించేవి మందిరాలు. మనిషికి మనసులో తాపముంటుంది. తగ్గించుకోవాలి. మనశ్శాంతి కోసం తపన ఉంటుంది. సన్మార్గం ద్వారా ఈ తాప నివృత్తి జరగాలి. మనసు శాంతితో నిండాలని పాటలు పాడుతూ, ధ్యానం చేస్తూ, అన్నదానం చేస్తూ, మంచిమార్గంలో నిలబడి మనశ్శాంతిని పొందడానికి వీలు కల్పించేవే మందిరాలు. అంటే అప్పటికప్పుడు మనశ్శాంతి కోసమంటూ న్యాయానికి, శాస్త్రానికి విరుద్ధమైన దారిలో వెళ్లడం కాదు. మనకి మనస్సు నిలకడగా ఉండదు. 'చంచలం హి మనః కృష్ణ! ప్రమాది బలవత్ దృఢం తస్యాహం నిగ్రహం మన్యే వాయోరివ సుదుష్కరమ్' అని అర్జునుడు చెబుతాడు. చంచలమైన మనసుని, స్థిరమదిగా ఉండాలి. 'దృఢం భక్త్యా బద్ధా శివ భవదధీనం కురు విభో' అని శివానందలహరిలో శంకరాచార్యులు చెప్పిన మాట. మనం భగవంతుడికి దాసులుగా ఉండటానికి, ఆ ప్రభువును తెలుసుకోవ సామూహికంగా ఆలోచించే వేదికలే మందిరాలు.

***దేశప్రజలంతా సమైక్యంగా ఉండాలన్న ప్రబోధం ఇందులో ఉందని అనుకోవచ్చునా?***

'సంఘే శక్తిః కలౌయుగే!' అంటారు. ఈ కలి యుగంలో ఒక వ్యక్తి ద్వారా అన్ని పనులు సాధ్యమయ్యే అవకాశం లేదు. పదిమందీ కలసి ఏకగ్రీవంగా, ఐకమత్యంగా, ఒకే మనసుతో సహానుభూతి పొందాలి. అది మన దేశ వికాసానికి అవసరం. అలాంటి సామాజిక స్పృహ మందిరం ద్వారా నిర్మితం కాగలదు. మనిషికి అహంకారమనేది సహజం. ఆలస్యం, ఆడంబరాలూ, అవహేళన కూడా అంతే సహజం. ఇలాంటి చిత్త వృత్తి నుంచి విముక్తి కలగటానికి శక్తిని ప్రసాదించే కేంద్రాలు మందిరాలు. ప్రాయశ్చిత్త పరిహారాలు మన ధర్మంలో ఉన్నాయి. తెలిసి కొన్ని, తెలియకుండా కొన్ని తప్పులు చేస్తుంటాం. ఇవన్నీ పోగొట్టుకోవడానికే ఈ ప్రాయశ్చిత్త పరిహారాలు. క్షమాపరాధ స్తోత్రాలు అంటారు. 'క్షంతవ్యో మే అపరాధః శివ శివ శివభో శ్రీ మహాదేవ శంభో' అని శ్రీ శంకరాచార్యులు శివా అపరాధ


వండ్రఫుల్
వెడ్డింగ్ వేర్!
KISAN
FASHION MALL
MEN | WOMEN | KIDS
Telangana - Maharashtra
నిజామాబాద్ - కామారెడ్డి - సుచిత్ర (హైదరాబాద్) - నిర్మల్ - నాందేడ్ - కోరుట్ల - పర్భానీ - ఉద్గిర్

క్షమాపణస్తోత్రం చదివారు. అలా సమర్పణా బుద్ధి కలిగించుకుంటాం. 'ఆయన' ఇచ్చిన వస్తువులను ఆయనకే అంకితం చేస్తాం. ఇదే మనుషులని, మనసులని శుద్ధీకరించడం. రిఫైన్ చేయడమన్న మాట. నేనే గొప్పవాణ్ణి, నాకే అన్నీ తెలుసు అని గాకుండా వినయం, వినమ్రత, వివేకం, విశ్వాసం కలిగి ఉండాలి. దీన్ని కలిగించే కేంద్రాలు మందిరాలు. మనిషిలో ఇవన్నీ వృద్ధి కావడానికే గుడిని అభివృద్ధి చేయాలి.

***గుడి అనేది భారతదేశంలో గొప్ప చారిత్రక వారసత్వం. కాబట్టి ఆలయం అనే వ్యవస్థ ద్వారా వర్తమానతరం చరిత్ర ద్వారా కలిగే స్ఫూర్తిని పొందడానికి అవకాశం ఉన్నదా?***

ఈ జీవితం అనేది ఒక అర్థంతో కూడినది. మన దేశ చరిత్రను మందిరం గోడలు ఇచ్చే ఆధారాలతో తెలుసుకొవచ్చు. కానీ, కొన్ని కొత్త కొత్త 'హిస్టరీలు' వచ్చాయి. మనం ఏమీ లేనివాళ్లమని, పెద్దగా సాధించలేని వాళ్లమని, మనకి ఆత్మన్యూనతా భావమే అధికమని ఆ కొత్త చరిత్రలు నూరిపోస్తు న్నాయి. తాను దాసుడినని అనుకొనేలా భావ దారిద్ర్యాన్ని కల్పిస్తూ కించపరిచాయి. మధ్యయుగాల నాటి భారతీయ సమాజంలో ఎన్నో ఆటంకాలు, విఘ్నాలు, విధ్వంసం జరిగినపుడు మందిరాలలో కొన్ని విషయాలు రాసి పెట్టారు– శిలాశాసనా లంటాం. ఇక్కడ ఈ సత్రాలు కట్టారు, ఈ ధర్మం చేశారు, ఆ దానం చేశారు వంటి సమాచారం పాతగుడుల్లో శాసనాల్లో కనిపిస్తుంది. ఏదో రెండువందల సంవత్సరాల క్రితం విదేశం నుంచి ఎవరో వచ్చి ఆసుపత్రులు పెడుతున్నామని చెప్పుకుంటే మనం వింటున్నాం. ఇక్కడ కంచి పక్కన ఒక గుళ్లో శిలాలేఖనం ఉంది. వెయ్యి సంవత్సరాల ముందు వైద్యశాల కట్టించినట్టు అది చెబుతున్నది. గుడి మాన్యం ద్వారా వచ్చే ఆదాయం ఈ వైద్యసేవకు వాడాలని సూచించారు. సింహాచలం గానీ, ఇంకా పురాతన ఆలయాలన్నీ ఈ శిలాలేఖనం ద్వారా చరిత్రను ఆవిష్కరి స్తున్నాయి. ఏ రాజు, ఏ కాలం, ఎలాంటి పాలన చేశారు వంటి అంశాలు రాసి పెట్టారు. చరిత్ర, ధర్మ ప్రాశస్త్యం, మన పూర్వీకుల గొప్పతనం వాటిలో కనిపిస్తాయి. ఆత్మవిశ్వాసాన్ని, దేశం గతంలో కలిగి ఉన్న సంఘటిత ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించేవే ఆ విగ్రహాలు. వాటికి నిలయం గుడి.

***దైవాన్నే కాదు, భారతీయ ఆత్మను కూడా గుడిలో దర్శించుకోవచ్చునా?***

ఆత్మవిశ్వాసం, ఈశ్వర విశ్వాసం, పరస్పర విశ్వాసం అంటాను. అనేక జీవన విధానాలు ఉన్న సమాజంలోని ప్రతివారికీ లేదా అనేక కులాలకు చెందిన వారిలోని ప్రతి ఒక్కరికీ నేను ఈ సమాజ సభ్యుడిని అన్న భావన కలిగించేది ఆలయమే.

***ఆలయాల జీర్ణోద్ధరణ కార్య క్రమాన్ని కంచిమఠం శ్రద్ధ పెట్టి చేస్తున్నది. దాని గురించి నాలుగు విషయాలు....***



మన జయేంద్ర సరస్వతిస్వామివారి 50వ పుట్టినరోజు కార్యక్రమం జరిగింది. ఇప్పటికి 40 సంవత్సరాల క్రితం. దానికోసం ఒక ట్రస్టు ఏర్పాటు చేశారు– శ్రీ జయేంద్ర సరస్వతి స్వామి గోల్డెన్ జూబ్లీ ట్రస్ట్. ఇప్పుడు కూడా పనిచేస్తోంది. అయోధ్యలో కూడా ఆ ట్రస్ట్ పనిచేస్తోంది. అయోధ్యలో కంచిపీఠం ఏర్పాటు కోసం జయేంద్ర సరస్వతి స్వామివారు (తీర్పు రావడానికి)15 సంవత్సరాలకు ముందు స్థలం తీసుకున్నారు. అక్కడ రామాలయం వస్తుందన్న దృష్టితో, ప్రగాఢ విశ్వాసంతో ఎకరం స్థలం కొన్నారు. అయోధ్య వారికి అభిమాన అంశం. ఇప్పుడు గుడి వచ్చింది, సంతోషం. ఆ స్వర్ణ మహోత్సవం సందర్భంగా ట్రస్ట్ ద్వారా కనీసం 50 దేవాలయాలను జీర్ణోద్ధరణ చేయాలని సంకల్పించారు. తరువాత ఆ సంఖ్య పెరిగింది. ద్రావిడ దేశంలో శివభక్తులైన నాయన్మార్‌లు గానం చేసిన కొన్ని శివాలయాలుంటాయి. జ్ఞానసంబంధార్, సుందరమూర్తి స్వామి, తిరునావుక్కరసు, మాణిక్యవాసకర్ వంటివారందరూ శివుని గూర్చి గానం చేశారు. అలాంటి శివాలయాల జీర్ణోద్ధారణ చేయాలి అని చెప్పి సంకల్పించారు. ఇంకా గ్రామ ప్రజలందరు సహకరించినపుడు మ్యాచింగ్ గ్రాంట్ లాగా వారు కొంత డబ్బు ఇస్తే, ట్రస్ట్ కొంత ఇస్తుంది. ఈ పని ప్రారంభమైంది. దాని ద్వారా తమిళనాడులో మన గుడి, మన గ్రామం అనే ఒక స్ఫూర్తి, ప్రేరణ, శ్రద్ధా, ఉత్సాహం ఆసక్తి ఏర్పడినాయి. ఇప్పుడు ఒక ఉద్యమం కింద అక్కడక్కడ పాత దేవాలయాల్ని జీర్ణోద్ధరణ చేసి, నిత్యం ధూప దీప నైవేద్యం అర్పించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది చాలా అవసరం. కొత్త దేవాలయం కట్టేదానికన్నా పాత దేవాలయాన్ని జీర్ణోద్ధరణ చేయటమే మనకు ప్రాథమ్యంగా ఉండాలి. 'దానాతి స్వర్గమవాప్నోతి, పాలనాతి అచ్యుతం పదం' అని ఒక మాట చెబుతారు. దానాతి స్వర్గమవాప్నోతి అంటే దానం చేస్తే స్వర్గం వస్తుంది. పాలనాతి అంటే నిర్వహణ చేయడం. మన పూర్వీకులు కట్టించినదాన్ని రాజులు, మహారాజులు కట్టించిన ఎల్లమ్మ గుడి, అంకాలమ్మ గుడి, శివాలయం, రామాలయం, విష్ణు ఆలయం.. మనం బాగు చేస్తే అచ్యుతం పదం. స్వర్గానికన్నా గొప్పదైన భగవంతుని చరణారవిందం, పాదార విందాన్ని చేరుకుంటాం. పరిరక్షణ, పరిశుభ్రత– పరిపాలన మన హిందూధర్మంలో ముఖ్యం. నాడు వారు గుడులు కట్టించారు. వాటిని మనం పరిరక్షించుకోవాలి.

ఈ దీపావళి సందర్భంగా మీరు తీసుకున్న ధర్మ జాగృతికి ఈ మందిరాల విషయం ముఖ్యం. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు కూడా జీర్ణోద్ధరణ కోసం నిరీక్షిస్తున్న దేవాలయాలు ఉన్నాయి. అక్కడ జీర్ణోద్ధారణ జరగాలి. ధూప, దీప, నైవేద్యాలు మొదలు కావాలి. దీనిని దేశవ్యాప్తంగా చేయాలి. ఆక్రమిత కశ్మీర్‌లోని శారదాపీఠం కూడా మన అధీనంలోకి రావాలి. ప్రభుత్వం చేతిలో ఉండే వాటిలోనూ ప్రభుత్వం తరపున జీర్ణోద్ధరణ జరిగి, అక్కడ కూడా ధూప, దీప, నైవేద్యాలు జరిగినపుడు మన భారతదేశం ఇంకా సుభిక్షంగా ఉంటుంది.

దేశభద్రత కోసం, దేశ సౌజన్యం కోసం ఉద్దేశించిన సత్సంప్ర దాయాలను ఒక వేదికపై తీసుకొచ్చే కేంద్రాలు మందిరాలు. దేశభక్తి, దైవభక్తి ఒకచోటు సంగమింప చేసేది గుడి. ఇది ఒక ఆత్మ. దేశపు ఆత్మ, హృదయం–గుడి.

***భారతభూమిలో అత్యంత పురాతన వ్యవస్థ– ఆలయం. హిందూ జీవనంతో దానికున్న గాఢత అంచనాకు అందదు. ఈ తరం కూడా ఆలయ వ్యవస్థ పట్ల ప్రగాఢ భక్తిశ్రద్ధలు ప్రదర్శిస్తున్నారు. మనదైన సనాతన ఆలయ సంపద పరిరక్షణకు ఆరాటపడుతున్నారు. ఈ అంశంలో ఇన్నింటి నడుమ ఉన్న అంతస్సూత్రం ఏమిటి?***

హిందూధర్మమనేది ఒక వివేకం. ఒక వికాసం. ఒక విశ్వాసం. హిందూ ధర్మమనేది ఒక విజ్ఞానం. హిందూ ధర్మమనేది ఒక అభివృద్ధి నమూనా– డెవలప్‌మెంట్ మోడల్. కాబట్టి ఈ దేశంలో ఏఏ సమస్యలు ఎదురవుతాయో వాటి నివారణకి ధర్మం ద్వారా పరిష్కారం కలిగే అవకాశముంది. అందుకే రామజ్యోతి మందు. ఈ ధర్మమనే మందు సంజీవని. దీన్ని మనం సరిగా తెలుసుకొని గురుకులాలు ఏవైతే మన ఆంధ్రదేశంలోఉన్నాయో, భారతదేశంలో కూడా అలాంటి మంచి మంచి విద్యాకేంద్రాలు ఏర్పాటుచేసి,

మంచి ఉపాసకులను తయారుచేసి ఉపదేశాలు, ఉపకారం అందించి ఇప్పుడు కూడా మందిరం ద్వారా దేశ పునర్నిర్మాణం గావించుకో వచ్చు.


ధర్మమంటే పూజా, హోమాలకి పరిమితం కాదు. మనిషి మనిషిగా ఉం డటానికి, మానవుడు దానవుడు కాకుండా ఉండటానికి మార్గం చెప్పేదే ధర్మం. ఈ ధర్మాన్ని అందరూ పాటించాలి. సామాన్య ధర్మాలని ఉన్నాయి. ఏ నమ్మకాన్ని చేరినవారైనా సరే ఈ మానవతా విలువల్ని పాటించటానికి ప్రయత్నం చేయాలి. ఆర్థికంగా మనదేశం ఇంకా పరిపుష్టిం కావాలి. ఆర్థికం, ఆధ్యాత్మికం, ఆధునికం– సంస్కృతి విషయంలో మనం పురాతనంగా ఉండాలి. విజ్ఞానంలో నవీనులుగా ఉండాలి. కొత్త విజ్ఞానం విషయంలో విదేశీయుల అవసరం లేకుండా భారతీయ శాస్త్రజ్ఞుల ద్వారా కొత్త కొత్త అంశాలను కనిపెట్టి ప్రయోగాలను చేసి విజ్ఞానంలో నవీనులుగా ఉండాలి.

***దైవమాన్యాల గురించి తమ వంటి పెద్దలు ఏమనుకుంటున్నారు?***

సనాతన ధర్మ ప్రచారం కోసం, దాని పోషణ కోసం ఎన్నో ఆస్తులు రాసిపెట్టారు మన పూర్వికులు. ఏవో భవంతులు కట్టుకోవడానికే అని కాదు. అర్చకుల కోసం, అన్నదానం కోసం, అఖండ దీపం కోసం అని చెబుతూ పొలాలు, ఆవులు ఇచ్చినారు. ఐహిక, ఆముష్మిక శ్రేయస్సును మన ధర్మం కోరకుంటుంది. మంచి కుటుంబం, మంచి పిల్లలు, మంచి స్నేహితులు, మంచి గురువు, అంటే అందరికీ అన్నీ మంచిగా కుదరాలని మన ధర్మం కోరుకుంటుంది. మన ధర్మం స్వర్గప్రాప్తి అని చెప్పినా ఈ భూలోకమే స్వర్గంగా ఎలా ఉంటుందో మార్గం కూడా చెప్పింది. అందుకని ఈ భూలోకాన్ని స్వర్గలోకం చేసే ప్రక్రియను చెప్పింది. అందరూ సుఖపడాలి, ఆకలి లేకుండా, అనారోగ్యం లేకుండా, దాహం లేకుండా మనిషి మంచిగా ఉండాలని ఆశించింది. మన ధర్మాన్ని, శాస్త్రాన్ని ప్రచారం చేసుకోవాలి. ఎవరో చూస్తున్నారని కాకుండా దేవాలయాలు మనవి. ఈ సేవా కార్యక్రమాలద్వారా భక్త బృందాలు అక్కడక్కడ ఏర్పాటుచేసి, ఆ స్వచ్ఛభారత్ కార్యక్రమాల్ని చేసి దేవాలయాల్ని పరిరక్షించుకోవాలి. ఆస్తిపరంగా, ఆస్తిక్య పరంగా, ఆసక్తిపరంగా మనం ఈ దేవాలయాల్ని పరిరక్షించుకోవాలి.

***భారతదేశంలో మొత్తం 45వేల జీర్ణోద్ధరణ కావలసిన ఆలయాలు ఉన్నాయని ఒక లెక్క. జగ్గి వాసుదేవ్‌గారైతే 52వేలు ఉన్నాయని చెబుతు న్నారు. వీటన్నింటి గురించి జనంలో చైతన్యం తేవడం ఎట్లా?***

అక్కడక్కడ ప్రజలు చేస్తున్నారు. పీపీపీ నమూనాలో జరగాలి. ప్రభుత్వాలు, ప్రజలు, పూజారి



***కులదేవతలు, గ్రామదేవతల గుడులు హిందూధర్మంలో ఎలాంటి పాత్ర వహిస్తాయి?***

భాగ్యనగరంలో ఉన్నా, విశాఖపట్టణంలో ఉన్నా సరే, పల్లెటూరులో మన తాతముత్తాతలు పూజించిన ఎల్లమ్మ గుడిని మనం మరవరాదు. మనమూ పూజించాలి. కులదేవత పూజలు ఇంకా పెంచాలి. అది కులదేవత ఆరాధన. ఏటా ఒకసారి వెళ్లి జాతర చూసి రావాలి.

అంటే ధర్మాచార్యులు (పీపీపీ) కలసి పనిచేయాలి. స్పిరిచ్యువల్ పర్సన్స్, సోషల్ పర్సన్స్, ఎవరైతే దేశాన్ని శాసిస్తున్నారో వారు కలిసి చేయాలి. ధర్మం అనే దాన్ని మనం ఎలా చూస్తున్నాం అన్నదీ ముఖ్యమే. ధర్మం అంటే కర్తవ్యపథం. ఈ కర్తవ్యత కర్మయోగం. ఈ రోజు ధర్మప్రచారం తగ్గింది. కనుకనే కొందరు ఫలితంలో అడ్వాన్స్ పేమెంట్ కావాలంటున్నారు. ముందుగా కర్తవ్యం నిర్వహించండి, తరువాత భగవంతుడే ఫలితం ఇస్తాడని చెప్పిన దేశం ఇలా అయింది. మనిషికి రాజసం పెరిగింది. అది మారాలి. భక్తి ద్వారానే శాంతి కలుగుతుంది. మనకీ, దేశ సంరక్షణకీ వేదమార్గమే మంచి మందు. భద్రాచల రామదాసు చెప్పారు – 'రామజ్యోతి మందూ కొనరే, పామరులారా! రామజ్యోతి మందు కొనరే!' అని. భక్తి అనేదే మందు. అదే మార్గదర్శకం. ఈ ధర్మ ప్రచారాల్ని మనం వెనక్కుపెట్టి, అధికారమే ముఖ్యం, సొమ్ములే ముఖ్యం సొంతమే ముఖ్యం వంటి భావనలో పడినపుడు వేద బాహ్య విశ్వాసానికి చోటు లభిస్తుంది. వేదం, ఉపనిషత్ ప్రవృత్తి, నివృత్తి ధర్మాన్ని చెబుతాయి. విదేశంలో దాని గురించి వివేకానంద స్వామి ప్రవృత్తి నివృత్తి అన్నారు. అందరికీ వెంటనే నివృత్తి మార్గంలో జ్ఞానం కలుగదు. వెయ్యిమందిలో ఎవరికో ఒకరికి కలుగుతుంది. అదే భవద్గీతలో కృష్ణపరమాత్ముడు చెబుతాడు – 'మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వతః' ఎవరో ఒకరు నన్ను తెలుసు కుంటాడంటారాయన. ప్రయత్నం చేయాలి, మెట్లు ఎక్కాలి, కొండలు ఎక్కాలి. ఆంజనేయస్వామి నేరుగా వెళ్లిపోతాడుగానీ, మిగతా వారు కొండలు, మెట్లు ఎక్కాలి. శ్రీవారిమెట్లను పసుపు కుంకుమతో పూజిస్తూ ఎక్కాలి. సాధనా మార్గమే సోపాన మార్గం. సోఫాలో కూర్చుంటే జరుగదు. సోపానం ద్వారానే మనం పైకి రాగలుగుతాం. కనుకనే అందరికీ మంచి చదువు ఉండాలి. కుటుంబ సభ్యత ఉండాలి. అందులో విలువలు ఉండాలి. ఆర్‌ఎస్‌ఎస్ వారు కుటుంబ ప్రబోధన్ కార్యక్రమాలు చేస్తున్నారు. అది ఈ రోజు అవసరం. కుటుంబం, గ్రామం, గుడి, ఆవు, వేద శాస్త్రాలు అవసరం. సమాజ నిర్మాణానికి ఒక కుటుంబం, ఒక దైవత్వము, ఒక దాతృత్వం, నేతృత్వం ఉండాలి. కానీ ఆ నేతృత్వంలో పెద్దలు తగ్గారు.

***అఖిల భారత అఖాడా పరిషత్ జీర్ణోద్ధరణ కార్యక్రమం చేపడుతున్నామని 2022లో ప్రకటిం చింది. వారితో కంచిపీఠం కలిసి పనిచేస్తుందా?***

ఈ దేశంలో మన శాస్త్రమార్గంలో ఎవరు మంచి పనిచేసినా వారికి ప్రోత్సాహంగా వీలైన విధంగా ఏం చేయాలో చేస్తాం. 2025 కుంభమేళాలో కంచిపీఠం తరఫున విశ్వశాంతి కోసం, భారతదేశానికి మంచి జరగాలి, భద్రంగా ఉండాలి, భవ్యంగా ఉండాలి, దివ్యంగా ఉండాలని కోరుతూ కొన్ని పూజా హవన కార్యక్రమాలు చేస్తున్నాం. శంకరాచార్యులు దేశ సమైక్యత కోసం పాటు పడ్డారు. ఏ ప్రదేశంలో ఉన్నా భారతీయత అనే తత్వానికి కంచిపీఠం మద్దతు ఇస్తుంది.

***ఆలయాల ఆస్తుల పరిరక్షణ, జమాఖర్చుల బాధ్యత సమస్యగా మారిందని అంటున్నారు. ఎన్నో ఆరోపణలు. కానీ దైవమాన్యాల రక్షణ హిందువుల సమష్టి బాధ్యత అనడంలో సందేహం లేదు. ఇది ఏ మార్గంలో జరగాలి?***

దేవాలయ ఆస్తులు, ఖర్చుల విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. మన పూర్వికులు ఇన్నిన్ని ఆస్తులు రాసిపెట్టినారు కనుకనే ఈ రోజున మనం ఇన్ని కల్యాణ మంటపాలు, కళాశాలలు, గోశాలలు వంటివన్నీ నడుపగలుగుతున్నాం. శ్రీకృష్ణదేవరాయలు వంటి పాలకులు, మన తాతముత్తాతలు గుడి కట్టినప్పుడు ఎంతో కొంత భూమి ఇచ్చారు. అదికూడా ఆత్మనిర్భర్ భారత్ అనుకోవచ్చు. ఆలయాలు కూడా ఆత్మనిర్భర్‌గా ఉండాలని ఆ ఏర్పాటు చేశారు. దానికి మనం సరైన చట్టాలు నిర్మించుకోవాలి. దాతల ఉద్దేశం ధర్మ

ప్రచారం. అందు కోసం మంచి ప్రచారకులను తయారు చేయడానికి, మంచి గురువులను, అక్కడక్కడ మంచి పండితులను తయారుచేయడానికి వారు ఆస్తులు ఇచ్చారు. మనం సైంటిస్టులను తయారుచేస్తున్నాం, ఆర్టిస్టులను తయారుచేస్తున్నాం, కానీ ధర్మ ప్రచారం విషయంలో దూరంగా ఉన్నాం. అందుకని మన ఆర్ట్ ఏదైతే ఉందో 64 కళలంటారు. ఈ కళలన్నీ ప్రచారం చేయటానికి ఆసేతు శీతాచలం వైష్ణవీదేవి, జగన్నాథపురి, కామాఖ్య, దూరదూర ప్రాంతాలలో ఉండే దేవాలయాలు కూడా అక్కడ ధర్మప్రచారం కోసం పనిచేయాలి. లౌకిక విద్య కోసం మనం పని చేస్తున్నాం. సరస్వతీ శిశుమందిరాలు కావచ్చు, శంకరా హైస్కూల్స్ కావచ్చు, దీంట్లో అక్షర విద్య పెరిగింది. అది ఉపాధి. కానీ ఈ శాస్త్రాలను, పురాణాలను ప్రచారం చేయాలి. గుళ్ల జీర్ణోద్ధారణ, నిత్యం ధూప దీప నైవేద్యాల ఏర్పాటు అందుకే. కళాసంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటుచేయటం, ధ్యానం, యోగ ఇవన్నీ నేర్పించటం అందులో భాగమే. ఒక విషయం గుర్తు చేస్తాను.

ఈ డిసెంబర్ 27వ తేదీన కంచిస్వామి శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామివారి ఆరాధన కార్యక్రమం– మార్గశిర కృష్ణ ద్వాదశి. ఆ రోజు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో రెండువందలకు తక్కువ లేకుండా తెలుగు సాహిత్యం ఆధారంగా కార్యక్రమాలు నిర్వహిస్తారు. తెలుగులో మహాభారతం వ్రాసి వెయ్యి సంవత్సరాలయింది. కిందటి సంవత్సరం కాకినాడలో దీని మీద కార్యక్రమం చేశాం. ఇపుడు, వ్యాసభారతం కార్యక్రమం పెట్టి పిల్లల చేత, సరస్వతీ శిశుమందిర్, మనకు తెలిసిన బడులలో కార్యక్రమం నిర్వహిస్తారు.

***ఆలయ నిర్వహణ గురించి ఒక కోర్సు ప్రవేశపెట్టే యోచన ఉందని అంటున్నారు. మంచి ఆలోచన. ఏమిటది?***

టెంపుల్ మేనేజ్‌మెంట్ కోర్సు. భాగ్యనగరంలో ఉండే కొందరు విశ్రాంత ఉన్నతాధికారులు– ఐఏఎస్‌వారు, సిద్ధం చేశారు. భాగ్యనగర్‌లోని భద్రుకా కాలేజీలో ప్రారంభమవుతుంది. ఎంబీఏ దాకా ఉంటుంది. పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్‌లు ఇస్తారు. భక్తులు, విశ్రాంత అధికారులు, ఇంకా పనిచేస్తున్నవారు అందరూ కూడా తరగతులు తీసుకుంటారు. ధర్మకర్తమండలి కోసం కోర్సు కూడా ఉంటుంది.

***హిందూ ఆలయాల్ని దేవాదాయ, ధర్మాదాయ శాఖల నుంచి తప్పించాలని వాదన ఉన్నది. ఒకవేళ తప్పిస్తే ఆ నిర్వహణ బాధ్యతను మఠాలు స్వీకరిస్తాయా?***

ఇప్పటికి మనం అనుకున్నది మంచిగా జరగాలని కోరుకుందాం. తర్వాత అది ఎలా వస్తుందో అప్పుడు చూద్దాం.



***హిందూ దేవాలయాల ఆదాయం పక్క దారులు పడుతున్నదని ఆరోపణలు వస్తున్నాయి. ఈ నిధుల మళ్లింపు పట్ల హిందువులలో ఉన్న మనస్తాపం గురించి ఆధ్యాత్మికవేత్తలు, ధార్మిక సంస్థలు ఏమంటున్నారు?***

ధర్మప్రచారం చేసే అవకాశం గుడి ద్వారా మాత్రమే ఉంది. దీన్ని కూడా పోగొట్టుకుంటే మనం ధర్మానికి దూరమవుతాం. కాబట్టి ఈ దేవాలయ ఆస్తులు, ఆదాయం ధర్మప్రచారం కోసం వినియోగించాలి. సోషల్ డెవలప్‌మెంట్ పేరుతో దేవాలయం డబ్బులు ఇలా ఖర్చుపెడుతూ ఉంటే సమాజం ధర్మానికి దూరమ వుతుంది. ప్రభుత్వం నిర్వహించే సామాజిక కార్యక్రమాలు ప్రభుత్వ వ్యయంతోనే జరగాలి. ఆలయం డబ్బును గోసంరక్షణ, సంస్కృత భాషా ప్రచారం, పిల్లలకు ధర్మపరిచయ తరగతులు నిర్వహించేందుకు వినియోగించాలి. గుడి ద్వారా ఏదైతే చైతన్యం, స్ఫూర్తి, సందేశం ఆశిస్తామో దానికోసం ఆ ఆస్తులు పెరగాలి కూడా. భవన నిర్మాణం అవసరం. కానీ భావనా నిర్మాణం ఇంకా ముఖ్యం. అప్పుడే భువన నిర్మాణం జరుగుతుంది. మంచి అమ్మాయి, మంచి కోడలు, అందరూ కూడా మంచిగా రావడానికి, మంచిగా కుదరడానికి ఈ భక్తి, సదాచారం రావడానికి దేవాలయ ఆస్తుల్ని ఇలా ఖర్చుపెట్టాలి. ఒక కచేరీ చేసినపుడు వయోలీన్, మృదంగ సహకారం ఎలా ఉంటుందో అలాగే ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా అది భక్తుల సహకారంతో జరగాలి. అందుకే పీపీపీ మోడల్ అవసరం. భారతీయ విజ్ఞానం, విశ్వాసం ఏదైనా సరే దానిని ప్రచారం చేయడానికి ఆ డబ్బు, మానవశక్తి వినియోగించాలి. దీనికోసం ఒక మంచి ప్రణాళిక తయారు చేయాలి. అప్పుడే ధర్మప్రచారం పూర్తిగా జరుగుతుంది. లేకపోతే ఏదో బిల్డింగ్‌ను మనం కాపాడుతున్నట్లు ఉంటుంది.

***శిల్పశాస్త్రం, ధర్మం వంటి కీలక విషయాల పురోగతికి కంచిమఠం కృషి చేస్తున్నది. దాని గురించి నాలుగు మాటలు...***

సంగీత, సాహిత్య పరిచయం, వాస్తు పరిచయం, ఆహార నియమం ఇవన్నీ నేర్పించాలి. గణపతి స్థపతిగారి ద్వారా 20 ఏళ్ల క్రితం భాగ్యనగరంలో 600 మంది పిల్లలకు శిల్పశాస్త్ర పరిచయ కార్యక్రమం నిర్వహించాం.

కేరళలో గ్రామీణ ప్రాంత అర్చకస్వాముల కోసం– దేవపూజా స్కీమ్–వంద దేవాలయాలలో మొదలైంది. వారిని నంబుద్రి తిరుమేని అంటారు. గురువాయూర్, శబరిమలై వంటి ప్రసిద్ధ దేవా లయాలలో అర్చకులకు సౌకర్యాలు ఉంటాయి. అందుకే పల్లెటూర్లలో అర్చకత్వం చేస్తున్నవాళ్ల కోసం ట్రస్ట్ ద్వారా నెలకు మూడువేల రూపాయలు ఈ స్కీమ్ కింద ఇస్తున్నాం. ఏ శంకరాచార్యులైతే కదిలి భారతదేశం మొత్తం తిరిగి ధర్మప్రచారం చేశారో ఆ కేరళలో ధర్మప్రచారం మిగిలినచోట్ల కంటే ఇంకా గట్టిగా చేయవలసి వస్తున్నది.

– గోపరాజు నారాయణరావు
కుర్రా దుర్గారెడ్డి






# భావములోన బా

తిరుమల అంటేనే మనసు పులకరిస్తుంది. తిరువేంకటాద్రీశుడి దర్శనం అంటే హృదయం ఉరకలేస్తుంది. వేంకటాచలపతి మకాం – పేరుకే ఏడుకొండలు. నిజానికవి దిగంత పరివ్యాప్తమైన ఆధ్యాత్మిక అనంతగిరులు. అక్కడ ప్రతి ప్రవాహం సాలగ్రామ స్వరూపం. ప్రతి తరువూ తపోదీక్షలో తరిస్తున్న మహర్షే. పశుపక్ష్యాదులన్నీ దేవతా స్వరూపాలే. ప్రతి జలపాతం బ్రహ్మ కడిగిన పాదాల బంగారు జలమే. అణువణువూ ఆవహించేది ప్రణవనాదమే. అక్కడ అడుగుపెట్టే ప్రతి హృదయం బంగారు వాకిలై స్వామిని ఆర్తితో కీర్తిస్తుంది. ఆ చిన్నపాటి దర్శనానికే అలౌకిక తన్మయత్వంలో పులకించి పరవశించిపోతుంది. దీప కాంతిలో శోభాయమానంగా మెరిసిపోతున్న మూడు నామాలవాడిని, ఆ వేయి నామాల రేడుని, సిరుల సింగార రాయుడిని కళ్ళ నిండా, గుండెలనిండా, మనసు నిండా నింపుకుని పొంగి పరవశించిపోతుంది.

నిత్య చైతన్య మూర్తికి మేలుకొలుపు తతంగం ఏమిటి? నిరంతర నిర్నిద్రుడికి పవళింపు సేవలేమిటి? సూర్యచంద్రులే నేత్ర ద్వయమైన స్వామికి ఉదయాస్తమయాలేమిటి? కుంచెకోలతో వాకిలి గడియ తెరిచింది మొదలు.. “కౌసల్య సుప్రజా రామా” అని అమ్మ పేరుతో మొదలయ్యే సుప్రభాతం లగాయతు.. స్వామి అలసి సొలసి బడలికతో కాసేపు అలా నడుము వాల్చేందుకు పవళింపు సేవ వరకు స్వామివారి కార్యకలాపాలన్నీ భక్తుడి నయనానందం కోసమే. వారి ఆత్మానంద పరమార్థమే. భక్తుడంటే ఆయనకంత అక్కర. చెప్పలేనంత ఔదార్యం. మాటలకందని వాత్సల్యం. ఆ విగ్రహాలు.. ఆ నగా నట్రా ధగధగలు.. ఆ అలంకారాలు, ఆ



# ...యామునందున..!!

మందిరాలు.. ఆ సేవలు.. ఆ నివేదనలు, ఆ కైంకర్యాలు ఆ ఉత్సవాలు.. మహిమోపేతమైన వేల సంవత్సరాల మహత్తర అస్తిత్వాన్ని, పూర్వయుగాల అపురూప సత్యసౌందర్యాల వైభవాన్ని ముందుతరాలకు మౌనంగా అందిస్తున్నట్టే అనిపిస్తుంది. ఆ పావన చరితని ఎన్నిసార్లు విన్నా, ఎంత తెలుసుకున్నా ఆ వైభోగానికి, వైభవానికి అంతెక్కడ? పదివేల శేషుల పడగల మయమూ.. బ్రహ్మాదుల కపురూపమూ.. అఖల మునులకు నిత్యనివాసమూ అయిన ఆనంద నిలయం నిజంగా నిత్యకల్యాణం.. పచ్చతోరణం.. !! భౌతికతకు అతీతమైన ఆ గాఢమైన దర్శనం, సందర్శనం –అద్వితీయం !!

పల్లవరాణి సామవాయి క్రీ.శ.614లో మొట్టమొదటిమారుగా శ్రీవేంకటేశ్వరస్వామిని పోలిన రజత విగ్రహాన్ని తిరువిలాన్ కోయిల్ (తిరుమల ఆలయం స్నపన మండపం)లో 'మణవాళపెరుమాళ్' పేరుతో స్థాపన చేసింది. ఇందుకే ఆ మండపాన్ని కట్టి ఉంటారని అంటారు. 47 కళంజుల బంగారంతో విలువైన మణిమాణిక్యాలతో అనేక ఆభరణాలు ఇచ్చింది. పురట్టాశి మాసంలో తొమ్మిది రోజుల బ్రహ్మోత్సవాన్ని ఏర్పాటుచేసింది. ఇలా 7వ శతాబ్దకాలం నాటికే సాంవత్సరికోత్సవం అనే పేరుతో పురట్టాసి (భాద్రపదం) లో బ్రహ్మోత్సవం నిర్వహించేవారని తెలుస్తోంది.

**ఈ శ్రీనివాసుడు ఎప్పటివాడు?**

భవిష్యోత్తర పురాణం ప్రకారం తొండమాన్ చక్రవర్తే శ్రీవేంకటేశ్వర దేవాలయాన్ని, విమానాన్ని, రెండు గోపురాలను, మూడు ప్రాకారాలను, కొండదారిపై విశ్రాంతి మంటపాలను, లోపలి సౌధాలను ఇతరమైన వసతులను కూడా నిర్మించాడు.


శ్రీ వేంకటేశ్వరస్వామి చిరునగవులతో ఆనంద నిలయంలో శిలామూర్తిగా విరాజిల్లుతున్నాడు. చరిత్రకు అందని కాలం నుంచి స్వామి తిరుమలపై చతుర్భుజుడై శోభిల్లుతున్నాడు. విమాన వేంకటేశ్వరుడుగా బంగారుమేడలో కొలువై ఉన్నాడు. ఈ మందిరాన్ని ఆనందనిలయమని భక్తులు కీర్తిస్తున్నారు. శంఖాన్నీ చక్రాన్నీ వదలి, లక్ష్మీదేవిని పద్మావతిని వక్షఃస్థలంలో ధరించి ఉన్నాడు. దక్షిణహస్తం (కుడిచేయి) తో సకల జీవులకు తన పాదములే శరణ్యమని చూపిస్తున్నాడు. వామహస్తాన్ని (ఎడమచేయి) కటిభాగం (మోకాళ్లపై) ఉంచి, తన పాదాలను ఆరాధించమని మౌనంగా బోధిస్తున్నాడు. శ్రీవారి పాదాలను వేడుకొన్న భక్తులకు ఈ సంసారం ఒక సముద్రమైనా, నడుములోతే అవుతుందని సందేశం ఇందులో ఇమిడి ఉంది.

రాజరాజచోళుడు 1 –ఈయన రాజ్యం చేసిన 16వ సంవత్సరంలో పరాంతకదేవీ అమ్మన్ శ్రీవేంకటేశ్వరస్వామికి ముఖాలంకార పట్టం సమర్పించింది.

మూడవ రాజరాజచోళుడు, మొదటి జటావర్మ సుందరపాండ్యుడు, వీరనరసింహదేవ యాదవ రాయలు, విజయగండ గోపాలుడు మొదలైన వారు 13వ శతాబ్దంలో ఆంధ్ర, కర్నాటక, తమిళ రాజ్యభాగాలను పాలించారు.

వీరి కాలంలో విమాన ప్రదక్షిణ రెండవ ప్రాకారానికి ఆనుకొని ఆగ్నేయదిశలో వంటశాలను, ఆ ప్రాకారానికి పడమటి దిక్కున ఒక పొడవైన మంటపాన్ని, యాగశాలను కొన్ని గదులను నిర్మించారు. పడమటి దిక్కులోనే ఒక చిన్నమందిరం ఉన్నది. దీనిలోనే బ్రహ్మోత్సవం ప్రారంభమైన రోజు మొదలు దీపావళి వరకు శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులను వేంచేపు చేసి ఉంచేవారు.

దీపావళిరోజున స్నానానంతరం ప్రసాదాలను, పణ్యారాలను ఆరగింపుచేసి గర్భాలయంలో ప్రవేశపెడతారు. ఆ సమయంలో తిరుమామాణి మంటపానికి ఎదురుగా వంశపారంపర్యంగా విధులను నిర్వహిస్తున్న ఉద్యోగులను ప్రత్యేకంగా



**డా. ఆకెళ్ల విభీషణ శర్మ**
సంచాలకులు, అన్నమాచార్య ప్రాజెక్టు, టి.టి.డి.

సమావేశపరిచేవారు. దేవాలయంలో కార్యనిర్వహణం చేస్తున్నవారు కూడా ఈ సమావేశంలో పాల్గొంటారు. దీన్ని ఆస్థానం అంటారు. ఈ సమయంలో యాగ శాలలో శ్రీరాముడు తదితర దేవతల విగ్రహాలను వేంచేపు చేస్తారు. కేవలం మూలమూర్తితోపాటు భోగ మూర్తి రజత విగ్రహాలు, ఉగ్రమూర్తి గర్భాలయంలో ఉంటారు. ఉత్తరం వైపు వంటశాలకు వెళ్లే ప్రవేశ ద్వారం వద్ద వకుళమాత శిలావిగ్రహం ప్రతిష్ఠించారు. వకుళమాత శ్రీ వేంకటేశ్వరస్వామిని సేవించిన తల్లి. భోజనావసరాలను ఆమె సమకూరుస్తుంది. అందుకే వంటశాల వద్ద ప్రతిష్ఠించారు.

శ్రీ రామానుజ సన్నిధి హుండీకి ఎదురుగా ఉన్నది. దీనికొక చిన్న దారు నిర్మిత ద్వారం ఉన్నది. ఈ గదిలోనే శ్రీ అన్నమాచార్యులు, ఆయన కుమారుడు పెద తిరుమలాచార్యులు, వారి కుమారుడు చిన్న తిరుమలాచార్యులు రచించిన 18,000 సంకీర్తనలు 3,000 తామ్రఫలకాలపై లిఖించి భద్రపరిచారు. శాసనాలలో ఆ గదిని తాళ్లపాక వాగ్గేయకారుల 'సంకీర్తనల భండారం'గా పేర్కొన్నారు. వారి వారసులు ఈనాటికీ ఉదయాస్తమాన వేళల్లో పాటలు పాడుతున్నారు.

**ఉత్సవాల శకం**

శాసన ఆధారాలను పరిశీలిస్తే – పెదతిరుమలా చార్యులు క్రీ.శ. 1539 (అచ్యుతరాయల కాలం)లో 2,000 వరహాల మూలధనంతో ఆణిమాసంలో (జ్యేష్ఠమాసం) 13 రోజులపాటు బ్రహ్మోత్సవం ఏర్పాటు చేశాడు. మొత్తంమీద విజయనగర పరిపాలకుల కాలంనాటికి చైత్రం, జ్యేష్ఠం, ఆషాఢం, శ్రావణం, భాద్రపదం, అశ్వయుజం, కార్తీకం, పుష్యం, మాఘం, ఫాల్గుణం, (వైశాఖ, మార్గశిర మాసాలలో తప్ప) మాసాలలో 10 బ్రహ్మోత్సవాలు జరిగేవని తెలుస్తోంది.


బ్రహ్మోత్సవం తరువాత చెప్పుకోదగ్గ ఉత్సవం పవిత్రోత్సవం. ఆగమోక్త నిత్య పూజోపచారాల విధులను విధివిధాన కృత్యాలనాచరించడంలో తెలిసో తెలియకో దొరలిన మంత్రలోప, క్రియాలోప, భక్తిహీనములైన అపచారాలను మన్నింపమని దైవాన్ని ప్రార్థించే క్రియాకలాపం పవిత్రోత్సవం. ఇది సాంవత్స రికోత్సవం. ప్రప్రథమంగా వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో సాళువ మల్లయదేవ మహారాజు క్రీ.శ.1463 సం.లో (నెం.157–టి.టి.) ఐదురోజుల మహోత్సవంగా ఏర్పాటు చేశాడు. తదనంతర కాలంలో ఈ ఉత్సవాన్ని గురించిన ఆధారాలు ఉన్న శాసనాలు లభ్యం కాలేదు.

అధ్యయనోత్సవం, డోలోత్సవం ఆయా కాలాలలో ఏర్పాటయ్యాయి. శ్రీవేంకటేశ్వరస్వామికి, అలమేలుమంగలకు క్రీ.శ.1535లో అచ్యుత దేవరాయులు 5 రోజుల పాటు లక్ష్మీదేవి మహోత్సవం జరిపించేందుకు కొండవీడు ప్రాంతం నుండి '300 రైఖైపొన్నుల' (ఆ కాలంనాటి నాణేలు) సాంవత్సరిక ఆదాయం ఏర్పాటు చేశాడు. నేడు ఆర్జితసేవగా జరుపుతున్న కల్యాణోత్సవం మొదట్లో బ్రహ్మోత్సవంలో ఒక రోజు జరిగేదని, ఆపై ప్రత్యేక ఉత్సవంగా ఐదు రోజులు నిర్వహించేవారని తెలుస్తోంది. క్రీ.శ.1536లో తాళ్ల పాక పెదతిరుమలయ్య కుమారుడు తిరువెంగళ నాథుడు (చిన్నన్న) ఫాల్గుణమాసంలో శ్రీనివాసునికి ఐదురోజులు ఉత్సవంగా ఏర్పాటు చేశాడు.

**నెలనెలా ఉత్సవాలు**

ఇవే కాకుండా ప్రతినెలా జరిగే ఉత్సవాలు కూడా తిరుమలలో శ్రీవేంకటేశ్వర స్వామికి వైభవంగా జరిగేవి. పన్నెండు మాసాల సంవత్సరంలో ప్రతి మాసంలో వచ్చే 13 అమావాస్యలు, 13 పౌర్ణమిలు, 25 దశములు, 25 ఏకాదశులు, 25 ద్వాదశులు, 13 శ్రవణాది కొన్ని ముఖ్యమైన నక్షత్రయుక్త దినాలలో ప్రత్యేక పూజలు శ్రీవేంకటేశ్వర స్వామికి జరిగేటట్లు భక్తులు ఏర్పాటు గావించారు.

ఇక ఒకరోజు జరిగే ఉత్సవాలు ఉన్నాయి. వాటిల్లో– శ్రీజయంతి, ఉట్ల ఉత్సవం, ఉత్థాన ద్వాదశి, దీపావళి, మకర సంక్రమణం, ఉగాది, శ్రీరామనవమి మొదలైన ఉత్సవాలు ఒక్కరోజు మాత్రం వైభవోపేతంగా జరుగుతాయి. మొత్తంపైన



సంవత్సరం పొడవునా తిరుమలలో శ్రీవేంకటేశ్వర స్వామికి అన్నీ పండుగ రోజులే. ఈనాడు జరిగే ఉత్సవ దినాలతో పోలిస్తే విజయనగర రాజుల కాలం నాటి వైభవం ఉచ్ఛస్థితిలో ఉండేదని చెప్పక తప్పదు. బహుశా అందుకే సంవత్సరంలో 365 రోజులు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం పచ్చటి తోరణాలతో ఆలరారడంవలన 'నిత్యకల్యాణం పచ్చతోరణం' అనే నానుడికి వచ్చిందనిపిస్తోంది.

**14వ శతాబ్దం నుంచి పూదోటలు**

నిత్యదైవార్చన సమయంలో పూజార్థం, ఉత్సవ సమయాల్లో అలంకరణార్థం, దేవాలయ ప్రాంగణంలో అలంకరణకోసం అధిక మొత్తంలో పుష్పాల ఆవశ్యకత ఏర్పడ్డంతో తిరుమలలోనే, దేవాలయ పరిసర ప్రాంతంలోనే పూదోటలను పెంచి దేవాలయానికి సమర్పించేవారు. తిరుమలలో పుష్ప ఉద్యానవనకృషి ప్రస్తావన క్రీ.శ. 1300 (శాసనం నెం.125–జి.టి.)లో లభ్యమైంది. ఆ తరువాతి కాలంలో అనేకపూదోటలు వెలిశాయి (ఈ పూదోటల చరిత్ర చాలా ఉంది).

**ఏ విగ్రహాలు ఏ మూర్తులవి?**

తిరుమలలో నెలకొన్న శ్రీవేంకటేశ్వరుడిని స్వయంభువుగా విశ్వసిస్తారు. గర్భాలయంలోని ధ్రువమూర్తి పేరు తిరువేంకట ముడయాన్. అంతేకాకుండా గర్భాలయంలోని ప్రతినిధులుగా ఆలయ అర్చన పద్ధతులలో పూజకు అనుకూలంగా నాలుగు మూర్తులు ఆలయంలో ఉన్నాయి.


ఆలయంలోని మరో మూర్తి భోగశ్రీనివాసుడు. ఆగమ పరిభాషలో కౌతుక బేరం అంటారు. వెండితో చేసిన మూర్తి. మూల విగ్రహానికి అచ్చంగ ప్రతిరూపంగా ఉంటుంది. నాలుగు చేతులతో నిలుచున్న మూర్తి. ఈ విగ్రహాన్నే పల్లవరాణి సామవై స్థాపన చేసినట్లు శాసనాధారం. ప్రతిరోజు ప్రాతఃకాలంలో ఈ మూర్తికి అభిషేకం జరుగుతుంది. కాని ధ్రువమూర్తికి ఒక్క శుక్రవారం జరుగుతుంది. ఏకాంతసేవలో రాత్రి పవళింపు ఈ భోగమూర్తికే. సంవత్సరంలో ఒక్క ధనుర్మాసంలో మాత్రమే కృష్ణమూర్తికి స్నానం ప్రత్యేకంగా జరుగుతుంది.

ఆలయంలో ఉన్న మరోమూర్తి కొలువు శ్రీనివాసుడు. ఆగమ పరిభాషలో బలిబేరం. ప్రతిదినం తోమాల సేవానంతరం తిరమామణి మండపంలో స్వామి కొలువు జరుగుతుంది. కొలువు శ్రీవేంకటేశ్వరస్వామిని సింహాసనంపై ఆసీనుని చేసి పంచాంగ శ్రవణం జరిపిస్తారు. స్వామికి ముందటి రోజు ఆదాయ వ్యయాల లెక్కలు చెప్పి పూజ కోసం అనుమతి తీసుకుంటారు.

ఆలయంలో ఉన్న ఇంకోమూర్తి ఉగ్ర శ్రీ వేంకటేశ్వరస్వామి. ఒకటిన్నర అడుగుల పొడవు ఉంటుంది. వేంకటత్తు రైవర్ అని పేరు. ఈ మూర్తి మొదట్లో ఉత్సవమూర్తిగా చెలామణి అయ్యేది. కాని ఒకానొకప్పుడు ఆలయంలో అగ్ని ప్రమాదానికి గురి అవడం కారణంగా గర్భగుడిలోకి ఈ మూర్తి చేరింది. కైశిక ద్వాదశి నాడు మాత్రమే ఉదయాత్పూర్వం ఊరేగింపును తీస్తారు. ద్వాదశ ఆరాధన, ముక్కోటి ద్వాదశి పూజలందుకుంటాడు.

**సీతారామలక్ష్మణుల సహితం**

ధ్రువమూర్తి అంటూ మూలవిగ్రహానికి అచ్చంగ ప్రతిరూపంగా ఉండే మరోమూర్తి మలయప్ప లేక ఉత్సవమూర్తి. ఈ స్వామిని మలైకినియ నిన్ర పెరుమాళ్ అని శాసనాలు పేర్కొంటున్నాయి. రెండు చేతులలో ఒకదానిలో శంఖం, మరోదానిలో చక్రం ఉండి నాలుగుచేతులు కలిగి, నిలుచున్నటువంటి మూర్తి. క్రింది రెండు చేతులతో ఒకచేయి వరదహస్తం, మరోచేయి కటిహస్తం. శ్రీదేవి, భూదేవి విగ్రహాలు పక్కనే ఉంటాయి. మలయప్ప ప్రస్తావన క్రీ.శ.1339 సం.లో మొదటి మారుగా కనిపిస్తుంది. కల్యాణోత్సవం మొదలైన ఉత్సవాలకు ఊరేగింపులకు ఈ స్వామిని తీసుకువస్తారు. ఈ విగ్రహాలే కాకుండా తిరుమల ఆలయంలో శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రకటించే శ్రీకృష్ణ, శ్రీరామ, సీతాలక్ష్మణ, సుగ్రీవ మొదలైన విగ్రహాలు వున్నాయి.



**ఆదాయవ్యయాలు ఇలా...**

శాసనాలను పరిశీలిస్తే తిరుమల ఆలయం పరిపాలనా విషయాలు తిరుచానూరు సభవారు మొదట్లో చూసేవారని, ఆ తరువాత తిరుమలలోనే స్థానత్తారులు చూసేవారని, తెలుస్తోంది. వీరు శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆదాయాన్ని దేవదాన గ్రామాలలో నీటివనరుల కోసం ఖర్చు చేయడం, వాటినుండి వచ్చే అధికరాబడితో మరిన్న కైంకర్యాలు చేయడం జరిగేది. అవసరమైనపుడు దేవదాన గ్రామాల్లోని కాలువలకు పూడిక తీయించడం వంటి కార్యక్రమాలు జరుగుతూ ఉండేవి. తద్వారా వ్యవసాయం మీద వచ్చే రాబడికి లోటు ఉండేది కాదు. అందుచేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి జరిగే కైంకర్యాలు సక్రమంగా జరిగేవి.

**ఉత్సవాల్లో నృత్యగీతాలు**

విజయనగర రాజులు కళలను పోషించారు. అచ్యుతరాయలు క్రీ.శ.1531 (నెం.1-జి.టి) లో తిరుమల ఆలయంలో నృత్యసేవ చేసుకొంటూ జీవించమని ముద్దుకుప్పాయిని నియోగించాడు. అచ్యుతరాయలు హనుమత్సాని అనే ఆమెను కూడా స్వామిసేవకై పంపాడు. తిరుమల స్వామివారు తిరువీథులలో ఊరేగేటపుడు ఆనైమాది అనే నాట్యకత్తె క్రీ.శ.1486లో శ్రీవేంకటేశ్వరస్వామి సేవ చేసుకొనేదని తెలుస్తోంది. గ్రీష్మోత్సవం 20 రోజులు తిరుమంజన వేళలోను, ఆడినాళ్లలో జరిగే బ్రహ్మోత్సవాలలోను ఇద్దరు విద్వాంసులు సంకీర్తనను పాడేవారు. వారికి జీతభత్యాలు కూడా తాళ్లపాకవారు ఏర్పాటు చేశారని తెలుస్తోంది. తిరుమలలో ఇప్పుడు జరిగే కల్యాణోత్సవ ప్రదేశమును "చంపకప్రదక్షిణం" అని అంటారు. ఆ ప్రదక్షిణంలో స్వరసహితంగా సంగీత లేఖనం ఉన్న రెండు రాతిబండలు లభ్యమయ్యాయి. ఇవి 15-16 శతాబ్దాల కాలంనాటి వని తెలుస్తోంది. క్రీ.శ.1491లో వేంకటేశ్వర మాహాత్మ్యాన్ని పసిండి వేంకటత్తురైవర్ రచించి, చదివి వినిపించేవాడని తెలుస్తున్నది.



**ఏడుసార్లు వచ్చిన చక్రవర్తి**

శ్రీకృష్ణదేవరాయలు శ్రీ వేంకటేశ్వరస్వామికి అనన్యభక్తుడు. తన పరిపాలనా కాలంలో ఏడుసార్లు తిరుమల యాత్రచేసి, స్వామిని దర్శించి, విలువైన కానుకలు సమర్పించినాడు. కనకాభిషేకం చేయించాడు. శ్రీవారి ఆనందనిలయ విమానమునకు మూడవసారి బంగారుపూత వేయించాడు. తను రచించిన 'ఆముక్తమాల్యద' ప్రబంధాన్ని వేంకటేశ్వర స్వామికి అంకితమిచ్చి కృతార్థుడైనాడు. కనకాభిషేకము చేయడానికి ప్రత్యేకంగా బంగారు వేంకటేశ్వర నాణెములను ముద్రింపించాడు. ఇటువంటి 30,000 నాణెములతో వేంకటేశ్వర స్వామికి కనకాభిషేకం చేయించాడు. తర్వాత ఈ బంగారు నాణెములు వేంకటేశ/శ్రీనివాస నాణెములను పేరుతో చెలామణిలోకి వచ్చి ప్రసిద్ధమయ్యాయి.

కళింగరాజ్య విజయానంతరం కృష్ణదేవరాయలు పొట్నూరులో విజయస్తంభం నాటించి సింహాచలం నుండి అయిదవసారి తిరుమలయాత్ర చేశాడు. ఈ యాత్రలో రాయలు శ్రీవారి ఆనందనిలయ విమానానికి మూడవసారి బంగారుపూత వేయడానికి 30,000 వరహాలు బంగారు వేంకటేశ నాణెములు శ్రీవారి భండారమునకు సమర్పించాడు. ఇందుకై శాసనం వేయించాడు. ఆనందనిలయ విమానము బంగారుపూత పని 9-9-1518 నాటికి పూర్తి అయింది.



# కాకులు దూరని క్షేత్రం
# కోటప్పకొండ


కాకులు దూరని కారడవి అనే పదం మీరు వినే ఉంటారు. కానీ కాకులు వాలని కొండ గురించి ఎప్పుడూ విని ఉండరు. అవును.. ఈ కొండపై కాకులు వాలవు. సాధారణంగా కొండ ప్రాంతాలపై ప్రతి చెట్టుపై కాకులు కనిపిస్తాయి. కానీ గుంటూరు జిల్లా నరసరావు పేటకు సమీపంలో ఉన్న కోటప్ప కొండపై మాత్రం కాకులు వాలవు. కొండ ఎక్కుతున్నప్పుడు దారిలో అనేక కాకులు కనిపించినా కొండపై మాత్రం ఒక్క కాకి కూడా మనకు కనిపించదు. ఇప్పటి వరకూ ఈ కొండపై కాకులు వాలిన దాఖలాలు లేవు. అసలు ఈ కొండపై కాకులు వాలకపోవడానికి కారణం ఏమిటి? అనే ప్రశ్నకు సమాధానం తెలియాలంటే ముందుగా కోటప్ప కొండ చరిత్ర గురించి తెలుసుకోవాలి.



**కోటప్ప కొండ చరిత్ర**

దక్షయజ్ఞాన్ని భగ్నం చేసిన తరువాత మహాశివుడు చిన్న బాలుడిగా మారి కైలాసంలో దక్షిణామూర్తిగా తపస్సు చేస్తాడు. ఆ సమయంలో బ్రహ్మదేవుడు దక్షిణామూర్తిని దర్శించి తనకు జ్ఞాన బోధ చేయమని కోరుతాడు. అందుకు పరమశివుడు బదులిస్తూ త్రికుటాచలంకు వస్తే జ్ఞానాన్ని ప్రసాదిస్తానని చెప్పడంతో బ్రహ్మ ఇతర దేవతలతో కలిసి వెళ్లి అక్కడ జ్ఞానం పొందుతాడు. ఆ ప్రదేశమే పాత కోటప్ప కొండగా పిలవబడుతుంది.

కోటప్ప కొండను ఎటువైపు నుంచి చూసినా మూడు శిఖరాలు కనిపిస్తాయి. ఈ మూడు శిఖరాలను బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులుగా భావిస్తారు. అందుకే ఈ కొండను త్రికుటేశ్వరంగా, ఇక్కడ కొలువైన స్వామి వారిని త్రికుటాచలేశ్వరునిగా, త్రికోటేశ్వరుడిగా కొలుస్తారు. త్రికుటేశ్వర పర్వతాలకు సమీపంలో కొండకావూరులో సుందుడు అనే యాదవుడు తన భార్య కుందిరితో కలిసి జీవించేవాడు. ఓ రోజు సుందుడు పశువులను కాచుకుంటూ రుద్రకొండపై ఉన్న త్రికుటేశ్వరున్ని దర్శించి సేవిస్తాడు. ఆ తరువాత సుందుడు భార్యకు కుమార్తె జన్మిస్తుంది. ఆమెకు గొల్లభామ అని పేరు పెడతారు. ఆమె జన్మించిన తరువాత ఆ కుటుంబం సిరి సంపదలతో జీవిస్తుంది.


జస్టిస్ శ్రీ కొండా మాధవ రెడ్డి ఫౌండేషన్
(చారిటబుల్ ట్రస్ట్ సేవా (non-profit) సంస్థ)
జస్టిస్ శ్రీ కొండా మాధవ రెడ్డి ఫౌండేషన్ పూర్తిగా సేవా (non-profit) సంస్థ.
అనేక రకాల నైపుణ్యాలను గ్రామీణ యువతకు ప్రోత్సహించేవిధంగా
ఈ చారిటబుల్ ట్రస్ట్ అవకాశం కల్పిస్తున్నది.
జస్టిస్ కొండా మాధవ రెడ్డి గారి ఆశయ, ఆకాంక్షలకు అనుగుణంగా
ఈ ట్రస్టు ద్వారా కార్యక్రమాలు నిర్వహింపబడుతున్నాయి.
శ్రీ కొండా మాధవ రెడ్డి
చీఫ్ జస్టిస్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు
చీఫ్ జస్టిస్, బాంబే హైకోర్టు
ఫార్మర్ గవర్నర్ ఆఫ్ మహారాష్ట్ర
ఫౌండర్ ఛైర్మన్ ఆఫ్ సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్
R Foundation
ప్రభుత్వ బడులల్లో మరుగుదొడ్ల శుభ్రత
JKMR ఫౌండేషన్ ద్వారా
నైపుణ్యాభివృద్ధి శిక్షణ,
మరియు యువతకు ఉపాధి
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న
విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేత
దీపావళి శుభాకాంక్షలు.
కొండా విశ్వేశ్వర్ రెడ్డి, MP, చేవెళ్ల



# జై సోమనాథ్!



ద్వాదశ జ్యోతిర్లింగాలకు భారతభూమిలో విశేష ప్రాధాన్యం, పవిత్రత ఉన్నాయి. ఆ పన్నెండు క్షేత్రాలు సాక్షాత్తు సాంబశివుడి పాదస్పర్శతో పునీతమైనవేనని భక్తుల విశ్వాసం. జ్యోతిర్లింగం అంటే దీపస్తంభం. ఆద్యంతాలు లేనిది. శివకేశవులకు వాగ్వాదం వచ్చినప్పుడు శివుడు దీపస్తంభంగా అవతరించి, తన అంతం ఎక్కడ ఉన్నదో చెప్పమన్నాడనీ, ఏ దేవతా ఆ పని చేయలేకపోయారనీ పురాణం. జ్యోతిర్లింగాలన్నింటిలోను చంద్రుని పేరు మీద వెలసిన సోమనాథ్ జ్యోతిర్లింగం ప్రత్యేకమైనదిగా హిందూ పురాణాలు చెబుతున్నాయి.

ద్వాదశ జ్యోతిర్లింగాలలో సోమనాథ్ మొదటిది. పశ్చిమ గుజరాత్‌లోని ప్రభాస పట్టణంలో ఉంది. అదే సౌరాష్ట్ర ప్రాంతం. సరస్వతి, హిరణ్య, కపిల నదులు సంగమించే స్థలంలో వెలసింది. దీనిని కూడా త్రివేణి సంగమంగా ఆరాధిస్తారు. కృష్ణభగవానుడు రాజ్యం చేస్తున్న కాలంలో ప్రభాసక్షేత్రానికి విశేష ప్రాముఖ్యం ఉండేదని హరివంశ పురాణం చెబుతున్నది. కృష్ణుడు అవతారం చాలించినదీ ఈ క్షేత్రంలోనేనని నమ్ముతారు. అగ్ర జ్యోతిర్లింగం వెలసిన ఈ శైవక్షేత్రానికీ, విష్ణు అవతారం కృష్ణుడి జీవిత ఘట్టాలకీ అవినాభావ సంబంధం మరొక అద్భుతం.

ఆర్షవాఙ్మయంలో ప్రభాసక్షేత్రం గురించి అసంఖ్యాక ప్రస్తావనలు కనిపిస్తాయి. చరిత్రపుటలలో ఈ సోమనాథుడి ఉనికి వేయేళ్ల హిందూ ధార్మికపోరాటాన్ని ప్రతిబింబిస్తుంది. అంటే వేయేళ్ల సంక్షుభిత భారత సామాజిక చరిత్రకు ఇది ప్రత్యక్ష సాక్షి. ఈ ఆలయ 'చరిత్ర భారత స్వాతంత్ర్య ధర్మ చరిత్ర. ధర్మదీక్షా చరిత్ర. మధ్యయుగంలో విదేశీ దండయాత్రలకు గురి అవుతూ జాతి అల్లకల్లోలమవుతున్నపుడు ప్రాణం పోసి సమస్త శక్తులనూ సమీకరించి త్యాగమూర్తులై శత్రువులను ఎదుర్కొనేటట్టు చేసిన, ఉద్బోధించిన దేవత సోమనాథుడు. ఆనాటి భారతీయ జయధ్వానము 'జైసోమనాథ్' అంటారు వావిలాల సోమయాజులు ('సోమనాథ దేవాలయం' జాగృతి /4.9.1949).

సత్యయుగంలో చంద్రుడు బంగారంతో సోమనాథాలయాన్ని నిర్మించాడని పురాణాలు చెబుతున్నాయి. చంద్రుడికీ, ఈ ఆలయానికీ బంధం ఉందని పురాణ గాథ. దక్షప్రజాపతి 27 మంది కుమార్తెలను (ఇవే నక్షత్రాలు) చంద్రుడు వివాహం చేసుకున్నాడు. వారిలో రోహిణినే (రోహిణీ వృషభం/టారస్. ఒక నక్షత్ర కూటమి) ఎక్కువ ఇష్టపడుతూ 'రోహిణీ వల్లభుడు' అయ్యాడు. మిగిలిన కుమార్తెల గోడు విన్న ప్రజాపతి అల్లుడికి నచ్చచెప్పినా, ఫలితం లేకపోయింది. అందుకే రాజయక్ష్మ వ్యాధితో వెలుగును కోల్పోతావని శపించాడు. ఈ శాపం ఖగోళశాస్త్రాన్నీ, కాల నిర్ణయాన్నీ ప్రభావితం చేస్తుంది కాబట్టి శాంతింపచమని దేవతలు కోరారు. దీనితో శివుడిని పూజించమని చంద్రుడికి దక్షుడు సూచించాడు. చంద్రుడు పూజించాడు కాబట్టే ఆయన పేరుతో ఇది సోమనాథ్/సోమేశ్వరం అయిందంటారు. ఆ సమయంలోనే చంద్రుడు సరస్వతీ నదిలో స్నానమాచరించాడని ప్రతీతి.

మహా భారతంలోని ఈ గాథనే మహమ్మదీయ చరిత్రకారుడు అల్బెరూనీ ఉటంకించాడు. స్కాందపురాణంలోని ప్రభాసఖండం, శివపురాణం 13వ అధ్యాయం, రుగ్వేదం, భాగవతం సోమనాథ్‌ను ప్రస్తావించాయి. ఇక్కడి శివలింగంలో శ్యమంతకమణి ఉండేదని అంటారు. కృష్ణుని జీవితంతో ముడిపడి ఉన్న శ్యామంతకమణి రోజూ మణుగుల కొద్దీ బంగారం ఇస్తుందని పురాణాలు చెబుతాయి. ఈ లింగానికి అయస్కాంత శక్తి కూడా ఉండేదని చెబుతారు. అందుకే నాటి గర్భాలయంలో శివలింగం గాలిలో తేలియాడుతూ ఉండేదట.

త్రేతాయుగంలో రావణబ్రహ్మ వెండితోను, ద్వాపరంలో కృష్ణుడు చందనపు చెక్కలతోను నిర్మించారని గాథ. హిందూదేశంలో ఒకప్పుడు ఆలయమంటే సమాజ ధనాగారం. ఈ మాన్యం కోసం, ఇస్లాం వ్యాప్తి కోసం జరిగిన దాడుల వల్ల సోమనాథ్ ఆలయం మహమ్మదీయుల దౌష్ట్యానికి అనేక పర్యాయాలు బలైంది.

ఇరాన్ కవి ఒకడు షిరాజ్ నుంచి ఈ ఆలయ సౌందర్యం చూసేందుకు వచ్చాడు. ఇతడి కారణంగానే సోమనాథ వైభవం, సంపద ప్రపంచానికి వెల్లడైనాయి. మహమ్మద్ ఘజనీకి తెలిసింది కూడా ఈ మార్గంలోనే. ఒకటో భీమ పాలనా కాలంలో ఘజనీ (సాధారణ శకం 1024-26), ఆలయాన్ని దోచి (20 మిలియన్ దీనార్లు), లింగాన్ని బద్దలుకొట్టాడు. 1299లో అల్లా ఉద్దీన్ ఖిల్జీ పటాలం సేనాని ఉలూగ్‌ఖాన్ నాయకత్వంలో గుజరాత్‌ను ముట్టడించింది. వాఘేలా వంశ పాలకుడు కర్ణను జయించి, ఆ ఆలయాన్ని ధ్వంసం చేసింది. తరువాత కాలాలలో ముజఫర్ షా (1375), ఢిల్లీ బానిసరాజుల ఆఖరికి గవర్నర్ జఫార్ ఖాన్ (1395), మహమ్మద్ బెగాడా (1451), ఔరంగజేబ్ (1665) ఆలయాన్ని అపవిత్రం చేసి ధ్వంసం చేశారు. ప్రతీహార వంశీకుడు రెండో నాగభటరాజు ఈ ఆలయాన్ని సందర్శించినట్టు చెప్పుకున్నాడు. ఆంధ్ర శాతవాహన చక్రవర్తి వాసిష్ఠ పుత్ర పులుమావి సోమనాథ్ క్షేత్రంలో బ్రాహ్మణులకు భూదానం చేసినట్టు నాసిక్ గుహ శాసనం చెబుతున్నది. శంకర భగవత్పాదులు, 'సౌరాష్ట్ర దేశే విశదేతి రమ్యే/ జ్యోతిర్మయం చంద్ర:కావతంసమ్/భక్తి ప్రదానాయ కృపాతీర్థం/తం సోమనాథం శరణం ప్రపద్యే' అని స్తుతించారు. ఫాహియాన్, ఫెరిస్తా ఈ క్షేత్రం గురించి ప్రస్తావించారు. 'శరీరాన్ని త్యజించి వెళ్లిన ఆత్మలు సోమనాథుని చేరుకుంటాయని, ఆయనే వాటికి నూతన శరీరాలను ప్రసాదిస్తాడని హిందువులు నమ్ముతారని' ఫెరిస్తా రాశాడు.

మొత్తం 17 పర్యాయాలు ఈ ఆలయాన్ని పునరుద్ధరించారు. ఉజ్జయినిని పాలించిన విక్రమాదిత్యుడు (దాదాపు 2500 సం క్రితం) సోమనాథ్ ఆలయాన్ని పునర్ నిర్మించాడు. వల్లభరాజులు (సాధారణ శకం 480-767) అన్హిల్‌వాడ భీమదేవ్(11వ శతాబ్దం), కుమారపాల (1143-72) శిథిలమైన దారు దేవళం స్థానంలో భవ్య మందిరం నిర్మించాడు. ఈ విషయం 1169 నాటి ఒక శాసనంలో ఉంది. 1308లో చౌదాసమ వంశీకుడు, సౌరాష్ట్ర పాలకుడు ఒకటో మహీపాలుడు ఆలయాన్ని మరొకసారి నిర్మించాడు. ఆయన కుమారుడు ఖెన్గారా (జునాగఢ్- అలనాటి జీర్ణదుర్గ-పాలకుడు 1331-1351) ఆలయంలో లింగ ప్రతిష్ఠ చేశాడు.


భారత తొలి ఉపప్రధాని సర్దార్ పటేల్ చొరవతో (1947-1951) ప్రస్తుత కట్టడం నిర్మించారు. ఇది ఇసుకరాయితో కట్టినది. నవంబర్ 12, 1947న పటేల్ జునాగఢ్ వచ్చినపుడు ఆలయ జీర్ణోద్ధరణకు ఆదేశించారు. దేశవాసుల నుంచీ, విదేశాల నుంచీ విరాళాలు వెల్లువెత్తాయి. సంప్రదాయ సోమాపురి ఆలయ నిర్మాతలు గుడి కట్టారు. మే11,1951న ప్రథమ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ లింగ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పురాణాలు సోమనాథ వైభవాన్ని చెబుతాయి. చరిత్ర ఆ ఆలయం కేంద్రంగా ధర్మం కోసం జరిగిన పోరాటం కళ్లకు కడుతుంది. చిట్టచివరి జీర్ణోద్ధరణ, ప్రతిష్ఠ తీరు స్వతంత్ర భారతదేశంలో హిందూ ధర్మానికి పట్టబోతున్న దుస్థితిని ముందే చెప్పాయి. ఆ ప్రతిష్ఠకు వెళ్లరాదని ప్రథమ ప్రధాని నెహ్రూ నాటి రాష్ట్రపతిని నిరోధించే ప్రయత్నం అందుకు సంబంధించినదే. స్వతంత్ర భారతంలోను


ముస్లింలు కూల్చిన పురాతన ఆలయం

హిందువుల ధార్మిక పోరాటం కొనసాగాలని ఆ ప్రతిష్ఠ వేళే రూఢీ అయింది.

**(మిగిలిన జ్యోతిర్లింగాలు 38, 232 పేజీలలో)**





భారతవనిలో రామమందిరం లేని జనావాసం లేదనడంలో అతిశయోక్తి లేదు. 'పది కొంపలును లేని పల్లెనైనను రామభజన మందిర ముండువరలు గాత...' అని వశిష్ఠాది మహర్షులు, మహనీయులు కొనియాడడాన్ని బట్టే మనిషిగా పుట్టి మనీషిగా అవతరించిన రామచంద్రుని సంపూర్ణత్వం వెల్లడి అవుతుంది. అయోధ్య సహా, దేశంలోని ఆలయాలు సున్నం, ఇటుకతో కట్టినవో, వాటిలో కొలువుదీరిన రామభద్రుడు విగ్రహమో కాదు. అవి ఈ జాతి సంపద. సమత, మమత, ఐక్యతలను ఎలుగెత్తి చాటేవి. హిమాలయాల నుంచి కన్యాకుమారి వరకు ప్రతి మట్టి రేణువు రాముడి గురించి విన్నదే. పలికినదే, స్పర్శతో పరవశించినదే. అంతా రామమయమే. మనుషులకి, పక్షులకి, ఊళ్లకి, ఫలాలకి, కొండలకి, గుహలకి, వాగులూ వంకలకి, జలాశయాలకి రాముడి పేరే పెట్టుకున్న సంస్కృతి ఇక్కడది. శ్రీరాముడు కేవలం పురాణ పురుషుడు, కావ్య నాయకుడే కాదు... భారతీయ నాగరికతా చరిత్రకు శ్రీకారం. మూర్తీభవించిన ధర్మం. భారతీయ జీవనంలోని ఏకాత్మను దర్శింపచేసేవాడు. సమైక్యతకు స్ఫూర్తిప్రదాత. కశ్మీరం నుంచి రామేశ్వరం వరకు ఉన్న దివ్య రామ మందిరాల అధ్యయనంతో మన నాగరికత, చరిత్రపై, మన జీవన విధానంపై రాముడి ముద్ర ఎంతటిదో తెలుస్తుంది.

## అయోధ్య

అయోధ్య పూర్వనామం 'సాకేతపురి'. సరయూ నదీ తీరంలోని ఇది కోసల దేశ రాజధానిగా ప్రసిద్ధి పొందింది. వాల్మీకి మహర్షి శ్రీమద్రామాయణ మహా కావ్య రచనకు స్ఫూర్తి నగరం. దీనిని దేవతలే నిర్మించారని, అందుకే భూతల స్వర్గమైందని అథర్వణ వేదం చెబుతోంది.

ఇక్ష్వాకు మహారాజు కుమారుడు వైవస్వతమను అయోధ్యను అభివృద్ధి చేసినట్లు చారిత్రక ఆధారాలు వెల్లడిస్తున్నాయి. శ్రీరాముని పూర్వీకులలో ఒకరైన 'అయుధ' దీనిని పరిపాలించడం వల్ల ఈ క్షేత్రానికి అయోధ్య అనే పేరు వచ్చిందని తెలుస్తోంది. సంస్కృతంలో 'యుధ్' అంటే యుద్ధమని అర్థం. 'యుధ' అంటే నాశనం కానిదని అర్థం చెబుతారు. ఎలాంటి విపత్కర పరిస్థితులలోనూ నాశనం చెందని నగరంగా, సప్త మోక్ష క్షేత్రాలలో ఒకటిగా ఆవిర్భవించింది. రామచంద్రుని పాదస్పర్శతో పునీతమైన అయోధ్య సందర్శన, స్మరణం సర్వపాపాలను హరిస్తుందట. నిత్యం వేయి కపిల గోవుల దాన ఫలం లభిస్తుంది. తాపసులు యజ్ఞయాగాది క్రతువులు, వేయి రాజసూయాలు చేయడం వల్ల కలిగే పుణ్యఫలం రామజన్మభూమిలో నియమం పాటించడం, పాటించిన వారిని దర్శించడం వల్ల కలుగుతుంది. తల్లిదండ్రుల పట్ల, గురువుల పట్ల భక్తి భావనతో లభించే ఫలం శ్రీరామజన్మస్థానం దర్శనంతోనే సిద్ధిస్తుందని మహనీయుల మాట. ఈ క్షేత్రంలో హనుమ ఒక గుహలో (హనుమాన్ ఘడి) ఉండి రామజన్మభూమిని రక్షించేవాడని స్థలపురాణం చెబుతోంది. 'స్వర్గద్వార్' కీర్తికెక్కిన సరయూనదిలో యాత్రికులు పితృదేవతలకు పిండ ప్రదానాలు చేస్తారు.

అయిదు శతాబ్దాలకు పైగా సాగిన మహా





# అంతా రామమయం....

**మొగల్ వంశ స్థాపకుడు జహరుద్దీన్ మహమ్మద్ బాబర్ వద్ద సేనాపతి మీర్ బకి, అయోధ్య రామాలయాన్ని కూల్చి మసీదు నిర్మించిన (1528) నాటి నుంచి పునర్నిర్మాణం కోసం సాగిన సుదీర్ఘ పోరాటం ప్రపంచ చరిత్రలోనే అరుదైనది. హిందూ సంఘాలు, సాధుసంతులు, కరసేవకులు, విశ్వహిందూ పరిషత్, బజ్రంగ్‌దళ్ తదితర సంస్థలు చేసిన పోరాట ఫలితమే అయోధ్య భవ్య మందిరం సాకారం. డిసెంబర్ 6, 1992 మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో కరసేవకుల ధాటికి ఆక్రమిత కట్టడం నేలమట్టమైంది. న్యాయపరమైన చిక్కులన్నీ అధిగమించి 2020 భూమిపూజ చేయించుకున్న రాముడు, 2024 తొలిమాసంలో 'బాలరాముడు'గా ఆలయ (గృహ) ప్రవేశం చేశాడు.అయోధ్య రాముడి జన్మస్థలమన్న హిందువుల ప్రగాఢ విశ్వాసమే దురాక్రమణకు వీడ్కోలు పలికింది.**

పోరాటం తరువాత నిర్మించుకున్నదే అయోధ్యలోని దివ్యభవ్య మందిరం.ఆ పరంధాముడు బాలరాముడు (బాలక్‌రామ్)గా జనవరి 22, 2024న ప్రాణప్రతిష్ఠ చేయించుకున్నాడు. సాకేతపురి సార్వభౌముడు తిరిగి జన్మస్థలికి చేరి భక్తకోటిని కటాక్షిస్తున్నాడు. ప్రపంచ దేశాలు సయితం రామతత్త్వం వైపు చూశాయి. అయోధ్య ప్రాణప్రతిష్ఠ అంటే భారతీయ నాగరికతకు ఊపిరి పోయడమే.

## భద్రాచలం

దక్షిణ అయోధ్య భద్రాద్రిలో రామచంద్రస్వామి నాలుగు చేతులతో, ఆయుధాలనూ అపసవ్యంగా ధరించి దర్శనమివ్వడం ప్రత్యేకత. ఆయా ఆలయాలలో శ్రీరాముడు కుడిచేతితో విల్లు, ఎడమ చేతితో బాణంతో ఉంటే, భద్రాద్రిలో అందుకు భిన్నంగా ఉంటుంది. కుడిఎడమ చేతులలో ఉండవలసిన చక్రం, శంఖం తారుమారుగా కనిపిస్తాయి. అలాగే సీతామాత ఆయన కుడిపైపున కాకుండా వామాంకాన్ని అధిష్ఠించి ఉంటారు. లక్ష్మణుడు కూడా శ్రీరాముడికి వామభాగంలోనే దర్శనమిస్తాడు. తన భక్తుడు భద్రమహర్షికి అపసవ్య రీతిలో దర్శనమిచ్చి ఆయన విన్నపంపై ఇక్కడే కొలువు దీరాడు. పోకల దమ్మక్క శ్రీ సీతారామచంద్రుడిని ఆరాధించి తరించిందని ఐతిహ్యం. రామదాసుగా చరిత్రకెక్కిన కంచర్ల గోపన్న ప్రభుత్వ నిధులతో ఆలయ ప్రాకారాదులు నిర్మించి, దేవదేవీరులకు ఆభరణాలు చేయించాడు. ఏలికల అనుమతి లేకుండా నిధులు వినియోగించాడన్న అపరాధంపై కారాగార శిక్ష అనుభవించి, రాముడి అనుగ్రహంతోనే బంధ విముక్తుడయ్యాడు. రామదాసు అంకురార్పణ చేసిన స్వామి కల్యాణోత్సవాలను ఆయన అనంతరం తూము నరసింహ వరద రామదాసాది భక్తులు వైభవాన్ని కొనసాగించారు. నేడు ప్రభుత్వ పక్షాన కొనసాగుతూనే ఉన్నాయి.

శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ఏటా మార్గశీర్షంలో ముక్కోటి (వైకుంఠ ఏకాదశి), చైత్రం శుద్ధ నవమి నాడు కల్యోణోత్సవం,మరునాడు పట్టాభిషేకోత్సవం జరుగుతాయి. ఈ ఉత్సవాలకు మన్య ప్రాంతానికి చెందిన కోయ, కొండరెడ్లు,






లంబాడీలు తరలివస్తారు. శ్రీరామనవమి కల్యాణాన్ని వారు 'దేవుడిపెళ్లి' అని వ్యవహరిస్తారు. ఆ పెళ్లి తరువాత కొన్ని రోజులకు కానీ పెళ్లిళ్లు చేసుకోని ఆచారం కొన్నేళ్ల క్రితం దాకా ఎక్కువగా ఉండేది. రామాయణ ఘట్టాలు తెలుగునేలపై, అందులోనూ భద్రాద్రి పరిసరాల్లో ఎక్కువ చోటుచేసుకున్నట్లు రుజువులు ఉన్నాయి. ఆలయ సమీపంలోని పర్ణశాల ప్రాంతంలో సీతాదేవి స్నానమాడిన ప్రాంతంగా చెప్పే సీతవాగు, ప్రకృతి సిద్ధంగా వేడి నీళ్లు లభించే ఉష్ణగుండాలులాంటివి కనిపిస్తాయి. యాటపాక (జటాయుపాక), రేగుబల్లి (రెక్కపల్లి)ని సీతాపహరణానికి పాల్పడిన రావణుడిని జటాయువు ఎదిరించిన ప్రాంతాలుగా చెబుతారు.

## ఒంటిమిట్ట

ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాలోని ఒంటిమిట్ట దైవం కోదండరాముడు. సీతారామలక్ష్మణులు ఏకశిలపై దర్శనమిస్తారు. అందుకే దీనిని ఏకశిలా నగరంగా పేర్కొంటారు. ఒంటడు, మిట్టడు అనే బోయసోదరుల పేర్ల మీద ఈ ఊరు ఏర్పడింది. విశ్వామిత్రుడు తన యాగ సంరక్షణ కోసం రామలక్ష్మణులను తీసుకొని ఈ దారిలో వెళుతూ ఇక్కడే ఉన్న శృంగి పర్వతం మీద బస చేశారని ప్రతీతి. 'శ్రీరామచంద్రుడు వనవాసం కాలంలో ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు అక్కడ తపస్సు చేసుకుంటున్న మృకుండ మహర్షికి రాక్షస బాధను నివారించాడు. అలా రాక్షసమూకను సంహరించినందుకు రుషులు సీతారామ లక్ష్మణుల ప్రతిమలు చెక్కించగా, వాటిని జాంబవంతుడు ప్రతిష్ఠించాడు' అని చెబుతారు. హరిహరబుక్కరాయల సోదరుడు కంపరాయలు ఉదయగిరి ప్రాంత పాలకుడిగా ఒంటిమిట్టలో పర్యటించినప్పుడు బోయనాయకులు ఆయనకు సకల సదుపాయాలు కల్పించారని చారిత్రక కథనం. వారి విన్నపం మేరకు కంప రాయలు అక్కడి ఆలయాన్ని, చెరువును అభివృద్ధి చేయించాడు. ఆలయం భారతదేశంలోనే అత్యంత కళాత్మక కట్టడమని ఫ్రెంచ్ పర్యాటకుడు జీన్ బాప్టిస్టె టావెర్నియర్ వ్యాఖ్యానించాడు. అది అతిశయోక్తి కాదు. నిజంగానే ఉలి చేసిన అద్భుతమిది. ఏకశిలా నగరమని కూడా ఖ్యాతి ఉంది. సీతమ్మ దప్పిక తీర్చేందుకు రాముడు భూమిలోకి బాణం వేయడంతో జలం ఉబికి వచ్చిందని, నాటి నీటి బుగ్గే నేడు అక్కడి రామతీర్థం కొలను అని స్థలాపురాణం. పోతనామాత్యుడు ఇక్కడ భాగవతం రాశాడని ప్రతీతి. తళ్లికోట యుద్ధంలో విజయనగర సామ్రాజ్య పతనం తరువాత మట్లె ప్రభువుల స్వాధీనమయింది. ఈ దేవాలయాన్ని 'వసుమంతుడు' అనే రాజు పునర్నిర్మించాడు. తరువాతి కాలాలలో శ్రీవాసుదాస స్వామి దేవాలయ పునరుద్ధరణకై ఎంతో కృషిచేశారు. దేశాటనం చేసి మిత్రుల సహకారంతో సీతాకల్యాణం, పట్టాభిషేకం వంటి ఎన్నో కార్యాలను నిర్విఘ్నంగా చేయించారు.

## రామతీర్థం

ఉత్తరాంధ్ర భద్రాద్రిగా ప్రశస్తి పొంది, చంపావతీ నదీతీరంలో శ్రీ రామచంద్రస్వామి



కొలువుదీరిన దివ్యక్షేత్రం శ్రీరామతీర్థం. రాముడి విగ్రహం నీటిలో (చెరువులో) దొరకడం వల్ల రామతీర్థం అని పేరు వచ్చిందని, సీతారామ లక్ష్మణులు వనవాస సమయంలో ఈ ప్రాంతంలో కొంతకాలం గడిపారని, అందుకే ఆయనను వనవాస రాముడు అంటారని స్థలపురాణం పేర్కొంటోంది. ద్వాపర యుగంలో వనవాసానికి వెళ్లిన పాండవులకు, శ్రీకృష్ణుడు 'వనవాసధారులైన సీతాలక్ష్మణ సమేత రామచంద్ర మూర్తి' ప్రతిమలను అనుగ్రహించి, అర్చించ వలసిందిగా సూచించాడట. చిన్న ఆలయం నిర్మించి అర్చించి పాండవులు అజ్ఞాతవాసానికి వెళుతూ, దాని నిర్వహణ బాధ్యతను వేదగర్భుడు అనే వైష్ణవస్వామికి అప్పగించారు. అలా ఆయన పుత్రపౌత్రాదులు అర్చన సాగించారు. విగ్రహారాధనను నిరసించే బౌద్ధ మతవ్యాప్తి, ఇతర చారిత్రక పరిణామాల నేపథ్యంలో ఆ విగ్రహాలను భూగర్భలో భద్రపరిచి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు.

సాధారణ శకం 16వ శతాబ్దంలో అక్కడ చెరువులో ఓ వృద్ధురాలికి దేవతావిగ్రహాలు అగుపించాయి. సమాచారం తెలిసిన పూసపాటి వంశ మహారాజు భారీ ఆలయం నిర్మించి విగ్రహాలు ప్రతిష్ఠింపచేశారు. నీలాచల కొండకు, భాస్కర పుష్కరిణి మధ్య పచ్చటి వాతావరణం మధ్యలో దేవాలయం నిర్మితమైంది. శ్రీ రామస్వామి ఎదురుగా ఆంజనేయ స్వామి ఆలయం ఉంది. ఇక్కడ ఎగువ, దిగువున రెండు ఆలయాలు ఉన్నాయి. ఎగువ ఆలయ గుట్టను నీలాచలం, బోధి కొండ అని పిలుస్తారు. ఈ ఆలయాన్ని నిర్మించి, ఆలయ నిర్వహణకు భూములు ఇనానంగా ఇచ్చారు. నాటి నుంచి ఆ వంశీయులే ఆలయ ధర్మకర్తలుగా కొనసాగుతున్నారు.

*మంగళం కౌసలేంద్రాయ మహనీయ గుణాత్మనే*
*చక్రవర్తి తనూజాయ సార్వభౌమాయ మంగళమ్*

– రామచంద్ర కౌశిక్

## రామయ్యకు 'గోటి' తలంబ్రాలు



శ్రీరామనవమి నాటి కల్యాణంలో 'గోటి తలంబ్రాలు' ప్రత్యేకాంశంగా నిలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కోరుకొండలోని శ్రీకృష్ణ చైతన్య సంఘం సుమారు రెండు దశాబ్దాల క్రితం 'గోటి తలంబ్రాలు'సాగుకు, సమర్పణకు సుమారు శ్రీకారం చుట్టింది. ఆ స్ఫూర్తితో రెండు తెలుగు రాష్ట్రాల ఆధ్యాత్మికులు ఈ సంప్రదాయాన్ని అందిపుచ్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఒంటిమిట్ట, తెలంగాణలోని భద్రాద్రి దేవస్థానాలకు, ఇతర ఆలయాలకు తలంబ్రాలను అందచేస్తున్నారు. తలంబ్రాల ధాన్యాన్ని సాగు చేయడం నుంచి స్వామి వారికి సమర్పించేంత వరకు ప్రక్రియను ఎంతో పవిత్రంగా భావించి, నిర్వహిస్తారు. వరివంగడాలను నారుగా పోసే ముందు పూజాదికాలు నిర్వహిస్తారు. నాట్లు, కోతల సమయంలో రామ సోదరులు, సీతామాతతో పాటు ఆంజనేయ, సుగ్రీవ, జాంబ వంతుడు, అంగదాది కపివీరుల వేషాలు ధరిస్తారు. భక్తులు స్నానం చేసి, శుభ్రమైన వస్త్రాలు, తిలక ధారణతో రామనామ స్తుతితో గోటితో ధాన్యం గింజల ఒలుపుడులో పాల్గొంటారు. ఒలిచిన తలంబ్రాల బియ్యాన్ని కలశాలు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక వాహనంలో భద్రాద్రికి తరలించి, గిరి ప్రదక్షిణ అనంతరం దేవస్థానాలకు అప్పగిస్తారు. తలంబ్రాల పంటను వంటలకు ఉపయోగించు కోకపోవడం మరో ప్రత్యేకత.

Vamshi's
Dhanpal Venugopal
Director
+91 9440368111
SRI VAMSHI KRISHNA INDUSTRIES
Vishnupriya Nutrients
RITE CHOICE



Vamshi Chamber, D.No.7-1-73, Opp: Goushla Bhavan, Nizamabad-503 001, Telangana, India
9440338111, 9177628111, 9959090905
Website: www.riterice.com, Email: vamshi_kbr@yahoo.co.in
GSTIN: 36AABFV8882A1Z1 All Subject to Nizamabad Jurisdiction





సామవేదం షణ్ముఖశర్మ
ప్రవచనకర్త

# శక్తిపీఠాల మహా శక్తిపీఠం 'భారత్'

క్షేత్రాలు, తీర్థాలు, ఆలయాలు... ఈ మూడింటికీ పౌరాణిక, ఆధ్యాత్మిక ప్రశస్తితోపాటు చారిత్రక ప్రాధాన్యమూ ఉంది. సనాతన ధర్మానికి నిగమం, ఆగమం... రెండూ అత్యంత ప్రధానాలు – నిగమం – వేదం. ఆగమం – ఉపాసనాశాస్త్రం. ఆలయాలు, అర్చామూర్తులు, ప్రతిష్ఠా విధానాలు, చేయవలసిన కైంకర్యాలు... అన్నీ ఆగమాలు నిర్దేశిస్తాయి. నిగమాగమాలు రెండూ 'అపౌరుషేయా'లేనని ఆ శాస్త్రాలే కాక, ఋషులు వివిధ గ్రంథాలలో వక్కాణించారు. అనగా– అవి ఈశ్వరుని నుండి వచ్చిన దివ్యశాస్త్రాలే తప్ప, మానవ సృజన కావు – అని భావం. అందుకే ఆ శాస్త్రాల ద్వారా మానవాతీతమైన దివ్యత్వం అనుభవానికి వస్తోంది.


అత్యంత ప్రాచీనమైన శైవ, వైష్ణవ, శాక్తేయాది ఆగమాలు ఆలయ నిర్మాణ రీతులను, విగ్రహ శిల్ప పద్ధతులను నిర్దేశించాయి.

1. స్వయంభూ స్వరూపాలుగా మహర్షుల సిద్ధుల తపఃఫలంగా భగవచ్ఛక్తి తనను తాను వ్యక్తపరచుకుంటుంది. అవి స్వయంభూ క్షేత్రాలుగా ప్రసిద్ధాలౌతాయి. అటు తరువాత అక్కడ ఆగమ పద్ధతులతో ఆలయ నిర్మాణం జరుగుతుంది.
2. కొందరు సిద్ధులు, ఋషులు, దేవతలు ప్రతిష్ఠ చేసిన మూర్తులు, ఆ క్షేత్రాలు 'సిద్ధధామములు'గా చెప్పబడతాయి.
3. లౌకికులు శ్రద్ధాభక్తులతో ఆగమ విధానాలననుసరించి విగ్రహాలను మలచి, మందిరాలను ఏర్పరచితే 'మానవ ప్రతిష్ఠిత' దేవతాయతీనులుగా పేర్కొనబడతాయి.

ఈ మూడు విధాలుగా హిందూ శ్రద్ధాకేంద్రాలు వర్గీకరింపబడ్డాయి.

అయితే పాశ్చాత్యులు వారి ఆలోచనలతో ధ్రువీకరించిన అభిప్రాయాలనే ప్రమాణాలుగా భావించే ఆధునికులు–ఆలయాలు బౌద్ధమతం తరువాతనే ఏర్పడ్డాయని, అంతకు మునుపు క్షేత్రాలు ఉండేవేగానీ మందిరాలు లేవని సిద్ధాంతీకరించారు. కానీ జాగ్రత్తగా ప్రాచీన ఆధారాలని పరిశీలిస్తే ఆ అభిప్రాయం సరైనది కాదని స్పష్టమౌతుంది.

బౌద్ధానికి పూర్వమే ఉన్న రామాయణ, భారత, భాగవతాలు, పురాణాలు ఆలయాల గురించి స్పష్టంగా ఉగ్గడించాయి. శ్రీరాముడు పట్టాభిషిక్తుడైన


30 YEARS CELEBRATIONS
BEKEM
INFRA PROJECTS PVT. LTD.
ఇన్ఫ్రాస్ట్రక్చర్ (నీటిపారుదల, భవనాలు, రోడ్లు, విద్యుత్ సరఫరా) నిర్మాణాలతో భారత దేశ పురోగవృద్ధికి తోడ్పడుతున్న అందరికి అభినందనలు.
Dams & Barrages | Power & Structural | Highways & Bridges | Railways | Tunnels | Defence | Ropeways & Cable Cars | Oil & Refinery
BEKEM Infra Projects Pvt. Ltd.
# 289, Avenue - 1 Road No. 6, Kakatiya Hills, Madhapur, Hyderabad - 500081
Email: info@bekemprojects.com | Phone: 040-48587234/35/36/37
www.bekem.com


సరస్వతి


పార్వతి


మహాలక్ష్మి

కాలంలో, మిథిల నుండి అయోధ్యకు వచ్చినప్పుడు – అయోధ్యలోని 'దేవతాయ తోనాలు' చక్కగా అలంకరింపబడ్డాయని, అర్చనలు జరిగాయని వాల్మీకియే పేర్కొన్నాడు. మచ్చుకి ఒక్క శ్లోకం :

**సితాభ్రశిఖరాభేషు దేవతాయతనేషుచ।**
**చతుష్పథేషు రథ్యాసు చైత్యేష్వట్టాలకేషు చ ॥**
(అయోధ్య కాండ)

అలాగే – ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడు శివాలయానికి కుటుంబంతో వెళ్లడం, రుక్మిణీదేవి దేవీమందిరానికి వెళ్లడం వంటి వర్ణనలు ఉన్నాయి.

మరి పురాణాలలోనూ ఏనాటి యుగాల నుండో ఉన్న క్షేత్రాలు, దేవతామందిరాలు ప్రస్తావించబడ్డాయి. ప్రాచీనమైన ఆగమాలకు, బౌద్ధ నిర్మాణాలకు సంబంధమే లేదు. కానీ సనాతన ధర్మంపై అభిమానం కల పెద్దలు కూడా ఈ విషయాలను గమనించక పోవడం విచారకరం.

కొన్ని స్వయంభూ క్షేత్రాలలో మూర్తులుగా కాకుండా, 'శిలాపిండాలుగా' 'జలములూరే' శిలలుగా, 'అగ్నిశిఖ'గా కూడా దేవతలు ఆరాధింప బడుతున్నారు. జమ్ములోని వైష్ణవీదేవి, గౌహతిలోని కామాఖ్యాదేవి, హిమాచల్‌ప్రదేశ్‌లోని జ్వాలాముఖి వంటివి ఇందుకు ఉదాహరణలు. ఇక కాంచీపుర కామాక్షి శక్తిధామం గురించి అనేక పురాణాల్లో వివరణ ఉన్నది. అక్కడ దివ్యమంగళ విగ్రహంగానే అమ్మవారు స్వయం ప్రకటితమైనట్లుగా ఆ ప్రాచీన గ్రంథాలు వర్ణించాయి. అలాగే మధుర మీనాక్షి వంటి మందిరాల గాథలు.

దేవీపురాణాలలో శక్తిపీఠాల గురించి చాలా విషయాలు విశదపరచారు. లెక్కకు మిక్కిలిగా శక్తిపీఠాలను పురాణాలు చెప్పినప్పటికీ – నూట ఎనిమిది ప్రధాన శక్తిపీఠాలను పేర్లతో, ప్రాంతాలతో సహా 'దేవీభాగవతం' వర్ణించింది.

సనాతన ధర్మం ప్రకారం – 'పరమాత్మ' ఒక్కడే. సృష్టి స్థితి లయకారునిగా ఆతడే మూడు రూపాలతో బ్రహ్మ, విష్ణు, రుద్రులుగా వ్యక్తమౌతాడు. క్రమంగా ఆయన శక్తి విశేషాలు దేవతలుగా ఉద్భవించాయి. ఇన్ని విధాలుగా జగతిని నిర్వహించే ఈశ్వరుని శక్తినే చిచ్ఛక్తిగా, పరాశక్తిగా వేదం చెబుతోంది. కానీ లోక నిర్వహణ కోసం ఆ శక్తియే బహురూపాలుగా ఆవిర్భవించిందనీ, వివిధ ప్రయోజనాల కోసం వివిధాకృతులుగా ఉపాసింపబడుతుందని శాస్త్రాలు వివరించాయి.

నిర్గుణమూ నిరాకారమూ అయిన పరతత్త్వం, ఉపాసనార్థం సగుణ సాకారమౌతుందని వేదాది శాస్త్రాలు ప్రమాణాలుగా చెప్పవచ్చు. ఆ సాకారతత్త్వం ఋషుల తపో దృష్టికి గోచరిస్తుంది. అలా దర్శించిన రూపాన్నీ, మంత్రాన్నీ ఋషులు ధ్యానాలుగా వర్ణించారు. వాటిననుసరించి దేవతామూర్తులను మలచే శిల్పశాస్త్రం ఏర్పడింది. ఋషులు దర్శించిన మూర్తులనే సాధకులు ధ్యానిస్తారు.

అలా వీణా పుస్తకపాణి అయిన సరస్వతి; పద్మహస్త అయిన మహాలక్ష్మి; అష్ట–అష్టాదశాది భుజాలతో వివిధ మూర్తుల దుర్గ; పాయసాన్నపాత్ర, దర్వీ (గరిటె) దాల్చిన అన్నపూర్ణ; నీలకాంతులతో లలజ్జిహ్వగా కాళి... ఇలా ఎన్నో రూపాలు! ఇవన్నీ కూడా వివిధ శక్తులకు సాకారాలు. ఇందులో ప్రతి శక్తి ప్రతివారికీ ప్రయోజనమే!

తత్త్వాన్నీ, భౌతికక్షేత్రాన్నీ సమన్వయంచే వాక్యాలు చాలా పురాణాలలో శాస్త్రాలలో కనబడతాయి.

**'దేహో దేవాలయః ప్రోక్తో జీవో దేవస్సనాతనః'**– అనే ప్రసిద్ధి చెందిన శాస్త్ర వాక్యం. బయట దేవాలయానికీ, శరీరానికీ సమన్వయిస్తూ, శరీరంలోనే ఆలయ తత్త్వాన్ని ఆవిష్కరించి, మనలోని అంతర్యామినే మూల విరాట్టుగా స్పష్టపరుస్తాయి.

అందుకే బయట క్షేత్రాలలో ఎన్ని శక్తిపీఠాలున్నాయో, శరీరంలో ఆపాదమస్తకం అన్ని శక్తి కేంద్రాలూ ఉన్నాయని యోగ– ఉపాసనా శాస్త్రాలు చెబుతున్నాయి. శరీరంలో అవయవాలుగా కనబడే స్థూల భాగాలు కాకుండా, లోపల కంటికి కనిపించని శక్తి స్థానాలుంటాయని – కనబడే రాగి తీగలో కనబడని విద్యుచ్ఛక్తి ఉన్నట్లు! ఆ శక్తి స్థానాలు మనలోని శక్తి పీఠాలు. వాటిని ఉపాసనా ప్రక్రియతో, భావనా బలంతో ఆవిష్కరించుకుంటాడు ఉత్తమ సాధకుడు. అతడు (ఆమె) దైవీశక్తి స్వరూపంగానే భాసించుతాడు (తుంది).

అయితే లోపల శక్తి కేంద్రాలను స్పందింపజేసే శక్తి బయటున్న శక్తి క్షేత్రాలలో ఉంటుంది. అందుకే సాధకులు క్షేత్రాలను, అక్కడ ఆలయాలను చేరి సాధన చేస్తారు, సిద్ధి పొందుతారు.

కొన్ని క్షేత్ర కథలు మామూలు దృష్టికి వింతగా, అర్థరహితంగా అనిపిస్తాయి. కానీ 'దివ్యత్వ' స్థాయిలో చెప్పబడిన గాథలు కొన్ని తత్త్వాలకు సంకేతాలు– అని గ్రహించాలి.

పరాశక్తి దక్షపుత్రిక 'సతి'గా ఆవిర్భవించి, తరువాత తనువును పరిత్యజించి, హిమవత్ పర్వతపుత్రిక 'పార్వతి'గా ఉద్భవిస్తుంది. ఆ పరిత్య జించిన తనువును, విరహంతో భుజాలపై దాల్చి శివుడు తాండవిస్తున్న సమయంలో అకాల ప్రళయం సంభవించే పరిస్థితి దాపురిస్తుంది. శివ నాట్యమే విశ్వగమనం కనుక, ఆయన ఉద్ధత నాట్యం ప్రళయకరం. ఆనంద తాండవం క్షేమంకరం. ప్రస్తుత ప్రళయ పరిస్థితి నుండి జగతిని కాపాడేందుకు శక్తి ప్రేరణతో శ్రీ మహావిష్ణువు తన సుదర్శన చక్రంద్వారా 'సతీ'దేవి దేహాన్ని ముక్కలు చేస్తాడు. ఆ ముక్కలు పడిన చోట్లే అనేక శక్తి పీఠాలయ్యాయి.

– అని పురాణ కథ. అయితే ఇందులో ఎన్నో సంకేతాలున్నాయి. శివ–శక్తి–విష్ణువు.... ఈ ముగ్గురూ మానవాది పాంచభౌతిక దేహధారులు కారు. ముందుగా ఈ విషయం తెలియాలి. 'శివుని' ఆధారంగా ఉన్న ఆతని 'శక్తి', భూమియందు 'వ్యాపించడ'మే ఈ కథలో సంకేతం. వ్యాపించినదే విష్ణుత్వం.




**Wanted Distributors**

Kamareddy, Armoor, Nirmal, Manchiryal, Medak, Khammam, Mahaboobnagar, Wanaparthy, Raichoor(Karnataka), Kurnool, Nandyala, Solapur (Maharashtra).

**Interested parties can contact: 9908524970. Email: saisagarfoodindustries@gmail.com**


పురుహూతిక (పిఠాపురం)


కామాక్షి (కంచి)


జోగులాంబ (అలంపురం)


మాణిక్యాంబ (దక్షారామ)


మీనాక్షి (మధుర)

అగ్నిజ్వాలలో ఒక్క కణిక అయినా, అందులో మొత్తం అగ్నిశక్తి ఉంటుంది. అలాగే శక్తి దేహంలో ప్రతి భాగంలోనూ శక్తి స్వరూపమే ఉంటుంది.

**సర్వం దృశ్యం మమస్థానం।**
**సర్వేకాలా వ్రతాత్మకాః॥**
**... తథాపి భక్త వాత్సల్యాత్ కించి కించిత్త ధోచ్యతే.**

– అని 'దేవీ భాగవతం'లో దేవీ వచనం.

"విశ్వమంతా నా స్థానమే. ప్రతి చోటా నేనున్నాను. అలాగే ప్రతి కాలంలోనూ ఉన్నాను. కానీ భక్తులను అనుగ్రహించడానికై కొన్ని క్షేత్రాలలో వ్యక్తమై ఉంటాను. కొన్ని కాలాలలో (శరన్నవరాత్రుల వంటివి) ఆరాధింపబడతాను." సర్వత్రా పరాశక్తి ఉన్నది – అని పరమార్థ దృష్టితో చెప్పినా, లోకానుగ్రహార్థం కొన్ని పీఠాలలో వ్యక్తమౌతాను అని కూడా స్పష్టం చేసింది.

నేపాలంలో గుహ్యకెళీ, కోలాపురం మహాలక్ష్మీ, పుష్కరంలో గాయత్రీ, మధురలో మీనాక్షి, గయలో మంగళ, కాశీలో విశాలాక్షి, శ్రీశైలంలో భ్రమరి, ప్రయోగలో మాధవీదేవి... ఇలా 108 శక్తిపీఠాల గురించి దేవియే స్వయంగా చెప్పినట్లు దేవీ భాగవతంలో ఉన్నది. అందులో ముఖ్యమైనవి 18 చెప్పబడ్డాయి. అవి అష్టాదశ శక్తి పీఠాలుగా చెప్పబడుతున్నాయి.

కాళీ, తార, త్రిపురసుందరి, ఛిన్నమస్త, బగళాముఖి, ధూమావతి, మాతంగి, భైరవి, కమలాత్మిక, భువనేశ్వరి–ఈ దశ మహావిద్యలు గౌహతి (అస్సాం) లోని కామాఖ్య క్షేత్రంలో పది మందిరాలలో దర్శనమిస్తాయి.

తెలుగునాట దక్షారామ మాణిక్యాంబ, పిఠాపుర పురుహూతిక, శ్రీశైల భ్రమరాంబ ప్రసిద్ధాలు. అలాగే విజయవాటికలోని కనకదుర్గ, ఓరుగల్లులోని భద్రకాళి, అలంపురం జోగులాంబ లాంటి శక్తి ధామాలకు కూడా పురాణ ప్రశస్తి ఉంది.

భారతదేశపు మొదటి భాగమైన హిమాచలంలో ఎన్నో శక్తి ధామాలున్నాయి. అమ్మవారు హిమవంతుని గారాల పట్టి కదా! ఇక దేశ మధ్య ప్రదేశంలో వింధ్య పర్వతాలలో 'వింధ్యవాసిని'గా నెలకొన్నది. దేశానికి ఇది (కేరళ) మలయ దేశంలో 'మలయాచలవాసిని' భగవతిగా ఉన్నది. ఇంక శ్రీలంకలోని శాంకరి కూడా – పురాణ ప్రకారం – భారతానికి చెందినదే. ఇలా ఈ దేశపు ఆది – మధ్య – అంతములు శక్తి అయిన మాతృదేవీ పీఠాలు కనుక, ఈ దేశాన్ని 'వందేమాతరం' అని సహజంగా కొలుచుకుంటాం.

స్వయంవ్యక్త శక్తిపీఠాలలో కాలానుగుణంగా ఆలయాలు మార్పు చెందుతున్నా, ఉత్థాన పతనాలౌతున్నా, క్షేత్రంలో పీఠంగా ఉన్న శక్తికి మార్పు, క్షీణత ఉండవు. కశ్మీర సరస్వతి నుండి కన్యాకుమారి వరకు ప్రతిచోటూ శక్తి పీఠంగా, భరతభూమి జగన్మాతగా సాక్షాత్కరిస్తుంది. వాటియందు జరిగే అర్చనాది అనుష్ఠానాలు అక్కడి దైవశక్తిని పదిల పరచడమేకాక, విస్తరింపజేసి విశ్వాన్నే రక్షించ గలుగుతాయి.

వసుంధరనే దేవీ రూపంగా వర్ణించే హిందూ పురాణాలు, అంతరిక్షమంతా శక్తి విలసనంగా కూడా దర్శిస్తున్నాయి. అందుకే విశ్వహితాన్ని ఆకాంక్షిస్తూ, విశ్వమంతటినీ విశ్వరూప అయిన విశ్వేశ్వరిగా దర్శించే భరతభూమిలో, ఋషుల తపశ్శక్తికి సాక్షాత్కరించి–శక్తి పీఠాలలో నెలకొని అనుగ్రహిస్తున్నది.

మహాశక్తి పీఠాలు మొదలుకొని, గ్రామదేవతా మందిరాలవరకు అమ్మవారి రూపాల స్థానాలేనని శాక్తేయగ్రంథాలు విశదపరచాయి.

కొందరు స్త్రీమూర్తుల నుండి వ్యక్తమైన దివ్య, శౌర్య, త్యాగాది సద్గుణాల వలన వారు కూడా 'పేరంటాల' తల్లులుగానే, 'సమ్మక్క– సారక్కల'వంటి దేవతామూర్తులుగానో శాశ్వతులై పూజలందుకుంటారని మన శాస్త్ర సంప్రదాయాల వచనం. పైడితల్లి, అంకాలమ్మతల్లి, నూకాలమ్మ తల్లి, పోలేరమ్మ తల్లి.... వంటి వేలాది దేవతామూర్తుల మందిరాలు కూడా ఈ సంస్కృతిలో, జీవితగమనంలో ప్రబలంగా లీనమై ఉన్నాయి.



Cell : 98491 30066
98491 30008

Off : 0883-2465346, 2463413
Res : 0883-2462613, 2473168

# కంటిపూడి స్టీల్స్ ప్రై లిమిటెడ్

## ఐరన్ & స్టీల్

హోల్‌సేల్ & రిటైల్ మర్చంట్స్

షాప్ నెం. 25, మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్,
కంబాల టాంక్ వద్ద, రాజమండ్రి - 533 105
e-mail : accounts@kantipudisteels.com
(GSTIN : 37AACCK5550G1ZK)

**బ్రాంచ్‌లు :**

కోరుకొండ రోడ్డు, రాజమండ్రి - ☎ 0883-2471478
✆ 98498 33499
మోరంపూడి జంక్షన్, రాజమండ్రి - ☎ 0883-2431830
అచ్చంపేట జంక్షన్, కాకినాడ - ☎ 0884-2307171
మండడం, గుంటూరు - ☎ 08645-243526
ఆటో నగర్, విశాఖపట్నం - ☎ 0891-2765346
పెందుర్తి, విజయనగరం

# జ్యోతిర్లింగ క్షేత్రాలు

# సర్వం

పరమశివుని ఆత్మలింగాలుగా భావించే 12 జ్యోతిర్లింగాలు దేశం నలుమూలలా ఆవిర్భవించాయి. ఒక రకంగా ఆ పరమశివుడి పేరుతో ఈ జాతిలో ఏకాత్మతను నింపేందుకు జరిగిన ప్రయత్నంగానే భావించవచ్చు. ఇవన్నీ స్వయంభూ లింగాలు. అంటే పరమశివుడు స్వయంగా తన ఆత్మ లింగాన్ని ఆయా క్షేత్రాలలో ప్రతిష్ఠించాడన్నమాట. మహేశ్వరుడు నిరాకారుడు, సర్వాంతర్యామి. అయితే భక్తులను సముద్ధరించడానికి అనేక రూపాలలో ఆవిర్భవించాడు. అలాంటి వాటిలో లింగ రూపం ఒకటి. పరమపవిత్రమైన ఈ జ్యోతిర్లింగాల దర్శనం ఏడు జన్మల పాపాన్ని దూరం చేస్తుందని ప్రతీతి. వీటి గురించి జగద్గురువు ఆది శంకరాచార్యులు శ్లోకాల రూపంలో గానం చేశారు. వ్యాసభగవానుడు తన శిష్యుడైన సూతమునికి ఈ పుణ్య క్షేత్రాల మహత్తును వివరించగా,సూతుడు నైమిశారణ్యంలోని రుషిజన మంతటికి వినిపించారు.



శ్రీశైలం

సౌరాష్ట్రే సోమనాథంచ శ్రీశైలే మల్లికార్జునమ్ ॥
ఉజ్జయిన్యాం మహాకాళం ఓంకారేత్వమామలేశ్వరమ్ ॥
పర్ల్యాం వైద్యనాథంచ ఢాకిన్యాం భీమ శంకరమ్ ॥
సేతుబంధేతు రామేశం నాగేశం దారుకావనే ॥
వారణాశ్యాంతు విశ్వేశం త్ర్యయంబకం గౌతమీతటే ॥
హిమాలయే కేదారం ఘృష్ణేశంతు శివాలయే ॥
ఏతాని జ్యోతిర్లింగాని సాయం ప్రాతః పఠేన్నరః ॥
సప్త జన్మ కృతం పాపం స్మరణేన వినశ్యతి ॥

## శ్రీశైలం

'కేదారస్యోదకం పీత్వా, వారణాస్యాం మృతస్తదా, శ్రీశైల శిఖరం దృష్ట్వా పునర్జన్మ న విద్యతే' (కేదారంలో నీటిని తాగినవారికి, వారణాసిలో మరణించిన వారికీ, శ్రీశైల శిఖరం చూసినవారికి పునర్జన్మ ఉండదు) అని పురాణాలు. ఆంధ్రప్రదేశ్‌లో శ్రీశైల శిఖరం సముద్ర మట్టానికి 2850 అడుగుల ఎత్తున ఉంటుంది. ఈ ఆలయ ప్రాంగణంలో శివుడితో పాటు శక్తిపీఠ ఆలయం కూడా ఉండడం విశేషం. జ్యోతిర్లింగ క్షేత్రం, శక్తిపీఠం ఒకే ప్రాంగణంలో ఉండడం అత్యంత విశిష్టమైనది. ఆలయంలో తేనెటీగలు ఎక్కువగా కనిపిస్తాయి. ప్రధాన ఆలయం గోడకు చెవి పెట్టి వింటే భ్రమర (తేనెటీగ) ఝుంకారం వినిపిస్తుందంటారు. ఒక కథనం ప్రకారం అరుణాసురుడనే రాక్షసుడిని సంహరించడానికి ఆదిశక్తి భ్రమరంగా మారి అతడిని శ్రీశైలం వరకూ తరుముకు వచ్చింది. అతని వధ అనంతరం అక్కడే స్థిరపడింది. భ్రమర రూపంలో స్థిరపడినందున భ్రమరాంబగా ఆరాధిస్తారు. కృష్ణా నదీ తీరంలో ఉన్న ఈ ఆలయంలో సమీపంలో పారే నీటిని పాతాళ గంగ అంటారు. శ్రీశైలం అడవులలోని చెంచులు ఆ దేవదేవుడిని 'చెంచు మల్లయ్య'గా ఆరాధిస్తారు.

శైవ నయనార్లు తమ రచనలలో 275 పాదాల్ పెత్ర స్థలం లేదా తేవర స్థలంలో దీనిని ఒకటిగా పేర్కొన్నారు. వైష్ణవులకు 108 దివ్యదేశాలు మాదిరిగానే శైవులకు పాదాల్ పెత్ర స్థలాలు అత్యంత పవిత్రమైనవి. క్రీ.శ. 6-9 శతాబ్దాలలో 63 మంది నయనార్లు శివుడిని ఆరాధిస్తూ అనేక శ్లోకాలను రచించారు. తమిళనాడుకు చెందిన వీరు శైవులకు ఆరాధ్యులు. ప్రధాన ఆలయ ఆవరణలోనే మరొక ఆలయంలో శక్తిని భ్రమరాంబాదేవి రూపంలో ఆరాధిస్తారు. సాధారణ శకం 2వ శతాబ్దంలో అలామారు శాసనంలో శ్రీశైలం గురించి ప్రస్తావన ఉంది. శాతవాహనులు, ఇక్ష్వాకులు, పల్లవులు, విష్ణుకుండినులు, చాళుక్యులు, విజయనగర రాజులు, రెడ్డి రాజులు, కాకతీయులు ఈ ఆలయాన్ని పరిరక్షించి, పోషించినట్టు చరిత్ర చెప్తుంది. మొగలులు ఈ ఆలయాన్ని జయించి కర్నూల్ నవాబులకు జాగీరుగా ఇచ్చినట్టు తెలుస్తోంది. అనంతరం ఈ ఆలయం హైద్రాబాద్ నిజాంల అధీనంలోకి వచ్చింది. అంతిమంగా, ఆలయ నిర్వహణను చేపట్టిన బ్రిటిషువారు 1947లో దానిని భారత ప్రభుత్వానికి అప్పచెప్పారు.

## ఉజ్జయిని

ఉజ్జయిని పేరు వింటేనే భారతీయ నాగరికత, వరాహమిహిరుడు, కాళిదాసు, భోజుడు వంటి పేర్లు



స్ఫురణకు వస్తాయి. మధ్యప్రదేశ్‌లోని మాళ్వా ప్రాంతంలో షిప్రానది ఒడ్డున ఈ క్షేత్రం ఉంది. ఉజ్జయిని అంటే విజేత అని అర్థం. త్రిపురాసురుడిపై శంకరుడు సాధించిన విజయానికి సంకేతంగా ఈ పట్టణానికి ఆ పేరు వచ్చిందని స్కాంద పురాణం పేర్కొంటోంది. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటి మహాకాళేశ్వర్ ఇక్కడే ఉంది. దీనికి సంబంధించి శివపురాణంలోని కథ ప్రకారం, అవంతీ నగరంలో నిష్ఠాగరిష్ఠుడైన బ్రాహ్మణ కుటుంబాన్ని ఆ సమీపంలోని రత్నమాల పర్వత ప్రాంతంలోనే ఉండే దూషణుడు అనే రాక్షసుడు హింసించేవాడు. ఆ బ్రాహ్మణుడు పరమశివుడిని శరణు కోరాడు. భక్తవత్సలుడు శివుడు మహా కాళరూపంలో ఆవిర్భవించి రాక్షసుడిని సంహరించాడు. భక్తజనం ప్రార్థన మేరకు జ్యోతిర్లింగంగా విలసిల్లుతున్నాడు.

ఈ ఆలయానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. మొదటిగా నిర్మించిన ఆలయం ఎప్పటిదో ఎవరూ

# సర్వలోకేశ్వరీశ్వరం

చెప్పలేరు. కానీ ప్రజాపతి బ్రహ్మ ఈ ఆలయాన్ని నిర్మించాడని పురాణాలు చెబుతున్నాయి. క్రీస్తుపూర్వం మూడు నాలుగు శతాబ్దాలకు చెందిన నాణేల మీద కూడా మహాకాళేశ్వరుని బొమ్మ ఉంది. రఘు వంశంలో కవికుల గురువు ప్రస్తావించిన నికేతన్ ఇదే. మేఘదూతంలో మహాకాల్ గుడి గురించి చక్కని వర్ణన పొందుపరిచాడు. సాధారణ శకం 1234–35 సంవత్సరంలో బానిస వంశపు సుల్తాన్ ఇల్‌టుట్మిష్ ఈ ఆలయం మీద దాడి చేశాడు. తరువాత ఔరంగజేబ్ దాడి చేశాడు.

## ఓంకారేశ్వరం

**మ**ధ్యప్రదేశ్‌లో నర్మదా నదీతీరంలో ఓంకార క్షేత్రం ఉంది. నది రెండు పాయల నడుమ దీవిలో కొండపై ఈ ఆలయం నిర్మితమైంది. ఈ క్షేత్రం ఆకాశం నుండి చూస్తే 'ఓం' ఆకారంలో కనిపించడం వల్ల ఆ పేరు వచ్చిందని చెబుతారు. ఇక్కడ



ఓంకారేశ్వర్, అమరేశ్వర్ అని రెండు దేవాలయాలు ఉన్నప్పటికీ ద్వాదశ జ్యోతిర్లింగ స్తోత్రం ప్రకారం, మమలేశ్వర్ అనే ఉంది. స్థలపురాణం ప్రకారం, గోకర్ణ క్షేత్రంలో శివరాధన ముగించుకుని వస్తున్న నారద మహర్షితో వింధ్యుడు (పర్వతం) తన గురించి, తన ఐశ్వర్యం గురించి ఆత్మస్తుతి చేసుకున్నాడు.



కాశీ

అతనికి గుణపాఠం చెప్పాలనుకున్న నారదుడు 'నీకు ఎంత సంపద ఉన్నా ఏం ప్రయోజనం. మేరు పర్వతం కంటే తక్కువే. మేరు శిఖరాలు స్వర్గం వరకు వ్యాపించాయి'అన్నాడు. తన అహంకారానికి సిగ్గుపడిన వింధ్యుడు శివుని కోసం ఘోర తపస్సు చేశాడు. ప్రత్యక్షమైన శంకరుని చూడగానే మనోబాధలు, అహం మటుమాయమై మనసుకు ప్రశాంతత చిక్కింది. తన శిరస్సుపై శాశ్వతంగా ఉండిపోవాలని వేడుకోగా, పరమేశ్వరుడు జ్యోతిర్లింగంగా వెలిశాడు. ఇక్కడే స్థిర పడిపోయి భక్తుల అభీష్టాలను తీరుస్తున్నాడు. ఇక్కడ సహస్ర శివ లింగ పూజ ప్రత్యేకం, అభిషేకం మనమే చేసుకోవచ్చు, శివ లింగం వెనుక పార్వతి అమ్మవారు ఉంటారు.

నర్మదానదిలో లభించిన'ఇక్కడి శివ లింగం 'బాణలింగం' అన్ని నదులూ తూర్పు దిశగా ప్రవహించి సముద్రంలోకలిస్తే, నర్మదా నది పడమరగా ప్రవహించి అరేబియా సముద్రంలో సంగమిస్తుంది. ఓంకారేశ్వర జ్యోతిర్లింగం మధ్యన చిన్న చీలిక ఉందట. ఈ చీలిక ద్వారా అభిషేక జలం నర్మదా నదిలో కలిసి పవిత్రీకరిస్తుందని భావిస్తారు. ఓంకారేశ్వరుని ఆలయం గుడి నాలుగు అంతస్తులుగా ఉంటుంది. కింద ఓంకారేశ్వరుడు, మొదటి అంతస్తులో మహా కాలేశ్వరుడు ఉండగా మిగిలిన అంతస్తులలో ఉప ఆలయాలు ఉంటాయి. ఉజ్జైన్ దేవాలయంలో కింద మహాకాలేశ్వరుడు, పైన ఓంకారేశ్వరుడు ఉంటారు. కానీ ఓంకారేశ్వరంలో కింద ఓంకారేశ్వరుడు, పైన మహా కాలేశ్వరుడు ఉంటాడు.



నాగేశ్వరం

## కేదారేశ్వరం

**ఉ**త్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ చార్‌ధామ్‌లో (యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్) ఒకటిగాప్రసిద్ధి. సముద్ర మట్టానికి 11, 735 అడుగులఎత్తున హిమాలయ సానువుల్లోని ఈ ప్రాంతాన్ని 'దేవభూమి'గా ప్రస్తుతిస్తారు. కేదార్‌నాథ్ పరిసరాల్లోని అయిదు క్షేత్రాలను పంచ కేదారాలు

అంటారు. విపరీతమైన మంచు కారణంగా ఏడాదికి ఆరు నెలలో దర్శనానికి అవకాశం ఉంటుంది. మిగతా ఆరు నెలలు ఉఖిమఠ్‌లో అభిషేకం, పూదికాలు నిర్వమిస్తారు. కృతయుగంలో విష్ణుమూర్తి అంశ అయిన నరనారాయణుల విన్నపం మేరకు శివుడే జ్యోతిర్లింగంగా ఆవిర్భవించాడు. త్రేతాయుగంలో ఉపమన్యు మహర్షి, ద్వాపరంలో పాండవులు కేదార్‌నాథుడని అర్చించారు. ఒక కథనం ప్రకారం, పాండవుల రాకను గమనించిన శివుడు ఎద్దు రూపం ధరించి పరిగెడుతుండగా పాండవులు దానిని వెంబడించి తాని తోకను పట్టుకున్నారు. పట్టుకున్న తోక వారి చేతుల్లో ఉండిపోగా, మిగిలిన శరీరం నేటి నేపాల్‌లో పడింది. ఆ తోక భాగమే కేదారేశ్వరునిగా అతరించింది. నేపాల్‌లో ప్రవేశించిన ఎద్దు ముఖాన్ని రుద్రనాథంలో, పాదాలను తుంగ నాథంలో ఉదర భాగాన్ని మధ్యమేశ్వరంలో, జటలను కల్పేశ్వరంలో విడిచిపెట్టింది. అందుకే వీటిని పంచకేదారాలు అంటారు.

## భీమశంకరం

భీమశంకరం కేవలం పుణ్యక్షేత్రమే కాదు, ప్రకృతి సౌందర్యానికి ఆలవాలం. సహ్యాద్రి పర్వత అంచుల్లో ఉన్న ఆలయంలో కొలువుదీరిన పరమేశ్వరుడు ఆ పర్వతాలపై ఒక కన్నువేసి ఉంచుతాడని నమ్మకం. చుట్టూ చెట్టు చేమలతో గలగలా పారే భీమానది నీటితో ఉన్న ఈ ఆలయం అటు భక్తులనే కాదు ఇటు ప్రకృతి ప్రేమికులను కూడా ఆకట్టుకుంటుంది. సముద్ర మట్టానికి సుమారు 1034 అడుగుల ఎత్తులో ఉన్న ఈ క్షేత్రంలోని ఆలయం విశాలమైన ప్రాకారాలు, గోడలపై చెక్కిన అందమైన చిత్రాలతో, శిల్పాలతో, భారీ స్తంభాలతో మైమరపింపచేస్తుంది. ఈ ఆలయంలో బౌద్ధ శైలిలో ఉండే అంబ, అంబిక చెక్కడాలు కనిపిస్తాయి. విశ్వకర్మ శిష్యులే వీటిని చెక్కారని చెబుతారు.

ఇది 13వ శతాబ్దంలో నిర్మిమాన ఆలయమని పరిశోధకులు అంటారు. పుణెకు చెందిన చీమాజీ అంతన్‌జీ నాయిక్ భిండే అనే వ్యాపారస్తుడు క్రీ.శ.1437లో ఈ ప్రాంగణంలో ఒక నిర్మాణం చేశాడని తెలుస్తోంది. అనంతరకాలంలో, అంటే 18వ శతాబ్దంలో మరాఠాలు అభివృద్ధి చేసినట్టు చరిత్ర చెప్తోంది. ఈ ఆలయాన్ని ఛత్రపతి శివాజీ సహా పలువురు మరాఠా రాజులు దర్శించినట్టు ఆధారాలు ఉన్నాయి. ఈ ఆలయం చుట్టుపక్కలే శివ,పార్వతులు నిత్యం తిరుగుతుంటారని భక్తుల విశ్వాసం. అంతేకాదు, దారి తెలియక ఇబ్బంది పడే భక్తులకు వారు మనుషుల రూపంలో వచ్చి సహాయం చేస్తారని కూడా నమ్మకం ఈ నమ్మకంతోనే మనకు అక్కడ అనేక కథలు వినిపిస్తాయి.

శివలింగం కేవలం ఉదయం హారతి సమయంలోనే కనిపిస్తుంది. అనంతరం లింగాన్ని రోజంతా వెండి వస్త్రంతో కప్పివేస్తారు. మధ్యాహ్న హారతి అనంతరం, శృంగార దర్శనం రాత్రి తొమ్మిదిన్నర గంటల దాకా సాగుతుంది. అయితే, ఈ సమయంలో ఎటువంటి అభిషేకానికి అనుమతించరు. ఆలయ ప్రాంగణంలో శనైశ్చర ఆలయం ఉంది. ఆలయానికి సమీపంలో అనేక కుండాలు లేదా తీర్థాలు కనిపిస్తాయి. మోక్షకుండ తీర్థం, సర్వతీర్థం, కుశారణ్య తీర్థం, జ్ఞాన కుండం వీటిలో కొన్నింటి పేర్లు. భీమశంకర అటవీ ప్రాంతంలో ఔషధీ మొక్కలతో పాటు వన్య మృగ సంచారం ఉండడ వల్ల అభయారణ్యంగా ప్రకటించారు

## వారణాసి

ప్రపంచంలోనే అత్యంత పురాతన నగరం వారణాసి. హిందువులకు పరమ పవిత్రమైన ఏడు పుణ్యనగరాలలో ఒకటి. మోక్ష సాధన కోసం హిందువులు దర్శించే ప్రదేశమిది. ఈ నగరానికి మకుటాయమానమైనది విశ్వేశ్వరుని మందిరం. సాక్షాత్తు శంకర భగవానుడు, శంకర భగవత్పాదుల ఆత్మలో దీపం వెలిగించిన నేలగా కాశీ క్షేత్రాన్ని




స్మరించుకోవడం దివ్యానుభూతి. గంగానదీ తీరాన ఉన్న విశ్వేశ్వర జ్యోతిర్లింగానికి భారతదేశ ఆధ్యాత్మిక చరిత్రలో ప్రత్యేకమైన స్థానముంది. పవిత్ర గంగానదిలో స్నానం, ఆలయంలో విశ్వనాథుని దర్శనం చాలు భక్తుడికి మోక్షమార్గంలో తోడ్పడడానికి. శివారాధన ద్వారానే నిజమైన భక్తుడు జనన, మరణాల నుంచి విముక్తి పొందుతాడని చెప్పే కథనాలు చాలా ఉన్నాయి.

శివపురాణం ప్రకారం, బ్రహ్మ, విష్ణువులు తమలో ఎవరు గొప్ప అని వాదించుకుంటున్న సమయంలో వారిని పరీక్షించాలని శివుడు నిర్ణయించు కున్నాడట. దీనితో ఆయన మూడు లోకాలను ఛేదించుకుంటూ ఆద్యంతరహితమైన జ్యోతిగా – జ్యోతిర్లింగంగా మారగా, బ్రహ్మ, విష్ణువులు ఆ వెలుగుకు మూలాన్ని అన్వేషించేందుకు చెరో దిక్కుకూ వెళ్లారు. విష్ణువు మనస్ఫూర్తిగా తన ఓటమిని అంగీకరించగా, తన ఆధిపత్యం కోసం ఒక పుష్పం ఆధారంగా చేసుకొని బ్రహ్మ అబద్ధమాడాడు. ఈ విషయం తెలుసుకున్న శివుడు రెండవ జ్యోతిగా వ్యక్తమై బ్రహ్మ తలను నరకడమే కాదు, బ్రహ్మకు ఎక్కడా పూజలు అందవంటూ శపించాడట.

మరొక కథనం ప్రకారం విష్ణువు నివసించేందుకు నిర్గుణుడైన శివుడు ఒక ప్రపంచాన్ని సృష్టించాడు. ఒకసారి విష్ణువు తన తలను తిప్పినప్పుడు ఆయన తలలో నుంచి ఒక మణి రాలి పడిందని, అందుకే దానిని మణికర్ణిక అంటారని ఒక కథనం ఉంది. మణికర్ణిక జలాలలోని మొత్తం పంచకోశి ప్రాంతాన్ని శివుడు తన త్రిశూలంగా చేసు కున్నాడని, ఆ క్రమంలోనే విష్ణువు నాభి నుంచి బ్రహ్మ ఉద్భవించాడని అంటారు. బ్రహ్మ అప్పుడు మర్త్య లోకాన్ని సృష్టించగా, శివుడు తన త్రిశూలం నుంచి పంచకోశ ప్రాంతమైన కాశీ నగరాన్ని తొలగించి ఈ లోకంలో ఉంచాడని స్థలపురాణం. కాగా, ప్రళయ సమయంలో దానిని తన త్రిశూలంపై ఉంచి కాపాడినందుకు కాశీ నగరానికి 'అవిముక్త క్షేత్ర'మని పేరు.

మహాశ్మశాన వాటికగా పరిగణించే కాశీలో మరణిస్తే ఇక మరొక జన్మ ఉండదని భక్తుల విశ్వాసం. కాశీ విశ్వనాథ ఆలయంలో సహజ మరణం పొందిన భక్తుల చెవిలో స్వయంగా ఆ పరమశివుడే పంచాక్షరిని చెప్పి వారి మోక్షసాధనకు తోడ్పడతాడని నమ్మకం. ఆలయ గర్భ గుడిలో ఉండే శివలింగం 60 సెంటీమీటర్ల పొడవు, 90 సెంటీమీటర్ల వ్యాసంలో వెండి పీఠంలో ఉన్నట్టుగా ఉంటుంది. విశ్వనాథుడి గోపురం 15.5 మీటర్ల ఎతు. ఆలయం పరిసరాల్లో ఐదు లింగాలతో కూడిన నీలకంఠేశ్వర ఆలయం ఉంటుంది. విశ్వనాథ ఆలయ ప్రాంగణం ఇతర దేవీదేవతల ఆలయాలతో చుతుష్కోణంగా ఉంటుంది. ఈ చిన్న ఆలయాలలో దండపాణి, కాలభైరవుడు, విష్ణువు, అవిముక్తేశ్వరుడు, శనేశ్వరుడు, వినాయకుడు, విరూపాక్ష గౌరి, విరూపాక్ష ఆలయాలు ఉన్నాయి..

సనాతన ధర్మానికి మకుటాయమానంగా భావించే అత్యంత ప్రాచీన నగరమైన కాశీని ధ్వంసం చేసేందుకు ముస్లిం ముష్కర మూకలు పలుమార్లు ప్రయత్నించాయి. సాధారణ శకం క్రీ.శ.1194లో కుతుబ్–ఐబక్ సేనలు కనౌజ్‌రాజును ఓడించిన తర్వాత మూల విశ్వనాథ ఆలయాన్ని ధ్వంసం చేయగా,1211–1266లో సుల్తాన్ ఇల్టుట్మిష్ కాలంలో ఒక గుజరాతీ వ్యాపారి ఆలయాన్ని పునర్నిర్మించాడుట. అయితే, అతి తక్కువ సమయంలోనే సికందర్‌లోడీ సేనలు దానిని తిరిగి ధ్వంసం చేశాయి. మొగలు చక్రవర్తి అక్బర్ కాలంలో రాజా మాన్‌సింగ్, రాజ తోడర్‌మల్ తిరిగి ఆలయాన్ని నిర్మించే యత్నం చేశారు. కానీ, ఔరంగజేబు పాలనాకాలంలో ఆలయాన్ని ధ్వంసం చేయడమే కాక, ఆ ప్రదేశంలోనే జ్ఞానవాపి మసీదును నిర్మించారు. అనేకమంది హైందవరాజులు కాశీ విశ్వనాథ మందిరాన్ని తిరిగి నిర్మించాలని పలు ప్రణాళికలు వేసినా, ఇండోర్



మహారాణి, మల్హర్ రావు కోడలు అహల్యా బాయి హోల్కర్ 1780లో మసీదుకు పక్కనే ప్రస్తుత ఆలయాన్ని నిర్మించాలని నిర్ణయించుకున్నారు. క్రీ.శ.1833–1840 మధ్యకాలంలో ఘాట్లు, జ్ఞాన వాపి బావి సరిహద్దు సమీపంలో ఆలయాలతో పాటుగా, ఏడడుగుల రాతి నంది స్థాపించారు. దీనిని నేపాల్‌రాజు కానుకగా పంపాడట. నాగ్‌పూర్‌కు చెందిన భోంస్లేలు 1835లో వెండి దానం చేయగా, మహారాజా రంజిత్‌సింగ్ ఆలయశిఖరంపై తాపడం చేసేందుకు ఒక టన్ను బంగారం దానం చేశాడట! కాగా, ఔరంగజేబు సేనలు ఆలయంపై దాడి చేయ దానికి వస్తున్నాయన్న వార్త వినడంతోనే శివ లింగాన్ని కాపాడాలన్న ఉద్దేశ్యంతో ఆలయ పూజారి జ్ఞానవాపి (బావి)లోకి దూకేశాడని స్థానికుల కథనం. ఇప్పుడు ఆ బావి ఆలయానికి, మసీదుకు మధ్యలో ఉన్నది.

## త్ర్యంబకేశ్వరం

ద్వాదశ స్వయంభూ జ్యోతిర్లింగాలలో ఎనిమి దవది త్ర్యంబకేశ్వరం. ఇది మహారాష్ట్రలో నాసిక్ జిల్లాలో ఉన్నది. ఐదు (త్ర్యంబకేశ్వర్, ఘృష్ణేశ్వర్, భీమశంకరం, అవంధ్ నాగ్‌నాథ్, పర్లి వైద్యనాథ్) జ్యోతిర్లింగాలు ఈ రాష్ట్రంలోనే ఉన్నాయి. నాసిక్ గోదావరి పుట్టిల్లు ఇక్కడికి సమీపంలోని బ్రహ్మగిరి పర్వతంపై గౌతమ మహర్షి పదివేల సంవత్సరాలు కఠోర తపస్సు చేశారు. ఆయన తపస్సుకు మెచ్చిన వరుణుడు ప్రత్యక్షమై వరం కోరుకోమనగా, లోకకల్యాణార్థం గోదావరిని అనుగ్రహించాలని విన్నవించాడు. అలా గోదావరి త్ర్యంబక క్షేత్రం సమీపంలో ఆవిర్భవించింది. ఇక్కడ శివలింగం త్రి మూర్తులకు ప్రాతినిధ్యం వహిస్తూ ఉంటుంది. శివుడు, బ్రహ్మ, విష్ణువులకు ఆ ముఖాలు ప్రతీకలు. ఇందుకు ఒక స్థలపురాణం ఉన్నది. త్ర్యంబకం రుషుల భూమిగా ప్రసిద్ధి. మూడు పర్వతాలు–బ్రహ్మగిరి, నీలగిరి, కాల గిరి నడుమ, గోదావరి తీరంలోని ఈ క్షేత్రం ఆధ్యాత్మికతతో పాటు, ప్రకృతి రామణీయతకు కూడా ఆల వాలమే. ఈ ఆలయ కోనేరు పేరు అమృత వాహిని. ఈ పరిసరాలలోనే గౌతముడు, అహల్య నివసించారని ప్రతీతి. ఒకసారి తీవ్ర కరవుకాటకాలతో అలమిటిస్తున్న ప్రజలకు ఆ మహర్షి దంపతులు ఆశ్రయం ఇచ్చారట. అలా వారికి దక్కుతున్న కీర్తి ప్రతిష్ఠలకు ఈర్ష్య చెందిన ఇతర రుషులు, ఒక గోవును సృష్టించి పంటపొలాల్లోకి పంపారు. దానిని తరిమేందుకు గౌతముడు దర్భపుల్లను ప్రయోగించగా, ఆ గోవు మరణించింది. దాంతో ఆ దంపతులపై గోహత్య అభియోగం మోపి భిక్ష మెత్తుతూ దేశాటన చేయాలని ప్రాయశ్చిత్త శిక్ష విధించారు. గౌతముడు దానిని శిరసావహించాడు. దేశాటన ఆయనలో ప్రజాసేవ కాంక్షను మరింత పెంచింది. అలా గోదావరి నదిని భుమిపైకి రప్పించాడు. ఆయన సేవా,త్యాగనిరతికి మెచ్చిన పరమేశ్వరుడు ప్రత్యక్షమై, ఆయన కోరక మేరకు జ్యోతిర్లింగంగా వెలిశాడు. ఈ ఆలయాన్ని 18వ శతాబ్దంలో నాగర శైలిలో నిర్మించారు. ఔరంగజేబ్ ధ్వంసం చేసిన ఆల యాన్ని పేష్వా బాలాజీ బాజీరావ్ పునర్నిర్మించారు.

## బైద్యనాథ్

భారతదేశంలో స్వయంభూవుగా అభివ్యక్తమైన 12 మహాజ్యోతిర్లింగ ఆలయాలలో వైద్యనాథం ఒకటి. బిహార్‌లోని సంతాల్ పరగణాల క్షేత్రంలో వైద్యనాథధామం ఉంది. ఇక్కడ గర్భగుడిలోని శివలింగం కేవలం 5 అంగుళాల వ్యాసంలో 4 అంగుళాల ఎత్తులో ఉంటుంది. శివ పురాణం, మత్స్యపురాణం, రామాయణాది కావ్యాలలో ఈ ఆలయ ప్రస్తావన కనిపిస్తుంది. మయూరాక్షీ నది ఒడ్డున స్థితమై ఉన్న ఈ ప్రాచీన ఆలయ సముదాయంలో 22 అందమైన ఇతర ఆలయాలు కూడా ఉన్నాయి. సతీదేవి గుండె పడిన ప్రదేశం అని భక్తుల విశ్వాసం. ఇది ప్రధాన ఆలయానికి పక్కనే ఉంటుంది. ఆ రెండు ఆలయాల శిఖరాలను పవిత్ర దారాలతో ముడివేస్తారు. శ్రావణ మాసంలో వైద్యనాథుడి దర్శనం కోసం వస్తారు.

స్థలపురాణం ప్రకారం, త్రేతాయుగంలో లంకాధిపతి, గొప్ప శివభక్తుడు రావణుడు తన నగర రక్షణ కోసం మహాదేవుడిని ప్రతిష్ఠింపచేయాలను కున్నాడు. శివుడిని మెప్పించి ఆత్మలింగాన్ని సంపాదిస్తాడు. అయితే, ప్రయాణ సమయంలో ఆ లింగాన్ని పగులకొట్టకూడదని, మరొక వ్యక్తి చేతికి ఇవ్వకూడదని షరతు పెట్టాడు. శివుడి వరంతో రావణుడు ఎన్ని అకృత్యాలు చేస్తాడోనని భయపడిన దేవతలు ఒక యోచన చేశారు. నీటికి అధిపతి అయిన వరుణుడు రావణుడి పొట్టలో ప్రవేశించడంతో, అతడు వెంటనే ఆ నీటిని విడుదల చేయాలని భావించాడు. అందుకే, ఆ శివలింగాన్ని బ్రాహ్మణుడి రూపంలో ఉన్న గణేశుడి చేతికిచ్చాడు. ఆ బ్రాహ్మణుడు ఆ లింగాన్ని దేవ్‌గఢ్‌లో కింద పెట్టడంతో, అది భూమికి అతుక్కుపోయింది. రావణుడు ఆ లింగాన్ని పెకిలించేందుకు యత్నించి, దానిని కొంత ధ్వంసం చేశాడు. తాను చేసిన పనికి అపరాధ భావన కలిగి తన పది తలలను ఒకటొకటిగా శివుడికి అర్పించడం ప్రారంభించాడు. అతడి తపస్సుకి మెచ్చిన శివుడు ప్రత్యక్షమై అతడి గాయాలన్నీ మాన్పింప చేశాడట. ఈ కారణంగానే ఆయనకు 'వైద్య' అనే పేరు వచ్చింది, ఆ ప్రాంతాన్ని వైద్యనాథమన్నారు. డెబ్బై రెండు అడుగుల ఎత్తు ఉన్న అందమైన ఆలయ శిఖరం తెల్లటి కలువ రూపంలో ఉంటుంది. ఆ శిఖరం పై మూడు స్వర్ణ కలశాలను ఆరోహణ క్రమంలో ఉంచారు. వీటిని గిధౌడ్ రాజు రాజా పనూర్ణ సింగ్ ప్రతిష్ఠింపచేశాడు

వైద్యనాథ్‌లో ఉన్న ఆత్మలింగం పైభాగం కొద్దిగా విరిగి ఉంటుంది. దీని కారణంగానే రావణుడి కథ నిజమని భక్తులు నమ్ముతారు.

ఈ మొత్తం ఆలయాన్ని ఒకే శిలతో నిర్మించడమే దాని ప్రధాన ఆకర్షణలలో ఒకటి.

ప్రతి జ్యోతిర్లింగ క్షేత్ర శిఖరం పైనా ఒక


భీమశంకరం




విజయదశమి, దీపావళి
శుభాకాంక్షలతో
A Brand Of
TENALI DOUBLE HORSE
GROUP
రుచికరంగా ఉంటుంది, అనుబంధాలను పెంచుతుంది
RANGE OF DAL
మినపగుళ్ళు
కందిపప్పు
ఇడ్లీరవ్వ
మినపగుళ్ళు
పెసరపప్పు
శనగపప్పు
పొట్టుపప్పు
ఛాయపప్పు
మినుములు
చెక్కపప్పు
వేయించిన శనగపప్పు
తెల్ల శనగలు
రాజ్మా
పొట్టు పెసరపప్పు
TENALI
DOUBLE HORSE
PULSES & DALS
PREMIUM
PULSES & DALS | FOODS | DRY FRUITS | CHOCOLATES | MILLETS
www.tenalidoublehorse.com
Great Place To Work. Certified
Customer Care:
Mobile: +91 8501 969798, 9666 389 389 | Email: sales@tenalidoublehorse.com
Toll Free Number: 1800 270 567567
TDH
FOODS
A BLEND OF FLAVOURS
www.tdhfoodproducts.com
TRADITIONAL GOODNESS IN
EVERY BITE
Proprietary Food & Marketed by :
Tenali Double Horse Foods Private Limited
Plot 60 A, Auto Nagar, TENALI - 522201, Guntur District, A.P
M : +91-8187896075 Mail : tenalidoublehorsefoods@gmail.com







త్రిశూలం ఉంటుంది, కానీ వైద్యనాథ్‌లో మాత్రం పంచశూలం ఉంటుంది. మానవుడిలోని కామ, క్రోధ, లోభ, మోహ, మత్సరాలను ధ్వంసం చేయాలనేందుకు ప్రతీకగా పంచశూలముందని అక్కడి నమ్మకం.

సోమనాథ్ వంటి ఇతర శైవ ఆలయాలలో కాకుండా ఇక్కడ భక్తులు లింగాన్ని తాకి జలాభిషేకం చేసేందుకు అనుమతిస్తారు.

ఈ పంచశూలమనేది వైద్యనాథ భద్రతకు ఒక కారణంగా విశ్వసిస్తారు. ఎందుకంటే, ఆ ఆలయం ఏ ప్రకృతి విధ్వంసంతోనూ ప్రభావితం కాలేద.

## నాగేశ్వరం

గుజరాత్‌లోని ద్వారకా పట్టణ సమీపంలోని దారుకావనంలో నాగేశ్వర లేదా నాగనాథ్ జ్యోతిర్లింగం వెలసిఉంది. పూర్వం దారుకావనం రాక్షసుల నిలయంగా ఉండేది. దారుకీదారకులు అనే రాక్షసుల నాయకత్వంలో రాక్షసులు ప్రజలను హింసలు పెడుతుండేవారు. ఆ దుశ్చర్యలకు ఆగ్రహించిన ఔర్వమహర్షి ఈ భూమిపై ఎవరు తప్పులు, హానీ చేసిన రాక్షసులకే మరణం సంభవిస్తుందని శపించాడు. దీంతో పార్వతీదేవి అనుగ్రహం కలిగిన దారుకీ ఏకంగా దారుకావనాన్నే పెకలించి సముద్రంలోకి తీసుకుపోయి, అక్కడ నుంచే తన దుశ్చర్యలు కొనసాగించాడు. ఒకసారి ఒక నౌకను అడ్డగించి అందులోని ప్రయాణికులను బంధించాడు. వారిలోని సుప్రియుడు అనే శివభక్తుడు కారాగారంలోనూ శివపూజ చేస్తాడు. అది నచ్చని దారకుడు కత్తి దూసి సంహరించబోగా సుప్రియుడు ప్రాణభయంతో తాను పూజించే శివలింగాన్ని కౌగలించుకుంటాడు. మరుక్షణంలో శివుడు నాగేశ్వర్ రూపంలో ప్రత్యక్షమై, దారుకాది రాక్షసులను మట్టుపెడతాడు. ఆ రూపంలోనే అక్కడ వెలిశాడు.

ఈ ఆలయం గురించి శివ పురాణం ప్రస్తావిస్తుంది. ఈ ఆలయ ప్రస్తావన మహాభారతంలో, వామనపురాణంలో తదితర గ్రంథాలలో కనిపిస్తుంది. మహాభారతంలోని ఒక గాథ ప్రకారం, పాండవులు ఆ ప్రాంతంలోని అడవిలో సంచరిస్తుండగా, అందరిలోకీ బలవంతుడైన భీముడు పాలు, మీగడలతో కూడిన ఒక నదిని కనుగొన్నాడు. తన సోదరుల సహాయంతో ఆయన ప్రవహిస్తున్న ఆ నదిలో 'స్వయంభూ శివ లింగాన్ని' కనుగొన్నాడని కథనం. నాగేశ్వరాలయం కట్టిన ప్రదేశం అదే అని భక్తుల విశ్వాసం దాదాపు 125 అడుగుల ఎత్తు, 25 అడుగుల వెడల్పుతో భారీగా ఉన్న శివుని విగ్రహం కారణంగా ఈ ఆలయం మరింత ప్రాచుర్యాన్ని పొందింది. శివుడితో పాటుగా ఈ ఆలయంలో ఇతర హిందూ దేవతలకు ఉపాలయాలు ఉన్నాయి. ఇందులో శివుడి అవతారంగా భావించే హనుమ, శివుడి కుమారుడు గణేశుడికి ఆలయాలు ఉన్నాయి. ప్రధాన ఆలయానికి అటూ ఇటూ ఉన్న హనుమ, గణేశ విగ్రహాల నడుమ ఉన్న ప్రవేశ వసారా చేతులకు, ప్రార్థన కోసం ఆసనాలు కలిగిన సభా మండపం ఉదరం, ఛాతీకి ప్రాతినిధ్యం వహించగా, గర్భగుడిలో ఉన్న శివలింగం తలకాయకు ప్రతీక. ఈ ఆలయం మూడు స్థాయిల్లో ఉంటుంది. మొదటి స్థాయి ఆలయం భూమికి 6 అంగుళాల కింద ఉంటుంది. ఇదే గర్భగృహం. రెండవ అంతస్తు లేదా స్థాయిని రంగ మండపం అంటారు. ఇది భూమికి రెండు అంగుళాల పైన ఉంటుంది. అంతిమంగా చివరి స్థాయి గర్భగుడిని కాపాడే అంతరాళం. ఇది శివుడికి, ఆయన భక్తులకు మధ్య పరివర్తన వేదిక అంటారు. ఈ







## ఘుశ్మేశ్వరం

కర్ణాటక-మహారాష్ట్ర సరిహద్దులోని ఎల్లోర గుహల సమీపంలో ఘుశ్మేశ్వర జ్యోతిర్లింగ క్షేత్రం ఉంది. ఘుశ్మ అనే భక్తురాలి సహనశీలతకు మెచ్చి మహేశ్వరుడు ఆమె పేరుతో జ్యోతర్లింగంగా అవతరించాడని కథనం. పూర్వం సుధర్ము సుదేహ బ్రాహ్మణ దంపతులకు సంతానం కలగలేదు. కొంత కాలానికి సుదేహ తన చెల్లెలు ఘుశ్మతో సుధర్ముడికి పెళ్లి చేసింది. ఘుశ్మకు మగశిశువు కలిగాడు. అది అక్క సుదేహకు కంటగింపు, అసూయగా మారింది. ఒకనాడు అందరు ఎవరి పనుల్లో వారు నిమగ్నమై ఉన్నప్పుడు, ఆమె శిశువును ముక్కలుగా నరికి బావిలో పడేసింది. శివభక్తురాలైన ఘుశ్మ లింగార్చన ముగించుకుని, బావి దగ్గరకు రాగా, శిశువు శరీరభాగాలు నీటిలో తేలుతూ కనిపించాయి. మూర్ఛిల్లిన ఆమె తిరిగి కోలుకునేసరికి కుమారుడు సజీవంగా కళ్లముందు కనపించాడు. ఈ ఘోరానికి కారకురాలైన సుదేహను శిక్షించేందుకు పరమశివుడు త్రిశూలాన్ని ప్రయోగించబోగా, తన అక్క తాత్కాలిక ఆవేశంలోఅలా ప్రవర్తించిందని, క్షమించాలని ఘుశ్మ వేడుకుంది. ఆమె దయాహృదయానికి సంతోషించిన శివుడు ఆమె పేరిట జ్యోతిర్లింగంగా అవతరించాడు.

– జాగృతి డెస్క్



# శ్రీశైల దేవస్థానం - గో సంరక్షణ పథకం



గోవు సకలదేవతాస్వరూపమని మన వేదాలు చెబుతున్నాయి. గోవు దేవతా స్వరూపమేగాక, ధర్మానికి ప్రతిరూపమని హైందవ భావన. అందుకే మన సంస్కృతిలో గోవును పూజించటం కేవలం భగవంతుని సేవగానేకాకుండా, ఒక పవిత్ర సంప్రదాయంగా కూడా కొనసాగుతోంది. భక్తుల్లో మన ఆర్ష సంప్రదాయలను కొనసాగింపజేసి తద్వారా వారిలో భక్తి ఆధ్యాత్మిక భావాలను, ధర్మచింతనను పెంపొందింపజేయాలనే ఆశయంతో దేవస్థానం గోశాలను నిర్వహిస్తూ, గోవులను పోషిస్తోంది. ప్రస్తుతం 900లకు పైగా గోవులు దేవస్థానంచే పోషింపబడుతున్నాయి. గోవుల పరిరక్షణ కోసం దేవస్థానం అధునాత ఏర్పాట్లతో గోశాలను నిర్వహిస్తోంది. ఈ గోవుల పోషణకు భక్తులకు కూడా అవకాశాన్ని కల్పించాలననే భావనతో దేవస్థానం గో సంరక్షణ పథకాన్ని ప్రవేశపెట్టింది.

**ఈ పథకంలో....**

- ఈ పథకంలో గోవుల పోషణ కోసం కనీసం రూ.1000లు పైన ఆపైన ఎంత మొత్తాన్నైనా విరాళంగా చెల్లించవచ్చు.
- ఈ పథకానికి రూ. 1లక్ష, ఆపైన చెల్లించిన వారిని ప్రత్యేకదాతలుగా గుర్తిస్తూ, గుర్తింపు కార్డునిచ్చి, నిబంధనల మేరకు వారికి ఆయా సదుపాయాలు కల్పించబడుతాయి.
- దాతలు గోవులపోషణ కోసం గ్రాసాన్ని (ఎండు లేదా పచ్చిగడ్డిని, వరి లేదా జొన్నచొప్పను) దాణాను కూడా సమర్పించవచ్చు.
- ఒక లారీ లేదా అంతకంటే ఎక్కువ గ్రాసాన్ని సమర్పించే పక్షంలో గ్రాసాన్ని శ్రీశైలానికి చేరవేసేందుకు దేవస్థానమే రవాణా సదుపాయాన్ని కల్పిస్తుంది.
- భక్తులు రూ.120 లు చెల్లించి తమ గోత్రనామాలతో ఆలయ ప్రాంగణంలో గోమాతను స్వయంగా వచ్చి పూజించుకోవచ్చును
- దేవస్థానపు గోవుల నుండి వచ్చే క్షీరాన్ని ప్రతినిత్యం శ్రీస్వామివార్ల కైంకర్యాలకు వినియోగించడం జరుగుతుంది. కాబట్టి గో సంరక్షణకు విరాళాలు చెల్లించిన దాతలు శ్రీస్వామిఅమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరు.
- చెల్లింపులను కార్యనిర్వహణాధికారి, శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం వారి పేర చేయవచ్చును.

శ్రీశైల మహాక్షేత్రంలో ఏ పుణ్యకార్యం చేసినా వేయింతల ఫలితం లభిస్తుందనేది పురాణాల ఉవాచ

**ఇతర వివరములకు**

కార్యనిర్వాహణాధికారి, శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం : **83339 01351/52/53**

దేవస్థానానికి చెల్లించే అన్ని విరాళాలకు ఆదాయపు పన్ను నుండి సెక్షన్ '80G' క్రింద మినహాయింపు కలదు.

**డి. పెద్దిరాజు**
ఎం.ఎ.,
కార్యనిర్వహణాధికారి

# 'త్రైలోక్య పూజితం -

**"యన్మండలం దీప్తికరం విశాలం
రత్నప్రభం తీవ్రమనాది రూపమ్
దారిద్ర్య దుఃఖ క్షయకారణం చ
పునాతుమాం తత్సవితుర్వరేణ్యమ్"**

(నలుమూలలా ప్రసరించే వెలుగుకు మూలమై, అనాది నుంచీ రత్నం వలె ప్రకాశిస్తూ దారిద్ర్యాన్ని, దుఃఖాన్ని క్షయింప చేసే ఈ సౌరజగత్తు నాకు రక్షణగా ఉండుగాక) అంటూ మన పూర్వికులు సూర్య భగవానుడిని అభివర్ణిస్తూ, ఆరాధించారు. సూర్యుడు మనకు ఆరోగ్యాన్ని, ఆహారాన్ని, భౌతిక సంపదలను ప్రసాదించడంలో కీలక పాత్ర పోషిస్తాడు అనే విషయాన్ని శాస్త్రీయంగా తెలుసుకోవడమే కాదు, దాన్ని ఆధ్యాత్మిక స్థాయికి తీసుకువెళ్లి మన రుషులు ఆరాధించారు.

మన పూర్వికుల జీవన విధానం విశ్వ నియమాలకి అనుగుణంగా ఉండేది. మారే రుతువుల లయకు అనుగుణంగా తమ రోజువారీ, వార్షిక కార్యకలాపాలను నిర్వహించుకునేవారు. ఈ విశ్వ స్వభావాన్ని నిర్వహించే మార్గమైన ధర్మమే వారి జీవన విధానాన్ని శాసించింది. ప్రకృతికి ఇంత అనుగుణంగా జీవించారు కనుకనే వారు ఆకాశంలో 'సూర్యుడు', సహా ఇతర గ్రహాలను అధ్యయనం చేయడం ప్రారంభించారు. భూమి, తమకు పోషకుడైన సూర్యుడు, సౌర మండలంలోని ఇతర గ్రహాలతో కలిసి ప్రయాణిస్తున్నప్పుడు ఏర్పడే దైనందిన, వార్షిక, ఆధ్యాత్మిక మార్పులకు తమను తాము సిద్ధం చేసుకునేవారు. మన జీవితంపై సూర్యుడు ఎంత ప్రభావం చూపుతాడో గ్రహించి, సూర్య ఆరాధనను ప్రోత్సహిస్తూ మన ప్రాచీనులు ఆలయాలను నిర్మించడం ప్రారంభించారు. ప్రతి ఆలయ గర్భ




'ప్రణవస్వరూపా, త్రైలోక్య దీపా, సప్తాశ్వ మహాస్పందనా, త్రిజగద్వందనా 'అంటూ అరసవల్లి సూర్య నారాయణుడిని కీర్తిస్తుంది భక్తకోటి. ఆ త్రయీమూర్తి, భువన చక్రవర్తి, దినమణి, దేవచూడామణి కొలువై ఉన్న ఆలయం సహస్రకిరణం, తమోహరణం, రాజతమయం, శిలారూపాన కొలువుదీరిన సూర్యదేవునికి నిత్యమూ ధూప, దీప, నైవేద్య, పూజాదిక వైభవం. సాక్షాత్తు దేవతలు హర్షించినందుకు హర్షవల్లి... కాలక్రమాన అరసవల్లి. ఆరు అడుగుల ఎత్తు, రెండున్నర అడుగుల వెడల్పుతో ఏకశిలా విగ్రహం. కిరీటం, కవచం, పద్మాలు, భుజకీర్తి రూపాలు, అశ్వపీఠం, చత్రం, మకరతోరణం, కర్ణపత్రాలతో నిండిన ఆభరణాల సముదాయం. ఆలయ పురోభివృద్ధికి రాజులు భుములిచ్చానా, దుండగుల దాడులు నష్టం కలిగించాయి. కాల పరిణామ క్రమంలో పునరుద్ధరణ, పునర్ నిర్మాణ పనులు జోరందుకున్నాయి.

సూర్యకిరణాలు గర్భగుడిలోని మూల విరాట్టును తాకేలా ఈ ఆలయాన్ని నిర్మించారు. ధ్వజస్తంభం, మండపం నుంచి సుదర్శన ద్వారం ద్వారా తొలి కిరణాలు స్వామి పాదాల వద్ద మొదలై శిరస్సు వరకు విస్తరిస్తాయి. అపురూప అరుణశిలా సందర్శనం ఆరోగ్య భాగ్యప్రదాయమని భక్త జనుల ప్రగాఢ విశ్వాసం. సప్త అశ్వాలతో ఉన్న వాహనం వైజయంతి రథం. ఏడు గుర్రాలూ ఏడు రంగుల్లో. భానుడి మూల రూపు కనిపించిన చోట ఇంద్రుడి వజ్రాయుధ ప్రయోగ ఫలితమే ఇంద్రపుష్కరిణి. కోవెల ఆవరణ లోని ఇది పుణ్యస్నానాల

**సూర్యనార్ కోవిల్: (కుంభకోణం, తమిళనాడు)**

అత్యంత శక్తిమంతమైన సూర్య స్థలంగా, నవగ్రహ ఆలయాలలో ఒకటిగా ఉన్న సూర్యనార్ కోవిల్ కుంభకోణంలో ఉంది. ఇక్కడ ఆలయంలో ప్రధాన మూర్తి అయిన సూర్యనారాయణుడు ఒక రథంలాంటి విమానంలో కనిపిస్తాడు. ఆలయ ప్రధానద్వారం పశ్చిమ దిశగా ఉంటుంది. ఆలయ గర్భగుడి ప్రాంగణంలో కాశీ విశ్వనాథునికి, విశాలాక్షీ, బృహస్పతికి చిన్న ఆలయాలు ఉన్నాయి. దాని బయట నవ గ్రహాలూ ఉంటాయి. గర్భగుడిలో సూర్యుడు ఎడమవైపు ఉషాదేవి, కుడి వైపు ఛాయాదేవితో కనిపిస్తాడు. బృహస్పతి సూర్యుడికి అభిముఖంగా ఉంటాడు. గర్భగుడి, అర్ధమంటపాన్ని రాతితో కట్టగా, మిగిలిన ఆలయాలు ఇటుకలతో నిర్మించారు. ఇక్కడ ఉన్న కోల్‌తీర్థ వినాయకుడి ఆలయం ఇక్కడ ఎంతో ముఖ్యమైంది అంటారు. ఈ ఆలయ శిఖరం 15.5 మీటర్ల ఎత్తులో మూడు అంతస్తులతో ఉంటుంది. శిఖరం పై ఐదు కలశాలు ఉంటాయి. ఈ ఆలయంలో అన్ని గ్రహాలూ కూడా సూర్య భగవానుడికి అభిముఖంగా ఉంటాయి. నిత్యం పూజాదులు కొనసాగినా, ఆదివారాలు, రథసప్తమి వంటి పర్వదినాలలో ఆలయం కిటకిటలాడుతుంది.


సూర్యనార్ కోవిల్

ఆలయంలో లభ్యమయిన శాసనాల ప్రకారం కులోత్తుంగ చోళ 1 (1075-1120) కాలంలో ఈ ఆలయాన్ని కులోత్తుంగ చోళ మార్తాండ ఆలయం అని పిలిచేవారు. సూర్య ఆరాధకులు, కనౌజ్‌కు చెందిన గఢ్వాల్ వంశానికి చెందిన రాజులతో కులోత్తుంగుడికి ఉన్న మంచి సంబంధాల కారణంగానే ఈ సూర్య ఆలయాన్ని నిర్మించాడంటారు.

**ఆదిత్యపురం సూర్యదేవ మందిరం: (కడుతురుత్తి, కొట్టాయం, కేరళ)**

త్రేతాయుగంలో నిర్మించారని భక్తులు విశ్వసించే ఆదిత్యపురంలో సూర్య ఆరాధన ఇంకా కొనసాగు తుండడం విశేషం. కొట్టాయం జిల్లాలోని కడుతురుతి పంచాయత్‌లోని ఇరవిమంగళం కరలో ఉన్న ఈ ఆలయం ప్రశాంతమైన వాతావరణం నడుమ ఉంటుంది. ఈ ఆలయానికి ధర్మకర్తలుగా ఉండే

# - త్రిగుణాత్మ రూపం'

గుడిలో ప్రతిష్ఠించిన విగ్రహంపై ప్రత్యేక రోజుల్లో (పండుగలు), ముఖ్యంగా ఉత్తరాయణ కాలంలో సూర్యకిరణాలు పడి ఆ విగ్రహం సహజ తేజస్సుతో ప్రకాశిస్తున్నట్టు కనిపించేలా ప్రత్యేకంగా రూపకల్పన చేశారు. నిజానికి ప్రపంచ వ్యాప్తంగా సూర్య ఆరాధన అనే సంప్రదాయం ఉన్నప్పటికీ, నేటికి కూడా మన ప్రాచీనులు చూపిన మార్గంలో నడుస్తున్నది భారతీయులం మాత్రమే. సూర్య దేవాలయాలు కేవలం ఆరాధనకు ఉద్దేశించినవి కావు, అవి మన పూర్వీకులకు ఈ విశ్వం, అందులోని గ్రహాలతో పాటు కాలగణన, సూర్యరశ్మి పలు వ్యాధులను నిర్మూలించడం సహా అనేక అంశాలను అధ్యయనం చేసేందుకు ప్రయోగశాలలగా, వారికి గల నైపుణ్యాలకు ప్రతీకలుగా ఉండేవి. మయూరుడు అనే పండితుడు తన కుష్టువ్యాధిని సూర్యుడిని స్తుతించి (సూర్యశతకం ద్వారా) రోగ విముక్తుడయ్యాడని గాథ.

దక్షిణాదిన కుంభకోణం నుంచి కశ్మీర్‌లో మార్తాండ ఆలయం వరకూ దేశం నలుమూలలా సూర్య ఆలయాలను మన పూర్వీకులు నిర్మించారు. అయితే, ఆ ఆలయాల నిర్మాణంలోనే సామాన్య జనులకు అర్థమయ్యేలా పొందుపరిచిన జ్ఞానాన్ని, సౌందర్యాన్ని చూసి అసూయ చెందిన ముష్కరులైన విదేశీయులు వాటిలో అధిక ఆలయాలను ధ్వంసం చేశారు. అందులో ప్రముఖమైనవి ఉత్తరాన ఉన్న మార్తాండ ఆలయం, తూర్పున ఉన్న కోణార్క ఆలయం సహా పలు ఆలయాలు ఉన్నాయి.

సూర్య ఆరాధన భారతదేశ సంప్రదాయాలలో ఒకటి. ఇప్పుడు కొన్ని ప్రముఖ ఆలయాలను వివరంగా పరిశీలిద్దాం.

నెలవు. సందర్భానుసారం హంస నావికా వాహనంపైన జయజయ ధ్వానాల, మంగళ వాద్యా ఘోషల, వేదమంత్రాల నడుమ దేవీదేవతల మహోత్సవాలుంటాయి.

విగ్రహ ప్రతిష్ఠకు కర్త కశ్యప మహర్షి అని పద్మపురాణం చెబుతోంది. ఆలయ నిర్మాత కళింగ రాజ్యపాలకుల్లో.. తూర్పు గంగరాజుల్లో ఒకరైన దేవేంద్ర వర్మ అని చారిత్రక ఆధారం. గంగ వంశ రాజుల తదుపరి గజపతులు ఆలయ సంరక్షకులయ్యారు. పదహారో శతాబ్దిలో ఈ ప్రాంతానికి నిజాం నవాబుకు సుబేదారుగా వచ్చిన వ్యక్తి గుడి ధ్వంసానికి పాల్పడితే, మూలవిరాట్టును ఒక బావిలోఉంచి పరి రక్షించింది సీతారామస్వామి అనే పండిత ఉద్యోగి. అనంతరం పుల్లాజీ పేరుగల ధార్మికుడు ఆ ప్రతిమను వెలికి తీసి ఆలయ పునర్ నిర్మాణాన్నీ, విగ్రహ ప్రతిష్ఠను నిర్వర్తించినట్లు కథనం. వాస్తు నిర్మాణానికి ఇబ్బంది కలగకుండా, గర్భగుడి మీది విమాన గోపురాన్ని తొలగించి ఒడిశా సంప్రదాయ రీతిన నిర్మించినవారు బాజ్జీ దంపతులు. ప్రతిమ పాదాల దగ్గర ద్వారపాలకులతో పాటు రుషుల విగ్రహాలు కనిపిస్తాయి. ఆలయం - రథం నమూనాలో చక్రాలమీద నిలిచి ఉన్నట్లు నిర్మితమవడం అత్యంత విశేషం. మూలవిరాట్టు దర్శనం కాగానే, క్షేత్రపాలకుల సందర్శనం. ఈ స్వామికి సంబంధించి పూజల అందుకునేది ఉమాభువనేశ్వరీ సమేత రామలింగేశ్వరులు. ప్రధానంగా స్వామి కోవెల పరిసరాల్లో దుర్గా మహాలక్ష్మి, యోగా నరసింహస్వామి, మహాగణపతి కొలువుదీరి ఉంటారు.

అంతా కళింగ శైలి మందిరం, గుడి నిర్మాణ రీతి, రూపురేఖలన్నీ ఆ కోవలోనే. దీని గురించి కళకోవిదుడు నిరంజన గ్రంథం 'శిల్పరత్న కోశం' విశదీకరిస్తోంది. ఉత్తర ప్రాంత జిల్లాలతో పాటు ఒడిశా, చత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన దక్షిణ ప్రాంతీయ శిల్పకళా తీరుతెన్నులపైనా కళింగ నిర్మాణ ప్రభావమే!

ఈ విధానంలో గుడి ప్రాసాదాల మూలపీఠంపైన వాహన నిర్మాణాలన్నీ శిఖరం దాకా ఒకే మాదిరిగా కనిపిస్తుంటాయి. మధ్య భద్ర ప్రాంతాలను ఆభరణ సమన్వితంగా రూపుదిద్దుతుంటారు. నిర్మిత శైలి మొత్తం ఉత్తర భారతదేశంలోని రీతికి రూపాంతరంలా భాసిస్తుంటుంది. అందుకే ఆ మేర నాగర గుడులవి జగన్మోహన మండపాలు. గర్భగృహాల వరకూ మండప శ్రేణులు ఉంటుంటాయి. అరసవల్లిలోని అనివెట్టి మండపంలో జరిగే సేవలూ సపర్యలను తిలకించి తీరాల్సిందే.

- జంధ్యాల

ఒక బ్రాహ్మణ కుటుంబం ఆ సమీపంలోనే నివసిస్తుంది. ఆ కుటుంబ పూర్వికులలో ఒకరు సూర్యుని పరమ భక్తుడని అంటారు. ఆయన సూర్యుడి కోసం తపస్సు చేసి సూర్య విగ్రహాన్ని పొందాడని, దానిని తెచ్చి ఆలయంలో ప్రతిష్ఠించాడని అక్కడి భక్తుల విశ్వాసం. ఈ ఆలయంలో సూర్య విగ్రహానికి తైలాభిషేకం చేసిన తర్వాత, ఆ తైలం పోయేందుకు జలంతో కూడా అభిషేకం చేస్తారు. ప్రత్యేకమైన రాయితో చేసిన ఆ విగ్రహం నూనెను పీల్చుకుంటుందిట! పశ్చిమ దిశగా ఉండే విగ్రహమూర్తి ధ్యానముద్రలో కనిపిస్తాడు. అక్కడ స్థలపురాణం ప్రకారం, సృష్టి ప్రారంభంలో కేవలం సూర్యుడు ఒక్కడే అందరికీ కనిపించేవాడు తప్ప ఇతర దేవతలు కనిపించేవారు కాదుట. కానీ, ఆయనకు మాత్రం ఇతరులకు ఉన్న శక్తులు లేవట. దానితో అసంతృప్తికి



ఆదిత్యపురం

లోనైన సూర్యుడు మహామాయాదేవిని పూజించాడు. ఆయన భక్తికి ప్రసన్నమైన దేవి సూర్యభగవానుడికి సూర్యోదయం అయినప్పటి నుంచి ఆరు గుళికల (1 గుళిక 24 నిమిషాలతో సమానం)పాటు శక్తి ఉంటుందని వరం ఇచ్చిందట. దీనికి తోడుగా ఆ సమయంలో ఇతర దేవతలకు ఉండే శక్తులు కూడా ఉంటాయి. ఈ ఆలయంలో ప్రత్యేక ప్రసాదంగా 'రక్తచందనాన్ని' ఇస్తారు. ఆదివారం నాడు ప్రత్యేక పూజలు జరుగుతాయి. కంటి, చర్మవ్యాధులను నయం చేయడం కోసం ఆదిత్యపూజ చేయించి, రక్త చందనాన్ని నుదుటిపై భక్తులు దిద్దుకుంటారు. కంటివ్యాధులను నయం చేసేందుకు ఆలయంలో వెలుగుతున్న దీపపు నుసిని, నేతితో కలిపి (కాటుక) ఇస్తారు.

## దేవ్ సూర్య మందిరం, (ఔరంగాబాద్, బిహార్)

త్రేతాయుగంలో నిర్మితమైందని భక్తులు విశ్వసించే ఔరంగాబాద్ జిల్లాలోని దేవ్‌లో ఉన్న సూర్య ఆలయంలో నేటికీ పూజలు కొనసాగుతుండడం విశేషం. ఉత్తరభారత దేశంలో విశేషంగా జరుపుకునే ఛాత్ పూజ నాడు ఇక్కడ ఆలయం కిటకిటలాడిపోతుంది. సాధారణంగా ఉన్నట్టుగా ఇక్కడ ఆలయ ముఖద్వారం పశ్చిమ దిశగా ఉంటుంది. అంటే, ఉదయించే సూర్యుడు కాక అస్తమించే సూర్యుడిని





చూస్తున్నట్టుగా ఉంటుంది. ఛాత్‌పూజ నాడు సూర్యుడిని ఆరాధించేందుకు అత్యంత పవిత్రమైన ప్రదేశమిదని భక్తుల విశ్వాసం. ఈ ఆలయంలో ఉన్న విగ్రహాలు మూడు రూపాలలో ఉంటాయి – ఉదయాచల్ (ఉదయపు), మయాచల్ (మధ్యాహ్న) అస్తాచల్ (అస్తిమించే) సూర్యుడి విగ్రహాలు కలిగి ఉన్న ఆలయం ఇదే. దాదాపు వంద అడుగులు ఎత్తు ఉండే ఈ ఆలయంలో శిల్పకళా సౌందర్యం ఇట్టే ఆకట్టుకుంటుంది.

**ఛాయా సోమేశ్వరాలయం (పనగల్, నల్గొండ)**

త్రికూట ఆలయమైన ఛాయాసోమేశ్వరాలయంలో శివుడు, విష్ణువుతో పాటు సూర్యునికి కూడా ఒక ఆలయం ఉంది. అక్కడ ప్రధాన దైవంగా ఉన్న శివ లింగంపై ఉదయం నుంచి సాయంత్రం ఛాయ (నీడ) పడటమే ఈ ఆలయ ప్రత్యేకత, ప్రధాన ఆకర్షణ కూడా. తూర్పు ముఖంగా ఉన్న మూల విరాట్టుపై ఛాయపడడంతో, శివలింగం వెనుక ఉన్న గోడపై నీడ సభామంటపంలో ఉన్న ఒక స్తంభంలా కనిపిస్తుంది. చిత్రమైన విషయం ఏమిటంటే, అది కేవలం ఒక స్తంభపు నీడ కాదు, మొత్తం నాలుగు స్తంభాలూ కలిసిన నీడ. అత్యద్భుతమైన శిల్పకళే ఈ ఆలయ ప్రత్యేకత. అంతేకాదు, గర్భ గుడిలోకి వెళ్లి శివలింగం ముందు నిలబడినప్పుడు, లింగం వెనుక గోడమీద మన నీడ రెండు భాగాలుగా విభజితమై కనిపిస్తుంది!

నల్గొండ జిల్లాలోని పనగల్‌లో ఉన్న ఈ ఛాయా సోమేశ్వరాలయానికి మూడు ద్వారాలు ఉంటాయి. ఒకటి తూర్పు, మరొకటి దక్షిణం, వేరొకటి పశ్చిమం వైపుగా ఉంటుంది. తూర్పు ద్వారం నుంచి లోపలకు వచ్చినప్పుడు నాలుగు స్తంభాల మంటపం, దక్షిణంలో సన్నటి పొడవైన మంటపం, పశ్చిమాన రెండు అంతస్తులు కలిగిన మంటపం మనకు కనిపిస్తాయి. ఈ ఆలయ ప్రాంగణంలో ఆరు చిన్న ఆలయాలు ఉంటాయి. రెండు దక్షిణ దిశలో, మూడు పశ్చిమంలో, ఒకటి ఉత్తరంలో ఉంటాయి. మూడువైపులా గోడ, ముందు రెండు స్తంభాలతో ఇవి ఉంటాయి. దీనిని 11–12వ శతాబ్దంలో చోళ రాజులు నిర్మించారని చరిత్ర చెప్తోంది. ఇక్కడ ఉన్న స్తంభాలపై రామాయణ, మహాభారతానికి సంబంధించిన గాథలను చెక్కారు. అత్యంత నిరాడంబరంగా కనిపించే ఈ ఆలయంలో చెక్కడాలు ఈ ఆలయ ప్రత్యేకతను బయట పెడుతున్నాయి. శిథిలావస్థలోకి జారుకున్న ఆలయాన్ని ప్రస్తుతం పునరుద్ధరిస్తున్నారు.



ఛాయా సోమేశ్వరాలయం

## భారతదేశ అక్షాంశాలు

*భారత భూమి రమారమి ఉత్తరాన 6.7 డిగ్రీల అక్షాంశం – దక్షిణాన 37.1 అక్షాంశం మధ్యన ఉంది. ఈ విస్తృతిలోనే దేశంలోని సూర్య ఆలయాలన్నీ రమారమి 23 డిగ్రీల అక్షాంశంలో ఒకే వరుసలో ఉన్నట్టుగా ఉంటాయి. కుంభకోణంలో 10.8 డిగ్రీల ఉత్తర అక్షాంశంలో ఉన్న సూర్యనార్ కోవెల, 19.9 డిగ్రీల అక్షాంశంలోని సూర్య ఆలయం మినహా మిగిలిన ప్రముఖ సూర్య ఆలయాలన్నీ 23 డిగ్రీల ఉత్తర అక్షాంశంలో ఉండడం విశేషం. వీటిలో కొన్ని శిథిలం కాగా, కొన్ని జ్ఞాపకాలుగా మిగిలినవి మాత్రమే. అతితక్కువ ఆలయాల్లోనే నేటికీ ధూపదీప నైవేద్యాలు జరుగుతున్నాయి.*

*మనం ముందు చెప్పుకున్న అక్షాంశంలో దాదాపుగా ఉన్న ఆలయాల జాబితా ఇదే –*

*1. సూర్యనారాయణ ఆలయం, అరసవల్లి, ఆంధ్రప్రదేశ్ –18. 27 డిగ్రీలు*
*2. సూర్య ఆలయం, సోమనాథ్ పటాన్, గుజరాత్ – 20.9 డిగ్రీలు*
*3. సూర్య ఆలయం, ఉమ్రి, మద్‌ఖేదా, మధ్య ప్రదేశ్ – 22.9 డిగ్రీలు*
*4. సూర్య ఆలయం, బన్‌గాంవ్, కందహా, బీహార్ –23 డిగ్రీలు*
*5. హర్‌సిద్ధి ఆలయం, ఉజ్జయిని –23.09 డిగ్రీలు*
*6. మొధేరా సూర్య ఆలయం, అహ్మదాబాద్, గుజరాత్ –23.5 డిగ్రీలు*
*7. కంథాడ్ నాథ్ ఆలయం, రాపార్ సమీపంలో –23.48 డిగ్రీలు*
*8. సూర్య ఆలయం, ధోలవీరా – 23.89 డిగ్రీలు*
*9. కాళీ ఆలయం (8వ శతాబ్దంలో సూర్య ఆలయంగా నిర్మితమై, 14లో విధ్వంసమై, కాళీ ఆలయంగా నిర్మితమైన) ఛిత్తోడ్‌గఢ్ కోట – 24.59 డిగ్రీలు*
*10. సూర్యమందిర్, గయ సమీపంలో –24. 5 డిగ్రీలు*
*11. దక్షిణార్క ఆలయం, గయ –24.7 డిగ్రీలు*
*12. ఉత్తరార్క ఆలయం, గయ –24.7 డిగ్రీలు*
*13. గయాదిత్య ఆలయం, గయ – 24.7 డిగ్రీలు*
*14. ప్రాచీన సూర్య ఆలయ శిథిలాలు, కోట, రాజస్థాన్ –25.1 డిగ్రీలు*
*15.ద్వాదశ ఆదిత్య ఆలయాలు, కాశీ – 25.2 డిగ్రీలు*
*16. బ్రాహ్మణ్యదేవ్ ఆలయం, ఉనావ్, ఝాన్సీ – 25.6 డిగ్రీలు*
*17. శ్రీ సూర్య పహాడ్, గోవల్‌పడా, అస్సాం –26.0 డిగ్రీలు*
*18. సూర్య ఆలయం, గల్తా, జైపూర్ – 26.5 డిగ్రీలు*
*19. సూర్య ఆలయం, గ్వాలియర్, మొరార్ – 26.2 డిగ్రీలు*
*20. సూర్య ఆలయం, రనక్‌పూర్, ఉదయ్‌పూర్ – 27.0 డిగ్రీలు*
*21. సూర్య ఆలయం, అల్మోడా సమీపంలో, ఉ.ఖం. – 29.37 డిగ్రీలు*
*22. మార్తాండ ఆలయం, జమ్ముకశ్మీర్ – 32.5 డిగ్రీలు*
*23. ఛాయాసోమేశ్వరాలయం – నల్గొండ, తెలంగాణ –*

*23.5 డిగ్రీల ఉత్తర అక్షాంశం అంటే కర్కటక రేఖ (ట్రాపిక్ ఆఫ్ కాన్సర్) అని అర్థం. సూర్యుడు తన వార్షిక ప్రయాణంలో భాగంగా, ఉత్తరంగా ప్రయాణించే రేఖ పేరు కర్కటక రేఖ. కనుక, సూర్యుడు ఆకాశంలో ఉత్తరం వైపుకు వెళ్ళడాన్ని దేశవ్యాప్తంగా సూర్య దేవాలయాల రూపంలో వ్యక్తీకరించిన మన పూర్వీకుల జ్ఞానం, వివేకం, నిర్మాణ నైపుణ్యాలను చూసి ఆశ్చర్యపోయే సమయం.*

SATHYAM SHIVAM SUNDARAM

# SRI SARASWATHI VIDYAMANDIR
## HIGH SCHOOL KAMAREDDY

INSPIRED BY
**SARASWATHI MATHA**
*Empowering Young Minds*



English Medium
Nursery to 10th Class

## Our Salient Features:

- Well Experienced dedicated Faculty who can serve for social cause.
- Healthy Teacher Student Ratio.
- Pre-Primary classes are being taught with play way method.
- Own School Building in Pleasant Environment.
- Higher classes are being taught with IIT Syllabus

Transport
Facility Available



SSC Results - 2023-24




Kakatiya Nagar Colony - Kamareddy
+91 8099106669
sssmhskmr15@gmail.com
Follow Us / SRI SARASWATHI VIDYAMANDIR HIGH SCHOOL KAMAREDDY

# పంచారామాలు - శివకే

త్రిలింగ దేశంలో ఎక్కువ శైవారాధకులే. అయినా విష్ణు ఆరాధనను విస్మరించలేదు. వారికి శివకేశవుల మధ్య భేదం లేదు. శివుణ్ణి పూజిస్తే విష్ణువుని పూజించినట్టేనని నమ్మారు. ఈ తత్త్వాన్ని చెప్పేవే పంచారామాలు. వాటి పుట్టుకను గురించి ఓ కథ ప్రాచుర్యంలో ఉంది. తారకాసురుడు పరమ శివభక్తుడు. తపస్సు చేసి శివుడి ప్రాణలింగాన్ని పొందాడు. ఆ వర గర్వంతో దేవలోకం పైకి దండయాత్ర చేసి, ఇంద్రుణ్ణి ఓడించాడు. దాంతో దేవతలంతా శ్రీమహావిష్ణువు వద్దకు వెళ్లి తారకాసురుణ్ణి సంహరించాలని కోరారు. అప్పుడు శ్రీహరి 'తారకుడు శివభక్తుడు. శివుడి ప్రాణలింగాన్ని పొందినవాడు, అందువల్ల నేను సంహరించలేను. మీరు శివుణ్ణి ఆశ్రయించ'మని చెప్పాడు. దేవతలు శివుడిని శరణు వేడారు.

## 1. ద్రాక్షారామం

ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లాలో నేటికి ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విలసిల్లుతూ ఉన్నది. శివాలయం, విష్ణు ఆలయం, ఈ రెండింటితో పాటు శక్తిపీఠం కూడా ఉన్న ద్రాక్షారామం దివ్యక్షేత్రం. ఇక్కడి అమ్మవారు మాణిక్యాంబ. పురాణ కథ ఆధారంగా ఇది దక్ష ప్రజాపతి యజ్ఞం చేసినచోటు. తారకాసుర సంహారంతో శివలింగ భాగం ఇక్కడ పడిన విషయాన్ని తెలుసుకున్న సప్తర్షులు సప్తగోదావరి తీర్థంలో భీమేశ్వరుడికి సుప్రభాత అభిషేకం చేయాలనుకున్నారు. మార్గమధ్యంలో తుల్యరుషి యజ్ఞం చేస్తున్నాడు. రుషులు తెస్తున్న గోదావరులు తన యజ్ఞాన్ని ముంచేస్తాయనుకున్నాడు. రుషులనూ,



గోదావరులనూ నిలువరించాడు. ఉభయ పక్షాల మధ్య వాదోపవాదాలు జరిగాయి. చివరకు వ్యాస మహర్షి వారిని సమాధాన పరిచి సప్త గోదావరిని ఓ పుష్కరిణిగా చేసి, అది అంతర్వాహినిగా ఉంటుందని, ఈ తీర్థంతోనే స్వామికి నిత్యాభిషేకం జరుగుతుందని చెప్పాడు.

శ్రీనాథ కవిసార్వభౌముడు భీమేశ్వరపురాణంలో పంచారామాల ఉత్పత్తి గురించి చెప్పినాడు. "శ్రీ భీమనాయక శివ నామధేయంబు, దక్ష వాటీ పురాధ్యక్ష మోహనమూర్తి" అంటూ ఈ క్షేత్ర గొప్పతనం గూర్చి వివరించాడు. సామర్లకోటలోని కుమారారామం, సర్పవరం, సంపర, పిఠాపురం (ఇవన్నీ ఆ చుట్టుపక్కలే ఉన్నాయి) మొదలైన ప్రదేశాలను గురించి కమనీయమైన తన పద్యాలతో వర్ణించి వాటి శోభను ద్విగిణీకృతం చేసినాడు.

ద్రాక్షారామ భీమేశ్వర లింగం 2.5 మీటర్ల ఎత్తులో నలుపు తెలుపురంగులో ఉంటుంది. అందుకే ఆలయం రెండు అంతస్తుల్లో ఉంటుంది. ఈ ఆలయం తూర్పు చాళుక్యుల కాలంలో క్రీ॥శ. 892-922 మధ్య నిర్మితమైనట్లు అక్కడ లభించిన 8 వందలకు పైగా శాసనాల ద్వారా తెలుస్తుంది. తూర్పు గోపుర మార్గంలోని చెట్లనీడలో ఒక శివలింగం, ఒక విష్ణు విగ్రహం ఉన్నాయి. రెంటినీ శంకర నారాయణ స్వాములు అని పిలుస్తారు. భీమేశ్వరాలయానికి క్షేత్రపాలకులు లక్ష్మీ నారాయణులు.

## 2. కుమారారామం

తూర్పుగోదావరి జిల్లా, సామర్లకోటలో త్రిపురసుందరీ దేవి సహిత సోమేశ్వరుడు ఉన్నాడు. ఈ స్వామిని కుమారస్వామి ప్రతిష్ఠించాడు. శ్రీదేవి భూదేవి సమేత జనార్దనుడు ఇక్కడ క్షేత్రపాలకుడు. ఈ ఆలయాన్ని కూడా తూర్పు చాళుక్యరాజులే నిర్మించారు. ఇందులో సుద్దరాయితో తయారైన లింగం కింది అంతస్తు నుంచి రెండవ అంతస్తు వరకూ ఉంటుంది. ఆలయంలో కాలభైరవుడు, చంద్రమౌళీశ్వరుడు, ఉమా సమేత మృత్యుంజయ లింగం, నవగ్రహాల గుడి ఉన్నాయి.



## 3. క్షీరారామం

ఈ దేవళం ఆంధ్రప్రదేశ్‌లోని పాలకొల్లులో ఉంది. క్షీరారామంలోని లింగాన్ని త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు ప్రతిష్ఠించినట్లు చెపుతారు. ఈ ఆలయ క్షేత్ర పాలకుడు జనార్దనుడు. తెల్లటి ఈ లింగం రెండున్నర అడుగుల ఎత్తు ఉంటుంది. ఇక్కడ 9 అంతస్తుల గాలి గోపురం నిర్మించారు.

పూర్వం ఉపమన్యుడు అనే శివభక్తుడైన బాలకుని కోసం శివుడు తన త్రిశూలం నేలపై గుచ్చగా అక్కడ నుండి పాలధారలు పొంగి పొర్లాయని ఆ కారణంగా ఈ ప్రాంతానికి క్షీరపురి అని పేరు వచ్చిందని ప్రతీతి. అదే పాలకొలను, ఉపమన్యుపురంగా ప్రసిద్ధి చెంది నేడు పాలకొల్లుగా రూపాంతరం చెందింది. ఇక్కడి శివలింగం చిక్కని పాలవలె మెరుస్తూ ఉంటుంది. ఆది శంకరులు ఈ క్షేత్రాన్ని దర్శించి శ్రీచక్రం ప్రతిష్ఠించాడు. ఇది కూడా చాళుక్యరాజుల నిర్మిత దేవాలయమే.

ఈ దేవాలయ స్తంభం మీద ఉన్న 13వ శతాబ్దపు శాసనం ప్రకారం ఈ గుడి శిల్పాచార్యుడు బ్రహ్మశ్రీ కాశీ శూలాచార్య. ఈ గుడి గోపురం 125 అడుగుల ఎత్తు ఉంటుంది. దీనికి కొద్ది దూరంలో ఓ చెరువు ఉంది, గోపుర నిర్మాణ

# శవ ఏకత్వానికి ప్రతీకలు

"నా ప్రియభక్తుడు తారకాసురుడిని నేను చంపలేను. అలాగని మీ కడగండ్లను విస్మరించలేను. అందుకే... కుమారస్వామి తారకుణ్ణి వధిస్తాడు" అని చెప్పాడు శివుడు. కుమారస్వామి దేవసేనకు సారథ్యం వహించి తారకాసురుడితో యుద్ధం చేసి ఓడిపోయాడు. కుమారస్వామి తన బలహీనతను తండ్రికి విన్నవించాడు. 'తారకుడి కంఠంలో నా ప్రాణలింగం ఉంది, అది ఉన్నంత వరకూ అతడిని ఓడించడం కష్టం" అని చెప్పాడు శివుడు. కుమారస్వామి తారకుడితో మళ్లీ తలపడి అతడి గొంతులోని శివలింగాన్ని బాణంతో బద్దలు కొట్టాడు. శివలింగం ఐదు ముక్కలైంది. ఆ శకలాలు గోదావరి, కృష్ణాతీరాలలో ఐదు చోట్ల పడ్డాయి. ఆ ప్రాంతాలే పంచారామాలుగా అవతరించాయి.



సమయంలో ఒక్కొక్క అంతస్తు నిర్మితమైన తరువాత దానిచుట్టూ మట్టి పోస్తూ, దానిపై రాకపోకలు సాగిస్తూ రెండవ అంతస్తు నిర్మాణం చేసేవారట. ఆ విధంగా మట్టి తీయగా ఆ చెరువు ఏర్పడ్డది. వెలనాటి చోళరాజు భార్య క్షీరామలింగేశ్వర స్వామి ఆలయానికి అఖండ దీపానికి దానమిచ్చినట్లు, ఆలయ గోపురాన్ని కీ.శ. 1415లో అల్లాడి రెడ్డి భూపాలుడు నిర్మించినట్లు శిలా శాసనాల్లో పేర్కొన్నారు. కీ.శ.1777లో బచ్చు అమ్మయ్య, 300 సంవత్సరాల క్రితం ప్రారంభించిన గోపురాన్ని పూర్తి చేయించాడు. త్రేతాయుగంలో శ్రీరాముడు, ద్వాపర యుగంలో శ్రీకృష్ణుని గురువైన సాందీపుడు దర్శించినట్లు చెబుతారు.

## 5. అమరారామం

కృష్ణాతీరంలో వెలసిన అత్యంత రమణీయ క్షేత్రం ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాలో ఉంది. నేడు కొత్త రాజధాని నేపథ్యంలో వినిపిస్తున్న అమరావతి అంటే ఇదే. శివుడి ఆదేశం ప్రకారం ఇంద్రుడు శివలింగ శకలం పడినచోట ఈ అమరారామం నిర్మించాడని పురాణగాథ. ఇది స్పటికలింగం. ఎత్తు 16 అడుగులు. ఈ శివలింగం రోజురోజుకు ఎత్తు పెరుగుతున్నదని పలువురు భావిస్తారు. శివలింగం చుట్టూ రెండు అంతస్తులుంటాయి. అమరావతి ఆలయం మూడు ప్రాకారాలతో నిర్మితమైంది. అక్కడ క్షేత్ర పాలకుడు వేణుగోపాలస్వామి.





ఈ దేవాలయంలో విజయనగర చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయల శాసనాలు ఉన్నాయి. ముఖ మండపంలోని ఒక స్తంభంపై కోటరాజు వేయించిన శాసనం ఉంది. ఇక్కడి శివలింగం పై భాగంలో ఎర్రని రంగు మరక ఉంది. అది రక్తపుమరక అని శివలింగం రోజురోజుకు ఎత్తు పెరుగుతూ ఉండటం వలన నిలిపేందుకు ఒక మేకును శివలింగం తలమీద కొట్టారని అంటారు. దాని ఫలితమే అక్కడ రక్తపు మరక అని చెపుతారు. మహాశివరాత్రి చాలా వైభవంగా నిర్వహిస్తారు.

బౌద్ధ సన్యాసులు, విద్యార్థులు ఇక్కడ వందల సంఖ్యలో ఉండేవారని చైనా యాత్రికుడు హ్యుయాన్‌త్సాంగ్ తన యాత్రాగ్రంథంలో రాశాడు. శివకేశవులకు భేదం లేదు. శివుణ్ణి పూజిస్తే విష్ణువును పూజించినట్లే. శివుణ్ణి ద్వేషిస్తే విష్ణువును ద్వేషించినట్లేనన్న పరమార్థాన్ని చెప్పేవే పంచారామాలు.

స్కంద పురాణం ప్రకారం

**"శివాయ విష్ణు రూపాయ శివ రూపాయ విష్ణవే**
**శివస్య హృదయం విష్ణుర్విష్ణోశ్చ హృదయం శివః"**

శివుని రూపమే విష్ణువు, విష్ణు రూపమే శివుడు. అలాంటి శివకేశవుల ఏకత్వానికి ప్రతీకలు పంచారామాలు.




**డా. కాశింశెట్టి సత్యనారాయణ**
**9704935660**



## 4. భీమవరం (సోమేశ్వరుడు)

పంచారామాల్లో దీనిని శ్రీ సోమేశ్వర జనార్దన స్వామికి అంకితం చేసినట్టు స్థల పురాణం. ఇది భీమవరం దరిన గల గునుపూడిలో ఉంది. ఈ శివలింగాన్ని చంద్రుడు ప్రతిష్ఠించాడని చెప్పే ఓ కథ ప్రచారంలో ఉంది. చంద్రుడు తన గురువు భార్యను మోహించాడని ఆ పాపానికి ప్రాయశ్చిత్తంగా ఈ శివలింగాన్ని ప్రతిష్ఠించినట్లు నమ్ముతారు. ఈ లింగం పౌర్ణిమ అమావాస్య సమయాల్లో రంగు మారుతుందని కూడా విశ్వసిస్తారు. క్రీ॥శ॥ 912లో పెదవేగిని పాలించిన 2వ చాళుక్య భీముడు గునుపూడిని గుర్తించి పంచారామ క్షేత్ర ఆలయమైన భీమేశ్వరాలయాన్ని నిర్మించాడు. కొంతకాలం దీన్ని మృత్యుంజయ నగరంగా పిలిచేవారు. తరువాత చాళుక్య భీమవరంగా స్థిరపడింది.


ERA INTERNATIONAL SCHOOL
IGNITE LIFELONG LEARNING
Affiliated to CBSE, Affiliation No. 130497
Bellary Road, Rachanapalli, Anantapur, A.P
Admission Open for 2025-26
We believe in nurturing every child's unique potential and fostering a love for learning that lasts a lifetime. Our admissions for the upcoming academic year are now open, and we invite you to join our vibrant and supportive community.
Academic Excellence
Experienced Faculty
Holistic Development
Innovative Teaching
ENROLL NOW
Contact Us
7095399991/2/3/4
ARUN KUMAR REDDY K
CHAIRMAN, EIS



# గ్రామదేవతలకు మూలాధారం యోగశక్తి

దేవుడొక్కడే. పురుషుడూ కాదు, స్త్రీ కూడా కాదు. దేవుడు దేవుడే. ఈ సృష్టి ప్రారంభంలో ఉన్న చైతన్యమే దేవుడు. నేనొక్కణ్ణే బహుగా విస్తరించాను అని (ఏకోనపి బహుస్యామః) వేదంలో దేవుని మాటగా ఒక వాక్యముంది. అంటే చైతన్యరూపమైన ఆ భగవంతుణ్ణే మనం పంచభూతాలుగా (నేల,నీరు, నిప్పు, గాలి, ఆకాశం) చూస్తున్నాం. ఇది తత్త్వం తెలిసిన ఆధ్యాత్మికవేత్తలు చెప్పేమాట. సరిగ్గా సనాతన ధర్మం చెప్పే విషయం కూడా ఇదే.

కాని వేదాలు, ఉపనిషత్తులు, దర్శనాలు, స్మృతులు, పురాణాలు, ప్రబంధాలు భారతీయ భాషలలోకి వచ్చిన తరువాత ఒక్కడైన దేవుడు ఆయా కాలాలలో శిష్ట రక్షణ, దుష్ట శిక్షణ, ధర్మ సంస్థాపన నిమిత్తం అవతరించాడు అని తెలిసింది. దశావతారాలు ఏకవింశత్యవతారాలు (21), కాదు 108 అవతారాలు ప్రచారంలోకి వచ్చాయి.

ప్రధానంగా పరబ్రహ్మ (ఒకే ఒక్క దేవుడు) త్రిమూర్తులుగా విభక్తమై బ్రహ్మ (సృష్టికర్త), విష్ణు (భర్త), మహేశ్వరునిగా (హర్త) ప్రజాజీవితంలోకి వచ్చాడు. ఆదిశక్తితో పాటు లక్ష్మీ పార్వతీ సరస్వతులు ఆరాధ్యదేవతలయ్యారు. ఇవన్నీ చెబుతూనే పరమాత్మ వివిధ రూపాలే ఇవన్ని ఆధ్యాత్మిక వేత్తలు ఏకాత్మవాదాన్ని ప్రస్థాపించారు. అంతేగాక ప్రతి ఒక్కరినీ మమాత్మ సర్వభూతాత్మ అనుకోమన్నారు.

ఇటు ఆధ్యాత్మిక తత్త్వాన్ని, అటు శాస్త్ర విజ్ఞానాన్ని అధ్యయనం చేసిన సామాజిక శాస్త్రవేత్తలు ఈ విధంగా ఆరాధన పద్ధతులు వచ్చాయని విశ్లేషించారు.

1. ఆత్మారాధనం (Animisim)
2. భూతారాధనం (Fetisishim)
3. జంత్వారాధనం (Totomism
4. ప్రాజ్ఞానవ దేవతారాధనం (Ancestral worship)
5. మాత్రారాధనం (Mother godesses worship)
6. దైవారాధనం (God worship)

ఆరాధనలో ఇదొక పరిణామక్రమం అనిపించినా ఇవన్నీ అప్పుడున్నాయి. ఇప్పుడూ ఉన్నాయి. ఇందులోని మాత్రారాధనమే స్త్రీదేవతారాధనం. అసలు మొదటి ఆరాధన ఇదే అని వాదించేవారూ ఉన్నారు.

పాశ్చాత్య చరిత్రకారులు తమ దృష్టితో ఈ దేశంలో ఉన్నత సంప్రదాయం (Great Tradition) అల్ప సంప్రదాయం (Little Tradition) ఉందని విభజించి దేశ సమైక్యతా భావానికి గండికొట్టే ప్రయత్నం చేశారు. వారి దృష్టిలో లక్ష్మి, పార్వతి, సరస్వతులను పూజించడం గ్రేట్. ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మలను పూజించడం లిటిల్ అన్నమాట.

పార్వతీదేవినే ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మగా పిలుస్తారని, శ్రీశైలం మల్లికార్జున స్వామియే కొమిరెల్లి మల్లన్న అయ్యాడని భారతీయేతిహాస రచయితల అభిప్రాయం.

ఈ అధ్యయనం తక్కువైపోయి వర్గభేదాలు, వర్ణ వైషమ్యాలు, కులతత్త్వాలు, నాగరిక గ్రామీణ భేదభావాలు ప్రబలిపోయి గ్రామదేవతలను ప్రత్యేకంగా అధ్యయనం చేసే పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రాచీన పౌరాణిక గ్రంథాలలో (మత్స్య, మార్కండేయ, భాగవత, దేవీభాగవతం, బ్రహ్మ, బ్రహ్మాండ, బ్రహ్మవైవర్త, వరాహ, వాయు, విష్ణు, వామన, అగ్ని, నారద, పద్మ, లింగ, కూర్మ,స్కాంద పురాణాది పద్దెనిమిది) ఉన్న దేవతలందరూ ఒక వర్గంగా కనిపించారు. జానపద పురాణగాథలలో అభివ్యక్తమైన దేవతలు గ్రామదేవతలుగా ప్రచారంలోకి వచ్చారు. ఆ గ్రామదేవతలను పరిశోధకులు ఈ విధంగా నిర్వచించారు.

గ్రామదేవతలందరూ ప్రకృతి నుంచే జన్మించారు. గంగ నుండి గంగమ్మ, ఈదుల నుంచి ఈదమ్మ, పెద్దరికం నుండి పెద్దమ్మ, తలుపుల నుంచి తలుపులమ్మ, చంద్రం (కుంకుమ) నుండి చంద్రమ్మ, ఎల్ల లోకాల నుండి ఎల్లమ్మ, పొలిమేర నుండి పోలేరమ్మ, పైడి నుంచి పైడితల్లి, ఆది దేవతగా ఆదెవ్వ, అమ్మతల్లి పోసింది కాబట్టి పోశవ్వ (సోచే తల్లి ప్రోచమ్మ=పోచమ్మ), తిరుపతి ప్రాంతం పేరిట తిరుపతమ్మ... ఇలా చెట్టూ చేమా, రాయీ రప్ప, నేలా గాలి అన్నీ గ్రామ దేవత పుట్టుకకు కారణాలైనాయి.

ఆదిశక్తి అంశాలుగా మైసమ్మ, పోచమ్మ, బాలమ్మ, మాంకాలమ్మ, ఈరెమ్మ, పెద్దమ్మ, పిన్నమ్మ, పోలేరమ్మ, తదితర దేవతలని తెలంగాణ ప్రాంతంవారు పిలుచుకుంటున్నారు.

చౌడమ్మ, తలుపులమ్మ, చంద్రమ్మ, తిరుపతమ్మ, చెంగాళమ్మ, తదితర దేవతలు రాయలసీమ ప్రాంతంలో ఉన్నారు.

కోస్తాలోని కొన్నిచోట్లు, కళింగ-విజయనగరం ప్రాంతాలలో పేరంటాళ్లనే గ్రామదేవతలుగా పిలుస్తున్నారని ఆచార్య నాయని కృష్ణకుమారి తమ పరిశోధనలో వివరించారు.

తమను తాము సమాజం కోసం అర్పితం చేసుకొన్న స్త్రీలెందరో



మావుళ్లమ్మ



పైడితల్లి



పోచమ్మ




**ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి**

**పూర్వ కార్యదర్శి,**

**హిందూ ధర్మప్రచార పరిషత్తు, తి.తి.దే.**


దేవతలయ్యారు. ఓ వృద్ధురాలు గాని, ఒక యువతి గాని, ఒక బాలిక గాని ఆ గ్రామానికి శ్రేయస్సు కలిగించే ఓ మంచి కార్యానికి తనను తాను సమర్పించుకొన్న సందర్భంలో ఆమె ఆ గ్రామం దృష్టిలో దేవత అవుతుంది. ఆమెను ఆరాధించడం అలా ప్రారంభమవుతుంది. ఏ రోజు ఆమె బలి అయిందో ఆ రోజు ప్రతి సంవత్సరం ఆమె పేరిట ఆ ఊరిలో పండుగ చేస్తారు. కొన్నిచోట్ల రెండు మూడురోజులు జాతర చేస్తారు. ఇదే మాత్రారాధన అని ప్రాక్ చారిత్రక యుగం నుంచే ఈ మాతృదేవతా కల్పనం ఉందనీ త్రవ్వకాల ద్వారా లభించిన ఆధారాలతో ఇలా నిర్ణయించదని ఆచార్య నాయని కృష్ణకుమారి అన్నారు. ఈ దృష్టి ఫలవంతం కావడానికి క్షేత్ర సదృశ అయిన స్త్రీయే ప్రధాన కారణం. సృష్టికి మాతయే ఆధారమన్న భావన జానపదులలో కలిగింది. ఆ కారణాన్నే త్యాగియై తనను తాను అర్పించుకున్న మహిళను వారు దేవరగా భావించారని పరిశోధకులు నిర్ణయించారు. ఒక ఊరుంది. ఆ ఊరిలో నల్లమ్మ ఉంది. ఆ ఊరికో చెరువు ఉంది. అది ఆ మధ్యకాలంలో మాటిమాటికి తెగిపోవడం ఆరంభమైంది. పూర్ణ గర్భవతిని బలి ఇస్తే ఆ చెరువు గండి పడకుండా ఉంటుందని గంగమ్మ కలలో కనిపించి ఆ ఊరి పెద్ద మనిషికి చెప్పింది. ఆ పెద్దమనిషి ఈ విషయం పదిమందికి చెప్పాడు. నల్లమ్మకీ సంగతి తెలిసింది. ఆమె పూర్ణ గర్భవతి. ఆ రోజు రాత్రి చెరువు గండిలో కూర్చుంది. చెరువు గండి పడింది కాని, ఆగి పోయింది. గండి పూడ్చేశారు. నల్లమ్మ ఆ విధంగా తనను తాను అర్పించుకుంది. ఆత్మాహుతి చేసుకొంది. గ్రామ హితానికి ఆ విధంగా బలి అయిన నల్లమ్మ పేరిట ఆ ఊరు నల్లచెరువు అయింది. చెరువు మీద నల్లమ్మ విగ్రహం కూడా వెలసి ఆమె గ్రామ దేవతగా పూజలందుకుంటుంది. మాలిక్ కాఫర్‌తో పోరాడి మరణించిన సమ్మక్క , సారలమ్మలు గిరిజన గ్రామదేవతలయ్యారు.

కామమ్మ, సన్యాసమ్మ, తిరుపతమ్మ, ముసలమ్మ, తదితర గ్రామ దేవతలని జనం కొలుస్తూనే ఉన్నారు. కట్టమంచి రామలింగారెడ్డి 'ముసలమ్మ మరణం' పేరిట ఒక ఆధునిక పద్య కావ్యాన్ని రచించారు.

ఈ గ్రామదేవతలందరికి ఎందరో అక్కచెల్లెండ్రు ఉండడం, వారికి పోతరాజు వంటి తమ్ముడు ఉండడం, ఆ సోదరుడు వీరిని రక్షిస్తూ ఉండడం సర్వసాధారణం. గ్రామ దేవతకి ఇదే ఆకారమని ఉండదు. ఒక నున్నటి రాయికి అభిషేకం చేసి బొట్టుబోనం పెడతారు. ఎక్కువగా వ్యవసాయం ఇతర వృత్తులలో ఉన్నవారు గ్రామ దేవతలను ఆరాధిస్తారు. తెలంగాణలోని బతుకమ్మ కూడా గ్రామదేవతే. చల్లగా చూడమని బతుకమ్మను ఇలా కోరుకొంటారు.

**సందెనా బతుకమ్మ ఏమాని కోరు**
**సందెదీపం కోరు సంపదలు కోరు**
**మాపునా బతుకమ్మ ఏమాని కోరు**
**మాపునా మాలచ్మి మంచినే కోరు**
**పొద్దునా మాలచ్మి ఏమాని కోరు**
**పొద్దునా మాలచ్మి పొలములా కోరు**
**పగలు నా మాలచ్మి ఏమాని కోరు**
**పగడాల తొట్లెల్ల బాలున్ని కోరు**
**పత్తిప్పిచ్చవమ్మా పార్వతీదేవి**
**వత్తిచెయ్యావమ్మ వరలచ్చిమిదేవి**
**చమురు పోయ్యావమ్మ**
**సారస్వతీదేవి**

**Wish You Happy Divali**

Indian Culture ! Discipline !! Education !!!

ESTD: 1980

# SRI SARASWATHI VIDYA MANDIR HIGH SCHOOL

ENGLISH MEDIUM (Nursery to10th Class)

(Recognised by Govt. of T.G)

Sri Saraswathi Vidya Mandir is a holyplace of learning, it is providing an opportunity to enjoy the beauty of learning... The freedom to think independently... inspiration to create and innovate... Motivation to Dream... Empowering to Excell... Success to Sustain.



*Our Strength is "A well balanced Curriculum"*

**Aimed at ...**

- To fill the essence of indian heritage & culture.
- To Provide affordable quality education for all.
- To promote overall development
- To build confidence and positive attitude.
- To inculcate creative and lateral thinking.
- To create passion for lifelong learning.
- Pollution free campus with serene atmosphere.
- Meticulously planned academic programme.
- Special care and focus for educational challengers
- Strong team of faculty who facilitate knowledge dissemination.
- Special training classes for the enrichment of english language skills.
- We conduct free digital classes on behalf of wisdom leap.
- Well equipped science lab & Book bank for reference.
- Free medical checkup & Suggestions for children's health care.

***STRESS FREE EDUCATION OUR MOTTO***

**We provide Special Navodaya Classes for 5th Class Students**

**We encourage students to participate in Sports & Games**

**We will conduct special & Night classes for SSC students**

**We provide Library facility**

**We conduct Parent Teacher Interaction (PTI) meetings after completion of every exam**

**We encourage and conducting Maths & Science Fair**

If You're not Studying at SSVM, you are missing something.

Global Education with Traditional values

For More Details Contact :

**Head Master**

**SRI SARASWATHI VIDYA MANDIR HIGH SCHOOL, BHEEMGAL, Nizamabad Dist.**

**Cell : 9849163391, 9989855943**



**వచ్చి మాయిండల్ల పడకూసుండు**
**కూడాడు పక్కనా కూసుండవమ్మ**
**నీరాడు పక్కన నిలుసుండవమ్మ**
**దారుసాకుల మీద దాగుండవమ్మ**
**పనస గుమ్మాల మీద పవళించవమ్మ**
(సేకరణ కొత్తగూడెం, ఖమ్మం జిల్లా)

ఇవన్నీ బతుకు బంగారం (సుఖాలమయం) కావాలన్న కోరికలు. చిన్న చిన్న కోరికలే. బతుకు తెరువు బాగుండాలని అంతే. వారి ఆ కోరికలు తీరుతాయి. గ్రామదేవతలు కొల్లలుగా ప్రేమ కురిపిస్తారు.

సంతాన సాఫల్యానికి, పొలాల పంటలకు గ్రామదేవతలనే నమ్ముకొని కొలుస్తారు. రోగాలూ, రొష్టులూ దూరం కావడానికి కల్లు సాకవోస్తారు. కోళ్లనూ, మేకలనూ సమర్పిస్తారు.

అందరు గ్రామదేవతలకూ మూలం ఎవరు?

అన్న ప్రశ్నతో ఈ మధ్యన పురాణ ప్రవచనాలు చేసే ఆధ్యాత్మికవేత్తలు ఒక విషయం చెబుతున్నారు.

వసుదేవుడు కారాగారంలో కలిగిన కన్నయ్యను తీసుకొని వెళ్లి, నిద్రలో ఉన్న యశోదమ్మ పక్కన పడుకోపెట్టి, ఆమె కన్నబిడ్డను తెచ్చి దేవకికి ఇచ్చాడు. ఆ బిడ్డ ఏడిచింది. కంసునికీ సంగతి తెలిసింది. వెంటనే వచ్చాడు. మగబిడ్డ కాదన్నా అని దేవకి విలపించినా వినలేదు.

రెండు కాళ్లు పట్టి గిరగిరా తిప్పి బండకేసి విసిరికొట్టాడు. ఆ బిడ్డ అలా గాలిలోకి ఎగిరి అంత ఎత్తున నిలిచింది.

అరే కంసా! నేను యోగమాయను (నంద). నిన్ను చంపేవాడు మరోచోట ఎదుగుతున్నాడని చెప్పింది. మాయమైపోయింది.

ఆ యోగమాయనే ప్రపంచంలో ఏ రూపంలో ఏ ప్రాంతంలో పుట్టినా గ్రామదేవతకైనా మాతృకగా నిలిచింది. ఏ పేరుతో ఎవరు ఎక్కడ గ్రామదేవతను పిలుచుకొన్నా ఆ యోగమాయనే మూలాధారం. ఆదెమ్మ, చౌడమ్మ, కాళమ్మ, మాంకాళమ్మ, గండి మైసమ్మ, కట్టమైసమ్మ, కోట మైసమ్మ.. అందరికీ ఆ యోగశక్తే ఆధారం. ఆ యోగమాయే మూలాధారం. అందుకే ఎవరిని కొలిచినా ఆ తల్లి వల్లనే మనసులో పెట్టుకోవాలంటున్నారు తత్త్వవేత్తలు.

జై మాతాజీ! జైజై మాతాజీ!!

# క్షుద్బాధ నివారణి నూకాలమ్మ



ఉత్తరాంధ్రలో విశిష్ట పూజలు అందుకుంటున్న గ్రామదేవతలలో అనకాపల్లి నూకాంబికాదేవి (నూకాలమ్మ) ఒకరు. ఈ ప్రాంతాన్ని పాలించిన కాకర్లపూడి అప్పలరాజు పాయకరావు కుటుంబ దేవత. ఆమె అసలు పేరు కాకతాంబిక.ఆ తరువాత నూకాంబిక లేదా నూకాలమ్మగా ప్రసిద్ధమైంది.నూకలతో ఆకలి బాధ తొలగించిన దయగల తల్లిగా నూకాలమ్మ దయగల తల్లిగా, శ్రీ అనఘా దేవి అంశంగా పూజిస్తారు. కాకతీయుల కాలంలో విశేష ఆదరణ పొందిన ఆలయం రాజ వంశాలు అంతరించడంతో ప్రాభవం కొంత తగ్గింది. మరికొంత కాలానికి పరిస్థితి చక్కబడి, దేవదాయ శాఖ అధీనంలోకి వచ్చింది. ఆది,మంగళ, గురువారాలలో ప్రత్యేక పూజలు, ఫాల్గుణ అమావాస్య నాడు అమ్మవారికి విశేష ఉత్సవాలు జరుగుతాయి. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారు. 'శారదానదీ పరీవాహక ప్రాంతమున ప్రమద గణంబులు నినుసేవింప / పార్వతికి ప్రతిరూపమై వెలిసిన నూకేశ్వరీదేవీ / నీకు వందనంబు' అంటోంది రామమోహనరావు కృత స్తోత్రం.

– జె.ఎస్


భారతీయ జనతా పార్టీ
కుటుంబ సభ్యులకు
మరియు
శ్రేయోభిలాషులకు
దీపావళి
శుభాకాంక్షలు
ఈటల రాజేందర్ M.P
మల్కాజ్‌గిరి

# పంచభూత క్షేత్రాలు

# భూతనాధునికి నీ

భూమి మంగళం, ఉదక మంగళం
అగ్ని మంగళం, వాయు మంగళం
గగన మంగళం, సూర్య మంగళం
చంద్ర మంగళం, జగత్ మంగళం
జీవ మంగళం, దేహ మంగళం
మనో మంగళం, ఆత్మ మంగళం
సర్వ మంగళం.. భవతు భవతు భవతు

(పంచభూతాలు, ఆత్మ, దేహం సహా ఈ విశ్వమంతా మంగళమయంగా ఉండుగాక)

ఈ సృష్టి పంచ భూతాల నుంచి జనించి, అంతిమంగా వాటిలోనే లీనమవుతుంది. సనాతన ధర్మంలో ఈ ప్రకృతి శక్తులైన పంచభూతాలకు పెద్ద పీటవేసి ఆరాధించారు. పృథ్వి, జలం, అగ్ని, వాయువు, ఆకాశం అన్న ఈ ఐదు భూతాలకూ ఉన్న ప్రాముఖ్యతను సనాతనులు గ్రహించి, గౌరవించారు, ఆరాధించారు. సనాతన ధర్మంలో శివుడిని మహాయోగిగా, ఈ పంచభూతాలకు అధిపతిగా ఆరాధించారు. అందుకే ఆయనను భూతపతి, భూతనాథుడని కొలుస్తారు. న-మ-శి-వా-య అన్న ఐదు అక్షరాలూ ఐదు తత్వాలు లేక భూతాలను సూచిస్తాయని అంటారు. ఈ భూతాలకు అధిపతి అయిన ఆ శివుడి ఆరాధన కోసం భారతదేశంలో పంచభూత క్షేత్రాలు ఏర్పడ్డాయి. పృథ్వి, జలం, అగ్ని, వాయువు, ఆకాశ లింగాలకు సంబంధించిన ఆలయాలు అద్భుతమైన కట్టడాలు. కానీ ధర్మానికి పూర్తిగా కట్టుబడిన వారికి తప్ప ఇతరులకు ఆ భూతనాథుడు తన అనంతశక్తిని వ్యక్తం చేయడన్నది సాధకుల విశ్వాసం.

ఈ ఐదు ఆలయాలలో నాలుగు తమిళనాడులో ఉండగా, ఒక ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్నది. ఒక్కొక్క తత్వానికి సంబంధించి నిర్మించిన ఈ శైవాలయాలలో ఆయన పేరు కూడా ఆ తత్వంపై ఆధారపడి భిన్నంగా ఉంటుంది.



## అరుణాచలం



అరుణాచలం అంటే ఎర్రటి కొండ అని అర్థం. దీనికి తమిళంలో అణ్ణామలై అనే పేరు కూడా ఉంది. అంటే "అంతు దొరకని పర్వతం" అని అర్థం. అరుణాచలం తమిళనాడులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం. ఇది తిరువణ్ణామలై జిల్లా కేంద్రం కూడా. ఎక్కడినుంచి ఈ పట్టణానికి చేరుకున్నా 10 కిలోమీటర్ల దూరం నుంచే అరుణాచలం దర్శనమిస్తుంది. ఈ కొండ ఎత్తు 2600 అడుగుల పైచిలుకు ఉంటుంది.

ఈ క్షేత్రం తిరువణ్ణామలై కాగా, కొండకు తూర్పు దిశగా పలు గోపురాలతో, ప్రాకారాలతో విలసిల్లుతూంది అరుణాచలేశ్వర ఆలయం. దీన్నే అణ్ణామలైయార్ కోవెల అని కూడా అంటారు.

ఆలయంలో ఈ ప్రాంత చరిత్రను తెలిపే శాసనాలు అనేకం ఉన్నాయి. తొండ మండలానికి చెందిన ఈ క్షేత్రాన్ని పల్లవులు, చోళులు, రాష్ట్రకూటులు, హోయసల రాజులు, చివరగా విజయనగర ప్రభువులు పరిపాలించారు. అరుణా



భారతదేశంలో అత్యంత ప్రాచీన ఆలయాలలో ఒకటి ఏకాంబరేశ్వర ఆలయం. శివుడు ఇక్కడ పృథ్వి లింగ రూపంలో అభివ్యక్తమయ్యాడన్నది విశ్వాసం. దాదాపు 23 ఎకరాలలో స్థితమై ఉన్న ఈ ఆలయం భారతదేశంలోనే పదవ అతిపెద్ద ఆలయం. 190 అడుగుల ఎత్తున గోపురాలు ఉంటాయి. క్రీ.శ. 600 నుంచి ఉనికిలో ఉన్న ఈ ఆలయ ప్రస్తావన మనకు అనేక ప్రాచీన గ్రంథాలలో కనిపిస్తుంది. ఇది ఆలయాలకు ప్రసిద్ధి చెందిన కంచికే ఓ ప్రత్యేక ఆకర్షణ.

ఈ ఆలయంలో ఉన్న మామిడి (ఆమ్ర వృక్షం) చెట్టు మూడువేల ఏళ్ల నుంచి ఉందని నమ్మకం. ఈ చెట్టుకిందే పార్వతీదేవి తపస్సు చేసుకుందని, ఆ వృక్షం కింద ఇసుకతోనే ఆమె మట్టి శివలింగాన్ని

చలేశ్వరుడిని భక్తితో ఆరాధిస్తూ ఆలయాన్ని అభివృద్ధి చేశారు. ఆలయంలో మూడవ ప్రాకారాన్ని, గోపురాన్ని కట్టించి, మహానందిని ప్రతిష్ఠించినవాడు హోయసల రాజైన వీర భళ్లాలుడు.

తదనంతరం శ్రీకృష్ణ దేవరాయలు రాజగోపురం, వేయికాళ్ళ మండపం, తదితర మండపాలను నిర్మించి శివపార్వతులకు అనేక ఆభరణాలు కానుకగా సమర్పించాడు. ఆలయ పోషణ నిమిత్తం భూములు దానం చేశాడు. దరిమిలా ఈ ప్రాంతాన్ని పాలించిన ముస్లిం రాజులు ఎన్నో ఆలయాలను ధ్వంసం చేసినా, అరుణాచల ఆలయం జోలికి రాకపోవడం విశేషం.

అరుణాచలేశ్వర ఆలయ విస్తీర్ణం 20 ఎకరాలు ఉంటుంది. బయటి ప్రాకారం ఎత్తు దాదాపు 30 అడుగులు ఉంటుంది. ఈ ప్రాకారానికి నాలుగు వైపులా సమున్నతమైన గాలి గోపురాలు ఉంటే, వీటిలో తూర్పున ఉన్న ప్రధాన రాజగోపురం దేశంలోనే ఎత్తయిన గోపురాల్లో అగ్రశ్రేణిలో ఉంటుంది. ప్రాచీన శిల్పుల కళా కౌశలానికి నిదర్శనమీ ఆలయం. ఇక్కడి శిల్ప కళా చాతుర్యం మనల్ని ఆశ్చర్య చకితులను చేస్తుంది. రాజగోపురం ద్వారా కోవెల లోపలికి ప్రవేశించాక ఎడమవైపున సుబ్రహ్మణ్యేశ్వర ఆలయం కనిపిస్తుంది. ఇక్కడ వల్లీ దేవసేనాసమేతుడైన సుబ్రహ్మణ్యుడు కొలువై ఉన్నాడు. దీని చెంతనే శివగంగ తీర్థం అనే పుష్కరిణి, కుడివైపున శిల్ప కళా సమన్వితమైన వేయికాళ్ళ మంటపం ఉన్నాయి. ఈ మంటపం దిగువ భాగంలో పాతాళ లింగాన్ని దర్శించవచ్చు. ఒకప్పుడు శిధిలావస్థలో ఉన్న ఈ పాతాళ గుహలోనే రమణ మహర్షి కొంత కాలం గడపడంతో దీనికి విశేష ప్రాచుర్యం లభించింది.

ఇక్కడినుంచి ముందుకు వెళ్తే, నూరు కాళ్ల మండపం, దానికి ఎడమ వైపు కాలభైరవ ఆలయం ఉంటాయి. ఈ కాలభైరవుడే ఇక్కడి క్షేత్ర పాలకుడు.

అక్కడినుంచి మెట్లెక్కి మూడవ గోపురంలోకి ప్రవేశిస్తాము. దీన్ని కిళి (చిలుక) గోపురం అని కూడా వ్యవహరిస్తారు. ఇక్కడ ధ్వజస్తంభానికి ఎడమగా చాలా పెద్ద పరిమాణంలో సంబంధ వినాయకుని సన్నిధి కనపడుతుంది. గంగ సిందూరం అలమిన ఈ గణేశుని దర్శించుకొని ముందుకు సాగితే స్థల వృక్షమైన పొగడ చెట్టు ఉంటుంది. ఇక అరుణాచలేశ్వరుని ప్రధాన మందిరం వాకిట పెద్ద పెద్ద తలుపులు, వాటిని ఆనుకొని రెండు బ్రహ్మాండమైన గంటలు కనిపిస్తాయి. గర్భాలయంలో కనులు చెదిరే దివ్య తేజస్సుతో అరుణాచలేశ్వరుని లింగమూర్తి విరాజిల్లుతుంటుంది.

గర్భగుడి చుట్టూ అనేక విగ్రహాలు, ఉపాలయాలు ఉన్నాయి. శివ భక్తాగ్రేసరులైన 63 మంది నాయనార్ల ప్రతిమలు, అరుణాచలేశ్వరుడు, అమ్మవారి ఉత్సవ మూర్తులు, వేణుగోపాలుడు, లక్ష్మీదేవి, గణేశుడు, కార్తికేయుడు, సప్త మాతృకలు – ఇలా ఉపాలయాలను చూడవచ్చు. అంతరాలయంలో స్వామివారి అగ్ని లింగాన్ని సేవించుకున్న మీదట ఉత్తర ద్వారంగుండా వెలుపలికి వచ్చి పక్కనే ఉన్న అమ్మవారు అపీత కుచాంబను దర్శనం చేసుకుంటారు. అమ్మవారి సన్నిధి బయట నవగ్రహ మండపంలో ప్రదక్షిణలు, దీప దానాలు, పూజలు, అభిషేకాలు చేస్తుంటారు.

ఈ ఆలయంలో ప్రధానంగా కృత్తికా (కార్తిక) దీపోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈ ఉత్సవంలో అరుణాచలం కొండపైన వెలిగించే బ్రహ్మాండమైన జ్యోతి దాదాపు పదిరోజుల వరకు వెలుగుతూ, కొన్ని మైళ్ల దూరం వరకు కనిపిస్తుంది. ఇదికాకుండా ధనుర్మాసంలో తిరువూడల్ (ప్రణయ కలహోత్సవం), మాఘమాసంలో మహాశివరాత్రి, కామదహనం కూడా ఘనంగా జరుగుతాయి.

అరుణాచల క్షేత్రాన్ని సందర్శించే భక్తులు విధిగా గిరి ప్రదక్షిణ చేయడం పరిపాటి. దాదాపు 14 కిలోమీటర్ల ఈ ప్రదక్షిణ మార్గంలో వందలాది ఆలయాలు, శివలింగాలు, తీర్థాలు ఉన్నాయి. ఇంద్రలింగం, వరుణలింగం, వాయులింగం, కుబేర లింగం, యమలింగం, సూర్యలింగం, చంద్రలింగం, అలాగే నైరుతి, ఈశాన్య లింగాలు వీటిలో ప్రధానమైనవి. కార్తీక మాసంలో పౌర్ణమినాడు గిరిప్రదక్షిణకు వచ్చే లక్షలాది భక్తులతో తిరువణ్ణామలై కిటకిటలాడి పోతుంది. ఆ శోభ, సంరంభం వర్ణించ నలవికాదు. ఇతర మాసాలలో కూడా పౌర్ణమి రోజున గిరిప్రదక్షిణ కోసం ఎక్కడెక్కడి నుంచో అసంఖ్యాక భక్తులు విచ్చేస్తారు. తెలుగు రాష్ట్రాల్లో అనేక జిల్లాలనుంచి ఇందుకోసం ప్రత్యేక బస్సులు కూడా నడుపుతున్నారు.

తిరువణ్ణామలై అనగానే గుర్తుకు వచ్చేది అక్కడి శ్రీ రమణాశ్రమం. ఇది కోవెలకు ఒకటిన్నర కిలోమీటర్ల దూరాన, అరుణాచల పర్వతం చెంత, గిరిప్రదక్షిణ మార్గంలో నెలకొని ఉంది. ఆత్మ సాక్షాత్కారానికై "నేను ఎవరు?" అనే అన్వేషణ మార్గాన్ని ఉపదేశించిన రమణ మహర్షి సమాధిని దర్శించడానికి, ధ్యాన సాధనకు దేశవిదేశాల నుండి వచ్చే భక్తజన సందోహంతో ఈ ఆశ్రమం ప్రశాంతతకు ఆలవాలమై అలరారుతుంటుంది.

– ఎంవీఎస్ ప్రసాద్

# రాజనం పంచభూత క్షేత్రాలు

నిర్మించి ప్రతిష్ఠించిందని స్థల పురాణం చెబుతుంది. ఇసుకతో చేసిన ఈ లింగం క్షీణించకుండా ఉండేందుకు, నేటికీ తక్కువ సాంద్రతగల మల్లెపూల నూనెతో అభిషేకం చేస్తారు. అత్యంత ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన ఈ ఆలయ సుందరీకరణకు అనేకమంది రాజులు దోహదం చేశారు. ప్రస్తుతం కనిపిస్తున్న ఆ మహాద్భుత కట్టడం 9వ శతాబ్దపు చోళ వంశీకుల కాలం నాటిది. తరువాత విజయనగర పాలకులు కూడా తమ వంతు సేవలు అందించారు. ఆ తరువాత చెన్నైకి చెందిన వల్లాల్ పచ్చియప్ప మొదలియార్ కూడా ఈ ఆలయ అభివృద్ధి పాటుపడ్డాడు.



# పంచభూత క్షేత్రాలు



## చిదంబరం

పంచభూతాలలోని ఆకాశ తత్వానికి చిహ్నంగా చిదంబరంలోని లింగాన్ని పరిగణిస్తారు. చిదంబరం అన్న పదం 'చిత్' అంటే చైతన్యం, 'అంబరం' అంటే ఆకాశంగా పరిగణిస్తారు. వేదాలు, ఉపనిషత్తుల ప్రకారం మానవుడు అంతిమంగా సాధించాల్సిన స్థితి – 'చిదాకాశం'– అంటే చైతన్యంతో కూడిన ఆకాశం అన్నది వేదాంతులు చెప్పే మాట. చిదాకాశమనే స్థితిలో అత్యున్నత పరమసుఖం లేదా పరమానందాన్ని అనుభవిస్తారు. ఇక్కడ నాట్య భంగిమలో ఉన్న నటరాజు ఆ పరమసుఖానికి, పరమానందానికి ప్రతీక.

అత్యంత ప్రాచీనమైన చిదంబరం ఆలయంలో ఆరాధించే భక్తులకు మోక్షం లభిస్తుందని శైవాచార్యులు, శైవులు విశ్వసిస్తారు. హిందూ పురాణాల ప్రకారం ఈ ఆలయం విరాట్ హృదయ పద్మస్థలంలో (అంటే విశ్వం మధ్యలో) ఉంది. ఇక్కడే గల అడవిలో శివుడు తాండవం చేశాడని నమ్మకం. ప్రపంచంలోని శాస్త్రవేత్తలు చిదంబరం ఆలయం ఈ భూమి ఐస్కాంత అక్షరేఖకు మధ్యన ఉందని నిరూపించారు. నాట్య భంగిమలో ఉన్న శివుడిని 'సభా నాయకార్' అని కూడా అక్కడివారు పిలుస్తుంటారు. ఈ ఆలయ మరొక ముఖ్య విశేషం ఏమిటంటే, అటు నటరాజు ఇటు గోవిందరాజ పెరుమాళ్ కొలువై ఉండి, పూజలు అందుకునే అతి తక్కువ ఆలయాలలో చిదంబరం ఒకటి కావడం. దీనితో పాటుగా, చిదంబర ఆలయంలో శివుడిని, ఆకార, నిరాకార రూపాలలో ఆరాధించడం విశేషం. అంతేకాదు, ఆయనను లింగ రూపంలో కాక నటరాజ విగ్రహానికి పూజలను అర్పిస్తారు.

శివుడి ఆనంద తాండవ భంగిమను ప్రపంచ వ్యాప్తంగా ఆరాధిస్తారు. గర్భగుడిలో నటరాజు మూడు రూపాలలో ఉంటాడు – 1. సకల తిరుమేనిగా పిలిచే నటరాజ విగ్రహం, 2. సకల నిష్కల తిరుమేనిగా పిలిచే రూపంలేని రూపమైన స్ఫటిక లింగం, 3. నిష్కల తిరుమేనిగా పిలిచే చిదంబర రహస్యంలోని రూపంలేని ఆకాశ లింగంగా ఉంటాడు. చిదంబర రహస్యం అంటే శివ, పార్వతులు

*With Best Compliments From :*



G. RAMA LINGAM
PROPRIETOR
Cell : 9440622450
9440622453
9246374511

**SRI LAXMI NARASIMHA SWAMY AGENCIES**

Cement dealers for : BANGUR, Ramco, Bharathi, Maha, Penna, Priya, Sagar, Sri Chakra, KCP and Other Cements.

H.No. 37-93/15, Madhura Nagar, Neredmet 'X' Road, Secunderabad - 500 056.

ఉన్న చోటు. సాధారణ దృష్టికి అందనిది. అయితే, ఆధ్యాత్మిక సాధన చేసేవారు, గురువుల వంటివారికి శివ, పార్వతులు భౌతిక రూపంలో దర్శనమిస్తారని నమ్మకం. ఈ చిదంబర రహస్యమున్న ప్రదేశాన్ని తెరతో మూసివేస్తారు. ప్రత్యేక సందర్భాలలో మాత్రమే దానిని తెరుస్తుంటారు. తెరిచిన సమయంలో ఉన్న అదృష్టవంతులైన భక్తులకు అక్కడ శివపార్వతుల ఉనికికి ప్రతీకగా ఉంచిన బంగారు బిల్వదళం కనీ కనిపించనట్టుగా కనిపిస్తుంది.

చోళ చక్రవర్తులు పదవ శతాబ్దంలో దీనిని నిర్మించారని చరిత్ర చెప్తున్నా, ఆలయ ప్రస్తావన అనేక ప్రాచీన గ్రంథాలలో కనిపిస్తుంది. ఇది క్రీ.శ. రెండవ శతాబ్దం నుంచి ఉనికిలో ఉందిట. మధ్య యుగంలో చోళులు, పాండ్యులు, విజయనగర రాజులే కాదు, అంతకుముందు చేరులు, పల్లవులు కూడా ఈ ఆలయాన్ని చెప్పుకోదగినంతగా అభివృద్ధి చేశారు.

రాతి గోడలపై చెక్కిన వేలాది అద్భుత చిత్రాలు కనిపిస్తాయి. నాట్యశాస్త్ర రచనకు ప్రేరణ ఇక్కడి నుంచే లభించిందని అంటారు. ప్రధానంగా, వివిధ నాట్య భంగిమలలో ఉన్న మహిళల విగ్రహాలు పండితులకు అమూల్యమైన ప్రమాణాలుగా పనికి వస్తున్నాయి. ఇందులో అనేక విగ్రహాల పక్కన శాసనాలు కూడా ఉన్నాయి. నటరాజ ఆలయానికి ఉన్న 9 ద్వారాలు మానవుడి శరీరంలోని నవరంధ్రాలకు ప్రతీక అంటారు.

ఒకప్పుడు దట్టమైన ఆముదం వృక్షాల నడుమ ఉన్న ఈ ఆలయ సముదాయం ప్రస్తుతం 40 ఎకరాల విస్తీర్ణానికి పరిమితమైందని అంటారు. ద్రవిడ శిల్పకళా సృజనాత్మకతకు ప్రతీకగా ఈ ఆలయం నిలుస్తుంది. ఐదు ప్రాకారాలతో ఈ ఆలయాన్ని నిర్మించారు. ఇవి ప్రధానమైన పంచభూతాలకు సంబంధించినవి. కనుక, పంచభూత స్థలానికి సంబంధించిన ధాతువుల కలిగిన ఆలయం చిదంబరం ఒకటే. అయితే, అంతర్గత ప్రాకారం భక్తులకు కనిపించదు. కేవలం నాలుగు మాత్రమే భక్తులకు అందుబాటులో ఉంటాయి. ఈ ఆలయంలో ఐదు సభా మంటపాలు ఉంటాయి – చిత్ సభ, కనక సభ, దేవ సభ, నృత్య సభ, రాజ సభ. నటరాజ విగ్రహం చిత్ సభలో ఉంటుంది. రెండవ మంటపమైన కనక మంటపాన్ని రోజువారీ పూజాదికాల నిర్వహణకు ఉపయోగిస్తారు. కనక సభ మంటపం పై కప్పు బంగారంతో తాపడం చేసింది. శివుడిని ఆరాధించే 28 పద్ధతులకు ప్రతీకలుగా గర్భ గుడికి 28 స్తంభాలు ఆధారంగా ఉంటాయి.

ఈ ఆలయ ప్రత్యేక లక్షణం అక్కడ వ్యవస్థీకృతమైన పూజార్ల వ్యవస్థ. పురాతన కాలం



నుంచీ వంశపారంపర్యంగా వస్తున్న ఈ వృత్తిని, ఆలయ నిర్వహణ బాధ్యతలను వారి నుంచి లాక్కోవాలని భావించి తమిళనాడు డీఎంకే ప్రభుత్వం భంగపడిన విషయం తెలిసిందే.

శ్రీ గణేష్ ప్లైవుడ్ & గ్లాస్ ఎంపోరియం
జి.వి. నర్సింహారెడ్డి కాంప్లెక్స్, బస్టాండ్ రోడ్, నిర్మల్.
ఫోన్ : 98494 25663 / 96420 75672
దీపావళి శుభాకాంక్షలు
మా బ్రాంచ్
శ్రీ గణేష్ ప్లై లామ్ హౌస్
మారమ్మ మందిరం, మంచిర్యాల రోడ్, నిర్మల్
Authorised Distributors
Century Ply, Green Ply, Duro Ply, Sipa Ply Woods

# పంచభూత క్షేత్రాలు



## శ్రీకాళహస్తి

శ్రీ (సాలెపురుగు), కాళ(పాము), హస్తి (ఏనుగు) స్వామిని పూజించి, ముక్తి పొందిన దివ్యక్షేత్రం శ్రీ కాళహస్తి. తనపై అపారమైన భక్తి కనపరచిన వాటికి శివుడు మోక్షం ప్రసాదించాడని స్థలపురాణం. ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుపతికి 45 కి.మీ దూరంలో స్వర్ణముఖినదీ తీరాన ప్రసిద్ధ శైవ క్షేత్రం అలరారుతోంది. పంచభూత స్థలాలలో ఒకటైన ఇక్కడ వాయులింగ రూపంలో శివుడు పూజలు అందుకుంటున్నాడు. శ్రీకాళహస్తీశ్వరుడు ఎత్తైన పీఠంపై పశ్చిమాభిముఖంగా తిరుపతి కొండలవైపు చూస్తూ ఉంటాడు. ఆయన కుడిభాగంలో సాలీడు కనిపిస్తుంది.

స్వయంభూలింగంగా వెలసిన ఈ స్వామిని ఆరాధించి తరించినవారు ఎందరో. ఆటవిక వేటగాడు, శివ భక్తుడిగా మారిన కన్నప్ప పురాణం ఈ ఆలయంతో ముడిపడి ఉంది. ఈ ఆలయం చుట్టూ గల ఉత్తర కొండపై దుర్గాంబ ఆలయం, దక్షిణ కొండపై కన్నప్ప ఆలయం ఉంది. ప్రధాన ఆలయ గర్భగుడికి సమీపాన, తూర్పు ముఖంగా జ్ఞానప్రసూనాంబ ఆలయం ఉంది. తిరుమల వేంకటేశ్వర స్వామి వారి సోదరియైన అమ్మవారిని ఆరాధించేవారికి జ్ఞానం సిద్ధిస్తుందని ప్రతీతి.

ఈ ఆలయాన్ని రాహు-కేతు క్షేత్రంగా, దక్షిణ కైలాసంగా కూడా పరిగణిస్తారు. కృతయుగంలో బ్రహ్మ కైలాస పర్వతంలో నుంచి కొంత భాగాన్ని తీసుకువచ్చి సువర్ణముఖి నది తీరంలో ప్రతిష్ఠించాడని, ఇక్కడ ఈశ్వరుని గురించి తపస్సు చేశాడని ఐతిహ్యం. ఆదిశంకరాచార్యులు ఈ ఆలయాన్ని సందర్శించి, తమ శివానందలహరిలో ప్రశంసించారు. శ్రీ కాళహస్తీశ్వరాలయంలో శ్రీ చక్రం, శివలింగం ప్రతిష్ఠించారని ప్రసిద్ధి. ఆ ఈ ఆలయంలో శివ, పార్వతులతో పాటు ధర్మరాజు, వరదరాజస్వామి, నీలకంఠేశ్వరస్వామి, ముక్తి వినాయక, సరస్వతీదేవి ఉపాలయాలు ఉన్నాయి. భిక్షాల గాలిగోపురం ఆలయానికి ప్రధాన ప్రవేశమార్గం. దీనికి సమీపంలో తూర్పు ముఖంగా కాశీ విశ్వనాథ, అన్నపూర్ణ ఆలయం ఉంది. భూమట్టానికి 50 అడుగుల లోతులో విఘ్నేశ్వర విగ్రహం ఉండటం ప్రత్యేకత. ద్వారానికి వెలుపల కుడిఎడమల చంద్ర సూర్య పుష్కరిణులు ఉన్నాయి. పచ్చకర్పూర అభిషేకానికి, నైవేద్యం, ప్రసాదం చేయడానికి సూర్యపుష్కరిణి నీటిని మాత్రమే వినియోగిస్తారు.

వాయు లింగేశ్వర స్వామి గురించి బ్రిటిష్ వారు అనేక పరిశోధనలు చేశారు. గాలి చొరబడని గర్భగుడిలో వెలుగుతున్న దీపం, గాలికి కదిలినట్లుగా కదలడం వెనుక ఉన్న రహస్యాన్ని కనుగొనడానికి విఫలయత్నం చేశారు. కల్నల్ మెకంజీ ఈవివరాలను నమోదుచేశాడు.

శ్రీకాళహస్తీశ్వరాలయం రాహుకేతు నిలయం. వారికి పూజ చేయడం వలన గ్రహణాలకు కారణ మయ్యే ఈ గ్రహాల దుష్ఫలితాల ప్రభావం నుంచి విముక్తులవుతారని నమ్ముతారు. దేశంలో సూర్య, చంద్ర గ్రహణాల సమయంలో తెరిచి ఉండే ఏకైక ఆలయం ఇదే. నీరు, పాలు, కర్పూరం, పంచామృత మిశ్రమాలతో స్వామివారికి అభిషేకం జరుగుతుంది. సర్పదోష నివారణ పూజలకు ప్రసిద్ధి.

ఈ ఆలయంలో 10వ శతాబ్దానికి చెందిన చోళ శాసనాలు ఉన్నాయి. కులోత్తుంగ చోళుడు సాధారణ శకం11వ శతాబ్దంలో గాలిగోపురం నిర్మించాడు. 12వ శతాబ్దంలో నారాయణవనం, కార్వేటి నగరం పాలించిన వీరనరసింహ యాదవ రాయలు వెలుపలి ప్రాకారాన్ని నిర్మించాడు. కైలాసగిరికి దిగువ భాగాన పల్లవ రాజులు శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని నిర్మించారు. చోళరాజులు ప్రధాన ఆలయాన్ని పునర్నిర్మించారు.

శ్రీకాళహస్తి పట్టణానికి ముమ్మడిచోళాపురం అనే పేరు ఉన్నట్టు, ఇది అత్తూరినాటి సీమలో భాగమని శ్రీకృష్ణదేవరాయల శాసనంలో ఉంది. ఆలయంలోని మండపాలను విజయనగర రాజులు అభివృద్ధి పరిచారు. కృష్ణదేవరాయల పాలనలో 120 అడుగుల ఎత్తైన ప్రధాన గోపురం, వంద స్తంభాల మందిరాలను ఎంతో సుందరమైన శిల్పాలతో నిర్మించారు. అచ్యుతరాయలు సాధారణ శకం 1529లో మొదట శ్రీకాళహస్తీశ్వరుని సమక్షంలో పట్టాభిషేకం జరుపుకొని చివరగా రాజధానిలో ఉత్సవం జరుపుకొన్నాడు. కర్ణాటక సంగీతంలో అగ్రగామి స్వరకర్తలలో ఒకరైన ముత్తుస్వామి దీక్షితార్ ఈ ఆలయ వైభవాన్ని తన కృతి 'శ్రీకాళహస్తీశ'లో గానం చేశారు. కాశీలో చనిపోతే ముక్తి. శ్రీ కాళహస్తిలో కాలుపెడితేనే ముక్తి.

– డా. మన్నవ గంగాధర ప్రసాద్

Estd. : 2000

# VARDHANA SCHOOL

✦ LKG TO X ✦ Co-Education ✦ English Medium ✦ Day Scholars Only

9 Kms From ECIL 'X' Roads, Nagaram to Keesara Road, Cheeryal (Vill.)
Keesara (Mandal), Medchal Malkajgiri Dist., 501301. T.S. Ph : 8885516466 & 9866155025

ADMISSIONS ARE IN PROGRESS

- 8.25 acres pollution free campus with clean and green.
- Imparting child centred, values based and life skills oriented education.
- Every child is encouraged to participate in curricular and co-curricular activities.
- Yoga, Vocal music and Computer Education is a part of the curriculum.
- Competitive and Committed Staff with Reasonable Fee Structure.
- Transport Facility available on certain routes.
- Special emphasis on slow learners and enough care for communication skills.











# పంచభూత క్షేత్రాలు



## తిరువానైకవల్



**పం**చభూతాత్మకుడైన శివుడు జలలింగ రూపంలో తమిళనాడులోని తిరువానైకవల్ (జంబుకేశ్వరు)లో దర్శనమిస్తాడు. ఈ ఆలయంలో ఆరాధించిన వారిని శివుడు ఈ జన్మలోనే కాదు వచ్చే జన్మలో కూడా అనుగ్రహిస్తాడని విశ్వాసం. అమ్మవారు అఖిలాండేశ్వరి భక్తులకు మంచి విద్య, మేధస్సుతో అనుగ్రహిస్తుందని నమ్మకం.

ఈ ఆలయంలో గర్భగుడి భూమికి కొంచెం దిగువగా, చుట్టూ తొమ్మిది రంధ్రాలు ఉన్న రాతి కిటికీలను కలిగి ఉండటం విశేషం. భక్తులు వీటి ద్వారానే లింగాన్ని దర్శించుకుంటారు. ఈ తొమ్మిది రంధ్రాలూ కూడా మానవుడు భగవంతుడిని ఆరాధించే సమయంలో నియంత్రించుకోవలసిన నవరంధ్రాలకు ప్రతీకగా చెప్తారు. లింగం కింద నుంచి ఉద్భవించే జలం లింగాన్ని ముంచెత్తుతుంటుంది. అందుకే దీనిని అప్పు (జల)లింగం అని కూడా అంటారు. ఏ రుతువులో వెళ్లినా ఇక్కడ లింగం కింద నుంచి జలం ఊరుతూనే కనిపిస్తుంది. ఆ నీటిని ఎంత తోడివేసినా, అంతే నీరు మళ్లీ ఊరుతూ ఉంటుంది. నేటివరకూ ఈ నీరు ఎక్కడి నుంచి వస్తోందనే విషయాన్ని ఎవరూ కనుగొనలేకపోయారు. అమ్మవారు అఖిలాండేశ్వరి నాలుగవ ప్రాకారంలో కొలువై ఉంటుంది. సుమారు 796 స్తంభాలు గల భారీ మంటపం నుంచి ఆమె భక్తులను ఆశీర్వదిస్తుంది.

సుమారు 18 ఎకరాల ఆవరణలో నిర్మించిన ఈ ఆలయాన్ని క్రీ.పూ. 600 కాలంలో చోళులు నిర్మించినట్టు కొన్ని గ్రంథాలు చెప్తున్నాయి. కాగా, 11-12వ శతాబ్దంలో పలువురు చోళ రాజులు ఈ ఆలయానికి మరమ్మతులు చేయించి, అనేక దానాలు చేశారని వివరించే శాసనాలు మనకు ఆలయ గోడలపై కనిపిస్తాయి. ఈ ఆలయాన్ని కోచెన్‌గోత్ చోళుడు నిర్మించాడని, అతడు అంతకు ముందు జన్మలో సాలీడుగా జన్మించాడని, అతడికి ఆ జన్మలో ఒక ఏనుగుతో శత్రుత్వం ఉండేదని, కానీ రాజుగా జన్మించిన ఆయనకు పూర్వజన్మ స్పృహ ఉన్న కారణంగానే, ఏనుగు పిల్ల కూడా దూరడానికి వీలులేకుండా ఆలయ ద్వారాన్ని నిర్మించాడని స్థల పురాణం చెప్తుంది.

అందుకే ఇక్కడ ఆలయ ద్వారం కేవలం 4 అడుగుల ఎత్తు, 2.5 అడుగుల వెడల్పు ఉంటుంది. చోళుల అనంతరం హోయసాల రాజు సోమేశ్వరుడు దానికి ఏడు ప్రాకారాలతో రాజగోపురాన్ని నిర్మించాడంటారు. ప్రస్తుతం ఈ ఆలయాన్ని నట్టుకొట్టై చెట్టియార్లు నిర్వహిస్తున్నారు. కాగా, శివుడు తానే సాలీడు రూపాన్ని ధరించి ఐదవ ప్రాకారాన్ని నిర్మించాడని భక్తుల విశ్వాసం. అందుకే తిరునీత్తన తిరుమత్తిల్ అంటారు. ఐదవ ప్రాకారం చుట్టూ ఉన్న భారీ గోడను 'విభూతి ప్రాకారం' అంటారు. ఇది 25 అడుగుల ఎత్తు, ఒక మైలు వ్యాప్తంగా ఉండి, రెండు అడుగుల మందంతో ఉంటుంది.

అఖిలాండేశ్వరిరూపంలో ఉన్న పార్వతీదేవి తన తపస్సుకోసం నేరేడు వృక్షాలు (జంబూవృక్షం) కలిగిన అడవిని ఎంచుకుందని, అక్కడే ఆమె నీట నుంచి లింగాన్ని సృష్టించి, ప్రతిష్ఠించి, పూజించిందని స్థలపురాణం. అప్పుడు పరమశివుడు ఆమెకు సాక్షాత్కరించి, శివ జ్ఞానాన్ని బోధించాడన్నది విశ్వాసం.

ఈ ఆలయంలో అమ్మవారు శివుడిని ఆరాధించిందన్న విశ్వాసం కారణంగా, మధ్యాహ్నం నిర్వహించే 'ఉచ్చికాల పూజ' సమయంలో పూజారులు అమ్మవారికి ప్రాతినిధ్యం వహిస్తూ చీరెలు కట్టుకొని అభిషేకాన్ని నిర్వహిస్తారు. రోజూ నిర్వహించే ఈ పూజను చూసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరవుతుంటారు. ప్రాచీన భారతీయ సంప్రదాయంలో శివుడిని ఆదిగురువుగా భావిస్తారు. ఇక జలం జ్ఞానానికి తార్కాణం కాగా, నీటి ప్రవాహం అధ్యయనానికి ప్రాతినిధ్యం వహిస్తుందని అంటారు. కనుక, ఈ జంబుకేశ్వర ఆలయం అధ్యయనం, జ్ఞాన ప్రాముఖ్యతను అందంగా సూచిస్తుంది. ఈ ఆలయంలో ప్రార్థించిన వారికి జ్ఞానం, మేధ కలుగుతాయని భక్తులు భావిస్తారు.

– జాగృతి డెస్క్




దీపావళి
శుభాకాంక్షలు..
M/s. SHIVA BALAJI
CONSTRUCTIONS
Special Class Contractors
K.Y.Gangaram
Cell: 9948634044
K.Gangadhar
Cell: 9912272211
K.Ramesh
Cell: 9440741851
Specialist in Asphaltic Roads & B.T.Roads with Batch Mix Plant
& Hot Mix Plant in NHAI, R&B, PR, Muncipal Roads & Irrigation Projects.
H.NO.4-18-92, OLD N.G.O'S COLONY, NIZAMABAD.



# భద్రకాళి దేవాలయం

హనుమకొండ, వరంగల్ మధ్య ఉన్న గుట్టపై భద్రకాళి అమ్మవారి ఆలయం ఉంది. భద్రకాళి ఆలయాల్లో పురాతనమైనదిగా దీన్ని పరిగణిస్తారు. చాళుక్యరాజు రెండో పులకేశి క్రీ.శ.625 సంవత్సరంలో ఈ ఆలయాన్ని నిర్మించాడు. ఆంధ్రదేశానికి చెందిన వేంగీ ప్రాంతంపై సాధించిన విజయానికి గుర్తుగా దీని నిర్మాణం చేపట్టారని చెబుతారు. తర్వాతి కాలంలో కాకతీయులు ఈ ఆలయాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా భద్రకాళి అమ్మవారిని తమ కులదేవతగా ఆరాధించారు. గణపతిదేవుడు ఆలయం సమీపంలో భద్రకాళి తటాకాన్ని నిర్మించాడు. 1950లో భద్రకాళి ఉపాసకులు శ్రీ గణేష్‌రావు శాస్త్రి, గుజరాత్ వ్యాపారి శ్రీ మంగళ్ లాల్ సమేజాతో కలిసి ఈ ఆలయాన్ని పునరుద్ధరించారు. ఇక్కడ అపర ఏకాదశిని, భద్రకాళి ఏకాదశిగా జరుపుకుంటారు. ఇక్కడ భద్రకాళి అమ్మవారు, ఎనిమిది చేతుల్లో వివిధ ఆయుధాలను ధరించి రౌద్రరూపంలో దర్శనమిస్తారు. గర్భగుడికి ఎదురుగా అమ్మవారి వాహనం సింహం విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆలయానికి ధ్వజస్తంభం, బలిపీఠం వున్నాయి.

తెలంగాణ రాష్ట్రం రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ గ్రామంలో రాజరాజేశ్వరస్వామి ఆలయం ఉంది. శిల్పసంపద, ఆధ్యాత్మిక ఔన్నత్యాలకు ప్రతీకగా ఈ ఆలయానికి ఖ్యాతి ఉంది. ఇక్కడ కొలువైన రాజరాజేశ్వరస్వామి 'నీలలోహిత శివలింగం' రూపంలో ఉంటాడు. కోరిన కోర్కెలు తీర్చే దేవుడుగా భక్తులు రాజరాజేశ్వరస్వామిని కొలుస్తారు. ఈ ఆలయాన్నే దక్షిణకాశిగా హరిహరక్షేత్రంగా పేర్కొంటారు. ఎందుకంటే ఈ ఆలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి, శ్రీ అనంతపద్మనాభస్వామి ఆలయాలున్నాయి. శ్రీ అనంతపద్మనాభస్వామి ఇక్కడ క్షేత్రపాలకుడు. ఆలయంలో శైవ, వైష్ణవ సంప్రదాయ పండుగలను వైభవంగా నిర్వహిస్తారు. మహాశివరాత్రి, శ్రీరామనవమి పండుగలను ఘనంగా జరుపుతారు. భవిష్యోత్తర పురాణం ప్రకారం సూర్యభగవానుడు ఒకసారి అనారోగ్యానికి గురైనప్పుడు, ఇక్కడి స్వామిని ప్రార్థించి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతాడు. అందువల్లనే దీన్ని 'భాస్కర క్షేత్రం' అనికూడా పిలుస్తారు. ఇంద్రుడు రాజరాజేశ్వరస్వామిని అర్చించి బ్రహ్మహత్యాపాతకం నుంచి బయటపడ్డాడనేది పురాణ కథనం.

పరీక్షిత్తు మహారాజు మనుమడైన రాజ నరేంద్రుడు ఈ దేవాలయాన్ని నిర్మించాడని పురాణ కథనం. పరీక్షిత్తు, పాండవ మధ్యముడైన అర్జునుడి మనుమడన్న సంగతి తెలిసిందే. రాజనరేంద్రుడు ఒకసారి అనుకోకుండా మణిపుత్రుడిని సంహరించడంతో కుష్టువ్యాధి సోకుతుంది. అప్పుడు ఆయన ఇక్కడి ధర్మకుండం (పుష్కరిణి)లో స్నానం చేయడంవల్ల వ్యాధి నుంచి విముక్తుడవుతాడు. తర్వాత శ్రీ రాజరాజేశ్వరుడు, రాజరాజేశ్వరి దేవి కనిపించి తమకొక దేవాలయం నిర్మించాలని ఆదేశించిన మేరకు రాజనరేంద్రుడు ఈ ఆలయాన్ని నిర్మిస్తాడు. అయితే పుష్కరిణి అడుగు భాగంలో ఉన్న శివలింగాన్ని ఈ ఆలయంలో ప్రతిష్టించమని








# వేములవాడ


వారు కోరిన మేరకు ఆయన ఈ లింగాన్ని ప్రతిష్ఠిస్తాడు. క్రీ.శ.750–973 మధ్యకాలంలో వేములవాడను రాజధానిగా చేసుకొని వేములవాడ చాళుక్యులు పాలించినట్టు ఇక్కడి శాసనాలను బట్టి తెలుస్తోంది. వీటిల్లో వేములవాడను 'లేములవాటిక' అని పేర్కొని వుండటం గమనార్హం. ప్రముఖ తెలుగు కవి భీమకవి ఈ ప్రాంతానికి చెందినవాడే. అదేవిధంగా ప్రముఖ కన్నడ కవి పంప, రెండవ అరికేసరి ఆస్థానకవిగా ఉండేవాడు. తాను కన్నడంలో రచించిన మహాభారతాన్ని ఇక్కడి రాజులకు అంకితమిచ్చాడు.

ఈ దేవాలయం ప్రముఖ గుడిచెరువు ఒడ్డునే నెలకొని వుంది. గర్భగుడిలో (మహామండపం) శ్రీ లక్ష్మీగణపతి, నీలలోహిత శివలింగం రూపంలో శ్రీ రాజరాజేశ్వరుడు కొలువైవున్నారు. వీరితోపాటు రాజరాజేశ్వరీదేవి కూడా ఉంది. శివలింగానికి ఎదురుడి యథాప్రకారం నందీశ్వరుడున్నాడు. గర్భగుడికి సమీపంలో శ్రీ అనంతపద్మనాభస్వామి, శ్రీ సీతారామచంద్రస్వామి, శ్రీ ఆంజనేయ సహిత కాశీవిశ్వేశ్వరస్వామి, శ్రీ దక్షిణామూర్తి, శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్వేశ్వరస్వామి, శ్రీ బాలాత్రిపుర సుందరి, శ్రీ సోమేశ్వర, శ్రీ ఉమా మహేశ్వర, శ్రీ మహిషాసురమర్ధని, శ్రీ కాలభైరవస్వామి ఆలయాలున్నాయి.

ఇక్కడ శైవ పూజలు స్మార్త ఆగమం ప్రకారం, వైష్ణవ పూజలు పంచరాత్ర ఆగమం ప్రకారం నిర్వహిస్తారు. రాజరాజేశ్వరస్వామికి నిత్యం నాలుగు కాలాల్లో పూజలు జరుపుతారు. అవి వరుసగా ప్రాతఃకాల పూజ, మధ్యాహ్నిక పూజ, ప్రదోషకాల పూజ, నిశికాల పూజ. గర్భగుడిలో మిగిలిన దేవతలకు కూడా ఈ పూజలు నిర్వహిస్తారు.

– విఠల్

With Best Compliments From :




DEEPAK GENERAL TRADERS

Ganesh Market

VIJAYAWADA - 520 001

(Off) 2421060 (Res) 2433887


RITHWIK
PROJECTS PRIVATE LIMITED
An ISO 9001 : 2015 Company
Plot No. 37 & 39, Navodaya Colony, Road No.2, Banjara Hills, HYD-500034. (TS) India
Phone: +91-40-49113333, Mobile: +91-8128806713, narayana.nichenakolla@rithwikprojects.com
Website: www.rithwikprojects.com
Happy Diwali
www.rithwikprojects.com



# అడుగడుగునా విలక్షణత శ్రీకూర్మం

కూర్మాలయంలోనిదంతా గాంధర్వ శిల్పకళ. ఆలయాభివృద్ధి కళింగ, చోళరాజుల పాలనలో వేగవంతమైంది. గుడిచుట్టూ నిర్మాణ బాధ్యతను గంగరాజు వంశీయులు నిర్వహించారంటారు. శ్వేతగిరి మహాత్మ్యం గ్రంథ ప్రకారం – వంశధారనదీ తీరంలోనిదే శ్రీకూర్మ శైలం. కూర్మనాథుడి విరాడ్రూపంలా గోచరిస్తుంది. క్షేత్రానికి ఒక వైపున శిలా పర్వతం దాపునే కౌటిల్యతీర్థం. ఇతర తీర్థాల్లోనూ (చక్ర, నారద, మాధవ, నరసింహ, కూర్మ తీర్థాదులు) స్నానాలయ్యాక స్వామి దర్శనం. పంచలింగ ఆరాధ్య క్షేత్రమిది.

అంటే ఐదుగురు శివులు క్షేత్ర పాలకులు. వారు కర్పూర, హటక, సుందర, సిద్ధ, కోటీశ్వరులు. పుణ్యక్షేత్ర ముఖ ద్వారంలో భైరవుడు, మందిర ప్రాకారంలో అష్టదిక్పాలురు పాలక విధుల నిర్మాహకులు. ఇక్కడి శిలాశాసనాలు కళింగ ఆంధ్ర చారిత్రకతకకు ప్రబల ఆధారాలు.

మరో విలక్షణత ఏమిటంటే, నూట ఎనిమిది రాతి స్తంభాలు ఏకశిలా నిర్మాణాలే! పైగా, వేటికి అవే విభిన్నం. సర్వసహజంగా గర్భగుడిలో మూలవిరాట్టు ఉంటే, ఈ కోవెలలో మటుకు ఆ గుడికి ఒకవైపు గోడ మూలగా వ్యవస్థీకృతులై ఉంటారు స్వామివారు. లోపలికి వెళ్లి చూసే భక్తులకు మహదానుభవం.

***మందరాచల ధారణ హేతో దేవాసుర పరిపాల విభో***
***కూర్మాకార శరీర నమో భక్తంతే పరిపాలయమామ్***

క్షీరసాగర మథన వేళ సముద్రంలోకి కుంగి పోతున్న మందర పర్వతాన్ని నిలబెట్టడానికి స్వామి కూర్మ అవతారధారి అయ్యార్నది పురాణ ప్రశస్తి. ఏ పనిని చేపట్టినా తుదిదాకా నిలబడితేనే గెలుపు వరిస్తుందన్నది భక్తజనావళికి సందేశం. స్థిరత్వానికి ఉదాహరణే కూర్మం. సమస్తానికీ ఆదర్శప్రాయం. స్వామి అధిష్టించినది రాతి పీఠం. దేవాలయాన అరుదైన కుడ్యచిత్రాలు నేత్రానందం కలిగిస్తుంటాయి. నీటి అడుగుభాగంలో మట్టి కలగలసి తెల్లగా ఉన్నందునే శ్వేత పుష్కరిణి. మరో పేరు గోపీ చందనం. పురాణకాలాన బాలకృష్ణుడు జల క్రీడలాడిన ప్రదేశంగా ప్రతీతి. ఆవరణలోని గాలి గోపురం, శ్రీరామస్తూపం, గంటస్తంభం, గణేశ రూపం, రామానుజ పాదద్వయం.. దేనికి అదే విశేషం. మొత్తం ఆలయమే కూర్మ రూపంగా ఏకైకం.

రోజువారీ ఆచారాలైనా, వార్షిక మహోత్సవాలైనా నాలుగు. ధ్వజస్తంభం ఒకటి తూర్పున, మరొకటి పశ్చిమాన. డోలోత్సవాలు మూడు రోజులు కొనసాగుతాయి. ప్రదక్షిణ మండప ఈశాన్య భాగాన సొరంగం గురించిన కథనాలు ప్రచారంలో ఉన్నాయి. శ్రీ కూర్మం అంతటా ప్రకృతి సౌందర్య శోభ. తాబేలు అవతారరూపంగా గల ఈ నిలయం వాస్తుశిల్ప చాతురితో నిండి ఉంటుంది. కూర్మ జయంతి ఎంతో మందిని భక్తి తన్మయం చేసేవాడుక వేడుక. మహావిష్ణువు దశావతారాల్లో ఇది రెండోదిగా సుప్రసిద్ధి. బ్రహ్మ ప్రతిష్ఠిత పంచలింగ క్షేత్రంగానూ విఖ్యాతి. క్షేత్ర సమాచారాన్ని బ్రహ్మాండ పురాణం వర్ణిస్తోంది.

కోవెల పైభాగమంతా అష్టదళ పద్మాకారం. మరీ ముఖ్యంగా కొన్ని ద్వారాల మీది శిల్పరూపాలు చూపు తిప్పుకోనివ్వవు. విష్ణు, అగ్ని పురాణ కథల ప్రకారం స్వామి లీలలు చిత్ర విచిత్రాలు. నల్లరాతి ప్రతిమ గంధపు చెక్క పూతలవల్ల పసుపు మయంగా అగుపిస్తుంది. ఆలయ దరిదాపునే కూర్మనాయికకు అంకిత మైన ఆండాళ్ విగ్రహరూపం ఉంది. దైవాలకు నిత్య అభిసేకం / తిరుమంజనం. కూర్మ నాథ సందర్శకుల్లో అలనాడు బలరాముడు ఉన్నాడని కూడా స్థల పురాణం విపులీకరిస్తోంది. హలా యుధంతో భూమిని తవ్వి నదిని ప్రవహించేలా చేసినందునే నాగావళి అవతరణం. కాశీ, గయ క్షేత్రాల్లో మాదిరిగా శ్రీ కూర్మంలో పితృకార్యాలు నెరవేరుస్తుంటారు. పద్దెనిమిది పురాణాల్లో ఒకటి కూర్మ సంబంధితం. '**నమానుతే దేవ పదార విందం / ప్రసన్న తాపో పశమాతపత్రమ్**'. ఆలయం తేజో విరాజితం, కళల సమన్వితం.

**– శరత్**

## 'జాగృతి' నిర్వహించిన భండారు సదాశివరావు స్మారక

# దీపావళి కథల పోటీ - 2024 ఫలితాలు

| | | | | |
|---|---|---|---|---|
| ప్రథమ బహుమతి | (రూ.12,000) | : | మనిషికి మనిషి | - సింహప్రసాద్, హైదరాబాద్ |
| ద్వితీయ బహుమతి | (రూ.7,000) | : | తరంతరం నిరంతరం | - జీఎస్ లక్ష్మి, హైదరాబాద్ |
| తృతీయ బహుమతి | (రూ.5,000) | : | గృహప్రవేశం | - రమాదేవి కులకర్ణి , హైదరాబాద్ |

## విశిష్ట బహుమతులు (రూ. 1000/- వంతున)

1. బస్తీ బడాపన్ – దాసరి మోహన్ (వరంగల్ )
2. రహస్య ప్రపంచాలు – రామా చంద్రమౌళి (వరంగల్)
3. లోగుట్టు – దేశరాజు (హైదరాబాద్)
4. మనసు పరిధి – రేణుక జలదంకి (కావలి)
5. సనాతన – డా. కల్లూరి శ్రీనివాసరెడ్డి (సూళ్లురుపేట)
6. సామాంపాతు సరస్వతీ – ఉలి (జగిత్యాల)
7. జయహో – బీవీ శివప్రసాద్ (విజయవాడ)
8. యద్భావం తద్భవతి – డా. ఎం. సుగుణాకరరావు (విశాఖ)

## పోటీకి ఎంపికైన రచనలు

1. ఓ అమ్మాయి అంతరంగం – పీవీఎస్ కృష్ణకుమారి (హైదరాబాద్ )
2. వారసత్వ సంపద – జీఎస్ ప్రసాద్ (తిరుపతి)
3. జీవితం ముఖ్యం – దాట్ల దేవదానం రాజు (యానాం)
4. భరతమాత: – గోగినేని రత్నాకరరావు (తెనాలి)
5. చీర చిరిగిపోయింది – బలభద్రపాత్రుని శంకర్ (గుంటూరు)
6. నాన్న గది – డాక్టర్ ప్రభాకర్ జైనీ (హైదరాబాద్)
7. భారతి అనే నేను – దుద్దుంపూడి అనసూయ (రాజమండ్రి)
8. జీవనది – హైమాభార్గవ్ (బెంగళూరు)
9. విస్మయం – కొయిలాడ రామ్మోహన్ (అనకాపల్లి)
10. వినిపించే రాగాలు – కేకే భాగ్యశ్రీ (విజయనగరం)
11. సంరక్షణ –వి.రాజారామమోహనరావు (హైదరాబాద్)
12. ఈత సాపలు – బండారి రాజ్‌కుమార్ (హన్మకొండ)

13 తప్పెవరిది? – జి.వి హేమలత శర్మ

14. ధీర – మావూరు విజయలక్ష్మి (విశాఖపట్నం)
15. మహావీరుడు – జి.వి. శ్రీనివాస్ (విజయనగరం)
16. కాంప్రమైజ్ – డి.మధుసూదనరావు (హైదరాబాద్)
17. శుభమస్తు – కోటమర్తి రాధాహిమబిందు
18. బిడ్డ సంచి – జి. ఉమామహేశ్వర్ (హైదరాబాద్)
19. తొలిరేయి – బి.వి.ఎస్ ప్రసాద్ (హైదరాబాద్)
20. ఎడబాటు – వెంకట శివకుమార్ కాకు (హైదరాబాద్)
21. బ్లాక్‌టీ – వెంకటమణి (విశాఖ)
22. దృక్పథం – వి. శాంతిప్రబోధ (హైదరాబాద్)
23. చేనేత మగ్గం – ఎస్. నాగేందర్‌నాథరావు (హైదరాబాద్)
24. పుత్తూరు కట్టు – ఆర్‌సీ కృష్ణస్వామిరాజు (తిరుపతి)
25. సంధ్యా సమయం –గోపరాజు వెకట సూర్యనారాయణ (హైదరాబాద్)
26. ఆరనీకుమా తడి! – మల్లాప్రగడ బాలత్రిపుర సుందరి (విశాఖపట్నం)
27. మాతృదేవోభవ" – సి.ఎన్.చంద్రశేఖర్ (చిత్తూరు)
28. ఆఖరి మజిలీ – మళ్ల కారుణ్యకుమార్ (శ్రీకాకుళం)
29. అల – యమున
30. ఆనాటి ప్రేమకథ – శ్రీమతి భారతీ కృష్ణ (హైదరాబాద్)
31. పాత నారాయణ – డా. పేరం ఇందిరా దేవి (కర్నూల్)
32. ధర్మజగీత – విహారి (హైదరాబాద్)
33. బల్లకట్టు రాములు – గోవర్ధనం శ్రీనివాసమూర్తి (కోవూరు)
34. జననీ జన్మ భూమిశ్చ – కె.వి.సుమలత (గుడివాడ)
35. వసంతం – బి. నర్సన్ సిరి (హైదరాబాద్)
36. కవచం – ఎ. సుబ్రమణ్యం (హైదరాబాద్)
37. వేదాశీర్వచనం – పాండ్రంకి సుబ్రమణి (హైదరాబాద్)
38. రాజ్యాధికారం – మూరిశెట్టి గోవింద్ (ఆంధ్రప్రదేశ్)
39. మా స్వేచ్ఛ – రత్నాకర్ పెనుమాక (యానాం)
40. ముంచెత్తేముప్పు – మీనాక్షి శ్రీనివాస్ (కాకినాడ)
41. ఇరుగు ఇగరరాదు – పి.వి.ఆర్. శివకుమార్ (ముంబాయి)
42. కిరాయిబంధం – కటుకోజ్వల మనోహరాచారి (జగిత్యాల)
43. మతి మరుపు మనిషి – శరత్ చంద్ర (హైదరాబాద్)
44. కొండెక్కని దీపాలు – డా.శ్రీదేవి శ్రీకాంత్
45. కలకానిది విలువైనది – జె. రమాదేవి
46. వెన్నెలకి ఆవల – భమిడిపాటి గౌరీశంకర్ (శ్రీకాకుళం)
47. వయసుమళ్లిన వలపు – పెనుమాక నాగేశ్వరరావు (గుంటూరు)
48. ఇంద్రచాపం – ఎమ్.విజయ శ్రీముఖి (ఆంధ్రప్రదేశ్)
49. నారీ రక్షిత రక్షితః – ఎమ్. రాజగోపాల్ రావు (విశాఖపట్నం)
50. ఈశాన్యపు గూడు – చంద్రమౌళీ రామనాధ శర్మ (పల్నాడు)
51. మరో అమ్మ – వై. సుజాత ప్రసాద్ (సిద్ధిపేట)

పోటీకి చక్కని స్పందన లభించింది. విజేతలకు అభినందనలు. కథలు వీలు వెంబడి ప్రచురిస్తాం.
కాపీ అందజేస్తాం. ఉత్తరప్రత్యుత్తరాలకు తావులేదు. పోటీకి ఎంపికైన వాటికి జాగృతి పారితోషికం ఉంటుంది.


ఒకొక్క దీపం వెలిగిస్తూ
చీకట్లను పారద్రోలినట్లు...
ఒకొక్క మార్పు సాధించుకుంటూ
గొప్ప జీవితాన్ని నిర్మించుకుందాం!
మీకు, మీ కుటుంబ సభ్యులకు
దీపావళి
శుభాకాంక్షలు..
సి. ఆదినారాయణ రెడ్డి
ఎమ్మెల్యే, జమ్మలమడుగు
మాజీ మంత్రివర్యులు
రాష్ట్ర ఉపాధ్యాక్షులు, భాజపా, ఆంధ్రప్రదేశ్

**మా** అమ్మ అంత్యక్రియలన్నీ యథావిధిగా జరిపించాను.

గుండెలు వేదనతో బరువెక్కాల్సింది పోయి ఎంతో తేలికపడ్డాయి. తెరిపిన పడ్డాయి. ఎంతో రిలీఫ్ ఫీలవుతున్న మాటా నిజమే.

నిన్న మొన్నటి నుంచి కాదు నాలుగేళ్ల నుంచి అమ్మ మంచం మీదే ఉంది. నా శక్తి మేరకు ఎన్నో రకాల వైద్యాలు చేయించాను. అప్పుడప్పుడు లేచి కూర్చునేది. ఎలాగో తంటాలు పడి తన పని తను చేసుకునేది.

కానీ గత రెండేళ్లలో పరిస్థితి మరీ విషమించింది. మందులు మింగించడం, తాగించటం, దుస్తులు మార్చడం, దొడ్డికి కడగటం, తడిగుడ్డతో ఒళ్లంతా తుడవడం- ఎవరో ఒకరు చేయాల్సి వచ్చింది.

మేమిద్దరం చిరుద్యోగులం. నా భార్య చేత ఉద్యోగం మాన్పించి అమ్మకు తోడుగా ఉంచటానికి వీలులేని పరిస్థితి. మా రెక్కల్ని ఎంతగా చాచగలమో అంతగానూ చాస్తున్నా అతి కష్టం మీద సంసారపు బండి నడుస్తోంది.

అమ్మ మందులతో పాటు మా అమ్మాయి చదువు ఖర్చూ భరించాల్సి ఉంది. తను ఎనిమిదో క్లాసులోనే ఉండటం ఓ అదృష్టం. అదే కాలేజీ చదువు అయితే చేతులు ఎత్తేయాల్సిన పరిస్థితి!

అమ్మని ఒక్కదాన్నీ ఇంట్లో ఉంచి తాళం వేసి ముగ్గురం మా పనుల మీద వెళ్లిపోయే వాళ్లం. అందుకు ఎంతో బాధగా ఉన్నా గత్యంతరం లేదు. ఒకటి రెండు రోజులైతే ఇరుగుపొరుగు సాయ పడగలరు కానీ నెలల తరబడి ఎవరు మాత్రం చేయూతనివ్వగలరు!

మా ఆవిడ పని చేసే స్కూలు రెండు కిలోమీటర్ల దూరంలోనే ఉంది గనుక, లంచ్ టైంలో ఇంటికి వచ్చి అమ్మకు ఇంత తినిపించి అంతే వేగంగా వెళ్లి పోయేది. బట్ట మార్చే సమయం కూడా ఉండేది కాదు.









ఆ దుర్వాసనలోనే పగలంతా ఉంచేయడం అమానుషమని తెలుసు. కానీ ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి !


ఒక మనిషిని చేదోడుగా ఉంచితే అమ్మకు వెసులుబాటుగా ఉంటుందని, కనీసం అంత్యకాలంలో సేవచేసి గౌరవప్రదంగా సాగనంపానన్న తృప్తి లభిస్తుందని తపించాను. ఒక మనిషిని పగలల్లా సాయంగా ఉంచుదామని ఎంతగానో ప్రయత్నించాను.

మంచం పట్టిన ముసిల్దానికి చాకిరీ చేయడానికి మా ఊరి వాళ్లు గాని బంధువులు గాని ఎవరూ ముందుకు రాలేదు. తిండి, బట్ట ఇస్తామని చెప్పినా ఒప్పు కోలేదు.

సిటీలోని వాళ్లు తిండిపెట్టి నెలకి 20 వేలు ఇమ్మన్నారు. మరి నోరెత్తలేక పోయాం.

ఉన్నంతలో అమ్మకు సౌకర్యంగా ఉండేలా వీలైనంత ఎక్కువ సేవ చేసాం. తన మీద మేము

భండారు సదాశివరావు స్మారక దీపావళి కథల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన



# మనిషికి మనిషి

**సింహప్రసాద్**

చూపిస్తున్న ప్రేమాభిమానాలకు కరిగి నీరయ్యేది. మా అమ్మాయి కూడా ముఖం చిట్లించుకోకుండా శ్రద్ధగా చిన్నపిల్లకి చేసినట్టు సపర్యలు చేయడం చూసి అమ్మ మౌనంగా కన్నీరు కార్చేది!

“అందర్నీ కష్టపెడుతున్నా. పాడు బతుకు. త్వరగా రాలిపోతే బాగున్ను!” అని గొణుక్కునేది.

పైకి ఎవరం బయటపడలేదు గాని అమ్మ త్వరగా ఆ బాధల నుంచి విముక్తం అయిపోతే బాగుండునని చాలాసార్లు అనుకున్నాం. తన అవస్థ చూడలేక వేదన, తనని సరిగ్గా చూసుకోలేకపోతున్నామన్న ఆవేదన, గొప్ప వైద్యం చేయించడానికి అనుకూలించని ఆర్థిక అసహాయత – మా ఆలోచనలపై ప్రభావం చూపాయి. అంతేతప్ప మాకు ఎలాంటి దురుద్దేశం లేదు!

ఎలా అయితేనేం అమ్మ కథ ముగిసి పోయింది. ఇన్ని తులసినీళ్లు పోశామన్న తృప్తి మాకు మిగిల్చి అనంత లోకాలకు ప్రయాణమైంది!

అదంతా గుర్తు చేసుకునేసరికి నా దుఃఖం వెల్లువయింది.

“ఊరుకోరా. ఏ కొడుకూ చేయనంతగా చేసి ఆమె రుణం తీర్చుకున్నావు” పరామర్శించడానికి వచ్చిన మిత్రుడు రామేశం అన్నాడు.

‘లేదురా. ఆఖరాఖరిలో నరక వేదన పడింది. మేం ఇంకా బాగా చూసి ఉండాల్సింది. పక్కన కూర్చుని కనిపెట్టుకొని ఉండలేకపోయాం. ఓదార్చలేక పోయాం. ధైర్యం నూరిపోయలేకపోయాం. తన మానాన తనని వదిలేసి వెళ్లిపోయాం!”

‘తప్పనిసరి అయినప్పుడు అది మీ తప్పు ఎలా అవుతుంది చెప్పు. మనిషికి మనిషికి మధ్య బంధాన్ని కూడా ఆర్థికమే శాసిస్తున్న రోజులివి. పూర్వపు రోజుల్లో సమిష్టి కుటుంబాలు ఉండేవి. బంధువులు మిత్రులు చేదోడు వాదోడుగా నిలిచేవారు. వంతుల వారీగానైనా సాయపడేవారు. ఇప్పుడు అలాంటి వారూ లేరు, అంతటి అనుబంధమూ లేదు. నిజం చెప్పాలంటే ఆవిడ పుణ్యాత్మురాలు. ఏ ప్రభుత్వ ఆసుపత్రిలోనో అనాథలా వదిలేయకుండా కడదాకా కనిపెట్టుకొని ఉన్నావు. చూసావు, చేశావు. తలకొరివి పెట్టి పుణ్యగతులు దక్కించావు!’

'కనీసం రోజుకో గంట వచ్చి అమ్మ పక్కన కూర్చోండి. ఏదో ఒకటి మాట్లాడండి. తను బదులు ఇవ్వకపోయినా వింటుంది. ఇంత అరుకు నోట్లో పోసి, ఏదో ఇంత ద్రవం తాగిపించండి పుణ్యం ఉంటుంది' అని తెలిసిన వారందర్నీ వేడుకున్నాను. అంతా క్షణం తీరిక లేనంత బిజీగా ఉన్నారట!'

'ఎన్ని అనుకున్నా ఏమీ లాభం లేదు. డబ్బున్న వారికి ఫర్వాలేదు గానీ, మనలాంటి మధ్యకింది తరగతి వారికి ఉచితసేవ చేసేవారు దొరకాలని కోరుకోవడం నేటి పరిస్థితుల్లో అత్యాశే అవుతుంది!"

మెల్లగా రొటీన్‌లో పడిపోయాం. కానీ ఇల్లు బావురుమంటోంది. కదిలినా కదలక పోయినా ఒక మనిషి మా కళ్ల ముందు ఉండేది. ఇప్పుడు ఖాళీ మంచమే దర్శనమిస్తోంది. ఒక్కసారిగా ఇల్లంతా ఖాళీ అయిపోయినట్టుగా, శూన్యం ఆవరించినట్టుగా ఉంది!

ఒక రోజున రామేశం నన్ను వెదుక్కుంటూ వచ్చాడు. 'ఒక అద్భుతమైన ప్రదేశం చూపిస్తా రా' అంటూ లాక్కెళ్లాడు.

'సేవ చేద్దాం' అని బోర్డు వేలాడుతున్న ఒంటి గది ఆఫీసుకి తీసుకెళ్లాడు.

"ఇదేంట్రా!"

'టైం బ్యాంక్. ఈమధ్య కొందరు సేవామూర్తులు



ప్రారంభించారు. నాకూ మొన్ననే తెలిసింది. వెంటనే కార్యకర్తగా చేరి జనాన్ని మొబిలైజ్ చేస్తున్నా'

'తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తారా!'

'ఇది డబ్బు లావాదేవీల బ్యాంకు కాదు. ఇక్కడ అంతా సేవే మార్పిడి వస్తువు. బార్టర్ సిస్టం. సేవ ఇవ్వు, సేవ తీసుకో. మనిషి రుణం ప్రిన్సిపుల్ మీద నడిచే బ్యాంక్"

"నాకేం అర్థం కావట్లేదు"

"అర్థమయ్యేట్లు పరమాత్మ గారు చెబుతారు, పద."

ఒక కంప్యూటర్ ముందు కూర్చుని తదేకంగా పనిచేస్తున్న ఒక పెద్దాయన దగ్గరికి తీసుకెళ్లాడు. తెల్లని ఖద్దరు లాల్చీ పైజామా ధరించారు. పొడుగాటి తెల్లని గడ్డం, మెడలో రుద్రాక్ష మాలతో నుదుట పెద్ద బొట్టుతో స్వామీజీలా కనిపించారు .

చిన్న టేబులు, దాని మీద కంప్యూటర్, ఎదురుగా నాలుగయిదు కుర్చీలు తప్ప మరేం లేవు. ఇదేం ఆఫీసో అర్థం కాలేదు.


నన్ను పరిచయం చేస్తూ, "వీడి తల్లి నాలుగైదు ఏళ్లు మంచంలో తీసుకుంది. సాయం వచ్చే వారు దొరక్క నరకయాతన పడ్డాడు. అయినా చేయగలిగిన దానికన్నా ఎక్కువే చేసి తల్లి రుణం తీర్చుకున్నాడు" చెప్పాడు.

"మీరు ధన్యులు. మీ పరిచయ భాగ్యం కలగటం మా అదృష్టం."

ఆయన చుట్టూ చూశాను. ఇంకెవరూ లేరు. అయినా 'మా' అంటున్నారు ఏమిటి?

నా భావం అర్థమైంది కాబోలు చిన్నగా మందహాసం చేశారు.

"మనిషి ఎప్పుడూ ఒంటరి కాదు. సంఘజీవి. 'నేను' అని ఎన్నడూ అనుకోవద్దు. 'మేము' అనుకో. నలుగురిని కలుపుకో. కొండంత బలం వస్తుంది.



అదే తరగని ఐశ్వర్యం అవుతుంది!"

అయోమయంగా చూస్తూ తలాడించాను.

"మనకు ఎన్నో పనులు, మరెన్నో అవసరాలు ఉంటాయి. అవన్నీ మనమే చేసుకోలేం. ఎందరెందరిదో సహాయం, సహకారం కావాలి. మనకోసం తిండి గింజలు పండించే వాళ్లు, బట్టలు నేసే వాళ్లు, చెప్పులు కుట్టేవారు, వాహనాలు నడిపేవారు, వైద్యం చేసేవారు, చదువు చెప్పేవారు, ఇల్లు కట్టేవారు, పూజలు చేయించేవారు, వినోదం పంచేవారు – ఇలా ఎందరి మీదో మనం ఆధారపడి జీవిస్తున్నాం. వారందరికీ మనం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో రుణపడి ఉన్నట్టే. దాన్నే సామాజిక రుణం అన్నారు పెద్దలు. తల్లిదండ్రులు, గురు రుణాలతో పాటు మనిషి దాన్నీ తీర్చుకోవాలి!"

"నేనూ నా పని పాటల ద్వారా ఎందరికో కొందరికి ఉపయోగపడుతూనే ఉన్నానండి"

"అది చాలదు. పదిమంది మనకు చేసిన దాన్ని మన వృత్తుల ద్వారా తీర్చలేం. కొంత అదనంగా చేయకతప్పదు . అలాగే ఇతరులూ నీకు చేయాలి. పరస్పరం సహకరించుకుంటూ అందరం కలిసి ముందుకు సాగిపోవడమే సంఘ జీవనానికి అర్థం! పరమార్థం!"

అలాగా అన్నట్టు చూసాను. ప్రవచనాన్ని మించి



ఇంకేదో అవగతమవుతున్నట్టే ఉంది!


"ఇవాళ రేపు డబ్బిస్తే అన్ని రకాల పనులు చేసే వాళ్లు లభిస్తారు. స్వచ్ఛం దంగా సేవ చేసేవాళ్లు దేవాలయాల్లోనూ ధార్మిక కార్యాల్లోనూ వివిధ సేవా కార్యక్రమాల్లోనూ తప్ప ఇంకెక్కడా దొరకరు. అవునా కాదా?"

"తమ పనులనీ బతుకు తెరువునీ వదులుకొని ఎవరైనా ఎందుకు చేస్తారు చెప్పండి? అలా చేయాలని కోరుకోవడం అత్యాశే అవుతుంది"

"మరి మీ అమ్మ లాంటి వారిని ఎవరు చూస్తారు? వెనుక ఆసరా లేనప్పుడు ,ఆసుపత్రుల్లోని రోగులకు ఆహారమో, మరోటో ఎవరు అందిస్తారు? ఇంట్లో మగ్గిపోయే ముసలి వారి అతీగతీ ఎవరు కనుక్కుంటారు? కనీసం వాళ్లను ఎవరు పలకరిస్తారు? పనిచేసే ప్రదేశానికి తీసుకెళ్లలేని పిల్లల్ని ఇంటిదగ్గర ఎవరు కనిపెట్టుకొని చూస్తారు? శుభాశుభ కార్యాల్లో చేదోడు వాదోడుగా ఎవరు నిలుస్తారు? వృద్ధులకు అభాగ్యులకు ఆర్తులకు ఎవరు సాయపడతారు? డబ్బున్న మారాజులైతే డబ్బు విసిరి పని మనుషులని పెట్టుకోగలరు. మరి నీలాంటి, నాలాంటి వాళ్ల సంగతి ఏంటి? అలో లక్ష్మణా అని మన కర్మని నిందించు కుంటూ ఏడ్వాల్సిందేనా !"

"అలాగే చేశానండి. అంతకంటే ఏం చేయగలం చెప్పండి. డబ్బు అయినా ఉండాలి, ఇంట్లో పదిమంది అయినా ఉండాలి. లేకపోతే తమలో తాము కుళ్లిపోక తప్పదండి" కళ్లు తుడుచుకున్నాను.

"పాయింటే. మనం మనుషులం. మనకేం లెమ్మని దులిపేసుకుని పోలేం. అలా వదిలేసి పోతే మనల్ని మనుషులు అనరు కదా. ఒక కాకికి కష్టం వస్తే వంద కాకులు వాలతాయి. వాటి సహానుభూతి, ఐకమత్యం చూసి అయినా మనం నేర్చుకోలేమా! ఆలోచించు!"



బుర్ర గోక్కుంటూ అయోమయంగా చూశాను. ఆయన చెప్పిన దాంట్లో ఎంతో సబబు ఉందని పించింది. ఎవరికైనా కష్టం వచ్చినప్పుడు బంధువులో మిత్రులు, పరిచయస్తులో ఎవరో ఒకరు లేదా కొందరు ముందుకు వస్తే? పూర్వకాలంలో లాగా నీకు మేమున్నామని భరోసా ఇస్తే...డబ్బు కన్నా ఎంతో మేలు, డబ్బు చేయలేని ఎంతో సాయం చేసిన వారు అవుతారు!

కానీ అది జరిగే పనేనా? ప్రపంచం రూపాయి బిళ్ల అంచు మీద తిరుగుతోంది!

పరమాత్మ గారిని కలవడానికి కొందరు వచ్చారు. వారు చెప్పిన టైమింగ్స్ నోట్ చేసుకుంటూ ఎవరు ఎప్పుడు ఎక్కడికెళ్లాలో పురమాయించారు పరమాత్మ. కూలీలని వివిధ పనులకు పంపే మేస్త్రీ గుర్తొచ్చాడు!

ఈ పరమాత్మ చేస్తున్నది అలాంటి పనా! కమీషన్ ముదుతుంది కాబోలు! కానీ డబ్బు ప్రమేయం లేదని రామేశం చెప్పాడే!

కిందా మీదా పడుతూ రామేశం వంక చూశాను. కళ్లతోనే గమ్మునుండమని సైగ చేశాడు.

వచ్చినవాళ్లని పంపేశాక నా వంక తిరిగారు పరమాత్మ. "ఏం ఆలోచిస్తున్నావు?"

"ఊరికే సాయం చేసేవాళ్లు ఉంటే చాలా బాగుండే మాట నిజమేనండి. మాకు ఒక్కతే అమ్మాయి. పెళ్లి అయ్యాక అత్తారింటికి వెళ్లిపోతుంది. మా కాలూ చెయ్యీ వంగాక, మాకు అనుకోని కష్టం వస్తే, మమ్మల్ని ఎవరు చూస్తారని అప్పుడప్పుడూ నేనూ నా భార్యా దిగులు పడుతూ ఉంటామండి. కొడుకులు ఉన్నా వారు చేస్తారని గాని, చూస్తారని గాని గ్యారెంటీ లేదనుకోండి. ఏదో నేనున్నాను గనుక, మా ఆవిడ సహకరించింది గనుక మా అమ్మకు ఆ మాత్రమైనా చేశాం. రేపు మాకు ఎవరు సాయసంప దలు అందిస్తారని బెంగగానే ఉందండి!"

## రచయిత పరిచయం



నా సాహిత్య ప్రస్థానం 1973లో ప్రారంభ మైంది. ఇంతవరకు 536 కథలు, 75 నవలలు, 7 నాటకాలు రాశాను. వాటిలో 156 కథలకు, 24 నవలలకు, 7 నాటకాలకు, కొన్ని కవితలకు బహుమతులు పొందాను. ఇవేగాక వివాహవేదం, తిరుమల దివ్యక్షేత్రం, శ్రీరాముడి ధర్మపథం గ్రంథాలకు ప్రముఖుల ప్రశంసలు పొందాను. 51 కథలు, మూడు నవలలు, వివాహవేదం ఇతర భాషల్లోకి అనువదించుకున్నారు. జీవిత సాఫల్య పురస్కారం, తెలుగు విశ్వవిద్యాలయ పురస్కారంతో పాటు ఎన్నో అవార్డులు రివార్డులు అందుకున్నాను


"అయినవాళ్లు చేస్తారన్న నమ్మకం లేదంటు న్నావు. మరి బయటి వాళ్లు ఉచితంగా నీకెందుకు చేయాలి చెప్పు?"

పెదవి కొరుక్కున్నాను. అదీ నిజమే కదా!

"పోనీ ఇది చెప్పు. నువ్వు ఇతరులకు ఉచితంగా సాయం లేక సేవ చేస్తావా? నువ్వు చేసినప్పుడు వాళ్లూ తిరిగి నీకు చేస్తారుగా!"

నా మెదడులో ట్యూబ్ లైట్ వెలిగింది. కళ్లు మెరిసాయి.

"అవసరమైనప్పుడు మాకు చేస్తారంటే, ఇప్పుడు వాళ్లకి నేను చేయడానికి సిద్ధమేనండి!" ఉత్సాహంగా దృఢస్వరంతో అన్నాను.




'గుడ్. నీ స్పిరిట్ నాకు నచ్చింది. సరిగ్గా అందు కోసమే ఈ టైం బ్యాంకు స్థాపించాం. ఇక్కడి లావాదేవీలన్నీ సేవా మాధ్యమంలోనే జరుగుతాయి!"

"అలాగాండి" అర్థం అయ్యీ , కానట్టు చూశాను.

"ఉదాహరణకి, రోజూ సాయంత్రం 6 గంటల నుంచి ఎనిమిది గంటల దాకా నీకు ఖాళీ ఉంటుంద నుకో. ఆ సంగతి మాకు చెబితే నీకు ఆ రెండు గంటలు ఏదో ఒక సేవా డ్యూటీ వేస్తాం. నీ అకౌంట్లో రెండు గంటలు జమ చేస్తాం. అలాగ చేసిన కొద్దీ బ్యాంకులో 'టైం' నిల్వ పెరుగుతూ ఉంటుంది . నీకు అవసరమైనప్పుడు వాటిని ఉపయోగించుకోవచ్చు. ఆ సమయంలో ఒకరినో నలుగురినో అవసరాన్ని బట్టి పంపించి సాయపడతాం"

లేచి దండం పెట్టాను. "చాలా చాలా బాగుందండి. ఇప్పుడు నేను చేసిన పుణ్యం ఈ జన్మలోనే నాకు తిరిగి వస్తుంది, ఆదుకుంటుందన్న మాట. నేను, మా ఆవిడ రోజుకి రెండు గంటలు చొప్పున చేస్తామండి. ఆదివారాల్లో మూడు నాలుగు గంటలైనా చేస్తాం. ఎలాంటి పనైనా సరే రెడీ అండి" ఉత్సాహంగా చెప్పాను.

రామేశం గబుక్కున వచ్చి కావలించుకుని, అభినందించాడు. నా వివరాలు, మేము చేయగలిగిన పనులు, ఇవ్వగలిగిన సమయాలు అడిగి కంప్యూటర్లోకి ఎక్కించారు పరమాత్మ.

"ఇంతటితో మన పని పూర్తి కాలేదు. ఇదొక సేవా యజ్ఞం. నిరంతరం చేస్తూనే ఉండాలి. ఎంత మందికి వీలైతే అంత మందికి మన ఈ కార్యక్రమం గురించి చెప్పాలి. ప్రచారం చేయాలి. ఈ సేవా స్రవంతిలో భాగం చేయాలి. పుణ్యం పురుషార్థంతో బాటు, ఎంతో ఆత్మ సంతృప్తిని, ధన్యతాభావాన్ని దక్కించే మహత్కార్యం ఇది!"


"మీకు మీ తల్లిదండ్రులు పరమాత్మ అని ఎందుకు పేరు పెట్టారో నాకు ఇప్పుడు తెలిసిందండి. నా లాంటి అభాగ్యులకు మీరు సాక్షాత్తు ఆ పరమాత్మే!"

పాదాభివందనం చేశాను.

నన్ను లేవనెత్తారు. "నన్ను దేవుణ్ని చేసెయ్యకు. మనిషినే. మనిషినని రుజువు చేసుకునే పనిలో ఉన్నాను. మానవత్వ పరిమళాన్ని పంచే మరింత మందిని ఈ కార్యక్రమంలో భాగం చేద్దాం. ఒకరి కోసం పది మంది నిలుద్దాం. మానవసేవే మాధవ సేవ అని రుజువు చేద్దాం!"

రామేశంతో పాటు నేనూ పరమాత్మ గారితో చేతులు కలిపాను. ఇప్పుడు నాకు రేపు గురించి చింత లేదు. దిగులు అసలే లేదు.

నాకు మనిషి అవసరం వస్తే చాలు, నా వెనుక టైం బ్యాంక్ ఉంది. నేనున్నానంటూ భరోసా ఇస్తూ అభయముద్ర పట్టి ఎందరో తోటి మనుషులు నిలిచి ఉన్నారు!


ఈ దీపావళి మీకు అష్ట ఐశ్వర్యాలు, సిరి సంపదలు,
సుఖ సంతోషాలను అందించాలని...
మీ జీవితం ఆనందమయం కావాలని మనసారా కోరుకుంటూ...
తెలంగాణ ప్రజలకు, బిజెపి నాయకులు మరియు కార్యకర్తలకు
దీపావళి
శుభాకాంక్షలు
భారతీయ జనతా పార్టీ
తెలంగాణ



# అగ్ని మీళే పురోహితం

ఆరాధనా విధానానికి ఆధారం ఆగమశాస్త్రాలు. ఆగమ శాస్త్ర విధానాలను వివరించేందుకు ఇతిహాస, పురాణ గాథల ఇతివృత్తాలు పనికి వస్తాయి. వీటికి సంబంధించిన మంత్రాలు మున్నగునవి వేదసూక్తాల రూపంలో వేదం, ఉపనిషత్తులలో లభ్యమవుతాయి. వీటిని వ్యవస్థీకరించేందుకు సంప్రదాయ సిద్ధంగా మలచేందుకు, సంస్కృతిగా తీర్చిదిద్దేందుకు స్మృతి గ్రంథాలు చాలావరకు సహాయపడతాయి. ఋగ్వేదమంత్రం ఈ మాటే చెప్పింది. 'గౌరీర్మిమాయ సలిలాని తక్షతీ-ఏక్‌పదీ- సాద్విపదీ, చతుష్పదీ-అష్టాపదీ-నవపదీ బభూవుషీ-' దీనికి అయిదారు రకాల వ్యాఖ్యలున్నాయి. ఒక వ్యాఖ్య సారమే పైన చెప్పుకున్నాం.

అయితే ఒక ప్రశ్న. యాగాలు, హోమాలు... ఇలాంటి వాటిలో దీపం వెలిగించడం ఉండదు. కేవలం హోమగుండంలో అగ్ని ఆధానమే ఉంటుంది. నైవేద్యాలూ ఆ అగ్నికే సమర్పిస్తారు. ఆ సందర్భంలో ప్రధాన దేవత ఎవరైనా విగ్రహ స్థాపన ఉండదు. మరి విగ్రహ స్థాపన ఎక్కడ నుంచి మొదలు? దీపారాధనా విధానం ఎక్కడ నుంచి మొదలయింది?

'అగ్నౌ తిష్ఠతి విప్రాణాం-హృది తిష్ఠతి యోగినాం- సర్వత్ర సమదర్శినాం- ప్రతిమాసు అప్రబుద్ధానాం' అర్థం అందరికీ తెలిసిందే. కాని చాలామంది అపార్థం చేసుకునేది చివరి పాదమే. ప్రతిమారాధన అప్రబుద్ధులకి-అన్నమాటను విపరీతంగా చెప్పారు.

శ్రుతి వాక్యం ఒకటి ఉంది. 'నాశ్లీలం కీర్తశుత్'... ఋషులు, ఋషితుల్యులు , ఋత్విక్కులు, ఆచార యుతులైన ద్విజుల విషయంలో ఎవరినీ దూషించ రాదు - అనే భావం చెప్పి ఆగిపోతారు.

మహర్షులు చాలా గొప్పగా వివరించారు. ఎవరినైనా నిందించవలసివచ్చినా అశ్లీల పదాలు దయచేసి ప్రయోగించరాదట. దానివలన మన భాషను, మూలదేవతలైన అగ్ని, వాయు, వరుణులని అవమానించినట్లు - పాపహేతువు అవుతుందీ అని.

మరి అరణ్యకాండలో శ్రీరామచంద్రుడు జటాయువుతో అన్న మాటలు.. 'గచ్ఛలోకాన్ అనుత్తమాన్' అంటే ఉత్తమము కాని లోకాలకు వెళ్లమని అర్థం వస్తుందే! 'న+ఉత్తమ'. మరి జటాయువు పుణ్యలోకాలకే వెళ్లాడు గదా!

'ఉత్తమ' అంటూ పాపాల చీకట్లు తొలగించగలిగే శ్రేష్ఠ తత్వము సూచిస్తుంది. 'అనుత్తమ' అంటే అలాంటి గొప్ప లోకాల కన్నా మరింత గొప్ప లోకాలు అంటే మోక్షం అని భావం. ఇది వ్యాకరణ, నిరుక్త రహస్యం.

అందువలన ప్రతిమారాధన మూఢ నమ్మకం కాదు. ఆరాధకులు సామాన్యులు కారు. మాన్యులే.


మనకు అందివచ్చినంత వరకు ఆగమశాస్త్రాల పరిధి దాటి ప్రతిమారాధన బ్రహ్మ గారు-ఇక్ష్వాకువుకి ప్రసాదించిన శ్రీరంగనాథ సన్నిధితో మొదలు, ఆది వరాహస్వామి కాలాన శ్రీ వేంకటేశ్వరుని సన్నిధి కొనసాగింపుగా ప్రామాణిక గ్రంథాలు ఉన్నాయి. తరువాత-వేదాలలో విధానాల ఆధారంగా విఖనసాదుల వివరణ, నియమాలను అనుసరించి ఆగమ భేదాలు కదలి వచ్చాయి.

**దీపారాధనా మూలం, మూలతత్త్వం గురించి..**

దీపారాధన గురించి కూడా ముందు చెప్పిన పురాణాలు వివరించాయి. దీపస్తోత్రాలు, దీపానికి కుందులలో రకాలు, వత్తులు, దీపాలు ఏయే కాలాలలో ఏయే దీపాలు వంటివి, ముందు చెప్పిన పురాణాలతో పాటు-విష్ణుధర్మోత్తర, మత్స్య, మార్కండేయ, వాయు పురాణాలు వివరించాయి. ఋగ్వేదంలో 5వ ఖండం (21-1) మంత్రం- 'మనుష్వత్ త్వా నిధీమహి/ మనుష్వత్ సమిధీమహి/ అగ్నే మనుష్వత్ అంగిరో దేవాన్ దేవయతే యజ' అనే తమాషా అయిన మంత్రం ఉంది. దీనితో మనం అనుకున్న మొదటి భాగానికి జవాబు దొరుకుతుంది. కాశీ కృష్ణాచార్యులవారు-1960 ప్రాంతాలలో-విజయనగరం వేదసదస్సులో చెప్పారు ఇది.

రకరకాల అంగారములు (నిప్పురవ్వలు, జ్వాలలు) గల అగ్ని (స్వాయంభువ) మనువు వలె వెలిగిస్తున్నాం. మేము అందరం మనువు సంతతి వారము- మనుష్యులము. ప్రేమతో మేము ఏ దేవతలని ఆరాధిస్తున్నామో వారిని మా తరఫున, ఇక్కడికి రప్పించు! మా వంక నిలబడి- వారిని నీవూ గౌరవించు- పూజించు.

పూజలో దీపం వెలిగించడం - యాగాలలో



**ఆచార్య టి.కె.వి. రాఘవన్**
ప్రవచనకర్త


శుభమ్ కలుగుగాక
లక్ష్మీకాంతులతో సిరి ఇంట చేరంగ
వెలుగు సంపదలు మన ఇంట కురవంగ
వచ్చెను దీపావళి పండుగ - తెచ్చేను ఆనందం నిండుగా
దీపావళి శుభాకాంక్షలు
XXX

అగ్ని ఆధానములతో సమానం అని వివరణ ఉందిట! వేరే సంప్రదాయ వ్యాఖ్య ఉంది.

అయితే-అసలు మనువే 'దీపకర్త' అని ఎలా చెప్పాలి? దానికి సమాధానం-

ఇది కృష్ణయజుర్వేదము, తైత్తిరీయ బ్రాహ్మణములో (1-1-5(4)) ఉన్న మంత్రం మూలం.

కాని ఇందాకటి మంత్రంలో దీపపుసెమ్మె, వత్తి, నూనె వంటి వాటిని చెప్పలేదు కదా? వేద పరిభాషకి ఇలా వివరణ ఇస్తే ఆమోదయోగ్యం అవుతుందా?

'గౌరిర్మిమాయ' అని మొదట అనుకున్నాం కదా! ఋషులూ అలా అనుకుంటే ఇంత విజ్ఞానం మన దగ్గర దాకా రాదు. మొదట 'ఓం' మాత్రమే ఉంది. అదే సనకాదులకీ, నారదునికీ ఉపదేశించారు ప్రజాపతి. వారు అడిగిన తరువాత ఋషుల ద్వారా ఆ తత్వాన్ని 4 వేదాల రూపంలో అందించారు. ఆ తరువాత వేదాంగములు-పురాణ ధర్మశాస్త్రాలు, తరువాత ఉపవేదాలు-ఇతరాలు 9 భాగాలుగా-



"ఇమం అగ్నింస్తవామ-సనః పశూనా పునః దాస్యతి-" మనం అంతా ఈ అగ్నిని స్తుతించుదాం! ఆ మహానుభావుడు మనకి పశువులను అంటే భోగములు, భోగ్య పదార్థాలు, భోగస్థానములు, భోగానుగుణమైన కాలములు అన్నీ ప్రసాదిస్తాడని భావించారు. నమస్కరించారు దీపానికి.

తరువాత - వేలాది భావాలు అందించేలా అనుగ్రహించారు.

కాబట్టి ఇదొక వివరణ అయితే, శ్రుతులు ఉండగా ఉపనిషత్తులు అని మరల అవసరం ఏముంది? స్మృతి గ్రంథాలు దేనికి? సూర్యచంద్ర వంశ రాజుల చరిత్రలు రామాయణ భారతాలు చాలవా? 18+18 పురాణాలు అవసరమా? మళ్లీ ఆగమశాస్త్రం.

ఇదీ భారతీయ సంప్రదాయం ఘనత. ఇతర దేశాల మతాలకీ, అలవాట్లకీ.. ఏవి? గాలిపటాల పండగ, జడ విరబోత, అగ్ని ఆరాధన- శరీర అవయవాల కదలికలు, భంగిమలు... ఆఖరికి కంటికి కాటుక - ఇలాంటి వాటికి అందమైన మూలాలు నాలుగు వేదాలలో ఉన్నాయి.

**దీపం గురించి!**

కృష్ణయజుర్వేద మంత్రం-'ప్రజాపతిః ప్రజాః అసృజత-తాః అస్మాత్ సృష్టా పరాచీయన్...జీవులని ప్రజాపతి సృష్టించాడు! వారందరూ ప్రజాపతి నుండి పారిపోయారు దూరంగా! పుట్టించిన వారిని పుట్టి ముంచినట్టు పారిపోయే ఈ శతాబ్దాల ఆచారాలకి మూలం అప్పుడే ఉందన్నమాట పాపం!

వారిని తిరిగి క్షేమంగా రప్పించాలని- ప్రజాపతి "తాభ్యోజ్యోతిః ఉదగృహ్ణాత్" - వారి కోసం జ్యోతిని (దీపాన్ని) ఎత్తి పట్టుకున్నాడట-అంటే కుడిచేతిని పైకి లేపాడు- 5 వేళ్లు కాంతిమంతంగా వెలుగుతూ జ్యోతిరూపంలో దర్శింపచేశాడట.

అంతే, "తం జ్యోతిః పశ్యంతీః ప్రజాః అధిసమావర్తంతే" అది చూచి వారందరు తిరిగి వచ్చారు.

వచ్చి ప్రజాపతికి నమస్కరించి, క్షమించమని అడిగారా?లేదు...

"ఇమం అగ్నింస్తవామ-సనః పశూనా పునః దాస్యతి-" మనం అంతా ఈ అగ్నిని స్తుతించుదాం! ఆ మహానుభావుడు మనకి పశువులను అంటే భోగములు, భోగ్య పదార్థాలు, భోగస్థానములు, భోగానుగుణమైన కాలములు అన్నీ ప్రసాదిస్తాడని భావించారు. నమస్కరించారు దీపానికి.

ఈ పనినే మనువుకి ఉపదేశించాడు ప్రజాపతి. అది క్రమంగా ఆగమశాస్త్రంలో - షోడశ ఉపచారాలలో తొలి మెట్టు అయింది. ఇదీ దీపారాధనకు మూలం. ఈ వేదమంత్రానికి ఏమి అర్థం వివరిస్తారు? "పృష్టోదివి పృష్టోఅగ్నిః. పృథివ్యాం, పృష్టోవిశ్వా ఓషధీః అవివేశ వైశ్వానరః"

"దివి, భువి. భువియందుండే వనస్పతి ఇత్యాదులు అన్నింటా నిలిచి ఉండే వాడు అగ్ని. తైత్తిరీయంలో మరింత వివరణ ఉంది.

అన్నమయ్య భాషలో "రవి మండలములో రంజిలు తేజము, దివి చంద్రునిలో తేజము- భువియనలంబున పొడమిన తేజము- వివిధంబులగు విశ్వతేజము"-

ఇదే త్యాగయ్య-"పరమాత్ముడు వెలిగే ముచ్చట గనరే--"

దీపము అంటే- లాంఛనం కాదు. ఇంత అర్థం ఉంది. దీపారాధన తెలిసి చేసినా, తెలియక చేసినా- 6 రకాల ఫలములు ఇస్తారు అగ్ని. ఆయనని ప్రార్థించండి. యాగాలలో హవిస్సుల ద్వారా, నిత్య ఆరాధనలో దీపానికి 'నమస్సు'ల ద్వారా.

మన మంత్రాలకి- వైదికపరంగా- ఋత్విగాదుల పరముగా వ్యాఖ్యానం ఉంది. సాధారణ ప్రజల (!!) స్థాయికి దిగి వచ్చి వివరించడం ఉంది. ఇవీ యజుర్వేద సంబంధమే.

1. "ఆకూతిం అగ్నిం ప్రయుజగ్ం స్వాహా" మా అనుష్ఠానాన్ని ప్రేరేపణ చేసే సంకల్పం కలిగించవయ్యా అగ్నీ!
2. "మనోమేధాం అగ్నిం ప్రయుజగ్ం స్వాహా" మా మనసులో స్మరణ, ధారణ కలిగించే నీకు నమస్కారం.
3. "చిత్తం విజ్ఞాతం అగ్నిం ప్రయుజగ్ం స్వాహా" విజ్ఞానాన్ని వెలువరించగలిగే సంస్కారం అందించు!
4. "వాచో విధృతం అగ్నిం ప్రయుజగ్ం స్వాహా" సంకల్పం, ధారణ, విజ్ఞానం- ఈ మూడు అనురూపంగా, అనుకూలముగాఉంచే ఉండే వాక్ రూపమైన మంత్రశక్తి ప్రసాదించు-
5. "ప్రజాపతయే మనవే స్వాహా" నీ ద్వారా ప్రజాపతిని మంత్రాల మూలదైవాన్ని-ఇష్టప్రాప్తి, అనిష్ట నివృత్తి, యోగం, క్షేమం ఇచ్చేవానికి ప్రార్థన చేస్తున్నాం.
6. చివరిగా-అగ్నయే వైశ్వానారాయ స్వాహా"- అడిగేది తిన్నగా భగవంతుని ప్రధాన దైవాన్ని అడగవచ్చు గదా!

కాదు... భగవంతునికి భక్తునికి అనుసంధానం -ఎవరు ఎన్ని ప్రకటనలు చేసుకొన్నా అనుసంధానకర్త, దూత- అగ్నిదేవుడే! ఆయనకీ పరమాత్మకీ అభేదము- వైశ్వానరం:

విశ్వంలోని అందరినీ ఎరిగినవారు- అన్నీ అందించగలిగేవారు-అందించే దేవతలను రప్పించేవారు-

ఈయన ఆరాధనలను-నిద్రా, తంద్రా, భయాలు, క్రోధం, ఆలస్యం దీర్ఘసూత్రతా అన్నీ పోతాయి.

అందుకే శ్రద్ధగా దీపం వెలిగించండి!

గృహాలలో, పూజలలో మహిళలు వెలిగించడంలో ఇదే ఉంది. దేవాలయాలలో అర్చకస్వాములే వెలిగిస్తారు.

అయితే ఈ శక్తి ఇతర దేవతలకి లేదా? దీపానికి బదులు జలపాత్ర, గంధం, మంచి వ్యవసాయ భూమిలోని మట్టి, తమలపాకుల వంటివి చాలవా?.. అని ప్రశ్నించుకుంటే... ఈ విధానమూ, దీపారాధన కూడా కొన్ని దేశాలలో కొన్ని ప్రాంతాలలో ఆచారంలో ఉన్న మాట నిజమే. భారతీయ సాంప్రదాయం గొప్పగా చెప్పింది ఈ విషయాన్ని.

ఐతరేయోపనిషత్తు వ్యంగ్యంగా, యజుర్వేదము (6-5-1) సూటిగా చెప్పింది.

ఐతః 'అగ్నిః వాక్ భూత్వా ముఖం ప్రావిశత్ ఆదిత్యః అక్షిణీ ప్రావిశత్" ఇద్దరూ తేజోరూపులే. అనుట, తినుట..అనే రెండు పనులు చేసే నాలుక మీద అగ్ని నిలిచాడు. అందుకే నాలుకను జాగ్రత్తగా


VIJNANA VIHARA
ENGLISH MEDIUM HIGH SCHOOL
(Affiliated to CBSE, New Delhi, Affiliation No 130693)
VIJNANA VIHARA
NUTAKKI
Implementation of NEP-2020
Qualified Teachers
Value Based Educations
Sophisticated Computer Lab
Equipped Laboratories
Secured Environment
Big and Green Playground
Hostel Facility available for Boys & Girls
ADMISSIONS OPEN
Admissions Open for A.Y.2025-26
Call us on:
08645-275245
8367685698
Keshava Nagar, Nutakki,
Mangalagiri Mdl, Guntur Dist
www.vijnanaviharanutakki.in



"తస్మాత్ ఆత్మా చక్షురన్వేతి-తస్మాత్ ఏకం యన్తం బహవూ అనుయన్తి" ఆత్మ, శరీరం, జీవుడు కంటినే అనుసరిస్తారు. సమాజంలోనూ అంతే. ప్రధానంగా ఒకరు ముందు నడిస్తే పదిమంది అనుసరిస్తారు. అందుకే 'సర్వేంద్రియాణాం నయనం ప్రధానం' అన్న సూక్తి.

ఉంచుకోవాలి.

కంటిలో ఆదిత్యుడు ప్రవేశించాడు. ఈయనా అగ్నిరూపమే. అందుకే ఇంతటి శరీరంలో కంటి కంటే బలిష్ఠములైన అంగాలు ఉన్నా కనిపించని మనసు బుద్ధి చిత్తము అంతః కరణం ఉన్నా అగ్నికి మారు రూపమైన ఆదిత్యుడున్న కంటిని అనుసరించే శరీరం ప్రవర్తిస్తుంది అంటుంది యజుర్వేదం (6-5-1). "తస్మాత్ ఆత్మా చక్షురన్వేతి-తస్మాత్ ఏకం యన్తం బహవూ అనుయన్తి" ఆత్మ, శరీరం, జీవుడు కంటినే అనుసరిస్తారు. సమాజంలోనూ అంతే. ప్రధానంగా ఒకరు ముందు నడిస్తే పదిమంది అనుసరిస్తారు. అందుకే 'సర్వేంద్రియాణాం నయనం ప్రధానం' అన్న సూక్తి.

దీపారాధన శ్రద్ధగా చేయడం వల్ల నాయకత్వ లక్షణాలు కలుగుతాయి. అందుకే "తస్మాత్ ఏకో బహూనాం భద్రం భవతి" భద్రం= శ్రేష్ఠుడు, ఉత్తముడు.

"అగ్నిం వరూధం కృత్వాదేవాః అజయ్యన్" దేవతల సేనానాయకుడు అగ్ని.

కార్తికేయుని మూలము, రామాయణంలో నీలుడు, భారతంలో దృష్టద్యుమ్న భీష్మ, కర్ణ ద్రోణాదులు... అందరూ అగ్ని సంబంధులే. అదీ గమనించాలి.

దీపారాధన వలన శత్రు నివారణ అని అర్థం. "అగ్నిః దేవానాం దూత ఆసీల్/ తతోదేవాః అభవన్ పరాకు అసురాః' ' ఇందుకే.

యాగాలలో దీపం వెలిగించని మాట నిజమే. రాత్రి యజ్ఞశాలలో నిదురించవలసిన రోజు యాగాన్ని ప్రార్థనతో పాటు యాగశాలలో దీపం వెలిగించి నిద్రించేవారు. ఉదయం వరకు వెలిగే దీపం- 'అఖండ దీపం'- మంత్రం ఇది.

యజు-6-1-4 'అగ్నిమీళే పురోహితం హోతారం యజ్ఞ ధాతమం- అగ్నే సుపథారాయే (యజు-6-1-4)- వివరాలు అవసరం లేదు.

"అగ్నిః ఖలు రక్షాహా" (అగ్ని రాక్షసులని, యజ్ఞ భంగకరులనీ నశింపచేస్తాడు) అగ్నిమేవ అధిపాం కృత్వా స్వపితి రక్షసాం అపహత్యా" (అగ్నినే అధిపతిగా చేసి- యాగశాలలో నిద్రిస్తారు యాజనులు. రాక్షస నిరాసానికే అగ్ని).

"అగ్నే వ్రత పతేత్వం రక్షాహా- త్వం సుజాగృణి వయం సుమందిషీమహి" (అగ్నీ! వ్రతపతివి యాగ రక్షకుడవు. నీవు మెలకువగానే తెల్లవారే వరకు ఉండు. మేము హాయిగా నిశ్చింతగా నిద్రిస్తాం).

రాక్షసులు రకరకాలుగా యాగభంగం చేసేవారు కదా! అగ్ని ఉండగా ఇదెలా? దీనికి అథర్వణ వేదం, రామాయణ గ్రంథాలు, కొంత ఋగ్వేదంలో వివరణలు ఉన్నాయి. వీరమిత్రోదయ గ్రంథంలో "అగ్నిరగ్రే ప్రథమో దేవతా" అన్నారు.

అందుకే ప్రతి కార్యక్రమానికి ముందు అగ్నికి గౌరవం.

తైత్తరీయంలో 'ఆచార్యః పూర్వరూపం' మంత్రాన్ని ప్రమిద, నూనె, వత్తి, వెలుగులతో సమన్వయించారు గతంలో పెద్దలు.

అందరికీ ఆకర్షణీయమైన మంత్రం శ్రీసూక్తంలో ఉంది. "హిరణ్య వర్ణాం హరిణీం సువర్ణ రజత స్రజాం చంద్రాం హరిణ్మయీం- జాతవేదో మమావహ-

మమావహ జాతవేదో-లక్ష్మీం అనపగామినీం.. యస్యాం హిరణ్యం విందేయం గాం అశ్వం పురుషానహం"...

ప్రార్థించేది లక్ష్మిని. ముందుగా అగ్నిదేవుని పురుషకారం (సిఫార్సు)- ధనం, ధాన్యం, పశు పుత్రవాసాదులు, పరివారం. జాతవేదా- అమ్మవారిని ప్రేరణ చేసి అందించేవి శాశ్వతంగా, నాశ రహితంగా ఉండాలి కూడా.

యాగాదులలో అగ్నికి ప్రార్థన, మన దీపారాధనకీ అన్వయిస్తుంది. అగ్ని ప్రార్థనా సంబంధమైన ఎన్నో సూక్తాలు దీపారాధన విషయకంగా ఆగమశాస్త్రంలో మార్పులు చెందాయి.

యాగాగ్ని, దేవతల సన్నిధిలో దీపాలు, ఆఖరికి ఇళ్లలో వెలిగించుకునే దీపాల ప్రసక్తి ఋక్ 2-2-4 చెప్పింది.

సూక్తం: "తం ఉక్షమాణాం రజసి, ఆదమే చంద్రమివ సురుచం హ్వార ఆదధుః/పృశ్నాః పతరం చింత యంతం అక్షభిః/ పాథునః పాయుం జనసే ఉభే అను-"

ఆయనకి (దీపానికి) నమస్కరిద్దాం! పరమాత్మ ఎదుట నిలువుదాం! ప్రమిదలో నిలిచి- ఏకాంతవాసంలో ఉంటాడు. బంగారు రంగుల జ్వాలలతో మెరుస్తూ వెలుగునిస్తూ వస్తుదర్శనం కలిగిస్తాడు. ద్యావా పృథువులు రెంటికీ అనుసంధాన కర్తగా కాంతి ప్రసరిస్తాడు. ప్రసాదిస్తాడు. అని అర్థం.

ఇంక దీపాలకి ఉంచవలసిన వత్తుల సంఖ్యలో భేదాలు ఉన్నమాట నిజం. అంతరార్థం తెలియని వారే హెచ్చు.

ఒకటే వత్తి అంటే- 'పరబ్రహ్మమొక్కటే'- జగన్మిధ్య పరమాత్మయే సత్యం, ఇదీ భావన.

రెండువత్తులు- పరమాత్మ జీవుడు వేరువేరు- సంసారంలో సృష్టిలో. కాని పరమాత్మ జీవునికి అంతర్యామిగా ఉన్నాడు. అదీ భావన.

త్రివర్తి సంయుతం అన్న భావన చాలామందికి లోతుగా అవగాహన ఉండదు. ఇది ఋగ్వేదము 1-34-4, 3-20-2, ఇదే యజుర్వేదం 3-2-11(3)లో వివరించారు.

స్కాంద, నారద, పద్మ, శివ, వామన, వాయు పురాణాలు దీపాల విషయకంగా చాలా వివరించాయి. సుమారు 300 పైగా శ్లోకాలున్నాయి. 12 రకాల దీపస్తంభాలు, ప్రమిదలు, కుందుల గురించి వివరించాయి పురాణాలు. బంగారం, వెండి, రాగి, ఇత్తడి, కంచు, సీసం, తగరం, ఇనుము , కొయ్య, వెదురు, కొబ్బరి, మట్టి, అరటిదొప్పలు; దీపాలుగా పద్మపు సూత్రాలు, దర్భలు, రెల్లు రేగి, దూది జంతు సంబంధం కారాదు. నలుపు, ఎరుపు (ప్రత్యేక సందర్భాలలో మినహా) వాడరాదని అథర్వవేదం చెబుతోంది. ఘృత, తైల, గవ్య, మధు, నారంగ, వనస్పతి సంబంధమైన నూనెలు మాత్రమే ఉపయోగించాలి. కొన్ని ప్రలోభాలు, ప్రచారాలు కారణంగా వివిధ సాంప్రదాయాల 'సంకరీకరణం' జరుగుతూ- అతి ప్రాచీన దేవాలయాలలో సైతం- ఆదిశంకరుల కాలం నుంచీ నిషేధించిన ఆరాధనలు వగైరా విస్తరిస్తున్నాయి. ఇది దీపాలలో ఉంచే వత్తుల సంఖ్యతో విస్తరిస్తోంది. అభిజ్ఞులు గమనించాలి.

దీపాన్ని స్వామి ముందుంచే వేళ-ఆగమం నిర్దేశించింది-వైష్ణవ సంబంధి విగ్రహాలకు కుడి వంక, శివ సంబంధి సన్నిధులకి ఎడమ వంక నిలపాలి అని. దయచేసి "ఆగమ సాంకర్యం న కుర్యాత్".

విష్ణు ధర్మోత్తరం విస్తరించింది. "రూప, సౌభాగ్య, ధన, ధాన్యవృద్ధి, ప్రజ్ఞ, ఆయువు, సంపద, శాంతి, యశము, జాతి స్మరత్వము దీపారాధన ఫలంబులు" అని.


SERVO
WORLD-CLASS LUBRICANTS
THE SCIENCE OF EXTREME
DRIVE SYNTHETIC,
DRIVE FUTURISTIC
With the New SERVO
BLACKBIRD X
SERVO
BLACKBIRD X
FULLY SYNTHETIC ENGINE OIL
SERVO
• FULLY SYNTHETIC PASSENGER CAR ENGINE OIL
• EXTENDED DRAIN INTERVAL UP TO 15000 KMS
• HIGHEST PERFORMANCE LEVEL - API SP / ACEA C3-21



# శిల్ప విలాపం

వేదభూమి మనది. మన ధర్మం, సంస్కృతి, జీవన విధానం దేవాలయం చుట్టూ పరిభ్రమిస్తూ ఉంటాయి. దేశంలో ఉన్న దాదాపు నలభయ్ ఐదు వేల పురాతన దేవాలయాలలో ఇరవై వేల వరకు జీర్ణోద్ధరణ కిందకు తీసుకురావాలని అఖిల భారత అఖాడా పరిషత్ రెండేళ్ల నాడు నిర్ణయించింది. ఇంకా ఎన్ని దేవాలయాలు కాలగర్భంలో కలసిపోయి ఉంటాయి? మిగిలిన వాటిని రక్షించుకోవలసిన బాధ్యత ఈ తరం మీద ఉంది. ఇవి కాకుండా ముస్లింల ఆక్రమణలో మసీదులైపోయిన ఆలయాల వివాదాలు కూడా తక్కువేమీ కాదు. అలాంటివే 35,000 అని అంచనా. వీటి కోసం పోరాడవలసిందేనని కొందరు హిందువులు గట్టిగా భావిస్తున్నారు. ఆ పోరాటం దారి ఆ పోరాటానిది. అది కూడా అవసరమే. దీనికి తగ్గట్టే ఒక్కొక్క పురాతన దేవాలయం గుట్టు బయటపడుతున్నది.

తమిళనాడులో హిందూధర్మం పరిస్థితి విచిత్రమైనది. ఈ దక్షిణాది రాష్ట్రాన్ని దాదాపు యాభయ్ ఏళ్ల నుంచి పాలిస్తున్న ద్రవిడ పార్టీలు హిందూ వ్యతిరేకోద్యమాల నుంచి జనించినవే. ఇందులో అన్నా డీఎంకే తన హిందూత్వ వ్యతిరేకతను కాస్త సడలించుకుంటే డీఎంకే ఇంకాస్త పెంచుకుంది. ఆ ఒక్క రాష్ట్రంలోనే 5000 పురాతన ఆలయాలు ఉన్నాయి. అసలు తమిళనాడు అంటేనే గుడులకు ప్రసిద్ధి. 108 ఆలయాలు ఉన్న కంచి ఆ రాష్ట్రంలలోనే ఉంది. బృహదీశ్వరాయలం, మీనాక్షి ఆలయం, రామేశ్వరం, అరక్కోణం అక్కడివే. అవన్నీ అద్భుత శిల్పకళకు నిలయాలే. అక్కడ ఇటీవలి కాలంలో కొన్ని ప్రలోభాల వల్ల, అపోహల వల్ల అద్భుత ఆలయ



గంగాధరరావు మెమోరియల్

# దుర్గా నర్సింగ్ హోమ్

## ప్రసూతి & కంటి హాస్పిటల్

అంజయ్యరోడ్, ఒంగోలు - 523 002, ఆంధ్రప్రదేశ్.
ఫోన్ : 9100680399, 93988 66788
E-mail : durganursinghome@yahoo.com

**రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన హాస్పిటల్**

ప్రసూతి వైద్య విభాగము
డా॥ యం.శైలజ M.D. (Ob & Gynaec)
డా॥ యం.ప్రత్యూష M.B.B.S,DNB (Ob & Gynaec)

టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్
డా॥ యం.శైలజ M.D. (Ob & Gynaec)

కంటి వైద్య విభాగము
డా॥ జె.దుర్గా ప్రసాద్ M.B.B.S., D.O.
డా॥ జి.సీతారామాంజనేయులు M.B.B.S., D.O
డా॥జె. సుస్మిత M.S (Opth) Madhurai



మరియు జనరల్, పిల్లల,
రెటీనా & లాసిక్ వైద్యం

కంటి వైద్య విభాగము నందు
☆ రాష్ట్ర ప్రభుత్వ మరియు రిటైర్డు ఉద్యోగులు వారిపై ఆధారపడిన వారికి EHS ద్వారా క్యాష్‌లెస్ సౌకర్యం కలదు.
అన్ని వైద్య విభాగములందు
☆ ప్రముఖ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీల కార్డు హోల్డర్‌లకు క్యాష్‌లెస్ సదుపాయం కలదు.
వివరములకు మేనేజ్‌మెంట్ రూము నందు సంప్రదించండి.
ఫోన్ : 08592-233666. సెల్ : 9908834545.

సంపద మరింత ధ్వంసమయ్యే వాతావరణం ప్రబలింది. చాలా గ్రామాల నుంచి చాలా పురాతన ఆలయాలు ఉనికి మాయమవుతున్నది. నందుల కింద, శివలింగాల కింద మణులు మాణిక్యాలు ఉంటాయన్న అపోహతో దుండగులు జీర్ణావస్థలో ఉన్న ఆలయాలను మరింత ధ్వంసం చేస్తున్నారు. పురోగతి పేరుతో ప్రభుత్వాలు కూడా అదే పని చేస్తున్నాయి.

భారతీయుల మీద పాశ్చాత్యుల విమర్శలు ఒకసారి గుర్తు చేసుకుంది. వాళ్లేమంటారు? భారతీయులకు చరిత్ర లేదు. చారిత్రక దృష్టి అసలే లేదు. కళాదృష్టి లేదు. సృజనాత్మక లేదు. విజ్ఞాన శాస్త్రం లేదు. ఇవీ వారి విమర్శలు. ఇవేమీ నిజం కాదని చెప్పడానికి ఆలయాలు పెద్ద సాక్ష్యాలుగా నిలుస్తాయి. కానీ అలాంటి ఆలయాలను గాలికి వదిలేసి మన మీద ఉన్న నిందకు మరింత బలం చేకూరుస్తున్నాం. ప్రభుత్వాలు, మన తరం గొప్ప కళాసంపదను కాలగర్భంలో కలుపుతున్నాం. ఇది నిజం. కాబట్టి మన పని మనం చేయాలి. ఇందుకు ఇప్పటికే నడుం కట్టిన సంస్థలు ఉన్నాయి. వాటికి మన మద్దతు ఇద్దాం.



గొప్ప కళాసంపదకే కాదు, ఇంకా గొప్ప విజ్ఞాన శాస్త్ర దృష్టికి కూడా గీటురాళ్లుగా నిలుస్తాయి మన పురాతన ఆలయాలు. అవి ఆధ్యాత్మిక కేంద్రాలు మాత్రమే కాదు, భారతీయతకు ఆయువు పట్టు. కాబట్టి మన మన కళ్ల ముందే మహా సృష్టి, కళ పతనమైపోతుంటే ప్రేక్షక పాత్ర వహించడం మహా నేరం. మన నాగరికతకు మనం చేస్తున్న హాని. సనాతన హిందూధర్మంలో గుడుల పాత్ర ఏనాడో ముగిసిందని అనుకోవద్దు. అది నిరంతరం. ఆనాడే కాదు, ఈనాడు గుడులు హిందూ సమాజానికి కేంద్ర బిందువులే. ప్రస్తుత పరిస్థితులలో వాటి ప్రభావం కాస్త తగ్గింది. కానీ ఆలయాల ద్వారా జరుగుతున్న సేవ గణనీయమైనది.

ధర్మాన్నీ, ధర్మానికి కేంద్రబిందువైన ఆలయాన్నీ రక్షించడానికి మనం ఎందుకు సాయపడాలి? ఎలా సాయపడాలి?

1. మీ శక్తి మేరకు విరాళాలు ఇవ్వాలి. ఆలయ పరిరక్షణకు పాటు పడుతున్నవారికి మద్దతుగా నిలవాలి.


2. మీ జన్మదినోత్సవాలలో అనవసర ఆడంబరాలకు వెళ్లకుండా గుడులకు ఇవ్వండి. గుడులలో అన్నదానానికి నిధులు ఇవ్వండి.

3. ఇలాంటి అభిప్రాయం, ఆశయం ఉన్నవారందరితో ఒక వేదికను రూపొందించండి!

4. మన అస్తిత్వం మన హిందూధర్మమే. హిందువుల శాశ్వత చిరునామా.

5. విదేశీయుల దండయాత్రలు, విధ్వంసాల కారణంగానే కాదు. సమాజ నిర్లక్ష్యం వల్ల, ప్రకృతి వైపరీత్యాల వల్ల, ఆస్తులు ఆక్రమణలకు గురి కావడం వల్ల చాలా ఆలయాలు ధూపదీప నైవేద్యాలకు నోచుకోవడం లేదు. వాటికి పునర్ వైభవం కాకున్నా, మేమున్నాం, అది మా వారసత్వ సంపద అని చాటే వాతావరణం ఉండాలి. కనీసం దీపం వెలిగించ డానికైనా ఏర్పాటు చేయడం మన కర్తవ్యం.

ఇలాంటి దీనావస్థలో ఉన్న ఆలయాలలో ఘన చరిత్ర కలిగినవీ ఉన్నాయి. ఉదాహరణకు తమిళనాడులోనే నెల్లితోపే పెరుమాళ్ గుడి. ఇది వేయేళ్ల పూర్వానిది. కానీ 1975 నుంచి దీపం పెట్టే



నాథుడు లేక వెలవెలబోతున్నది. ఇది రామానుజాచార్యుల వారసుడు నాదముని జీవితంతో ముడిపడి ఉన్నది. శ్రీవైష్ణవ సంప్రదాయంలో 4000 దివ్య ప్రబంధాలు ఉన్నాయి. అవన్నీ ఆళ్వారులు రాసినవి. వారిలో ఆద్యుడు నాదముని. కానీ హిందూ సమాజంలో చైతన్యం వచ్చిందనడానికి కూడా ఈ ఆలయం కోసం ఇచ్చిన పిలుపు, వచ్చిన స్పందన. ఎందరో స్పందించి విరాళాలు ఇచ్చారు. జీర్ణోద్ధరణ జరుగుతున్నది.

దేవాలయం అంటే శిల్పాలైన శిలలు, వేదమంత్రాలు విన్న గోడలు, హిందువుల ఆత్మగౌరవాన్ని నిలుపుతున్నట్టు ఉండే గోపురాలు మాత్రమే కాదు. అదొక వారసత్వ సంపద. సమాజంలో ఏ తరగతికి చెందినా, ధనికుడైనా పేదైనా ఆ ఒక్క చోట మాత్రం సమానులు. గర్భాలయంలో యంత్రం వేసి నిలిపిన దేవతామూర్తి ప్రాణం తెచ్చుకున్నదే కాదు, లక్షలాది పూజలతో, అభిషేకాలతో పునీతమైనది కూడా. ప్రాణప్రతిష్ఠ జరిగిన ఆ విరాట్‌లు ప్రశాంతతను ఇవ్వగలుగుతాయి. అవి మనకు తెలియని మహర్షుల చేత పూజలందుకున్నవి మాత్రమే కాదు. మన పూర్వీకులు, తాతముత్తాలు కొలిచిన ప్రతిమలు. ఆ విధంగా మన తరాలను ఆనాటి తరం ఆశయంతో కొన్ని క్షణాల పాటైనా మమేకం చేయగలవు. అందుకే ఒక ఆలయాన్ని ధ్వంసం చేయడం అంటే, ఒక ప్రతిమను అపవిత్రం చేయడం అంటే ఒక జాతిని అవమానించడమే. గతంతో బంధాన్ని తెగనరకడమే. నగరాలలోనే కాదు, పట్టణాలలోనే కాదు, కొన్ని మారుమూల గ్రామాలలో కనిపించే పురాతన ఆలయాలు సైతం కళాత్మకత ఉట్టిపడుతూ ఉంటాయి. దేశంలోని కొన్ని దేవాలయాలను దర్శించుకోవాలన్నా ఒక మనిషికి జీవితకాలం కూడా చాలదు. అవి నిర్మించడానికి ఎన్ని తరాలు శ్రమించాయి? కాపాడుకునేందుకు ఎన్ని ప్రాణాలు గాలిలో కలిశాయి?

సూర్యకిరణాలు మూలవిరాట్‌ను తాకే ఆలయాలు కొన్ని. గోపురం నీడ నేల మీద పడని గుడులు కొన్ని. నిరంతరం ఆచూకీ తెలియని నీటి ఊటతో అభిషేకం చేయించుకునే మూర్తులు ఉన్న గుడులు ఇంకొన్ని. మన ఆలయ నిర్మాణంలో కనిపించే వాస్తుశాస్త్రం, విగ్రహ శాస్త్రం మహా అద్భుతాలు. అదొక అసాధారణ విజ్ఞానం. ఆ విజ్ఞానం అంతా మన పురాతన గ్రంథాల నుంచి స్వీకరించినదే. కాబట్టి ఆలయాలను కూల్చడం అంటే విజ్ఞాన పునాదులను కదలించడమే. మన వారసత్వం గొంతు మీద కాలు మోపడమే.

బానిసరాజుల కాలం కంటే, మొగలుల పాలన కంటే, పాశ్చాత్యుల ఏలుబడి కంటే స్వతంత్ర భారతదేశంలోనే హిందూధర్మం ఎక్కువ ఇక్కట్లు పాలవుతున్నదన్న విమర్శ కొట్టివేయలేనిది. అయోధ్య ఉద్యమం తరువాత హిందువు మేల్కొన్నాడు. ఈ చైతన్యాన్ని సహించలేని వాతావరణం, ఫలితంగా ఉద్రిక్తతలు కూడా ఇవాళ్టి వాస్తవం. 34,000 ఆలయాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధీనంలోను, దాదాపు 34,000 ఆలయాలు కర్ణాటక ప్రభుత్వ అధీనంలోను ఉన్నాయి. ఇంచుమించు ఇదే సంఖ్యలో ఆలయాలు చాలా రాష్ట్రాలలో ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. వీటి పాలకులందరినీ హిందూధర్మాన్ని గౌరవించినవారి జాబితాలో చేర్చలేం. కొందరు మాత్రమే ఆ పని చేయగలిగారు.

హిందూ దేవాలయాల ఆస్తులు అపారం. ఉదాహరణకు శ్రీవేంకటేశుడు. ఆయన వార్షిక ఆదాయం రూ. 3000 కోట్లు. ముంబైలోని సిద్ధివినాయక ఆలయానికి 2019 సంవత్సరంలోనే 35 కిలోల బంగారం భక్తుల నుంచి వచ్చింది. ఈ ఆదాయానికి సరైన రక్షణ లేదన్న భావన ఉంది. గుడుల బాగుకో, భక్తుల సౌకర్యాలకో కాకుండా వేరే పనులకు ప్రభుత్వాలు తరలిస్తున్నాయన్న విమర్శ చిరకాలంగా ఉన్నది. ఆ విమర్శ నుంచి బయటపడడం వారికి అవసరం.

– జాగృతి డెస్క్



శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానము

08494-221066, 221366

1.SASWATHA ANNAPRASADAN Rs 5016-00
2. SASWATHA ABHISHEKAM Rs 2116-00
3.SASWATHA ASTOTHARAM Rs 1116-00
4.SASWATHA PRASADAM NIVEDAM Rs 1016-00

ANNAPRASADAM
A/c 110088957004
IFSC:- CNRB0006118

GOSHALA
A/c 110088924579
IFSC:- CNRB0006118






# మహానందిలో రమ్యారామం

ఆంధ్రప్రదేశ్‌లోని నల్లమలలో పుణ్య తీర్థాలలో మహానంది ఒకటి. కర్నూలు జిల్లాలోని ఈ స్వామి మహానందీశ్వరుడు, అమ్మవారు కామేశ్వరీ దేవి. ఈ మహానందీశ్వర దేవాలయం 7వ శతాబ్దినాటిది. ఈ ఆలయ శిల్పశైలిని బట్టి ఇది బాదామి చాళుక్య చక్రవర్తి వినయాధిత్యుని పాలనాకాలం (680–696) నాటిదని అంచనా. నందీశ్వరని ఆలయం కొండను ఆనుకొని ఉంటే, దాని కింద నుంచి ప్రవాహ జలాలు పొలాల్లోకి పారుతుంటాయి. ఈ కొండ నుంచి అయిదు సెలయేళ్ల జలం ఆలయ అంతర్భాగంలోని శివలింగం కింది నుంచి ప్రవహించి ఆలయ ప్రాంగణంలోని సరస్సుకు చేరుతుంది. ఈ నీరు రాతి నంది ముఖం ద్వారా వెలువడుతుంది. ఈ పుష్కరిణిలోని నీరు ఎంత స్వచ్ఛంగా ఉంటుందంటే నీరు నిశ్చలంగా ఉంటే మయసభ తరహాలో (ఉన్నది లేనట్లుగా) అందులో నీరు ఉన్నట్టే అనిపించదు. ఐదున్నర అడుగులు లోతు నీటిలో కూడా నాణేం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ నీటిని తీర్థంగా భక్తులు తీసుకెళతారు. ఈ పుష్కరిణి విశిష్టతను బట్టి దాని రూపకర్తల పనితనాన్ని వెల్లడవుతుంది.

శ్రీకృష్ణదేవరాయలు వేయించిన తామ్రశాసనం దీనిని మహానంది తీర్థంగా పేర్కొంది. ఆయన సోదరుడు నరసింహ దేవరాయలు అమూల్య కానుకలు అందచేశారని హంపీలోని కొన్నిశాసనాలు తెలియచెబుతున్నాయి.




స్థల పురాణం ప్రకారం, పరమేశ్వరుడిని లక్ష కపిల గోవుల క్షీరంతో అభిషేకించాలని సంకల్పించిన నంద్యాల ప్రభువు నందరాజు వేలాదిగా ఆవులను సమకూర్చారు. అందులో ఒకటి మేతకోసం అడవికి వెళ్లి తిరిగిరాలేదు. దానిని వెదుకుతూ వెళ్లిన కాపరులకు, అది ఒక పుట్ట వద్ద పాలను వర్షించడాన్ని గమనించారు. అంతలో ఒక బాలుడు పుట్టలో నుంచి పైకి తొంగి చూశాడు. దాంతో మరింత ఆశ్చర్యచకితులైన కాపరులు ఈ సమాచారాన్ని రాజుకు చేరవేశారు. రాజు స్వయంగా కొండను చేరి అక్కడి రహస్యంగా గమనించాడు. ఆవు ఎప్పటిలానే పుట్టకు ప్రదక్షిణ చేసి, పొదుగులోని పాలను పుట్టలోకి వదలింది. విస్మయుడైన నందరాజు పొదచాటు నుంచి బయటికి రావడంతో ఆ బాలుడు అదృశ్యమయ్యాడు. పుట్టకూలి ఆ రేగడి మట్టిపై ఆవు గిట్ట పడింది. ఆ పుట్టే శివలింగం.

# దీపావళి శుభాకాంక్షలతో..



## శ్రీ దత్తాత్రేయ ఎంటర్ ప్రైజెస్



### డిస్ట్రిబ్యూటర్స్ & హోల్‌సేల్ స్టాకిస్ట్ ఫర్

హేమాద్రి సిమెంట్స్, అల్ట్రాటెక్, రామ్‌కో, ప్రియ, బిర్లా శక్తి, అంజని, సువర్ణ, విష్ణుప్రియ
ఇతర సిమెంట్స్ & టాటా స్టీల్స్, శ్రీ టిఎమ్‌టి ఇతర టిఎమ్‌టీ స్టీల్స్, ఏపిసి బ్లాక్స్.

ప్రధాన కార్యాలయం చిరునామా
# 37-93/93, మధురానగర్ కాలని, రోడ్ నెం. 3,
నెరేడ్‌మెట్ X రోడ్స్,
మల్కాజ్‌గిరి-500056, సికింద్రాబాద్
ఫోన్ : 9440622460, 61, 66

శాఖలు :
1. హైతాబాద్, రంగారెడ్డి జిల్లా,
2. పాలమూరు జిల్లా,
3. గద్వాల్ జిల్లా, తెలంగాణ,
ఫోన్ : 9030996101 9030996104.

## శ్రీ దత్తాత్రేయ స్వదేశీ గోశాల

(మన దేశీయ ఆవుల సమృద్ధి కేంద్రం)
గో ఉత్పత్తులు, గో ఆధారిత వ్యవసాయం

## శ్రీపాద గో వికాస్

ఖాదీ ప్రాకృతిక్ పేయింట్స్ & గో ఉత్పత్తులు

## శ్రీ దత్తాత్రేయ ఆనంద కుటుంబాలు

సర్వే నెం. 322, 323, 328, సాలిపేట గ్రామం, షాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా
H.O. నెరెడ్‌మెట్ క్రాస్ రోడ్. ఫోన్ : 9440622460, 9030998899, 8181998899

ఈ మెయిల్ - sridattahyd@gmail.com



# ఇంద్రకీలాద్రిపై కల్పవల్లి కనకదుర్గమ్మ



కృష్ణానదీ తీరంలో విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ సాక్షాత్తు ఆదిపరాశక్తి. ముగ్గురమ్మల మూలపుటమ్మగా, కోరిన వరాలు ఇచ్చే కొంగు బంగారంగా విరాజిల్లుతోంది. దేశంలోని దుర్గమ్మ ఆలయాలలో మహిమాన్విత వాటిలో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. బ్రహ్మావైవర్త, మార్కండేయ, దేవీ భాగవతాది పురాణాలు దుర్గమ్మ వైభవాన్ని వివరించాయి. ఆమె అయిదు దివ్య రూపాలను (దుర్గ, మహాలక్ష్మి, సరస్వతి, గాయత్రి, రాధ) 'పంచప్రకృతులు' అంటారు. పరమేశ్వరుడి, కృష్ణుని అంశలతో ప్రవహించే పవిత్ర కృష్ణానదీ తీరంలోని ఈ తల్లి దర్శనంతో దుర్గతులు దూరమవుతాయని (స్కాంద పురాణాంతర్గత కృష్ణానదీ మహాత్మ్యం వివరిస్తోంది) భక్తుల విశ్వాసం. ఇక్కడి క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామి.

క్షేత్ర ప్రాశస్త్యాన్ని బట్టి, పూర్వం, కీలుడు అనే యక్షుడు దుర్గమ్మ కరుణ కోసం ఘోర తపస్సు చేసి, సదా తన హృదయం కుహరంలో కొలువు ఉండాలని కోరాడు. అలా వరం పొందిన అతను దానిని సాకార చేసుకునేందుకు పర్వతరూపం ధరించవలసి వచ్చింది. అనంతర కాలంలో జగన్మాత దుర్గ మాసురుడిని సంహరించి మహిషారుమర్ధిని రూపంలో వెలిసింది. కనకవర్ణ శోభితమై ఉగ్రరూపంలో ఉన్న ఆమెను ఇంద్రాది దేవతలు అర్చించడంతో శాంతించింది. వారంత కృష్ణవేణి నదిలో స్నానమాడి 'అమ్మ'ను ప్రసన్నం చేసుకున్నారు. అప్పటి నుంచి 'ఇంద్రకీలాద్రి'గా ప్రసిద్ధమైంది. దీనికే ఫల్గుణ క్షేత్రం, విజయపురి అనే పేర్లు ఉన్నాయి. అర్జునుడు, పరమశివుని మెప్పించి పాశుపతాస్త్రం సంపాదించడం వల్ల 'ఫల్గుణ పురి' అని, అమ్మవారు శుంభనిశుంభలను వధించి విజయం పొందడం, అర్జునుడు పాశుపతాస్త్ర సాధన ద్వారా విజయుడు కావడంతో 'విజయ పురి' (నేటి విజయవాడ) అనే ఆ పేర్లు వాడుకలోకి వచ్చాయని చెబుతారు.

నేటి 'విజయ'వాడకు ఆ పేరు రావటం వెనుక గల కథనం ప్రకారం, జూదంలో రాజ్యాన్ని కోల్పోయి వనవాసానికి వెళ్లిన పాండవులు దారుక వనంలో వేదవ్యాసుడిని దర్శించుకున్నారు. పాండునందనుల్లో ఎవరో ఒకరు తపస్సుతో శివుడిని మెప్పించి పాశుపతాస్త్రమును పొందాలని సలహా ఇచ్చాడు. అందుకు అర్జునుడు ముందుకు వచ్చి నేటి ఇంద్రకీలాద్రిపై ఒంటికాలిపైనా, పంచాగ్నుల మధ్య ఘోర తపస్సుకు దిగాడు. ఆతని భక్తి,తపస్సును మెచ్చిన పరమేశ్వరుడు మరికొంత పరీక్షించాలనుకొని, వేటగాని రూపంలో ఎలుగుబంటిని తరుముకుంటూ వస్తాడు. తనవైపు వస్తున్న దానిపై అర్జునుడి బాణం వేస్తాడు. అదే సమయంలో వేటగాని రూపములో ఉన్న శివుడూ బాణం విసురుతాడు. ఆ శరాలఘూతానికి ఎలుగు బంటి మరణిస్తుంది. అయితే ఎలుగును పడకొట్టింది తానంటే తానని 'కిరాతార్జునులు' కయ్యానికి కాలు దువ్వుతారు. పోరులో అలసిపోయిన అర్జునుడు భగవంతుని అనుగ్రహం కోసం మట్టితో శివలింగం చేసి పూజిస్తాడు. తాను శివలింగం మీద వేస్తున్న పూలు వేటగాని మీద పడడాన్ని గమనించి ఆ వేటగాడు సాక్షాత్తూ పరమశివుడిగా గ్రహించి


A RIDE WORTH
CELEBRATING
Enjoy offers worth up to ₹40,000
with the VIDA V1 Electric Scooter from Hero Motocorp
Sree Vaishnavi
Hero
WARANGAL
ADDITIONAL CASH
DISCOUNT AVAILABLE ON
Flipkart
amazon
#MAKEWAY
VIDA
Powered by Hero
Sree Vaishnavi Hero
Nakkalagutta, Hanumakonda | Warangal
Call us : 92899 22498

కాలుదువ్వి నందుకు కరుణకోరతాడు. శివుడు నిజరూపంతో సాక్షాత్కరించి అర్జునుడి మనోవాంఛ అయిన పాశుపతాస్త్రాన్ని అనుగ్రహిస్తాడు. ఆ అద్భుత క్షణాలకు గుర్తుగా ఇంద్రకీలాద్రిపై విజయేశ్వరస్వామిని అర్జునుడు ప్రతిష్ఠించాడని స్థలపురాణం.

అమ్మవారికి చాలా కాలం పాటు వామాచార పద్ధతిలోనే పూజాదికాలు జరిగేవి. ఈ క్షేత్రాన్ని సందర్శించిన జగద్గురు ఆది శంకరాచార్యులు అమ్మవారు శాంతి స్వరూపుణిగా, చల్లని తల్లిగా ఆరాధనలు అందుకునేలా, మహోగ్రశక్తులను శ్రీచక్రంలో నిక్షిప్తం చేసి, ఆమె పాదాల వద్ద ప్రతిష్ఠించారు. అలా అమ్మ మూలమూర్తికి బదులు ఆమె ప్రతిరూపంగా భావించే శ్రీచక్రానికే అర్చనలు నిర్వహిస్తున్నారు. ఆలయంలో మూలవిరాట్ పక్కన పీఠం మీద ఎనిమిది భుజాలతో



దుర్గాదేవి ఉత్సవ మూర్తి దర్శనం ఇస్తున్నారు.

స్వయంభూవుగా వెలసిన మల్లేశ్వరుడు భక్తవాత్సల్య నిధిగా అలరిస్తు న్నాడు. జ్యోతిర్లింగం స్వరూపంలో ఆయనను బ్రహ్మాది దేవతలు మల్లి, కదంబ పుష్పాలతో పూజించడం వల్ల మల్లేశ్వరుడిగా అల రారుతున్నాడు. ఇంద్రకీలాద్రిపై గల అనేక రాగి గుడులు కాలక్రమంలో అవి శిథిలమై పోయాయి. రాళ్ల కోసం క్వారీలలో తవ్వకాలలో అవి బయటపడ్డాయి.

కొండపై గల నవదుర్గ విగ్రహాలతో పాటు అనేక రకాల వృక్షాలను దేవతా స్వరూపాలుగా కొలుస్తారు. దేవీ నవరాత్రులకు ఇంద్ర కీలాద్రి ప్రసిద్ధి. ఈ ఉత్సవాల సందర్భంగా దుర్గమ్మను విశేషంగా అలంకరిస్తారు. పది రోజుల పాటు... వరుసగా, కవచాలంకృత కనకదుర్గ, బాలా త్రిపురసుందరి, లలితా త్రిపురసుందరి, గాయత్రీదేవి, అన్నపూర్ణ, సరస్వతి, మహాలక్ష్మి, దుర్గ, మహిషాసురమర్దిని, రాజరాజేశ్వరి రూపాలలో అమ్మ దర్శనమిస్తుంది. ఒక్కొక్క సంవత్సరంలో తిథులు హెచ్చుతగ్గులు ఉండి, పందకొండవ నాడు అలంకారం చేయాల్సి వస్తే మంగళచండీగా అలంకరిస్తారు. శరన్నవరాత్రి వేడుకలను తిలకించేందు రాష్ట్రేతరాలో పాటు విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో వస్తుంటారు. కొన్ని దశాబ్దాలుగా 'భవానీ దీక్షలు' కొనసాగుతున్నాయి.

'కలియుగాంతంలో కనకదుర్గమ్మ ముక్కు పుడకను తాకేంతగా కృష్ణమ్మ పొంగుతుంది' అని కాలజ్ఞాని వీరబ్రహ్మేంద్రస్వామి పేర్కొన్నట్లు ప్రచారంలో ఉంది.

**– నందురి కృష్ణ**

## 'సైనిక' దేవత



రాజస్తాన్‌లోని జైసల్మేర్‌కు 120 కి.మీ. దూరంలో థార్ ఎడారిలో తనోట్ మాతా సిద్ధ మందిరం ఉంది. సరిహద్దులో ఉన్న ఈ మందిరం 1965, 1971 భారత్– పాక్ యుద్ధాలకు సంబంధిచిన ఎన్నో జ్ఞాపకాలు ముడిపడి ఉన్నది. భారత్‌కే కాకుండా పాకిస్తాన్ సైన్యానికీ ఇది శ్రద్ధా కేంద్రమైపోయింది. జైసల్మేర్ క్షేత్రంలో పాకిస్తాన్ సైన్యాన్ని ఓడించడంలో తనోట్ మాత పాత్ర కీలకమని ప్రజలు నమ్ముతారు. మాత భారత సైనికులకు అండగా ఉందనీ, తద్వారా పాక్ సైన్యం వెనక్కి వెళ్లవలసి వచ్చిందనీ చెప్పుకుంటారు. 1965 నాటి యుద్ధంలో పాకిస్తాన్ ప్రయోగించిన సుమారు 3000 ఫిరంగి గుండ్లు మందిరానికి ఏ విధమైన హాని కలిగించలేకపోయాయి. మందిర పరిసరాల్లో పడిన 450 బాంబులు కూడా పేలలేదు. గుడి ఆవరణలోనే ఏర్పాటుచేసిన వస్తు ప్రదర్శనశాలలో వాటి శిథిలాలను భద్రపరిచారు. శాంతి నెలకొని ఉండే సమయంలోను ఈ ఆలయం మన సేనలను కోటలో ఉంచినట్టు రక్షిస్తున్నది. మందిరాన్ని బీఎస్ఎఫ్ తన అధీనంలోకి తీసుకుంది. వ్యవస్థ మొత్తం సరిహద్దు భద్రతాదళం నిర్వహిస్తుంది. ఇక్కడి పూజారి కూడా సైనికుడే. ఒక రక్షకుడు కూడా ఉంటాడు. నిత్యం సాయంత్రం హారతి ఇస్తారు. అందరూ దర్శనం చేసుకోవచ్చు. మందిర ఖ్యాతిని హిందీ సినిమా 'బార్డర్' చిత్రంలో ప్రస్తావించారు.

## శాస్త్రవేత్తల పూజలందుకునే తల్లి చెంగాళమ్మ



శాస్త్ర విజ్ఞానానికీ, ఆధ్యాత్మికతకు మధ్య యోగవాహకత ఉంటుందన్నది మన పూర్వికుల విశ్వాసం. అసలు మన ప్రతి సంప్రదాయం శాస్త్ర, విజ్ఞానంతో ఉంటుంది. అది ఆరోగ్యం నుంచి అత్యున్నత పరమాణు విజ్ఞానం వరకూ భిన్న రూపాలలో, భిన్న సంప్రదాయాలుగా చెలామణి అవుతుంది. ఈ విషయం అవగాహన చేసుకున్నందునే ఇస్రో శాస్త్రవేత్తలు తమ ప్రతి ప్రతిష్ఠాత్మక ప్రయోగానికీ ముందు, ఆ రాకెట్ నమూనాను నెల్లూరు జిల్లా సూళ్లూరుపేటలో ఉన్న 'చెంగాళమ్మ' ఆలయానికి, నిర్దిష్ట సమయంలో తీసుకువెళ్లి పూజలు నిర్వహిస్తారు. ఈ ఆలయం ప్రాచుర్యంలోకి రావడానికి ప్రధాన కారణం ఈ పూజలేనని చెబుతారు. కనలంగి నది ఒడ్డున ఉన్న ఈ ఆలయం నాలుగైదు, శతాబ్దాల నాటిదని, సాక్షాత్తు పరమేశ్వరి విగ్రహరూపంలో స్థానికులకు లభ్యమైందని స్థలపురాణం. ఈ ఆలయంలో అమ్మ దక్షిణం వైపు తిరిగి సూటిగా చూస్తూ ఉండటం విశేషం. తొలుత దక్షిణకాళి (తెన్‌కాళి)గా ప్రచారంలో ఉన్న అమ్మ అనంతర కాలంలో చెంగాళ్లమ్మగా వాడుకలో పిలవడం ప్రారంభించారు.

స్థాపితం : 2001

విశ్వసనీయత - భద్రత - పారదర్శకత సంస్థ లక్ష్యంగా

# ది కాకతీయ మ్యూచ్‌వల్లి ఎయిడెడ్ థ్రిఫ్ట్ & క్రెడిట్ కో - ఆపరేటివ్ సొసైటీ (లి), తెనాలి.

(రి.నెం. A.M.C/G.N.T./D.C.O/2001/532)

ఎన్.జి.ఓ.ఎస్ కళ్యాణ మండపము ఎదురుగా, సత్యనారాయణపార్కు రోడ్డు, కొత్తపేట, తెనాలి.
ఫోన్ నెం : 08644 - 235671, 8886661005, 8886661006

## ఖాతాదారులకు మా సేవలు

- ★ 13 నెలల నుంచి 24 నెలల డిపాజిట్స్‌పై అత్యధిక వడ్డీ 9%
- ★ సీనియర్ సిటిజన్స్‌కు 13 నెలలు, ఆపై కాలపు డిపాజిట్స్‌పై ఒక శాతం అదనపు వడ్డీ 10%
- ★ ప్రతిరోజూ తక్కువ వడ్డీ 11.5% కే తక్షణం మంజూరయ్యే 'గోల్డులోన్స్'
- ★ ఇళ్ళు, ఇళ్ళ స్థలాల హామీపైన, వ్యక్తిగత జామీనుపైన 15% వడ్డీపై అప్పులివ్వబడును.

## అమలులో ఉన్న పథకాలు

1. సీనియర్ సిటిజన్స్‌కు, వికలాంగులకు 'డోర్ సర్వీస్' సౌకర్యం కలదు.
2. తక్కువ డిపాజిట్, తక్కువ అద్దెతో 'లాకర్స్' సదుపాయం కలదు.
3. చిన్న చిన్న పొదుపు మొత్తాలతో పెద్ద మొత్తం పొందేందుకు రోజువారీ డిపాజిట్ పథకం (180రోజులు)
4. ఎక్కువ వడ్డీ లభించు నెలవారీ రికరింగ్ డిపాజిట్స్ పథకం.

## ది. 01-02-2023 నుండి డిపాజిట్స్‌పై అమలులో ఉన్న వడ్డీ రేట్ల వివరములు

| | |
|---|---|
| సేవింగ్స్ ఖాతా పై | - 5% |
| 30 రోజుల నుండి 45 రోజుల వరకు | - 5% |
| 46 రోజుల నుండి 90 రోజుల వరకు | - 6.5% |
| 91 రోజుల నుండి 180 రోజుల వరకు | - 7% |
| 181 రోజుల నుండి 1సం॥ వరకు | - 7.5% |
| 13 నెలల నుంచి 24 నెలల వరకు | - 9% |

సీనియర్ సిటిజన్స్‌కు 13 నెలలు ఆపై కాలపు డిపాజిట్స్‌నకు ఒక శాతం అదనపు వడ్డీ

## MIS ఫిక్స్‌డ్ డిపాజిట్స్ వివరములు

( ప్రతి లక్ష రూపాయలకి నెలకు )

13 నెలల నుండి 24 నెలల వరకు

| | | |
|---|---|---|
| నార్మల్ సిటిజన్స్‌కు | - 8.5% | - 699/- |
| సీనియర్ సిటిజన్స్‌కు | - 9.5% | - 781/- |

ది కాకతీయ కో - ఆపరేటివ్ సొసైటీలో సభ్యులుగా చేరండి.
డిపాజిట్స్ చేయండి - అధిక లాభం, విలువైన సేవలు పొందండి.

## మా బ్రాంచీలు

| | | |
|---|---|---|
| గుంటూరు | అంగలకుదురు | కొల్లూరు |
| 0863 - 3500785 | 08644 - 233299 | 08644 - 243788 |
| బాపట్ల | కొల్లిపర | రేపల్లె |
| 08643 - 224051 | 08644- 245399 | 08648- 222388 |
| మంగళగిరి | చెరుకుపల్లి | పొన్నూరు |
| 08645 - 231255 | 08648-294422 | 08643 - 294400 |

సెక్రటరీ : కనమర్లపూడి ఝాన్సీలక్ష్మి


మెట్ల బావి గుడి
రాజస్థాన్


మెట్ల బావి గుడి
గుజరాత్

భారతదేశానికీ, ఆలయానికి ఉన్న బంధం పురాతనమైనది. ఆలయాల నిర్మాణం రామాయణ, మహాభారత రచనల కంటే పూర్వం నుంచే ఆరంభమైంది. అంటే చరిత్రకు అందేది కాదు. మన పురాతన గ్రంథాలు చాలా ఆలయాల గురించి ప్రస్తావించాయి. అదొక పరిణామ క్రమమని వేరే చెప్పవలసిన అవసరం లేదు. వాల్మీకి రామాయణం కోసల రాజ్యంలోని ఆలయాల గురించి ప్రస్తావించింది. క్రీస్తుపూర్వం ఐదో శతాబ్దానికి చెందిన పతంజలి అష్టాధ్యాయి కూడా ఆలయాల గురించి తెలియచేసింది. అప్పుడు అగ్ని, ఇంద్ర, వరుణ, రుద్ర, పూస, సోమ వంటి దేవతలను పూజించేవారు. చోళులు, పల్లవులు కట్టిన స్థాయిలో ఆనాడు ఆలయాలు కట్టి ఉండకపోవచ్చు. లేదా కట్టి ఉండవచ్చు. అన్ని వందల ఏళ్ల తరువాత కాలగర్భంలో కలసి ఉండవచ్చు. క్రీస్తుపూర్వం రెండో శతాబ్దానికి చెందిన మహాభాష్యం (పతంజలి) ధనపతి ఆలయం గురించి ప్రస్తావించింది. అలాగే రామ, కేశవ ఆలయాల ప్రస్తావన కూడా చేసింది. విష్ణువు, శివుడి ఆరాధన పద్ధతులను గురించి ఈ పుస్తకం వెల్లడించింది. క్రీస్తుపూర్వం నాలుగో శతాబ్దంలో ప్రభవించిన మహోన్నత గ్రంథం 'అర్ధశాస్త్రం) (కౌటిల్యుడు) అసలు దేవాలయాల నగరం గురించే పేర్కొనడం విశేషం.

దైవం సర్వాంతర్యామి అని మనసా వాచా నమ్మిన హిందువులు స్వామివారి మందిరాలు లేదా అమ్మవారి మందిరాలను ఒక ప్రదేశానికే పరిమితం చేయలేదు. మైదాన ప్రాంతంలో సుఖప్రదంగా సర్వ సౌఖ్యాలతో దర్శించుకునే దేవాలయాలు మాత్రమే ఇక్కడ లేవు. ప్రయాణం కడు కఠినంగా ఉండే కొండల మీద కూడా ఆలయాలు నిర్మించారు. అడవుల మధ్యలో కూడా కొన్ని ఆలయాలను నిర్మించుకున్నారు. అంటే తాము కొలిచే దైవం లక్షణాలకే ప్రాధాన్యం ఇచ్చారు. తమ సౌలభ్యాలకి కాదు. ఉదాహరణకి నరసింహస్వామి. ఆ అవతారం మేరకు ఆయన గుహలలో ఉంటాడు. లేదంటే అడవులలో ఉంటాడు. అందుకే ఆయన ఆలయాలు ఎక్కువ కొండల మీద, గుహలలోను కనిపిస్తాయి. మన ఆలయాలను వాటిని నిర్మించిన ప్రదేశాలను బట్టి ఇలా విభజించారు కళారాధకులు, కళా విమర్శకులు.

**పర్వత సానువులలోని ఆలయాలు:** ఇందుకు ఒక్క ఉదాహరణ–మస్రూర్. మస్రూర్ దేవాలయ సముదాయం, లేదా రాక్ కట్ గుడులని దీనిని పిలుస్తారు. హిమాచల్‌ప్రదేశ్‌లోని కాంగ్రాలోయలో 8వ శతాబ్దంలోనే వీటిని చెక్కారు.

**గుహాలయాలు:** చీకటి గుయ్యారాల వలె ఉండే గుహలను కూడా అద్భుతమైన శిల్ప సౌందర్యంతో ఆలయాలుగా మలిచారు. ఇందులో చంద్రభాగలోని ఎల్లోరా గొప్ప ఉదాహరణ. మహారాష్ట్రలోని గుహాలయాలు ప్రపంచ ప్రఖ్యాతి గాంచాయి. ఎల్లోరాతో పాటు ఎలిఫెంటా గుహలు బాగా ప్రసిద్ధి. వీటికి యునెస్కో గుర్తింపు కూడా ఉంది.

**మెట్లబావి ఆలయాలు:** గుజరాత్‌లోని అసన్వా ప్రాంతంలోని మాతా భవాన్ని ఆలయం ఇందుకు ఉదాహరణ. అక్కడే అంకోల్ మాత, హుక్సిమల్లుగుడి. వీటిలోకి ప్రవేశిస్తుంటే దిగుడు బావిలోకి దిగినట్టే ఉంటుంది. ఇవి సర్వసాధారణంగా గొప్ప శిల్పకళతో అలరారుతూ ఉంటాయి. వీటిని వవ్‌లు అంటారు. రాజస్తాన్, గుజరాత్‌లలో ఎక్కువగా ఉన్నాయి.


గుహాలయం,
ఎల్లోరా, మహరాష్ట్ర


గుజరాత్ అడవులలో

# ఉలి హొయలు... పాషాణాలకు ప్రాణాలు....


కొండ మీద నాగ్ మందిరం. 12వ శతాబ్దం. ఉత్తరాఖండ్.

**అడవులలో కట్టిన దేవాలయాలు:** కొన్ని అడవులలో ఆయా దేవతామూర్తుల లక్షణాలను బట్టి, మహిమలను బట్టి వాటిని కట్టారు.


**నదీతీరాలలో ఆలయాలు:** ఇవి అసంఖ్యాకంగా ఉన్నాయి. ప్రఖ్యాత ఆలయాలన్నీ నదీతీరాలలో, సముద్రతీరాలలో, కొండల మీద ఉన్నాయి.


నాగర, చోళ, హోయసాల, పల్లవ.. అంటూ అనేక వాస్తు, శిల్ప కళాశైలుల గురించి మనం వింటాం. అది మన శిల్పుల, వాస్తు శిల్పులు ప్రదర్శించిన వైవిధ్యానికీ, సృజనాత్మకతకు మాత్రమే ఉదాహరణలు కావు. ఆయా ప్రాంతాల శీతోష్ణ పరిస్థితులను బట్టి కూడా ఆయా శైలులు రూపుదిద్దుకున్నాయి. అందులోని పూజావిధానం మౌలికంగా ఒకే సంప్రదాయానికి చెందినదే అయినా స్థానీయత కూడా చోటు సంపాదించుకుంటూ ఉంటుంది. ఆ ప్రాంతంలో దొరికే పండ్లు, పంటలే ఆయా ఆలయాలలో నైవేద్యాలుగా అమరిపోతూ ఉంటాయి. అక్కడ ప్రధానంగా దొరికే పుష్పాలే దేవుడికి ప్రీతిపాత్రంగా మారిపోతూ ఉంటాయి. అంటే భక్తులు ఏది ఇస్తే దానినే స్వీకరిస్తాడు దేవుడు. కానీ ఏ ప్రాంతంలో అయినా గర్భగుడిలో దేవుడిని చూసి చేతులెత్తి నమస్కరించడం సర్వసాధారణంగా కనిపించే సంప్రదాయం. చలి అధికంగా ఉండే ఉత్తర భారతంలో అర్చకులు అందుకు తగ్గ వస్త్రధారణలో ఉంటారు. దక్షిణాది కొన్ని ఆలయాలలో పురుషులు పైన వస్త్రంతో ప్రవేశించడం నిషిద్ధం.


ఉత్తర భారతదేశంలో ఎక్కువగా నాగరా వాస్తు శైలిలతో ఆలయాలు నిర్మించారు. పశ్చిమ బెంగాల్‌లో టెర్రాకోటా ఆలయాలు కనిపిస్తాయి. నవరత్న శైలి, పంచరత్న శైలి ఇక్కడ ఎక్కువగా కనిపిస్తాయి. తొమ్మిది లేదా ఐదు గోపురాలతో కట్టే గుడులు ఎక్కువ. దక్షిణేశ్వర్ నవరత్న శైలిలో నిర్మించిన గుడి. ఒడిశాలో కళింగ వాస్తు శైలి కనిపిస్తుంది. ఇందులో మూడు రకాలు. అవి విష్ణు, సూర్య, శివాలయాల నిర్మాణంలో ఉపయోగిస్తారు. గోవాలో ఆలయాల వాస్తు వేరు. ఇక్కడ చాలా గుళ్లు 500 ఏళ్ల లోపున నిర్మించినవే. వీటిలో చిత్రంగా నాగరి, ద్రవిడ, హేమద్‌పంథి వాస్తు శైలులు మిళితమై ఉంటాయి. అలాగే అటు ఇంగ్లిష్, ఇటు పోర్చుగీసు వాస్తు శైలులు కూడా చొరబడ్డాయి.

ఆకాశాన్నంటే గోపురాలతో, రెప్ప వాల్చనీయని సృజనాత్మకతతో, శిల్ప కళావైభవంతో ఉంటాయి, దక్షిణాది దేవాలయాలు. కలశం కూడా ఇక్కడ కనిపించే సంప్రదాయమే. 12వ శతాబ్దానికే గోపురాలు నిర్మించే సంప్రదాయం ఇక్కడ ఆరంభమైంది. ఒకటికి మించి గోపురాలు నిర్మించే సంప్రదాయం దక్షిణ భారతదేశంలో కనిపిస్తుంది. చిత్రంగా భారత్‌కు బయట కంబోడియాలో ఆవిర్భవించిన ఖ్మెర్ వాస్తు శైలిలోను ఇదే సంప్రదాయం ఉంది. అందుకు ఉదాహరణ అంకోర్‌వాట్.


కేరళ హిందూ దేవాలయాల వాస్తు శిల్పం, నిర్మాణ పద్ధతి కొంచెం భిన్నం. ద్రవిడ, పల్లవ, చోళ సంప్రదాయాల జాడలతో పాటు, అక్కడి శీతోష్ణ పరిస్థితుల కోసం కొంత భిన్నమైన శైలిని వారు ప్రవేశపెట్టుకున్నారు. అక్కడ వర్షపాతం అధికం. దానికి తగ్గట్టే ఆలయాల పైకప్పు నిర్మాణ పద్ధతి ఏర్పడింది. వర్షం నీరు నిలవ ఉండిపోకుండా జాగ్రత్త పడేందుకు వాలుగా ఉండే కప్పుల నిర్మాణం అక్కడ వచ్చింది.




విజయనగరం అడవులలో


నర్మద ఒడ్డున మహేశ్వరాలయం, మధ్యప్రదేశ్


Marching ahead with a mission
SPR
SCHOOL OF EXCELLENCE
"EDUCATION is the art of Making man ETHICAL"
-Swamy Vivekananda
Follow us on Social Platform
sprschoolofexcellencekamareddy | sprschool kamareddy | facebook.com/sprkmr
sprkmrd@gmail.com | sprschoolofexcellencekmr.com
Contact us : 9247004606 | 9866015678



# మన గుడులు 6.5 లక్షలు

మే 30, 2022 టెంపుల్స్ ఆఫ్ ఇండియా ఆర్గ్ ధర్మవికీ–ఐఐటీ బాంబే ఇచ్చిన సర్వే ప్రకారం భారతదేశంలో 6,48,907 హిందూ ఆలయాలు ఉన్నాయి. వారికి మొత్తం దొరికిన లెక్క 7.5 లక్షలు. పైన పేర్కొన్నవి ఆలయ లక్షణాలు కలిగి ఉన్నవి. బహుశా ధూపదీప నైవేద్యాలు జరుపుకుంటున్నవి కావచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో 47,152, తెలంగాణలో 28,312 ఉన్నాయని ఈ సర్వే చెబుతోంది. భారతదేశంలో ఉన్న గ్రామాలు 5,72,000. అత్యధికంగా తమిళనాడులో 79,154 ఆలయాలు ఉన్నాయి. దేశంలోనే అత్యధిక హిందూ దేవాలయాలు ఉన్న ఈ రాష్ట్రంలో హిందూ వ్యతిరేక పార్టీలు వరసగా ఎందుకు అధికారంలోకి వస్తున్నాయి? సనాతన ధర్మాన్ని అంత తీవ్రంగా విమర్శించే మంత్రులు ఉన్నా ఎవరూ నోరెత్తరు ఎందుకు? తరువాతి స్థానంలో మహారాష్ట్ర ఉంది. అక్కడ ఉన్న ఆలయాలు 77,287. ఆశ్చర్యకరంగా ఉత్తరప్రదేశ్‌లో 37,518 ఆలయాలే ఉన్నాయి. ఇందుకు కారణం ఊహించడం కష్టం కాదు. 2022లోనే స్టాటిస్టా విడుదల చేసిన హిందూ ఆలయాల సంఖ్య కూడా దాదాపు ఇంతే. ఆ సంస్థ ఇచ్చిన లెక్క ప్రకారం లక్షమందికి 118 వంతున ఆలయాలు ఉన్నాయి.

రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వారీగా ఇవీ హిందూ దేవాలయాల లెక్క. జమ్ముకశ్మీర్ (470), హిమాచల్‌ప్రదేశ్ (4,560), పంజాబ్ (4,827), ఉత్తరాఖండ్ (3,695), హరియాణా (10,329), ఢిల్లీ (5,367), రాజస్తాన్ (39,392), గుజరాత్ (49,995), మధ్యప్రదేశ్ (27,947), ఛత్తీస్‌గఢ్ (9,484), బిహార్ (29,748), ఒడిశా (30,877), బెంగాల్ (53,658), జార్ఖండ్ (14,680), కర్ణాటక (61,232), కేరళ (22,931), పుదుచ్చేరి (1201),. గోవా (1,855), డామన్ దయ్యు(186). అసోం (5,394), అరుణాచల్‌ప్రదేశ్ (96), మేఘాలయ (128), త్రిపుర (568), మణిపూర్ (441), మిజోరం (22), నాగాలాండ్ (43).సిక్కిం (87). దీ మ్యాప్స్ డెయిలీ అనే సైట్ లద్దాఖ్‌లోని ఆలయాలు 13 గా ఇచ్చింది. ఈ వెబ్ ఇచ్చిన మొత్తం హిందూ దేవాలయాల సంఖ్య 6,48,874.

నిజానికి హిందూ ఆలయాల గణన 1947కు ముందు ఒక పరిధిలో తీసుకోవలసి ఉంటుంది. 20వ శతాబ్దం ఆరంభంలో మరొక పరిధి వరకు సర్వేలో చేర్చుకోవాలి. ముస్లిం దండయాత్రలకు ముందు ఆ పరిధి ఇంకా పెద్దది. దక్షిణాసియాలో నేపాల్, బాంగ్లాదేశ్, పాకిస్తాన్, శ్రీలంకలలో ఆలయాలు ఎన్ని? అవి ఒకప్పుడు భారత్‌లో భాగాలే. ఆగ్నేయాసియా దేశాలు కంబోడియా, వియత్నాం, మలేసియా, ఇండోనేషియాలలోనూ హిందూ దేవాలయాలు ఉన్నాయి. అంటే అక్కడ గతంలో లేదా ఇప్పుడు హిందూధర్మం పరిఢవిల్లిందనే. అక్కడి గుడుల లెక్క ఎంత? ఇక కెనడా, ఫిజీ, ఫ్రాన్స్, గయానా, కెన్యా, మారిషస్, నెదర్లాండ్స్‌లలోను హిందూ దేవాలయాలు ఉన్నాయి. ఇంకా దక్షిణాఫ్రికా, సూరినాం, టాంజానియా, ట్రినిడాడ్, టొబాగో, ఉగాండా, ఇంగ్లండ్, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలలోను హిందూ దేవాలయాలు నిర్మించుకున్నారు. ఇవన్నీ గణిస్తే 2022 నాటి హిందూ ఆలయాల అసలు సంఖ్య తెలుస్తుంది.

– శ్రీరాం

# వరవీణా మృదుపాణి...



కురుక్షేత్ర యుద్ధం తరువాత వేదవ్యాసుడు మనఃశ్శాంతి కోసం అన్వేషిస్తున్నపుడు కనిపించిన ప్రదేశమే బాసర అని స్థల పురాణం చెబుతున్నది. ఆ మహా సంగ్రామం తరువాత తన కుమారుడు శుకుడు, ఇతర పరివారంతో తీర్థయాత్రలు చేస్తూ దండకారణ్యానికి వచ్చాడని ప్రతీతి. గౌతమి (గోదావరి) తీరంలోని ప్రశాంతత గమనించిన ఆ మహర్షి తపస్సుకు అనువైన స్థలంగా భావించాడు. శారదామాత ఆదేశానుసారం నిత్యం అనుష్ఠానవేళ నది నుంచి మూడు పిడికిళ్ల ఇసుకను తీసి ఒడ్డున పోయసాగాడు. అలా సైకత రాశులు మహాసరస్వతి, మహాలక్ష్మి, మహాకాళి మూర్తులయ్యాయి.

**సరస్వతీ త్వియం దృష్ట్వా వీణా పుస్తక ధారిణి**
**హంసవాహా సమాయుక్తా విద్యాదానకరీ మమ!**

తెలంగాణలోని బాసర, కశ్మీర్‌లోని సరస్వతి అమ్మవారి ఆలయాలకు దేశంలోనే ప్రత్యేకత ఉంది. వ్యాసుడు నివసించినందువల్ల ఆయన పేరు మీదుగా 'వ్యాసపురి'గా ప్రసిద్ధమైంది. తరువాత అదే బాసర అయిందంటారు. ఇక్కడి సరస్వతి అమ్మవారికే శ్రీజ్ఞాన సరస్వతి అని పేరు. ఇక్కడ ప్రసాదంగా పంచి పెట్టే పసుపు తింటే జ్ఞానం వస్తుందని నమ్ముతారు. వాల్మీకి రామాయణం ఈ క్షేత్రంలోనే రాశాడని బ్రహ్మాండ పురాణం చెబుతున్నది. అమ్మవారి ఆలయానికి సమీపంలో ఆదికవి పాలరాతి సమాధి కూడా ఉంది.

ఈ క్షేత్రంలో జ్ఞాన సరస్వతితో పాటు మరొక ఇద్దరు అమ్మవార్లు కూడా కొలువైనందున దీనిని త్రిశక్తి పీఠం అని కూడా వ్యవహరిస్తారు. సాధారణ శకం ఆరో శతాబ్దంలో కర్ణాటకకు చెందిన బిజయలుడు నందగిరిని (నాందేడ్, పొరుగునే ఉంది) పాలించినప్పుడు ఈ ఆలయాన్ని నిర్మించాడు. తురుష్కుల కాలంలో అన్ని దేవాలయాలలో మాదిరిగానే బాసరపైనా దండయాత్రలు జరిగాయి. ఆ దాడిలో వ్యాస ప్రతిష్ఠిత మహాలక్ష్మి, మహాకాళి విగ్రహాలు ధ్వంసమయ్యాయి. సరస్వతీ విగ్రహం మాత్రం చెక్కుచెదరలేదు. విద్యారణ్యస్వామి, హరిహర బుక్కరాయలుతో ఈ క్షేత్రాన్ని సందర్శించి ధ్వంసమైన విగ్రహాలను పునః ప్రతిష్ఠించి, సరస్వతి అమ్మవారికి మందిరం ఏర్పాటు చేశారు. ఈ ఆలయానికి సమీపంలోనే పర్వత గుహలో కుమారస్వామి తపస్సు చేసినందువల్ల కుమారచలం అని పేరు వచ్చింది. బాసర చుట్టూ ఇంద్ర, సూర్య, వ్యాస, వాల్మీకి, విష్ణు, గణేశ, పుత్ర తీర్థాలు పేరుతో ఎనిమిది ఉన్నాయి. బాసర అక్షరాభ్యాసాలకు పెట్టింది పేరు. ప్రతి మంగళవారు తేనెతో అభిషేకం చేస్తారు. అమ్మవారి ప్రసాదం తిన్న మూగవారికి మాటలు వస్తాయని కూడా నమ్ముతారు. దసరాలో ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి మొదలు నవమి వరకు 64 ఉపచారాలతో వైదిక విధానంలో అమ్మవారికి పూజలు జరుగుతాయి. మాఘ శుద్ధ పంచమినాడు సరస్వతి అమ్మవారి పుట్టినరోజు జరుపుతారు. అదే శ్రీ పంచమి.

ఇక్కడ వెలసిన లక్ష్మీదేవి కటాక్షం కోసం మాధుకర దీక్ష చేస్తారు. 3,5,7,9,11, 21 లేదా 41 రోజుల పాట దీక్షితులు గ్రామంలోనే భిక్షాటన చేస్తారు. వచ్చిన భిక్షను సరస్వతికి నమస్కరించి భుజిస్తారు.




Counselling Code : VBIT
VIGNANA BHARATHI
Institute of Technology
(A UGC Autonomous Institution, Approved by AICTE, Accredited by NBA & NAAC-A Grade, Affiliated to JNTUH)
Where Quality Matters...
Counselling Code : VBIT
UGC
Autonomous
Institution
NAAC
Taking
Engineering
Education
Towards
Innovation
B.Tech: CSE-240, ECE-240, EEE-120, IT-120, ME-120, CE-120
CSE- (AI & ML) - 60, CSE - (DS) - 60, CSE - (CS) - 60, CSBS - 60
P.G.: MBA - 120
M.Tech. (Communication Systems) 36
M.Tech. (Embedded Systems) 36
M.Tech.(CAD / CAM) 18
M.Tech. (Computer Science Engg) 36
M.Tech. (Electrical Power Systems) 18
M.Tech.(Power Electronics & Electrical Drives) 36
M.Tech. (Structural Engineering) 18
Salient Features
Established in 2004 by Swamy Vivekananda Educational Trust
A UGC Autonomous Institution
All B.Tech. Programs are Accredited by National Board of Accreditation (NBA)
National Assessment and Accreditation Council (NAAC) "A" Grade Institution
Research grants received by UGC, ISRO & DST
Exclusive Innovation and Incubation Activities
Industry Collaborated Academies | Centre of Excellence | Industry oriented Global certification courses
Exclusive Hostel Facility for Boys & Girls inside the Campus
The Principal,
Vignana Bharathi Institute of Technology, (V) Aushapur, (M) Ghatkesar, Medchal Dist, Telangana State - 501 301.
Ph : 7993453628, 7993453629. E-mail : principal@vbithyd.ac.in Website : www.vbithyd.ac.in



## సరస్వతి గుడి, కాళేశ్వరం (తెలంగాణ)

శ్రీమహా సరస్వతి ఆలయమని దీనికి పేరు. ఇక్కడి శివాలయంలోనే అమ్మవారు వెలిసింది. గోదావరి, ఉపనది ప్రాణహిత సంగమించే స్థలంలో ఈ గుడి ఉంది. అమ్మవారిని అంతర్వాహిని పేరుతో కూడా ఆరాధిస్తారు. ఒకే పానవట్టంలో రెండు లింగాలు (కాళేశ్వర, ముక్తేశ్వర) ఉన్నందున ఆలయానికి ఈ ప్రత్యేకత.



## విద్యా సరస్వతి ఆలయం

(వర్గల్) తెలంగాణ

కంచి పీఠం నిర్వహణలోని ఆలయం. వర్గల్ కొండ మీద నిర్మించిన ఆలయాల సముదాయంలో ఇది ఉంది.



## దేశమే 'భారతి'

దేశం పేరు భారతదేశం. భారతి అంటే సరస్వతి. భక్తులు, పర్యాటకులు అందిస్తున్న సమాచారం మేరకు దేశంలో దాదాపు 1500 సరస్వతా మాత గుడులు ఉన్నాయి. పశ్చిమ బెంగాల్, బిహార్, జార్ఖండ్‌లో వీటి సంఖ్య ఎక్కువ. వాటిలో విశేష ఖ్యాతి ఉన్న గుడి గడగ్ (కర్ణాటక) సరస్వతి అమ్మవారి ఆలయం. జపాన్, ఇండోనేసియా, బర్మా, కంబోడియా, థాయ్‌లాండ్, టిబెట్‌లలో కూడా సరస్వతి అమ్మవారి ఆరాధన ఉంది.





### సరస్వతీ ఆలయం, మానా (ఉత్తరాఖండ్)

సరస్వతి అమ్మవారు ఇక్కడే పుట్టిందని చెబుతారు. సరస్వతి నది పాయ కాలకాయి ఇక్కడ పర్వతాల మధ్య ప్రవహిస్తూ ఉంటుంది. ఆ ప్రవాహం ఒడ్డున, బద్రీనాథ్‌కు మూడు కిలోమీటర్ల దూరంలో అందమైన కొండ మీద నిర్మితమైన చిన్న మందిరమిది. ఇక్కడ అమ్మవారి దర్శనంతో ఆమె స్వయంగా ఆశీర్వదించి నట్టేనని నమ్ముతారు. ఇక్కడి అమ్మవారి చేతిలో ఉండే ఏడు తీగల వీణ నుంచే సంగీతం, సాహిత్యం, మాట వచ్చాయని చెబుతారు.



కొత్తగా కట్టిన పీఠం

కూల్చిన పీఠం

### సరస్వతి శ్రీపీఠం/శారదా పీఠం, జమ్ముకశ్మీర్

అధీన రేఖ సమీపంలో ఈ ఆలయం ఉండేది. 5000 ఏళ్ల నాటి ఈ క్షేత్రం వేదాభ్యాసానికి ఇది ఒకనాడు కేంద్రం. దక్షయజ్ఞం సమయంలో జరిగిన ఘటనలో అమ్మవారి కుడిచేయి పడినందుకు ఇది శక్తిపీఠం కూడా. నీలమాత పురాణంలో ఈ ఆలయం వివరాలు న్నాయి. ఆదిశంకరులు సర్వజ్ఞాన పీఠం గౌరవం పొందినది ఇక్కడేనని చరిత్ర. శంకరులు తమ ప్రపంచసార సంగ్రహం రచనను ఈ అమ్మవారికే అంకితం చేశారు. కశ్మీర్ పండిత్‌లు మార్తాండ సూర్యాలయం, అమర్నాథ్ హిమలింగం, శారదాపీఠం పరమ పవిత్ర క్షేత్రాలుగా భావించేవారు. దేశ విభజన భారతీయతకు చేసిన నష్టానికి ఇదొక ఉదాహరణ. ఆక్రమిత కశ్మీర్‌లోని నీలమ్ లోయలో ఈ గుడి ఉంది. కానీ భారత భూభాగంలోని కశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో తీత్వల్ అనే చోట ఆలయాన్ని పునరుద్ధరించి మార్చి 23,2023న కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభించారు.


... Enter to Learn - Leave to Serve ...
AKVK ONGOLE
ఆంధ్రకేసరి విద్యాకేంద్రం
జూనియర్, డిగ్రీ & పి.జీ. కళాశాల
(విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్, న్యూఢిల్లీకి అనుబంధము)
ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర, అంజయ్య రోడ్, ఒంగోలు. www.akvk.in
ఫోన్: 08592-233077, 221349, సెల్: 83310 41187, 88, 89
AKVK
PRIVATE COLLEGE
ఇంటర్మీడియట్ కోర్సులు
M.P.C C.E.C
Bi.P.C H.E.C
M.E.C M.L.T
డిగ్రీ కోర్సులు
B.Sc B.C.A
B.Com B.A
పి.జి. కోర్సులు
M.Sc
M.Com
ANU Distance Education
HOSTEL Facility Available
BUS Facility Available
ఎగ్జిక్యూటివ్ కమిటీ
జనరల్ బాడీ మెంబర్లు
President : Sri Mandava Nageswara Rao
Secretary & Correspondent : Sri Pallapu Chenchu Ramaiah
Treasurer : Sri Condoor Rajesh
Vice President : Dr. L. Suneel Kumar Reddy
Joint Secretary : Dr. Abbaraju Amrutha Valli Devi
Principal : Sri K. Venkateswara Reddy

# సరస్వతీ ఆలయాలు



## శారదాంబ, శృంగేరి (కర్ణాటక)

శృంగేరిలో తుంగ నది ఒడ్డున, సహ్యాద్రి శ్రేణులలో ఈ ఆలయం ఉన్నది. శంకర భగవత్పాదులు స్థాపించిన నాలుగు మఠాలలో శృంగేరి ఒకటి. తన శిష్యుడు సురేశ్వరాచార్యను పీఠాధిపతిగా నియమించారు. ఇక్కడి అమ్మవారి ఆలయాన్ని శంకరులే ప్రతిష్ఠించారని చెబుతారు. ఇన్ని అంశాలతో ఈ ఆలయానికి గొప్ప ప్రాముఖ్యం వచ్చింది. పైగా అద్భుత శిల్ప సంపదతో అలరారుతూ ఉంటుంది.

### దక్షిణ మూకాంబిక (కచేరిపాడి, కేరళ)

ఇక్కడ విజయదశమికి పిల్లలకు అక్షరాభ్యాసం చేసే సంప్రదాయం ఉంది. ఐదు వందల ఏళ్ల క్రితం మూకాంబిక భక్తుడు పేరావూర్ తాంపూరన్ ఈ ఆలయం నిర్మించాడు.

### అరుల్మిగు (తమిళనాడు)

మొదట ఈ క్షేత్రం పేరు అంబాళ్‌పురి. శివుడు పార్వతిని వివాహం చేసుకోవడానికి వీలుగా గంగ ఈ క్షేత్రానికి వచ్చిందని అంటారు. శాప విమోచనం కోసం యమున కూడా వచ్చిందని స్థలపురాణం. రాజరాజ చోళుడు ఈ గ్రామాన్ని ఒట్టకుథారర్ అనే కవికి దానంగా ఇచ్చాడు. అందుకే దీనిని కూత్తనూర్ అని కూడా పిలుస్తారు.

### మూకాంబికా (కొల్లూరు, కర్ణాటక)

ఇది ఉడిపికి 80 కిలోమీటర్ల దూరంలో కొడచాద్రి కొండ మీద ఉన్నది. జ్యోతిర్లింగం ఆకృతిలోని ఈ అమ్మవారిని శక్తిగానే పూజిస్తారు. కర్ణాటకలో ముక్తి స్థలాలుగా చెప్పుకునే ఏడు క్షేత్రాలలో ఇది ఒకటి. సాధారణ శకం 1481 నుంచి ఈ గుడి చరిత్ర తెలుస్తున్నది.

### పంచిక్కాడు దక్షిణ మూకాంబిక(కేరళ)

కొట్టాయంకు సమీపంలో ఉంది. ఒక్క దసరాలోనే కాదు, ఇక్కడ సంవత్సరమంతా పూజలు జరుగుతాయి. ఇక్కడ పెరిగే ఒక రకం తీగ చాలా ప్రసిద్ధి. దీనినే సరస్వతి ఆకు అంటారు. ఇది అమ్మవారి విగ్రహం వద్దనే ఉంటుంది. అలాగే నీటి ఊట. ఈ నీరు నిరంతరం అమ్మవారిని అభిషేకిస్తూ ఉంటుంది. మండు వేసవిలో కూడా ఇలాగే ఉంటుంది. ఈ గుడిలో ఇంకా అనేక అద్భుతాలు కనిపిస్తాయి.

### సావిత్రిదేవి ఆలయం, పుష్కర్ (రాజస్తాన్)

అజ్మీర్‌కు సమీపంలోని ఈ క్షేత్రాన్ని పుష్కరాజ్ తీర్థరాజ్ పుష్కర్ అంటారు. మూడు వేల అడుగుల ఎత్తున ఒక కొండ మీద ఈ ఆలయం ఉంది. ఈ ఆలయాన్ని మహారాజా అజిత్‌సింగ్ మార్వార్ 16వ శతాబ్దంలో పునరుద్ధరించాడు. సరస్వతి లేదా సావిత్రి అమ్మవారితో కలసి బ్రహ్మదేవుడు తపస్సు చేసిన చోటే ఈ గుడి ఉందని భక్తులు నమ్ముతారు.

### చొట్టానిక్కార భాగ్యవతి ఆలయం (కేరళ)


సరస్వతి అమ్మవారిని రాజరాజేశ్వరి దేవిగా లేదా ఆదిపరాశక్తిగా ఆరాధిస్తారు. బంగారు ఛాయలో భాగ్యవతిగా కూడా పిలిచే అమ్మవారి విగ్రహం ఎత్తు దాదాపు ఐదడుగులు. ముగ్గురమ్మలు ఒక్కటే అని చెప్పే తత్త్వం ఈ గుడిలో చూడవచ్చు. ఉదయం వేళ సరస్వతి మాతగా, మధ్యాహ్నం దుర్గామాతగా, సాయంత్రం వేళ లక్ష్మీమాతగా భక్తులు కొలుస్తారు. ఇది ఎర్నాకులానికి దగ్గరలోనే ఉంది.

### కుమారనల్లూర్ దేవి గుడి, కొట్టాయం (కేరళ)

ఇక్కడ సరస్వతి అమ్మవారిని ఐదు పేర్లతో పిలుచుకుంటూ వివిధ రకాలుగా ఆరాధిస్తారు. కేరళలో ప్రసిద్ధి గాంచిన 108 భాగ్యవతి ఆలయాలలో ఇదొకటి. భాగ్యవతి ఆలయాలను పరశురాముడు ప్రతిష్ఠించాడని చరిత్ర. కొట్టాయం పరశు రామ క్షేత్రం కూడా. ఈ ఆలయానికి 2400 సంవత్సరాల చరిత్ర ఉంది. సరస్వతి, లక్ష్మి, పార్వతి, దుర్గ, వనదుర్గ పేర్లతో ఇక్కడ అమ్మవారిని ఆరాధిస్తారు. కాత్యాయని దేవి ప్రధాన దేవత. పరశురాముడు స్థాపించిన 32 బ్రాహ్మణ గ్రామాలలో కుమారనల్లూర్ ఒకటిగా ప్రసిద్ధి.

### నీల్ సరస్వతి గుడి, బేల్వా (కతీహార్, బిహార్)

బేల్వాలోని ఈ గుడిని కతీహార్ నీల్ సరస్వతి గుడి అంటారు. బెంగాల్ సరిహద్దులలో ఉంది. ఇక్కడ మహాకవి కాళిదాసును కూడా ఆరాధిస్తారు. కాళిదాసు సరస్వతి సాక్షాత్కారం పొందినది ఇక్కడ అని నమ్మకం. వసంత పంచమికి భారీ ఉత్సవం నిర్వహిస్తారు.



## శారదాదేవి ఆలయం, మాయిహార్ (మధ్యప్రదేశ్)

మాయిహార్ అంటే అమ్మవారి కంఠహారం అని అర్థం. ఆ హారం ఇక్కడ పడిందని ఒక నమ్మకం. ఇది పార్వతి పేరున పిలిచే 51 శక్తిపీఠాలలో ఒకటి. ఖజురాహో సమీపంలో త్రికూట పర్వతం మీద (1063 మెట్లు) ఈ ఆలయం ఉంది. క్రీస్తుశకం 502 సమయంలో ఈ ఆలయం నిర్మించారు.

– జాగృతి డెస్క్

# MB 83 స్నేహ హస్తం సొసైటీ

**(Registered under TG Govt. No. 255 / 2021)**
**Durga Towers, 5-6-275, Saraswathi Nagar, Nizamabad**

**Honorary Chairman : S. Srininvasa Chary**





## దీపావళి శుభాకాంక్షలు

1983, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో సంచలనం, అతి తక్కువ సమయంలో వచ్చిన రాజకీయ మార్పు. అదే సంవత్సరం 10 వ తరగతి పూర్తి చేసుకున్న 1983 మాణిక్ భవన్ (MB) పాఠశాల పూర్వ విద్యార్థులు, ఎన్నాళ్ళో వేచి చూస్తున్న ఉదయం...అమ్మవారి అనుగ్రహం తోడై ఇందూరులో MB 83 స్నేహ హస్తం సొసైటీ స్థాపనకు 25.07.2021 ఊర పండుగ రోజు MG ఫంక్షన్ హాల్ వేదిక అయింది. తమతో చదివిన స్నేహితుల హితం కోరి, తోబుట్టువులై వారి బాధల్లో, భయాల్లో, అవసరాల్లో, కష్టాల్లో మనసా వాచా కర్మణా స్నేహ హస్తం అందించే క్రతువు ప్రారంభం అయింది. వీరిలో కొంతమంది ఔత్సాహిక స్నేహితుల ఆలోచనను ఆచరణ సాధ్యం చేయడానికి మిగతా 80 పై చిలుకు స్నేహితులు అందరు ఈ క్రతువులో భాగం పంచుకోవడం ముదావహం.

ఈ స్నేహ హస్తం క్రతువులో ప్రధాన రుత్వికులు డాక్టర్ శ్రీనివాస చారి గారు (Associate Director, DRDL, HYD) మరియు అందరివాడు, అందరి హార్దిక, ఆర్థిక నేస్తం శ్రీ జాలిగం మధుసూదన్ వర్మ గారు (AROMA KITCHEN, HYD ROAD, NZB) అధ్యక్షులు. వీరిద్దరి దార్శనికత మరియు ప్రతి ఒక్క స్నేహితుడి ఆదరణతో ఇప్పటి వరకు నాల్గవ సంవత్సరంలోకి అడుగిడుతూ10 మంది తోబుట్టువు లాంటి తన ఆత్మీయ స్నేహితులకు స్నేహ హస్తం అందించడం విశేషం. ప్రతి ఒక్క 1983 మాణిక్ భవన్ స్నేహితుల కృషి అభినందనీయం.

ఈ క్రతువులో ముఖ్య భూమిక వహించి, తన దార్శనికతతో ముందుండి స్నేహ మార్గం సుగమం చేసిన శ్రీమాన్ జాలిగం మధుసూదన్ వర్మ గారు అధ్యక్షులుగానే కాకుండా, బాధ్యతతో అందరివాడై సొసైటీకి ఆర్థిక, హార్దిక నేస్తం అయ్యారు. వీరే కాకుండా పేరు పేరునా ప్రతి ఒక్క స్నేహ హస్తం సొసైటీ సభ్యులు సంపూర్ణంగా అభినందనీయులు.

అందరి శ్రేయస్సు కోరుతూ...,
Team MB83,
స్నేహ హస్తం సొసైటీ, ఇందూరు.

| President : | Secretary: | Treasurer: |
|---|---|---|
| J.Madhusudan Varma | N.S.N. Swamy | M Ravinder Rao |
| 98852 24325 | 94902 90029 | 94902 09555 |




**అయోధ్య, యాదగిరిగుట్ట ఆలయాల నిర్మాణం, వాటి నేపథ్యం, జరిగిన ప్రచారం కొన్ని కొత్త విషయాలు, పదాలు దేశం ముందుకు తెచ్చాయి. గుడికి ఒక స్థపతి ఉంటారన్న విషయం అందులో ఒకటి. గుడి రూపకల్పనలో, నిర్మాణంలో స్థపతి స్థానం ఏమిటి? వారి పనితీరు ఎలా ఉంటుంది?**

ప్రతివారు గుడికెళ్లి దేవుణ్ణి దర్శించుకుంటారు. కొందరు మూల విరాట్టును దర్శించడంతో అయిపోయిందనుకుంటారు. అభిరుచి ఉంటే గుడి కళాత్మకతను కాస్త పరికిస్తారు. కానీ, అంత అద్భుత సృష్టి వెనుక ఉన్నదెవరు అన్నది పట్టించుకోరు. స్థపతి ఉన్నారని చాలామందికి తెలియదు. యాదాద్రి చేసిన తరువాత నేనంటే ఎవరో తెలిసింది. అందుకు అంతకుముందు నాకున్న (సినీ కళాదర్శకుడు) నేపథ్యం కొంత కారణం కావచ్చు. దాని తరువాత భద్రాచలం, వేములవాడల ఆలయాలకి కొంత సేవ చేశాను. స్థపతికి గుడి నిర్మాణ విజ్ఞానం, విగ్రహశాస్త్రం రెండూ తెలిసి ఉండాలి. వారు విగ్రహాలు చెక్కరు. శాస్త్రాలు చూస్తారు, కాగితాల మీద ఆకృతులు గీస్తారు. గుడులు కట్టే నిపుణులని తీసుకొచ్చి చెక్కిస్తారు. స్థపతి కావడానికి ఏ సంస్థలో చదువుకున్నా చిత్రలేఖనం తప్పనిసరి. ప్రతిష్ఠించే విగ్రహం కొలతలు చాలా ముఖ్యం. నిర్మాణానికీ, శాస్త్రానికీ మధ్య స్థపతి అనుసంధానం చేస్తాడు. స్తంభం ఎత్తు, లోపల చతుర్భుజ కూడలి ఎంత? ఇవి స్థపతి నిర్దేశిస్తాడు. స్థపతి కోర్సులో చేరాలని అనుకున్నా, అవకాశం రాలేదు. చిన్న కోర్సు మాత్రమే చేశాను. సర్టిఫైడ్ స్థపతిని కూడా కాదు. కానీ నాకు క్షేత్ర స్థాయిలో అనుభవం సాధించే అవకాశం ఎక్కువ వచ్చింది.

**ఈ రోజులలో స్థపతి కావాలని మీరు కోరుకోవడం వెనుక ప్రేరణ ఏది?**

ఆలయవ్యవస్థతో జీవితం సాగాలని చిన్నతనం నుంచి కోరిక. మనం గుడికెళ్తాం. దేవుణ్ణి వరాలు కోరుకొని వచ్చేస్తాం. కానీ, గర్భాలయం ఏమిటి? ధ్వజస్తంభం ఎందుకు? చుట్టూ ప్రాకార మండపాలు ఎందుకు? ఎందుకు ఈ విమానాలున్నాయి? వీటి లెక్కలేమిటి? అసలు ఇదంతా ఎవరు చేస్తారు? ఇంకొకటి. ఏ రాయితో చెక్కుతారు? విగ్రహానికి ఏ రాయి వాడతారు? ఇవీ నా ప్రశ్నలు. ఇదంతా స్థపతి సేవే. కానీ స్థపతి ఎవరో ఎక్కడా రాసి పెట్టి ఉండదు. గుడి కట్టిన తేదీలు, నాటి రాజుల పేర్లు మాత్రమే ఉంటాయి. ఈ ప్రయాణంలోనే చినజీయర్ స్వామివారిని కలిశాను. 'సమతామూర్తి' ప్రణాళికలో చేరమన్నారు. స్థపతి ప్రాధాన్యం నాకు చెప్పినవారు జీయర్‌స్వామి వారే. నీవు ఒక చిన్న చిత్రం వేసినా, అది శాస్త్రం పరిధిలో ఒదిగిపోవాలని చెప్పారు. స్వామి సలహాతోనే రఘునాథ మహాపాత్ర (ఒడిశా), ముఖేశ్



# ఆలయ నిర్మాణ రీతులు అనుభూతిని ప్రసాదిస్తాయి!

యాదగిరిగుట్ట ఆలయ పునర్నిర్మాణంతో తెలంగాణకు వచ్చిన ఖ్యాతిలో కొంత భాగం ఆనందసాయికి దక్కుతుంది. ఆ నిర్మాణానికి సాయి 'చీఫ్ ఆర్కిటెక్ట్'. ఆయన అధికారికంగా స్థపతి కాదు. ఆ మాట ఆయనే చెబుతారు కూడా. కానీ ఆగమశాస్త్రాల మీద సాధించిన పట్టు, 'సమతామూర్తి' నిర్మాణంలో ఆర్జించిన అనుభవం, సహజంగా ఉన్న కళాదృష్టి, శిల్ప సౌందర్యం మీద ఉన్న గాఢ అనురక్తి ఆయనను పలు ఆలయాలవారు ఆహ్వానించేటట్టు చేశాయి. ఆలయాల నిర్మాణంలో భాగస్వామి అయిన తరువాత అంతవరకు పేరు తెచ్చిన సినీ కళాదర్శకత్వానికి ఆయన స్వస్తి పలికారు. చినజీయర్ స్వామి వంటి వారి దగ్గర ఆధ్యాత్మికతకీ, ఆగమశాస్త్రాలకీ ఉన్న బంధాన్ని ఆకళింపు చేసుకున్నారు. రఘునాథ మహాపాత్రా, ముఖేశ్, సుందరరాజన్ వంటి స్థపతుల వద్ద పని చేసి, ఇప్పుడు పూర్తిగా ఆలయాల నిర్మాణం, రక్షణ, జీర్ణోద్ధరణ వంటి అంశాల మీద దృష్టి సారించారు. ఆలయాల మీద రూపొందించిన ఈ దీపావళి జాగృతి కోసం ఆనందసాయితో జరిపిన ముఖాముఖిలోని కొన్ని అంశాలు:

స్థపతి (చెన్నై) వద్ద చేరాను. యాదాద్రిలో సుందర రాజన్ స్థపతితో కలసి పని చేశాను.

**గుడి వాస్తు, ఇంటి వాస్తు ఒకటి కాదా? నిర్మాణ పద్ధతికీ, వాస్తుకీ వ్యత్యాసం ఉందా?**

గుడి వాస్తు, ఇంటి వాస్తు ఒకటి కాదు. అలాగే నిర్మాణ విధానానికీ, వాస్తుకీ చాలా తేడా ఉంది. ఇంటి వాస్తులో ఎత్తులు, దిక్కులు చూసుకుంటాం. సాధారణంగా ఇల్లు తూర్పు ముఖంగా ఉంటే మంచిది. దక్షిణ ముఖం కొందరికి సరిపోతుంది. ఇంతకీ దేవాలయం దగ్గర నుంచే ఇంటికొచ్చింది వాస్తు. దేవాలయ వాస్తును చూసి ఆ రోజుల్లో ఇల్లు కట్టుకున్నారు. ఊర్లలో ఇండ్లు పొడుగ్గా ఉంటాయి, వెడల్పుగా ఉండవు. ఆ రోజులలో ఇండ్లు కూడా ఆ ప్రకారంగా కట్టారు. మీరు ఏ మండువా ఇల్లు చూసినా గుడిలాగానే కనిపిస్తుంది.

**ఇది సాంకేతిక యుగం. వాస్తు మీద, గుడి నిర్మాణం మీద ఆధునిక సాంకేతిక వ్యవస్థ ప్రభావం ఎలా ఉంది?**

సాంకేతిక పురోగతి తరువాత చాలా మారిపోయింది. కావలసిన ఆకృతి కాగితం మీద అచ్చొత్తడం, నేరుగా రాయిమీద పెట్టి మార్కింగ్ చేసుకోవడం. ఇక్కడ స్కేలింగ్ అక్కరలేదు. ఒకప్పుడు స్థపతులు చాక్‌పీస్‌తో



చోళ శిల్ప శైలి

మార్కింగ్ చేసేవారు. ఒడిస్సా స్థపతులు ఇప్పటికీ సంప్రదాయ పంథాలోనే నడుస్తున్నారు. ఆ విధానంలో విగ్రహమైనా, స్తంభమైనా చెక్కాలంటే ఒకరిద్దరే పనిచేస్తారు. ఐదుగురు పనిచేయరు. వాళ్లిద్దరు ఆ పనికి అంకితమైతే మూడు నెలల్లో ఒక స్తంభం సిద్ధమవుతుంది. అదే యంత్రసాయం తీసుకుంటే ఒకటిన్నర నెలలో పూర్తవుతోంది. ఈ రోజు అందరూ యంత్రాలతో చేస్తున్నారు. కానీ ఒడిశాలో వాళ్లు చేతితోనే రాతి మీద ఆకృతి గీస్తారు. అసలు గుడి మొత్తం ఆకృతినే వారు గీస్తారు. నేను కూడా రఘునాథ మహాపాత్ర ద్వారా ఆ పద్ధతి నేర్చుకున్నాను. అది నా అదృష్టం. ఇలాంటి విద్యలో ఒక గురువు దొరకడం సులభం కాదు. యాదాద్రికి అలా సంప్రదాయ పంథాలోనే చేశాను.

**గుడి నిర్మాణంలో ప్రధానంగా వచ్చే అంశాలు ఏమిటి?**

ప్రధానంగా ప్రతిష్ఠించే దేవుని విగ్రహాన్ని చూస్తారు. ఆయన గురించి స్థలపురాణం ఏం చెప్పిందో పరిశీలిస్తారు. స్థల పురాణం ఆధారంగా గుడి కట్టాలి. యాదాద్రికి ఒక స్థల పురాణం ఉంది. యాదమహర్షి అక్కడ ఉన్నాడని చెబుతారు. నిజానికి అక్కడ పూర్వమే ఒక ఆలయం ఉంది. ఆ గుడి, దాని పరిసరాలు ఎలా ఉండాలో చూస్తారు. ప్రసాదం పోటు ఏ దిక్కున ఉండాలి, రథాలు తిప్పడం, మండపాలు ఏవేవి కావాలనేది చూస్తారు.

**గుడి స్వరూపం, అందులోని భాగాలు, వాటి పేర్లు గురించి కొంచెం చెప్పండి. గర్భాలయం... ఇలాంటి పదబంధం ఏమిటి?**

గర్భాలయంలో స్వామివారి విగ్రహం ఉంటుంది. స్వామివారి విగ్రహం 7 అడుగులు అనుకుంటే, ఆ కొలత మేరకు స్వామివారి జన్మనక్షత్రం ఆధారం చేసుకుంటారు. నరసింహస్వామి అంటే స్వాతి నక్షత్రం. ఆ ప్రకారంగానే లెక్కలు వేసుకుని గర్భాలయ ఆకృతిని రూపొందించుకుంటాం. గర్భాలయం ఆధారంగా ముఖమండపాన్ని రూపొందిస్తాం. మొదట అర్ధమండపం, ఆపై ముఖ మండపానికి వస్తాం. ఇంటికి వసారా మాదిరిగానే భక్తులు ముందర కూర్చోడానికి ఒక అలంకార మండపం, దాని తర్వాత ఒక ధ్వజస్తంభం, గోపుర నిర్మాణానికి పథక రచన జరుగుతుంది. గర్భాలయం కొలతలను బట్టి ధ్వజస్తంభం ఎక్కడికి రావాలనేది ఉంటుంది. గర్భాలయంపైన ఉన్న విమానం ధ్వజస్తంభం దాటకుండా చూసుకుంటారు. నాలుగు పక్కల నాలుగు గోపురాలు నిర్మాణమవుతాయి. గోపురాల్లో మహారాజ గోపురం అంటాం. మహారాజ గోపురం అంటే 11 ద్వారాలు ఉంటాయి. గోపుర నిర్మాణం, దాని విధానం వేరు. మహారాజ గోపురం కట్టేటప్పుడు ఆ రోజుల్లో రాగి ఉపయోగించేవారు. దానితో గోపురానికి మెరుపులను తట్టుకునే శక్తి వస్తుంది.

**మహారాజ గోపురం ఎలా భిన్నం?**

గోపుర నిర్మాణంలో ఒక్కొక్క అంతస్తుగా నిర్మిస్తారు. ఒక్కొక్క దశను కాగితం మీద చిత్రిస్తాం. గోపురానికి 13,000 టన్నుల రాయి అవసరమవుతుంది. అంటే దగ్గరదగ్గర ఒక చిన్న కొండను జరుపుతున్నాం. ప్రపంచంలో పూర్తిగా రాతితో నిర్మించిన తొలి ఆలయం యాదాద్రి ఆలయం. తంజావూరు గుడి చూస్తే ప్రధానంగా గర్భాలయం, శిఖరం అలా కట్టారు. ఇక్కడ అలా కాదు గోపురం అన్నీ కలిసి వచ్చాయి. నిర్మాణ విధానంలో కూడా ద్రావిడ విధానాన్ని తీసుకున్నాం. కొంత కాకతీయ శిల్పం, పల్లవ శైలి అనుసరించాం. సాధారణంగా స్థపతులు ద్రావిడ శైలి తీసుకుంటే ఆ పంథాలోనే సాగిపోతూ ఉంటారు. కాకతీయ తీసుకుంటే ఆ పంథానే అనుసరిస్తారు. ఒకొక్కసారి హోయసాల శైలికి వెళ్లిపోతారు. అదే ఉత్తర భారతానికి వెళితే నాగర శైలిని అనుసరిస్తారు. వారు ఒక శైలితో మరొక శైలిని మిళితం చేయరు. ఉత్తర భారతదేశంలో చూస్తే గోపురాలు ఉండవు.

**చోళ వాస్తుశిల్పం, పాండ్య శిల్పశైలి, విజయ**

Knowledge for The Nation

VIJAYA BHARATHI
ENGLISH MEDIUM HIGH SCHOOL



II - 382, Society Colony,
MADANAPALLE - 517 325, Chittoor Dist.
Phones : 08571-223047 (O), 221047 (R)

PRINCIPAL : N. SETHU



**నగర, కళింగ అని ఇన్ని శైలుల నేపథ్యం ఏమిటి?**

అది కాలక్రమంలో వచ్చిన పరిణామం. ఒక చిత్రమైన విషయం ఉంది. ఆయా శైలులతో చెక్కిన శిల్పాలలో వాటి పోషకుడు లేదా నాటి పాలకుడి ముఖాలు ప్రతిబింబిస్తూ ఉంటాయని చెబుతారు పండితులు. ఆయన పని చూడడానికి అప్పుడప్పుడు వచ్చి వెళ్లేవారట. శిల్పులు చూసి చూసి ఆయన ముఖాకృతి శిల్పాలలోకి తెచ్చేవారు. ప్రతికాలంలో, ఒక్కొక్క రాజ్యంలో ఒకొక్క శైలి ఆవిర్భవించింది. అలాగే ఆ శైలులకు కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి. పల్లవ శైలిలో ఏనుగు శిల్పాలు ఎక్కువ. మహాబలిపురం అందుకు మంచి ఉదాహరణ. ద్రావిడ శైలిలో సింహాలు. పల్లవ శైలి సాధారణంగా ఉంటుంది. వీరు ఎక్కువగా ఉపయోగించినది నల్లరాయి. చాలా గట్టిది. ఎక్కువ నగిషీ అక్కరలేదు. ద్రావిడ శైలిలోనూ అంతే. తిరుపతిలో చూస్తే గొప్ప శైలి ఉండదు. ఉత్తర భారతదేశంలో కనిపించేది ఇసుకరాయి. నగిషీ ఎక్కువ. అయినా నిర్మాణం తొందరగా అయిపోతుంది.

**వైష్ణవం, శైవం, శాక్తేయ శాఖలకు చెందిన ఆలయాల నిర్మాణంలో వైరుధ్యం ఉందా?**

ఆలయాల నిర్మాణ విధానంలో చెప్పుకోదగ్గ మార్పులు ఏమీ ఉండవు. అంత పెద్ద వ్యత్యాసం కనిపించదు. ఏ ఆరాధనా పద్ధతికి చెందినా అన్ని ఆలయాల నిర్మాణం ఒకటే. గోపురాలు, ధ్వజ స్తంభాలు, విమానాలు ఒకేలా ఉంటాయి. శంఖ చక్ర నామాలు మారతాయి తప్పా మిగతావన్నీ ఒకేలా ఉంటాయి.

**వాతావరణ పరిస్థితులకీ, రాయికీ ఏమైనా సంబంధం ఉంటుందా?**

ఉత్తర భారతంవారు ఇసుక రాయి ఉపయో గించడం వెనుక అక్కడి శీతోష్ణ పరిస్థితులే కారణం. ఆ వాతావరణానికి ఆ రాయే సరైనది. నల్లరాయి అక్కడి వాతావరణానికి సరిపోదు. ప్రతీదానికి కూడా వాతావరణమే ప్రధానం. హాళేబీడు గుడి కూడా అలాంటిదే. దాని సంగతి అలా ఉంచితే దక్షిణ భారతంలో గుడులు చాలా దృఢమైనవి. శిల్పం, గుడి పగిలినా కూడా ముక్కలు ముక్కలుగా ఊడవు. అదే ఉత్తర భారతంలో ఇసుకరాయి శిల్పాలు పగిలిపోయి ఉంటాయి.

**విగ్రహాలు చెక్కడానికి కూడా యంత్రాలు వచ్చాయా?**

అందులో యంత్ర సాయం కొంతవరకే. శిల్పంగా మలిచే శిలకి ఒక ఆకృతికి తెచ్చుకునే వరకే. ఉదాహరణకు ఒక విగ్రహాన్ని చెక్కాలనుకోండి. అది ఐదు అడుగుల వెడల్పు, 10 అడుగుల ఎత్తు అనుకోండి. ఆ మేర రాయి తెచ్చుకొని దానికి మౌలిక దశగా ఒక ఆకృతి ఇవ్వడానికి సంప్రదాయ పద్ధతిలో అయితే రెండు నెలలు పడుతుంది. తరువాత విగ్రహం అసలు పని మొదలవుతుంది. యంత్రంతో ఏ పరిమాణంలో విగ్రహం కావాలో ఆ మేరకు రాయిని యంత్రం కోసి ఇస్తుంది. యంత్ర సాయం ఉన్నా అది అంత సులభం కాదు. ఇంకా చెప్పాలంటే అదీ ఒక కళే. కానీ గుడి శిల్పశాస్త్రంలో ప్రధానంగా

BALAKRISHNA HIGH SCHOOL
Recognised by Govt. of T.S., Nursery to Xth Class - English Medium
CBSE CURRICULAM Nursery to V Class
STATE SYLLABUS VI th Class to Xth Class

- Established in the year 2017, completed 5 years in education segment successfully
- This School is a place where roots for good and standard education takes place by practical and natural methods

"Education is the manifesstation of perfection already in man"
– swamy vivekananda

ADMISSIONS ARE IN PROGRESS

Bhudevi Hills, Allwyn Colony, Phase-II, Kukatpally, Hyderabad-500072, Email: pbkeducation@gmail.com
Website: schools.bkpotlapallilgroup.com
For details Contact : 84660 34171


పల్లవ శైలి

నేర్పించేది చేతితో విగ్రహాలు చెక్కడమే. దానినే తరువాత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అన్వయించు కుంటున్నారు. ఎందుకంటే అప్పటి శిల్పాల మాదిరిగా, స్తంభాల మాదిరిగా ఇప్పుడు చెక్కడం సాధ్యం కాదు. ఆ రోజుల్లో ఒక విగ్రహం చెక్కాలంటే, గుడి నిర్మాణం అంటే రెండు మూడు తరాలు పనిచేసేవి.

**మన ఆలయ గోపురాలు చూస్తే అంబరాన్ని చుంబిస్తూ ఉంటాయి. అంతంత నిర్మాణాలు, అంత కళాత్మకంగా ఎలా పూర్తి చేశారు శిల్పులు? వాళ్లు ఎంత శ్రమించారు?**

చాలా విశేషాలు ఉంటాయి. తంజావూరు గుడి చూడండి! ఆ గుడికి ఉపయోగించిన రాయి అక్కడది కాదు. దాదాపు 300 కిలోమీటర్ల దూరం నుంచి తీసుకొచ్చారు. ఎట్లా? ఒక సమయంలో రాయి కూడా తేలిక పడుతుంది. అలాంటి సమయంలో ఏనుగులతో మోయించారు. ఇసుక దిబ్బలు వేస్తూ ఉంటే వాటి మీద నుంచి ఏనుగులు ఆ భారీ శిలలను పైకి తీసుకుపోయేవి. అంతస్తు తరువాత అంతస్తు కట్టేవారు. ముందు గర్భాలయం పని చేసేసి, విగ్రహం పెట్టి కట్టేవారు. తరువాత క్రమంగా పైన బరువు పెరుగుతూ ఉంటుంది. ఆ లెక్క తోనే వాళ్లు చేశారు. ఇదంతా ఒక అద్భుతం. ఇప్పటి మన కట్టడాలకి అలాంటి మహాద్భుతాలు అన్న విశేషణాలను చేర్చలేం. దీనిని నేను అంగీకరిస్తాను.

**ఏమిటి తేడా?**

ఆ రోజుల్లో అంకితభావం ఆ కళాఖండాలను సృష్టించింది. తరాలూ కుటుంబాలూ నిష్ఠగా పనిచేశాయి. గర్భాలయంలో విగ్రహం అంటే, దానికి కొంతమంది ప్రత్యేకంగా ఉంటారు. గోపురం చెక్కేవాడు స్తంభాలు చెక్కలేడు. విగ్రహం చెక్కేవాడూ అంతే. ఒక్కొక్కరిది ఒక్కొక్క నైపుణ్యం. నిజానికి ఇప్పుడూ అంతే. విగ్రహాలు చెక్కే శిల్పులు వేరే. స్తంభాలు చెక్కేవాళ్లు వేరు.ఎందుకంటే విగ్రహాలు చెక్కేవారికి శరీర నిర్మాణ శాస్త్రం మీద ఏకాగ్రత ఉంటుంది. ముఖంలో శరీరంలో ఒక ప్రక్క ఎలా చెక్కారో, రెండో పక్క కూడా కచ్చితంగా అలాగే రావాలి. ముఖ కవళికలు అలాగే ఉండాలి. శిల్పికి ఇదొక సవాలు. అసలు విగ్రహాన్ని కాగితం మీద నమూనాగా చిత్రించేటప్పుడు కూడా ముఖంలోని భావాలు చాలా ప్రధానం. పైగా దేవుడి విగ్రహం సాధారణ మనుషులను పోలి ఉండదు. ఎక్కువ పరిమాణంలో ఉంటుంది. శరీరాకృతి తీర్చి దిద్దినట్టు ఉంటుంది. ముక్కు సూదిగా ఉంటుంది. ఇది అమ్మవారి విగ్రహాల్లో మరింత కొట్టొచ్చినట్టు ఉంటుంది.

**ఈ కళా రహస్యాలని ప్రస్తుత తరాలు ఎంతవరకు గ్రహించాయి? వేయి సంవత్సరాల క్రితం, గొప్ప సాంకేతిక పరిజ్ఞానం లేని రోజులలో వారు చూపించిన మార్మికత, కళాత్మకత, సృజనాత్మకత తరువాత తరాలకి ఎంతవరకు అర్థమైందనుకోవచ్చు?**

ఇక్కడ పోలిక పెట్టలేం. మన కాలంలో గణపతి స్థపతి ఉన్నారు. 80 సంవత్సరాలు ఈ వృత్తిలోనే ఉన్నారు. ఆయన కట్టిన గొప్ప నిర్మాణం భద్రాచలం మండపం. అదే బ్రహోత్సవ మండపం వంటివి అక్కడా అక్కడా ఇంకా ఉన్నాయి. అయినా అలా నిర్మించడం చాలా కష్టం. మనం కాగితం మీద గీయవచ్చు. ఆ కాగితం మీది ఆకృతికి వాస్తవరూపంలో సరిగా ఉందా? అంటే, అది దొరికిన శిల్పులను బట్టి ఉంటుంది. దొరికిన శిల్పి కూడా అంకితభావంతో చేయాలి. ఇప్పుడు ప్రజలు కూడా ఎక్కువకాలం నిరీక్షించడం లేదు. గుడి నిర్మాణం మొదలైతే తొందరలోనే అయిపోవాలి.

**గుడికి వాడే రాయి వంటి వాటిలో ఎలాంటి మార్పు వచ్చింది?**


ఆలయ నిర్మాణంలో కీలకం రాయి. మనకి కాంక్రీట్ కట్టు అప్పుడు లేదు. సిమెంటు, కాంక్రీటు వాడలేదు. ఎందుకు అంటే, అప్పుడు గుడి కడితే వెయ్యి సంవత్సరాలు ఉండాలని కట్టేవారు. వాళ్లు గుడి కట్టేటప్పుడు ఊరి జనమంతా అన్నదానం చేసేవారు. హోమాలు జరిగేవి. ప్రతి ఇంట్లో నిష్ఠగా ఉండేవారు. అలా ఆ గుడికి శక్తిని పెంచేవారు. గుడి కొన్ని తరాలకి సాంత్వన. ఏ కష్టమొచ్చినా గుడిలో కూచుంటారు. అంత ప్రకంపనలు ఉంటాయి గుడి అంటే. అది కావాలంటే రాయి ద్వారానే సాధ్యం. రాయితో కడితే ఎండాకాలంలో చల్లగా, వర్షాకాలం వేడిగా ఉంటుంది. శాస్త్రం ప్రకారం విగ్రహానికి వాడే రాయి గుడి నిర్మాణంలో ఉపయోగించరు. ఇప్పుడు గుడి నిర్మాణంలో కాంక్రీటు వాడుతున్నాం. నా అభిప్రాయం చెబుతున్నాను. మనకున్న గుళ్లు చాలా ఎక్కువ. ఉన్నగుళ్లని చూసుకుంటే గొప్ప. ఒకటి నిజం. ప్రాప్తం ఉంటేనే, ఉన్నవారే గుడిని కట్టగలరు.

**కోనేరు ప్రాధాన్యం ఏమిటి?**

నిజానికి కోనేరు గుడి వాస్తులో కీలకమే. కోనేరు అప్పట్లో అభిషేకాల కోసమే. ఇప్పుడు తిరుమల వంటి క్షేత్రం సహా చాలా గుళ్ల కోనేరులలో స్నానాలు చేస్తున్నారు. కాబట్టి తిరుమలలో అభిషేకానికి స్వచ్ఛమైన ఆకాశగంగ నీళ్లు తీసుకొస్తారు రోజూ. కొన్ని కోనేరులు చూస్తే వాటిలో ఒక నుయ్యి కూడా ఉంటుంది. ఆ నూతి నుంచి అభిషేకానికి నీరు తెస్తారు.

**నదీతీరంలోని గుళ్లు, సాగరసంగమం దగ్గర గుడులు చాలా ప్రసిద్ధి గాంచుతూ ఉంటాయి. కొండల మీద గుళ్లకూ అంతే ప్రతిష్ఠ, ఆకర్షణ ఉంటాయి. ఈ బంధం ఏమిటి?**

వాస్తుశాస్త్ర బంధమే. నది ఉంటే వాస్తు


పాండ్య శైలి


Making an impact
Vijay RV's Sai Vanamali
2 & 3 BHK Flats in gated Community Projects:
RV UDDIIPTA
At Karmanghat, ZP Road.
RERA NO- P02400004125
Work in progress
SILPA'S RV VIBHUMAN
At Kondapur
RERA NO- P02400004756
Work in progress
VIJAY RV'S SAI VANAMALI
At Miyapur.
RERA NO- P02400002943
Work in progress
RV AKSHOBHYA
At Bandlaguda jagir.
RERA NO- P02400000016
Ready to occupy
RV Vibhuman
Gated Community Villa Projects at:
RV SOMWRITA
At kismatpur,
TSPA junction.
RERA NO- P02400000002
Ready to occupy
RV KRISHANG
At Raviryal.
RERA NO- P02400007043
Work in progress
RV Krishang
RV NIRMAAN
PRIVATE LIMITED
R.V. Nirmaan private limited
E-mail: contact@rvnirmaan.com
Website: www.rvnirmaan.com
Phone: 040-23547487/6052
Contact: 8885548844, 9246503274



హోయసాల శైలి

అక్కరలేదు. నది పక్కన గుడి కడితే ఆ నదే వాస్తు. కొండపైన ఎక్కువగా నరసింహస్వామి గుళ్లు కనిపిస్తుంటాయి. వాటికి అలంకరణ అక్కరలేదు. ఆ దేవుడు గుహలలో ఉంటాడు. అసలు అలంకరణ లేదని కాదు. అది మనం చేసుకునేదే. అప్పుడు గుహలోకెళ్లి దండం పెట్టేవారు. గుడి చుట్టూ ఒక ఊరు ఉన్నప్పుడు జనాలు వస్తారు. గుడి ఎక్కడో ఉంటే రారు. కొన్ని రోజుల తరువాత గుడి ప్రాధాన్యం పెరిగినప్పుడు జనాలు ఎలాగూ వస్తారు. ఒక ఊరుని వ్యాపార కేంద్రంగా, విద్యాకేంద్రంగా మార్చేది దేవాలయమే. తిరుమల వేంకటేశ్వర స్వామివల్ల తిరుపతి అభివృద్ధి చెందింది. కాశీ అంతేకదా! మధురైలో ప్యాలెస్ ఉన్న కూడా ఊరు అభివృద్ధి కాలేదు. ఒక పరిపూర్ణ నగరంగా మారిందంటే మధుర మీనాక్షి గుడి వల్ల.

**ఆలయ నిర్మాణంలోనూ తూర్పు ముఖానికి చాలా ప్రాధాన్యం ఉంది. ఎందుకు?**

తూర్పులో ఉన్నప్పుడు సూర్యకిరణాలు వస్తాయి. అయోధ్య రామాలయం అలాగే కట్టారు. ఏదో ఒకరోజు సూర్యకిరణాలు లోపలికి వస్తాయి కూడా. అంతర్వేదిలో భీష్మ ఏకాదశి రోజు సూర్యకిరణాలు స్వామివారి పాదాలపైన పడతాయి. యాదాద్రిలో అయితే పడమర నుంచి కూడా కిరణాలు లోపలికి వస్తున్నాయి.

**కొన్ని మహోన్నత ఆలయాలు భూమి మీద ఉన్నాయి. ప్రధానంగా హిందూ దేవాలయాలు. కోణార్క, అంకోర్‌వాట్ వంటివి. అవి మానవ సృష్టేనా అనిపిస్తుంది. కానీ వాటిలో ఆరాధన నిలిచిపోవడం, పాడుబడడం వెనుక కేవలం నిర్లక్ష్యం, విదేశీ దాడులేనా? ధర్మానికి సంబంధించిన అంశాలు ఉంటాయా?**

ఒక ఆలయాన్ని కొన్ని తరాల పాటు నిర్వహించడం సాధారణ విషయం కాదు. గుడికి ఉండే ఖర్చు అలాంటిదే. భక్తులు డబ్బులు వేస్తారు. కానీ అన్ని గుళ్లలోను ఆ అవకాశం ఉండదు. పురావస్తు శాఖవారు కొంతవరకు చేస్తున్నారు. హిందూ దేవాలయాల పరిస్థితి గురించి ఆలోచించడం చాలా ముఖ్యం. మన విధి. కొన్నిచోట్ల నిర్మాణ పద్ధతి చాలా బాగుంటుంది. కానీ వాస్తు సరిగా ఉండదు. అలాంటి వాటిని సరిచేయాలి. కానీ గుడుల పతనానికి, జీర్ణోద్ధరణ అవసరం పడడానికి చాలా కారణాలు ఉన్నాయి. ధర్మాదాయ శాఖకు వెళ్లిన స్థపతులు, కేవలం గుళ్లు కట్టడం కాదు. అవి ఎందుకు? అని పరిశోధించాలి. అప్పట్లో రాజుల కలలో దేవుడు కనిపించి గుడి కట్టుమన్నాడని తెలిస్తే కట్టేసేవారు. ఇపుడు ఎవరు కడతారు? గుడి కట్టి సరిగా పోషించక పోతే ఆ దుష్ప్రభావం కొన్ని తరాల తరువాతైనా ఉంటుంది.

నాగర శైలి



గుడి కట్టడం కాదు, తరువాతి తరాలు పోషించేందుకు పథకాలు ఉండాలి. అలాంటి లోపాలకు పాల్పడినందు వల్లనే మహారాజులు కూడా ఒక్కొక్కసారి జీవితంలో చాలా ఘోరమైన పరిస్థితికి వెళ్లారు. కట్టేటప్పుడు, గోపురాలు, విమానాలలో కాసులు, బంగారం పెట్టేవారు. బియ్యం, నూకలు కూడా పెట్టేవారు. ఇవన్నీ కలశాలలో పెట్టేవారు. ఎందుకంటే ఊర్లో ఏమన్నా కష్టం వస్తే ఆ కలశంలో నుంచి తీసేవారు. ఏదొచ్చినా ఆ దేవుడు చూసుకుంటాడన్న నమ్మకం. 200 శాతం నమ్మకం.

**ఆలయం కడతారు, ఇంత చరిత్ర, ఈ భవిష్యత్తు ఇంత వైభవం వస్తోందని మొదటిరోజు వాళ్లు ఊహించారా? స్థలానికి ఏదైనా ప్రత్యేకత ఉంటుందా? 108 గుడులు ఉండేవంటే కంచి గురించి ఏమంటాం?**

గుడి ఎప్పుడు ప్రాచుర్యం పొందుతుందంటే ఒక మఠం ఉండాలి. అందులో స్వామి ఉండాలి. కాంచీపురం తీసుకుంటే ఆ మఠంలో ఆదిశంకరాచార్యులు మొదలు ఎందరో ఉన్నారు. అలాగే గురువు ఉంటారు. జీయర్లు తిరుమలలో ఉంటారు. వాళ్లు ఉంటేనే గుడి పూర్తి వైభవం చూస్తుంది.

**ఆలయాల రూపశిల్పిగా మన పురాతన ఆలయ నిర్మాణాల గురించి మీరు ఏర్పరుచుకున్న అభిప్రాయం ఏమిటి?**

జ: పురాతన హిందూ దేవాలయాల సౌందర్యం వాటి నిర్మాణ విధానం– ఆర్కిటెక్చర్. ఆ శిల్పాలు, ఆ స్తంభాలు చెక్కిన విధం అపూర్వం. అవే మనని ఏనాటివో మన ముందు తరాలతో మనచేత మాట్లాడిస్తాయి. ఈ ఆధునిక యుగంలో వాటి ఔన్నత్యం తెలుసుకోవాలన్న తృష్ణ లేదు. అయోధ్యకు వెళతారు. రాములవారు మంచి ఆకారంలో ఉన్నాడని అనుకుని ఊరుకుంటారు. ఆ గుడి, ఆ స్థితి వెనుక మర్మం తెలుసుకోవాలనుకోరు.

**ఒక్కొక్క భక్తుడికి ఒక్కొక్క అనుభవం కదా!**

నిజమే. ఎవరికైనా గుడి ద్వారా వచ్చే, క్షేత్రదర్శనం ద్వారా వచ్చే అనుభూతి ప్రధానం అంటాను. అనుభూతి అంటే చాలామంది ఆలయంలో ఉండగా అనుభవించామని చెప్పే ప్రకంపనలు. నా వరకు దేవుని అనుగ్రహం లేకుండా ఏ గుడికి వెళ్లే అవకాశం లేదనే అనుకుంటాను. ప్రాంగణంలో కొత్త అనుభవం వస్తుంది. తిరుమలలో వేయి కాళ్ల మంటపం అలాంటిదే. చాలా గొప్పది. కానీ చాలా సాధారణ కళాకృతి. పురాణాలు, ఆగమశాస్త్రాలు చెప్పినవి యథాతథంగా నిలిపి ఉంచాలి.

**దీని మీద కొంచెం వివరంగా చెబుతారా?**

తిరుమల తీసుకోండి. మనం కాపాడాలి. గుడి చుట్టూ ఉండే వీధులని మాడ వీధులు అంటారు. అక్కడ అర్చకులందరూ ఉంటారు. పక్కన పొలాలు ఉండేవి. ఆ గుడి కేంద్రంగా అదొక ఊరు. ఆ వ్యవస్థను అలాగే ఉంచాలి. మన దేవాలయాలను మనమే రక్షించుకోవాలి. మనమే వెళ్లి కడగాలి. ఉన్నవారు కూడా పిల్లలను విదేశీ టూర్లకు తిప్పడం కాకుండా చుట్టూ ఉన్న గుళ్లకు తీసుకెళ్లి చూపించడమూ ప్రధానమే. మనం దేవుడి అనుగ్రహంతో పుట్టాం. అది మరచిపోరాదు. ఇంతటి గుళ్లు మరెక్కడా లేవు. మనం ఇక్కడి నుంచి వెళ్లి అమెరికాలో గుడి కట్టేస్తే చాలా గొప్పదనుకుని చరిత్రకెక్కిస్తాం. మనకున్న గుడి వంటిది ఒకటి చాలు వారికి. ప్రపంచం ఏలేస్తారు. మొక్కుల పేరుతో గుడికి వెళ్లవద్దు. నిశ్చలమైన మనసుతో దైవదర్శనం కోసం వెళ్లాలి.

శ్రీరస్తు　　శుభమస్తు　　అవిఘ్నమస్తు

# శ్రీ పట్టాభి సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానము

కూకట్‌పల్లి గ్రామం & మండలం, మేడ్చల్ జిల్లా.



**శ్రీరామచంద్ర: శ్రిత పారిజాత: సమస్త కళ్యాణ గుణాభిరామ: ।**
**సీతా ముఖాం భోరుహ చంచరీకో నిరంతరం మంగళమాత నోతు ॥**

శ్రీ పట్టాభి సీతారామ స్వామి దేవాలయం 437 సంవత్సరాల పురాతనమయినది.
ఇక్కడ ఒకే పీఠముపై శ్రీసీతా లక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత సేవిత పట్టాభి రామచంద్ర స్వామి విగ్రహాలతో నిర్మింపబడినది.
గోల్కొండ సంస్థానంలో తానీషా పరిపాలనలో మంత్రులుగా పనిచేసినటువంటి అక్కన్న, మాదన్నలు కూడా ఈ ఆలయాన్ని సందర్శించి
వారి హయాములోనే ఈ ఆలయం నిర్మాణం జరిగిందని ప్రసిద్ధి.
తర్వాత ఈ ఆలయం శిథిలావస్థలో ఉన్న సమయంలో కూకట్‌పల్లి శాసనసభ్యులు గౌ॥ శ్రీ మాధవరం కృష్ణారావుగారు
2017 సం॥లో గ్రామపెద్దల సమక్షంలో ఈ మందిరాన్ని పునర్నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం జరిగినది.
మరలా 2022 సంవత్సరంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయరు స్వామి వారి కరకములచే
శ్రీ మాధవరం కృష్ణారావు గారి సమక్షములో ఈ ఆలయం పున:ప్రతిష్ఠించి ప్రాకార గోపురములతో సుందరముగా తీర్చిదిద్దబడినది.

**గౌ॥శ్రీయుత మాధవరం కృష్ణారావు గారు**
శాసన సభ్యులు - కూకట్‌పల్లి నియోజకవర్గం

**శ్రీ నాయినేని శ్రీనివాసరావు (తులసి) గారు**
(మాజీ చైర్మన్)

మోక్షదాయక క్షేత్రాలలో పురి ఒకటి. శ్రీ క్షేత్రం, శంఖు, నీలాచలం, నీలాద్రి, జగన్నాథపురి, పురుషోత్తమ ధామం తదితర పేర్లతో ప్రసిద్ధమైన ఈ పుణ్యస్థలి బ్రిటిష్ పాలకుల హయాంలో 'పురి'గా వ్యవహారం లోకి వచ్చింది. విష్ణు, మత్స్య, వామన, స్కాంద పురాణాలలో ఈ క్షేత్ర ప్రస్తావన కనిపిస్తుంది. ఈ క్షేత్రంలో దేవతామూర్తులు బలభద్ర, సుభద్ర జగన్నాథుడు అవతరణ నుంచి ప్రసాదం తదితర అంశాలలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. వేటగాడి బాణ ప్రయోగంతో శ్రీకృష్ణ భగవానుడు అవతారసమాప్తి చేసినప్పుడు ఆత్మస్వరూపమైన బ్రహ్మ పదార్థాన్ని అవంతీపురాధీశుడు ఇంద్రద్యుమ్నుడు దారు విగ్రహాలలో నిక్షిప్తం చేయించి ప్రతిష్ఠించాడని పురాణ గాథ.



# జగన్నాథస్వామీ! నయన

తనకు కలలో దేవదేవుడు సూచించిన మేరకు, సముద్రంలో తేలియాడుతున్న కొయ్యను సేకరించి, విశ్వకర్మతో విగ్రహాలను రూపొందించగా, బ్రహ్మదేవుడే వాటిని ప్రతిష్ఠింప చేశాడు. 192 అడుగుల ఎత్తున శంఖాకారంలోని ఆలయం శిఖర గోపురంపై సుదర్శనం చిహ్నంతో కూడిన జెండా (పతిత పావన పతాకం)ను నిత్యం మారుస్తారు. అది గాలికి వ్యతిరేక దిశలో కదులుతుంటుంది. గోపురంపై ఉన్న చక్రం శ్రీమన్నారాయణుడి చేతిలోని సుదర్శనంతో సమానమని, దానిని దర్శించినంతనే పాప విముక్తులవుతారని క్షేత్ర ప్రాశస్త్యం. దానిని ఎటునుంచి చూచినా అది మనవైపే చూస్తున్నట్లు అనిపిస్తుంది. గోపురంపై పక్షి సంచారం కనిపించదు. పగటివేళ సముద్రంపై నుంచి భూమికి, సాయంత్రాలు భూమి నుంచి సముద్రానికి గాలి వీచడం సహజం కాగా, జగన్నాథ క్షేత్రంలో వాతావరణం అందుకు భిన్నంగా ఉంటుంది. ఆలయానికి అత్యంత సమీపంలోనే సముద్రం ఉన్నా ఆలయం లోపలికి సాగరఘోష వినిపించదు.

## నవకళేబర ఉత్సవం

పన్నెండేళ్ల తరువాత రెండు ఆషాఢ మాసాలు (అధిక మాసం) వచ్చినప్పుడు దేవతా విగ్రహాలను పునః ప్రతిష్ఠిస్తారు. దానిని 'నవకళేబర' ఉత్సవం' అంటారు. జీవికి జరామరణాలు సహజం, అనివార్యమని, అందుకు పరమాత్ముడు కూడా అతీతుడు కాదని నిరూపించడమే ఉత్సవ పరమార్థంగా చెబుతారు. ఆ ఏడాది ఉగాది నాడు 'స్వామీ! ఈ ఏడాది నవకళేబర ఉత్సవం నిర్వహించనున్నాం' అని విన్నవించి, ఆయన అమోదం పొందుతారు. వసంత నవరాత్రులు ముగిసిన మరునాడు (చైత్రశుద్ధ దశమి) నుంచి విగ్రహా రూపకల్పనకు అవసరమైన కలప వృక్షాల కోసం అన్వేషణ మొదలవుతుంది.

జగన్నాథుడికి ఏటా డోలయాత్ర, ఝూలన్ యాత్ర, పవిత్రోత్సవం వంటి 13 రకాల ఉత్సవాలు నిర్వహిస్తున్నా ఆషాఢ శుద్ధ విదియ నాటి రథయాత్ర ప్రపంచ ప్రఖ్యాతి పొందింది. సాధారణంగా అన్ని ఆలయాలలో ఉత్సవ విగ్రహాలనే ఊరేగిస్తారు. ఇక్కడ అందుకు భిన్నంగా మూలమూర్తులకు తిరువీధుల ఉత్సవం ఉంటుంది. ఆలయ ప్రధాన ద్వారం ఇరువైపులా రెండు రాతి సింహాలు, ఆలయానికి ముందు గరుడ స్తంభం ఉంటాయి. మూడు మండపాలకు భోగ, నాట్య, జగన్మోహన మండపాలు అని పేరు. వైనతేయుకి నమస్కరించిన తరువాతే బలభద్ర, సుభద్ర సమేత జగన్నాథుడిని దర్శించుకోవాలి.

జగన్నాథుడిని నిత్యం పట్టువస్త్రాలు, పుష్పాలతో అలంకరిస్తారు. శ్రీమహావిష్ణువు అవతరణ పర్వదినాల సందర్భంగా ఆయా అవతారాలలో దర్శనం ఇస్తారు. ఏడాదిలో దాదాపు 34 అలంకారాలలో స్వామి కనువిందు చేస్తారు. ఒక్కొక్క వారం ఒక్కొక్క రంగు వస్త్రంతో అలంకరిస్తారు. ఆదివారం ఎరుపు రంగు, సోమవారం తెలుపు, మంగళవారం పంచరంగుల వస్త్రాలు, బుధవారం పచ్చ, గురువారం పసుపు , శుక్రవారం తెలుపు, శనివారం నలుపు వస్త్రాలతో దర్శనమిస్తాడు. నిత్యోత్సవాన్ని తగు మాత్రం ఆభరణాలతో నిర్వహిస్తారు. ఏటా నాలుగు సందర్భాలలో మాత్రం (రథయాత్ర-ఆషాఢ శుక్ల విదియ, విజయదశమి, కార్తిక పౌర్ణమి, ఫాల్గుణ పౌర్ణమి) భారీగా నగలు అలంకరిస్తారు. దానిని 'సునావేష' అంటారు.

జ్యేష్ఠ పూర్ణిమ నాడు స్నానోత్సవం అనంతరం బలరామ జగన్నాథులను గణపతి రూపాలలో అలంకరించడాన్ని 'గజవేష' అని, రథయాత్రకు రెండు రోజుల ముందు భక్తులను అనుగ్రహించే దర్శనాన్ని 'నవయవ్వన వేష' అని, రథయాత్ర నాటి అలంకరణను 'సునావేష'అని అంటారు. భాద్రపద బహుళ దశమి నాడు వనభోజి అలంకరణలో (అగ్రజుడు బలదేవునితో గోపబాలునిగా వనభోజనానికి

వెళ్లినట్లు), ఆ మరునాడు కాళీయమర్దనుడి అలంకారంలో, కార్తిక సోమవారాలలో హరిహర ఏకతత్త్వానికి ప్రతీకంగా శివకేశవ రూపంలో దర్శనమిస్తారు.

ఇతర క్షేత్రాలలో ఊరేగింపు సేవలో ఏటా ఒకే రథాన్ని ఉపయోగించడం, దేవదేవేరులను అందులోనే ఆసీనులను చేయడం సాధారణం. కానీ పురి 'త్రిమూర్తులు' వేర్వేరు రథాలపై (తాళధ్వజ,పద్మధ్వజ, నందిఘోష్) ఊరేగుతారు. ఇతర క్షేత్రాలలో స్వామివారి ఊరేగింపునకు శాశ్వత ప్రాతిపదికపై రథాలు వినియోగిస్తే పురిలో అందుకు భిన్నంగా




ఏటికేడాది కొత్తవి చేయిస్తారు. ఈ రథాల తయారీ ప్రక్రియ అక్షయ తృతీయ నాడు మొదలై ఆషాఢ శుక్ల పాడ్యమి నాటికి పూర్తవుతుంది. ఎంపిక చేసిన వృక్షాల నుంచి 763 చెక్కలను 14 చక్రాలు కలిగిన బలభద్రుడి రథం (తాళధ్వజ) తయారీకి ఉపయోగిస్తారు. 12 చక్రాల సుభద్ర రథానికి (పద్మధ్వజ) 593 చెక్కలు, 16 పెద్ద చక్రాలు గల జగన్నాథుడి రథం (నందఘోష్) తయారీకి 830 చెక్కలు వినియోగిస్తారు. ఆలయానికి చెందిన ముఖ్యపండాలతో పాటు తొమ్మిది మంది శిల్పులు, శిల్పకళా నిపుణులు 125 మంది ఈ ప్రక్రియలో పాలు పంచుకుంటారు.

తాళధ్వజ రథసారథి 'మాతలి', అంగరక్షకుడు. 'వాసుదేవుడు'. పద్మధ్వజ సారథి అర్జునుడు కాగా 'జయదుర్గ' అంగ రక్షకురాలు. నందిఘోష్ రథసారథి దారకుడు, అంగరక్షకుడు గరుడుడు. రథంలో దేవీ దేవతలు అధిష్ఠించే చోటును 'రత్నపీఠం' అంటారు.

## ఉరకలెత్తే ఉత్సాహంతో రథోత్సవం

మూడు మూర్తులను రథాలపై ఆసీనులను చేసే వేడుకను 'పహాండీ' అంటారు. సవరతెగ రాజు విశ్వావసు వారసులు విగ్రహాలను రథాలపైకి చేరుస్తారు. విశ్వావసు రాజు ఇంద్రద్యుమ్న మహారాజుకు ముందే జగన్నాథుడిని నీలమాధవస్వామి రూపంలో అర్చించాడని ఐతిహ్యం. రథయాత్ర ఆరంభానికి ముందు పురి సంస్థానాధీశులు, జగన్నాథుడి తొలిసేవకుడు గజపతి మహారాజు బంగారు చీపురుతో రథాలను శుభ్రపరచి (చెరా పహారా) మంచిగంధం నీటితో కడుగుతారు. 'కోటికి పడగెత్తిన ధనవంతుడు నీ గుడి ముంగిట సామాన్యుడు' అన్న కవివాక్కు నిజమనిపిస్తుంది. ఈ ప్రక్రియ అనంతరం ప్రధాన పండాల అనుమతి మేరకు కస్తూరి హారతి ఇచ్చి 'జై జగన్నాథా...' అంటూ పెద్ద పెట్టున నినదిస్తూ రథం తాళ్లు లాగుతారు. పురి సంస్థానాధీశుడు జగన్నాథుడి రథం తాడు (శంఖచూడనాథుడు)ను లాగి యాత్రను ప్రారంభించాక, లక్షలాది మంది రథాన్ని లాగేందుకు ప్రయత్నిస్తారు. అది పూర్వజన్మ సుకృతమని, రథం తాడును తాకినా పాపాలు హరిస్తాయని విశ్వాసం. రథాలు కదిలే సమయంలో శంఖారావం, ఘంటారావం చేస్తారు.

తేరు పురోగమించడమే తప్ప తిరోగమనం ఉండదు. ఆ విశిష్టతనే శ్రీశ్రీ 'వస్తున్నాయ్ వస్తున్నాయ్ జగన్నాథ చక్రాలొస్తున్నాయ్' అని ఉపమానంగా కవిత అల్లి ఉంటారని విశ్లేషకులు అంటారు. రథం నిలిచిపోయిన సందర్భాలలో అశ్లీల పద ప్రయోగాలతో కొబ్బరికాయలు కొడతారు.. ఇతర క్షేత్రాలలో ఊరేగింపునకు వెళ్లిన దేవదేవేరులు వెంటనే ఆలయానికి చేరుకుంటే, సోదరి, సోదర ద్వయం రోజుల తరబడి ఆలయం వెలుపల 'గుడించా' అతిథి గృహం'లో సేద దీరడం మరో ప్రత్యేకత.

## మహా ప్రసాదంతో సమత మమత

జగన్నాథుడు నైవేద్య ప్రియుడు. నిత్యం 64 రకాల పిండివంటలను కట్టెలపొయ్యిల మీద మట్టి కుండలలోనే వండుతారు. కుండమీద కుండపెట్టి వండడం, అన్ని పాత్రలలోని పదార్థం ఒకేలా ఉడకడం విశేషం. ప్రసాదాన్ని సాక్షాత్తు శ్రీ మహాలక్ష్మీ దేవి తయారు చేయిస్తారని విశ్వాసం. ఈ వంట శాలను 'ప్రపంచంలోనే అతి పెద్ద పాకశాల' (వరల్డ్స్ బిగ్గెస్ట్ హోటల్) అని ఆంగ్లేయులు అభివర్ణించారు.



**'కోటికి పడగెత్తిన ధనవంతుడు నీ గుడి ముంగిట సామాన్యుడు' అన్న కవివాక్కు నిజమనిపిస్తుంది. కస్తూరి హారతి ఇచ్చి 'జై జగన్నాథా...' అంటూ పెద్ద పెట్టున నినదిస్తూ రథం తాళ్లు లాగుతారు. పురి సంస్థానాధీశుడు జగన్నాథుడి రథంతాడును లాగి యాత్రను ప్రారంభించాక, లక్షలాది మంది రథాన్ని లాగేందుకు ప్రయత్నిస్తారు.**

వంట శాలలో ఆధునిక సదుపాయాలకు బదులు తిరగలి, సన్నికల్లు, రోలు లాంటి పాతతరం వస్తువులను ఉపయోగించడం మరో ప్రత్యేకత.


స్వామికి నివేదించే అన్న ప్రసాదాన్ని 'ఒబడా' అంటారు. దీనితో పాటు 'శుష్క' ప్రసాదాన్ని చేస్తారు. దైవదర్శనానికి వచ్చే వారు అక్కడ స్వీకరించేది 'అన్న ప్రసాదం' కాగా, ఇళ్ల వద్ద ఉన్న వారికి తీసుకువెళ్లేది శుష్క ప్రసాదం. దీనిని వితరణ చేసే ప్రదేశాన్ని 'ఆనంద్ బజార్' అంటారు. 'మహాప్రసాద' స్వీకరణలో తేడాలు, అంటూ సొంటూ ఉండదు. సర్వ మానవ సమానత్వం, లౌకికతత్త్వం జగన్నాథుని సిద్ధాంతం. దానిని అవగాహన చేసుకుంటే లోకమంతా ఆనందమయమవుతుందని, కుల మత వర్ణ వైరుధ్యాలకు అతీతమైన సమసమాజం సిద్ధిస్తుందని అంతరార్థంగా చెబుతారు. ఉదాత్తత, ఉత్తమ మనసులతో అరమరికలు లేకుండా అందరూ ఆనందంగా భుజిస్తారు. కనుకనే 'సర్వం శ్రీ జగన్నాథం' అనేది వాడుకలోకి వచ్చిందంటారు.

**'జగతి నాలుగు వర్ణముల్ సమముచేసి**
**కుడువ చేసితివౌ! భళా! కుడుచువేళ**
**యేహ్య మిసుమంతయును లేక సహ్యముగను**
**శ్రీజగన్నాథ చేసితే చిత్రముగను'** అని వద్దిపర్తి కోనమరాజు కవి కీర్తించారు.

ఈ క్షేత్రంలో చిన్న, పెద్ద ఆలయాలు అనేకం ఉండగా వాటికి సంబంధించి స్థల పురాణాలు, ఎన్నో గాథలు, పౌరాణిక కథలు కనిపిస్తాయి. ఇవన్నీ మనోరంజకాలు, జ్ఞానవర్ధకాలు. నాటి సామాజిక స్థితి, సభ్యతలను గురించి తెలిపే విజ్ఞాన సంపుటాలు.

**'నీలాచల నివాసాయ నిత్యాయ పరమాత్మనే!**
**సుభద్రా ప్రాణనాథాయ జగన్నాథాయ మంగళమ్!!'**

– జగన్నాథ్


With Best complements from
HAPPY DIWALI
PRASAD & COMPANY (PROJECT WORKS) PVT. LTD.
(AN ISO 9001:2008, OHSAS 18001:2007 & ISO 14001:2004 COMPANY)
Registered Office
6-3-871/3, Snehalata, Begumpet, Hyderabad – 500 016.
Phone No : 040 - 23404952
Email Id: prasadandcompany@gmail.com, Website: www.prasadandco.com



# త్రివిధ ద్వార దర్శనీయుడు ‘అనంత’

తిరువనంతపురంలోని అనంత పద్మనాభ స్వామి ఆలయం 108 వైష్ణవ దివ్యదేశాలలో ఒకటి. ‘తిరు’ ‘అనంత’ ‘పురం’ అంటే అనంత పద్మనాభుని పవిత్ర ఆలయం అని అర్థం. నేపాల్‌లోని గండకీ నదీ తీరం నుంచి ఏనుగుల సహాయంతో తీసుకొచ్చిన 12 వేల సాలగ్రామాలతో స్వామి భారీ విగ్రహం రూపొందింది. వంద ఏనుగులతో నాలుగు వేల మంది శిల్ప కళాకారులు, ఆరు వేల మంది కార్మికులు ఆరు నెలల పాటు అహోరాత్రాలు శ్రమించారని, కటుసర్కర యోగం అనే ఆయుర్వేద పూతతో రాళ్లను అతికించారని తెలుస్తోంది.

స్వామి కుడిచేయి శివలింగంపై ఉండడం ఇక్కడి ప్రత్యేకత. కలియుగ ఆరంభంలో ఈ ఆలయం నిర్మితమైందని చరిత్ర పేర్కొంటుండగా, సాధారణ శకం 5వ శతాబ్దంలో ‘చేరమాన్ పెరుమాళ్’ అనే రాజు ఈ ఆలయానికి పునాది వేసినట్లు చారిత్రక ఆధారాలు పేర్కొంటున్నాయి. ఆలయ నిర్మాణం మాత్రం అంచెలంచెలుగా జరిగినట్లు తెలుస్తోంది. సా.శ. 1050లో ఆలయ ప్రాకారం నిర్మితమైంది. సా.శ. 1335-1384 మధ్య కాలంలో పాలించిన ‘వీరమార్తాండ వర్మ’ ఆలయాన్ని పునరుద్ధరించాడని చెబుతారు. తన సంస్థానాన్ని (ట్రావెంకోర్) పద్మనాభుడికి అంకితమిచ్చారు. ఆయన తరువున రాజకుటుంబమే పాలిస్తుందని ప్రకటించడంతో ఆయన వారసులు ‘పద్మనాభదాసులు’ గానే సేవచేస్తున్నారు.

స్థలపురాణం ప్రకారం, దివాకరముని అనే విష్ణుభక్తుడు స్వామి దర్శనం కోసం తపస్సు చేసుకుంటుంగా అక్కడికి ఒక బాలుడు వచ్చాడు. ఆతని ముఖవర్చస్సుకు తన్మయుడైన ముని, ఆ బాలుడిని తనతో ఉండిపోవాలని కోరాడు. అందుకు ఆ బాలుడు అంగీకరిస్తూనే, ‘నా పట్ల ఆదరణ తగ్గితే వెళ్లిపోతాను’అని నిబంధన పెట్టాడు. ముని సరేనన్నాడు. బాలుని చేష్టలకు ఓర్చుకుంటూనే ప్రేమగా చూసుకోసాగాడు.

ఒకనాడు బాలుడు ఆశ్రమంలోని సాలగ్రామాన్ని నోటిలో ఉంచుకొనగా, ముని ఆగ్రహించాడు. దాంతో ముని ఇచ్చిన మాటను తప్పాడంటూ వెళ్లి పోతూ, తనను చూడాలనుకుంటే అరణ్యానికి (అనంకాడు) రావాలని చెప్పాడు. బాలుడి కోసం ముని అడవిబాట పట్టగా, బాలుడు ఒక చెట్టు కింద కనిపించి, మరు క్షణంలో మహా వృక్షరూపంలో నేలకొరిగి శేషశాయనుడిగా సాక్షాత్కరించాడు. ఆ బాలుడిన సాక్షాత్తు శ్రీమహావిష్ణువుగా భావించిన ముని ప్రణమిల్లాడు.

స్వామి మహిమాన్విత రూపం దాదాపు 5 కిలోమీటర్ల మేర వ్యాపించి, శిరస్సు ‘తిరువళ్ళం’ అనే గ్రామం వద్ద, పాదాలు ‘త్రిప్పాపూర్’ వద్ద కన్పించాయి. అంతటి భారీ విగ్రహన్ని మానవ మాత్రులు దర్శించడం దుర్లభవం కనుక, దర్శనానుగుణంగా అవతరించాలని దివాకర ముని వేడుకున్నాడు. అందుకు అనుగ్రహించిన స్వామి ప్రస్తుత రూపంలో దర్శనమివ్వగా ఆ విగ్రహాన్ని తెచ్చి ‘తిరువనంతపురం’ లో ప్రతిష్ఠించారు.

పద్మనాభుడు అనంతుడనే సర్పం మీద శయనించి, తలను దక్షిణ దిక్కుగా పెట్టుకుని ముఖాన్ని తూర్పుముఖంగా ఉంచి శయనిస్తున్న ముద్రలో ఉంటాడు. స్వామి మూడు ద్వారాల నుంచి దర్శనమిస్తాడు. మొదటి ద్వారం నుంచి తల భాగం, మధ్య ద్వారం నుంచి నాభి- అందులో పుట్టిన తామర పువ్వు, మూడో నుంచి పాదాలు కనిపిస్తాయి. ఈ విగ్రహానికి అభిషేకం చేయరు. కేవలం పూలతో మాత్రమే పూజిస్తారు. హిందువులను మాత్రమే అనుమతిస్తారు. ‘హిందూ ధర్మం పట్ల విశ్వాసం కల వారికి మాత్రమే ప్రవేశం’ అని ముఖద్వారం వద్ద ప్రకటన ఉంటుంది. భక్తులకు వస్త్రధారణలో నిబంధన ఉంది. పురుషులు పంచె, మహిళలు సాంప్రదాయ వస్త్రాలే ధరించాలి

దాదాపు 7 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ఆలయ గాలిగోపురాన్ని ఆనుకొని చుట్టూ ప్రహరి నాలుగు ముఖద్వారాలతో నిర్మితమైంది. ఆలయ తూర్పు వైపున మూడు ఎకరాల విస్తీర్ణంలో ‘పుష్కరిణి’ ఉంది. వీరమార్తండ వర్మ (సా.శ. 1375) ‘అల్పాశీ’ ఉత్సవాన్ని ప్రవేశపెట్టాడు. ఏటా అక్టోబర్, నవంబర్‌లో ఈ ఉత్సవం పది రోజుల పాటు జరుగుతుంది. గజదళం, రక్షక భటులు వెంటరాగా స్వామి వారు నారసింహ, శ్రీకృష్ణ దేవతా విగ్రహాల సమేతంగా ఆలయం నుంచి సముద్రతీరం దాకా ఊరేగింపునకు వెళతారు. తిరువాన్కూర్ రాజు కత్తి చేత బట్టి ముందు నడుస్తారు.

### అనంత సంపద

తిరుమలేశుడు ప్రపంచంలోనే అత్యంత సంపన్న దైవంగా ఇప్పటి వరకు చెప్పుకునేవారు. అయితే ఇటీవల బయల్పడిన వజ్రాలు, వైఢూర్యాలు, టన్నుల కొద్ది బంగారు ఆభరణాలే వంటి ‘అనంత’ సంపదతో పద్మనాభుడు ముందు వరుసకు చేరాడు. ఇంకా కొన్ని నేలమాళిగలలోని సంపదను లెక్కించవలసి ఉంది. మార్తండవర్మ అప్పట్లోనే ఆలయ సంపదను డచ్ పాలకుల నుంచి, టిప్పు సుల్తాన్ దాదుల నుంచి కాపాడేందుకు స్వామి వారి విగ్రహం కింద రహస్య గదులు నిర్మించి, సిద్ధులను రప్పించి నాగపాశం కూడా వేయించాట.

– జాగృతి డెస్క్



# గ్రహదోష పరిహార క్షేత్రం

నీలాంజన సమాభాసం రవిపుత్రం యమాగ్రజం
ఛాయామార్తాండ సంభూతం తం నమామి శనైశ్చరం!

మందపల్లి అనగానే గుర్తుకు వచ్చేది శనైశ్చరాలయం. మందుడు అంటే శనైశ్చరుడు కొలువుదీరిన ప్రాంతం కావడం వల్ల మందపల్లిగా పిలుస్తారు. అయితే స్వతహాగా ఈ ప్రాంతాన్ని ఏనుగుల మహల్ అంటుంటారు. అన్నిచోట్లా నవగ్రహాలలో ఒకరుగా శనైశ్చరుడు కొలువు దీరడం పరిపాటి. ప్రత్యేకంగా శనైశ్చరుడు మాత్రమే పూజలందుకునే ఆలయం బహుశా దక్షిణ భారతంలోనే ఇదే. శనిదోషం ఉన్న వారు మందపల్లిలోని స్వామికి తైలాభిషేకాలు, హోమాలు, తర్పణాలు వంటి పరిహారాలు చేస్తే ఉపశమనం లభిస్తుందని నమ్మకం.




హిందువులు ఎక్కువ అపోహలు కలిగి ఉన్న దైవం శనీశ్వరుడు. శ్రమించే తత్త్వం, క్రమశిక్షణ కలిగినవారి రాశ్యాధిపతి శనిదేవుడే. ఆయన సూర్య భగవానుడు, ఛాయాదేవిల కుమారుడు. నవగ్రహాలలో ఒకడు. ఆయనకు గుడులు తక్కువ. వాటిలో కొన్నింటికి చాలా ఖ్యాతి ఉంది. అన్ని గుడులలోను తైలాభిషేకం చేస్తారు. కొన్నిచోట్ల నువ్వులు, నల్లనువ్వులు అర్పిస్తారు. శని క్షేత్రాలలో కాకులకు ఆహారం వేస్తారు. రావిచెట్టును మొక్కుతారు. శనీశ్వరుడి కళ్లలోకి ఎవరూ సూటిగా చూడరాదన్న నియమం ఉంటుంది. ఇందుకు ఆయన భార్య శాపం కారణమని పురాణాలు చెబుతాయి.

ప్రతి వ్యక్తికి జాతకరీత్యా ఏలిననాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని దోషాలు అనుభవంలోకి వస్తాయి. ఇవి ప్రతి 30 సంవత్సరాలకు పునరావృతమవుతాయి. ఈ దోషాల వల్ల పడే ఇబ్బందులు, సమస్యలు, కష్టనష్టాలను అధిగమించేందుకు తూర్పుగోదావరి జిల్లా మందపల్లిలోని శనైశ్చరాలయాన్ని సందర్శిస్తుంటారు. తైలాభిషేకాలు, హోమాలు ప్రత్యేకమైనవి. అమావాస్య ముందు వచ్చే త్రయోదశితో కూడిన శనివారం శనిత్రయోదశి. ఆరోజు వేలాదిమంది స్వామికి తైలాభిషేకాలు నిర్వహిస్తుంటారు. దేశంలోని పలు ప్రాంతాల నుండి కూడా రావడం పరిపాటి. ఆన్‌లైన్ ద్వారా కూడా అభిషేకాదులు జరిపిస్తారు.

### స్థల పురాణం...

అగస్త్య మహర్షి దక్షిణ ప్రాంతంలోని గౌతమీ తీరాన సత్రయాగం నిర్వహించదలచి ప్రస్తుత మందపల్లి ప్రాంతాన్ని కార్యస్థానంగా ఎంచుకున్నాడు. అక్కడే కైటభుడనే రాక్షసుని కుమారులగు అశ్వత్థ, పిప్పలాదులు యాగాన్ని విచ్ఛిన్నం చేయాలని తలచి



## శని శింగనాపూర్
### (మహారాష్ట్ర)

ఇది దేశంలోనే అతిపెద్ద శనీశ్వరాలయం. మహారాష్ట్రలోని నెవాసా తాలూకాలో ఉంది. ఈ గుడికి గోడలు, పై కప్పు కూడా ఉండవు. ఐదు అడుగుల నల్లటి శిల సోనాయి పేరుతో పిలిచే ఒక అరుగు మీద ఉంటుంది. ఒకసారి ఇక్కడి ప్రజలు నదిలో ఒక రాయిని తేలుతూ కొట్టుకుపోవడం చూశారు. ఆ రాయి రక్తమోడుతున్నది. ఆ రాత్రి ఆ గ్రామపెద్ద కలలో శని కనిపించి, ఆ రాయి తనకు ప్రతినిధి అని చెప్పడంతో తీసుకువచ్చి గ్రామం మధ్యలో ప్రతిష్ఠించారని స్థల పురాణం.



## శనిధామ్ (ఢిల్లీ)

ఇక్కడ ప్రతిష్ఠించిన 21 అడుగుల శని విగ్రహం దేశంలోనే కాదు, ప్రపంచంలోనే అతి పెద్దది.

# మందపల్లి ...



సింహంభట్ల సుబ్బారావు
6300674054

అశ్వత్థుడు రావిచెట్టు రూపంలోనూ, పిప్పలుడు బ్రాహ్మణ రూపంలోనూ ఉండి సమయం చూసి యాగం విచ్ఛిన్నం చేయడానికి నిరీక్షిస్తున్నారు. రావిచెట్టు నీడలో ఆశ్రయం పొందుతున్న బ్రాహ్మణులను అశ్వత్థుడు, తన వద్దకు సామవేదం నేర్చుకునేందుకు వచ్చే బాలురను పిప్పలుడు భక్షిస్తూ ఉండేవారు. రోజురోజుకూ బ్రాహ్మణుల సంఖ్య తగ్గిపోతోంది. వారంతా రాక్షసుల బాధలు భరించలేక మహాశివుని ధ్యానిస్తూ, తపస్సు చేసుకుంటున్న సూర్యపుత్రుడైన శనైశ్చరునితో మొరపెట్టుకున్నారు. దీనికి సానుకూలుడైన శనైశ్చరుడు తన తపస్సు పూర్తయిన తరువాత ఆ రాక్షసులను సంహరిస్తానని మాటిస్తాడు. శనైశ్చరుడు రావిచెట్టు నీడకు బ్రాహ్మణుని రూపంలో చేరి ప్రదక్షిణలు చేస్తుండగా అశ్వత్థుడు అతన్ని సాధారణ మానవునిగా భావించి భక్షించాడు. లోపలకు వెళ్లిన శని అతని పేగులను చీల్చగా భస్మీపటలమయ్యాడు. అలాగే, బ్రాహ్మణ బాలుని రూపంలో సామవేద శిక్షణకు వచ్చానని చెప్పి పిప్పలుడికి శిష్యుడయ్యాడు. పిప్పలుడు కూడా ఆ బాలుని మింగివేయగా, శనైశ్చరుడు అశ్వత్థుడు మాదిరిగానే పిప్పలుడి పేగులు చీల్చి సంహరించాడు. బ్రాహ్మణులు, రుషులు సంతసించి శనైశ్వరునికి వరాలు ఇచ్చారు. దీనికి సంతసించిన శనైశ్చరుడు ఎవరైతే శనివారం నాడు ఇక్కడి అశ్వత్థ వృక్షం( రావిచెట్టు) చుట్టూ ప్రదక్షిణలు చేసి అశ్వత్థ తీర్థంలో స్నానాదులు చేసినవారికి సకల దోషాలు హరిస్తాయని చెబుతాడు. అయితే ఆ రాక్షసులు బ్రాహ్మణ సంతతి వారైనందున బ్రహ్మహత్యా పాతకం నుండి విముక్తి కోసం శనైశ్చరుడు అక్కడే శివాలయాన్ని నిర్మించి నువ్వులతో పూజించాడని, అప్పటి నుండి ఆ ఆలయం శనైశ్చరాలయంగా ప్రసిద్ధి చెందిందని స్థలపురాణం చెబుతోంది. ఇక్కడ ప్రతిష్ఠించింది సోమేశ్వరాలయం కాగా, శనైశ్చరుడు నిర్మించినందున శనైశ్చరాలయంగా పిలుస్తున్నారు. శ్రావణమాసంలోనూ, శని త్రయోదశి రోజుల్లోనూ స్వామికి విశేష పూజలు, అభిషేకాలు జరుగుతుంటాయి. నువ్వుల నూనెతో అభిషేకించి, నల్లటి వస్త్రాన్ని దానం ఇస్తే సకల శని దోషాలు హరిస్తాయని భక్తుల విశ్వాసం.

ఇక్కడే సప్తమాతృకలు పార్వతీదేవిని స్థాపించగా, ఇక్కడ కొలువుదీరిన స్వామి బ్రహ్మేశ్వరునిగా ప్రసిద్ధి చెందారు. ఆలాగే, అష్టనాగులలో ఒకడైన కర్కోటకుడనే నాగు మరో శివలింగం ప్రతిష్ఠించగా, దీనికి నాగేశ్వరస్వామి అనే పేరు వచ్చింది. దీనికి పక్కనే గౌతమీ మహర్షి వేణుగోపాలస్వామిని ప్రతిష్ఠించినట్లు స్థలపురాణం. ఒకే పెద్ద ఆవరణలో ఐదు దేవాలయాలు ఉన్న ప్రాంతమిది. ఇక్కడ అశ్వత్థ తీర్థం, పిప్పల తీర్థం, సానుగ తీర్థం, అగస్త్యతీర్థం, సాత్రిక తీర్థం, సాముగ తీర్థం, అగ్నిక తీర్థం తదితర 14వేల 108 తీర్థములు రుషులు, దేవతల చేత కల్పించినందున స్నానాది జపాదులు సత్ఫలితాలు ఇస్తాయని, అలాగే, సత్రయాగ ఫలితం సిద్ధిస్తుందని చెబుతారు. శనిదోషాలు ఉన్న వారు మాత్రమే రావాలనే నిబంధన ఏమీలేదు.

## తిరునల్లార్
### (పుదుచ్చేరి)

పుదుచ్చేరిలోని కరైకాల్ అనే చిన్నపట్టణంలో తిరునల్లార్ గుడి ఉంది. తిరునల్లారన్ శనీశ్వరన్ గుడి అంటారు. దేశంలోనే విఖ్యాత నవగ్రహ నిలయంగా పేరు ఉన్న క్షేత్రం. శని తన మహిమలను ఈ ఆలయంలోనే శివుడికి అర్పించాడని కథనం. ఇక్కడ ఉన్న నలాన్ సరస్సులో స్నానం చేస్తే గత కర్మల ఫలితంగా వచ్చిన దుష్ఫలితాల నుంచ విముక్తి లభిస్తుందని భక్తుల భావన.



## శనీచర (మధ్యప్రదేశ్)

దేశంలోనే అతి పురాతన శని దేవాలయంగా దీనికి ఖ్యాతి ఉన్నది. ఇక్కడ కనిపించే ప్రతిమ ఉల్కాపాతం ద్వారా ఆవిర్భవించిందని భక్తులు విశ్వసిస్తారు. దీనినే హనుమ ఒక కొండ శిఖరం మీదకు చేర్చాడని చెబుతారు. ఈ చర్యతోనే హనుమ లంకాదహనం చేయగలిగాడని కూడా చెబుతారు.

## శని ఆలయం (ఇండోర్)

హోల్కార్ వంశ పాలకుల కాలం నుంచి ఈ ఆలయం ఉందని స్థలపురాణం చెబుతున్నది. దేవీ అహల్యాబాయి ఈ ఆలయానికి వచ్చి పూజలు చేసేది.

## బన్నన్‌జీ శ్రీశని క్షేత్రం (కర్ణాటక)

ప్రముఖ క్షేత్రం ఉడిపికి రెండు మైళ్ల దూరంలోనే ఈ ఆలయం ఉంది. రెండు సోపానాల మాదిరిగా కనిపించే తీనె మీద ఎత్తయిన ఏకశిలా విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఇక్కడ తైలాభిషేకాలే ప్రధానం.

## ఎర్దనూరు శనిగుడి (తెలంగాణ)

మెదక్ జిల్లాలో ఉంది. నల్లటి ఏకశిలతో 20 అడుగుల విగ్రహాన్ని చెక్కారు. ఈ ప్రతిమ బరువు తొమ్మిది టన్నులు. ఇక్కడకు వచ్చే భక్తులు నువ్వుల నూనె దీపాలు వెలిగిస్తారు.

## శనిదేవాలయం (మహారాష్ట్ర)

ఇది ముంబై నగరంలోని దేవనార్ వద్ద ఉన్నది.

## శనీశ్వర క్షేత్రం (కేరళ)

కేరళలోని కొట్టాయం జిల్లాలో ఉంది. ఇక్కడి శనీశ్వరుడిని ఆశీర్వాదం ఇచ్చే దేవుడిగా చూస్తారు.

## శని మహాత్మ గుడి (కర్ణాటక)

ఈ ఆలయాన్ని స్థానిక కర్షకుడు ఒకరు నిర్మించారు. శ్రావణ మాసం శనివారాలలో ఈ గుడిలో తీవ్రమైన రద్దీ ఉంటుంది. భక్తులు చిన్న గుడ్డలో నల్లనువ్వులు మూట కట్టి, నువ్వుల నూనెతో కలిపి గుడి పక్కన మండుతూ ఉండే అగ్ని గుండంలో వేస్తారు.

## శనిగుడి (మధ్యప్రదేశ్)

ఇక్కడి శనీశ్వరుడి ప్రత్యేకత నుదుటన సింధూరం ధరించడం. మిగిలిన చోట్ల శనీశ్వరుని విగ్రహం నల్లదుస్తులతో ఉంటుంది. కానీ ఇక్కడ మాత్రం రంగురంగుల దుస్తులే కాకుండా, మకుటం కూడా ధరిస్తాడు. ఇక్కడ నువ్వుల నూనెకు బదులు పాలు, నీటితోనే అభిషేకం చేస్తారు.


హర్ష సూపర్ స్పెషాలిటి హాస్పిటల్
క్రిటికల్ కేర్, సంతానలేమి మరియు ప్రమాదకరమైన కాన్పుల చికిత్స కేంద్రం
3/1403, హోమస్‌పేట, ప్రొద్దుటూరు, కడప జిల్లా, ఫోన్: 08564-256644
డా॥ కాల్వ విజయనాగేంద్ర
M.B.B.S., M.D., FICM, F.D.,
క్రిటికల్ కేర్ ఫిజిషియన్ &
ఫెలోషిప్ డయాలసిస్ (అపోలో హాస్పిటల్),
Ex. రిజిస్ట్రార్: కేర్ హాస్పిటల్, హైదరాబాద్
డా॥ పి.సమిత
M.B.B.S., M.S., (OBG) IVF (FOGSI)
స్త్రీ వ్యాధుల నిపుణురాలు
ల్యాపరోస్కోపిక్ సర్జన్,
Ex. రెసిడెంట్: ఎయిమ్స్, న్యూఢిల్లీ
Ex. రిజిస్ట్రార్: ఫెర్నాండెజ్ హాస్పిటల్, హైదరాబాద్
హర్ష హాస్పిటల్ ప్రత్యేకతలు
☆ అత్యధిక సాధారణ కాన్పులు జరుగుతున్న హాస్పిటల్
☆ స్త్రీ సంబంధిత వ్యాధులు
☆ ల్యాపరోస్కోపి ద్వారా జరుగు (బటన్ హోల్) ఆపరేషన్లు
☆ ట్యూబల్ రీకెనలైజేషన్ పద్ధతులు మొ॥ సదుపాయములు
☆ ప్రొద్దుటూరులో మొట్టమొదటి ICU, NICU, SICU
ప్రారంభించి 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న హాస్పిటల్
☆ COVID నందు వెంటిలేటర్ మీద ఉంచి ఎంతో సీరియస్ కేసులకు చికిత్స అందించిన హాస్పిటల్
☆ 4 వెంటిలేటర్స్, 6 HFNO, 4 BIPAP, 10 వెంటిలేటర్ బెడ్స్ ఉన్న హాస్పిటల్
☆ 25 Beds కు Central Oxygen Supply ఉన్న హాస్పిటల్
☆ ఆక్సిజన్ Manufacture Plant కలిగిన హాస్పిటల్
☆ 24 గం॥ డ్యూటీ డాక్టర్లు కలిగిన హాస్పిటల్
HAPPY
Diwali
24/7
Emergency
Services
ఆక్సిజన్ తయారు చేయు యంత్రము



వైకుంఠ పెరమాళ్ గుడి, పక్కన మసీదు

# మోక్షపురి - కాంచీపురి

భారతదేశంలోని సప్తమోక్షపురులలో కాంచీ పురం ఒకటి. అష్టాదశ శక్తి పీఠములలో ఒకటి. అమ్మవారి ఖండిత శరీర భాగంలోని నాభిస్థానం ఇక్కడ పడిందని స్థలపురాణం. కానీ మిగిలిన శక్తిపీఠాల వలె ఆలయం లేదు. కారణం కామాక్షి ఆలయంలోని శ్రీ గాయత్రి మండపంలో ఆ భాగం పడింది. నాభిస్థానం పడిన గుర్తుగా వెండి తొడుగుతో రాతి స్తంభాన్ని ఏర్పాటు చేశారు. గాయత్రి మంత్రంలోని 24 బీజాక్షరాలతో 24 స్తంభాలతో కామాక్షి ఆలయం నిర్మించాడు విశ్వకర్మ. దేశంలోని 108 ప్రసిద్ధ వైష్ణవ దివ్య దేశాలలో 15 కాంచీపురంలో ఉన్నాయి. వాటిలో ప్రధానమైనది వరదరాజ్ పెరుమాళ్ ఆలయం. అదే విష్ణుకంచి. ఇక్కడే వెండి, బంగారు బల్లులను దర్శించుకోవచ్చు.

విష్ణుమూర్తి దశావతారాలలో ఆరింటికి ఇక్కడ పెద్ద పెద్ద ఆలయాలు ఉన్నాయి. కచ్ఛపేశ్వర ఆలయం వాటిలో ఒకటి. క్షీరసాగర గాథలోని తాబేలు అవతారమిది. యదోత్తకారి పెరుమాళ్ ఆలయంలో వరాహమూర్తిని దర్శించవచ్చు. ఈ ఆలయంలో విష్ణుమూర్తి ఎడమవైపునకు శయనించి ఉండటం విశేషం.

కామాక్షి ఆలయానికి కూతవేటు దూరంలో మరో వైష్ణవ దివ్యదేశం వామనమూర్తి ఆలయం ఉంది. 32అడుగుల త్రివిక్రమ విశ్వరూపంగా విష్ణువు వామనుడి రూపంలో దర్శనమిస్తాడు. ఇంత పెద్ద వామన అవతారవిగ్రహం మనకు ఎక్కడా కనపడదు. దశావతారాలలో మరొకటి రామావ తారం. తొండై నాడుగా పేరొందిన కాంచీపురంలోనే తిరుపుట్కులి అనేచోట విజయరాఘవ పెరుమాళ్ ఆలయం ఉంది. సీతాపహరణ సమయంలో రావణునిలో పోరాడి, రెక్కలు తెగిపడి ఉన్న జటాయును చూసిన రాముడు సపర్యలు చేసి జరిగిన వృత్తాంతం తెలుసుకుంటాడు. జటాయువు మరణా నంతరం దహన సంస్కారాలు ఇక్కడే నిర్వహించాడని గాథ.

నరసింహ అవతారం వరదరాజ్ పెరుమాళ్ ఆలయం కింద అంతస్తులో ఉంది. బ్రహ్మ చేస్తున్న యాగాన్ని అడ్డుకునేందుకు సరస్వతి పంపగా వచ్చిన సర్పాన్ని సంహరించడానికి నరసింహరూపంలో ఇక్కడికి వచ్చాడని చెపుతారు. మరో దశావతార ఆలయం శ్రీకృష్ణాలయం. ప్రపంచంలో ఎక్కడా లేని 25 అడుగుల శ్రీకృష్ణుని విగ్రహం ఇక్కడ ఉన్నది. పాండవదూత శ్రీకృష్ణ ఆలయంగా ఇది ప్రసిద్ధి. విష్ణువు 108 దివ్య దేశాలలో ఈ ఆలయం కూడా ఒకటి. 1200 సంవత్సరాల క్రితం నిర్మించారు. పాండవుల మునిమనమడు జనమేజయుడు మహాభారత గాథను విన్న తర్వాత కృష్ణుని సాక్షాత్కరింపజేసుకోవాలని ఇక్కడ తపస్సుచేసి ఆయనను ప్రసన్నం చేసుకున్నాడని స్థలపురాణం. ఆలయంలో శ్రీకృష్ణుడు అర్ధ పద్మాసనంలో దర్శనమిస్తాడు. ఇది ఈ విగ్రహం ఎత్తు 25 అడుగులు.

108 దివ్య దేశాలలోనిదే అష్టభుజంగ పెరుమాళ్ ఆలయం. మొసలి నోట చిక్కిన గజేంద్రుని రక్షించేందుకు శ్రీ మహావిష్ణువు ఎనిమిది చేతులతో ఆయుధాలని ధరించి వచ్చి గజేంద్రునికి మోక్షం కలిగించిన ప్రదేశంగా దీనిని స్థలపురాణం వర్ణిస్తున్నది.

కాంచీపురంలోని మరో ప్రముఖ దివ్య ఆలయం వైకుంఠ పెరుమాళ్ ఆలయం. 8వ శతాబ్దంలో దీనిని నిర్మించారు. తమిళనాడులోని పలు ఆలయాలకు ఇదే నమూనా అని చెబుతారు. ఆలయంలో 3 గర్భగుడులు ముగ్గురు మూర్తులు ఉంటారు.

మూడు భంగిమలలో కొలువు దీరిన విష్ణువు మూడు అంతస్తుల భవనంలో ఉంటారు. కూర్చున్న భంగిమ, శయన, నిలబడిన భంగిమలో స్వామివారు దర్శనమిస్తారు. ఇక్కడి కోనేరును హిందువులు ఒక పక్క, ముస్లింలు మరో పక్క ఉపయోగించుకోవడం విశేషం.

అద్భుత కళాసంపదతో విరాజిల్లే మరొక ఆలయం కైలాసనాథర్ ఆలయం. ఇసుక రాతితో నిర్మించారు. ఎల్లోరా కైలాస ఆలయాన్ని పోలి ఉంటుందని పురావస్తు శాస్త్రవేత్తలు చెపుతారు. కంచి మరో ముఖ్య ఆలయం మెట్రలేశ్వర శివలింగ ఆలయం. తూర్పు అభిముఖంతో ఉన్న శివలింగం కొద్దిరోజుల తర్వాత పశ్చిమ ముఖంగా మారిన వైనం ఇక్కడ వింటాం.

ఇదే ప్రాంగణంలో విష్ణువు శివునిగా మారిన సమయంలోని ఆయన పాదాలు శివలింగం కింద ఉండటం మరొక విశిష్టత. అదే ఉరుగేద్వర్ ఆలయం.

**- గాళ్ల శంకర్**



కాంచిపురం





కైలాసనాథర్ ఆలయం



# విఘ్నరాజా! నమో

మానవ మనుగడ ఎన్నో అంశాలతో ముడిపడి ఉంది. హిందూ ధర్మశాస్త్రాలు ,పంచాతన విధానంలో గణపతి సహా ఐదుగురు దేవతలను పేర్కొంది. 'ఆదిత్యం అంబికామ్ విష్ణుం గణనాథం మహేశ్వరం/పంచదేవాన్ స్మరేన్నిత్యం పూజయేత్ పాపనాశనం' – ఆదిత్య, అంబికా, విష్ణు, గణపతి శివుడిని పూజిస్తే పాపాలు తొలగిపోతాయని పురాణ వాక్కు. వారిని ఆహారం, శక్తి, ప్రాణం, అవయవ వ్యవస్థ, ఆనందం ప్రతీకలుగా చెబుతారు. ప్రపంచ నిర్మాణానికి అవసరమైన ముప్పయ్ ఆరు తత్వాలను గణం అంటారు. ఆ గణానికి అధిపతి గణపతి. మానవుడి ఇంద్రియాలు,శరీర వ్యవస్థకు అసరమైన నాడీమండలం, రక్తనాళాలు, హృదయం తదితర సమస్త అవయవాల వ్యవస్థకు అధినాథుడు. అవయవాలన్నీ సరిగా అమరి, అవి సజావుగా పనిచేస్తేనే ఆరోగ్యం, సుఖం కలుగుతాయి. వాటిని సమకూర్చే గణనాథుడు ప్రథమ పూజలు అందుకుంటున్నాడు.

చిత్తూరు జిల్లాలో బాహుదా నది ఉత్తర తీరంలోని కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి 'సత్య'మూర్తి' గా ప్రసిద్ధుడు. అపవాదులు, నిందలు ఎదుర్కొనే వారు తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకునేందుకు ఆయన సమక్షంలో ప్రమాణం చేయడం ఆచారంగా వస్తోంది. తప్పులు చేసిన వారిని (చేసినట్లుగా అనుమానితులను) ఇక్కడి కోనేటిలో స్నానం చేయించి, ఆలయంలో ప్రమాణం చేయిస్తే తప్పును ఒప్పుకుంటారట. ఒకవేళ అందుకు భిన్నంగా జరిగితే, గణపయ్యే వారిని శిక్షిస్తాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం. కాగా ఇక్కడ చేసిన ప్రమాణాలను బ్రిటిష్ హయాంలోని న్యాయస్థానాలు పరిగణనలోకి తీసుకునేవట. దుర్వ్యసనాలకు బానిసలైన వారు ఆయన వద్ద ఒట్టు పెట్టుకుంటే వాటికి దూరం అవుతారని భక్తుల నమ్మకం. స్థలపురాణం ప్రకారం, విహారపురి అనే గ్రామంలో ధర్మాచరణ పరాయణులు, దివ్యాంగులైన (అంధ, బధిర, మూగ) ముగ్గురు సోదరులు తమ చిన్నపాటి పొలంలో సేద్యం చేసుకునేవారు. అక్కడి బావిలో నీరు ఎండిపోవడంతో పూడికి తీతకు ప్రయత్నిస్తుండగా, గడ్డపారకు నల్లరాతి విగ్రహం (బాల'గణనాథుడు) తగిలింది. అంతేకాదు దాని నుంచి స్రవించిన రక్తంతో కూడిన నీరు తాకి వారు అంగవైకల్యం నుంచి విముక్తులయ్యారు. విషయం తెలిసిన గ్రామస్థులు అక్కడికి చేరి బావిని మరింత లోతు తవ్వేందుకు ప్రయత్నిస్తుండగా వారి ప్రమేయం లేకుండానే స్వామి నీటి పైకి తేలారు. ఆ సందర్భంలో భక్తులు అభిషేకానికి వినియోగించిన కొబ్బరినీరు ఎకరం పావు దూరం చిన్న కాలువలా ప్రవహించింది.'కాణి' అంటే ఎకరంబావు మడి భూమి లేదా మాగాణి అని, 'పారకం' అంటే చేనులోకి నీరు పారడం అని అర్థం. వినాయకుడు ఆవిర్భావం నుంచి ఆ బావి నీటితో అలరారడం ప్రత్యేకత. ఆ నీటిని పరమపవిత్రంగా భావించి భక్తులకు తీర్థంగా ఇస్తారు. అక్కడ సర్వకాలాల్లో నీరు పుష్కలంగా ఉంటూ, పచ్చటి పంటలతో వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. సాధారణశకం 11శతాబ్దంలో చోళుల మొదటి చక్రవర్తి కుళుత్తుంగచోళుడు నిర్మించిన ఈ ఆలయాన్ని విజయనగరం చక్రవర్తులు (13శతాబ్దం) అభివృద్ధిచేశారు. వరసిద్ధి వినాయక



## సిద్ధి వినాయకుడు

**(ముంబై, మహారాష్ట్ర)**

భారతీయ పునరుజ్జీవన కాలంలో బాలగంగాధర తిలక్ వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభించిన నగరం బొంబాయి (నేటి ముంబై). ఆ నగరంలో భవ్యమైనది, ప్రముఖమైనది సిద్ధి వినాయక ఆలయం. భారతదేశ ఆర్థిక రాజధానిలోని ప్రభాదేవి ప్రాంతంలో ఉంది. 1801లో ఈ ఆలయం పునర్నిర్మించారు. నవసచ్ (త్య) గణపతి అని కూడా పిలుస్తారు. అంటే సబబైన కోరిక కోరితే తప్పక తీర్చే గణపతి అని అర్థం. ఆలయ ప్రధాన ద్వారం తలుపులు మీద అష్ట వినాయకులను చెక్కారు. కానుకలు, చెల్లింపులు విశేషంగా వచ్చే ఆలయాలలో ఇదొకటి.



# నమః

స్వామి గుడికి వాయవ్యంగా మణికంఠేశ్వర స్వామి ఆలయం ప్రధాన ఆలయానికి అనుబంధ నిలయం. బ్రహ్మహత్యా పాతక నివృత్తికోసం కుళొత్తుంగ మహా రాజు దీనిని నిర్మించినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. స్వామివారి విగ్రహ పరిమాణం నానాటికి పెరుగుతూ వస్తోంది. సుమారు ఏడున్నర దశాబ్దాల క్రితం, పాతికేళ్ల క్రితం భక్తులు చేయించిన వెండికవచాలు నేడు స్వామివారికి చాలకపోవడాన్నిబట్టి స్వామి వారి పరిణామం పెరుగుతోందనడానికి ఉదాహరణ.

శైవ-వైష్ణవ క్షేత్రంగా భాసిల్లే కాణిపాకంలో వరసిద్ధి వినాయకస్వామి ఆలయంతో పాటు శ్రీ మణికంఠేశ్వర, శ్రీ వరదరాజస్వామి, శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయాలున్నాయి. ప్రధానమైన గణనాథుని ఆలయం నుంచి అనుబంధ ఆలయాలకు విశిష్ట పురాణ ప్రాధాన్యం ఉంది. ఇక్కడ వినాయక నవరాత్రులను వైభవంగా నిర్వహిస్తారు.

అద్భుత శిల్పకళ ఉట్టి పడే ఈ ఆలయ ప్రాంగణంలో మహాగణపతి, దక్షిణామూర్తి, సూర్యుడు, షణ్ముఖుడు, దుర్గాదేవి, మరగదాంబిక ఉపాలయాలు దర్శనమిస్తాయి. జనమేజయ మహారాజు చేపట్టిన సర్పయాగ దోష పరిహార కోసం శ్రీ మహావిష్ణువు ఆజ్ఞ మేరకు ఇక్కడ వరదరాజస్వామి ఆలయం నిర్మితమైనట్టు చెబుతారు. ఇక్కడ సర్పదోష నివారణ పూజలు చేస్తారు. 'కలౌ చండీ వినాయకః' అని నానుడి. ఈ యగంలో చండి(దుర్గా), గణపతి పిలిస్తే పలికే దైవాలని, చిత్తశుద్ధితో వేడిన వారికి సకల సంపదలు సిద్ధిస్తాయని విశ్వాసం. శ్రీ వరసిద్ధి వినాయకస్వామి సర్వమత ఆరాధ్యుడిగా ఆయన పూజలందుకుంటున్నారు.

**– డా. కీర్తి వెంకయ్య,** విశ్రాంత ఆచార్య

## మధుర్ మహాగణపతి

**(కాసరగోడ్, కేరళ)**



పదో శతాబ్దానికి చెందిన మధుర్ మహా గణపతి ఆలయం కాసరగోడ్‌లో మధువాహిని నదీతీరంలో ఉంది. చారిత్రక కట్టడాలలో సుందరమైన ఆలయంగా దీనికి పేరు ఉంది. కుంబ్లా మేపాడి కుంబ్లా పాలకులు ఈ ఆలయం కట్టించారు. ఇక్కడ శివుడిని కూడా ఆరాధిస్తారు. ఒక అంతుపట్టని పదార్థంతో వినాయక విగ్రహం తయారు చేశారు. అది రాయి కాదు, మట్టి కాదు. ఈ ఆలయాన్ని ధ్వంసం చేయడానికి మైసూరు పాలకుడు టిప్పు సుల్తాన్ వచ్చినప్పటికి, చూసిన తరువాత మనసు మార్చుకుని వచ్చిన దారినే వెళ్లిపోయాడని చరిత్ర. ఆలయ కోనేటి నీరుకు ఓషధి గుణాలు ఉన్నాయని కూడా చెబుతారు. ఈ ఆలయంలో మూదప్పం ఉత్సవం చాలా ప్రసిద్ధి. పాయసం, నెయ్యి కలిపి మొత్తం వినాయక విగ్రహాన్ని కప్పుతారు.

## త్రినేత్ర గణేశాలయం

**(రణతంబోర్, రాజస్తాన్)**



ఇక్కడి గణేశుడి ప్రత్యేకత మూడు కళ్లు. అందుకే త్రినేత్ర గణేశుడని ఈయనకి పేరు. వేయి సంవత్సరాల చరిత్ర కలిగిన రణతంబోర్ కోటకు సమీపంలోనే ఈ గుడి ఉంది. ఇంటో జరిగే శుభకార్యాలకు ఆహ్వానిస్తూ దేశంలోని చాలా ప్రాంతాల నుంచి త్రినేత్ర గణేశునికి శుభలేఖలు పంపుతూ ఉంటారు. ఇప్పుడు మెయిల్స్ కూడా పంపుతున్నారు. ఈ సంప్రదాయం ఎలా వచ్చిందో చెప్పే చక్కని ప్రేమకథ ఉంది. కృష్ణుడిని వరించిన రుక్మిణికి ఆటంకాలు ఎదురవుతాయి. దీనితో రుక్మిణి అన్నలను కృష్ణుడు ఓడించి ఆమెను వివాహం చేసుకుంటాడు. అప్పుడు త్రినేత్ర గణపతికి కృష్ణుడు ఆహ్వానం పంపాడట. ఇది 6500 ఏళ్ల నాటి క్షేత్రమని పేరు. గణేశ్ చతుర్థికి మొదటి మూడు నాలుగు రోజులలో పది లక్షల మంది స్వామిని దర్శించుకుంటారు.

## కర్పగ వినాయగర్ ఆలయం


**(పిల్లయార్‌పట్టి, తమిళనాడు)**



1600 సంవత్సరాల చరిత్ర కలిగిన క్షేత్రమిది. తమిళనాడులోనే ప్రాచీన ఆలయాలలో ఒకటి. ఇక్కడి ఆరు అడుగుల గణేశ విగ్రహం ఎంతో సుందరమైనది. ఒక గుహలో గణేశునితో పాటు మరొక ఆరుగురు దేవతామూర్తులను చెక్కారు. కర్పగ వినాయగర్ ఆలయాన్ని పాండ్య రాజులు నిర్మించారు. ఈ గుడి శిల్పకళకు ఎంతో ఖ్యాతి ఉంది.

## గణేశ్ టోక్ గుడి

**(కాంచనగంగ, గ్యాంగ్‌టక్)**



ఇది గ్యాంగ్‌టక్‌లో ఒక చిన్న కొండ మీద ఉంది. ఇక్కడ నుంచి కాంచనగంగ కనిపిస్తుంది కాబట్టి, ఈ గుడికి ఆ పేరు వచ్చింది. దీనిని 2000 సంవత్సరంలోనే నిర్మించారు. ఈ ఆలయ నిర్మాణం సిక్కిం నిర్మాణ కౌశలానికి అద్దం పట్టేదిగా ఉంటుంది. ఈ కొండ మీద నుంచి లోయలు, మంచు పర్వతాలను చూస్తే మనసు గొప్ప ప్రశాంతంగా ఉంటుందని చెబుతారు.

## శశివేకలు-కాడలేకాలు గణేశ్ గుడి

**(హంపి, కర్ణాటక)**



దక్షిణాదిన రాజ్యమేలిన ముస్లిం వంశాల కర్కశత్వానికి ప్రతీకగా మిగిలిన గణేశుడు ఆయన. హంపీ విజయనగరం శిథిలాలలో ఉంది. 1440లో చెక్కిన భారీ గణేశ విగ్రహం ఇక్కడ ప్రత్యేక ఆకర్షణ. ఇంకొన్ని దేవతామూర్తులు కూడా ఈ ఆలయంలో ఉన్నాయి. ఈ ప్రతిమ కర్ణాటకలో ఉన్న వినాయక విగ్రహాలలో పెద్దదని చెబుతారు. ఈ విగ్రహం ఉదరంలో వజ్రవైఢూర్యాలు ఉంచారన్న భ్రమతో దక్కన్ సుల్తానులు ఈ ఆలయం మీద దాడి చేశారు. దీనితో ఈ విగ్రహం కొంత ధ్వంసమైంది.


బిజెపి నాయకులకు, కార్యకర్తలకు,
తెలుగు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు
వికసిత భారత్ , వికసిత ఆంధ్రప్రదేశ్ కోసం
88 00 00 2024
కు మిస్డ్ కాల్ ఇవ్వండి
బిజెపిలో సభ్యులుగా చేరండి
భారతీయ జనతా పార్టీ - ఆంధ్రప్రదేశ



# మందిర ఆర్థికవ్యవస్థ సారం ధర్మమే

ప్రపంచంలోనే అత్యంత ప్రాచీనమైన కాశీ, ఉజ్జయిని, కంచి వంటి నగరాలు నేటికీ మనుగడలో ఉండటమే కాదు, ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా తట్టుకొని నిలబడుతున్నాయి. ఏ పరిశ్రమలూ లేవు ఆ నగరాలను నిలబెట్టడానికి. మరి, ఆ నగరాలు ఎలా మనుగడ సాగిస్తున్నాయి అనే ప్రశ్న తలెత్తడం సహజమే. అక్కడ గల మందిరాలు లేదా దేవాలయాలే ఆ నగరాల మనుగడకు పట్టుగొమ్మగా ఉన్నాయి. పాశ్చాత్య దేశాలలో ఒక శతాబ్దం కిందట అతిపెద్ద పారిశ్రామిక కేంద్రాలుగా వర్ధిల్లిన డెట్రాయిట్ వంటి నగరాలు నేడు శిథిల నగరాలుగా మారాయి. కానీ ఇక్కడ మాత్రం ఎంతటి మహమ్మారి వచ్చినా, అక్కడి ఆర్థిక వ్యవస్థ ఇతర భౌతిక పరిశ్రమలకు లాగా దెబ్బతినలేదు. అందుకు కారణం, సాక్షాత్తు భగవంతుడే కొలువై ఉన్న ప్రాచీన మందిరాలు ఉండటమే!

ఆధునిక కాలంలో ఉన్న ఆలయ ఆర్థిక వ్యవస్థలకు, సనాతన ఆలయ లేదా మందిర వ్యవస్థలకు మధ్య గుణాత్మకమైన తేడా ఉన్నది. సనాతన మందిర ఆర్థిక వ్యవస్థలు నిర్వర్తించిన అనేక కార్యకలాపాలు నేటి మందిరాలు కూడా నిర్వర్తిస్తున్నా, వాటి మధ్య విలువలలో వచ్చిన మార్పుల కారణంగా మౌలికమైన తేడాలు ఉన్నాయి. ఇందుకు కారణం మనం విలువల్లో తెచ్చుకున్న మార్పులే. సనాతన కాలంలో ఆలయాలు ధర్మాన్ని ప్రబోధించి, వ్యాప్తి చేయడంతో పాటు సమాజం అందుకు అనుగుణంగా నడిచేందుకు ఆలంబనగా ఉన్నాయి.

***ధర్మ ఏవ హతోహంతి, ధర్మో రక్షతి రక్షితః***
***తస్మాత్ ధర్మో న హంతవ్యో, మానో ధర్మోహతోవధీత్***

(ధర్మాన్ని బాధిస్తే అది తిరిగి మననే బాధిస్తుంది. ధర్మ రక్షణ చేస్తే అది మనను రక్షిస్తుంది. కాబట్టి ధర్మాన్ని నాశనం చేయకూడదు) అన్న మనుస్మృతి బోధను అచరించేందుకు అవసరమైన వాతావరణాన్ని సృష్టించి, కొనసాగించాయి మన ఆలయాలు. వ్యక్తిగత ఎదుగుదలకు, ఆధ్యాత్మిక జ్ఞానోదయానికి సహజ విద్యా కేంద్రాలుగా ఆలయాలు ఉన్నాయి. అందుకే, మన మనస్సు, బుద్ధి రెండూ ప్రత్యక్షంగా ఆ దైవానికి బహిర్గతమయ్యే ప్రదేశాలు అయిన ఆలయాలు కేవలం బాహ్య ఉత్సవాలకే కాదు, అంతర్గత ఆరాధనకు కూడా కేంద్రాలు. అందుకే మన ధర్మంలో ఆ భగవంతుడు, ప్రకృతి ఒకటి అయినట్లే వ్యక్తికి జీవితం, ఆధ్యాత్మికత రెండూ వేర్వేరు కాదు. ఆలయమంటే కేవలం ఒకేరకమైన విశ్వాసాన్ని కలిగి ఉండేకాదు, అది సుసంపన్నమైన, సమృద్ధి కలిగిన జీవితానికి వ్యక్తీకరణ అని అనేకులు చెప్తుంటారు.

నాటి ఆలయాల అర్థ వ్యవస్థ స్వరూప స్వభావాలను పరిశీలించి, ఆధునిక ఆలయాల గురించి చూద్దాం.

సనాతన భారతదేశంలో మందిరాలు సామాజిక, ఆర్థిక నిర్మాణంలో కీలక పాత్ర పోషించాయి. అవి కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు, ఉపాధిని కల్పించే, వాణిజ్యాన్ని ప్రోత్సహించే, స్థానిక వృత్తిపనివారికి తోడ్పాటునందించే ఆర్థిక కార్యకలాపాలకు ఉత్ప్రేరకాలుగా నిలిచాయి. భక్తులు, దాతలు ఇచ్చే దానాలతో ఆలయ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందింది. ఆలయాలకు, వాటి చుట్టూ ఉన్న సహజీవన సంబంధం ఒక నిలకడైన పర్యావరణాన్ని సృష్టించింది. సనాతన భారతంలో ఆలయ ఆర్థిక వ్యవస్థ అంటే, ఆ ఆలయం కార్యకలాపాలు, పనితీరు చుట్టూ తిరిగే ఆర్థిక వ్యవస్థ అని తెలుసుకోవడం ముఖ్యం. అందుకే సనాతన సమాజంలో ఆలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలుగానే కాదు, జీవితంలో పలు కోణాలను ప్రభావితం చేసే వ్యవస్థలుగా కీలక పాత్ర పోషించాయి. మతపరమైన, సామాజిక, ఆర్థిక కార్యకలాపాలను సమగ్రం చేసి, మొత్తం సామాజిక–ఆర్థిక వ్యవస్థకు గణనీయంగా దోహదం చేసిన అద్వితీయ వ్యవస్థగా ఆలయ ఆర్థిక వ్యవస్థను చెప్పుకోవచ్చు.

ఆర్థిక వ్యవస్థ అనగానే మనకు గుర్తుకు వచ్చేది – నైతిక, తాత్విక, నీతి, ఆధ్యాత్మిక విలువలను అలక్ష్యం చేసే ఉత్పత్తి, పంపిణీ, లాభాలు, వస్తువుల, సేవల వినిమయాన్ని గూర్చి చెప్పే వర్తమాన ఆర్థిక శాస్త్రం. కాలుష్యం, నేరాలు, ప్రకృతి వైపరీత్యాలు, యుద్ధాలు వంటి అన్ని విధ్వంసాలూ ఉన్నా ఈ పంథాలో జీడీపీకి విలువ ఎక్కువ. ఇందుకు భిన్నమైనది సనాతన అర్థశాస్త్రం. సమాజం కోసం

ప్రార్థించడం, దోపిడీ రహిత కార్యకలాపాలను చేపట్టడం, ఆర్థికాభివృద్ధి, విజయం కోసం విజయాన్ని పరమేశ్వరుడిగా ఆరాధించడమే సనాతన అర్థశాస్త్రం, దానిలోని భాగమైన ఆలయ అర్థ వ్యవస్థని అధ్యయనం చేస్తున్న వారు అంటున్నారు.

ఆలయాలు కేవలం ప్రార్థనా స్థలాలే కాదు, సంప్రదాయాలు, ఆచార నిధులు, విద్యా కేంద్రాలు, దాతృత్వ సంస్థలు, ఆసుపత్రులు, కళల, చరిత్ర పరిరక్షకులుగా ఉన్నాయి. గ్రామీణ స్వీయపాలనలో ఆలయాలే పాలక మండలుగా, న్యాయానికి, వినోదానికి కేంద్రాలే కాదు, సమావేశాలకు కేంద్రంగా ఉన్నాయి. అనేక సంప్రదాయ కళల పుట్టుకకు, వృద్ధి, పరిరక్షణకు అవే బాధ్యులు. వీటితో పాటుగా, వైద్యం అందించే కేంద్రాలుగా ఆయుర్వేదం వంటి మన సంప్రదాయ చికిత్సా పద్ధతులను అనుసరిస్తూ, తత్సంబంధిత గ్రంథాలను, చారిత్రిక దస్తావేజులను పరిరక్షించే కేంద్రాలు. అనేక సంప్రదాయ కళల పుట్టుకకు, వృద్ధి, పరిరక్షణకు ఆలయాలే బాధ్యత వహించాయి.

**సంప్రదాయ హైందవ ఆలయాలలో కొనసాగిన కార్యకలాపాలు తెలుసుకుందాం:**

**గురుకుల పాఠశాలు:** ఈ గురుకులాలే వైదిక విద్య, సంస్కృత భాష, పురాణ ఇతిహాసాలు, కర్మకాండలు, ఆధ్యాత్మిక బోధనలకు కేంద్రాలుగా ఉండేవి. తోడుగా, నైతిక, ఆధ్యాత్మిక మార్గదర్శనం కోసం ధర్మ, కర్మ, నైతిక వర్తనకు సంబంధించిన విలువలను బోధించేవారు. వీటితో పాటుగా సంప్రదాయ కళలు, సంగీతం, నాట్యం, చేతివృత్తులను బోధించేవారు. సాంస్కృతిక వారసత్వాన్ని, మత సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందిస్తూ జ్ఞాన పరిరక్షణ చేసేవారు.

**ప్రసాదం (ఆహార వితరణ):** ఆలయమున్న చోట ఎవరూ ఆకలితో నిద్రించకూడదన్న భావనతో ప్రవేశపెట్టిన ఈ క్రతువు బాటసారులు, పర్యాటకులు, భక్తుల ఆకలిని తీర్చేది. భక్తి భావంతో స్వచ్ఛందంగా ఆహారాన్ని వండి ముందుగా ఆ దైవానికి అర్పించి, అనంతరం దానిని ఆ భగవంతుడి అనుగ్రహంగా భక్తులకు పంచేవారు. ఆలయాలు దర్శనకు వచ్చిన భక్తులకు, ఆలయ సిబ్బందికి, ఆకలితో ఉన్నవారికీ ఆహారాన్ని అందించే సామాన్య వంటగదులు.

**ఆర్థిక జీవనోపాధి:** స్థానిక రైతులు, వ్యాపారుల నుంచి కొనుగోళ్లు చేయడమే కాదు, పలు రకాల పంటలను పండించడానికి, కాలాన్ని బట్టి, ప్రాంతాన్ని బట్టి కాయగూరలు, పుష్పాలు, ఫలాలు పండించేందుకు మద్దతు ఇచ్చేవారు. భగవంతుడికి ఒక్కొక్క కాలంలో ఒక్కొక్క రకమైన ఆహార పదార్థాన్ని, పుష్పాన్ని, ఫలాన్ని ఇచ్చి పూజ చేయడం వెనుక ఉన్న మర్మం ఇదే. వీరితో పాటుగా కళలు, సంస్కృతి, నాట్యం, సంగీతం, నాటకం, బుర్రకథ, హరికథ సహా పలువురికి ఆలయంలో ప్రదర్శించేందుకు అవకాశం కల్పించడం ద్వారా ఉపాధిచ్చేవారు.

**ప్రదర్శనలకు మండపాలు:** పండుగలను నిర్వహించేందుకు, నాటకాలు, నాట్య, సంగీత ప్రదర్శనల కోసం ప్రత్యేక మండపాలు ఉండేవి. ఈ ప్రదర్శనల సమయంలో ప్రజలు తమ స్థాయికి తగ్గట్టుగా వారికి కానుకలు ఇచ్చి, వారిని పోషించే వారు.

**సృజనాత్మక వ్యక్తీకరణ:** కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి, ఆలయ సాంస్కృతిక శోభకు దోహదం చేసేందుకు ఆలయాలే వేదికలు. సాధారణంగా, వ్యాపారులు తమ లావాదేవీల కోసం ప్రయాణిస్తున్న సమయంలో ఆలయాలను చేరుకుని, అక్కడి కళాకారులతో సంపర్కంలో ఉండేవారు. తమకు నచ్చినవాటిని వారి నుంచి కొనుగోలు చేయడానికి ఆలయమే కేంద్రంగా ఉండేది. ఈ రకంగా, హస్తకళాకారులకు, చేతివృత్తుల వారికీ జీవనోపాధికి హామీ ఉండేది.

**ఆధ్యాత్మిక ఉన్నతి:** ధార్మిక కథనాలతో తమ కళను సమగ్రం చేసి వ్యక్తీకరించడం ద్వారా, ఇహం,

With Best Compliments From :

EVERSUN
MARINE TRADE PVT. LTD.

Flat No: 301, Oakwood, Jasti
Square, Pandurangapuram,
Visakhapatnam-530003



అయోధ్యలో
రామ్‌పథ్

పరాన్ని పొందేందుకు అవకాశం.

**వినోదం, సమాజం భాగస్వామ్యం:** భజన, సత్సంగం వంటి భక్తులు ఆనందించే కార్యకలాపాలను ఏర్పాటు చేయడం ద్వారా భక్తులు ఒక చోట చేరేందుకు అవకాశాన్ని కల్పించడం.

**ఆయుధాలు, పోరాట శిక్షణా కేంద్రాలు:** చారిత్రికంగా కొన్ని సమయాలలో ఆలయాలే రణ విద్యలు, యుద్ధనైపుణ్యాలకు శిక్షణ కేంద్రాలుగా పని చేశాయి. దీనితో పాటుగా, బహిర్గత దాడుల నుంచి కాపాడుకునేందుకు లేదా అంతర్గత భద్రత కోసం సమాజాన్ని సంసిద్ధం చేసేందుకు శిక్షణను కూడా ఇచ్చేవారు.

**క్రమశిక్షణ, శారీరక దృఢత్వం:** యోగతో భౌతిక సంక్షేమంతో పాటుగా ఆధ్యాత్మిక శిక్షణను కూడా ప్రోత్సహించేవారు.

**గ్రంథాలయం, విజ్ఞాన పరిరక్షణ:** ప్రాచీన గ్రంథాలు, రాతప్రతులు, ధార్మిక గ్రంథాలతో పాటుగా చారిత్రిక రికార్డులను పరిరక్షించేవారు. ఇందుకోసం పండితులను కూడా పోషించేవారు.

**విద్యార్థి వేతనం, అధ్యయనం:** పండితులకు, పూజారులకు, అధ్యయనం, పరిశోధన చేయాలను కున్న విద్యార్థులకు తగిన వనరులను అందించేవారు.

సాంస్కృతిక వారసత్వం:తరతరాలకూ జ్ఞానాన్ని అందించడం, దానిని పరిరక్షించడం కోసం విద్యను అందించేవారు.

**ఆర్థిక కేంద్రంగా భూముల దానం, ధర్మాదాయం:** ఆలయ కార్యకలాపాలను నిరాటంకంగా కొనసాగించేందుకు ఆలయాలకు ఆ ప్రాంత పాలకులు ఇచ్చే స్వంత భూమి ఉండేది. వీటితో పాటుగా, అనేకమంది వ్యాపారులు, సంపన్నులు ఆలయాలకు భూములను, గోవులను, దానం చేయడంతో ఆ దేవుడి నైవేద్యానికి, ప్రసాదానికీ ఏ లోటూ లేకుండా ఉండేది.

**ఉపాధి అవకాశాలు:** ఆలయంపై ఆధారపడిన ఆలయ సిబ్బంది, హస్తకళాకారులు, కళా ప్రదర్శకులు, వ్యాపారులకు కూడా ఉపాధి లభ్యమయ్యేది.

ఇన్ని కార్యకలాపాలు మందిరాలు సులువుగా సాగించగలగడానికి కారణం నాటి సమాజం ధార్మిక వర్తనను కలిగి, సంపదనంతా పోగు చేసుకోవాలన్న భావనను కలిగి ఉండకపోవడమే. భౌతిక సంపద పట్ల అంతర్గతంగా తాటస్థ్యాన్ని కలిగి ఉండటమే. ధార్మిక జీవనంలో భాగంగా అతి వినిమయం లేకుండా, అతి విలాసాలకు పోకుండా పొందికగా, పొదుపుగా జీవనాన్ని సాగించడమన్నది వనరులపై ఒత్తిడిని తగ్గించి, నిలకడైన ఆర్థిక వ్యవస్థకు దారి తీసేది. ఉన్న దానితో సంతోషంగా ఉండటం లేని వాటికోసం పరుగులు తీయకపోవడం ద్వారా ఆరోగ్యాన్ని, ఆనందాన్ని పొందడం వల్ల వనరులు అందరికీ సమానంగా అంది, ఆర్థిక అంతరాలు ఎక్కువగా ఉండేవి కాదు. అతి వినిమయం

Helping you
To Focus on your
BUSINESS

ASK Associates is your trusted partner in the world of finance and business compliance. with a team of seasoned experts and a commitment to excellence, we offer a wide range of services to help you meet your financial and regulatory requirements seamlessly.



At ASK Associates, we are committed to simplifying the complexities of financial and regulatory matters, allowing you to focus on what you do best-growing your business. Your success is our priority, and our expert team is here to support you every step of the way.

ASK
ASSOCIATES
AN ISO 9001:2018
TAX CONSULTANTS
Since
2009



OUR SERVICES
Our services are designed to alleviate your regulatory burdens, helping you to focus on what matters most - your business growth and success.

◆ GST REGISTRATION & MONTHLY FILINGS ◆ FIRM & COMPANY REGISTRATIONS ◆ ESI & PF
◆ INCOME TAX RETURNS & FILINGS ◆ SHOP AND ESTABLISHMENT ACT (LABOUR LICENCE)
◆ FSSAI - (BASIC, STATE, CENTRAL) ◆ TRADEMARK REGISTRATION ◆ IEC-IMPORT EXPORT CODE
◆ DAILY ACCOUNTING WORK ◆ ISO CERTIFICATION ◆ PT REGISTRATION ◆ TRADE LICENSE ◆ TDS



లేకపోవడం వల్ల ,అవసరమైన మేరకు మాత్రమే ఉత్పత్తి చేయడంతో పర్యావరణంపై తక్కువ ప్రభావం ఉండేది. ఇవే నిలకడైన ఆర్థిక వృద్ధికి కీలకంగా నిలిచేవి. వీటన్నింటినీ మించి సంపద పెరిగిన కొద్దీ దాతృత్వం పెంచుకోవడం నాటి సమాజంలో వ్యక్తులకు ఎంతో గౌరవాన్ని కల్పించింది. దీనితో పాటుగా కేవలం వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా లోక సంక్షేమం కోసం ధనికులు ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడం ద్వారా సమాజానికి మేలు జరిగేది కాదు. 'శుభ్ లాభ్' అన్న మాట వాడుకలోకి వచ్చింది. ఎదుటివారిని బాధపెట్టకుండా లాభం పొందాలనే వైఖరితో వ్యాపారులు ఉండేవారు.

స్థానికంగా లభ్యమయ్యే వనరులతో స్థానికంగా చేసిన ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా స్థానిక సమూహాలలో స్వయం సమృద్ధికి దోహదం చేయడం. సమాజంలో స్వధర్మాన్ని ఆచరించి, అంకిత భావంతో తన ధర్మాన్ని నిర్వర్తించడం అన్నది ఆర్థిక వ్యవస్థ సజావుగా పని చేసేందుకు దోహదం చేస్తుందన్న భావన ఉండడం వల్లే నేటిలా నిరుద్యోగం, అసంతృప్తి, భౌతిక సంపద వెంట పరుగులు పెట్టకుండా, సాపేక్షంగా శాంతియుతమైన సమాజంగా భారతదేశం కొనసాగింది.

ఆధునికులలా పోగు చేసుకోవడమే జీవిత ధ్యేయంగా పెట్టుకోకుండా, అపరిగ్రహాన్ని నాటి సమాజం పాటించేలా ధర్మవర్తనను నిలబెట్టిన కేంద్రాలు మందిరాలు అన్నది నిర్వివాదం. నేడు అయోధ్య రామాలయ నిర్మాణంతో ఆలయ ఆర్థిక వ్యవస్థ అనే విషయం చర్చనీయం అయింది.

నాటి మందిర ఆర్థిక వ్యవస్థలో రాజకీయ జోక్యం లేదని, అయినప్పటికీ అవి సజావుగా సాగడమే కాదు శాంతియుతమైన సమాజ స్థాపనకు పునాదులు వేసిందనే విషయం మనకు అర్థం అవుతుంది. ప్రస్తుతం దేశంలోని ఆలయాలకు లక్షల కోట్లలో ఆదాయం వస్తున్నది కానీ, అది మందిర ఆర్థిక వ్యవస్థ అన్న పరిధిలోకి రాదని ఈ అంశంపై అధ్యయనం, పరిశోధన చేస్తున్న సందీప్ సింగ్ వంటివారి వాదన. మందిర ఆర్థిక వ్యవస్థలో లాభ నష్టాల మాట రావడం సరికాదని, ముఖ్యంగా వాటిలో ప్రభుత్వ జోక్యం ఉన్న క్రమంలో దానిని సనాతన మందిర వ్యవస్థలా పరిగణించలేమన్నది ఆయన వాదన. సనాతన మందిర వ్యవస్థ సమాజాలు సామాజికంగా, ఆర్థికంగానే కాదు పర్యావరణ పరంగా కూడా సానుకూలంగా పురోగమించేలా దోహదం చేశాయని సందీప్ సింగ్ అంటారు. అలాగే, మందిరాలను ప్రభుత్వాలు లాభార్జిత ప్రదేశాలుగా పరిగణించడమంటే, పుణ్యక్షేత్ర సందర్శనలో ఉండే ఆధ్యాత్మిక భావాన్ని తీసివేయడమేనన్నది ఆయన భావన.

ఏమైనప్పటికీ, నేటికీ ఆలయ సందర్శనం పుణ్యఫలం అనే భావన హిందువులలో ఉన్నది. అలాగే, ఆలయాలను సందర్శించుకున్న సమయంలో దానం చేయడం కూడా కొనసాగుతున్నది. నేటి ఆలయాలు కూడా కాలానికి అనుగుణంగా అనేక విద్యా సంస్థలను, నిత్యాన్నదానాలను, ఆసుపత్రులు వంటి వాటిని నిర్వహిస్తున్నాయి. కొన్ని ధార్మిక మఠాలు అయితే, తమ నిత్యాన్నదాన కార్యక్రమాన్ని మధ్యాహ్న భోజన పథకం నిర్వహించే ప్రభుత్వ పాఠశాలలకు అనుసంధానమై భోజనాన్ని అందిస్తున్నాయి. ఒకరకంగా చూసినప్పుడు మందిరాలు ఒకప్పటిలా కొన్ని ప్రధానమైన కార్యకలాపాలనే అందిస్తున్నాయి. ఇప్పుడు కావలసింది సమాజంలోని జాగృతి, మన ధర్మం, సంస్కృతి పట్ల చైతన్యం, ఆ విధమైన జీవనం.

వలసపాలన వాసనలు వదలకుండా అనేక దశాబ్దాలుగా మన దేశ సంస్కృతికి, చరిత్రకు సంబంధించిన వక్రీకరించిన విద్యను అభ్యసించిన ప్రజల నుంచి ఆ చైతన్యాన్ని తక్షణమే ఆశించలేం. కానీ, ప్రస్తుత ఆలయాల పునరుద్ధరణ, అయోధ్యలో రామమందిరం వంటి వాటిని నిర్మించడం వల్ల ప్రజలు తమ సంస్కృతి గొప్పదనాన్ని తెలుసుకుంటున్నారు. ప్రార్థనా స్థలాలే కాక సాంస్కృతిక కేంద్రాలు అయిన మందిరాలు, భారతదేశ సాంస్కృతిక శక్తిని ప్రపంచవ్యాప్తంగా బలోపేతం చేస్తున్నాయి. క్రైస్తవ దేశమైన అమెరికా, ఇస్లామిక్ దేశమైన యూఏఇలలో ఆలయ నిర్మాణం ద్వారా భారతీయ విలువలైన, శాంతి, దయ, దాతృత్వం వంటివాటిని ప్రపంచ ప్రజలకు ప్రదర్శించడం ద్వారా సాంస్కృతిక దౌత్యాన్ని చేయవచ్చని కొందరి భావన.

ఆధునిక కాలంలో ఆధ్యాత్మిక పర్యాటకం పెరుగుతున్నది. పాశ్చాత్య జీవన శైలులను అనుకరిస్తూ, మరీచికల వెంట పరుగులు తీస్తున్న యువతకు ఇప్పుడు ఆధ్యాత్మికతే ఊరటగా మారింది. భౌతిక సంపద కోసం తీస్తున్న పరుగులో, దాని సాధనతో అంతర్గతంగా ఆనందం కలుగకపోవడాన్ని గ్రహించిన యువత ఇప్పుడు ఎలా ఆ లోటును ఎలా పూడ్చుకోవాలని అన్వేషిస్తూ ఆలయాలను, గురువులను చేరుతున్నారు. దీనితో ఆలయాలకు వచ్చేవారి సంఖ్య పెరగడమే కాదు, మానసిక ఆరోగ్యానికి భారత్ సరైన ప్రదేశమనే భావన పెంచుతుందని విశ్లేషకులు అంటున్నారు.

ఇందులో భాగంగానే విదేశాల నుంచి కూడా వచ్చి మరీ ఆలయ సందర్శన చేసుకుంటున్నారు. ఈ కారణంగా ఆలయానికి, పరిసర ప్రాంతాలలో సమాజానికి సంపద పెరుగుతోంది. సనాతన కాలంగా ఆలయ ఆర్థిక వ్యవస్థలు సమాజాన్ని ఏకతాటిపై ఉంచడంతో పాటు, పరిసరాలు సుసంపన్నంగా, ఉపాధి సమస్య లేకుండా ఉండేందుకు దోహదం చేశాయి.

మొత్తం మీద 'వికసిత భారత్' దిశగా ప్రయాణిస్తున్న దేశానికి ఆలయ పర్యావరణ వ్యవస్థ అనేది ఒక కీలక అంగం. ఆలయ పర్యాటకాన్ని పెంచడంతో పాటుగా దేశ వారసత్వాన్ని పరిరక్షిస్తూ, స్థానిక ఆర్థికవ్యవస్థలకు తోడ్పాటును అందిస్తూ ఆలయాలు దేశాభివృద్ధికి బహుముఖంగా దోహదం చేస్తాయి. తన ఆధ్యాత్మిక, సాంస్కృతిక మౌలిక సదుపాయాలలో భారతదేశం పెడుతున్న పెట్టుబడులు ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడంలోనే కాకుండా, సాంస్కృతిక దౌత్యాన్ని పెంచడానికి, ప్రపంచంలో మన ధర్మం పట్ల అవగాహన పెంచే పరివర్తనాత్మ పాత్రను ఆలయ పర్యావరణ వ్యవస్థ పోషిస్తుందని కొందరి భావన. 2047 నాటికి అభివృద్ధి చెందిన, సమ్మిళిత సమాజంగా అవతరించా లన్న భారత్ దార్శనికతను సాధించేందుకు వీటి పూర్తి సామర్థ్యాన్ని వినియోగించు కోవడం కీలకమన్నది విశ్లేషకుల మాట.

**– డి. అరుణ**

# డా. రామినేని ఫౌండేషన్



డా॥ అయ్యన్న చౌదరి
1929-2000

గుంటూరు జిల్లా, బ్రాహ్మణ కోదూరులోని రైతు కుటుంబంలో 1929 అక్టోబర్ 12న జన్మించిన డా॥రామినేని అయ్యన్న చౌదరి కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో ఎమ్.ఎస్.సి పూర్తి చేసి కొంత కాలం ఉపాధ్యాయునిగా పనిచేశాక, ఉన్నత చదువులకై అమెరికా వెళ్లి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్‌ను పొందారు. అక్కడే ప్రొఫెసర్‌గా పనిచేశారు.

తరువాత స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసి జీవిత పర్యంతం సామాజిక, సాంస్కృతిక, వ్యాపార రంగాలలో కృషి చేస్తు అనేకమంది పేదల జీవితాలలో వెలుగులు నింపారు. డా॥రామినేని అయ్యన్న చౌదరి 70వ పుట్టినరోజును పురస్కరించుకొని 1999 అక్టోబర్ 12న రామినేని ఫౌండేషన్‌ను భారతదేశంలో ప్రారంభించారు. అప్పటినుండి కళ, విజ్ఞాన, మానవీయ శాస్త్రాలలో పేరెన్నికగన్న ప్రముఖులను ఈ ఫౌండేషన్ విశిష్ట పురస్కారాలతో సత్కరించింది.

## దీపావళి శుభాకాంక్షలతో



**పాతూరి నాగభూషణం**
కన్వీనర్- డాక్టర్ రామినేని ఫౌండేషన్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా ఇంచార్జి–బి.జె.పి
+91 98481 27605



**రామినేని ధర్మప్రచారక్**
చైర్మన్ - డాక్టర్ రామినేని ఫౌండేషన్
+91 98499 96690




# సర్వసమానత్వం అయ్యప్ప తత్త్వం



**కేరళలోని పంపానది తీరాన హరిహరాత్మజుడు అయ్యప్పస్వామి కొలువుదీరాడు. పశ్చిమ కనుమల్లోని పీరుమేడు పీఠభూమి ప్రాంతంలో ఇదుక్కై జిల్లా పులిచిమలై వద్ద సముద్రమట్టానికి 1650 మీటర్ల ఎత్తున ఈ నది పుట్టింది. 176 కిలోమీటర్లు ప్రయాణించి అరేబియా సముద్రంలో కలుస్తుంది. అయ్యప్ప భక్తులు స్వామి దర్శనానికి ముందు, తరువాత ఈ నదిలో స్నానం చేస్తారు. రాజశేఖర పాండ్యుడు నిర్మించిన ఆలయం (తత్వమసి)లో అయ్యప్ప స్వామి పానపట్టం మీద శివలింగాకృతిలో కూర్చుని ఉంటాడు. శరీరమంతా నిండిన భస్మం శివుడి రూపాన్ని తలపిస్తే, నుదిటిపై గల తిరునామం శ్రీహరిని స్ఫురణకు తెస్తుంది.**

అయ్యప్పస్వామి అవతరణకు సంబంధించి ప్రచారంలో ఉన్న కథనం ప్రకారం, ముల్లోకాలను కల్లోల పరుస్తున్న మహిషి అనే రాక్షసి వధకు ఒక బాలుడికి ప్రాణ ప్రతిష్ఠ చేశారు. అతని మెడలో ప్రకాశవంతమైన మణిహారం ఉండడంతో మణికంఠుడు అనే పేరుతో ప్రసిద్ధుడయ్యాడు. అయ్యప్పన్ అని మరో పేరు. అటు పుత్రులు లేని పందళ రాజు తపస్సు కోసం అడవికి వెళ్లినప్పుడు ఈ బాలుడు తారసపడతాడు. రాజు ఆ బాలుడిని చేరదీశాడు. అది మహారాణికి నచ్చలేదు. ఒకవేళ తనకు కుమారుడు కలిగితే ఆతని రాజ్యాధికారానికి ఈతడు అడ్డువస్తావడేమోనని శంకిస్తుంది. తలనొప్పితో బాధపడుతున్న తనకు పులిపాలు కావాలని అయ్యప్పను అడుతుంది. మాతృభక్తి పరాయణుడైన ఆతను అడవికి వెళ్లి ఒక పులిపై కూర్చుని, మరి కొన్ని ఆడపులులను తోలుకువస్తాడు. ఆతని మాతృభక్తి, ధైర్యసాహసాలను మెచ్చడంతో పాటు పశ్చాత్తాపంతో మహారాణి క్షమాపణ కోరుతుంది. ఈ రాజ్యైశ్వరాలు తనకు అవసరం లేదంటూ పులిపై ఎక్కి అడవులకు వెళతాడు. రాజు సపరివారంగా వెళ్లి బతిమిలాడినా మనసు మార్చుకోడు. 'మీ రాక నా శాంతిని భంగపరిచింది. సమీపంలోని కొండకు వెళతాను. అక్కడ మీరు నన్ను చూడలేరు. 'మానసికంగా మిమ్మల్ని వీడి వెళ్లడం

లేదు. ఇక్కడ విగ్రహం ప్రతిష్ఠించండి. మకర సంక్రాంతి నాడు దీనిని ఆరాధించిన వారికి పక్కనే గల కొండ (కాంతిమలై)పై నుంచి వెలుగు కనిపిస్తుంది. నాపై విశ్వాసం ఉంచి వెళ్లండి. నా వద్దకు వచ్చేటప్పుడు మీలో విభేదాలు, ద్వేషభావం, అసూయ ఉండకూడదు. మీరందరూ ఒకటై రండి' అని జ్యోతి రూపంలో అదృశ్యమయ్యాడు. ఆయన సూచన మేరకు పందళ రాజు అయ్యప్ప దేవాలయం నిర్మించాడు.

శబరిమల యాత్రికులు ముందుగా 'ఎరుమేలిని' దర్శిస్తారు. ముఖ్యంగా తొలిసారి మాలాధారణ చేసేవారు (కన్నెస్వాములు) ఈ ఆలయాన్ని తప్పక దర్శించాలని నియమం. 'శరంగుత్తి' అనే ప్రదేశాన్ని సందర్శించి తమ వెంట తెచ్చుకున్న బాణాలను గుచ్చుతారు. తనను వివాహం చేసుకోవాలని అయ్యప్పను మాలికాపురతమ్మ కోరింది. 'తన దర్శనానికి కన్నెస్వాములు రాని సంవత్సరంలో తప్పక వివాహం చేసుకుంటాను' అని అయ్యప్ప నిబంధన విధించాడు. కన్నెస్వాములు తాము వచ్చినట్లు తెలిపేందుకే బాణాలు గుచ్చుతారని, ఏటికేడాది వాటిని చూసిన మాలికాపురతమ్మ నిరాశతో వెనుతిరుగుతుందని కథనం.

ఇతర ఆలయాలతో పాటు ఇక్కడా ధ్వజస్తంభం ఉంటుంది. అయితే దీనిపై అయ్యప్ప విడిచిన బాణం దర్శనమిస్తుంది. ఆలయంలోకి ప్రవేశించేందుకు 'పదునెట్టాంబడి' అనే పద్దెనిమిదిమెట్ల సోపాన మార్గం ఉంటుంది. ఈ మెట్లను పద్దెనిమిది మంది దేవతలు ఆవహించి ఉన్నారని ప్రతీతి. శరణుఘోషతో ఈ మెట్లను ఎక్కుతారు. అత్యంత పవిత్రంగా భావించే ఈ మెట్లను అధిరోహించే భక్తులు, తమలోని పద్దెనిమిది మాయోపాయాలు త్యజించాలని ఇవి సూచిస్తున్నాయి. ఇరుముడి ధరించిన వారే ఈ సోపాన మార్గంలో వెళ్లేందుకు అర్హులు. దీక్షాపరులు స్వామి దర్శనం తరువాత తమ ఇరుముడుల్లోని నేతితో నింపిన కొబ్బరికాయలను పగులగొట్టి నెయ్యిని స్వామి వారి అభిషేకానికి సమర్పిస్తారు. కొబ్బరికాయలోని నెయ్యిని స్వామి అభిషేకానికి సమర్పించడం మనన్సును సమర్పించినట్లేనని భావిస్తారు. కొబ్బరిచిప్పలను అక్కడి హోమ గుండంలో వేస్తారు.

అయ్యప్ప, మాలికాపురతమ్మ ఆలయాలకు మధ్య లోయలాంటి ప్రదేశంలోని పుష్కరిణిని 'భస్మకుళం' అంటారు. పద్దెనిమిదిసార్లు శబరిమల యాత్ర చేసిన మాలాధారులు కొబ్బరి మొక్క తీసుకువెళ్లి ఆ పుష్కరిణి సమీపంలో నాటుతారు. ఆ ప్రదేశాన్ని 'పుంగావనం' అంటారు. ఇరుమడిలో తెచ్చిన రవికె వస్త్రాన్ని మాలికాపురత్తమ్మ వద్ద ఉంచి ఇంటికి తీసుకు వెళతారు.

ప్రధాన ఆలయం సమీపంలోని వావర్ స్వామినాడ దర్శనంతో అయ్యప్ప ముగిసినట్లవుతుంది. తిరుగు ప్రయాణంలో ఆ ఆలయం వద్ద కొట్టే కొబ్బరికాయను 'తిరుగు కొబ్బరికాయ' అంటారు.

**దీక్షా నియమాలు**

అయ్యప్ప దీక్షా నిమమాలు కాస్త కఠినంగానే ఉంటాయి. కులమత ప్రాంతీయ వర్గాలకు అతీతంగా దీక్షను చేపట్టవచ్చు. అయితే దానిని నిష్ఠగా కొనసాగించవలసి ఉంటుందని నిబంధలను పేర్కొంటున్నాయి. దీక్షా కాలంలో సూర్యోదయానికి ముందు, సూర్యాస్తమయం తరువాత (అత్యసర మైనప్పుడు కూడా) చన్నీటితో స్నానం చేయాలి. ఉదయం, సాయంత్రం శరణుఘోష చేయాలి. దీక్ష ఇచ్చిన గురుస్వాములను గౌరవించాలి. పగటి పూట భోజనం, రాత్రివేళ అల్పాహారం స్వీకరించాలి. పాద రక్షలు ధరించ కూడదు. మత్తు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి. నేలపైనే పరుండాలి. బ్రహ్మ చర్యం పాటించాలి. మనుషులంతా సమానమే అన్నది అయ్యప్ప తత్వం. ఆయన జ్యోతిరూపంగా మారే సందర్భంలో చేసిన హితవు మేరకు అయ్యప్పమాల దీక్షాధారులు హోదాలతో నిమిత్తం లేకుండా పరస్పరం అయ్యప్పలుగా పిలుచుకోవాలి.

**– నాయిని బుచ్చిరెడ్డి, గురుస్వామి**

Humanity - Discipline - Education
SIDDHARTHA 30 YEARS
SIDDHARTHA
JUNIOR, DEGREE & P.G COLLEGES
(WOMEN & CO-EDUCATION)
ISO 9001:2015
100% PLACEMENT ASSISTANCE
Where Future Begins
Awarded Best Degree College in
Telangana - 2021
Ph : 6302499989, 8885093969
040-2406 4179, 2404 3399
e-mail gp.sdcw@gmail.com
www.sdcw.co.in
DILSUKHNAGAR
COLLEGE INST CODES
11187 (WOMEN)
11186 (Co-Ed)
BALAPUR 'X' ROADS
COLLEGE CODE
11136 (WOMEN)
COURSES OFFERED
INTERMEDIATE: M.P.C (Eamcet), BI.P.C., M.E.C., C.E.C
DEGREE: BA, BBA, BCA
B.Com Comp. Applications, General
B.Sc. Physical Sciences : MPCs / MSCs / MECs / MCCs / MPC
Bio Sciences: Micro/Bio Tech/Applied Nutrition/Chemistry
Botany / Zoology / Computer Science
PG M.Sc. Organic Chemistry/Analytical Chemistry/ Microbiology/Statistics/Mathematical/ Nutrition & Dietetics
MBA & MCA
HAPPY Diwali
ICET CODES:
SDDW - DILSUKHNAGAR,
SDMW - MEERPET, BALAPUR





# ద్వయమూర్తుల 'ద్వారక'

ఆలయాలలో ఒక మూలవిరాట్, ఉత్సవ మూర్తులు ఉండడం సహజం. కానీ చిన్న తిరుపతిగా వ్యవహరించే ద్వారకా తిరుమలలో ఇద్దరు ధ్రువమూర్తులు (రెండు మూలవిరాట్‌లు) ఉండడం విశేషం. వాటికి ఏటా రెండుసార్లు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. స్వయంవ్యక్త (మొదటి) మూలవిరాట్‌కు వైశాఖ మాసంలో, తిరుమల నుంచి వచ్చి కొలువు దీరిన మూర్తికి ఆశ్వీయుజ మాసంలో కానీ అధిక మాసం వస్తే అప్పుడు కానీ నిర్వహిస్తారు.

ద్వారక మహర్షి తపః ఫలంగా ఆవిర్భవించిన క్షేత్రం ద్వారకా తిరుమల. ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని ఇది 'చిన్న తిరుపతి'గా ప్రసిద్ధి. స్వామి వెలసిన కొండ అనంతుని ఆకారంలో ఉంటుంది. తలపై శివుడు, తోకపై విష్ణువు కొలువు దీరాడని చెబుతారు. స్థలపురాణం ప్రకారం, శ్రీ వేంకటేశ్వరుడి పాదసేవ కోసం ఆ మహర్షి అక్కడి శేషాచల కొండపై ఘోరతపస్సు చేసి స్వామిని ప్రసన్నం చేసుకున్నాడు. ఆ ముని కోరిక మేరకు స్వామి స్వయంభూగా వెలిశారు. ఆ మహర్షి సుదీర్ఘ కాల తపస్సు కారణంగా చుట్టూ పుట్ట పెరిగి, స్వామివారి ఉదరం నుంచి పైభాగం వరకే దర్శనమిచ్చేదట (పవిత్రపాదాలను పాతళంలో బలిచక్రవర్తి ఆరాధన కోసం సమర్పించినట్లు చెబుతారు). దాంతో భక్తులకు పాదదర్శన భాగ్యం కలిగేది కాదు. 'విష్ణ్వారాధనలో పాదపూజ ప్రధానమైనది' గా చెబుతారు. దాంతో పరిష్కారమార్గాన్ని వేడుకోగా, మరొక మూర్తిని ప్రతిష్ఠించాలని ఆనతి ఇచ్చారట.


అలా స్వయం భూ విగ్రహం వెనుక మరో మూర్తిని ప్రతిష్ఠించారు. విశిష్టాద్వైత ప్రవర్ధకులు రామానుజాచార్యులు ఈ క్షేత్రాన్ని దర్శించి, స్వామివారి పాదపూజకు వీలుగా, స్వయంవ్యక్త ధ్రువమూర్తికి వెనుక పీఠంపై మరో నిలువెత్తు విగ్రహాన్ని వైఖానస ఆగమం ప్రకారం ప్రతిష్ఠించారని మరో కథనమూ ఉంది. అర్ధ భాగ విగ్రహ దర్శన అర్చనాదుల వల్ల మోక్షం, అనంతర ప్రతిష్ఠ మూర్తి ఆరాధనతో ధర్మార్థకామ పురుషార్థాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం. ద్వారక మహర్షి తపః ఫలితంగా ఆవిర్భవించిన మూలవిరాట్‌తో పాటు, తిరుమల నుంచి రప్పించిన విగ్రహ ప్రతిష్ఠతో ఈ క్షేత్రం 'ద్వారకా తిరుమల'గా ప్రసిద్ధమైంది. అనివార్య కారణాల వల్ల తిరుమల దర్శించలేని వారు తమ మొక్కులను ఇక్కడ తీర్చుకొనే ఆచారమూ ఉంది.

ఆలయాలలో దేవతామూర్తులు తూర్పు, లేదా పశ్చిమ ముఖంగా ఉండడం సర్వసాధారణం. కానీ దక్షిణ ముఖంగా ఉండడం ద్వారకా తిరుమల మరో ప్రత్యేకత. ద్వారక మహర్షి ఉత్తర దిక్కునగా ఉండి తపస్సు చేయడం వల్ల స్వామికి ఆయనకు ఎదురుగా ప్రత్యక్షం కావడం అందుకు కారణంగా చెబుతారు. క్షేత్రంలోని పశ్చిమ దిశగా ఉండే పుష్కరిణి 'సుదర్శన' పుష్కరిణి (రాళ్లపై 'చక్రం' ఆకృతి ఉన్నందున), నరసింహ సాగరం, కుమార తీర్థం అంటారు. ప్రధాన ఆలయం ఐదు అంతస్తుల రాజగోపురం దక్షిణ భారత వాస్తుశిల్పానికి అద్దం పడుతుంది. ప్రధాన ద్వారానికి ఇరువైపుల ద్వారకాముని, అన్నమాచార్యుల విగ్రహాలు, గర్భాలయం చుట్టూ పన్నెండు మంది ఆళ్వారుల ప్రతిమలు దర్శనమిస్తాయి. ప్రస్తుత ఆలయంతో పాటు ఇతర నిర్మాణాలను నూజివీడు సంస్థానాధీశుడు ధర్మఅప్పారాయణం గారు నిర్మించారు.

మూలమూర్తులకు అభిషేకం నిర్వహించక పోవడం మరో ప్రత్యేకత. స్వామి పాదాల వద్ద పెరిగిన పుట్టలో 'కౌఙుజులు' అనే తేనె రంగు చీమలు ఉంటాయని, అభిషేక జలం పడితే అవన్నీ బయటికి వస్తాయన్న కారణంతో తిరుమంజనం ఉండదని ఆలయ అర్చకులు తెలిపారు.

ప్రధాన ఆలయానికి వాయువ్యంగా భ్రమరాంబ మల్లేశ్వరస్వామి ఆలయం ఉంది. మల్లేశ్వరస్వామి దీనికి క్షేత్రపాలకుడు.

– ఏజే


చీకటి వెలుగుల రంగేళి...
జీవితమే ఒక దీపావళి.
ఈ దీపావళి మీ జీవితంలో
వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ...
మీకు, మీ కుటుంబ సభ్యులకు
దీపావళి
శుభాకాంక్షలు
గారపాటి సీతారామాంజనేయ చౌదరి
బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

"పాపకు ముక్కు చెవులు కుట్టిస్తే బాగుంటుంది "అన్నాను అప్పుడే వచ్చి నా ఎదుట కూర్చున్న నా కుమారుడు విష్ణుతో.

అదిరిపడ్డట్టు నా వైపు చూసి, "ఎందుకు?" ఆత్రుతగా అడిగాడు.

"ఆడబిడ్డ. రేపు ముక్కు పుడకలు, కమ్మలు వేసుకుంటుంది కదా ! పెద్దయితే గొడవ చేస్తుంది. అందుకే ఇప్పుడే...!!"

"చిన్నబిడ్డ తట్టుకోలేదు. నాకు ఇష్టం లేదు. అయినా ఈ కాలంలో ఎవరూ కుట్టించుకోవడం లేదు." అన్నాడు.

"మీ అమ్మ అన్ని ఏర్పాట్లు చేస్తుంది. ఆషాఢ మాసం అమావాస్య రోజునే చేస్తే చాలా మంచిదట. దృష్టి దోషం తగలదట, గుండె జబ్బులు రావట"

"ఎవరు చెప్పారు?"

"మన ఆచారం సంప్రదాయం !!" అని కళ్లల్లోకి చూసాను. చాలా అసంతృప్తి కనిపించింది.

"అదొక్కటేనా ఇంకా చాలా ఉన్నాయా ?"

"ఉన్నాయి!! పిల్లలు సభ్యత సంస్కారాలతో ఆరోగ్యంగా బతకడానికి, పెరగడానికి ...వెలుపల నుంచి వచ్చినప్పుడు కాళ్లూ చేతులు కడుక్కుని ఇంట్లోకి రావాలి. ఎందుకంటే ఎక్కడెక్కడో తిరిగి దుమ్ముధూళితో అడుగు పెడితే జబ్బులు వస్తాయని. నమస్కారంలో కూడా అర్థముంది. ఎడమ చెయ్యి పరమాత్మ అని కుడిచేయి జీవాత్మ అని. చెవిపోగులు, ముక్కుపుడకలు స్త్రీ అనే గుర్తింపుతో పాటు మనసు నిలకడ, విచక్షణ ఆత్మవిశ్వాసం, సమయస్ఫూర్తి పెరుగుతా యంటారు"

"రక్షించుకునే శక్తి రాదుకదా? అవి వేసుకుని వీధిలోకి వెళితే ఎవరో ఒకరు ఎత్తుకు పోతారు. విన్నారు కదా! కోల్‌కత్తా డాక్టరు మానభంగం, కిరాతక హత్య. పాపం! ఎంత నరకయాతన అనుభవించి ఉంటుందో?" కళ్లు తుడుచుకోవడం గమనించాను.

నా హృదయం కూడా బరువెక్కి కాసేపు



మాట్లాడలేక పోయాను. నిజమే! ఘోరాతి ఘోరమైన సంఘటన. నాగరికత పెరిగేకొద్దీ అరాచకాలు, స్త్రీల మీద అత్యాచారాలు మరీ ఎక్కువయి పోతున్నాయి.

"వీటికి ఎలాంటి శిక్షో ఏ ధర్మం చెప్పలేదా?" బాధతోనే అడిగాడు.

"పూర్వకాలంలో రాజుల పాలనలో కఠిన శిక్షలు ఉండేవట. ఇప్పుడు అంతా కులతత్వ రాజకీయం, డబ్బు, దౌర్జన్యం మీద ఆధారపడి ఉంది"

"సనాతన ధర్మంలో ఏం చెప్పారు?'

"సమాజం ఎలా నడుచుకోవాలో, నడుచుకో కూడదో చెప్పారు. స్త్రీలు పూజలు అందుకునే చోట్ల దేవుళ్లు ఉంటారు. దేవుళ్లు అంటే సుఖ సంతోషాలు, బిడ్డపాపలు మంచి బుద్ధి, సభ్యత సంస్కారాలతో వృద్ధిలోకి వస్తారని. స్త్రీ ఎప్పుడూ తండ్రి, భర్త లేక





భండారు సదాశివరావు స్మారక దీపావళి కథల పోటీలో విశిష్ట బహుమతి పొందిన రచన

# సనాతన

డా. కల్లూరి శ్రీనివాసులు రెడ్డి

కొడుకు సంరక్షణలో ఉండాలని స్త్రీలు స్వతంత్ర నిర్ణయాలు తీసుకోకూడదని బహుశా వాళ్లల్లో స్థిరత్వం ఉండదని, శారీరకంగా బలహీనులని ఏమో? చివరిది కొంచెం ఆలోచించాలి.. హింసించే భర్తను కూడా పూజించాలి అని!! స్వతంత్రం ఉండాలి. అందంగా అలంకరించుకోవాలి, బహిర్గతం చేయ కూడదు. నేటి స్త్రీ వస్త్రధారణ విడ్డూరంగా ఉంటోంది"

"దుస్తులు అలంకరణలలో కూడా స్వతంత్రం లేదా? అంటే స్త్రీ ఎక్కడా ఒంటరిగా ఉండకూడదా?"

"రెచ్చగొట్టేటట్లు ఉండకూడదు. భద్రత ఉండేచోట లేక ఎదుర్కోదగిన శక్తి ఉంటే ఉండొచ్చు"

"తుపాకి ఉంచుకోవాలంటారు? ఒక్క మగపురుగు మిగలదు"

"చెడ్డవాళ్లు చావనీ!! రాత్రి ఉద్యోగాలు చేసే ప్రతివారికి ప్రతిఘటించగల ఆయుధం ఉండాలి. లేదా ప్రభుత్వ నిఘా ఉండి తీరాలి. స్త్రీకి రక్షణ కల్పించడం ప్రతి ఒక్కరి ప్రథమ కర్తవ్యం"

"మరి ఎందుకు ఇలా జరుగుతున్నాయి?"

"చట్టం న్యాయం సమాజం అంటే భయం లేక." మౌనంగా ఏదో ఆలోచిస్తూ ఉండిపోయాడు విష్ణు .

"మనుధర్మశాస్త్రంలో స్త్రీలను హింసించినా, మానభంగం చేసినా కాళ్లు చేతులు నరికి ఊరి అవతల పారేయ్యమన్నారు. వాళ్ల కుటుంబాలని బహిష్కరించమన్నారు."

"అలా ఇప్పుడు కూడా అమలు చేయకూడదా? మిగిలిన వాళ్లకు భయం అయినా కలుగుతుంది."

''ఎవరికీ? పిచ్చినీకు. నిలువునా కాల్చి పారేస్తున్నారు అయినా జరుగుతూనే ఉన్నాయి. సమాజం పట్టించుకోక మన్నించి మరిచిపోతుంది!!"



విజ్ఞాన శాస్త్రం, మనస్తత్వ శాస్త్రం నేటి కంటే యుగాల ముందు ఎంతో నిర్దుష్టంగా ఉందని గొప్ప గొప్ప విదేశీయ శాస్త్రజ్ఞులు తలలు వంచారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉన్నది పవిత్రమైన భగవద్గీత. న్యాయ విచారణలో ఆ గ్రంథంపై ప్రమాణం చేయిస్తారు. ప్రపంచ దేశాలు ఉత్తమ ఆధ్యాత్మిక గ్రంథంగా గుర్తించాయి. మన నవనాగరికులు తప్ప!! భగవద్గీత పన్నెండు, పదహారవ అధ్యాయాల్లో చెప్పినవి సనాతన ధర్మాలే.

"మనుధర్మశాస్త్రం... సనాతన ధర్మం ఒక్కటేనా?"

"కాదు !! వేరు వేరు ఆధ్యాత్మిక ఆలోచనలు. ఎన్నో తాళపత్రాల గ్రంథాలు పరిశీలించిన తరువాత ప్రతిదానిలోనూ మానవ ధర్మశాస్త్రం అనే రాసి ఉన్నారు అని చెప్పారు. ఆధునిక చరిత్రకారులు రెండూ ఒక్కటే అని చెపుతున్నారు. పరిశుద్ధి, పరిశోధన, సంస్కరణ, సనాతన సంస్కృతి ముఖ్య సంప్రదాయాలు, ఉమ్మడి కుటుంబవ్యవస్థ ఎలా ఉండాలో చెప్పారు. స్త్రీ ఒంటరిగా పరాయి పురుషుడితోగాని, ఎదిగిన కొడుకుతోగాని ఉండకూడదన్నారు. వివాహేతర సంబంధాలు చాలా తప్పు అన్నారు. ధర్మార్థకామ మోక్షాల సాధనలో నిజాయతీ పాటించాలని ప్రతి పనికి నియమాలు నిబంధనలు నిర్ణయించారు"

"మరి ఎలా ఈ ఆడబిడ్డల్ని కాపాడుకోవటం?"

"ధర్మో రక్షతి రక్షితః. ధర్మాన్ని మనం రక్షిస్తే అంటే గౌరవిస్తే అది మనల్ని కాపాడుతుంది. సంఘ నియమాలు పాటించాలి.లేకుంటే కఠిన శిక్షలు విధించాలి!!"

"అంటే ఇష్టాఇష్టాలను చంపుకుని, బానిస బతుకులు బతకాలంటారు."

"వదిలేస్తే మీకిచ్చిన స్వతంత్రాన్ని ఏం చేస్తున్నారు? మానభంగాలు, కులపిచ్చి,మదపిచ్చితో సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. అమాయకులు , స్త్రీలు మానాభిమానాలను చంపుకుని ప్రతి క్షణం నరకం అనుభవించేటట్లుచేస్తున్నారు"

"మరి చైతన్యవంతులు ఎప్పుడవుతారు?"

"చిన్నప్పుడు తల్లి వలన, పెద్దయినప్పుడు చదువు, కట్టు దిట్టమయిన సమాజం వలన!!"

"అది మీ కల !!రోజులు మారాయి. పోటీ బతుకు అయిపోయింది. నిజాయతీ చచ్చింది"

"ఎంత మారినా సంస్కారయుతంగా బతకడానికి గొప్ప త్యాగాలు అవసరం లేదు"

"ఇలా బతికితేనే సంఘంలో ప్రాణాలతో ఉండగలవు. లేకుంటే తొక్కేస్తారు అంటున్నారు"

"రాజకీయ దౌర్జన్యం, రౌడీ జులుం వంశ పారంపర్యాలు అయి పోతున్నాయి. వాటిని అంతం చెయ్యాల్సిందే! అందుకే ఒక కఠిన నియమం, చట్టం,ధర్మం ఆచరించాలి అంటున్నాను"

"ఇప్పుడా? ఈ కాలంలోనా ? కులానికొక న్యాయం ,ధర్మం!! నిఘంటువులు రాసుకుంటున్నారు"

"అందుకే ఇలా చస్తున్నాం. పూర్వం మేం చదువుకునేటప్పుడు బడి గోడల మీద మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ, అతిథి దేవోభవ అని రాసేవారు. 'అబద్ధం ఆడరాదు..సత్యమునే పలకవలెను' అని ఎన్నో మంచి సూక్తులు ఉండేవి. ఆచరించలేకపోయినా మనసును అప్పుడప్పుడు తట్టి లేపుతున్నాయి. ఇప్పుడవన్నీ ఎక్కడా కనిపించడం లేదు. పెద్దబాలశిక్ష అనే పుస్తకం ఉండేది. అందులో సర్వ శాస్త్రాలు ఉండేవి. చేయకూడనివి, చేయతగినవి,



శుభాలు అశుభాలు కొద్దిపాటి చదువుతో, సాధారణ వ్యక్తి జ్ఞాని అయ్యేంత సారాంశం ఉండేది"

"చాదస్తం! అవి పాఠ్యపుస్తకాలు చేశాయంటారా?"

"పుస్తకాలు చదవడం చాదస్తం కాదు. చేస్తే మంచి జరుగుతుంది. చదువు కనువిప్పునకు గాని కళ్లు మూసుకు పోవడానికి కాదు. రాహుకాలం, యమ గండం, శకునాలను కొందరు నమ్ముతారు. అది వాళ్ల అనుభవమైనా కావచ్చు, మూఢనమ్మకాలు కావచ్చు"

"అవి చూసుకోక, యమగండం ఉన్నప్పుడు ఆ డాక్టరు..పది మందిని కాపాడటానికి వెళ్లింది అంటారా ?"

"నేను అనను. పాపం! దురదృష్టవంతురాలు. కాముక కర్కసత్వానికి బలి అయ్యింది."

"సనాతన ధర్మం పాటిస్తే ఆగుతాయా?"

"మనకు తెలియకనే ప్రతి భారతీయుడు పాటిస్తున్నది అదే! ఆ కాలంలోనూ ఈ కాలంలోనూ దుర్మార్గాలు ఉండేవే ! అప్పుడు ధర్మాన్ని గౌరవించి భయపడే వాళ్లు.ఇప్పుడు లెక్కలేదు "

"సనాతనం అంటే పూర్వం ..ప్రాచీన...పాతది అనికదా అర్థం"

"కాదు .నిత్యమైనది..ఎప్పటికి మారని ధర్మం. శాంతికి పెద్ద పీఠం వేస్తుంది. అప్పుడే ధర్మసమాజం ఏర్పడి జీవరాసులన్నీ ప్రశాంతంగా,మనశ్శాంతిగా జీవించవచ్చు అని చెప్పింది"

"ఈ కాలంలో న్యాయం చట్టం పడుపు వృత్తి చేస్తున్నాయి. ధర్మాచారాలు ఒక కల!! "

"కాదు. ఆచరించదగిన పద్ధతులను నిజం చెయ్యాలి ! నువ్వు చదివావా?"

"పనులు వత్తిడితో తీరిక ఏది? ఉపనిషత్తులు, వేదాలు ఉన్నాయని తెలుసు. హిందువులకు పవిత్రమైనవి అని మీరు చెప్పారు"

"విజ్ఞాన శాస్త్రం, మనస్తత్వ శాస్త్రం నేటి కంటే యుగాల ముందు ఎంతో నిర్దుష్టంగా ఉందని గొప్ప గొప్ప విదేశీయ శాస్త్రజ్ఞులు తలలు వంచారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉన్నది పవిత్రమైన భగవద్గీత. న్యాయ విచారణలో ఆ గ్రంథంపై ప్రమాణం చేయిస్తారు. ప్రపంచ దేశాలు ఉత్తమ ఆధ్యాత్మిక గ్రంథంగా గుర్తించాయి. మన నవనాగరీకులు తప్ప!! భగవద్గీత పన్నెండు, పదహారవ అధ్యాయాల్లో చెప్పినవి సనాతన ధర్మాలే. కానీ, 'పాపం ఎప్పుడు పండుతుందో అప్పుడు నేను జన్మిస్తాను' అని కృష్ణ భగవానుడు చెప్పాడు. రోజు రోజుకు దౌర్జన్యం, దుర్మార్గం, కరడుగట్టిన పగ, ప్రతీకారం ఎక్కువై బలహీనులు , స్త్రీలు బలి అయిపోతున్నారు. ఆయన ఎప్పుడు జన్మిస్తాడో ?"

"అంతా తగలబడి బూడిద అయిన తరువాత!!" విరక్తిగా, కోపంగా అన్నాడు విష్ణు.

నాకు అసంతృప్తి కలిగినా, అతను బాధ పడటంలో, కోపం తెచ్చుకోవడంలో తప్పులేదని పించింది. ఒక్క కోల్‌కత్తా వైద్యురాలే గాక ఎన్నో హృదయ విదారకమైన ఘోరాలు రోజుకు కొన్ని లక్షలు, కోట్లు జరుగుతున్నాయి. ఆదుకునేవాళ్లుగాని, న్యాయం చేసేవాళ్లు గాని కనిపించడంలేదు. కర్మ సిద్ధాంతాన్ని నమ్మి నలిగి నలిగి ఏడుస్తూ బతకడం తప్ప ఏమీ చెయ్యలేని పరిస్థితులు ఏర్పడ్డాయి.

"అసలు ఎందుకు ఇలా జరుగుతున్నాయి. తప్పు ఎక్కడుంది?"

"సమాజంలోనే!! కొన్ని మినహాయిస్తే ఈ కాలానికి మనుధర్మమే సరైనది అనిపిస్తుంది. నేటి నవనాగరిక స్త్రీలు సమాజాన్ని అసలు లెక్క చేయడం లేదు."

"నిజమే ! మరీ బరితెగించి ప్రవర్తిస్తున్నారు. మగాళ్ల కంటే కూడా ఎక్కువగా చెడు అలవాట్లకు బానిసలవుతున్నారు."

"డబ్బు కోసం తీసే అసభ్యకరం, అశ్లీలతతో కూడిన సినిమాలను ప్రచార మాధ్యమాలను కట్టడి చెయ్యాలి. సృజనాత్మక దర్శకులు మందు, మగువ సహజమని తల్లితండ్రులుకూడా సమర్థిస్తున్నట్లు చూపిస్తున్నారు. వాటి ప్రభావం యువత వ్యక్తిత్వం



మీద మాసిపోని ముద్రలు వేస్తాయి"

"మా బతుకు మా ఇష్టం అంటున్నారు !?"

"కొందరి స్వలాభ కాంక్ష అమాయకులకు హాని చేస్తుంటే క్షమించకూడదు. కర్తవ్యాన్ని అణిచివేత అనుకుంటే ఎలా? సమాజ పురోభివృద్ధికి కఠినంగానే ఉండాలి"

"అంటే ! చట్టం, న్యాయం నిరంకుశంగా ఉంటే ఈ కోల్‌కత్తా ఘోరం జరిగి ఉండదంటారు."

"అవును !! అదుపు అవసరం. సభ్యత నేర్పించాలి. అందులోను విచక్షణ ఉండాలి. విలాసం, వినోదం వ్యసనం కాకూడదు. విశృంఖలతను విచ్చలవిడితనాన్ని సమర్థించకూడదు. మానభంగం చేసినా, స్త్రీలను హింసించినా కచ్చితంగా నిరంకుశంగా శిక్షించాలి"

"మార్చవచ్చుకదా ?"

"దేన్ని తాగుడునా? విచ్చలివిడితనాన్నణ? అందరూ వాల్మీకులు, అంగుళి మాలలు లేరు. ప్రజలు ఒకే మాట మీద నిలబడి సమాజం బాగుపడాలి అనే స్థిరమైన అభిప్రాయం ఉంటే మార్చవచ్చు"

"సభ్యత లేకనే అగ్రకులం,అథమకులం ఏర్పడ్డాయి అంటారా?"

"ఉండొచ్చు. సనాతన ధర్మంలో ఆత్మ, పునర్జన్మ ముఖ్య అంశాలు. ఎక్కడా సాటివారిని తక్కువగా చూడమని చెప్పలేదు. ఏ కులంలో పుట్టినా, వాళ్ల విధిని, ధర్మాన్ని ఆచరించడం ముఖ్యం అని చెప్పింది!! లేకపోతే మరు జన్మలో శిక్ష అనుభవిస్తావు అని చెప్పింది"

"మరు జన్మ ఉందని నేను నమ్మను."

"తప్పక ఉంటుందని అది ఈ జన్మలో చేసే పాప పుణ్యాల మీదనే నీ పుట్టుక మంచిదా? హీనమైనదా? అనేది ఆధారపడి ఉంటుందని ఉపనిషత్తులు , భగవద్గీత చెపుతున్నాయి."

"అప్పుడు దేవునితో అవసరం లేదు."

"దేవుడు అనేది వ్యక్తి, జీవి కాదు. విశ్వశక్తి !! అయితే హిందూమతంలో శాస్త్రీయ విజ్ఞానం కూడా



'పిల్లలను అతి ముదిగారంగా పెంచకూడదని, బతిమలాడో, బెదిరించో తప్పులను సరిదిద్దాలని, విశృంఖలత్వం, విచ్చలవిడితనం, అరాచకాలను కఠిన శిక్షలే రూపుమాపుతాయని, దానికి, అందరికి ఒకే నిర్దుష్టమైన ధర్మం ఉండాలని మనసా, వాచా, కర్మణా నమ్మిన వాడిని!! చావు తప్పదని తెలిసినప్పుడు ఆ అమ్మాయి వాళ్లల్లో ఇద్దరినైనా మర్మావయాలు కోసి చంపి ఉంటే ఎంతో సంతోషపడి ఉండేవాడిని.'

ఉంది. దాని ద్వారా సత్యం తెలుసుకుని ఇతరులను ఇబ్బంది పెట్టకుండా ఒక పద్ధతి ప్రకారం జీవించ వచ్చు. దీనినే ధర్మం అంటారు. అనాదిగా కొనసాగు తున్న సనాతన ధర్మం అందరిని కలుపుతుంది. భారతదేశంలో ఎన్నో మతాలు పుట్టుకొచ్చాయి. బౌద్ధం, జైనం, సిక్కుమతం అవన్నీ తత్వశాస్త్రంలో నుంచి పుట్టుకువచ్చినవే! హిందూమతం సనాతన ధర్మంలోని ఒక రూపం మాత్రమే ! అసలు హిందూ సంస్కృతి ఒక మతమే కాదు. జీవన విధానం !! భారతదేశాన్ని ఆర్యావర్తనం అనేవారు. ముసల్మానుల అణిచివేత పాలనలో హిందూ జీవన విధానం మతంగా మారింది. భరతుడు పాలించాడు కాబట్టి భారతదేశం అయ్యింది. అన్ని మతాలకంటే పురాతనమైనది. భిన్నత్వంలో ఏకత్వం ఏ మతాన్ని ద్వేషించదు, అసహ్యించుకోదు"

"సనాతన ధర్మం...మనుస్మృతి కులవ్యవస్థను ప్రోత్సహిస్తుంది అని తప్పు పడుతున్నారే !!"

"అర్థంగాక!! కుల వ్యత్యాసాలుగాక, శుచీశుభ్రత. సభ్యత సంస్కారాల్లో నిషేధాలు ఉండేవి, అది అన్నీ కులాలకు వర్తిస్తుంది. మన పురాణ పురుషులు, వేదాలు రాసిన మహా రుషులు అగ్ర కులాలో పుట్టిన వారు కాదు. వసిష్టుని భార్య అరుంధతి మాతంగ కులానికి చెందినది. వివాహం చేసుకున్న మహాముని హీనకులమని అనుకోలేదే! అంటరానితనం ఎక్కడ? వివక్ష ఏది?"

సంతృప్తి చెందినట్లు లేదు. కాసేపు అయిన తరువాత,"తల్లి తండ్రి గురువు అతిథి, దేవునితో సమానం. సనాతనధర్మం ముఖ్య ఆదేశం. నేటి యువత లెక్కచేస్తున్నారా?"అన్నాను.

"మరి అంటరానితనం?"

"సనాతన ధర్మంలో ఎక్కడా లేదు. మనుధర్మంలో కొన్ని నియమాలు ఉన్నాయి. ఇప్పుడు దేవాలయానికి వెళ్లడానికి ఏ కులానికి అడ్డులేదు. సనాతన ధర్మంలో ఈ విశాల విశ్వమే దేవాలయం, దానగుణం, నిజాయతీ, పరోపకారం, అహింస, దయ, ఓర్పు, సహనం, ఆత్మనిగ్రహం. ఆధ్యాత్మికత, మోక్షం సాధన అంతిమ లక్ష్యం. మనుస్మృతిలో ఆత్మను మరుజన్మను నమ్ముతారు. పుట్టుకకు చావుకు చనిపోయిన వంశీకులకు శాంతి పూజలు చేసే ఆచారాలు ఉన్నాయి. భగవద్గీత, గాయత్రి, గోవు, గంగ పవిత్రమైనవి. వర్ణాశ్రమధర్మాలలో సంఘ విభజన మనుషుల శక్తి సామర్థ్యాలను బట్టి, తెలివితేటలను బట్టి నిర్ణయించారు. ఎంచుకున్న వృత్తులను బట్టి, స్వభావాలనుబట్టి కులాలు ఏర్పడ్డాయి. సనాతన ధర్మం మనుస్మృతి ఒక్కటేనా? కాదా? అని ఇంకా చర్చించు కుంటూనే ఉన్నారు. కానీ రెండు ధర్మాలకు పోలికలు ఉన్నాయని పిస్తుంది."

"ఇవన్నీ నాకు ఎందు చెపుతున్నారు?"


"సమాజంలో ఒక ముఖ్యభాగం యువత అని. పదిమందిలోని అంధకారం తొలగిస్తావని!! సభ్యత సంస్కారాలు వ్యక్తిత్వంగా ఉండాలని చెపుతావని"

"మరి మీరు?"

"పిల్లలను అతి ముదిగారంగా పెంచకూడదని, బతిమిలాడో, బెదిరించో తప్పులను సరిదిద్దాలని, విశృంఖలత్వం, విచ్చలవిడితనం, అరాచకాలను కఠిన శిక్షలే రూపుమాపుతాయని, దానికి, అందరికి ఒకే నిర్దుష్టమైన ధర్మం ఉండాలని మనసా, వాచా, కర్మణా నమ్మినవాడిని !! చావు తప్పదని తెలిసినప్పుడు ఆ అమ్మాయి వాళ్లల్లో ఇద్దరినైనా మర్మావయాలు కోసి చంపి ఉంటే ఎంతో సంతోషపడి ఉండేవాడిని."

"అంటే?"... "అదే మానవ ధర్మం. సనాతనధర్మం కావచ్చు మనుధర్మం గావచ్చు." వెలిగి పోతున్న కళ్లలోనుంచి కన్నీరు తోసుకు వస్తుంటే నన్ను అల్లుకుపోయాడు విష్ణు.




With Best Compliments from
దీపావళి శుభాకాంక్షలు
దేశం కోసం బీజేపీ





# ఆలయ ప్రతిష్ఠ

ఎంతెంతో ఎత్తుకు విజ్ఞానశాస్త్రాలు ఎదిగిపోయాయి. అనేకానేక ప్రయోజనాలను అందిస్తున్నాయి. అయినా ఇంకా దేవుడనీ, దెయ్యమనీ అందరినీ నిష్ప్రయోజకులను మిగల్చడం ఏమిటి? అంటూ (ఈ ప్రశ్న హిందూ ధర్మం వరకే సుమా) తమ అజ్ఞానాంధకారపు లోతులని ప్రదర్శిస్తున్నవాళ్లు ఇప్పటికీ ఉన్నారు. వీళ్ల సంగతి ఎలా ఉన్నా, మనం మనదైన బాధ్యతతో, కర్తవ్యంతో మన దైవశక్తినీ, దేవాలయ వ్యవస్థలోని రహస్యాలనీ ఓ మారు గుర్తుచేసుకోవలసిందే. ప్రచారంలో పెట్టుకోవలసిందే.

అప్రాచ్యుడు (ఆనాటి ఆంగ్లేయుడు) మన గురుకుల వ్యవస్థనీ, దేవాలయ అర్చన పద్ధతులనీ, నిరంతరం ఇవే తమ కర్తవ్యంగా భావిస్తున్న బ్రాహ్మణులనీ చూసి బెదిరిపోయాడు. తమ విధానాలను ఇక్కడ ప్రవేశపెట్టేందుకు ఈ విద్యా వ్యవస్థను తలకిందులు చేశాడు. ప్రతి ఆవిష్కరణ తమదేనని చెప్పాడు. మన పిల్లలకే మనమేదైనా చెప్పబోతే 'కాదు' అనే బుద్ధిని కలిగించారు. ఇదంతా ఎందుకూ అంటే మన వాళ్లంతా తమతమ బుద్ధి సూక్ష్మతకి కారణం ఆ దైవమే అనే ఆలోచనతో దేవాలయ వ్యవస్థను ఏర్పరుచుకుని, తద్వారా ఎదగగలిగామనే కృతజ్ఞతా భావంతో ఉన్నవాళ్లు మాత్రమే అని చెప్పడానికి!



డా. మైలవరపు శ్రీనివాసరావు
ప్రవచన కర్త

## దేహో దేవాలయఃప్రోక్తః

శరీరానికి ప్రతిరూపంగా దేవాలయాన్ని ఏర్పాటు చేయాలనుకున్నారు. ఓ వ్యక్తి అరుగు మీద కూర్చుని మోకాళ్లని కిందికి వేలాడేటట్టు కూర్చుంటే ఎలా ఉంటాడో దేవాలయాన్ని అలా నిర్మించాలనుకున్నారు.

పాదాల నుంచి మోకాళ్ల వరకూ ఉండే ఆ ఎత్తులో దేవాలయానికి మెట్లు ఉంటాయి. ఆ మెట్లు ఎక్కగానే చదరపు నేల వస్తుంది. అదే దేవాలయ ముందు భాగం. అక్కడి నుంచి-కూచుని ఉన్న వ్యక్తి శరీరం లంబాకారంగా నిలువుగా ఉంటుంది. కాబట్టి దేవాలయ నిర్మాణం భూమి మీద లంబాకారంగా సాగుతుంది. నడుము నుంచి కొంత వరకూ ఉదరభాగం ఉంటుంది కాబట్టి ఆ ప్రదేశంలో దేవాలయానికి, అంటే గర్భగృహానికి ముందు భాగం-అంతరాలయం-గా ఉంటుంది. అక్కడి నుంచి హృదయం ప్రారంభమవుతుంది. కాబట్టే దాన్ని గర్భాలయమన్నారు పెద్దలు. గర్భాలయమంటే పొట్ట భాగమని అర్థంకాదు. దేవాలయానికి అతి ప్రధానమైన ప్రదేశమని అర్థం.

అక్కడి నుంచి శిరసు అనేది క్రమక్రమంగా ఏటవాలుగా పోయి పైన కుంభం (కుండ) ఆకారంగా ఉంటుంది కాబట్టి ఆలయ నిర్మాణం కూడా పోను పోను ఏటవాలుగా అవుతూ పైన గోపురంలా మారిపోతుంది.

ఆలయంలో నిండుగా వేదమంత్రాల ఘోష మాత్రమే వినపడుతుంది కాబట్టి ఈ గర్భాలయానికి విశేష ప్రాముఖ్యాన్నిస్తూ ఆలయ ప్రతిష్ఠను మరింత శక్తిమత్వంతో ఉండేలా విగ్రహప్రతిష్ఠను మరింత నిష్ఠానియమాలతో చేయాలని సంకల్పించారు.

## విగ్రహప్రతిష్ఠ అంటే...

చాలామంది విగ్రహప్రతిష్ఠ అనగానే గర్భాలయంలో ఒక ఎత్తు ప్రదేశం మీద విగ్రహాన్ని కూచోబెట్టడమనే భావిస్తారు. అది సరికాదు.

ఏ రాతితోనే చేసిన ఆ శిలను తెస్తారు. దానికి కనీసం ఆరు పరీక్షలనీ, గరిష్ఠంగా 42 పరీక్షలు చేస్తారు. జలాధివాసం- అంటే నీళ్లలో పూర్తిగా మునిగేలా చేయడం. క్షీరాధివాసం- అంటే పాలలో ముంచడం. ధాన్యాధివాసం (ధాన్యంలో), పుష్పాధివాసం (సువాసన బాగా వచ్చే పుష్పరాశిలో ఉంచడం)... ఇలాంటి పరీక్షలు.

ఓ వంద సంవత్సరాల పాటు నిరంతరం అభిషేకాలు చేయించుకోవలసి ఉంటుంది కదా ఆ శిల! ఆ కారణంగా నీళ్లలో దాదాపు ఓ రోజు రోజంతా ఉంచినట్లయితే- నీటిని పీల్చు కుంటుందో లేక పొరలుగా రాలిపోతోందో వంటి అన్ని దోషాలు తెలిసిపోతాయి. అంతేకాక శిలకున్న చెవుల్లో కూర్చున్న జల అయితే మడత వేసుకుని ఉన్న మోకాళ్ల మధ్యా, నడుమ వద్దా నీళ్ల జారిపోతున్నాయో లేదో తెలిసిపోతుంది. ఇక భుజాల వద్దా, మరికొన్ని ప్రదేశాలలోనే నీరు నిలవ ఉంటుందేమో అర్థమైపోతుంది.

ఇక పాలలో శిలను ఉంచినట్టయితే ఆ పాలకున్న చిక్కదనంతో పాటు జిగురు ఉండే కారణంగా శిలలో ఏవైనా సన్నని చిల్లులు ఉన్నట్టయితే ఆ చిల్లులు బయటపడతాయి.

ధాన్యంలో కొన్ని గంటలు ఉంచగానే ఆ ధాన్యపు మాగుడు వాసన కారణంగా శిలలో ఎక్కడైనా పెళుసుదనమున్నట్టయితే వెంటనే శిలలో ఆ ప్రదేశంలో బీటు ఏర్పడి ఆ భాగం విచ్చిపోయి కిందపడుతుంది.

పరిమళవంతమైన పుష్పాలలో ముంచి ఒక రోజు కంటే ఎక్కువ సమయం ఉంచగానే దుర్వాసనను మాత్రమే ఇష్టపడే కీటకాలు క్రిములు శిలలో రహస్యంగా దాక్కున్నవి వాటంతట అవే బయటకు వస్తాయి.



ఇలా ఆ పదార్థాలలో శిలను కప్పి ఉంచడాన్ని 'అధివాసం' అంటారు. ఇలా శిలా పరీక్షలన్నీ ముగిసాక ఆ శిలకి కింది భాగంలో ఓ నాలుగు అంగుళాల పొడుగు భాగాన్ని– ఈ శిలని పెట్టడం కోసం తవ్విన గోతిలో పట్టేలా ఏర్పాటు చేస్తారు.

విగ్రహప్రతిష్ఠ అనగానే ఈ శిలని గోతిలో పెట్టడాన్ని ప్రతిష్ఠ చేయడమనుకుంటారు. అది కూడా సరికాదు. ఆ శిలను ఎక్కడ పెట్టబోతున్నారో ఆ గర్తం (చిన్నగోతి వంటి భాగం)లో నవరత్నాలు, నవధాన్యాలు, బంగారం, వెండి, పాత రాగినాణాలు, ఇనుము కాకుండా ఇతర లోహాల రేకులు, పంచామృతాలు... ఇలా వేస్తూ పూర్తి వేదమంత్రాలతో ఆ గర్తాన్ని పవిత్రీకరిస్తారు.

మూడురోజులపాటు ప్రతిష్ఠా కార్యక్రమాన్ని చేయదలిస్తే త్ర్యాహ్నిక దీక్ష అనీ, ఐదురోజుల పాటైతే పాంచాహ్నిక దీక్ష అని ప్రకటిస్తూ యజ్ఞశాలలో తూర్పు దక్షిణ పశ్చిమ ఉత్తర దిక్కులలో నవగ్రహ మండపం, యోగినీ దేవతల మండపం, వాస్తు మండపం ఈ అన్నిటికీ మధ్య సర్వతోభద్ర మండపమనే ప్రధాన మండపాన్ని ఏర్పాటు చేసి ఇన్ని రోజుల పాటూ రుత్విక్కులందరూ చేసిన మంత్రశక్తిని ఆ పెద్ద కలశంలో ఉంచుతారు.

ఈ జలంతో వైదిక మంత్రాలు పఠిస్తూ ఏ దేవుడికి ప్రతిష్ఠ సాగబోతోందో ఆ దైవానికి చెందిన బీజాక్షరాలు చెక్కిన యంత్రాన్ని (రాగి లేదా బంగారు చదరపు రేకుని) ఈ గర్తంలో పెట్టి మళ్లీ నవధాన్యాలూ అభిషేకాలూ నిర్వహిస్తారు.

ఈ సమయంలో ఏ సన్యాసినో మఠాధిపతినో ఆహ్వానించి, ఆయన మంత్రశక్తిని ఆ యంత్రంలోని ప్రవేశపెట్టిస్తారు, ఆయన దాన్ని స్పృశించడం ద్వారా. అలా చేయడాన్నే ప్రతిష్ఠ అంటారు. ఆ తర్వాత శిలని ఆ యంత్రం మీద స్థాపిస్తారు. కదలకుండా అష్టధాతువులతో చేస్తారు. అప్పుడు ఆ శిల–వి–మంత్రశక్తిని విశేషంగా, గ్రహ– గ్రహించగల శక్తి కలిగినది జాతూ– విగ్రహంగా మారుతుంది.

ఇలా జరుగుతూన్నంత సేపూ చతుర్వేద మంత్రాలు పఠిస్తారు. హోమాలు సాగుతూనే ఉంటాయి. గొప్ప విశేషమేమంటే– ఈ చదివే వేదమంత్రాలన్నీ నేరుగా ఆకాశం నుంచి మహర్షులకి వినిపించిన ధ్వనులే తప్ప ఎవరో కూచుని తమ పాండిత్యానికి అనుగుణంగా రచించినవి కాకపోవడమే.

ఆ విగ్రహానికి నదీ–నద– సముద్రజలాలతో ప్రథమాభిషేకం సాగుతుంది. అలా ప్రతిష్ఠితమయ్యాక కూడా ఆ విగ్రహపు కళ్ల మీద లక్క మైనాన్ని తొలగించరు. విగ్రహం చెక్కే సందర్భంలో శిల్పి ఆ శిల మీద నడుస్తూ లేదా ముఖమ్మీద కూచుని శిరోభాగాన్నీ పాదాల మీద కూచుని నడుమునీ ఇలా చెక్కిన కారణంగా ఆ విగ్రహంలో చెప్పలేనన్ని రౌద్రప్రతీకార దృష్టులుంటాయి.

ఆ లక్కమైనాన్ని తొలగించే సందర్భంలో వైదికులు ఇరువైపులా తొలగిస్తూ ఆ దైవ రౌద్రశక్తిని గోవూ గోవత్సపు పృష్ఠ భాగం మీద పడేలా చేస్తారు. ఈ గోవులోనే కదా మేమంతా అమృతాన్ని దాచుకునేది అనే ఆలోచనతో దైవరౌద్రశక్తి కొంత తగ్గుతుంది.

తర్వాత సన్యాసిని ఎదురుగా నిలబెడతారు.

సంసారాన్ని విడిచి దైవ తత్త్వ ప్రచారాన్ని చేస్తూ తన జీవితాన్నే దైవానికి అంకితమిచ్చిన ఇతని మీదనా నా రౌద్రాన్ని చూపడమని భావిస్తూ రౌద్రాన్ని మరింత తగ్గిస్తాడు దైవం.


ఆ తర్వాత పెద్ద అన్నపు రాశిని (కుంభం) దాని మీద కుంకుమ చల్లి ఓ దీపాన్ని పెట్టి దైవానికి చూపిస్తారు– మళ్లీ మైనాన్ని కళ్ల మీద నుంచి తొలగిస్తూ. నా సంతానమంతా ఏ అన్నాన్ని తిని జీవిస్తున్నారో వాళ్ల మీదనా నా ప్రతాపం అనుకుంటూ మరింత రౌద్రా పంక్తుల్ని తగ్గిస్తాడు దైవం.


చిట్టచివరగా కళ్ల మీది మైనాన్ని పూర్తిగా తొలగిస్తూ అద్దాన్ని చూపిస్తారు దైవానికి. తన క్రోధాన్ని ఏ వ్యక్తీ కూడ అద్దం ఎదుట చూపించడనే సత్యం ఇక్కడ అర్థమవుతుంది.

అంతటి అతి పవిత్రతో నిబద్ధతతో వైదిక మంత్రశక్తితో ఆలయాలు ప్రతిష్ఠితమవుతాయి కాబట్టే, ఆ గర్భాలయంలోని గోడలన్నీ ఓ మారు విన్పించిన వైదిక ధ్వనితరంగాలనే ప్రతిధ్వనిస్తూ తమపై నున్న (శిరశ్శిఖర ఉచ్చతే) శిరోభాగం నుంచి ఆ ఆలయపు పరిసరాలన్నిటికీ ఆ శక్తిని ప్రసరింపచేస్తాయి.

ఇలా తపశ్శక్తిని తమలో దాచుకున్నవే అన్ని దేవాలయాలూ అయిన కారణంగానూ వ్యక్తి వెన్నెముకకి ప్రతిరూపంగా ఉంటూ దైవాన్ని దర్శించుకోవాలనే బుద్ధి కలిగిన యక్ష కిన్నర కింపురుష... దేవతా జాతులందరికీ రాకకీ పోకకీ వీలుగా ధ్వజస్తంభాన్ని కూడా ప్రతిష్ఠిస్తారు ఆలయాలలో.

ఆలయాలలో తపశ్శక్తిని శ్రద్ధా భక్తి విశ్వాసాలతో పూరించుకుంటూ ఉన్నట్టయితే ఎవరో ఆక్రమించుకున్న మన దేవాలయాలన్నీ మనకే తిరిగి వచ్చి తీరుతాయన్నది నిస్సంశయం!




NITYA ENT
CARE HOSPITAL
CARE YOU CAN TRUST
Advanced ENT Endoscopy Centre
24 hr
SERVICE
EVERYDAY
చెవి చికిత్స
ముక్కు చికిత్స
గొంతు చికిత్స
థైరాయిడ్ చికిత్స
ALL HEALTH
INSURANCE CARDS
ACCEPTED
HELPLINE
9346520678
Dr. C.S.Chaitanya
M.B.B.S. M.S. ENT
Regd. No. 01445
Mahalaxmi Colony, Housing Board Road, ARMOOR, NZB



దేవాలయాలలో ప్రభుత్వ జోక్యం ఆగాలన్నదే తన అభిమతమని చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ కుండబద్దలు కొట్టి చెప్పారు. ఆఖరికి దేశ అత్యున్నత న్యాయస్థానం కూడా దేవాలయాలు, మత స్వేచ్ఛకు సంబంధించిన అధికరణాలను తప్పుగా వ్యాఖ్యానించిందని ఆయన ఆరోపించారు. ధర్మకర్తలకూ, అర్చకులకూ వంశ పారంపర్యంగా వస్తున్న హక్కులను ఎలా రద్దు చేస్తారని ఆయన ప్రశ్నించారు. ఆలయ సంప్రదాయాలలోని అనివార్యతలూ, ఆవశ్యకతల మీద న్యాయమూర్తులు ఎలా తీర్పులు ఇస్తారని ఆయన నిలదీశారు. జాగృతి దీపావళి సంచిక కోసం రంగరాజన్‌తో జరిపిన ప్రత్యేక ముఖాముఖి పాఠకుల కోసం.

# ప్రభుత్వ జోక్యం పెద్ద అనర్థం

**ప్రభుత్వాలకీ, దేవస్థానాలకీ మధ్య ఈ సంఘర్షణ ఏమిటి?**

ఆలయ పాలనా వ్యవస్థ బయటివాడు చేస్తే ఎలా ఉంటుంది? మనమే (భక్తులు) చేసుకుంటే ఎలా ఉంటుంది? బయటివాడు చేస్తే ఆదాయం ఎలా వస్తుంది. దానిని ఎలా పెంచాలి? ఏ రీతిలో వ్యయం చేయాలి? ఇదే ఆలోచన ఉంటుంది. దేవాలయం ఉన్నది.. సామాన్యుడికి భక్తి నేర్పించడానికి. దేవాలయం భక్తి కేంద్రంగా ఉండాలి. పెద్దవాళ్లు అందుకోసమే కట్టారు. ఎక్కడైనా, ఎవరైనా తాము నమ్మే దైవాన్ని కొలవడానికి దేవాలయానికి వెళ్తారు. కానీ, ఎప్పుడో కట్టిన దేవాలయాన్ని 'మీరు నిర్వహించుకోలేరు. మేం నిర్వహించి చూపిస్తాం ' అని ఒకడు బయటి నుంచి వచ్చి కబ్జా చేస్తాడు. ఔను కబ్జానే. అప్పుడే దేవాలయ వ్యవస్థ ఉనికి ప్రశ్నార్థకమవుతుంది. ఎందుకంటే, గుడిలో మనకు ఆదాయం, వ్యయం అనే పద్ధతే లేదు. దేవాలయాన్ని కట్టేవాడు, కట్టించేవాడు యజమాని. భక్తుల నుంచి డబ్బులు పోగుచేసి కట్టే విధానం లేదు. నిర్మించిన తరువాత స్వామివారికీ, దేవాలయానికీ దానంగా భూమి ఇవ్వాలి. దీనితో పూజా కార్యక్రమం అవిచ్ఛిన్నంగా జరగాలి. ఆగమశాస్త్రం చూడండి! అందుకే వందో, రెండువందల ఎకరాలు ఇవ్వాలి. దేవాలయాన్ని నిర్మించేటప్పుడే యజమాని అర్చకుణ్ణి ఎంచుకోవాలి. దేవాలయం, అర్చకుడు, దైవం పెనవేసుకుని ఉండేటటువంటి బంధమే మన సంప్రదాయం. గుడి కట్టేస్తారు. ఒక అర్చకుణ్ణి పెడతారు. 15 లేదా 20వేల జీతం అంటారు. 25వేలు ఇస్తానని ఎవరైనా ఫోన్ చేశారనుకొండి, ఈ అర్చకుడు ఉంటాడా? పోతాడా? అందుకోసం ద్రవ్యం అసలు ఇవ్వకూడదు. మనం ఏం చేశాం? వ్యవస్థనే సర్వనాశనం చేశాం. ఇప్పుడిక మనం చేయవలసినదేమిటంటే దేవాలయాల్ని ప్రభుత్వ పరం నుంచి తప్పించాలి.

**రాజ్యాంగం ప్రకారం మతాన్ని విశ్వసించే హక్కు, ప్రచారం చేసుకునే హక్కు, దానధర్మాలు చేసే హక్కు ఉన్నాయి కదా! కోర్టులు ఈ పరిస్థితిని నివారించలేవా?**

ఇక్కడ ఏ ఇబ్బంది వస్తుందంటే, రాజ్యాంగంలో 2 అధికరణలు. ఆర్టికల్ 25, 26– ఫ్రీడమ్ ఆఫ్ కన్షైన్స్ అండ్ ఫ్రీ ప్రొఫెషన్ ప్రాక్టీస్ అండ్ ప్రోపగేషన్ ఆఫ్ రెలిజియన్; ఫ్రీడమ్ టు మేనేజ్ రెలిజియస్ ఎఫైర్స్. ఈ రెండూ ప్రదానం. ఆర్టికల్ 27 మూడోది. ఫ్రీడమ్ యాజ్ టు పేమెంట్ ఆఫ్ టాక్సెస్ ఫర్ ప్రమోషన్ ఏజ్ ఎనీ పర్టిక్యులర్ రెలిజియన్. ఆర్టికల్ 25,26 రెండింటికీ కూడా సుప్రీంకోర్టు తప్పుడు వ్యాఖ్యానం ఇచ్చింది. 1995–96లో రామస్వామి జడ్జిమెంట్ వచ్చింది. ధర్మకర్తల, అర్చకుల వారసత్వ హక్కును రద్దు చేస్తూ ప్రభుత్వం చట్టం తీసుకొచ్చింది. అంతవరకు తండ్రిగారు ట్రస్టీగా ఉంటే కొడుకు ట్రస్టీగా వచ్చేవాడు. అర్చకత్వం కూడా అంతే. ధర్మకర్తలు, అర్చకులు కూడా సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు దేవదాయ ధర్మాదాయ చట్టం రాజ్యాంగబద్ధమా? కాదా? అని చెప్పాలి. కానీ ధర్మకర్తృత్వం వచ్చేసరికి, హెరిడిటరీ ట్రస్టీషిప్ ఉండకూడదు కానీ, గుడి వ్యవస్థాపకుడి వంశాన్ని కొనసాగించాలి అని చెప్పింది. పరోక్షంగా హెరిడిటరి ట్రస్టీషిప్‌నే ప్రోత్స హించింది. అర్చకత్వం విషయంలో ఏం చేసింది? పరాశరన్, 42 మంది న్యాయవాదులు అర్చకుల తరఫున వాదించారు. కానీ మా నాన్నగారు రిటర్న్ ఆఫ్ సబ్‌మిషన్ ఉందన్నారు. అంతా నవ్వేశారు. కానీ వాస్తవానికి చిన్న దేవాలయాల పరిస్థితి, పెద్ద దేవాలయాల పరిస్థితి ఒకటి కాదు. డబ్బున్న

దేవాలయాలను ఒక రకంగాను, లేని దేవాలయాలను ఒక తీరున చూడమన్నది సుప్రీంకోర్టు. తీర్పు వచ్చిన మధ్యాహ్నమే ధర్మకర్తలు గుడి బాధ్యతలు స్వీకరించాలని ప్రభుత్వం ఆదేశించింది. సంక్షోభం ఇంకాస్త ముదిరింది.

**ఇదంతా ఎన్‌టీ రామారావుగారి హయాంలో వచ్చిన వ్యవహారం అనుకుంటున్నాను. తెలిసి చేశారా? తెలియక చేశారా? ఆనాడు ఆయన చర్యల మీద ఇలాంటి వ్యాఖ్యలే వచ్చేవి.**

ఎన్టీరామారావు గారు 1983లో అధికారంలోకి వచ్చిన తరువాత రెండు తప్పిదాలు చేశారు. ఒకటి పటేల్–పట్వారి వ్యవస్థ రద్దు. రెండవది దేవాలయాలలో వంశపారంపర్య అర్చకత్వాన్ని, ధర్మకర్తృత్వాన్ని కూడా రద్దు చేయడం. భయంకర తప్పిదాలు. వంశపారపర్యం విషయంలో ఆయన ఒప్పుకున్నారు కూడా. మా నాన్నగారు సౌందర్యరాజన్...ఆ అర్చకుల వంశపారంపర్య హక్కు కోసం న్యాయపోరాటం దోచుకుంటున్నారు' అని రాసి అర్చకుల శీలహననానికి పాల్పడింది. అది నాటి ప్రభుత్వ ఉద్దేశానికి ఊతం ఇచ్చింది.

**ఒక వివాదం చాలా వాస్తవం. ఇతర మతాల వ్యవహారాలలో జోక్యం చేసుకోని ప్రభుత్వాలు, కోర్టులు హిందూధర్మం, దాని ఆచార వ్యవహారాల మీద ఎలా కలగచేసుకున్నాయి?**

ఫలానా మతంలో ఇది అవశ్యం. తప్పకుండా చేసి తీరాలి అనేదే రిలిజియస్ ప్రాక్టీస్. ఇది కాకుండా వేరే చేయచ్చు అనేది ఎవరు నిర్ణయిస్తారు? ఉదాహరణకు దేవాలయం లోపల స్వామివారికి అభిషేకం, అలంకారం తరువాత నైవేద్యం. ఇది తప్పనిసరి. ఏ నైవేద్యం పెట్టాలి అనేది విచక్షణాధికారం. నైవేద్యం పెట్టాలి రోజూ. పెరుగన్నం పెట్టు ఏమైంది? అంటే.. వీటిని ఎవరు నిర్ణయిస్తారు? సుప్రీంకోర్టు జడ్జిగారు సర్వజ్ఞుడైతే కాదు కదా! అన్ని మతాల విశ్వాసం తెలిసినవాడూ కాదు కదా! మేం మన సంప్రదాయంలో భూ ఆస్తి మీద ఆదాయంతో దేవాలయం నడవాలి. భూమే ప్రధానం. హుండీ అనేది మన సంప్రదాయం కాదు. నేను ఆగమశాస్త్రం ప్రకారమే చెబుతున్నాను.నేను ఛాలెంజ్ చేస్తా. ఎవరైనా హుండీ అనే పదం ఆగమశాస్త్ర ప్రకారం ఉంది అని చెప్పమనండి. రెండు కోట్ల రూపాయలు బహుమతిగా ఇస్తా. చిలుకూరులో హుండీ విధానానికి మేం వ్యతిరేకం. మాకు వద్దయ్యా బాబు, మీరు మాకు ఇవ్వద్దు, మేము మీకు ఇవ్వం. మా ఇబ్బందులేవో మేం పడతాం. స్వామివారి సేవలో మేం పస్తులుండాలొస్తే ఉంటాం. ఆయనా, మేమూ చూసుకుంటాం. ఆయన మమ్మల్ని పస్తు పెట్టాలిసొస్తే పెడతాడు. పంచభక్ష్య పరమాన్నాలు పెట్టుకోవాలంటే పెట్టుకుంటాడు. ఆయన యజమాని, మేము సేవకులం. మేం ప్రభుత్వోద్యోగులం కాదు. గవర్నమెంట్ స్కేల్స్ వస్తున్నాయా? అని కొందరు అర్చకులు అడిగారు. నేనన్నాను – గవర్నమెంటు

**ఎన్టీరామారావు గారు 1983లో అధికారంలోకి వచ్చిన తరువాత రెండు తప్పిదాలు చేశారు. ఒకటి పటేల్–పట్వారి వ్యవస్థ రద్దు. రెండవది దేవాలయాలలో వంశపారంపర్య అర్చకత్వాన్ని, ధర్మకర్తృత్వాన్ని కూడా రద్దు చేయడం. భయంకర తప్పిదాలు. వంశపారపర్యం విషయంలో ఆయన ఒప్పుకున్నారు కూడా. మా నాన్నగారు సౌందర్యరాజన్...ఆ అర్చకుల వంశపారంపర్య హక్కు కోసం న్యాయపోరాటం చేశారు. ఆయనకి చెప్పారు ఎన్టీఆర్... 'చల్లా కొండయ్యగారు నన్ను ముంచాడండి 'అని. తెలంగాణ ప్రాంతంలో ఒక్క దేవాలయాన్ని కూడా కొండయ్య గారు సందర్శించలేదు. ఆయన వెళ్లిందెక్కడికి? తిరుమల. మీరాసీ వ్యవస్థను రద్దు చేయాలని ముందే అనుకుని దాని ప్రకారం ఎన్టీఆర్ చట్టాన్ని తయారుచేసుకున్నారు.**



చేశారు. ఆయనకి చెప్పారు ఎన్టీఆర్... 'చల్లా కొండయ్యగారు నన్ను ముంచాడండి 'అని. తెలంగాణ ప్రాంతంలో ఒక్క దేవాలయాన్ని కూడా కొండయ్య గారు సందర్శించలేదు. ఆయన వెళ్లిందెక్కడికి? తిరుమల. మీరాసీ వ్యవస్థను రద్దు చేయాలని ముందే అనుకుని దాని ప్రకారం ఎన్టీఆర్ చట్టాన్ని తయారు చేసుకున్నారు. దాన్నుంచి బయటికి రావాలని 1987 నుంచీ మా నాన్నగారు పోరాడారు. 1983లో కొండయ్య కమిషన్ ఏర్పాటు అయినప్పుడే పోరాడారు. కమిషన్ తొలి సమావేశంలోనే ఈ నిర్ణయాలు తీసుకోవడానికి అనువుగా మనం కమిషన్ నడిపించాలని చెప్పారు. అంటే అజెండా ముందే పెట్టుకొని కమిషన్ ఏర్పాటు చేసుకొనేటటువంటి దౌర్భాగ్యపు స్థితి మనం ఈ చల్లా కొండయ్య కమిషన్ నుంచి నేర్చుకున్నాం. ఇంకొకటి– 'ఈనాడు' అనే పత్రిక 'దేవాలయ వ్యవస్థ, సిబ్బంది దండుకుంటున్నారు, ఏమన్నామంటే...సుప్రీంకోర్టు జడ్జిమెంట్ నాట్ ఎసెన్షియల్ ప్రాక్టీస్. సంభావన ఇవ్వడం నాట్ ఎసెన్షియల్ ప్రాక్టీస్. హెరిడిటరి అర్చకత్వం వంశపారంపర్య అనివార్యత కాదని తీర్పు ఇచ్చింది. అది ఎసెన్షియల్ ప్రాక్టీసా? కాదా? అనేది సుప్రీంకోర్టు జడ్జి ఎలా నిర్ణయిస్తారు? కానీ ఇవాళ్టి రోజు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌లో కూడా దీనిపైన దృష్టి, స్పష్టత లేకపోవడం దురదృష్టం. గ్రామీణ ప్రాంతానికి వెళ్లి ఒక దేవాలయాన్ని అభివృద్ధిలోకి తీసుకురావాలంటే దేవదాయ ధర్మాదాయ శాఖ వాడు వస్తేనే అభివృద్ధి అనే దౌర్భాగ్యపు ఆలోచనల్లో ఉన్నారు. వాళ్లు నిజంగా అభివృద్ధి చేసే వాళ్లయితే 11 వందల ఎకరాల భూమి ఒక దేవాలయానికి ఉందనుకోండి. ఆ దేవాలయంలో నిత్యపూజలు జరగకుండా ఎలా ఉంటాయి?

**ఆస్తులు, దేవాలయాల విషయంలో మన సంప్రదాయం ఏమిటి?**

ఎందుకయ్యా స్కేల్స్ ఇవ్వాలి? గవర్నమెంట్ యజమాని కాదు. మన యజమాని ఆ పరమాత్మ. నువు ఆయనకు దాసుడవు.

**చట్టానికీ, ఆగమశాస్త్రానికీ అసలు సయోధ్య అన్నది అసాధ్యమనిపిస్తున్నది. మరి అంతం ఎక్కడ?**

దేవాలయం ఆగమశాస్త్రం ప్రకారం నడవాలి. చట్టం ప్రకారం కాదు. కొన్ని వందల ఏళ్ల ఆగమ శాస్త్రానుసారం నడిచిన దేవాలయ వ్యవస్థ ఇవాళ చట్టం ప్రకారం నడవవలసి వస్తున్నది. అది సరికాదు. ఇవాళ్టిరోజు వ్యవస్థ ఎంత దౌర్భాగ్యపు పరిస్థితిలో ఉందంటే, ఒక ఉదాహరణ చెప్తాను. తెలంగాణ చారిటబుల్ అండ్ హిందూ రిలీజియస్ ఇనిస్టిట్యూషన్స్ ఎండోమెంట్ యాక్ట్ –1987లో 'తెలంగాణ చారిటబుల్' అని ఉంది. హిందూ చారిటబుల్ అని కాదు. తెలంగాణ చారిటబుల్ అనగానే ముస్లిం చారిటబుల్ ఇనిస్టిట్యూషన్స్‌గానీ, క్రిష్టియన్ చారిటబుల్


స్వచ్ఛతకు.. నాణ్యతకు.. మారుపేరు..
లక్ష పాడిరైతు కుటుంబాల సంస్థ
కరీంనగర్ డెయిరీ
పాలు, పెరుగు పాలపదార్థములు
చలిమెడ రాజేశ్వర్ రావు
చైర్మన్
Karimnagar Dairy Milk & Milk Products
పాలు
పెరుగు
పన్నీర్
నెయ్యి
బాదాంపాలు
బట్టర్‌మిల్క్
లస్సీ
దూద్‌పేడ
స్వీట్స్
బాసుంది
ఐస్‌క్రీమ్స్
రస్క్-టోస్ట్
బిస్కట్స్
పీనట్‌చిక్కి
మిల్క్ బ్రెడ్
వినియోగదారులకు నాణ్యమైన సేవలందించడమే లక్ష్యంగా పనిచేస్తుంది.. మన కరీంనగర్ డెయిరీ

ఇనిస్టిట్యూషన్స్‌గానీ ఈ యాక్ట్‌ పరిధిలోకి వస్తాయి. అయితే ఒక ఎండోమెంట్‌ కమిషనర్‌గారు నాకు స్నేహితుడు. ఆయన ఏమన్నారంటే – చూడండి, నాకు కొన్ని చర్చిల వాళ్లు ఫోన్‌ చేస్తున్నారు. చర్చి సొమ్ము అంతా ఎక్కడికో వెళ్లిపోతుంది. మీరు దాన్ని రెగ్యులేట్‌ చేయండి అని అడిగారట. కేరళలో 2018–19లో కమ్యూనిస్టు పార్టీ చర్చ్‌ని క్రమబద్ధం చేయడానికి ఒక చట్టం చేయదలిచింది. ఆదాయం, వ్యయం విషయంలో నిబంధనల మేరకు నడుస్తున్నారా? లేదా? చూడటానికి ఉద్దేశించిన చట్టం. బిషప్స్‌ అందరూ రోడ్డుపైకి వచ్చారు. మాకవసరంలేదు, మేము రెగ్యులేట్‌ చేసుకోగలం అన్నారు. ప్రభుత్వం వెనక్కి తగ్గింది.

**1817లో మొదటిగా ఈస్ట్‌ఇండియా కంపెనీ మద్రాస్‌ ఎండోమెంట్స్‌ రెగ్యులేట్‌ చట్టం తీసు కొచ్చింది. నిన్నగాక మొన్న కర్ణాటక ప్రభుత్వం ఎండోమెంట్స్‌ అండ్‌ రెలిజియస్‌ ప్లేసేస్‌ యాక్ట్‌ 2024 తీసుకొచ్చింది. దాని ప్రకారం రూ. 50 వేల నుంచి రూ. కోటి ఆదాయంఉన్న గుడి నుంచి మాకు మీరు ఇంత కట్టాలి అని అన్నారు. ఈ మొత్తం చట్టాలు చూసుకుంటే ఏదీ కూడా హిందూ ధార్మికసంస్థలకు గానీ, దేవాలయాలకుగానీ మేలు చేసేదైతే కాదు. దీనికి హిందువుల ప్రతిస్పందన ఏమిటి?**

నేను ఒకటే అంటాను – ఇంకా కూడా చిలుకూరి స్వామివారి సేవలో నాన్నగారిని వందసార్లు ప్రతీ క్షణం తలుచుకోవాలి. ఒక దేవాలయ వ్యవస్థ ఎందుకండి మీకు కప్పంగట్టాలి? మీరు మాకు ఏం చేస్తున్నారు? 2019లో ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన కొత్తలో చర్చిలకీ, మదర్సాలకీ ప్రభుత్వ సొమ్ము ఇవ్వాలని ఆలోచించారు. పెద్ద దుమారం రేగింది. నన్ను అడిగారు –నేనేం చేశానంటే రెండే రెండు నిమిషాల ట్విట్టర్‌ పోస్ట్‌ పెట్టాను. మీరు ఎవరికన్నా ఇచ్చుకోండి డబ్బులు. మసీద్‌కు, చర్చిలకు ఇచ్చుకోండి. కానీ ఒక ప్రశ్నకు సమాధానం చెప్పండి – హిందూ దేవాలయాల నుంచి 15 శాతం కంట్రిబ్యూషనేమిటి? ఎండోమెంట్‌ అడ్మినిస్ట్రేషన్‌ ఫండ్‌, 2 శాతం అర్చక వెల్ఫేర్‌ ఫండ్‌, 3 శాతం ఆడిట్‌ ఫీ. కానీ ఆడిట్‌ చేయనే చేయరు.నేను చెబుతున్నా! ఇంతవరకు ఒక్క దేవాలయంలో ఆడిట్‌ జరిగిన దాఖలాలు లేవు. కానీ ఆడిట్‌ ఫీ 3 శాతం. వెరసి 23.5 శాతం మీరు కలెక్ట్‌ చేస్తున్నారు. ఇది ఆపేయండి. ఇలాంటి పన్ను వేయదలిస్తే వాళ్లకూ (ఇతర మతాలకు) వేయండి. మసీదు, చర్చిల నుంచి 23.5 శాతం వంతున తీసుకోండి. అప్పుడు మీరు వాస్తవంగా రాజ్యాంగం ప్రకారం నడిచినవారు అవుతారు అని. రంగరాజన్‌గారు చెప్పిన మాటల్లో నిజమనిపిస్తుందని ఆంధ్రప్రదేశ్‌ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ గారు రీ ట్రీట్‌ చేశారు. అంటే ఇవాల్టి రోజున దేవదాయ ధర్మాదాయ శాఖ లోతుపాతులు పాలకులకే తెలియదు. ప్రజలకీ తెలియదు. మన దేవాలయం నుంచి 24 శాతం ప్రభుత్వం కొల్లగొడుతున్న విషయం ఎవరికి తెలుస్తుంది? అంతా మనకెందుకులే అనేకునేవారే.

**ప్రభుత్వం అర్చకుడికి జీతం ఇవ్వడం సరికాదంటారా?**

‘దాసదాస చరణావది దాసదాస శ్రీ వేంకటేశ్వర చరణౌ శరణం ప్రపద్యే’ దాస భావంతో మనం చేయాలి. ప్రభుత్వం జీతం ఇస్తే స్వామివారికి దాసుడుగా ఎలా ఉంటావు? ప్రభుత్వానికి దాసుడుగా ఉంటావు. వాడు జీతం ఎప్పుడు ఆపేస్తాడో అని భయపడుతూ, చేతులు కట్టుకుని ఉంటావు. నేనెందుకు చెబుతున్నానంటే రెండు అంశాలు ఉన్నాయి. ఎండోమెంట్‌ యాక్టు మొత్తం చూస్తే అర్చకుడి మీద క్రమశిక్షణ చర్య ఎలా తీసుకోవచ్చు! అర్చకుడు తప్పుచేస్తే ఏం చేయాలి? ఇవే ఉన్నాయి. అధికారికి సంబంధించి క్రమశిక్షణ చర్యల గురించి లేదు. కమిషనర్‌ తప్పు చేస్తే ఏమి చేయాలి? అసిస్టెంట్‌




కమిషనర్ చేస్తే ఏమిటి? ఇవేమీ లేవు. దౌర్భాగ్యపు స్థితి ఎవరికంటే అర్చకుడికి. రెండో విషయం– 2001వ సంవత్సరంలో మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్ జోగులాంబ గుడి ప్రాంగణంలోని నరసింహస్వామి ఆలయ అర్చకుడు గుడిగంటకు ఉరేసుకున్నాడు. చరిత్రలో ఎక్కడన్నా ఉందా? ఈ పాపం ఎవరిది? సమాజానిది. భగవంతుడు ఎంత బాధ పడి ఉంటాడు. నిబంధనల ప్రకారం దేవాలయంలో పనిచేసే వంశపారంపర్య అర్చకుడికి పదవీ విరమణ లేదు. మా నాన్నగారు వంశ పారంపర్య అర్చకులు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రిజిస్ట్రార్‌గా పనిచేశారు. 88 ఏళ్లు. ఉత్సవం జరిగితే వీల్‌చైర్‌లో వచ్చి కూర్చుంటారు. ఆయనను అంతా అర్చకుడిగానే చూస్తారు, పలకరిస్తారు. మా చిన్నాన్నగారు గోపాలకృష్ణ స్వామి. 83 ఏళ్లు. కాళ్లకు దెబ్బ తాకింది. అయినా కట్టె పట్టుకొని సేవ చేస్తారు. వీరికి రిటైర్‌మెంట్ ఉందా? భగవంతుడికి సేవచేయాలి అనే ఆలోచన ఉండాలి. కానీ ఈ భావననే చంపుతున్నారు. మొత్తం మతాన్ని, ధర్మాన్ని సర్వనాశనం చేయడంలో మెకాలే సాధించలేని పని స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మనం చేసుకున్నాం. దేవాలయాల్ని ఎలా రక్షించుకోవాలి? ఇది మనది, ఈ సంస్థ మనది. వ్యవస్థ మనది. దీన్ని మనమే నడిపించుకోవాలన్న భావన రావాలి. చర్చిలకు కూడా కూడా రెగ్యులేటరీ బోర్డ్ పెడతామంటేనే వాళ్లు మొత్తం రోడ్‌మీదికి వస్తారు. మనం అసలు పట్టించుకోం.

**ఉత్తరాఖండ్‌లో రెండేళ్ల క్రితమే 51 దేవాలయాలను ప్రభుత్వ అధీనంలో నుంచి తప్పించారు. తీసుకోవడానికి మఠాలు సిద్ధంగా ఉన్నాయి కాబట్టి అప్పగించారు. ఇట్లాంటి చైతన్యం మన తెలుగు రాష్ట్రాల్లో రావాలంటే కనీసం ఏం చేయాలి?**

ఇపుడు మా తపన అదే. 2007వరకు ఎండోమెంట్ యాక్ట్ అమెండ్‌మెంట్ చేయడానికి చిలుకూరు నుంచి నాన్నగారు ఉద్యమాన్ని నడిపించారు. దేవాలయ వ్యవస్థలో ప్రభుత్వ జోక్యం ఉండకూడదన్నదే ఆ ఉద్యమ లక్ష్యం. తరువాత చట్టసవరణ అయింది. సవరణ సారాంశమేమిటంటే దేవాలయ యాజమాన్యం మొత్తం ఒక ధార్మిక పరిషత్ కింద ఉంటుంది. అది చట్టంలో ఉంది. ఆంధ్రప్రదేశ్ గానీ, తెలంగాణ కానీ..మఠాధిపతులు, పీఠాధిపతులు, విశ్రాంత న్యాయమూర్తులు, నిజాయతీపరులు 21 మందితో పరిషత్ ఏర్పాటయింది. దాని యాజమాన్యం కింద దేవాలయం నడవాలి. ఈ ఎండోమెంట్ అధికారులందరు ధార్మిక పరిషత్ కింద పనిచేయాలి అని వచ్చింది. అప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధికారులు ఏం చేశారు? 400 మంది. తిలక్‌రోడ్ అబిడ్స్‌లో దానికి నిరసనగా ధర్నాకి దిగారు. అంటే మేం వాళ్ల కింద పనిచేయాలా? అంటే, పనిచేయాలి. లేకపోతే ఇంకో శాఖకి వెళ్లండి. స్వామివారి కార్యక్రమం చేయటానికి భక్తిపరుడిగా ఉంటే ఉండండి. ఒక ధార్మిక వ్యవస్థ కింద మీరు పని చేయాలి. మీ జీతాల గురించి మేమేం అనటం లేదే. మీరు జీతం తీసుకోండి కానీ ధార్మిక వ్యవస్థ కింద పనిచేయాలి. ఇవాళ్టి రోజు ఫలానా ఈ వ్యక్తికి ల్యాండ్‌ను లీజ్‌కు ఇవ్వవచ్చు. 91 ఏళ్ల లీజ్. ఆయన తీసుకొని మెడికల్ కాలేజ్ కడతాడు. అందులో మూల చర్చి కడతాడు. చర్చెస్ ఉన్నాయి. ఎన్నో టెంపుల్‌లాండ్‌ను లీజ్‌కు తీసుకున్న లాండ్‌లో చర్చెస్ ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో చూడండి.

**సందర్భం కాబట్టి ఒక ప్రశ్న. తెలుగు రాష్ట్రాల్లో అనుకుందాం. మిగతా రాష్ట్రాల సంగతి నాకు అంతగా తెలియదు. చాలా చర్చిలకు ఇంచుమించు ఈ మిలేనియమ్- 2000 సంవత్సరాలకు 91 ఏళ్ల లీజ్ పూర్తయిపోయింది. దాన్ని టేక్ బ్యాక్ చేసుకునే ఏదైనా వ్యవస్థ ఉందా?**

ఇక్కడ కీలకం ఏమిటీ అంటే 2018లో శబరిమల తీర్పు వచ్చింది. ఈ తీర్పు నుంచి ఉద్యమం

TIRVEN INDUSTRIES PVT. LTD.
(AN AS9100D CERTIFIED COMPANY)
PLOT NO: 24, C.I.E EXP. PROGRAMME, GANDHI NAGAR, BALANAGAR, HYDERABAD -500037. TELE FAX: 040-23085172.
MANAGING DIRECTOR: P.V. RAJAM (PH.NO: 9392006453), EMAIL: TIRVEN_IND@YAHOO.COM
PHONE: 9848445726, 9441926037, 040-23085173.
OUR PRODUCTS:SPECIALISED IN MANUFACTURING OF METALLIC AND COMPOSITE AIRFRAMES FOR DEFENCE APPLICATION.


ఉధృతం తీసుకున్నది. ఈ తీర్పు సారం దేవాలయాల్లో ఉండే దైవానికి రాజ్యాంగబద్ధమైన అధికారాలు లేవు. కాన్స్టిట్యూషన్ మొరాలిటీ ప్రకారం దైవానికి రాజ్యాంగబద్ధమైన అధికారాలు లేవు అని తీర్పు ఇచ్చింది. మనమెట్లా ఊరు కుంటామండి? ఈ దేశంలో రాములవారికి రాజ్యాంగబద్ధమైన అధికారాలు లేవంటే ఊరుకుంటామా? అయోధ్య రామమందిరం తీర్పు దాని తర్వాత వచ్చింది. వాళ్లు ఏమన్నారంటే – రామ్‌లల్లా విరాజ్‌మాన్ ఉంది. ఇక్కడ రాములవారు అవతరించారు కాబట్టి ఈ నేలకు రిలీజియస్ సేక్రడ్‌నెస్ ఉంది. కాబట్టి ఇక్కడే రామమందిరం ఉండాలి. అలాగే తీర్పు ఇచ్చారు. అయితే శబరిమల తీర్పు ప్రస్తుతం సమీక్ష దశలో ఉంది.

మనం దైవానికి రాజ్యాంగబద్ధమైన అధికారాలు ఈ దేశంలో ఇవ్వకపోతే లాండ్ పోతుంది. దైవం పేరున ఉన్న ల్యాండ్ ఎవరికీ పోతుంది? దైవం పేరు మీదనే ల్యాండ్ ఇస్తారు. ఫలానా దేవాలయం, అరసవెల్లి సూర్యనారాయణస్వామి వారికి చెందిన దేవాలయ భూమి. కావున దైవానికి రాజ్యాంగ బద్ధమైన అధికారం రావాలి? కేరళలో అనంత పద్మనాభస్వామివారు పాలకుడు. అలాగే రాజస్థాన్‌లో ఏక్‌లింగ్‌జీ కూడా పాలకుడే. ఓర్చా (మధ్యప్రదేశ్)కు రాజు శ్రీరాముడు. వాళ్లందరు మాకు రాజు శ్రీరాముడు అని చెప్పి రాజ్యాన్ని నడిపిస్తారు. గుళ్లలో పూజలు అందుకునే ఈ పాలకులను మీరు గుర్తించాలి. రాజ్యాంగబద్ధంగా కాన్స్టిట్యూషన్ మొరాలిటీ అంటే ధర్మం. అప్పుడు యతో ధర్మః స్తతోజయః. సుప్రీంకోర్టులో వాలిడ్. ధర్మం ప్రకారంగా మేము ఏదైనా టెంపుల్‌కి కేసు వస్తే, ధర్మం ప్రకారంగా మేం వింటాం అనే ఒక కన్‌క్లూషన్ వస్తే ఈ చట్టాలన్నింటినీ మనం ఎదుర్కోవచ్చు.

**కోర్టులు, ప్రభుత్వాల వైఖరి, ఆలయ వ్యవస్థల క్షోభ ఇవన్నీ సరే. ఇంతకీ భక్తుల పాత్ర ఏమిటి?**

తప్పదు భక్తుల్లో చైతన్యం రావాలి. అబూ హసన్ తానీషా. ఇక్కడ ముస్లిం రాజు. ఆ కాలంలోనే ఢిల్లీలో ఔరంగజేబ్. ఇద్దరిదీ వేర్వేరు రకాల ఇస్లాం. ఒకటి తానాషా ఇస్లాం. రెండు ఔరంగజేబ్ ఇస్లాం. ఔరంగజేబ్ ఇస్లాం ఆలంగిరీ. తానాషా ఇస్లాం తానాషాహీ. ఈయన ఎట్లాంటివాడు కూచిపూడికి భూమి ఇచ్చాడు. పోషించాడు. ఇస్లాం రాజులు ఎవరైనా కూచిపూడిని పోషిస్తారా? తానాషా మీద కూడా మనం సరైన దృక్పథం ప్రపంచానికి చూపించాలి. ఇవాళ మనం ఇస్లాంతో జీవించాలి. కానీ ఆలంగిరీ ఇస్లాం కాకుండా తానాషాహీ ఇస్లాం శ్రేయస్కరం.

సర్వేజనాః సుఖినో భవంతు.

**- జాగృతి డెస్క్**

# 'వీసా' దేవుడి సన్నిధిలో ఎన్ని ప్రత్యేకతలో...!!



తెలంగాణలోని రంగారెడ్డి, చిలుకూరులోని శ్రీబాలాజీ దేవస్థానం తెలంగాణ తిరుపతిగా మన్ననలు అందుకుంటోంది. 'వీసా'దేవుడు అని కూడా ప్రతీతి. మనోవాంఛలు సాకారం కోసం మొక్కుకొని, క్రమం తప్పకుండా ప్రదక్షిణలు చేస్తే సత్ఫలితం ఉంటుందని భక్తుల విశ్వాసం. మొక్కుకునే ముందు ఆలయంలో పదకొండు ప్రదక్షిణలు చేసి, ఫలితం దక్కిన తరువాత 108 ప్రదక్షిణలు చేస్తారు.

దాదాపు ఏడు శతాబ్దాల నాటిమాట. చిలుకూరు నాడు 'చిలుకూరుపల్లి' పేరుతో అతి కుగ్రామం. బాదామీ చాళుక్యుల మహారాజు మొదటి పులకేశి సామంత రాజ్యంలో భాగం. ఆ తరువాత ఇది కాకతీయ రాజుల వశమైంది. ఆ మహారాజుల కాలంలోనే మహాద్భుత ఘట్టం చోటుచేసుకుంది. ఊరికి చెందిన భూస్వామి కుటుంబికుడు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి భక్తుడు. దూరాభారాన్ని లక్ష్యపెట్టక ఏటా తిరుమల దర్శనం చేసుకునే వారు. స్థానికంగా అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేవాడు. వయసు పైబడడంతో తిరుమల యాత్ర దుర్లభం కావచ్చని మథనపడుతుండగా ఒకనాటి రాత్రి కలలో కనిపించిన తిరుమలేశుడు, 'ముచుకుందా (నేటి మూసీ) నది సమీపంలోని పుట్టలో ఉన్నాను' అని చెప్పడంతో, తటాలున లేచి గ్రామస్తులతో కలసి స్వామి అన్వేషణకు బయలుదేరాడు. వారి ప్రయత్నం ఫలించి ఏకశిలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి విగ్రహం బయట పడింది. దానిని అభిషేకించి, ఉన్నంతలో ఆలయం కట్టించి ప్రతిష్ఠించారు. ఆయన కాలం చేసిన సుమారు వందేళ్లకు గోల్కొండ మంత్రులు అక్కన్న మాదన్న సోదరులు స్వామి వారిని దర్శించి విశాల ఆలయం కట్టించారు. నాటి, చిలుకూరు వేంకటేశుని ఆలయమే నేడు 'బాలాజీ' ఆలయంగా ప్రాచుర్యంలో ఉంది. వందల ఏళ్ల క్రితమే నిర్మితమై శిథిలస్థితికి చేరింది. ఆ విపత్కర సమయంలో తమిళనాడులోని చెంగల్పట్టు జిల్లా మధురాంతకం గ్రామానికి చెందిన వెంకటాచారి కుటుంబం చిలుకూరు వచ్చి స్వామి సేవకు అంకితమయ్యారు. వారి వంశీయులు శ్రీనివాస రాఘవాచార్యులు కల్యాణమ్మ దంపతులు అంకిత భావంతో స్వామి సేవకు అంకితమయ్యారు.

తాము స్వీకరించేదే స్వామికి నైవేద్యంగా సమర్పిస్తూ వచ్చారు. శ్రీనివాస రాఘవాచార్యులు కుటుంబస్థానికులు సహకారంతో ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. ఈ ఆలయం శతాబ్దాలుగా వంశపారంపర్య అర్చకులు, స్థానిక పెద్దల అజమాయిషీలో ఉంది. గుప్తదాతల సహకారంతో ఆలయ మందిరాలు నిర్మించి, దర్శన టికెట్లు, ప్రసాదాల విక్రయం లేకుండా ఆగమ సంప్రదాయబద్ధంగా ఆలయాన్ని నిర్వహిస్తున్నారు. సుప్రభాతం, అర్చన, అభిషేకం, ఏకాంతసేవలన్నీ ఉచితమే. ఆ సమయానికి స్వామి సన్నిధిలో ఉన్న వారికే దర్శన భాగ్యం దక్కుతుంది. దర్శనం తరువాత ప్రసాదాల విక్రయం ఉండదు. భక్తులు సమర్పించిన దానిలో నుంచేకొద్దిగా కలకండ పెడతారు. దాతల నుంచి వచ్చే అదనపు సరకులను, మరునాడు వినియోగించేందుకు పనికిరాని కాయకూరలు వంటి వాటిని దర్శనానికి వచ్చే వారికి ప్రసాదంగా అందచేస్తారు.

మొక్కుబడులు కానుకల సమర్పణకు హుండీ లేకపోవడం (2001 వరకు ఉండేదని ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్ తెలిపారు). మరో ప్రత్యేకత.

ఈ ఆలయంలో అంతా సమానం, సమదర్శనం. ఎంతటి వారైనా సామాన్యులతో పాటు క్యూలో రావల్సిందే. భక్తులే స్వచ్ఛంద సేవకులు. ఆనాడు స్వామి దర్శనానికి వచ్చిన వారు శ్రీవారికి సేవ చేసుకుంటామంటూ తోటి భక్తులు సజావుగా దర్శనం చేసుకునేలా పరిస్థితిని అజమాయిషీ చేస్తుంటారు.

**'ఏకశ్యామె శిలాయాం శ్రియాభూమ్యాచ సంయుతః**
**చిలుకూరు గ్రామశోభి శ్రీ సామేరసదాహృది'**

**– ఆరవల్లి**

## With Best Compliments from



" Many views, many paths - and I have seen them all. But I don't enjoy them any more; they all quarrel..." I have come to the final realisation that God is the whole and I am a part of Him, that God is the master and I am His servent. Furthermore, I think every now and then that He is I and I am he."

( The Gospel of Sri Ramakrishna, Vol. II Page- 572)

" The Hindu religion alone is the Sanatana Dharma. The various creeds you hear of nowadays have come into existence through the will of god and will disappear again through His will. They will not last forever...The Hindu religion has always existed and will always exist."

(IBID Page - 642)

# M/S. VISHNU PRIYA

**152, Luz Church Road,**

**Mylapore,**

**CHENNAI - 600 004**



# విద్య ఆకలి తీర్చాలి,

## ఆర్‌ఎస్‌ఎస్ వందో సంవత్సరంలోకి అడుగుపెట్టింది:

- డీప్ స్టేట్, వోకిజం, సాంస్కృతిక మార్క్సిజం సంస్కృతికి శత్రువులే
- క్షీణించిన విలువల ఫలితమే ఆర్‌జీ కర్ ఆసుపత్రి దారుణ ఘటన
- భారతదేశ ప్రగతిని కొన్ని శక్తులు సహించలేకపోతున్నాయి
- సత్ప్రవర్తనకు బలం తోడైనప్పుడు శాంతి స్థాపన సాధ్యం
- యువతలో ఆత్మగౌరవం పెరుగుతోంది
- మన రక్షణకు మనమే సమాయత్తం కావాలి

ప్రతి ఏడాదీ విజయదశమిని మనం చెడుపై మంచి సంపూర్ణ విజయంగా, శక్తి-పర్వంగా జరుపుకుంటాం. ఈ ఏడాది పండుగ మనందరికీ ప్రోత్సాహకరంగా, సగర్వమైన, ఆనందకరమైన ఘటనలను తీసుకువచ్చింది. పవిత్ర సందర్భమైన శ్రీవిజయదశమి యుగాబ్ది 5126లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తన 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతోంది.

గత ఏడాది ఈ సుదినాన మనం మహారాణి దుర్గావతి 500వ జయంతి సందర్భంగా ఆమె ప్రతిష్ఠాత్మక జీవిత యాత్రను జ్ఞాపకం చేసుకున్నాం. ఈ ఏడాది మనం పుణ్యమూర్తి దేవీ అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతిని జరుపుకుంటున్నాం. దేవి అహల్యాబాయి నైపుణ్యం కలిగిన పరిపాలనా దక్షురాలే కాదు, ప్రజా సంక్షేమం కోసం బాధ్యతాయుతంగా, చిత్తశుద్ధితో పాటుపడిన నాయకురాలు.

ఈ సంవత్సరం ఆర్య సమాజ వ్యవస్థాపకులు మహర్షి దయానంద సరస్వతి 200వ జయంతి సంవత్సరం. విదేశీ పాలన నుంచి విముక్తి కోసం పోరాటంతో పాటుగా, సమాజం తన మూల శాశ్వత విలువలపై తిరిగి నిలిచేలా చేసేందుకు కాలక్రమంలో మన సామాజిక సంప్రదాయాలు, మతపరమైన ప్రవర్తనలోని వక్రీకరణలను వదిలించుకునేందుకు బృహత్తరమైన కృషిని చేపట్టారు. భారత పునరుజ్జీవనానికి స్ఫూర్తినిచ్చిన శక్తులలో ఆయన పేరు ప్రముఖంగా ఉంటుంది.

ధర్మం పట్ల వ్యక్తులకు ఆసక్తి కలిగించేందుకు శ్రీశ్రీ అనుకులచంద్ర ఠాకూర్ సత్సంగ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ప్రస్తుత బాంగ్లాదేశ్, నాటి ఉత్తర బెంగాల్‌లోని పబ్నాలో జన్మించిన ఆయన హోమియోపతి వైద్యుడు. ఆయన తల్లే ఆయనను ఆధ్యాత్మిక సాధనలోకి ప్రవేశపెట్టి, ఉపదేశించింది. వ్యక్తిగత సమస్యలతో తన వద్దకు వచ్చిన వ్యక్తులకు శీల నిర్మాణం, సేవాస్ఫూర్తిని సహజ ప్రక్రియగా ప్రవేశపెట్టడమే 'సత్సంగం'గా మారింది. దానిని క్రీ.శ. 1925లో స్వచ్ఛంద సంస్థగా నమోదు చేశారు. దేవ్‌గఢ్ (ఝార్ఖండ్)లోని సత్సంగ కేంద్ర కార్యాలయం 2024-2025లో ఆయన శతాబ్దపు కృషిని వేడుకగా జరుపుకుంటోంది. సేవ, సంస్కార్,

# వ్యక్తిని మార్చాలి!

## నాగపూర్ సందేశంలో డాక్టర్ మోహన్‌భాగవత్

అభివృద్ధి వంటి అనేక చొరవలతో ఈ ప్రచారం ముందుకు సాగుతోంది.

భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాలు రానున్న నవంబర్ 15 నుంచి ప్రారంభం కానున్నాయి. బానిసత్వం, దోపిడీ తన గిరిజన సోదరులను విముక్తం చేయడానికి, విదేశీ ఆధిపత్యం నుంచి మాతృభూమికి స్వేచ్ఛ, ఉనికి, అస్తిత్వం, స్వ-ధర్మం పరిరక్షణ కోసం ఆయన ఉల్గులాన్ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన స్ఫూర్తి, ప్రేరణ ఈ 150వ జయంతి ఉత్సవం మనకు గుర్తు చేస్తుంది. భగవాన్ బిర్సా ముండా చేసిన గొప్ప త్యాగం కారణంగానే నేడు మన గిరిజన సోదరుల ఆత్మగౌరవానికి, అభివృద్ధికి, జాతికి దోహదం చేయడానికి ఒక స్థిరమైన పునాది ఏర్పడింది.

### వ్యక్తి - జాతీయ శీలం, సత్ప్రవర్తన

తమ జీవితాలను భారతదేశ, ధర్మం, సంస్కృతి సంక్షేమం కోసం అత్యంత నిజాయతీతో, నిస్వార్థంగా తమ జీవితాలను అంకితం చేసిన వీరోచిత వ్యక్తిత్వాలను మనం గుర్తు చేసుకుంటున్నాం. వారు కేవలం మన సంక్షేమం కోసమే పని చేయడం కాదు, తమ జీవితాల ద్వారా మనకు ఆదర్శప్రాయమైన ప్రవర్తనా నమూనాను కూడా అందించారు. ఈ వ్యక్తులు వివిధ క్షేత్రాలలో, వివిధ కాలాలలో పని చేసినప్పటికీ వారంతా కొన్ని సామాన్య విషయాలను పంచుకున్నారు. నిస్వార్థంగా, ఎటువంటి శత్రుభావనా లేకుండా నిర్భయంగా ఉండటం అన్నది వారి స్వభావంలోనే ఉన్నది. ఎప్పుడు పోరాట బాధ్యతను మోయవలసి వచ్చినా దానిని పూర్తి శక్తితో, అవసరమైన కఠినత్వంతో నిర్వహించారు. కానీ వారు ఎప్పుడూ ద్వేషాన్నీ, శత్రుత్వాన్ని కలిగి ఉండలేదు. వారు వారి అద్భుత ప్రవర్తనకు ప్రసిద్ధి చెందారు. కనుక వారి ఉనికి దుర్మార్గులను భయపెట్టేదిగా, మంచివారికి భరోసాగా ఉండేది. నేటి పరిస్థితి మన నుంచి కూడా అదే రకమైన ప్రవర్తనను ఆశిస్తున్నది. పరిస్థితి అనుకూలమైనా, ప్రతికూలమైనా, అంతటి కఠినమైన వ్యక్తిగత, జాతీయ శీలం అన్నవి శుభకరమైన, నైతికమైన విజయానికి బలమైన పునాది అవుతుంది.

### ముందుకు సాగడం

మానవాళికి వేగవంతమైన భౌతిక పురోగతిని ఇస్తున్న యుగం ఇది. శాస్త్ర, సాంకేతికతల తోడ్పాటుతో మనం జీవితాన్ని అత్యంత సౌకర్యవంతం చేసుకున్నాం. కానీ మరోవైపు, మన స్వార్థ, అహంకారాల కారణంగా ఘర్షణలు మనలను విధ్వంసం దిశగా తోస్తున్నాయి. పశ్చిమ ఆసియాలో హమాస్, ఇజ్రాయెల్ మధ్య రగులుకున్న ఘర్షణ ఎంత వరకూ వ్యాపిస్తుందోనని ప్రతి ఒక్కరూ ఆందోళన చెందుతున్నారు. మన దేశంలో కూడా ఆశయాలు, ఆకాంక్షలతో పాటుగా, సవాళ్లు, సమస్యలు ఉన్నాయి.

సంప్రదాయంగా ఈ రెండిటి గురించీ సాధ్యమైనంత వివరణాత్మకంగా సంఘ విజయదశమి ఉపన్యాసాలలో చర్చిస్తూ వచ్చాం. ఈ ఆశయాలు, ఆకాంక్షలను నెరవేర్చే దిశగా దేశం పురోగమిస్తున్న వేగం కొనసాగాలన్న ఉద్దేశంతో నేడు నేను కేవలం కొన్ని సవాళ్ల గురించి మాత్రమే చర్చిస్తాను. గత కొద్ది సంవత్సరాలలో పెరిగిన విశ్వసనీయతతో ప్రపంచంలో గౌరవాన్ని అందుకుంటూ ఒక జాతిగా, దేశంగా భారత్ బలంగా తయారైందని అందరూ భావిస్తున్నారు. సహజంగానే అనేక అంశాలకు సంబంధించి మన సంప్రదాయంలో అంతర్గతంగా ఉన్న భావనలకు, సంవేదనకు గౌరవం పెరిగింది. ప్రపంచం మన సార్వత్రిక సౌభ్రాతృత్వాన్ని, పర్యావరణం పట్ల మన దృక్పథాన్ని, మన యోగ తదితరాలను నిస్సందేహంగా ఆమోదిస్తోంది, అంగీకరిస్తోంది. సమాజంలో ఆత్మగౌరవం పెరుగుతున్నది, ముఖ్యంగా యువతరంలో. మనం అనేక విషయాలలో క్రమంగా ముందుకు సాగుతున్నాము. జమ్ము, కశ్మీర్ సహా అన్ని ఎన్నికలు ప్రశాంతంగా పూర్తయ్యాయి. యువత, మహిళలు, వ్యవస్థాపకులు, రైతులు, కార్మికులు, సైనికులు, అధికారులు, ప్రభుత్వం అందరూ కూడా తమ తమ పనులకు కట్టుబడి ఉంటారనే ఒక సామాన్య విశ్వాసం నెలకొంది.




జాతీయ ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని, ప్రేరణ పొంది, గత కొన్ని ఏళ్లలో వీరంతా చేసిన కృషి కారణంగానే భారత్ ఇమేజ్, శక్తి, కీర్తి పెరిగి, ప్రపంచ వేదికపై భారత్ హోదా నిరంతరం మెరుగుపడు తోంది. కానీ, మన పట్టుదలను పరీక్షించేందుకా అన్నట్టు మనం సరిగ్గా అర్థం చేసుకోవలసిన కొన్ని దుష్ట కుట్రలు మన ఎదుట ప్రత్యక్షమయ్యాయి. దేశంలోని ప్రస్తుత పరిస్థితిని నిశితంగా గమనిస్తే, అటువంటి సవాళ్లు మన ఎదుట స్పష్టంగా కనిపిస్తాయి. దేశాన్ని అస్థిరం చేసి, అశాంతికి గురి చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలు అన్ని దిక్కుల నుంచీ వేగాన్ని అందుకుంటు న్నాయి.

**హానికరమైన కుతంత్రాలు**

ప్రపంచంలో మన దేశ ఎదుగుదల కారణంగా తమ స్వార్థ ప్రయోజనాలకు హాని జరుగుతున్నందున, భారత్‌ను ఒక పరిమితికి మించి ఎదగకుండా చేయాలని మనం ఊహించిన పంథాలోనే కొన్ని శక్తులు ప్రయత్నం చేస్తున్నాయి. ఉదారవాదులం, ప్రజాస్వామిక వాదులం, ప్రపంచ శాంతికి కట్టుబడి ఉన్నాం అని ప్రకటించుకునే దేశాల నిబద్ధత తమ భద్రత, స్వీయ ప్రయోజనాలు తలెత్తినప్పుడు ఇట్టే అదృశ్యమయిపోతుంది. అప్పుడు వారు ఇతర దేశాలపై దాడి చేసే విషయంలో కానీ, ప్రజాస్వామి కంగా ఎన్నికైన ప్రభుత్వాలను హింసాత్మక, చట్టవ్యతిరేకమైన పద్ధతుల ద్వారా కూలదోయడానికి ఏ మాత్రం సందేహించరు. ఈ విషయాలన్నింటినీ భారత్‌లోపల, ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఘటనల క్రమాన్ని గమనించడం ద్వారా అర్థం చేసుకోవచ్చు. అర్థసత్యాలు లేదా అబద్ధాల ఆధారంగా భారత్ ప్రతిష్ఠను ఉద్దేశపూర్వకంగా దెబ్బతీసే ప్రయత్నం మనకు కనిపిస్తుంది.

ఇటీవలే బాంగ్లాదేశ్‌లో చోటు చేసుకున్న హింసాత్మక తిరుగుబాటు, ప్రభుత్వాన్ని కూలదోయడా నికి తక్షణ, స్థానిక కారణాలే హేతువుగా కనిపించినా, అది ఈ ఘటనలకు సంబంధించిన ఒక కోణం మాత్రమే. అక్కడ నివసించే హిందూ సమాజంపై నిష్కారణమైన, క్రూరమైన అత్యాచారాలు చేసే పద్ధతి పునరావృతమైంది. ఈసారి, ఈ అత్యాచారాలను నిరసిస్తూ, వాటికి వ్యతిరేకంగా అక్కడ హిందూ సమాజం వ్యవస్థీకృతమై, తమను తాము కాపాడు కునేందుకు ఇళ్ల నుంచి బయటకు రావడం వల్లనే కొంత రక్షణ కల్పించగలిగారు. కానీ అక్కడ నిరంకుశ మతమౌఢ్య స్వభావం ఉనికిలో ఉన్నంత కాలం, హిందువులు సహా మైనార్టీ సమాజాల నెత్తిపై అత్యాచారమనే కత్తి వేళ్లాడుతూనే ఉంటుంది. అందుకే, బాంగ్లాదేశ్‌లోంచి భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించడం, దానివల్ల ఏర్పడిన జనాభా అసమతుల్యం అన్నవి నేడు సామాన్య ప్రజలకు



అత్యంత ఆందోళనకరంగా మారాయి. ఈ అక్రమ చొరబాట్ల కారణంగా పరస్పర సామరస్యం, జాతీయ భద్రత అన్నవి కూడా తీవ్ర పరిశీలన కిందకు వస్తాయి. బాంగ్లాదేశ్‌లో మైనార్టీ స్థాయికి పడిపోయిన హిందూ సమాజానికి ఉదారత, మానవత్వం, సామరస్యం కలిగిన వారి నుంచి తోడ్పాటు అవసరం అవుతుంది. ముఖ్యంగా, భారతీయ ప్రభుత్వం నుంచీ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువుల నుంచీ, వారికి చేయూత అవసరం అవుతుంది. అలాగే, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందూ సమాజం కూడా అవ్యవస్థీకృతంగా, బలహీనంగా ఉండటమంటే దుష్టులను అత్యాచారాలకు ఆహ్వానించడమేననే పాఠాన్ని నేర్చుకోవాలి. కానీ, విషయం అక్కడితో అంతం కావడం లేదు. భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్తాన్‌తో కలిసేందుకు ఇప్పుడు బాంగ్లాదేశ్‌లో చర్చలు జరుగుతున్నాయి. ఇటువంటి అబద్ధపు ఇతివృత్తాలను, కథనాలను సృష్టించి, స్థిరీకరించడం ద్వారా భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్న దేశాల పేర్లను ప్రస్తావించాల్సిన అవసరం లేదు. పరిష్కారాల కోసం పని చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. కానీ, సమాజంలో ప్రస్తుతమున్న మర్యాదలను, ఔచిత్యాన్ని సంస్కృతిని ధ్వంసం చేసేందుకు, వైవిధ్యాలను విభేదాలుగా మార్చేందుకు, ఏదో ఒక సమస్య కారణంగా బాధితులైన వ్యక్తులలో వ్యవస్థ పట్ల అపనమ్మకాన్ని సృష్టించడం, అసంతృప్తిని అరాచకంగా మార్చేందుకు ప్రయత్నాలు పెరగడం సమాజం స్థాయిలో అత్యంత ఆందోళన కలిగించే విషయాలు.

నేడు 'డీప్‌స్టేట్,' 'వోకిజం', 'సాంస్కృతిక మార్క్సిజం' అన్న పదాలు చర్చల్లో తరచుగా వస్తున్నాయి. వాస్తవానికి, వారంతా అన్ని సంస్కృతీ సంప్రదాయాలకు ప్రకటిత శత్రువులు. విలువలను, సంప్రదాయాలను, శుభప్రదంగా, పవిత్రంగా, ధర్మంగా పరిగణించిన ప్రతిదానినీ పూర్తిగా ధ్వంసం చేయడమన్నది ఈ సమూహపు కార్యనిర్వహణ పద్ధతి. ఈ కార్య ప్రణాళికలో తొలి అడుగు, సమాజంలో మెదడును, మనసును మలచగలిగే వ్యవస్థలు, సంస్థలను తమ ప్రభావం కిందకు తీసుకురావడం – ఉదాహరణకు, విద్యా సంస్థలు, మీడియా, మేధావుల చర్చలు, తదితరాలన్నింటినీ తమ అధీనంలోకి తెచ్చుకుని, ఆ సమాజపు ఆలోచనలను, విలువలను, నమ్మకాలను వారి ద్వారా ధ్వంసం చేయడం. సమాజంలో కలిసి జీవిస్తూనే, అస్తిత్వ ఆధారిత సమూహం వాస్తవ లేదా కృత్రిమంగా సృష్టించిన ప్రత్యేకత అనే సమస్య కారణంగా విడి పోవడానికి ప్రేరణను ఇస్తుంది. వారిలో బాధితులమన్న భావనను సృష్టించారు. అసంతృప్తులను రెచ్చగొట్టడం ద్వారా, ఆ అంశాన్ని మిగిలిన సమాజం నుంచి వేరుచేసి, వ్యవస్థకు వ్యతిరేకంగా దౌర్జన్య పూరితం చేస్తున్నారు. సమాజంలో లోటుపాట్లను కనుగొనడం ద్వారా ప్రత్యక్ష ఘర్షణలు సృష్టిస్తున్నారు. వ్యవస్థ, చట్టాలు, పాలన, అధికారవర్గం తదితరాల పట్ల అవిశ్వాసాన్ని, ద్వేషాన్ని తీవ్రతరం చేయడం ద్వారా భయంతో కూడిన వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. ఈ పరిస్థితి ఒక దేశంపై తన ఆధి పత్యాన్ని ఏర్పరచుకోవడాన్ని సులభతరం చేస్తుంది. ఇదొక మంత్ర విప్లవం.

బహుళ పార్టీల ప్రజాస్వామిక పాలనా వ్యవస్థలో, అధికారాన్ని చేజిక్కించుకునేందుకు పార్టీల మధ్య పోటీ ఉంటుంది. పరస్పర సామరస్యం లేదా ఐక్యత, దేశ సమగ్రత కన్నా స్వల్ప స్వార్థ ప్రయోజనాలే సమాజంలో ప్రధానమైనప్పుడు; లేదా, సమాజంలో సామరస్యం, దేశ గౌరవం, సమగ్రత అన్నవి పార్టీల మధ్య పోటీలో ద్వితీయ స్థానాన్ని అక్రమించినప్పుడు, అటువంటి పార్టీ రాజకీయాలకు వారి కార్యాచరణ పద్ధతి ప్రకారం అండగా నిలబడి, ప్రత్యామ్నాయ రాజకీయాల పేరుతో తమ విధ్వంసక అజెండాను ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుంది. ఇదంతా కాల్పనిక కథనం కాదు, ప్రపంచంలో అనేక దేశాలలో జరిగిన వాస్తవిక ఘటనలు. ఈ మంత్ర విప్లవం ఫలితంగా, పాశ్చాత్య ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలలో స్థిరత్వం, శాంతి, జీవన సౌభాగ్యం అన్నీ ప్రమాదంలో పడడాన్ని స్పష్టంగా చూడవచ్చు. 'అరబ్ స్ప్రింగ్' పేరుతో ప్రారంభమై మొన్న మొన్న మన పొరుగు దేశమైన బాంగ్లాదేశ్‌లో ఈ వ్యవస్థ పనిచేయడాన్ని మనం చూశాం. ఇటువంటి కుట్ర పూరితమైన ప్రయత్నాలే భారత్ చుట్టూ– ముఖ్యంగా సరిహద్దు, గిరిజన ప్రాంతాలలో జరగడాన్ని మనం చూస్తున్నాం.

మన జాతి జీవనం అన్నది సాంస్కృతిక ఐక్యత, ఘనమైన నాగరికత అనే బలమైన పునాదిపై నిలబడి ఉంది. మన సామాజిక జీవనం ఉదాత్తమైన

# AGRI-HORTICULTURAL SOCIETY

**Regd. No. 429/76, CC No. 322/2015 Estd. 1953**

**(Affiliated with the Royal Horticultural Society, London, UK)**




All kinds of Quality Fruit Plants Mango (Exotic Varieties), Guava, Pomegranate, Sapota, Amla, Acid lime, Coconut, Jack fruit, Fig, Water apple, Apple are available at reasonable prices.

All Flowering shrubs, Roses, Hibicus, Ixoras, Variety of plants shade loving, Flowering creepers are available at reasonable and affordable prices.

Vermi compost, Neem cake, prepared ready made potting mixture, Cocopeat are available.

Garden tools and materials are also available at one stop solution. Short term trainings courses viz., Bonsai, Ikebana & Flower arrangement, vegetable carving, Terrace Gardening, Hydroponics, Home Gardening, Roses & other flowering plants etc and Quality control check inspections of Horticultural works.

Interested persons can visit our society on all working days.



**CHENNADI SUDHAKAR RAO** (Ex.MLC)
Chairman

**PUBLIC GARDENS, HYDERABAD-500 004,INDIA**
**Telefax : 040-23299779,**
**Ph: 8790438050,**
**Email: ahs_hyd@yahoo.co.in,**
**https://ahshyd.com**



**Dr. A. VEERABHADRA RAO**
Secretary
Mob : 9885921603



# విజయానికి ధనుర్ధారి, యోగీశ్వరుడు ఇద్దరూ ముఖ్యమే

**డా॥ రాధాకృష్ణన్**



విజయానికి ధనుర్ధారి అయిన అర్జునుడు ఎంత ముఖ్యమో... యోగీశ్వరుడు అయిన కృష్ణుడు అంతే ముఖ్యమని ఇస్రో మాజీ చైర్మన్, పద్మభూషణ్ గ్రహీత డా॥ కే. రాధాకృష్ణన్ అన్నారు. నాగపూర్‌లో ఆర్ఎస్ఎస్ నిర్వహిస్తున్న విజయ దశమి ఉత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ''విజయదశమి సందర్భంగా ఇక్కడికి రావడం సంతోషంగా ఉంది. పంచ పరివర్తన్ అన్న ప్రక్రియలోకి అడుగిడుతున్న తరుణంలో ఇంత ప్రశంసనీయ ప్రేక్షకులను ఉద్దేశించి ప్రసంగించడం నాకు ప్రత్యేక అనుభవం. స్మృతి మందిర్‌లో స్వీయ క్రమశిక్షణ, నిస్వార్థ సేవ అనే ఈ మంచి వాతా వరణంలో ఒక రోజుగడపటం, ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు డాక్టర్ హెడ్గేవార్‌జీకి నివాళులర్పించడం గొప్ప అనుభూతి. శౌర్యం, సంకల్పానికి మధ్య సామరస్యాన్ని వీక్షించడం మరువలేని ఒక అనుభవం.

1960 ప్రారంభంలో భారత్ అంతరిక్ష కార్యకలాపాల్లోకి విలక్షణమైన శైలితో ప్రవేశించింది. విశేషమైన స్ఫూర్తిని ప్రసాదించిన డాక్టర్ విక్రమ్ సారాభాయ్, డాక్టర్ సతీష్ ధావన్, డాక్టర్ బ్రహ్మ ప్రకాశ్ నాయకత్వంలో తమ కృషికి సమాజమే కేంద్రంగా ఉండాలని భారత్ భావించింది. రాకెట్ సైన్సును ప్రయోగించడానికి దేశవ్యాప్తంగా ఉన్న మేధావులు ఇస్రో కేంద్రంగా కలిసి అడుగులు వేయడం ప్రారంభించారు. తొలి తరపు ప్రముఖులు భారత్‌లో అంతరిక్ష సాంకేతికత, అనువర్తనాలకు పునాది వేశారు. ఉడిపి రామచంద్రరావు, అబ్దుల్ కలాం, యశ్‌పాల్ తదితరులు మొదటి ప్రాజెక్టుకు నాయకత్వం వహించారు. స్థిరమైన మానవ శ్రేయస్సు కోసం అంతరిక్ష సాంకేతికతను ఉపయోగించాలని భారత్ నడుం బిగించింది. విశ్వం కేంద్రంగా చూసినపుడు మనం ఒంటరిగా లేమని అర్థమవుతుంది. కనుక ఇస్రో ఇప్పుడు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.

2040 నాటికి భారతీయ అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనికి సీనియర్ శాస్త్రవేత్తలు నాయకత్వం వహిస్తున్నారు. అంతరిక్ష సాంకేతికత సాధారణ మానవుడు మొదలు, అన్ని స్థాయిల్లో ఉన్న వారి వరకూ ప్రభావాన్ని చూపుతోంది. ఆత్మనిర్భరత, స్వావలంబన అన్నవి లక్ష్యం మాత్రమే కాదు, అవి చోదకాలు. సాంకేతికత, శాస్త్రీయ ఆవిష్కరణలకు, ఆర్థిక పరివర్తనకు చోదకాలు. భారత్ ఇందులో విశేషమైన పురోగతిని సాధించింది. ఆర్థిక వ్యవస్థకు సాంకేతికత, అనువర్తిత శాస్త్రాలే చోదకాలు. దేశంలోని భయంకరమైన సమస్యలను పరిష్కరించడానికి శాస్త్ర, సాంకేతికతలు రెండూ పనికొస్తాయి. అంతరిక్షం, సాంకేతికతలో భారత్ గణనీయమైన పురోగతి సాధించింది. అయితే, సాంకేతికతే కేంద్రంగా పరిణామం చెందుతున్న ఈ యుగంలో సాంకేతికతలో సమర్థత అనేది అత్యంత ఆవశ్యకం. రాబోయే దశాబ్దం ఆరు, లేదా ఏడో పారిశ్రామిక విప్లవానికి సాక్ష్యంగా నిలవనుంది. మనం సమయోచితంగా ఉండాలంటే, మనలను మనం పునరావిష్కరించుకోవలసిన అవసరం ఉంది.

విద్యా, సాంకేతిక రంగాలలో గణనీయమైన మార్పులు వచ్చాయి. విద్యా వ్యవస్థ పరివర్తన చెందుతూ, సానుకూల దిశలో ప్రయాణిస్తోంది. జాతీయ విద్యావిధానం 2020 అనేది ఈ సన్నద్ధతలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుంది. వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకోవడంలో కళలు, ఆధ్యాత్మికత అనేవి నాకు బాగా ఉపకరించాయి. అంతరిక్షం, శాస్త్ర, సాంకేతిక రంగంలో నాయకత్వం వహించ డానికి నాకు సంగీతం ఉపయోగపడుతోంది. ఆరో తరగతి చదువుతున్న సమయంలో అర్జునుడి పాత్ర వేశాను. అప్పటి నుంచి భగవద్గీతపై ఆకర్షణ ఏర్పడింది. కష్టసమయాల్లో తిరిగి పుంజుకోవడానికి భగవద్గీత చాలా ఉపకరించింది. ముఖ్యంగా, గీతలోని 16వ అధ్యాయంలో చెప్పిన వ్యక్తి లక్షణాలు, నిర్భీకత, త్యాగం, స్వీయ అధ్యయనం అనేవి నాలో ఆధ్యాత్మిక విలువలు పెంపొందడానికి తోడ్పడ్డాయి.'' అని డా॥ రాధాకృష్ణన్ అన్నారు.

---

విలువలతో ప్రేరితమై, పరిపోషించబడుతోంది. పైన పేర్కొన్న కుట్రపూరిత శక్తులు మన దేశాన్ని ధ్వంసం చేసేందుకు, హాని చేసేందుకు చేస్తున్న యత్నాలను ఆలస్యం కాకముందే నిలువరించడం కీలకం. జాగ్రుతమైన సమాజం మాత్రమే ఈ పని చేయగలుగుతుంది. ఇందుకోసం, సాంస్కృతిక మూలాలు కలిగిన తాత్వికత, రాజ్యాంగపరంగా అందించిన మార్గం ఆధారంగా ఒక ప్రజాస్వామిక ప్రణాళికలను రూపొందించాలి. మేధోపరమైన, సాంస్కృతిక కాలుష్యాన్ని ఈ కుట్రలు వ్యాప్తి చేయకుండా సమాజాన్ని కాపాడుకునేందుకు ఒక శక్తిమంతమైన చర్చ, సంభాషణ తక్షణ అవసరం.

**విలువల క్షీణత**


వివిధ వ్యవస్థలు, సంస్థలు వ్యాప్తి చేస్తున్న వక్రీకరించిన ప్రచారం, నిస్సారమైన విలువలు భారత్‌లోని యువతరం మనసులను, మాటలను, చేతలను కూడా ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నాయి. మొబైల్ ఫోన్లు ఇప్పుడు పిల్లల చేతుల్లోకి కూడా వెళ్లాయి. అందులో చూపిస్తున్న దానిపై, మన పిల్లలు చూస్తున్న దానిమీద స్వల్ప లేదా అసలు నియంత్రణ లేకపోవడం జరుగుతోంది. అందులో వచ్చే అంశాలు ఎంత అసహ్యంగా ఉంటున్నవంటే, దాన్ని ప్రస్తావించడం కూడా మర్యాదను ఉల్లంఘించడమే అవుతుంది. మన ఇళ్లల్లో, సమాజంలో ప్రకటనలు, వికృత దృశ్య విషయాలపై న్యాయపరమైన పర్యవేక్షణ తక్షణ అవసరంలా కనిపిస్తోంది. మాదక ద్రవ్యానికి బానిసలైన యువత సంఖ్య దావానంలా వ్యాపిస్తూ, సమాజాన్ని లోపలి నుంచే తొలిచివేస్తోంది. ధర్మానికి దారి తీసే విలువలను పునరుద్ధరించాలి.

క్షీణించిన విలువల ఫలితంగానే, 'మాతృవత్ పరదారేషు' వంటి ఆచారాలను పాటించే దేశంలో అనేక ప్రాంతాలలో మహిళలు అత్యాచార ఘటనలు ఎదుర్కో వలసి వస్తోంది. కోల్‌కతాలోని ఆర్.జి.కర్ ఆసుపత్రిలో జరిగింది మొత్తం సమాజాన్ని కించపరిచిన అత్యంత అవమానకరమైన సంఘటన. తక్షణ, సున్నిత చర్యలను డిమాండ్ చేస్తూ నిరసన


CONTROL SURFACE FINS


INJECTORS


SERVO ASSY


AIRFRAMES


ROCKET MOTOR CASING


WIND TUNNEL MODEL

ADITYA
PRECITECH PRIVATE LIMITED
An AS9100 D Certified Company

MANUFACTURES OF PRECISION COMPONENTS

Sub - Assemblies & Assemblies for Defence, Aero Space & General Engineering Application.

**Office:** 5-5-35/205/8, Shakthipuram, Kukatpally, I.E., Hyderabad-500072. T.S, India.

**Works:** 5-9-264, Rajeev Gandhi nagar, Kukatpally, Hyderabad-500072. T.S, India.

Tel: 040-23720029, Fax: 040-23720027.

MANUFACTURING FACILITIES

- CNC Turning (up to Dia.600mm x 2mtr. Length)
- CNC Milling with 4th axis (up to 2mtr. Length)
- CNC 5 axis wire EDM
- CNC 3 axis EDM
- TIG welding (Titanium, MDN-250, 15 Cd V6, SS, etc.
- Salt Bath Heat Treatment
- EDM Driller (Dia. 0.3mm to Dia. 3.0mm).

INSPECTION FACILITIES

- CMM(3D)
- 2D Height Master
- Profile Projector
- Ultrasonic Thickness testing
- Coating Thickness Testing
- Hardness Testing
- Proof Pressure testing with strain gauges
- Air Plug Gauges
- General Measuring Instruments.

E-mail: info@adityaprecitech.com

URL: www.adityaprecitech.com


LANDING GEARS



CHARGING DEVICE


MANIFOLD


4-AXES STABILIZED ANTENNA FOR MARINE SATCOM


THRUST MOTOR


SELF-PROTECTION JAMMING POD ASSY


బిర్సా ముండా


దయానంద


అహల్యాబాయి


రాణిదుర్గావతి

ప్రకటిస్తున్న వైద్యులకు అండగా మొత్తం సమాజం నిలిచింది. కానీ, అంతటి హేయమైన నేరం జరిగిన తర్వాత కూడా నేరగాళ్లను కాపాడేందుకు కొందరు వ్యక్తులు చేస్తున్న అసహ్యకర ప్రయత్నాలు నేరాలకు, రాజకీయాలకు మధ్య సంబంధాన్ని పట్టి చూపడమే కాదు, ఆ విష సంస్కృతి మనలను నాశనం చేస్తున్న వైనం స్పష్టంగా కనిపిస్తోంది.

మహిళల పట్ల మన దృక్పథమైన 'మాతృవత్ పరదారేషు' అన్నది తరతరాలుగా వస్తున్న విలువైన సంప్రదాయం. అటువంటి విలువల గురించి కుటుంబాలలో నేర్పకపోవడం, యాంత్రికంగా విద్యను అభ్యసించడం వల్ల భారీ మూల్యం చెల్లించుకోవలసి వస్తోందని రుజువవుతోంది.

ఈ సంప్రదాయక విలువలను కుటుంబం, సమాజం, మీడియా ద్వారా జాగృతం చేసేందుకు వ్యవస్థను మనం పునరుద్ధరించు కోవాలి.

### శక్తిమంతంగా ఉండవలసిన ఆవశ్యకత

నేడు భారతవ్యాప్తంగా సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు వేర్పాటువాద శక్తులు చేస్తున్న ప్రయత్నాలను, విలువల క్షీణతను మనం చూడవచ్చు. కులం, భాష, ప్రాంతం తదితరాల ఆధారంగా సంఘర్షణలను సృష్టించే ప్రయత్నం జరుగుతోంది. ప్రస్తుతం స్వల్ప స్వార్థ ప్రయోజనాల్లో కొట్టుకుపోతూ, అల్ప అస్తిత్వాలను కలిగి ఉన్న సమాజం ఆలస్యం అయ్యే వరకూ తమను మింగివేసే సంక్షోభం తమ నెత్తిపై వేళ్లాడుతోందనే విషయాన్ని అర్థం చేసుకోదు. దీనికారణంగా, నేడు దేశంలో వాయువ్య సరిహద్దులలో గల పంజాబ్, జమ్ము-కశ్మీర్, లద్దాక్; సముద్ర సరిహద్దులలో కేరళ, తమిళనాడు, బిహార్ నుంచి మణిపూర్ వరకూ మొత్తం పూర్వాంచల్ అశాంతితో రగిలిపోతున్నది. ఇంతకు ముందు ప్రస్తావించిన పరిస్థితులన్నీ ఈ రాష్ట్రాలలో కూడా కనిపిస్తున్నాయి.

ఏ కారణం లేకుండానే మతోన్మాదాన్ని రెచ్చగొట్టే ఘటనలు దేశంలో హఠాత్తుగా పెరిగిపోతున్నాయి. ప్రస్తుత పరిస్థితులు లేదా విధానాల గురించి వారి మనసుల్లో అసంతృప్తి ఉండచ్చు కానీ, వాటిని ప్రజాస్వామిక పద్ధతుల్లో వ్యక్తం చేస్తూ వ్యతిరేకించ డానికి మన రాజ్యాంగం అవకాశం కల్పించింది. ఈ పద్ధతులను అనుసరించడానికి బదులుగా హింసకు పాల్పడడం, సమాజంలో ఒక నిర్దిష్టం భావనపై దాడులు చేయడం, కారణం లేకుండానే హింసకు పాల్పడడం, భయాన్ని సృష్టించే ప్రయత్నం చేయడం దౌర్జన్యం అవుతుంది. ప్రణాళికా బద్ధంగా దీనిని రెచ్చగొటడాన్ని అరాచకత్వం అని డా॥అంబేద్కర్ అన్నారు. నిష్కారణంగానే గణేశ నిమజ్జన ఊరేగింపులపై రాళ్లు రువ్వడం, తర్వాత ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితులు అన్నీ కూడా అదే అరాచకత్వానికి ఉదాహరణలు. ఇదే ఇటీవలి గణేశోత్సవం సందర్భంగా జరిగింది. ఇటువంటి ఘటనలు జరుగకుండా నివారించాల్సిన బాధ్యత, తక్షణమే నిందితులను నియంత్రించి, శిక్షించాల్సిన బాధ్యత అధికారులది. కానీ, వారు వచ్చేవరకూ తనను తాను రక్షించుకోవడమే కాదు, తమ దగ్గరివారి ప్రాణాలను, ఆస్తులను కాపాడుకోవడాన్ని కూడా సమాజమే చేయవలసి వస్తోంది. కనుక, అన్ని సమయాల్లోనూ అప్రమత్తంగా, సంసిద్ధంగా ఉండటమే కాదు, ఇటువంటి దుష్ట ధోరణులను, వాటికి తోడ్పాటునిచ్చేవారిని గుర్తించడం సమాజం చేయాల్సిన అవసరం ఉంది.

పరిస్థితుల గురించి పైన ఇచ్చిన వర్ణన భయ పెట్టడానికి, బెదిరించడానికి లేదా ఘర్షణలను రెచ్చగొట్టడానికి కాదు. ఈ దేశాన్ని సమైక్యం, సంతోషంగా, శాంతియుతంగా, సుసంపన్నంగా బలంగా ఉంచవలసిన బాధ్యత, కోరిక అందరిదీ. ఇందులో హిందూసమాజానికి ఎక్కువ బాధ్యత ఉంది. కనుక, సమాజంలో ఒక నిర్దిష్టమైన పరిస్థితికి సంబంధించి అప్రమత్తత, ఒక నిర్దిష్ట దిశలో సామూహిక కృషి అవసరం అవుతాయి. సమాజం తానంత తానుగా మేల్కొని, స్వయంకృషితో తన భవితవ్యాన్ని తానే రాసుకున్నప్పుడు, గొప్ప వ్యక్తులు, సంస్థలు, వ్యవస్థలు, అధికారులు, ప్రభుత్వాలు అన్నీ తోడ్పాటునందిస్తాయి.

ఆరోగ్యవంతమైన శరీరంలో క్షీణత మొదట ప్రవేశిస్తుంది అనంతరం వ్యాధులు చుట్టుముట్టినట్టు గానే ఆరోగ్యవంతమైన సమాజంలో కూడా దుష్టశక్తులు ప్రవేశిస్తాయి. కనుక ఆరోగ్యవంతమైన సమాజం కూడా ఐకమత్యంగా ఉండాలి. బలహీనులను ఆ భగవంతుడు కూడా పట్టించుకోడనే ప్రసిద్ధి చెందిన నానుడి ఉంది.

భగవంతుడు కూడా బలహీనులను శిక్షిస్తాడు- మేకను బలి ఇస్తారు కానీ గుర్రాన్ని లేదా ఏనుగును బలి ఇవ్వరు, పులిని అసలే ఇవ్వరు.

ఈ శతాబ్ది సంవత్సరం పూర్తి అయ్యేనాటికి, సమాజంలో కొన్ని చొరవలను చేపట్టడం ద్వారా సమాజాన్ని పునరుద్దీపింపచేయాలని స్వయం సేవకులు ఆలోచిస్తున్నారు.

### సామరస్యం, సౌహార్దం

ఆరోగ్యవంతమైన, సమర్థమైన సమాజానికి మొదటి షరతు సామాజిక సమరసత, సమాజంలోని భిన్న వర్గాల మధ్య పరస్పర సౌహార్దం. ఈ పనిని కేవలం కొన్ని సంకేతాత్మక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సాధించలేరు. సమాజంలోని అన్ని వర్గాల మధ్య, అన్ని స్థాయిల్లోనూ వ్యక్తులు, కుటుంబాల మధ్య సఖ్యత, సామరస్యం ఉండాలి. మనమంతా ఈ చొరవను వ్యక్తిగత, కుటుంబ స్థాయిలో చేపట్టాలి. పూజా స్థలాలైన దేవాలయాలు, తాగునీరు, స్మశాన వాటికలు తదితర ప్రజా వినియోగ స్థలాల్లో సమాజంలోని అన్ని వర్గాల వారూ సమానంగా భాగస్వాములయ్యే వాతావరణం ఉండాలి.

వివిధ కులాలకు నాయకత్వం వహిస్తున్న వ్యక్తులు కలిసి కూర్చుని క్రమం తప్పకుండా రెండు అంశాల గురించి ఆలోచిస్తే, అప్పుడు సమాజంలో ప్రతిచోటా అన్యోన్యమైన వాతావరణం ఏర్పడుతుంది. సమాజాన్ని విభజించేందుకు చేసిన ఏ కుట్రా విజయవంతం కాదు. విషయం ఏమిటంటే, - భిన్న కుల సమూహాలైన దేశానికి, స్థానిక సమాజానికి లబ్ధి చేకూర్చేందుకు కలిసి ఏం చేయగలం అన్న ఆలోచనతో మనం ప్రణాళికలను తయారు చేసి వాటిని ఫలవంతం చేయవచ్చు. మన సమాజంలోని బలహీనవర్గాలకు లబ్ధి చేకూర్చేందుకు అందరం కలిసి ఏం చేయగలం? అటువంటి ఆలోచనలు, చర్యలు క్రమం తప్పకుండా చోటు చేసుకుంటుంటే, సమాజం ఆరోగ్యవంతం కావడమే కాదు, సామరస్యపూర్వక మైన వాతావరణం ఏర్పడుతుంది.

### పర్యావరణ సమస్యలు

ఇటీవలి సంవత్సరాలలో మన దేశంలో కూడా అనుభవిస్తున్న, మన చుట్టూ ఉన్న హానికరమైన పర్యావరణ పరిస్థితి అనేది ప్రస్తుతం ప్రపంచ సమస్య కూడా. రుతుచక్రం అస్తవ్యస్తంగా, హింసాత్మకంగా మారింది. వినిమయవాదం, భౌతికవాదం అనే అసంపూర్ణమైన భావజాలం ఆధారంగా సాగుతున్న మానవుడి అభివృద్ధి ప్రయాణంగా పిలిచే ఈ పయనం మానవులు సహా ఈ మొత్తం సృష్టిని ధ్వంసం చేసే ప్రయాణంగా మారింది. మన భారతీయ సంప్రదాయం ఆధారంగా పరిపూర్ణమైన, ఏకీకృత

SUSHENA
HEALTH FOUNDATION

Dhaatri
Mothers
Milk Bank
& CLMC

# "తల్లి పాలు ముద్దు - డబ్బా పాలు వద్దు"



- తల్లి పాలు అమృతం, డబ్బా పాలు అసంపూర్ణం / అసమతుల్యం.
- తల్లీ, బిడ్డ మధ్య అనుబంధాన్ని పెంచేవి తల్లి పాలు.

- బిడ్డ ఎదుగుదలకు, సంపూర్ణ పోషకాలకు, ఆరోగ్యకరమైన బరువుకు, రోగ నిరోధక శక్తికి తల్లిపాలే దివ్య ఔషధం.
- బిడ్డ తల్లి పాలను పెదవులు, దవడలు ఉపయోగించి తాగటం ద్వారా కండరాలకు వ్యాయామం అందుతుంది. అందుచేత పిల్లల్లో చెవి ఇన్ఫెక్షన్లు రావు.

- తల్లిపాలలోని ప్రత్యేక గుణాల వల్ల పిల్లలు స్థూల కాయం, ఉబ్బసం మరియు షుగర్, బీపీ వంటి సమస్యల బారిన పడకుండా ఉండే అవకాశాలు తక్కువ.
- తల్లిపాలను ప్రోత్సహిద్దాం, ఆరోగ్యకరమైన భారతదేశాన్ని నిర్మించుకుందాం.

**Online Help Line: 8886663090,**
**Niloufer Help Desk: 7330771152, Kakinada Help Desk: 8309131399.**

దార్శనికతపై ఆధారపడ్డ అభివృద్ధి పథాన్ని మనం రూపొందించుకోవాల్సింది, కానీ మనం అలా చేయలేదు. ప్రస్తుతం అటువంటి ఆలోచనలు అక్కడక్కడ వినిపిస్తున్నాయి. కొన్ని విషయాలను బాహ్యంగా ఆమోదించారు, కొన్ని మారాయి. ఇంకా చేయవలసింది చాలా ఉంది. అభివృద్ధి పేరుతో విధ్వంసానికి, వినాశనానికి దారితీసి అసంపూర్ణమైన అభివృద్ధి పథాన్ని గుడ్డిగా అనుసరించినందుకు దుష్పరిణామాలను అనుభవిస్తున్నాము. వేసవి కాలం కాల్చివేస్తుంది, వానలు అన్నింటినీ తుడిచిపెట్టేస్తున్నాయి. శీతాకాలం మృతదేహంలా జీవితాన్ని స్తంభింపచేస్తోంది. మనం రుతువుల క్రూరమైన తీవ్రతను ఎదుర్కొంటున్నాము. అడవులను కొట్టివేయడం, చెట్లు నరకడం, నదులు ఎండిపోవడం, మన ఆహారాన్ని, నీరు, భూమి, గాలిని రసాయనాలు విషపూరితం చేయగా, పర్వతాలు కూడా కూలుతున్నాయి, భూమి విచ్చుకుంటోంది. గత కొద్ది



సంవత్సరాలుగా వీటన్నింటినీ అనుభవపూర్వకంగా చూస్తున్నాం. ఈ నష్టాలన్నింటినీ పూరించి, మనకు నిలకడైన, సమగ్రమైన అభివృద్ధిని ఇచ్చేందుకు మన భావజాలం ఆధారంగా ఒక పథాన్ని నిర్మించుకోవడం మినహా మరో ప్రత్యామ్నాయం లేదు. వ్యక్తులుగా మనం మన సామర్థ్యంతో మూడు చిన్న, సులభమైన పనులను మన ఇళ్లల్లో చేయవచ్చు. మొదటగా, వాన నీటిని సంరక్షించి, భద్రపరుస్తూ నీటిని సాధ్యమైనంత తక్కువగా ఉపయోగించడం, రెండవది, ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగించకపోవడం, ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌గా పిలిచే క్యారీ బ్యాగ్‌లకు దూరంగా ఉండటం. మూడవది, మన ఇళ్లల్లో, బయట కూడా పచ్చదనాన్ని పెంచడం, మొక్కలను నాటడం, నాటిన మొక్కల పరిరక్షణ, అడవుల పెంపకంలో పాలు పంచుకోవడం. పర్యావరణానికి సంబంధించి విధానపరంగా పరిష్కారాలను రూపొందించడానికి సమయం పడుతుంది, కానీ మనం మన ఇళ్ల నుంచే తక్షణ ప్రభావం చూపగల ఈ చిన్న చర్యలతో ప్రారంభించవచ్చు.

### విలువలను జాగృతం చేయడం

మనం విలువలను పునరుద్ధరించి, బలోపేతం చేయాలి. ఆకలిని సంతృప్తిపరిచే విద్యతో పాటుగా విద్యార్థుల వ్యక్తిత్వ నిర్మాణానికి కూడా పనిచేసే విద్యావ్యవస్థను పునరుద్ధరించుకోవాలి. మన దేశంలో విలువల సారాంశాన్ని తెలిపే ఒక నానుడి ఉంది –


ప్రతి స్త్రీని తల్లిగా చూస్తూ, ఇతరుల సంపదను తృణప్రాయంగా భావించేవాడు, కష్టించి పని చేసి డబ్బు సంపాదించేవాడు, సరైన మార్గాన్ని అనుసరించి, ఇతరులకు బాధను, క్షోభను కలిగించే చర్యలను వదిలిపెట్టినవాడినే విద్యావంతుడిగా పరిగణించాలి. జాతీయ విద్యావిధానంలో నైతిక విలువలతో కూడిన విద్యను పొందుపరిచి, అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను రూపొందించే ప్రయత్నం జరిగింది. కానీ, ప్రాథమిక నుంచి ఉన్నత విద్య వరకూ ఉపాధ్యాయులు విద్యార్థుల ఎదుట మార్గదర్శకులుగా నిలవకపోతే ఈ విద్య ప్రభావవంతం కాదు. కనుక, ఉపాధ్యాయుల దృష్టికి సంబంధించిన నూతన వ్యవస్థను సృష్టించాలి. సోషల్ మీడియాను ఉపయోగించే వారందరూ దానిని సమాజాన్ని ఐక్యం చేసేందుకు ప్రయత్నం చేయాలి, విభజించేందుకు కాదు. దానిని విలువలను ఉద్బోధించేందుకే తప్ప అశ్లీలతను, అసభ్యతను వ్యాప్తి చేసేందుకు వినియోగించకూడదు.

కానీ, విద్యకు పునాది, దాని ఫలితంగా ఏర్పడే స్వభావం అనేవి 3 నుంచి 12 ఏళ్ల మధ్య ఇంట్లో ఏర్పడతాయి. ఇంట్లో పెద్దవాళ్ల ప్రవర్తన, వాతావరణం, స్నేహపూర్వకంగా జరిగే సంభాషణల ద్వారా ఈ విద్యను సాధించవచ్చు. మనలో ప్రతి ఒక్కరం మన ఇంటి గురించి జాగ్రత్త తీసుకోవాలి, ఒకవేళ సహజంగా సాధ్యం కాకపోతే, వారానికి ఒకసారి ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహించి, ఈ సంభాషణను ప్రారంభించాలి. ఆత్మగౌరవం, దేశభక్తి, నైతికత, కర్తవ్యభావం వంటి అనేక గుణాలు, లక్షణాలు ఈ సమయంలోనే ఏర్పడతాయి. మనం దీనిని అర్థం చేసుకొని, మన ఇంటి నుంచే ఈ పనిని ప్రారంభించవలసిన అవసరం ఉంది.

### పౌర క్రమశిక్షణ

మన సంస్కారాల వ్యక్తీకరణకు ఇతర కోణం మన సామాజిక ప్రవర్తనలో ప్రతిఫలిస్తుంది. మనందరం సమాజంలో కలిసి జీవిస్తున్నాం. మనం సంతోషంగా కలిసి జీవించేందుకు కొన్ని నియమాలను రూపొందించారు. కాలము, మనం నివసించే స్థలానికి అనుగుణంగా ఈ నియమాలు మారుతుండవచ్చు. కానీ, మనందరం సంతోషంగా కలిసి జీవించేందుకు ఈ నియమాలను నిబద్ధతతో అనుసరించడం అత్యవసరం. మనం కలిసి జీవించేటప్పుడు, ఒకరి పట్ల ఒకరి ప్రవర్తనకు సంబంధించి కొన్ని విధులు, క్రమశిక్షణలు కూడా ఏర్పడతాయి. చట్టం, రాజ్యాంగం కూడా ఒకరకమైన సామాజిక క్రమశిక్షణే. సమాజంలోని వ్యక్తులందరూ సామరస్యంగా కలిసి జీవిస్తూ, పురోగమిస్తూ, విడిపోకుండా ఉండాలన్న భావనతోనే ఈ నియమాలు, తాత్విక పునాదులను ఏర్పరచారు. భారతీయులమైన మనం రాజ్యాంగానికి ఈ మేరకు కట్టుబడి ఉంటామనే హామీని ఇచ్చాం.

రాజ్యాంగ పీఠికలో ఈ వాక్యాన్ని దృష్టిలో పెట్టుకొని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగంలో, చట్టంలో నిర్దేశించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలి. ఈ పద్ధతినే మనం చిన్నవైనా, పెద్దవైనా అన్ని విషయాలలో అనుసరించాలి. ట్రాఫిక్‌కి సంబంధించిన నియమాలు ఉన్నాయి; కొన్ని రకాల పన్నులను సకాలంలో చెల్లించాలి; వ్యక్తిగతమైనవైనా, ప్రభుత్వానికి సంబంధించినవైనా ఆర్థిక లావాదేవీలను నిజాయతీతో, పారదర్శకంగా నిర్వహించాలి. అన్ని నియమాలను, నిబంధనలను పూర్తిగా అనుసరించాలి. నియమ నిబంధనలను యథాతథంగా, స్ఫూర్తిని ఉల్లంఘించకుండా అనుసరించాలి. ఈ పని సరిగా జరిగేలా చూసేందుకు, రాజ్యాంగ పీఠిక, మార్గదర్శక సూత్రాలు, ప్రాథమిక విధులు, ప్రాథమిక హక్కులు అనే నాలుగు అంశాల గురించి అవగాహన ఉండాలి. వీటిని గురించి సాధారణ ప్రజలకు తెలియచేయాలి. కుటుంబం అందించే క్రమశిక్షణ, ధర్మనిష్ఠ, సహృదయత, మర్యాద; మాతృభూమి పట్ల అంకిత భావం, సామాజిక ప్రవర్తనల్లో దోషరహితంగా చట్టాన్ని, రాజ్యాంగాన్ని అనుసరించడం అన్నీ కలిసి వ్యక్తిగత, జాతీయ శీలాన్ని ఏర్పరుస్తాయి. మనందరం వ్యక్తిగత, జాతీయ శీలానికి లేదా స్వభావానికి సంబంధించిన సాధనలో అప్రమత్తంగా, నిలకడగా


Best Wishes from Arkbird Publications
Pioneers in Printing
XO Ball Pens & Note Books
Leading Suppliers to Telangana Govt.
ARKBIRD PUBLICATIONS
1-8-726/07, Brindavan Colony, Nallakunta, Hyderabad - 500044. Telangana
Ph : 040-27640115, 040-23211030, Fax: 040-27611514
Mail id: arkbirdpublications@yahoo.com

ఉండాలి.

**ఆత్మగౌరవం**


వీటన్నింటినీ నిరాటంకంగా అనుసరించేందుకు అవసరమైన ప్రేరణ అన్నది 'ఆత్మ గౌరవం' నుంచి వస్తుంది. మనం ఎవరం? మన సంప్రదాయం, మన లక్ష్యం ఏమిటి? భారతీయులమైన మనకు ప్రాచీనకాలం నుంచి అందిస్తున్న సమ్మిళిత, మానవీయ గుర్తింపు స్వభావం గురించి విస్తృత అవగాహన మనసులో స్పష్టంగా కచ్చితంగా ఉన్నదా? ప్రతివాళ్లూ ఈ విషయం తెలుసుకోవడం అవసరం. ఆ గుర్తింపునకు సంబంధించిన గుణాలను అనుసరించడం ద్వారా దానికి సంబంధించిన గౌరవం మనసులో, స్థిరపడి దాని ఆధారంగా ఆత్మగౌరవ సాధన జరుగుతుంది. ఆత్మగౌరవ ప్రేరణా శక్తి అన్నది ప్రపంచంలో మన పురోగతి, స్వావలంబనకు కారణమయ్యే ప్రవర్తనకు/ స్వభావానికి జన్మనిస్తుంది. సమాజంలోని ప్రజలు తమ రోజువారీ జీవితంలో అనుసరించే స్వదేశీ ప్రవర్తనపై మన జాతీయ భావ వ్యక్తీకరణ చాలావరకూ ఆధారపడి ఉంటుంది. దానినే స్వదేశీ ప్రవర్తన అంటారు. స్వదేశంలో ఉత్పత్తి చేయగల వాటిని బయట నుంచి దిగుమతి చేసుకోవద్దు. దేశంలో సాధ్యమైనంత ఉపాధిని కల్పించాలి. మనదేశంలో తయారుచేయనివి లేకుండానే జీవితం నడిపించండి. ప్రత్యామ్నాయం లేని, జీవనానికి అత్యవసరమయ్యే వస్తువులను మాత్రమే దిగుమతుల నుంచి కొనుగోలుచేయాలి. మనం ఉపయోగించే భాష, వస్త్రధారణ, ప్రార్థన, మన ఇంట్లో తయారుచేసే ఆహారం, ఇంటి సంరక్షణ, మన పర్యటనలు అన్నీ మన సంప్రదాయానికి అనుగుణంగా ఉండాలని మనసులో పెట్టుకోండి. క్లుప్తంగా ఇదే స్వదేశీ ప్రవర్తన.

అన్ని రంగాలలో, క్షేత్రాలలో దేశం స్వావలంబి అయినప్పుడు, స్వదేశీ ప్రవర్తనను అనుసరించడం తేలిక అవుతుంది. కనుక, ఒక స్వతంత్ర దేశానికి సంబంధించిన విధానం, స్వావలంబ ఫలితాన్ని సాధించగలిగే విధానాన్ని కలుపుకొని ఉండాలి. దీనితో పాటుగా, సమాజం కూడా ఈ స్వదేశీ ప్రవర్తన తన జీవితంలో, స్వభావంలో భాగం చేసుకునేందుకు కృషి చేయాలి.

**ఆలోచన, వాక్కు, చర్యల్లో నిగ్రహం, విచక్షణ**

జాతీయ శీలం లేదా స్వభావానికి సంబంధించిన ప్రవర్తనలో మరొక ముఖ్యమైన అంశం అతివాదానికీ, చట్టవ్యతిరేక ఆచరణలకూ దూరంగా ఉండటం. మన దేశం పలు వైవిధ్యాలతో నిండి ఉంటుంది. మనం వాటిని భేదాలుగా భావించం. మన వైవిధ్యం అన్నది విశ్వపు సహజ అద్వితీయత. ఇంత ప్రాచీనమైన చరిత్ర, విస్తృతమైన ప్రదేశం, భారీ జనాభా కలిగిన దేశంలో ఇటువంటి ప్రత్యేకతలన్నీ సహజమైనవే. మన స్వంత ప్రత్యేకతల పట్ల గర్వం, వాటి పట్ల సున్నితత్వం ఉండడం కూడా సహజమే. ఈ వైవిధ్యం కారణంగానే, సామాజిక జీవితంలో, దేశ పనితీరులో జరుగుతున్న ప్రతీది ఎల్లవేళలా అందరికీ అనుకూలంగా లేదా సంతుష్టినిచ్చేదిగా ఉండకపోవచ్చు. వీటికి స్పందనగా, శాంతిభద్రతలను ఉల్లంఘించి, చట్టవ్యతిరేక లేదా హింసాత్మక పద్ధతుల ద్వారా అశాంతిని, కలవరాన్ని సృష్టించి, ఆలోచన, వాక్కు, చర్యల్లో ఉండాల్సిన మర్యాదలను ఉల్లంఘించి మొత్తం సమాజాన్ని అందుకు బాధ్యులను చేయడం అన్నవి నిర్దేశించినవీ కావు లేదా దేశానికి కానీ, దేశంలో జీవిస్తున్న ఎవరికైనా లబ్ధిని చేకూర్చేవి కావు. సహనం, సామరస్యత అనేవి భారతీయ సంప్రదాయాలు. అసహనం, దుర్బుద్ధి అనేవి భారతీయ, మానవ వ్యతిరేకమైన దుర్గుణాలు.

కనుక ఎంత ఆగ్రహం ఉన్నా, మనం అటువంటి అనియంత్రిత ప్రవర్తనను నివారించుకోవాలి, మన ప్రజలు ఆ పని చేయకుండా నిరోధించాలి. ఎవరి విశ్వాసాన్ని, ప్రార్థనా స్థలాలను, గొప్ప వ్యక్తులను, పుస్తకాలను, అవతారాలను, సాధువులను తదితరులను కించపరచకుండా ప్రతి ఒక్కరూ తమ స్వంత ప్రవర్తన, ఆలోచనలు, మాటలు చేతల గురించి అప్రమత్తంగా ఉండాలి. దురదృష్టవ శాత్తు ఎవరైనా అటువంటి పని చేస్తే, మనలను మనం



నియంత్రించుకోవాలి. వీటన్నింటికీ మించి, సమాజంలో ఐక్యత, సామరస్యం, మర్యాదకరమైన ప్రవర్తన అన్నవి ముఖ్యం. ఏ దేశానికైనా, ఏ కాలంలో నైనా ఇదే అంతిమ సత్యం. మానవులు ఆనందకర మైన సహజీవనాన్ని సాగించడానికి ఇదొక్కటే మార్గం.

**శాంతి, పురోగతికి ఆధారంగా వ్యవస్థీకృత శక్తి, నిష్కళంకమైన నడవడిక**

ఆధునిక ప్రపంచ పద్ధతి వలెనే, ఈ ప్రపంచం సత్యాన్ని దాని విలువ ఆధారంగా ఆమోదించదు. ఈ ప్రపంచం శక్తిని ఆమోదిస్తుంది. భారత్ వృద్ధి చెందే కొద్దీ సమరసత, సమతుల్యత అనేవి అంతర్జాతీయ లావాదేవీల్లో ఏర్పడి, ప్రపంచం శాంతి, సౌభ్రాతృత్వం దిశగా పయనిస్తుందని అన్ని దేశాలకూ తెలుసు. అయినప్పటికీ, తమ సంకుచిత స్వార్థ ప్రయోజనాల కోసం, అహం లేదా ద్వేషం కారణంగా భారత్‌ను హద్దులలో ఉంచాలని శక్తిమంతమైన దేశాలు చేస్తున్న ప్రయత్నాలను మనం అనుభవిస్తు న్నాం. భారత్ శక్తి పెంచుకున్న కొద్దీ అంతగా భారత్‌ను అంగీకరించి, ఆమోదిస్తారు.

ప్రపంచం బలమైన వ్యక్తిని ఆరాధించి, బలహీనుడైన వ్యక్తిని విస్మరిస్తుంది. నేటి ప్రపంచ ధోరణి ఇదే. కనుక, పైన పేర్కొన్న సమరసత, నియం త్రణతో కూడిన వాతావరణాన్ని ఏర్పాటు చేసేందుకు మంచి వ్యక్తులు బలంగా ఉండాలి. సత్ప్రవర్తనకు బలం కూడా తోడైనప్పుడు అది శాంతికి ఆధారంగా నిలుస్తుంది. తమ స్వార్థ ప్రయోజనాల కోసం దుష్టశక్తులు ఏకమవుతుంటాయి కనుక అప్రమత్తంగా ఉండాలి. బలవంతులు మాత్రమే వారిని నియం త్రించగలరు. మంచి వ్యక్తులకు అందరి పట్ల సత్ప్రవర్తనే ఉంటుంది కానీ ఎలా ఐక్యం కావాలో తెలియదు. అందుకే వారు బలహీనులలా కనిపిస్తారు. వారు తమ వ్యవస్థీకృత శక్తిని నిర్మించే కళను నేర్చు కోవాలి.

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ హిందూ సమాజపు సాటిలేని,శీల ఆధారిత శక్తిని సూచిస్తుంది. సంఘ స్వయంసేవకులు ఈ ప్రసంగంలో ముందుగా పేర్కొన్న ఐదు సత్ప్రవర్తన అంశాలను తీసుకొని సమాజంలోని వ్యక్తులను అనుసంధానం చేయాలని యోచిస్తున్నారు. భారతదేశం పురోగమించకూడదని, తమ స్వార్థ ప్రయోజనాల కోసం దేశ వ్యతిరేక వ్యక్తులతో చేతులు కలిపేవారున్నారు. స్వభావసిద్ధంగా ద్వేషం, శత్రుత్వంతో ఆనందాన్ని పొందే శక్తుల నుంచి సురక్షితంగా ఉంటూ దేశం ముందుకు సాగాలి. కనుక సత్ప్రవర్తనతో పాటుగా శక్తిని సాధన చేయడం కూడా ముఖ్యం. కనుకనే, సంఘ ప్రార్థనలో ప్రపంచ మంతా అభివాదం చేసేంత నిష్కళంకమైన శీలం లేదా ప్రవర్తనను, అజేయమైన బలాన్ని ఇవ్వ వలసిందిగా భగవంతుడిని కోరతారు. ఎంత అనుకూలమైన పరిస్థితులు ఉన్నప్పటికీ ఈ రెండు లక్షణాలు లేకుండా ప్రపంచం, మానవాళి సంక్షేమం కోసం ఏ పనినీ సాధించలేరు. తొమ్మిదిరోజుల జాగరణ చేసిన దేవతలు తమ తమ శక్తులను ఏకం చేశారు. ధర్మంతో కూడిన ఆ సామూహిక శక్తి, జగదంబరూపంలో జాగృతమై, దుష్ట వినాశనం జరిగి, పుణ్యాత్ములను రక్షించి, ప్రపంచాన్ని కాపాడింది. లోకకళ్యాణ సాధనలో సంఘం మౌన యాత్రికుడిగా నిమగ్నమై ఉంది. ఈ సాధనే మనం దరికీ పవిత్ర మాతృభూమిని కీర్తితో శోభయమానంగా మార్చే శక్తిని, విజయాన్ని ఇస్తుంది. ఈ సాధనతో ఇదే విధమైన పురోగతిని సాధించడం ద్వారా ప్రపంచంలోని అన్ని దేశాలు ఈ ప్రపంచాన్ని సంతోషం, శాంతి, దయతో నింపడానికి దోహదం చేస్తాయి. ఈ సాధనకు మీ అందరినీ సాదరంగా ఆహ్వానిస్తున్నాము.

*హిందూ భూమి కా కణ-కణ హెూకర్,*
*శక్తి కా అవతార్ ఉఠే*
*జల్ తల్ సె అంబర్ సె ఫిర్,*
*హిందూ కీ జయజయకార్ ఉఠే*
*జగా జననికా జయకార్ ఉఠే*
*॥ భారత్ మాతా కీ జై॥*





# అన్నవరం సన్నిధి అనంతవరాల పెన్నిధి

**సత్యం అంటే కేవలం నిజం చెప్పడమే కాదని, లోకంలోని పరమార్థాన్ని గ్రహించడమూ సత్యమేనని పెద్దలు చెబుతారు. అంతరంగంలో నిత్యం సత్యదీప్తితో వెలుగొందే పరమాత్మే సత్యనారాయణ స్వామి. నిర్మలమైన మనసుతో సత్యదేవుడిని ప్రతిష్ఠించుకోవడమే సత్యనారాయణ వ్రతం.**

హరిహర హిరణ్య గర్భ త్రిమూర్త్యాత్మకుడై అనంతలక్ష్మీ సత్యవతి సమేతుడై ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో పంపానదీ తీరాన రత్నగిరిపై (అన్నవరం) సత్యదేవుడు విరాజిల్లు తున్నాడు. 'అన్నవరం సన్నిధి అనంత వరాల పెన్నిధి'గా భక్తులు నమ్మి కొలుస్తారు.

రత్నగిరిపై త్రిమూర్త్యాత్మకంగా అలరిస్తున్న (త్రిమూర్తులు ఒకే లోగిలిలో కొలువుదీరిన) అరుదైన, అపురూప క్షేత్రం. సత్యనారాయణస్వామికి ఎడమ అమ్మవారు (అనంతలక్ష్మి), కుడిపక్కన ఈశ్వరుడు దర్శనమిస్తారు. పదమూడు అడుగుల ఎత్తున సత్యదేవుడు దర్శనమిస్తాడు. అలా హరిహరులు, అమ్మవారు కనిపించే ఏకైక క్షేత్రంగా ప్రసిద్ధమైంది. వివిధ గాయత్రీ మంత్రాలతో, అష్టాక్షరీ, 24 వృత్తాలతో గల శ్రీ మహానారాయణ యంత్రంపై స్వామి విగ్రహాకృతి ప్రతిష్ఠితమైంది. బదరీక్షేత్రం నుంచి తెచ్చిన మహా వైకుంఠ నారాయణ మంత్రం ఫలకం కింది అంతస్తు నేలమాళిగలో నిక్షిప్తమై ఉంది. గర్భాలయంలో పై భాగాన్ని మహా మంత్రాలయం అని, దిగువ అంతస్తును మహా యంత్రాలయంగా పేర్కొంటారు.

భూలోకంలో నారాయణతత్త్వాన్ని వ్యాప్తి చేయాలనే సంకల్పంతో శ్రీహరి, సత్యధర్మాలకు ప్రతీకగా సత్యనారాయణ స్వామిగా అవతరించారన్నది దేవర్షి నారద సంకల్పంగా పురాణాలు చెబుతున్నాయి. ఆయన రత్నగిరిపై నారాయణ మహామంత్రాన్ని జపించి, తన తపోశక్తిని నిక్షిప్తం చేశారని, ఆయన సంకల్పం మేరకు బ్రహ్మ, మహేశ్వరుల శక్తియుక్తులతో శ్రీమహావిష్ణువు ఆవిర్భవించాడని అంటారు.

స్థలపురాణం ప్రకారం, పర్వతశ్రేష్ఠుడు మేరువు భార్య మేనక శ్రీమహావిష్ణువు గురించి తపస్సు చేసి భద్రుడు, రత్నాకరుడు అనే పుత్రులను పొందింది. అనంతర కాలంలో రత్నాకరుడి తపస్సుకు మెచ్చిన శ్రీమహా విష్ణువు వరాన్ని అనుగ్రహించగా, 'నా తలపై నిన్ను మోసే భాగ్యం ప్రసాదించు' అని వేడుకున్నాడు. 'కలియుగంలో త్రిమూర్తులం ఏకస్వరూపంగా అవతరిస్తాం. నాడు రత్నగిరి రూపంలో మమ్ము శిరస్సున దాలుస్తావు' అని అనుగ్రహించాడు. (ఆతని సోదరుడు భద్రుడు రామానుగ్రహకు పాత్రుడై ఆయన శిరసున దాల్చి భద్రాద్రిగా ప్రసిద్ధుడయ్యాడు).

అక్కడికి సమీపంలోని గోరస దివాణం (కిర్లంపూడి సంస్థానం) జమీందారు ఇనుగంటి వెంకట రామ నారాయణం, ఈరంకి ప్రకాశరావు అనే భక్తులకు ఏకకాలంలో కలలో కనిపించిన స్వామి, తాను రత్నగిరిపై కొలువుతీరి ఉన్నానని, తన విగ్రహాన్ని వెలికితీసి శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించి, అర్చించాలని కోరాడట. వారిద్దరు స్థానికులతో కలసి గాలించగా, అంకుడు చెట్టు మొదట్లో అనంత లక్ష్మీసమేత సత్యదేవుడి విగ్రహాలు కనిపించాయి. అక్కడే తాత్కాలికంగా పందిరి వేసి ఖర నామ సంవత్సర శ్రావణ శుక్ల విదియ (ఆగస్టు 5, 1891) నాడు విగ్రహాలను ప్రతిష్ఠించారు. అష్టాక్షరీ మంత్రంతో 24 వృత్తాల నారాయణ మంత్రయుక్త గర్భాలయాన్నే మహావిష్ణు రూపంగా కొలుస్తారు. పదమూడు అడుగుల మహా విగ్రహం కింద గర్భగుడి ఉన్న భాగాన్ని విష్ణుస్వరూపుడిగా, మధ్య భాగాన్ని శివునిగా అర్చిస్తారు. రథం ఆకారంలో రెండస్తులుగా నిర్మితమైన ఆలయంలోని పై అంతస్తులో వామభాగాన అనంత లక్ష్మీ సత్యవతితో సత్యనాథుడు, దక్షిణ భాగాన సదా శివుడు (శివుడి)తో కొలువుతీరాడు. కింది అంతస్తులో విష్ణు పంచాయతనం మహాయంత్రం సహితం నలుదిక్కులా వినాయక, సూర్యనారాయణ, బాలత్రిపుర సుందరి, మహేశ్వరస్వామి సాక్షాత్కరిస్తారు. శ్రీసీతారామచంద్రస్వామి క్షేత్రపాకుడిగా ఉండడం విశేషం. ఏటా వైశాఖ శుద్ధ దశమి నుంచి వారం పాటు వార్షిక కల్యాణోత్సవాలు జరుగుతాయి. ఏకాదశి నాడు స్వామి వారికి కల్యాణం, స్వామివారు ఆవిర్భవించిన శ్రావణ శుద్ధ విదియ నాడు ఆవిర్భావదినోత్సం నిర్వహిస్తారు

ఎన్ని వ్రతాలు ఉన్నా తెలుగువారికి సత్యనారాయణ వ్రతం ప్రీతిపాత్రం. ఈ వ్రతానికి సంబంధించిన మూలకథా వస్తువు స్కాందపురాణం రేవా ఖండంలో అయిదు అధ్యాయాలలో ఉంది. సత్యం అంటే రుజుమార్గంలో జీవించడం కూడానని పెద్దల మాట. సాధారణ మాటలో చెప్పాలంటే ఇచ్చిన మాటకు, చేసిన సంకల్పానికి కట్టుబడడం. సత్యనారాయణ వ్రత అధ్యాయాలూ అదే చెబుతున్నాయి. ఈ కథలలో ఆధ్యాత్మికతతో పాటు సామాజిక హితవూ కనిపిస్తుంది.

ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల సర్వపాపాలు తొలగి, సుఖశాంతులు కలుగుతాయని, సకల అభీష్ట సిద్ధికి సత్యనారాయణ వ్రతం సర్వోత్కృష్టమని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఆపన్నులకు అన్ని వరాలను అనుగ్రహించే ఈ దివ్యధామానికి 'అనన్య వరం' అని పేరని, కాలక్రమంలో అది 'అన్నవరం'గా స్థిరపడిందని చెబుతారు.

– స్వామి

# UR GROUND ENGINEERING PRIVATE LIMITED

## GEO-TECHNICAL SOLUTION PROVIDERS

URGE

**Specialist Consultants and Contractors for Design and Installation of**

Micro piles, Soil Anchors, Rock Anchors, Shoring of deep excavations, Slope Stabilization, underpinning of the existing structures, Foundation in difficult conditions, soil improvement using grouting, Reinforced earth walls, Guniting, Shotcreting, Strengthening of existing structures, concrete repairs etc.

**Our esteemed clients include**

Larsen & Toubro (Chennai, Hyderabad, Mumbai), K.Rahrja IT Park (Hyderabad) Ltd, Manjeera Constructions (Hyderabad), Embassy Group (Bengaluru), Shanta Shriram Constructions (Hyderabad), Mantri Developers (Hyderabad, Bengaluru), Mangalore Refineries (Mangalore), Dix Engineering (Mangalore), KNRCL (Hyderabad), Net Net Ventures (Hyderabad), Yashoda Hospitals (Hyderabad), Live Hospitals (Hyderabad), Ascendas IT park (Chennai, Hyderabad), Saket Engineers (Hyderabad), Brigade Group (Kerala,Bengaluru), Kalyani Developers (Bengaluru), Synergy Group (Bangalore), ITC Hotels (Andhra Pradesh), Sattva Developers, (Bangalore), Sai Construction (Bangalore), Birla Estates Pvt Ltd (Mumbai), Thiruvath Builders (Kerala), Kottaraka Govt.Hospital (Kerala).

**Consultants we work with**

Engineers India Ltd (New Delhi), Synergy Property Developers and Consultants (Bengaluru), Design Tree Consultants (Bengaluru), Potential Semac (Hyderabad, Bengaluru), Buro Engineers (Chennai), L&T EDRC, Alex Jacob (Chennai), Satya Vani Consultants(Hyderabad), ASA Consultants(Hyderabad), Continental Consultants(Hyderabad), Ecalbre (Chennai), Mahimtura Consultants(Mumbai), Sterling Consultants (Mumbai).



**Please contact for any Geotechnical / Foundation related problems at**

**Regd Office:**
Flat No.310-B, Datta Sai Complex,
RTC Cross Road, Chikkadpally,
Hyderabad 500020
Ph:040-27618108/9346238108
website: www.urgepl.com,
Email: ram@urgepl.com

**Chennai Office:**
172, Lamech Street,
Janaki Nagar, Valasaravakkam
Chennai - 600 087.
Ph:044-24868810/9940098355,
website: www.urgepl.com,
Email: admin@urgepl.com

**Bangalore Office:**
No.5, 4th Cross, Giddappa Block,
RT nagar, Ganga Nagar,
Bangalore 500032
Ph: 9746350020,
website: www.urgepl.com,
Email: admin@urgepl.com



# దక్షసంహార ప్రదేశం-పట్టిసం

భారతదేశంలోనే పెద్ద శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న పట్టసాచల క్షేత్రాన్ని పట్టసమనీ, పట్టిసీమని పిలుస్తూంటారు. ఇది పశ్చిమ గోదావరి జిల్లాలో గోదావరి మధ్యలో చిన్నలంక వంటి ప్రదేశంలో ప్రకృతి అందాల మధ్య ఉంటుంది. ఇక్కడ మహాశివరాత్రికి బ్రహ్మాండమైన ఉత్సవాలు 5 రోజుల పాటు జరుగుతాయి. ఈ దీర్ఘ మహోత్సవాలకు లక్షలాదిగా భక్తులు తరలి వస్తూంటారు.

**క్షేత్ర చరిత్ర**

చాలా ప్రసిద్ధమైన పురాణ కథ దీనితో ముడిపడి ఉంది. పూర్వం దక్షప్రజాపతి తాను చేస్తున్న యజ్ఞానికి తన అల్లుడైన పరమశివుడిని ఆహ్వానించకుండా అవమానపరుస్తాడు. ఈ విషయమై తండ్రిని నిలదీసిన సతీదేవి తిరిగి శివుని వద్దకు వెళ్లలేక అగ్నికి తన శరీరాన్ని ఆహుతి చేస్తుంది. దాంతో ఉగ్రుడైన రుద్రుడు వీరభద్రుడిని సృష్టించి దక్షుడి తల నరకమని ఆజ్ఞాపిస్తాడు. శివుని ఆదేశం మేరకు దక్షుడి యజ్ఞవాటికపై వీరభద్రుడు విరుచుకుపడతాడు. తన ఆయుధమైన "పట్టసం" అని పిలిచే పొడవైన వంకీ కత్తితో దక్షుడి తల నరికి గోదావరిలో కడిగాడట. ఈ కారణంగానే ఈ ప్రాంతాన్ని పట్టసమనీ, పట్టిసీమని, పట్టసాచల క్షేత్రమని పిలుస్తూంటారు.

శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కొలువు దీరిన ఈ దివ్యక్షేత్రానికి శ్రీ భూనీలా సమేత భావనారాయణస్వామి క్షేత్రపాలకుడు. కనకదుర్గ అమ్మవారు, శ్రీ మహిషాసుర మర్ధిని అమ్మవార్లు గ్రామదేవతలుగా దర్శనమిస్తారు. అంతే కాకుండా అనిస్త్రీ, పునిస్త్రీ అనే దేవతలు సంతానాన్ని ప్రసాదించే దేవతలుగా ఇక్కడ పూజలందుకుంటూ ఉంటారు.

దక్షుడి తల నరికిన వీరభద్రుడు ఆవేశం చల్లారక దేవకూట పర్వతంపై ప్రళయ తాండవం చేయసాగాడు. ఆ సమయంలో ఆయన త్రిశూలం నేలకి గుచ్చుకోవడంతో, ఆ గుండం నుండి 'భద్రకాళి' ఆవిర్భవించింది. దక్షుడి తల నరకడానికి ముందే వీరభద్రుడిని నిలువరించడానికి భావనారాయణ స్వామి చక్రాయుధాన్ని ప్రయోగించాడు. ఆయన ఆ చక్రాన్ని నోట కరచుకుని నమిలి మింగేశాడు. దాంతో ఈ స్వామిని శ్రీ భావనారాయణుడు సహస్ర కమలాలతో పూజించి శాంతింప చేయడానికి ప్రయత్నించాడు.


అయితే ప్రతీసారి ఒక కమలం తక్కువ ఉండడంతో తన వామనేత్రాన్ని ఒక కమలంగా భావించి సమర్పించాడట. ఈ సందర్భంలోనే భావనారాయణుడికి వీరభద్రుడు తిరిగి చక్రాయుధాన్ని ఇచ్చినట్లు స్థల పురాణం చెబుతోంది.

వీరభద్ర భద్రకాళీ స్వరూప భీకర రౌద్ర నాట్యాన్ని ఆపడానికి దేవతల కోరిక మీద అక్కడకు వచ్చిన అగస్త్యమహర్షి వీరభద్రుడిని వెనుక నుండి గట్టిగా పట్టుకున్నాడు. అప్పుడు వీరభద్రుడి ఆవేశం చల్లారి లింగ రూపంలో దేవకూట పర్వతం మీద భద్రకాళీ మాతతో వెలిసాడు. ఇక్కడ వెలసిన వీరభద్రుడిని వీరేశ్వరుడిగా ఆరాధించి భద్రకాళీతో ఆ స్వామి వివాహం జరిపించాడు. ఈ సమయంలోనే అగస్త్యుడు శ్రీ వీరేశ్వరస్వామిని భక్తితో ఆలింగనం చేసుకున్నాడు. శివలింగంపై ఇప్పటికీ అగస్త్యుడి చేతి గుర్తులు కనిపిస్తూంటాయని అంటారు.

ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా, పోలవరం మండలంలో ఈ గ్రామం ఉంది.

శ్రీరాముడి అనుగ్రహం కోసం జాంబవంతుడు ఈ పర్వతంపైనే తపస్సు చేశాడని ప్రతీతి. పరశురాముడు కూడా వీరేశ్వరుడినే దర్శించుకునే మోక్షాన్ని పొందాడని తెలుస్తోంది.

- లాల్


ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు
దీపావళి
శుభాకాంక్షలు..
గోనుగుంట్ల సూర్యనారాయణ
మాజీ శాసనసభ్యులు, ధర్మవరం, భాజపా, ఆంధ్రప్రదేశ్.

ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితాలో చోటు దక్కించుకొన్న ములుగు జిల్లా పాలంపేటలోని రామప్ప గుడి తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగానే కాదు.. ప్రతి తెలుగువాడికీ గర్వకారణమైంది. అది కాకతీయ చక్రవర్తి గణపతిదేవుని సైన్యాధ్యక్షుడు, శివభక్తుడు రేచర్ల రుద్రారెడ్డి మానస పుత్రిక. చక్రవర్తి అభిమానాన్ని చూరగొన్న రుద్రరెడ్డి ఆయనను అబ్బుర పరిచే రీతిలో ఆలయం నిర్మించి ఇవ్వాలని సంకల్పించాడు. అదీ.. అప్పటివరకు వెలసిన ఆలయాలకు భిన్నంగా, ప్రత్యేకతలతో ఉండాలని భావించాడు. ఆయన సూచన మేరకు ఆలయాల నిర్మాణంలో సిద్ధహస్తులైన కాకతీయ శిల్పులు, దేవాలయాన్ని బట్టపై చిత్రించి, కొయ్యతో నమూనా దేవాలయాన్ని చెక్కి చూపించారు. దీనిని రామప్ప అనే శిల్పి నిర్మించడం వల్ల 'రామప్ప దేవాలయం' అనే పేరు వచ్చిందని స్థానికులు చెబుతున్నప్పటికి ఆయన గురించి తగిన చారిత్రకాధారాలు మాత్రం లేవని పురావస్తు నిపుణులు చెబుతున్నారు.

# యునెస్కోలో మణిహారం 'రామప్ప'

సాధారణ శకం 1203వ సంవత్సరంలో, సామ్రాజ్య రాజధాని ఓరుగల్లుకు ఐదు క్రోసుల దూరంలోని పాలంపేటలో స్థలాన్ని ఎంచుకున్నాడు రేచర్ల. అది పరచిన పచ్చటి తివాచీ లాంటి ప్రకృతి ఒడిలో కొండసానువుల దిగువన గల గ్రామం. ఆ ఆహ్లాద ప్రదేశంలో దేవాలయ నిర్మాణాన్ని ఆరంభించారు. బృహత్తర నిర్మాణ పథకం ఊపందుకొంది. ఏయే నిర్మాణాలకు ఏయే ముడి సామగ్రి అవసరమో ప్రధాన శిల్పాచార్యుడు (రామప్ప అంటారు) వివరించగా, సావధానంగా విన్న రుద్రారెడ్డి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, సైగలతోనే ఆమోదం తెలిపాడు. నిర్మాణానికి అవసరమైన సకల ఏర్పాట్లు తక్షణం చేయవలసిందిగా ఉన్నతాధికారులను ఆదేశించాడు.

ఆలయ నిర్మాణంలో కల్యాణీ చాళుక్య దేవాలయాల వాస్తును కొంత మేరకు అనుసరించారు. తమ శిల్పనైపుణ్యంతో, ఎత్తైన ఉపపీఠంలో మరిన్ని వరుసలు చేర్చారు. ఏమంత లోతు లేని పునాదులు తీసి, ఆధారశిలతో ప్రారంభించి, నక్షత్రాకారపు ఉపపీఠాన్ని తీర్చిదిద్దారు. కట్టడంలోని భాగాలకు పాలంపేట, రామానుజపురం మధ్యలో గల ఎర్ర ఇసుకరాతిని ఉపయోగించారు. నల్ల శానస పురాతితో.. ద్వారాలు, రంగ మంటప స్తంభాలు, దూలాలు, మధ్య, కప్పులు, రుద్రేశ్వర – శివలింగ పానవట్టాలు, నంది వాహనం, రంగ మంటపం ముందుభాగంలో చుట్టూ మదనికలు, నాగినులు, సురసుందరీ మణులను బోలిన అప్సరసల వంటి యువతుల శిల్పాలను రూపొందించారు. తేలియాడే ఇటుకలతో కప్పుపైన శిఖరా(విమానా)న్ని నిర్మించారు.

ఉపపీఠం ఎనిమిది వరుసలతో, చుట్టూ ప్రదక్షిణ చేయటానికి వీలుగా నిర్మించారు. మందగమనలైన ఏనుగుల వరుస, దానిపైన మళ్లీ ఏనుగుల వరుస, గణపతి, భైరవ, గజలక్ష్మి, మల్లయుద్ధం దృశ్యం,







సూర్యుడు, మొసలి వంటి శిల్పాలు కాకతీయ కళా వైభవానికి మచ్చుతునకలుగా భాసిల్లుతున్నాయి. వారి వాస్తుశిల్పం సమకాలీన హొయసల వాస్తుశిల్పానికి ఏమాత్రం తీసిపోని, వాసి గల శిల్పంగా పేరు గాంచింది.

ఆలయానికి కుడివైపున కామేశ్వరాలయం, కల్యాణ మంటపాలనూ, ఎడమ వైపు కాటేశ్వ రాలయం, భద్రతకోసం చుట్టూ ఎత్తైన ప్రాకారం, కట్టపైన నీటిపై తేలియాడే ఇటుకలతో నిర్మించిన మూడంతస్తుల విమానం, పైన కలశంతో అందాల భరణిలా సర్వాంగ సుందరంగా రూపొందింది

రంగమంటప స్తంభాలపై నాట్య భంగిమలు, రామాయణ, భాగవత, భారతాది పురాణ ఇతి వృత్తాలను కళ్లకు కట్టినట్లు చెక్కారు. దూలాలపై క్షీరసాగర మథనం, త్రిపురాసుర సంహారం, రామ-రావణ యుద్ధం, ధన్వంతరి శిల్పాలను హృద్యంగా మలిచారు. స్తంభాలపైన ఫలికా పద్మం. దానికింద ముత్యాల సరాలతో రాతి చుట్టలు, పైన బోదెలు, వాటిపైన నాగసర్పాలు సజీవంగా రూపుదిద్దు కొన్నాయి. ఆలయం ముందు శివుని వాహనం నందిని రాతిని కరిగించి పోతపోశారా? అనిపించేలా మలిచారు.

ఎత్తైన గోడలు, వాటిపై పొలాల్లో రైతులు వేసుకునే మంచె లాంటి కోష్ఠాలను, వాటిపైన శిఖరం, కలశాలతో అలంకరించారు. వర్షపు నీరు ఆలయ గోడలపై పడకుండా జాగ్రత్తలు తీసుకొని, నిర్మాణ పరంగా ఆధునిక ఇంజనీర్లకు ఏమాత్రం తీసిపోమని నాటి శిల్పులు నిరూపించారు.

సుమారు దశాబ్దం పాటు ఆలయ నిర్మాణం సాగగా ఆంగ్ల తేదీల ప్రాకారం, మార్చి 3,1213న అంగరంగ వైభవంగా, ఆగమ శాస్త్ర ప్రకారంగా రుద్రేశ్వరుడిని ప్రతిష్ఠించారు. చక్రవర్తి గణపతిదేవుడు, పట్టపురాణి సోమలదేవి, అప్పుడే పుట్టిన గారాల పట్టి రుద్రమదేవి నాటి కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులు. ఆధ్యాత్మిక ఆనందాన్నిచ్చే కట్టడాన్ని నిర్మించాలన్న రేచర్ల రుద్రుని అభిలాషకు తగినట్లే, తమ ఉలులతో అపురూప శిల్పాల్ని ఆవిష్కరించిన స్థపతులను, శిల్పులను సత్కరించాడు. తాను మాత్రం చక్రవర్తి అభిమానాన్ని బహుమతిగా పొందాడు. ఆయన శిల్పకళాభిరుచిని యునెస్కో ఇన్నేళ్లకైనా గుర్తించింది. 2021 జూలైలో వారసత్వ సంపదగా ప్రకటించింది. శతాబ్దాల చరిత గల ఇలాంటి అపురూప కట్టడాలను పరిరక్షించవలసిన విధి ప్రభుత్వాలదే అయినా ప్రజలూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి. అదే నాటి పాలకులకు, శిల్పులకు అందించే జోతలు.

– ప్రొ. గుల్లపల్లి సదానందం






ESTD: 1993
CO-EDUCATION
JAGRUTI
DEGREE & P.G. COLLEGE
(Affiliated to Osmania University)
Padmashali Bhavan, Opp. Blood Bank Lane, Narayanaguda,
HYDERABAD - 500 029, T.S., India.
COLLEGE DOST CODE : 11105
COURSES:
B.Com
B.Sc.
BBA
M.Sc.
31 YEAR
Campus Placements for 2023-24
350+ Students Placed In Various MNCs
College Registered with TASK
ADMISSIONS
As per DOST (Degree Online Services T.S.)
Will be done.
Courses Offered
U.G. COURSES (3 YEARS WITH E/M)
Faculty of Science
B.Sc. with the following Combinations:
Maths, Physics & Computer Science (M.P.Cs)
Maths, Statistics & Computer Science (M.S.Cs)
Maths, Electronics & Computer Science (M.E.Cs)
Maths, Electronics & Computer Applications (M.E.CA)
Maths, Physics & Computer Applications (M.P.CA)
Maths, Physics and Chemistry (M.P.C)
Micro Biology, Bio Chemistry and Chemistry (MB.BC.C)
Faculty of Commerce
B.Com
B.Com
B.Com (Computers)
B.Com (Computer Applications)
B.Com (Hons)
Faculty of Management
BBA
P.G. COURSES (2 YEARS WITH E/M)
M.Sc. (Computer Science)
M.Sc. (Mathematics)
M.Sc. (Electronics)
Phones : 040-24751451, 24751670, 24761554, 24758275
E-mail : principal@jagruthi.ac.in, Web : www.jagruthi.ac.in




# చార్‌ధామ్

ఉత్తరాఖండ్ దేవభూమిగా ప్రసిద్ధి. ఇక్కడ లెక్కకుమించిన ఆలయాలు, పుణ్య క్షేత్రాలు ఉండటమే ఇందుకు కారణం. ఎంతోమంది భక్తులు ఏడాది పొడవునా ఉత్తరాఖండ్‌లోని పుణ్యక్షేత్రాలను సందర్శిస్తూనే ఉంటారు. ఈ యాత్రల్లో చార్‌ధామ్ యాత్ర ఎంతో ప్రసిద్ధి పొందింది. ఎందుకంటే ఇందులో యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాద్ పుణ్యక్షేత్రాలు దర్శనం భాగంగా ఉంటుంది.

ఈ క్షేత్రాలు గార్వాల్ పర్వతప్రాంతంలో ఉన్నాయి. దీన్నే ఛోటా చార్‌ధామ్ అనికూడా పిలుస్తారు (బద్రీనాథ్, ద్వారక, పూరి, రామేశ్వరం ఈ క్షేత్రాల దర్శనాన్ని చార్‌ధామ్ యాత్రగా చెబుతారు). హిమాలయాల్లోని అత్యంత ఎత్తైన ప్రదేశాల్లో ఉన్న ఈ ఆలయాలు ఏడాదిలో ఆర్నెల్లపాటు మంచుతో కప్పబడిపోవడంవల్ల మూసి ఉంచుతారు. కేవలం ఏప్రిల్ లేదా మే నెలనుంచి దాదాపు అక్టోబర్ మాసం వరకు ఈ క్షేత్రాలను దర్శించుకోవచ్చు. మళ్లీ అక్టోబర్ నెలాఖరు లేదా నవంబర్ నుంచి ఆర్నెల్లపాటు మంచుతో కప్పబడి ఉండటం వల్ల ఈ క్షేత్రాలను సందర్శించడం సాధ్యం కాదు. చార్‌ధామ్ యాత్రను గడియారపు ముల్లు తిరిగే దిశలో పూర్తిచేయాలన్నది నమ్మకం. అంటే భక్తులు వరుసగా యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బదరీనాథ్‌లను దర్శించు కోవాలి. ఈ ప్రయాణాన్ని రోడ్డు మార్గం లేదా హెలికాప్టర్ ద్వారా చేయవచ్చు. కొంతమంది యాత్రికులు కేదార్‌నాథ్, బదరీనాథ్‌లను దో ధామ్ యాత్ర పేరుతో జరుపుతారు.

యమునోత్రి యమునానది పుట్టిన ప్రదేశం. మన దేశంలో గంగ తర్వాత అత్యంత పవిత్రమైన నదిగా యమునను పరిగణిస్తారు. ఉత్తరకాశీ జిల్లాలోని ఈ ప్రదేశంలో యమున ఆలయం ఉంది. ఉత్తరకాశిలోనే గంగానది కూడా పుట్టింది. ఇక రుద్రప్రయాగ జిల్లాలో కేదార్‌నాథ్ పుణ్యక్షేత్రం ఉంది. ఇది పవిత్రమైన పరమశివుడి క్షేత్రం. 12 జ్యోతిర్లింగాల్లో ఒకటిగా కేదార్‌నాథ్ ప్రసిద్ధి. ఇదే జిల్లాలో బదరీనాథ్ పవిత్ర విష్ణుక్షేత్రం. 108 వైష్ణవ దివ్య క్షేత్రాల్లో బదరీ నారాయణుడి క్షేత్రం ఒకటి. చార్‌ధామ్ యాత్ర ద్వారా ఆత్మ పరిశుద్ధమవుతుందని హిందువుల విశ్వాసం.

అక్షయతృతీయ సమయంలో ఈ ఛోటా చార్‌ధామ్ యాత్ర ప్రారంభమై దీపావళి రెండు రోజుల తర్వాత భాయ్-బీజ్(భాయ్ దూజ్) రోజున ముగుస్తుంది. మే, జూన్ నెలల్లో యాత్రికులు అత్యధిక సంఖ్యలో ఈ చోటా చార్ ధామ్ యాత్ర జరుపుతారు. జులైనెల చివరిలో, ఆగస్టులో వర్షాలు, కొండ చరియలు విరిగిపడటం, రోడ్ బ్లాక్‌లు ఎక్కువగా చోటుచేసుకుంటాయి.

– జె.వి.



# ‘అమరం’ ఆ దర్శనం

హిమ సానువుల్లో ప్రకృతి రమణీయతతో మంత్రముగ్ధులను చేసే అమరనాథ్ క్షేత్ర సందర్శనం భక్తులకు అలౌకికమైన అనుభూతిని ప్రసాదిస్తుంది. అమర్‌నాథ్ గుహాలయంలో మంచులింగం శీతాకాలంలో ఏర్పడుతుందంటారు. జనన మరణాలకు అతీతమైన అమరత్వానికి సంబంధించిన రహస్యాన్ని తన సతి పార్వతీదేవికి శివుడు వివరించిన చోటుగా చెప్పే ఈ ప్రదేశంలో శివుడు కొంతకాలం మాత్రమే సాకారమైన మంచులింగం రూపంలో దర్శనమిస్తూ, జీవితం ఎంత అశాశ్వతమైందో చెప్పకనే చెప్తుంటాడు.

ఈ రహస్యాన్ని చెప్పేందుకు కైలాసాన్ని వదిలి అందుకు అనువైన ప్రదేశాన్ని వెతుక్కుంటూ వచ్చిన శివుడు తన వాహనమైన నందిని పహల్గాంలోనూ, తన తలపై ఉండే చంద్రుడిని చందన్‌వాడీలోనూ, సర్పాన్ని శేషనాగ్ చెరువు వద్ద వదిలిపెట్టాడని, తమ కుమారుడైన గణేశుడిని మహాగణేశ పర్వతం వద్ద వదిలిపెట్టాడని, పంచతరణి వద్ద పంచభూతాలనూ భూతనాథుడైన శివుడు వదిలివేశాడని విశ్వాసం. అందుకు ఆ కారణం ఆ విషయం మరెవరికీ తెలియకూడదన్న ఉద్దేశ్యమేనని స్థలపురాణం చెబుతుంది. ఈ మంచులింగానికి పక్కనే ఉన్న చిన్నగా రాతి ఆకారంలో ఉన్న వాటిని పార్వతీదేవి, గణేశుడిగా భావించి భక్తులు కొలుస్తారు. అమర్‌నాథ్ గుహ అత్యంత ప్రాచీనమైందని, కనీసం ఐదువేల ఏళ్ల కిందటిదని ఐతిహ్యం. ఇప్పటికీ, శివపార్వతులిద్దరూ అక్కడే నివసిస్తున్నారని భక్తుల విశ్వాసం.

ఆషాఢం నుంచి శ్రావణ పూర్ణిమతో అంతమయ్యే ఈ అమర్‌నాథ్ యాత్రకు నెల లేదా నెలన్నర మాత్రమే అనుమతి ఉంటుంది. అందుకు కారణం, సముద్రమట్టానికి సుమారు 12,756 అడుగుల ఎత్తుగా ఉన్న దక్షిణ హిమాలయాలపై హఠాత్తుగా మారుతుండే వాతావరణ పరిస్థితుల నడుమ, సన్నటి మార్గం ద్వారా నడుస్తూ వెళ్లే భక్తులకి అది తన ఆధ్యాత్మిక పథంలానే సంక్లిష్టంగా ఉన్నట్టనిపిస్తుంది. ఎంతో భక్తిభావం, నిశ్చలత ఉంటే తప్ప ఆ క్షేత్ర దర్శనం సాధ్యం కాదు. జమ్ము,కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో గల ఈ గుహాలయానికి పహల్గాం లేదా బల్తాల్ నుంచి చేరుకోవచ్చు.

స్థల పురాణం ప్రకారం పార్వతీదేవి అమరత్వం గురించి వివరిస్తుండగా, రెండు పావురాలు విన్నాయి. అవి ఆ గుహలోనే నివసిస్తుంటాయి. అనేకమంది భక్తులు తమకు అవి అక్కడ కనిపించిన అనుభూతి కూడా కలిగిందని చెప్తుంటారు. శివుడు తన అమరనాథ్ యాత్రలో భాగంగా, పహసల్గాం, చందన్‌వాడీ, శేషనాగ్, మహాగుణాస్, పంచతరిణి అనే ప్రదేశాలలో ఆగాడని భక్తుల విశ్వాసం. మహాశివుడు రాక్షసులను వధించిన ప్రదేశం ద్వారా ఈ యాత్ర కొనసాగుతుందని స్థలపురాణం. మార్గమధ్యంలో శేష్‌నాగ్ చెరువు నీలి నీటితో చల్లగా, నిశ్చలంగా కనిపిస్తుంది. దీనితో పాటుగా, చంద్రుడి కళలను అనుసరించి లింగం మారుతుందని, వేసవి సుస్పష్టంగా కనిపిస్తుంటుందని భక్తుల విశ్వాసం.

వేసవి నెలల్లో ఇక్కడ శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ఆనాడు శివుడిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారుట. నిజానికి ఆ కాలం కూడా భక్తులు యాత్ర చేసేందుకు అనువైన కాలమని కొందరు అంటారు. కాగా, అమర్‌నాథ్ యాత్ర ప్రారంభంలో ప్రజలు అమరనాథుని దర్శించుకునే ముందే పూజారులు ఆయనకు ప్రథమ పూజ నిర్వహించి, భక్తులను అనుమతిస్తారు. రాఖీపూర్ణిమ కూడా అయిన శ్రావణ పూర్ణిమ రోజున ఛారీ ముబారక్ అనే ముఖ్య పూజను నిర్వహి స్తారు. ఛారీ అనేది ఒకప్పుడు శివుడికి చెందిన గద, ఆయన దానిని బృంగేష్ రుషికి ఇచ్చారని, అందుకే అది అత్యంత పవిత్రమైన గద అని భక్తులు భావిస్తారు. చుట్టూ మంచుతో కప్పిన పర్వతాల నడుమ పూజారులు అమరనాథునికి ఇచ్చే మంచుహారతి గొప్ప అలౌకికమైన అనుభూతిని కలిగిస్తుంది. శంఖనాదం, గంటల శబ్దం నడుమ ఆ ప్రశాంత వాతావరణంలో పూజారులు ఉచ్ఛరించే మంత్రాలతో నిండిన ఆ ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు అన్నింటినీ మరచి పోతారు. అంతటి మంచుగాలి వీస్తున్నా విస్మరించి, హారతిని దర్శించుకోవాలని తపన పడే భక్తుల విశ్వాసానికి ఒక మచ్చు తునక.

– జాగృతి డెస్క్


SINCE 1971
Kumar®
AN ISO 9001 : 2018 QMS CERTIFIED COMPANY
PUMPS & MOTORS
SUPERIOR QUALITY • SUPERIOR VALUE
53
YEARS OF EXCELLENCE
Domestic
Agriculture
Industries
Buildings
Kumar®
BLDC FANS
AN ISO 9001 : 2015 CERTIFIED COMPANY
60% ENERGY SAVINGS
MORE AIRFLOW
REMOTE WITH SMART FEATURES
Synergy
Storm
M-Storm
marketing@kumarpumps.co.in
kumarpumps.co.in


వైష్ణోదేవి ఆలయం


జ్వాలాముఖి ఆలయం

# హిమసా

దేశంలో హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, గుజరాత్‌లోని ద్వారక, కేరళలకు 'దేవభూములు' అని పేరు. ప్రపంచంలో భగవంతుడు ప్రత్యక్షంగా అవతరించిన భూమి భారత్. ప్రపంచానికి ఆధ్యాత్మిక సుగంధాన్ని విస్తరింపజేసే పుణ్యభూమి కూడా మన దేశమే. మనదేశంలో ఉన్నన్ని దేవాలయాలు, ఆధ్యాత్మిక సంస్కృతి ప్రపంచంలో మరెక్కడా కనిపించదు. ఆయా సంస్కృతులను బట్టి వాటి నిర్మాణ శైలి ఉందే తప్ప అవి వెదజల్లే ఆధ్యాత్మిక సుగంధం మాత్రం ఒక్కటే! దక్షిణభారత్ ఆలయాలు గంభీర శిల్పసంపదతో అలరారుతూ ఉంటాయి. ఉత్తర భారత దేవాలయాల్లో ఆధ్యాత్మికత వెల్లివిరుస్తూ ఉంటుంది. హిమ సానువుల్లో విస్తరించిన వివిధ దేవతల పుణ్యక్షేత్రాలు ఆధ్యాత్మికతను ఉద్దీప్తం చేస్తాయి. దేవభూమిగా పరిగణించే హిమాచల్ ప్రదేశ్, జమ్ముల్లో వ్యాపించి ఉన్న కొన్ని అమ్మవారి పుణ్యక్షేత్రాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.


## వైష్ణోదేవి ఆలయం

శ్రీ మాతా వైష్ణోదేవి ఆలయం జమ్ము-కశ్మీర్‌లోని కాట్రాలో ఉంది. ఈమె మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి అమ్మవార్ల అవతారం. త్రికూట పర్వతంపై 1500 మీటర్ల ఎగువన ఈ ఆలయం ఉంది. ఇది శాక్తేయ సాంప్రదాయ శక్తిపీఠం. సతి అమ్మవారి కపాలం ఇక్కడ పడిందని విశ్వాసం. వార్షికంగా కొన్ని లక్షలమంది భక్తులు అమ్మవారి దర్శనం చేసుకుంటారు. భూగర్భ శాస్త్రవేత్తల అధ్యయనం ప్రకారం అమ్మవారు కొలువైవున్న గుహ వయస్సు ఒక మిలియన్ సంవత్సరాలు. ఋగ్వేదం లోనూ త్రికూట పర్వత ప్రస్తావన ఉంది. కురుక్షేత్ర యుద్ధానికి ముందు శ్రీకృష్ణుడి నిర్దేశం మేరకు అర్జునుడు ఇక్కడి దుర్గామాత కోసం తపస్సు చేసినట్టు ఐతిహ్యం. అమ్మవారు వైష్ణోదేవి రూపంలో ఆయనకు దర్శనమిస్తారు. అర్జునుడు ఆమెను వేదమాతగా, వేదాంతానికి అధ్యురాలిగా కీర్తిస్తాడు. అమ్మవారికి కృతజ్ఞతగా పాండవులు కోల్ కన్‌డోలి, భవన్ ప్రాంతంలో ఆలయాలు నిర్మిస్తారు. ఇప్పటికీ త్రికూట పర్వతానికి సమీపంలో, గుహకు ఎగువ భాగంలో కనిపిచే ఐదు రాతి గుర్తులను పాండవులుగా భావిస్తారు. ఒక ప్రముఖ హిందూ తాంత్రికుడు భైరవస్వామి, అమ్మవారిని మోహించి వెంటపడటంతో, ఆమె త్రికూట పర్వతాలకు తప్పించుకొని వెళుతుంది. తర్వాత అక్కడ దుర్గ రూపాన్ని దాల్చి గుహ సమీపంలో భైరవుడి తలను నరికేస్తుంది. అమ్మవారిని దర్శించుకున్నవారు, సమీపంలోని భైరవస్వామిని కూడా దర్శించుకోకుండా వెళితే యాత్ర పూర్తికాదని భక్తుల విశ్వాసం. కాట్రా, అమ్మవారి ఆలయానికి మధ్యభాగంలో అంటే సరిగ్గా 6కిలోమీటర్ల దూరంలో ఉన్న అర్ధ కున్వరి అమ్మవారి నిజ స్థలమని కొందరి అభిప్రాయం. వైష్ణోదేవి ఆలయంలో మహాకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి అమ్మవార్లను పూజిస్తారు. ఇక్కడ బన్‌గంగా (చీనాబ్‌కు ఉపనది) జీవనదిగా ప్రవహిస్తుంటుంది. ఈ నదీజలాలతో అమ్మవార్ల పాదాలు కడిగి నిత్యం అర్చిస్తుంటారు. ఇక్కడ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుతారు.

## జ్వాలాముఖి ఆలయం (జ్వాలాజీ)

జ్వాలాముఖి ఆలయం, హిమాచల్ ప్రదేశ్‌లోని, కాంగ్రా జిల్లా జ్వాలాజీ పట్టణంలో ఉంది. ధర్మశాల-సిమ్లా రహదారిపై, జ్వాలాముఖి రోడ్ రైల్వేస్టేషన్‌కు 20 కిలోమీటర్ల దూరంలో ఈ ఆలయం ఉంది. ఇక్కడి అమ్మవారు జ్వాల రూపంలో దర్శన మిస్తుంది. సతీదేవి నాలుక ఇక్కడ పడిందని విశ్వాసం. ఈమెను ఆదిపరాశక్తి అవతారంగా పరిగణిస్తారు. దుర్గ లేదా కాళి పేర్లతో కూడా పిలుస్తారు. దేశంలోని శక్తిపీఠాల్లో ఇది ఒకటి. ప్రతి శక్తి పీఠంలో శివుడు, భైరవుడి రూపంలో ఉంటాడు. ఇక్కడి భైరవుడిని, ఉన్మత్త భైరవుడని పిలుస్తారు. దిగువ హిమాలయాలకు చెందిన దౌలధార్ పర్వతశ్రేణుల్లో ఈ ఆలయం ఉంది. గర్భగుడిలో మొత్తం తొమ్మిది జ్వాలలు కనిపిస్తాయి. వీటిని నవ దుర్గలుగా ఆరాధిస్తారు. గర్భగుడిలోని రాళ్లగుండా వెలువడుతున్న ఈ జ్వాలల మూలస్థానమేదో ఎవరికీ తెలియదు.

**చరిత్ర:** కాంగ్రా నగరవాసి, కటోచ్ రాజ వంశీకుడైన రాజా భూమిచంద్ దుర్గామాత భక్తుడు. ఆయన స్వప్నంలో ఒక పవిత్ర ప్రదేశాన్ని వీక్షిస్తాడు. వెంటనే ఆనవాళ్లు చెప్పి అదెక్కడుందో తెలుసుకొని రమ్మని కొందరిని పంపుతాడు. చివరికి ఆ ప్రదేశాన్ని కనుగొని అక్కడే అమ్మవారి ఆలయాన్ని నిర్మిస్తాడు. ఫిరోజ్ షా తుగ్లక్ నాగర్‌కోట్ మీద దాడిచేసిన సందర్భంలో ఈ ఆలయాన్ని ధ్వంసం చేసి ఇక్కడి దేవతను అపవిత్రం చేశాడు. ఇక్కడి నుంచి 1300 సంస్కృత గ్రంథాలను ఎత్తుకెళ్లి, పర్షియన్ భాషలోకి తర్జుమా చేయించాడని చరిత్ర. ఈ రకమైన అనువాదాలను చేయించిన తొలి సుల్తాన్ ఇతనే. మొగల్ చక్రవర్తి అక్బర్ ఈ జ్వాలలను ఆర్పడానికి విశ్వ ప్రయత్నం చేసి విఫలమయ్యాడు. వాటిపై ఇనుప డోమ్‌లను పెట్టించడం, నీళ్ల చల్లడం వంటి పనులు


చింత్‌పూర్ణిదేవి


మణికరణ్ మందిరం


బ్రజేశ్వరి

# నువ్వులలో దర్శనీయ క్షేత్రాలు

చేసినా ఆర్పలేకపోయాడు. చివరకు ఆయన ఈ ఆలయానికి బంగారు ఛత్రాన్ని బహూకరించాడు. ఈ గొడుకు అకస్మాత్తుగా కిందపడిపోవడమే కాదు, దాని బంగారం మొత్తం మరో లోహంగా మారడంతో అంతా ఆశర్యపోయారని స్థల పురాణం. ఈ సంఘటన తర్వాత అక్బర్‌కు అమ్మవారిపై విశ్వాసం పెరిగి ఆమె భక్తుడిగా మారిపోయాడని అంటారు. మహారాజా రంజిత్ సింగ్ 1815లో ఒకసారి అమ్మవారిని దర్శించుకొని, ఆలయానికి బంగారు తాపడం చేయించాడు. ఆలయం దిగువన ఒక అగ్నిపర్వతం ఉన్నదని, అందులోని సహజ వాయువు జ్వాలరూపంలో వెలుపలికి వస్తున్నదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

ఏటా వేలాదిమంది భక్తులు ఈ అమ్మవారిని దర్శించుకుంటారు. ఆలయానికి ఎదురుగ్గా వున్న మండపంలో ఒక పెద్ద ఇత్తడి గంటను గతంలో నేపాల్ రాజు ఏర్పాటు చేశారు. అమ్మవారికి పాలు, నీటితో అభిషేకం చేస్తారు. గర్భగుడిలోని ఒక గుంతలో జ్వాలరూపంలో ఉన్న అమ్మవారికి ఎదురుగ్గా శ్రీయంత్రాన్ని ఏర్పాటు చేశారు. ఇది శాలువలతో కప్పి ఉంటుంది. అమ్మవారికి రోజంతా వివిధ దశల్లో పూజలు నిర్వహిస్తారు.

**చింత్‌పూర్ణిదేవి (హిమాచల్ ప్రదేశ్)**

ఉనా జిల్లా, చింత్‌పూర్ణి పట్టణంలో ఈ ఆలయం ఉంది. ఉత్తర ఉనా ఆలయం సముద్రమట్టానికి 977 మీటర్ల ఎత్తులో ఉంది. 12 తరాల క్రితం పండిట్ మయ్‌దాస్ అనే ఒక బ్రాహ్మణుడు ఛప్రోహ్ గ్రామంలో చింత్‌పూర్ణిదేవి మందిరాన్ని నిర్మించారు. కాలక్రమంలో ఈ ఛప్రోహ్ గ్రామం పేరు అమ్మవారి పేరుతో చింత్‌పూర్ణిగా ప్రాచుర్యం పొందింది. ఇప్పటికీ మయ్‌దాస్ వారసులే ఇక్కడ పూజార్లు. దిగువ శివాలిక్ పర్వతప్రాంతంలో చింత్‌పూర్ణి అమ్మవారి ఆలయం ఉంది. ఈ అమ్మవారిని ఛిన్నమస్తిక అని కూడా వ్యవహరిస్తారు. మార్కండేయ పురాణం ప్రకారం రాక్షస సంహారం చేసిన తర్వాత చండిక అమ్మవారి రెండు యోగిని రూపాలైన జయ, విజయలు ఇంకా రక్తదాహంతో ఉంటారు. దీంతో చండిక అమ్మవారు తన తలను నరికి మెడ నుండి చిమ్మిన రక్తంతో వారి దాహాన్ని తీర్చిందని కథనం. అమ్మవారు తెగిన తన తలను ఒక చేతిలో ఉంచుకొని కనిపిస్తారు. ఛిన్నమస్తిక అంటే తలలేని దేవత అని అర్థం. ఇక్కడ శరీరం నుంచి విడివడిన తల, శరీరం నుంచి విడివడిన చైతన్యానికి చిహ్నం. అంటే చింత్‌పూర్ణి లేదా ఛిన్నమస్తిక అమ్మవారిని పూజించిన యోగులు దేహ బంధాన్ని వీడి, పరాశక్తిలో ఐక్యమై, జనన మరణ బంధం నుంచి విముక్తులవుతారన్నది భక్తుల విశ్వాసం. పురాణాల ప్రకారం ఛిన్నమస్తిక అమ్మవారికి నాలుగు వైపుల శివుడు క్షేత్రపాలకుడిగా రుద్రమహాదేవుడి రూపంలో ఉంటాడు. అందుకనే ఆలయం తూర్పు వైపు కాళేశ్వర మహాదేవ్, పశ్చిమాన నారాయణ మహాదేవ్, ఉత్తరాన ముచికుంద్ మహాదేవ్, దక్షిణాన శివభారి ఆలయాలున్నాయి.

**మణికరణ్ మందిరం (కులు)**

ఈ మందిరం కులు జిల్లా (హిమాచల్ ప్రదేశ్) లోని పార్వతీ నదీతీరంలో, పార్వతీ లోయలో సముద్ర మట్టానికి 1760 మీటర్ల ఎత్తులో ఉంది. ఇక్కడి వేడి నీటి బుగ్గలు పర్యాటకులను అధికంగా ఆకర్షిస్తాయి. మణికరణ్ హిందువులు, సిక్కులకు పుణ్యక్షేత్రమే. ఒకప్పుడు విపరీతమైన వరదలు వచ్చి జనం తుడిచిపెట్టుకుపోతే మనువు ఇక్కడ తిరిగి మానవ జీవితాన్ని పునరుద్ధరించాడని కథనం. శివపార్వతులు ఈ ప్రాంతంలో విహరిస్తుండగా, పార్వతి కర్ణాభరణం నదిలో పడటంతో, శేషనాగు దాన్ని తీసుకొని నాగలోకానికి వెళ్లిపోతాడు. అప్పుడు శివుడు ఆగ్రహంతో తాండవం చేయగా శేషనాగుడు ఆ ఆభరణాన్ని తిరిగి ఇచ్చివేశాడని కథనం. ఈ సందర్భంగా శేషనాగు బుసల కారణంగా నీరు వేడిగా మారిందని, అది ఇప్పటికీ కొనసాగుతున్నదని విశ్వాసం. అప్పటి నుంచి దీన్ని మణికరణ్ తీర్థంగా పిలవడం మొదలైంది. సిక్కుల మత గురువు గురునానక్ సందర్శించిన ప్రదేశంగా సిక్కులు పవిత్రస్థలంగా పరిగణిస్తారు.

**బ్రజేశ్వరి (వజ్రేశ్వరి)**

శ్రీ బ్రజేశ్వరిమాత లేదా కంగ్రాదేవీ మందిరం హిమాచల్‌ప్రదేశ్‌లోని కంగ్రా పట్టణంలో వుంది. ఈమె దుర్గ వజ్రేశ్వరి రూపం. శక్తిపీఠాల్లో ఒకటి.


జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్








సతీదేవి స్తనం ఇక్కడ పడిందని చెబుతారు. ఇక్కడ క్షేత్రపాలకుడు భైరవస్వామి. జ్ఞానార్ణవ తంత్రంలో దీన్ని భ్రిగుపురి శక్తిపీఠంగా పేర్కొన్నారు. బ్రిహద్‌నిలా తంత్రం అమ్మవారిని "వ్రజేశ్వరి"గా పేర్కొంది. ఖడ్గమాలా స్తోత్రంలో ఈమె మహా వజ్రేశ్వరి. ఈమె చిబ్ రాజపుత్ర రాజులకు కులదేవత. ఇక్కడి అమ్మవారిని 'పిండి' రూపంలో పూజిస్తారు. పురాణ కథనం ప్రకారం రాక్షస రాజు జలంధరుడి మృతదేహాన్ని ఖననం చేసింది ఈ ప్రదేశంలోనే. మరో కథనం ప్రకారం మహిషాసురుడితో జరిగిన యుద్ధంలో అమ్మవారు తనకు తగిలిన గాయాలకు వెన్నను రాసుకొని నయం చేసుకునేది. ఇప్పటికీ మకర సంక్రాంతినాడు అమ్మవారికి వెన్న పూసే ఆచారం కొనసాగుతోంది. ఇప్పుడున్న దేవాలయం స్థానంలో పాండవులు నిర్మించిన అమ్మవారి అలయం ఉండేదట.

11వ శతాబ్దం నుంచి ఈ దేవాలయం బహుళ ప్రాచుర్యంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలోనే 1009లో మహమ్మద్ ఘజనీ ఈ దేవాలయంపై దాడిచేసి మొత్తం సంపదను దోచుకొని వెళ్లాడు. 1360లో ఫిరోజ్‌షా తుగ్లక్ ఈ దేవాలయాన్ని ధ్వంసం చేశాడు. 1905లో భూకంపంలో ఇది ధ్వంసం కావడంతో, అదే ప్రదేశంలో కొత్త దేవాలయ నిర్మాణాన్ని చేపట్టి 1930 నాటికి పూర్తిచేశారు. వసంత పంచమి, శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుతారు.

**బగళాముఖి మందిరం**

కంగ్రా జిల్లా, బన్‌ఖండి పట్టణంలో ఈ దేవాలయం ఉంది. పది మహాదేవీల్లో (అంటే పది మంది తాంత్రిక దేవతలు–కాళి, తార, త్రిపుర సుందరి, భువనేశ్వరి, భైరవి, ఛిన్నమస్త, ధూమవతి, బగళాముఖి, మాతంగి, కమలాత్మిక) ఒకరుగా బగళాముఖి అమ్మవారిని పరిగణిస్తారు. బగళాముఖి అంటే 'కొంగ ముఖం కలిగిన' అని అర్థం. ఈమెను మాత్రికాదేవి (అన్నిరకాల వాక్కులకు అధిదేవత)కి మరోరూపంగా పీతాంబరి అని కూడా వ్యవహరిస్తారు. అమ్మవారికి పసుపురంగు ప్రీతి. మూడు నేత్రాలతో పసుపు వస్త్రాలు ధరించిన అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. ఈమెను జ్ఞాన ప్రదాయనిగా శత్రువులపై విజయాన్ని సమకూర్చే దేవతగా పూజిస్తారు. బగళాముఖి అమ్మవారి దేవాలయాలు మరో రెండు దాటియా, నల్‌ఖేదా (మధ్యప్రదేశ్)ల్లో ఉన్నాయి. ఈ దేవాలయాన్ని 1815లో పునరుద్ధరించారు. బగళాముఖి, లక్ష్మి, సరస్వతి దేవతల మధ్య కొలువై ఉంటారు. ఇదే ఆలయంలో శ్రీకృష్ణ, హనుమాన్, భైరవ విగ్రహాలు కూడా ఉన్నాయి.



పురాణాల ప్రకారం రావణుడిపైకి యుద్ధానికి వెళ్లేముందు శ్రీరాముడు హనుమంతుని మార్గనిర్దేశం మేరకు బన్‌ఖండిలోని అమ్మవారిని పూజిస్తారు. అప్పుడు బగళాముఖి అమ్మవారు, శ్రీరామునికి బ్రహ్మాస్త్రాన్ని ప్రసాదిస్తారు.

**చాముండా దేవి (హిమాచల్ ప్రదేశ్)**

దుర్గ అవతారమైన చాముండాదేవి ఆలయం ధర్మశాల తహసీల్ (కంగ్రా జిల్లా)లోని పాలంపూర్ పట్టణానికి 18 కిలోమీటర్ల దూరంలో ఉంది. నిజ ఆలయం ఆది హిమాని చాముండ పేరుతో కంగ్రా లోయలో చందర్‌భన్ వద్ద ఉండేది. సముద్రమట్టానికి 3185 మీటర్ల ఎగువన కటోచ్ వంశ రాజు రాజా చందర్‌భన్ భవనానికి సమీపంలో ఈ పాత ఆలయం నిర్మాణం జరిగింది. ఎంతవేగంగా నడిచినా దాదాపు 6–7 గంటల సమయం పట్టేది. అయినప్పటికీ శీతాకాలం తప్ప మిగిలిన రోజుల్లో భక్తులు అమ్మవారి దర్శనం చేసుకునేవారు. స్థానికుల కథనం ప్రకారం చాండ్, ముండ్ అనే ఇద్దరు రాక్షసులను చాముండ అమ్మవారు బండరాళ్లను విసిరి చంపేస్తుంది. ఇప్పటికీ వీటిల్లో ఒక పెద్ద రాయిని కొత్త చాముండ దేవాలయం వద్ద వున్న శివాలయానికి ఎగువన చూడవచ్చు.

క్రీ.శ.16వ శతాబ్దంలో నిర్మించిన ఈ దేవాలయం వెనుక ఒక కథ ప్రచారంలో ఉంది. ఒకరాజు, ఒక పూజారి చాముండ అమ్మవారిని భక్తితో సేవించి, భక్తులకు అందుబాటులో ఉన్న ప్రదేశంలో అవతరించమని ప్రార్థించగా, ఆమె రాజు కలలో కనిపించి, ఒక పురాతన విగ్రహం కనిపిస్తుందని అక్కడే ఆలయ నిర్మాణం చేపట్టమని కోరుతుంది. మరునాడు వీరువురు విగ్రహం కోసం వెతుకుతుండగా ఒక ప్రదేశంలో కనిపిస్తుంది. అమ్మవారి ఆదేశాను సారం అక్కడే ఆలయ నిర్మాణం చేపడతారు.


నైనాదేవి

చాముండా దేవినే చాముండి, చాముండేశ్వరి, చర్చిక అని పిలుస్తారు. ఈ అమ్మవారు దివ్యమైన ఏడు మాత్రికల్లో ఒకరు. దుర్గ యోగినీ రూపాల్లో ప్రముఖమైంది. దుర్గామాతను సేవించే 64 లేదా 81 తాంత్రిక దేవతల్లో ఒకరుగా కూడా పరిగణిస్తారు. కాళి, చండి, పార్వతి ఈమె ఇతర నామాలు. రుద్ర దేవత అయిన ఈమెను పూర్వకాలంలో ముండా తెగకు (వింధ్యపర్వత ప్రాంతంలో నివసించేవారు) గిరిజనులు ఎక్కువగా ఆరాధించేవారు. ఆ విధంగా హైందవ దేవతగా ఉన్న చాముండ, తర్వాతి కాలంలో జైనులు ఆరాధించే దేవతా వర్గాల్లోకి చేరింది. జైనులు అహింసావాదులు కనుక అప్పటినుంచి శాకాహారాన్ని ప్రసాదంగా సమర్పించడం ప్రారంభమైంది.

1992వరకు ఈ దేవాలయాన్ని ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. కానీ పి.డి. సైని అనే ఒక రిటైర్డ్ ఉద్యోగి అప్పటినుంచి భక్తుల సహాయంతో ఆలయ పునరుద్ధరణ చేశారు. అయితే 2014 ప్రాంతంలో ఆలయం అగ్ని ప్రమాదంలో దెబ్బతినడంతో ఇప్పుడు కొత్త ఆలయ నిర్మాణం చేపడుతున్నారు.

**నైనాదేవి**

హిమాచల్ ప్రదేశ్‌లోని తొమ్మిది పవిత్ర క్షేత్రాల్లో (వైష్ణోదేవి, చాముండదేవి, మహావజ్రేశ్వరి, జ్వాలాదేవి, చింతపూర్ణాదేవి, నైనాదేవి, మానసాదేవి,














కామిలాదేవి, శాకంబరీదేవి) ఇది ఆరవది. శక్తిపీఠం. సతి అమ్మవారి కన్ను పడిన ప్రదేశంగా చెబుతారు. 'నైనము' అంటే 'కన్ను' అని అర్థం. అందువల్లనే ఇక్కడి అమ్మవారు నైనాదేవిగా ప్రసిద్ధి పొందారు. హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో నైనాదేవి తహసీల్ లోని శివాలిక్ పర్వత శ్రేణుల్లో సముద్ర మట్టానికి 1100 మీటర్ల ఎత్తున అమ్మవారి ఆలయం ఉంది. ఆలయ ప్రాంగణంలో అతిపెద్ద రావిచెట్టు వుంది. దీని వయస్సు కొన్నివేల సంవత్సరాలుగా చెబుతారు. ఆలయ ప్రాంగణం నుంచి చూస్తే దూరంగా గోవిందసాగర్ సరస్సు కనిపిస్తుంది.

**మానసాదేవి ఆలయం (హరియాణ)**

ఈ ఆలయం చండీగఢ్ శివార్లలో, పంచకుల జిల్లాలోని బిలాస్‌పూర్ గ్రామంలో ఉంది. హరియాణాలోని సివాలిక్ పాదపర్వత ప్రదేశంలో ఉన్న ఈ మానసాదేవిని ఉత్తరభారతదేశంలోని అమ్మవారి ఏడు శక్తి రూపాల్లో ఒకటిగా పరిగణిస్తారు (మానసాదేవి, నైనాదేవి, జ్వాలాముఖి, చిత్‌పూర్ణి, బ్రజేశ్వరి, చాముండాదేవి, జయంతిదేవిలను శక్తి రూపాలుగా పరిగణిస్తారు) శరత్, వసంత నవరాత్రులు ఘనంగా జరుపుతారు. ఈ ఉత్సవాలకు లక్షల సంఖ్యలో భక్తులు హాజరవుతారు. మహారాజ్ గోపాల్ సింగ్ 1811-16 మధ్య కాలంలో నిర్మించారు.

**తారాదేవి మందిరం (సిమ్లా-హిమాచల్ ప్రదేశ్)**

సిమ్లాలో దర్శించదగ్గ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం. సిమ్లా నగరానికి 11 కిలోమీటర్ల దూరంలో సముద్రానికి 7200 అడుగుల ఎత్తులో ఈ ఆలయం ఉంది. క్రీ.శ.1776లో సెన్ రాజ వంశీకుడైన భూపేంద్రసేన్ దీన్ని నిర్మించాడు. తారాదేవి ఆయన స్వప్నంలో కనిపించి తనకొక దేవాలయం నిర్మించాలని కోరిన నేపథ్యంలో ఆయన నిర్మాణం చేపట్టాడని కథనం. ఇక్కడ ఆయన అమ్మవారి చెక్క విగ్రహాన్ని నెలకొల్పాడు. తర్వాతి కాలంలో బల్బీర్‌సింగ్ అనే రాజు అష్ట ధాతువులతో అమ్మవారి విగ్రహాన్ని తయారుచేయించి సమీపంలోని పర్వతంపై దేవాలయంలో ప్రతిష్ఠించాడని చెబుతారు. హైందవం, బౌద్ధంలో పేర్కొనే పది 'మహావిద్యలు' (అంటే పదిమంది తాంత్రిక దేవతలు- కాళి, తార, త్రిపురసుందరి, భువనేశ్వరి, భైరవి, ఛిన్నమస్త, ధూమవతి,బగళాముఖి, మాతంగి, కమలాత్మిక)ల్లో రెండవదిగా తారాదేవిని పరిగణిస్తారు. శైవం, వైష్ణవం, వజ్రయాన బౌద్ధంలో ఉండే 'యోగిని' ఉపాసనలో ఈ దేవతలను పూజించడం కనిపిస్తుంది.



**జాఖూ హనుమాన్ మందిరం (సిమ్లా)**

సిమ్లాలోని పురాతన హనుమాన్ దేవాలయం. దీన్ని జాఖూ ఆలయంగా పిలుస్తారు. సముద్ర మట్టానికి 2455 మీటర్ల ఎత్తున ఉన్న జాఖూ పర్వత శిఖరంపై ఉండటం వల్ల ఆ పేరు వచ్చింది. ఇక్కడి 108 అడుగుల ఎత్తయిన హనుమాన్ విగ్రహాన్ని ప్రపంచంలోని అత్యంత ఎత్తైన హనుమాన్ విగ్రహాల్లో ఒకటిగా పరిగణిస్తారు. రామాయణ కాలంలో హనుమంతుడు సంజీవని పర్వతం కోసం అన్వేషిస్తూ మార్గమధ్యంలో ఇక్కడ విశ్రాంతి తీసుకున్నట్టుగా కథనం.

**హిడింబ దేవాలయం (మనాలి)**

స్థానికులు దీన్నే ధుంగరి దేవాలయంగా పిలుస్తారు. ఈ పురాతన గుహాలయంలో భీమసేనుని భార్య హిడింబ విగ్రహం ఉంది. గుహలో హిండిబాదేవి తపస్సు చేసిందని విశ్వాసం. ఇది దేవదారు వృక్షాలు నడుమ పాద హిమాలయాల ప్రాంతంలో ఉంది. ఈ ఆలయాన్ని 1553లో మహారాజా బహదూర్ సింగ్ నిర్మించాడు. మహాభారత కాలంలో హిడింబ తన సోదరుడు హిడింబ్‌తో కలిసి ఈ ప్రాంతంలో నివసించేది. తన సోదరుడిని జయించిన వీరుడినే పెళ్లాడతానని శపథం చేసింది. అరణ్యవాస సమయంలో భీముడు, హిడింబ్‌ను ఓడించడంతో ఆయన్ని పెళ్లాడిందనేది కథనం. వీరి కుమారుడే ఘటోత్కచుడు.

**వశిష్ట మందిరం (మనాలి-హిమాచల్ ప్రదేశ్)**

బీయాస్ నది ఒడ్డున ఉన్న వశిష్ట గ్రామంలో ఈ మందిరం ఉంది. ఈ మందిరం నాలుగువేల సంవత్సరాల క్రితం నిర్మితమైంది. విశ్వామిత్రుడు తన కుమారులందరిని చంపేయడంతో తీవ్ర నిరాశకు లోనైన వశిష్ఠుడు ఆత్మహత్య చేసుకోవడానికి ఇక్కడి నదిలో దూకుతాడు. ఆ నదే ఆయన్ను చనిపోకుండా కాపాడుతుంది. అప్పుడు వశిష్ఠుడు ఇక్కడే తపస్సును కొనసాగిస్తాడు. ఈ నది పేరు విపాశ. అంటే బంధాల నుంచి విముక్తి కలిగించేది అని అర్థం. ఈ ఆలయంలో రెండు వేడి నీటి గుండాలుంటాయి. ఈ నీటిలో స్నానం చేస్తే చర్మవ్యాధులు, మోకాళ్ల నొప్పులు వంటివి తగ్గిపోతాయని ఇక్కడి ప్రజల విశ్వాసం.


లక్ష్మీకాంతులతో సిరి ఇంట చేరంగ
వెలుగు సంపదలు మన ఇంట కురవంగ
వచ్చెను దీపావళి పండుగ
తెచ్చేను ఆనందం నిండుగా
హిందూ బంధువులందరకి
దీపావళి
శుభాకాంక్షలతో..
భీమ్‌రావ్ బస్వంత్ రావ్ పాటిల్
(బీ.బీ పాటిల్), Ex.M.P
జహీరాబాద్ నియోజకవర్గం



# భగవన్నివేదితం 'మహా' ప్రసాదం





నైవేద్యాన్ని నివేదనం అంటారు. మన మనస్సులోని విషయాలను భగవంతుడికి తెలుపుకోవడాన్ని నివేదన అంటారు. లోకంలో అన్నం, పప్పు, కూర, పచ్చడి, రకరకాల పిండి వంటలూ ....ఇలా ఆహార పదార్థాలన్నిటిని దేవుడికి సమర్పించడం (నివేదించడం) నివేదనం అనే అర్థంలో రూఢీ అయిపోయింది. భగవత్ సన్నిధికి చేరే పదార్థాలు, పవిత్ర మంత్రజలంతో ప్రోక్షించి ప్రత్యేక మంత్రాలతో అభిమంత్రించి నివేదించిన మీదట దేవతా దృష్టి సోకి అవి 'ప్రసాదం' అవుతాయి. దేవుడికి నివేదిస్తే ప్రసాదసిద్ధి ఉండి, మానసిక స్థయిర్యం కలిగి మనసు కుదుట పడుతుంది. ఆలోచన సిద్ధిస్తుందని భావం.

'ప్రసాదం' అనే దానికి 'అనుగ్రహం' అనీ అర్థం ఉంది. లౌకిక జీవితంలో పొందిన మేలును మహాప్రసాదంగా సంభావిస్తారు. ప్రసాదాల పచనం పవిత్రంగా ఉండాలి. అదే సమయంలో అందుకు వినియోగించే ద్రవ్యాలు (పదార్థాలు) కూడా శుద్ధత, నాణ్యత కలిగి ఉండాలి. ఆగమాది శాస్త్రాల ప్రకారం, దేశీయ ఆవుపాలు, పెరుగు, నెయ్యి వినియోగించవలసి ఉంది. వేరుశనగ, నువ్వుల నూనె వంటివి ఉపయోగిస్తారు. దేవతలు అమృతాన్ని ఆహారంగా స్వీకరిస్తారని ప్రతీతి. మానవులకు, అందులోనూ... కలియుగంలో అమృత సేకరణ ప్రసక్తే లేదు కనుక ప్రత్యామ్నాయంగా 'దేశీయ గోవు' పాల ఉత్పత్తులను సూచించారు. 'భూమిపై దొరికే అమృతం ఆవుపాలు' అని భీష్మ పితామహుడు పేర్కొన్నారు. ఆవుపాలు, పెరుగు, నేతితో చేసిన క్షీరాన్నం (పరమాన్నం), దధ్యోదనం, లడ్డు తదితర మధుర పదార్థాలు పవిత్ర ప్రసాదాలై దివ్యభావనను కలిగిస్తున్నాయి.

నైవేద్యం ఏదైనా భక్తి ప్రధానం అన్నాడు గీతాచార్యుడు.

**'పత్రం పుష్పం ఫలం తోయం**
**యో మే భక్త్యా ప్రయచ్ఛతి**
**తదహం భక్త్యుపహృతమ్నామి ప్రయతాత్మనః'**

(మనసారా సమర్పించే, ఆకు గాని, పువ్వు కాని, పండుగాని, నీటిని గాని ప్రీతితో స్వీకరిస్తాను) అని నైవేద్య పదార్థం ఏదైనా భక్తి ప్రధానం అన్నాడు. భగవంతుడు భక్తుడి స్థాయికి దిగివస్తాడే కానీ, భక్తుడు తన స్థాయికి ఎదగి రాలేదని నిరసించడు, ఆగ్రహించడు. భక్తులకు అంత వెసలుబాటును ఇచ్చే దేవదేవుడి ప్రసాద స్వీకరణలో నియమాలు, నియంత్రణల అవసరం లేదని పెద్దలు చెబుతారు. ఉదాహరణకు, దీక్షలు, వ్రతాల సమయాలలో నైవేద్యంపెడతారు కానీ కొందరు స్వీకరించరు. కాని ఉపవాస దీక్షలో ఉన్నవారు

# CHAMBER OF COMMERCE

**KAMAREDDY (Dist.), Telangana - 503111**



## దీపావళి శుభాకాంక్షలు

*President*
**KANCHARLA LINGAM**
**Cell : 9299991625**

*General Secretary*
**BOMBUTULA SUKUMAR GOUD**
**Cell : 9985135998**

*Treasurer*
**GADEELA NARSIMULU**
**Cell : 9440024486**








కూడా, ప్రసాదం లభించినప్పుడు స్వీకరించాలన్నది ఆర్యవాక్కు.

**'ఉపోష్య తిష్ఠతావా పి నోపవాసం చ కుర్వతా**
**అశుచిర్వాప్యనాచారో మనసా పాపమాచరన్**
**ప్రాప్తమాత్రేణ భోక్తవ్యం నాత్ర కార్యా విచారణా'**

(అశుచితో ఉన్నా, అనాచార్యుడైనా, మనసుతో పాపపు ఆలోచన చేస్తున్నవాడైనప్పటికీ లభ్యమైన ప్రసాదాన్ని స్వీకరించాలి) అని చెబుతారు. అశుచి, అనాచార్యత్వం, పాపపు ఆలోచనలతో ఉన్న వారే ప్రసాద స్వీకరణకు అర్హులైనప్పుడు, భక్తితో దీక్షలు పాటించేవారు, వ్రతాల చేసేవారు ఎందుకు సంశయిస్తారన్నదే చాలా మందిని వేధించే ప్రశ్న. ప్రసాద తిరస్కరణ, స్వీకరణ గురించి రెండు ఉదాహరణలు చెబుతారు. శాండిల్యుడనే శ్రోత్రియుడు పురి జగన్నాథుడి ప్రసాదాన్ని నిరసించి అష్ట కష్టాలపాలయ్యాడు. అనంతరం పశ్చాత్తాపంతో స్వామిని అర్చించి సాంత్వన చెందాడు. వల్లభాచార్యులు ఏకాదశి వ్రతాచరణ సమయంలో లభించిన ప్రసాదాన్ని చేతిలోనే ఉంచుకొని, వ్రతం ముగిసిన తరువాత స్వీకరించాడు.

దేశంలోని అనేక ఆలయాలలో ప్రసాద వితరణ సహజం. దానిని ప్రీతితో స్వీకరిస్తారు. కొన్ని ఆలయాలలో ప్రసాదాల తయారీలో, రుచిలో చాలా ప్రత్యేకతలు సంతరించుకున్నాయి. ఆయా క్షేత్రాలలో కొలువుదీరిన దేవీదేవతల మహత్తో, వండే విధానమో కానీ, కొన్ని ప్రసాదాలు అమృతోపమానాలు. ప్రసాదాలను బట్టి ఆలయాలకు పేరు, ఆలయాలను బట్టి ప్రసాదాలు ప్రాచుర్యం కలిగిందనడంలో సందేహం అవసరంలేదు. వాటి రుచిని బట్టి ఆస్తికులే కాదు... నాస్తికులు కూడా కాదనకుండా స్వీకరిస్తారు.

మన దేశంలో భగవంతునిపై విశ్వాసంతో పాటు ఆలయాలలో ప్రసాదాలతో గాఢమైన అనుబంధం ఉంది. కొన్ని దేవాలయాల్లో ప్రతిరోజూ వందలు, వేల కిలోల కొద్దీ నైవేద్యంగా సమర్పించి, భక్తులకు ఆహారంగా అందచేస్తారు.

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం వంటివి ప్రసాదాల తయారీలో 'పేటెంట్' హక్కు పొంది, ఐఎస్ఓ గుర్తింపు పొంది అంతర్జాతీయ స్థాయిలో మన్ననలు అందుకుంటున్నాయి. ప్రముఖ క్షేత్రాల ప్రసాదాల ప్రత్యేకతను స్థాలీపులాకంగా మననం చేసుకుంటే.....

## ప్రసాద'రాజం' తిరుమల

'కలౌ వేంకట నాయకః' అన్నట్లు దేవదేవుడు అనగానే తిరుమలేశుడి దివ్యమంగళ విగ్రహం, ప్రసాదం అంటే ఆయనకు సమర్పించే పదుల కొద్దీ ప్రసాదాలలో లడ్డు. మూడు శతాబ్దాలకుపైగా చరిత్ర గల ఈ ప్రసాదం స్వీకరణతోనే తిరుమల యాత్రకు సార్థకతగా భావించేవారు ఎందరో! ఆ ప్రసాదాన్ని అపురూపంగా తెచ్చి పంచడం ఓ ప్రత్యేకత. సరైన దారితెన్నూ తెలియని కాలంలో కాలి నడకన కొండకు చేరే భక్తులు వెంకన్న ప్రసాదం స్వీకరించగానే శ్రమనంతా మరిచిపోయేవారట. ఆయనంత నైవేద్య ప్రియుడు, భోజనప్రియుడు సృష్టిలోనే లేరని మురిపెంగా చెప్పుకుంటారు. ఆ స్వామి నైవేద్యాలను ఏకరవు పెట్టలేని వికటకవి తెనాలి రామకృష్ణుడు 'తిండిమెండయ్య గారు' అన్నాడట.'చక్రవర్తి అయినా తల్లికి తనయుడే' అన్నట్లు వెంకన్న ఆరగించే పదార్థాల తయారీని వకుళమాత పర్యవేక్షిస్తారని ప్రతీతి.



**డాక్టర్ అరవల్లి జగన్నాథస్వామి**
సీనియర్ జర్నలిస్ట్

## పురి 'ఒబడా'

పురి జగన్నాథుడి మహాప్రసాద తయారీ, వితరణలో ప్రత్యేకత. సంకుడి, సుఖిల మహాప్రసాద్ అని రెండు రకాలు. మొదటిది రుచికరమైన వంటకాలను కలిగి ఉంటుంది, రెండోది స్వీట్ మీట్‌లను మాత్రమే కలిగి ఉంటుంది. కట్టెలపొయ్యిల మీద కుండమీద కుండపెట్టి వండడం, అన్ని పాత్రల లోని పదార్థం ఒకేలా ఉడకడం విశేషం. స్వామి వారికి నివేదనకు ముందు సీదాసాదాగా ఉంటే ప్రసాదం, ఆరగింపు తరువాత సువాసన భరితంగా ఉండడాన్ని విశేషంగా చెబుతారు. ప్రసాదాన్ని సాక్షాత్తు శ్రీ మహాలక్ష్మీదేవి తయారు చేయిస్తారని విశ్వాసం. అన్న ప్రసాదాన్ని 'ఒబడా' అంటారు. ఇళ్లకు తీసుకువెళ్లే దానిని శుష్క ప్రసాదం అంటారు. ప్రసాద వితరణ ప్రదేశాన్ని 'ఆనంద్ బజార్' అంటారు. 'మహాప్రసాద' స్వీకరణలో తేడాలు, అంటూసొంటూ ఉండవు. మహాప్రసాదాన్ని పరమాత్మగా భావించి,దానిని స్వీకరించడం మహాభాగ్యంగా


దొడ్ల పాలు
ఆరోగ్యకరం,
పాల పదార్థాలు
రుచికరం
FOR HEALTHIER LIFE
DODLA DAIRY
Full Cream Milk
Toned Milk
Standardised Milk
DODLA
Curd
Ghee
Paneer
Doodh Peda
Masala Buttermilk
DODLA DAIRY LIMITED
TOLL FREE No. 1800 103 1477 | E-mail: customercare@dodladairy.com | Visit us at: www.dodladairy.com





❀ శ్రీరంగంలో పొంగలి ప్రధాన ప్రసాదం. 'రంగడే దేవుడు-పొంగలే ప్రసాదం' అని నానుడి.

❀ శ్రీకాళహస్తిలో పరమాన్నాన్ని ప్రసాదంగా అందిస్తారు.దానిని ఇక్కడ ప్రత్యేకతగా చెబుతారు.

❀ గురువాయూర్‌లో పాల పాయసాన్ని భక్తులు మహా ప్రసాదంగా స్వీకరిస్తారు.

❀ శ్రీ బాంకే బిహారీ(బృందావన్)లోని కృష్ణ భగవానుడి ఆలయం మఖన్ మిశ్రీ (మట్టి కుండ) పేడాకు ప్రసిద్ధి చెందింది. దీనిని స్వచ్ఛమైన ఆవు పాలతో చేస్తారు.ఈ కుండలను స్థానిక కళాకారులు తయారు చేస్తారు.

❀ అమృతసర్ స్వర్ణ దేవాలయంలో... పిండి, నెయ్యి, పంచదార, నీటితో చేసిన ప్రసాదాన్ని 'కథా ప్రసాద్' అంటారు.

❀ త్రిసూర్ వడుక్కనాథన్ గుడిలోకి కొబ్బరి పూర్ణం చాలా ప్రముఖంగా చెబుతారు.

చెబుతారు.

**అన్నవరం..'సుపాద'**

సాధారణంగా ఆలయాలలో ప్రధానంగా వైష్ణవ క్షేత్రాలలో పులిహోర, దధ్యోదనం చక్కెర పొంగలి, లడ్డులాంటివి ప్రసాదంగా ఇస్తారు. అన్నవరంలో స్వచ్ఛమైన ఆవునెయ్యి, గోధుమరవ్వ, సుగంధ ద్రవ్యాల సమ్మేళన ప్రసాదాన్ని ('సుపాద') విస్తారాకులో కట్టి ఇస్తారు. దూర ప్రాంతాల భక్తుల కోసం ఎక్కువ రోజులు నిల్వ ఉండేలా బంగీ ప్రసాదం (గట్టి ప్రసాదం) అందచేస్తున్నారు. 'సుపాద'లో తన మహిమా ప్రాభవం నిక్షిప్తమై ఉందని సత్యదేవుడే పేర్కొన్నాడని భక్తుల విశ్వాసం. నాణ్యత భద్రతా ప్రమాణాల విషయంలో 'సుపాద' ఐఎస్ఓ గుర్తింపు కూడా పొందింది.

**మంగళాద్రి...పానకం**

మంగళగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పానకమే ప్రధాన ప్రసాదం. శ్రీహరికి కృత, త్రేత, ద్వాపర యుగాలలో అమృతం, ఆవునెయ్యి, గోక్షీరం సమర్పించిన భక్తులు ఈ యుగంలో పటికబెల్లం పానకం నైవేద్యంగా సమర్పిస్తున్నారు. అందులోనూ తాను సగం స్వీకరించి, మిగిలిన సగం భక్తులకు ప్రసాదంగా ఇచ్చే దైవం.

**భద్రాద్రి-విప్పపువ్వు**

భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రుడికి విప్పపువ్వు ప్రధాన నైవేద్యం. ఆయనను కులదైవంగా కొలిచే గిరిజనులు తాము సేకరించిన అటవీ ఉత్పత్తుల నుంచి నైవేద్యం సమర్పించడం వల్ల ఈ ఆచారం వచ్చి ఉంటుందని భావిస్తున్నారు. పులిహోర, దద్యోజనం చాలా ప్రత్యేకంగా ఉంటాయి.

**తిరువళిక్కేణి-పులిహోర**

దక్షిణ భారతదేశంలోని వైష్ణవ క్షేత్రాలు పొంగలి ప్రసాదానికి ప్రసిద్ధి. చెన్నైలోని తిరువళిక్కేణి పార్థసారథి స్వామి ఆలయంలో దానితో పాటు పులిహోర ప్రసిద్ధి.

ఇక్కడి ప్రసాదంలో మిర్చి బదులు మిరియాలు వాడతారు. 'కురుక్షేత్ర సంగ్రామంలో భీష్మ, ద్రోణుల బాణాలకు గాయపడిన పార్థసారథిని మరింత బాధించే ఎండుమిర్చిని ఉపయోగించం' అన్నది నిర్వాహకుల వివరణ.

**ఉడిపి...చక్కిలాలు**

ఉడిపి శ్రీకృష్ణుడికి మురుకులు,చక్కిలాలు ప్రీతికర ప్రసాదాలు. మినపప్పిండి, బియ్యం పిండితో చేసే వీటి రుచే వేరంటారు.ముఖ్యంగా కృష్ణాష్టమి నాడు రవ్వ, బూందీ, నువ్వులు, మరమరాలతో రకరకాల లడ్లు నైవేద్యంగా పెడతారు. బాలకృష్ణుడిగా గోకులంలో ఆరగించిన గ్రామీణ వంటలంటే అత్యంత ఇష్టమట. బాల్యమిత్రుడు కుచేలుడు సమర్పించిన అటుకులను మక్కువగా ఆరగించడాన్ని గుర్తు చేస్తారు.

**పళని.. పంచామృతం**

పళనిలోని దండాయుధపాణి ప్రసాదం పంచామృతం.'విరూపాచ్చి' అరటిపండ్లు, తేనె, ఖర్జూరాలు, నెయ్యి, యాలకులు, నాటు శక్కరై (ఒక రకరమైన బెల్లం) పటికబెల్లం దీనిని తయారు చేస్తారు. ఈ ప్రసాదం కోసం ఫలాలను కొండ మీదే పండిస్తారు. దీనిని పోషక భరితమైన ఫ్రూట్ జామ్‌గా చెప్పవచ్చు. ఫ్రిజ్ లాంటి అవసరంలేకుండానే ఈ ప్రసాదం మూడు నెలల పాటు నిల్వ ఉంటుందని చెబుతారు.

**శబరిమలై... 'రుమాతికంజ'**

శబరిమల అయ్యప్ప ప్రసాదాన్ని 'రుమాతికంజి' (బియ్యం, బెల్లంతో కలిపిన లేహ్యంలాంటి పదార్థం)అంటారు. దాని నేపథ్యం ప్రకారం, బాలఅయ్యప్ప చీరప్పంచిరలోని కలరి (యుద్ధశాల)లో శిక్షణకు చేరినప్పుడు, దాని నిర్వాహకుడు ఫణిక్కర్ కమార్తె (అనంతరకాలంలో మాలికాపురాతమ్మ) అతనిపై మనసు పడి రోజూ భోజనం తెచ్చేది. ఈలోగా ఆమె రజస్వల కావడంతో కుటుంబసభ్యులు ఆమెకు 'రుమాతికంజి' చేసి పెట్టగా, ఆమె దానిని మణికంఠుడి కోసం తెచ్చేదట. దానిని ఇష్టపడిన మణికంఠుడు తరచూ ఆ పదార్థాన్నే సేవించేవాడు. ఆ పాయసమే ఆయన ప్రసాదంగా స్థిరపడిపోయింది. స్వామిగా మారిన అయ్యప్ప ఆమె ప్రేమను అంగీకరించకపోయినా, శబరిమల సమీపంలోని సాంకుతిలో మాలికాపురాతమ్మ దేవతగా స్థానమిచ్చాడని చెబుతారు.

*Best wishes to* **JAGRITI** *readers from :*

# AMRITA LAKSHMI ELECTRONICS

(A unique design house)

**Specialists in :**

**Design, Manufacture,
Supply and Maintenance of Microprocessor and
Microcontroller based electronic systems for Indian Railways,
Defence research establishments and industry**

## Our customers include :

* Indian Railways
* Andhra Electronics Limited, Kakinada.
* ONGC, Dehradun.
* Tecumshe, Hyderabad.
* SDD, Thirumalghiri, Secunderabad
* Navnidhi Electronics Ltd, Mallapur, Hyderabad.
* Prasanti Electronics, Vijayawada.
* Hyderabad Batteries Limited, Hyderabad.

**Expertise is available in the fields of analog signal conditioning, digital circuit designing, microcontroller based system designing for any specific application, Voice recording, PC interfacing and energy savers for industrial motors etc.**

*Contact :*

**Amrita Lakshmi Electronics**

A-28/1/17, Road No-15, IDA, Nacharam, Hyderabad-500 076.

Telefax: +91-40-27158435 | e-mail : nksagar@ymail.com




# శ్రీరాముడికి శివుడు ప్రత్యక్షమైన చోటు

రావణాసురుడిని సంహరించడం వల్ల బ్రహ్మహత్యా పాతకం అంటుకున్న శ్రీరాముడు, దాన్నుంచి విముక్తి కోసం కీసరంలో శివలింగాన్ని స్థాపించాడని కథనం. ప్రసిద్ధ రామేశ్వరం స్థల పురాణం కూడా ఇదే మాదిరిగా ఉంటుంది. అయితే చివరన కథ వేరే మలుపు తీసుకుంటుంది. అదే కీసర. తెలంగాణలోని మేడ్చల్ జిల్లాలో ఉంది. తెలంగాణ ప్రాంతంలో ప్రఖ్యాత శైవక్షేత్రమిది.

చిన్న గుట్టపై ఉన్న ఈ ఆలయం చుట్టూ రాతిగుహలున్నాయి. క్రీస్తుశకం 5వ శతాబ్దానికి చెందిన 'తాళ్లచెరువు తెలుగు శాసనం' ఇక్కడే లభ్యమైంది. తెలంగాణ రాష్ట్రంలో లభ్యమైన ప్రాచీన తెలుగుశాసనం ఇదే! శివలింగ స్థాపనకు ఈ సుందర లోయ ప్రాంతాన్ని ఎంచుకున్న శ్రీరాముడు, హనుమంతుడిని పిలిచి వారణాసి నుంచి శివ లింగాన్ని తీసుకు రమ్మని ఆదేశిస్తాడు. అయితే శుభఘడియలు దాటుతున్నా హనుమంతుడు రాకపోవడంతో, ఆందోళనగా ఉన్న శ్రీరాముడి ఎదుట స్వయంగా పరమశివుడు ప్రత్యక్షమై, శివ లింగాన్ని ఇచ్చాడట! దాంతో రాముడు ఆ లింగాన్ని శుభఘడియలు మీరకుండా ప్రతిష్ఠించాడట! అందువల్ల ఇక్కడి శివలింగాన్ని స్వయంభూ లింగంగా పరిగణిస్తారు. శ్రీరాముడు ప్రతిష్ఠించడంవల్ల ఇది రామలింగేశ్వరలింగంగా ప్రసిద్ధి పొందింది.

వారణాసినుంచి 101 శివలింగాలను తీసుకొచ్చిన హనుమంతుడు, వాటిల్లో దేన్నీ ప్రతిష్ఠించే అవకాశం లేకపోవడంతో, చుట్టుపక్కల ప్రదేశాల్లో ఆ లింగాలను వెదజల్లాడట! కీసరగుట్ట చుట్టూ ఎక్కువ శివలింగాలు కనిపించడానికి ఇదే కారణమని చెప్పుకుంటారు. ఇక్కడికి వచ్చే భక్తులు గర్భగుడిలోని శివలింగంతో పాటు, చుట్టూ ఉన్న లింగాలను కూడా అర్చిస్తారు. నిరాశలో ఉన్న హనుమంతుడిని దగ్గరకు పిలిచి, ఇక నుంచి ఈ గుట్ట 'కేసరిగిరి'–కేసరి తనయుడు హనుమంతుడు–గా ప్రసిద్ధి పొందుతుందని శ్రీరాముడు వరమిస్తాడు. కాలక్రమంలో కేసరగిరి, కీసరగుట్టగా మారింది. ఇక్కడ తవ్వకాలు జరిపిన పురావస్తు శాస్త్రవేత్తలు శిథిల నిర్మాణాలన్నీ చాళుక్యుల కాలం నాటివిగా నిర్ధారించారు. జైన, బౌద్ధాలకు కేంద్రస్థానంగా వెలుగొందినట్టు కూడా గుర్తించారు. 24 జైన తీర్థంకరుల శిల్పాలు కూడా ఇక్కడ లభ్యమయ్యాయి.

– జేవీఆర్





AURORA HIGHER EDUCATION AND RESEARCH ACADEMY

DEEMED TO-BE UNIVERSITY

aurora.edu.in



**FIRST UNIVERSITY IN THE COUNTRY INTRODUCING REFLECTIVE TEACHING-LEARNING METHODOLOGY AND REFLECTIVE ASSESSMENT WITH NO EXAMINATIONS**

Reflective learning encourages critical thinking and enhances the enduring competencies of individuals. Our reflective assessment methods evaluate meta-cognitive skills through customized tools and allow students to take ownership of their learning and personal growth. Through an emphasis on reflective learning and assessment, we cultivate an educational environment that encourages self-awareness and active participation. This approach nurtures a learning experience that equips students with the necessary skills to thrive in real-world settings.

**FIRST UNIVERSITY IN THE COUNTRY INTRODUCING MULTI-LAYER INTEGRATED PROGRAM FRAMEWORK WITH CORE, LANGUAGES, RESEARCH, EXTERNAL CERTIFICATIONS AND TALENT & ENRICHMENT LAYERS**

Our multi-layer integrated program framework provides students with a comprehensive education that prepares them for the 21st-century challenges, offering flexible learning opportunities catering to their diverse interests, needs and career aspirations. Through this, students not only gain discipline-specific knowledge but also develop communication skills, Indian and Foreign language proficiency and essential skills for industry readiness. Research is made an integral component at all levels to foster intellectual curiosity and explore areas of interest more deeply.

**FIRST UNIVERSITY IN THE COUNTRY INTRODUCING RESEARCH EDUCATION CONSISTING OF RESEARCH LEARNING, RESEARCH PRACTICE AND RESEARCH DISSEMINATION**

Research education is designed to enhance students' research skills, foster intellectual curiosity and provide them with a platform to explore areas of interest more deeply. Through this, students can undertake research, develop technical writing abilities, work on research projects, conduct experiments and collaborate with both faculty and peers. It offers independent or group research projects tailored to academic goals, providing an exceptional opportunity for students to enhance their critical thinking and analytical abilities.

**FIRST UNIVERSITY IN THE COUNTRY INTRODUCING QUARTER SYSTEM CALENDAR WITH UG CLASS STRENGTH 30 AND PG 15**

The 10-week quarter system calendar offers greater flexibility, allowing students to enroll in 25% additional specialized courses at various times throughout the year, enabling them to customize their academic schedules and align them with their personal and professional commitments.
It empowers students to take charge of their learning, embrace challenges and achieve their academic & career goals with confidence. The smaller class size creates an enriched learning environment that allows for greater focus on each individual student's needs and progress.

**PROGRAMS OFFERED**

B.Tech | BCA | BBA | B.S | B.Com | BA | LLB
M.Tech | MCA | MBA | M.S | M.Com | MA | LLM
Ph.D in Engg | Comp App | Mgmt | Sciences | Commerce | Arts | Law

**CAMPUSES**
**Uppal**, Hyderabad, Telangana
**Bhongir**, Yadadri, Telangana

**CORPORATE OFFICE**
St No.12, Chikkadpally, Hyderabad
Telangana, India - 500020

**COMMUNICATION**
+91-9100 123456
www.aurora.edu.in



జాగృతి జాతీయ వారపత్రిక  ఈ సంవత్సరం స్వర్గీయ భండారు సదాశివరావు పేరు మీద కథల పోటీలు నిర్వహించడం ఆనందించదగ్గ విషయం. ఇంతకాలం స్వర్గీయ వాకాటి పాండురంగారావు పేరు మీద నిర్వహించడం మరొక అనుభవం. ఇద్దరూ చింతనాపరులే. జాతీయ భావాల కలిగిన వారే. చక్కని కలం బలం కలిగినవారే. ఈ సందర్భంగా భండారు సదాశివరావు (1925-2010 వచ్చేది శతజయంతి సంవత్సరం) గురించి, ఈ సంవత్సరం పోటీకి వచ్చిన కథల గురించి కొంచెం ముచ్చటించడం అవసరం. జాగృతితో సదాశివరావుకి ఉన్న అనుబంధం గాఢమైనది. తొలి సంపాదకులు బుద్ధవరపు వెంకటరత్నం తాను జాగృతికి శరీరాన్ని మాత్రమేనని, సదాశివరావు ఆత్మ అని భావిస్తారు.

# జాగృతి 'ఆత్మ' జాగృతి దీపావళి 'కథ'

1950 దశకంలో జాగృతి వారపత్రికలో 'జై సోమనాథ్' (కేఎం మున్షీ) నవల ధారావాహికంగా వెలువడేది. తరువాత పుస్తకరూపంలో వచ్చింది. అది అనువాద నవల. కానీ చదువుతుంటే తెలుగులో రాసినట్టే ఉంటుంది. అనువాదపు వాసనలు దాదాపు ఉండవు. అంత అద్భుతమైన అనువాదకులు సదాశివరావు. జాతీయ సాహిత్య పరిషత్తు ప్రచారంలో భాగంగా ఆయన అనేక హిందీ రచనలను తెలుగులోకి అనువదించారు. జై సోమనాథ్, మహారాణా బాప్పా, ఛత్రపతి శివాజీ, పృథ్వీసూక్తం, అగ్నిమూర్తులు లాంటివే. మన వారసత్వం, కె.యం. మున్షీ రచన కృష్ణావతారం ఏడు సంపుటాలను తెలుగులోకి అనువదించి కృష్ణతత్త్వాన్ని తెలుగు పాఠకలోకానికి అందించారు. అసంపూర్ణమైన కె.యం.మున్షీగారి శాశ్వత ధర్మగోప్తను మున్షీగారి స్థాయిలోనే వారి మనోభావాలను దృష్టిలో పెట్టుకొని తెలుగులో పూర్తి చేశారు.

1942లో విద్యాభ్యాసం కోసం కాశీ వెళ్లిన సదాశివరావు కేదార్‌ఘాట్‌లో శాఖను చూచి ప్రభావితుడై సభ్యుడయ్యారు. శిక్షక్‌గా, ముఖ్యశిక్షక్‌గా బాధ్యత నిర్వహించారు. కాశీ నుండి వరంగల్ వచ్చేప్పుడు ఆనాటి ఉత్తరప్రదేశ్ ప్రాంత ప్రచారక్ భావూరావు దేవరస్ ఒక ఉత్తరమిచ్చి నాగపూర్‌లో ప.పూ.గురూజీకి ఇవ్వమని చెప్పారు. తన జీవితంలో అదొక అద్భుత జ్ఞాపమని సదాశివరావు చెప్పేవారు. నాగపూర్‌లోని గురూజీ ఇంటికి వెళ్లి ఉత్తరం ఇచ్చారు. అక్కడే స్నానం, భోజనం చేశారు. గురూజీ మాతృమూర్తి తాయీజీ వడ్డించారు. కాశీలోనే హిందీ సాహిత్యరత్న పరీక్ష రాశారు. సంఘ సాహిత్యాన్ని తొలిసారిగా తెనిగించినవారు సదాశివరావు.

ఆర్‌ఎస్‌ఎస్ మీద మొదటి నిషేధం (1948) విధించినప్పుడు 6 నెలలు రాజమండ్రి- బందరు కారాగారాలలో ఆయన ఉన్నారు. తర్వాత అనంత పురం జిల్లా ప్రచారక్‌గా, జాగృతి సహ సంపాద కులుగా పనిచేశారు. 1959లో వరంగల్‌లో గృహస్తుగా, న్యాయవాద వృత్తిలో చేరాడు. 1975లో ఆచార్య బిరుదురాజు రామరాజు అధ్యక్షులుగా, సదాశివరావు ఉపాధ్యక్షులుగా జాతీయ సాహిత్య పరిషత్ ప్రారంభమైంది.

శ్రీశైలంలో ఛత్రపతి శివాజీ స్మారకమందిరాన్ని నెలకొల్పడానికి దేశమంతటా పర్యటించి, కావలసిన ధనాన్ని సేకరించారు. వివిధ రాష్ట్రాల ముఖ్య మంత్రులను కలిసి శివాజీ గొప్పతనాన్ని వివరించారు. వరంగల్‌లో పోతన విజ్ఞానపీఠంలో సభ్యుడిగా పోతన భాగవత సాహిత్యాన్ని ప్రచారం చేయడానికి జియస్ మాధవ్‌రావు, కోవెల సుప్రసన్నాచార్యతో కలిసి పనిచేశారు.

ఇందిరాగాంధి ఎమర్జెన్సీ విధించినప్పుడు (1975) దాదాపు రెండు సంవత్సరాలు వరంగల్ సెంట్రల్ జైలులో ఉన్నారు. జైలులో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో గోష్ఠులలో పాల్గొని జాతీయ భావాలను, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను, ఉపనిషత్తుల సామాజిక దృష్టి కోణాన్ని వారందరికి వివరించి ఆప్తులయ్యారు.

వరంగల్‌లో భారతీయ రచయితల సమితి పక్షాన మహాసభలు జరిగాయి. సుప్రసన్నాచార్యులు, ముదిగొండ శివప్రసాద్, ప్రసాదరాయకులపతి, పల్లా రామకోటార్య, పేర్వారం జగన్నాథం, కోవెల సంపత్కుమరాచార్య మొదలగు చేతనావర్తకవులు ఆ సభలకు వెన్నెముకగా ఉంటూ సదాశివరావుగారికి తోడ్పడ్డారు. రచయితలను, కవుల, పండితుల నెందరినో సంఘసూత్రంలో బంధించారు.

సదాశివరావు అడుగిడిన ప్రతిచోట సాహిత్య, సంఘ బావుటాలు నిరంతరం రెపరెపలాడినవి. 1960లో కులపతి కాళిదాసు పేరిట సమితిని స్థాపించి జాతీయ రచనలను వరంగల్ కేంద్రంగా ప్రచురించారు. 'సాధన' పత్రిక సంపాదకులుగా చాలామంది రచయితలను ప్రోత్సహించి పత్రికను నడిపించారు. కవిగా, వ్యాసకర్తగా, సాహిత్య విమర్శకుడిగా ప్రసిద్ధిగాంచిన సదాశివరావుగారు ఎన్నో సాహితీ పురస్కారాలు అందుకున్న సరస్వతీ పుత్రులు. సంఘకార్య పథికులు శ్రీ భండారు సదాశివరావుగారు.

## సదాశివరావు స్మారక కథల పోటీ - 2024

దీపావళి ప్రత్యేక సందర్భంగా జాగృతి ఈ సంవత్సరం భండారు సదాశివరావు పేరు మీద కథల పోటీ నిర్వహించింది. గడచిన కొన్ని సంవత్సరాలుగా వస్తున్న స్పందనకు దీటుగానే ఏ

సంవత్సరం కూడా కథలు వచ్చాయి. దాదాపు 320 కథలు పోటీకి వచ్చాయి. ప్రముఖులంతా కథలు పంపారు.

సాహిత్యం సమాజానికి, అందులో వస్తున్న మార్పులకు అద్దం పడుతుంది. కొన్ని పరిమితులతో తనదైన శైలిలో కథ కూడా ఆ పనే చేస్తుంది. తెలుగు కథకు గొప్ప చరిత్ర ఉంది. గొప్ప కథకులు మనకు ఉన్నారు. గురజాడ అప్పారావు మొదలు భండారు అచ్చమాంబ, ఆచంట సాంఖ్యాయన శర్మ, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, మల్లాది రామకృష్ణశాస్త్రి, విశ్వనాథ, అడవి బాపిరాజు, వేలూరి శివరామశాస్త్రి, కరుణకుమార, బుచ్చిబాబు, గోపీచంద్, రాచకొండ విశ్వనాథ శాస్త్రి, కల్యాణసుందరీ జగన్నాథ్, మధురాంతకం రాజారాం వంటివారు ఎందరో ఉన్నారు. సమాజం మారింది. దానికి తగ్గట్టే కథ ఇతివృత్తం, దాని పరిధి మారడం కూడా సహజమే. మేం గమనించినంత వరకు మా పోటీకి వచ్చిన కథలలో ఒక్కొక్క సంవత్సరం ఒక్కొక్క అంశం ఎక్కువ మంది కథలకు ఇతివృత్తంగా కనపడింది. కరోనా కాలంలో దాదాపు నలభయ్ శాతం కథలు ఆ మహమ్మారి తెచ్చిన సంక్షోభాన్ని చిత్రించడానికి ప్రయత్నించాయి. కొందరు సఫలమయ్యారు. విదేశాలకు వెళ్లిన సంతానం మళ్లీ తమను పలకరించడం లేదన్న బాధ, ఐటీ ఉద్యోగాలు జీవితంలో తెచ్చిన మార్పు ఆయా కాలాలలను బట్టి కథలకు ఇతివృత్తంగా కనిపించింది. సమాజంలో చాలా సమస్యలు దశాబ్దాల తరబడి కొనసాగేవే. కానీ సాహిత్యం ఆ ఒక్క సమస్యకే పరిమితం కాలేదు. మరొక ఇతివృత్తం వైపు కలాలా చూస్తాయి.

భారతీయ వివాహ వ్యవస్థకు చాలా పవిత్రత ఉంది. ఇప్పటికీ అత్యధిక వివాహాలు సంప్రదాయ బద్ధంగానే జరుగుతున్నాయి. కులాంతర వివాహాలు కూడా సంప్రదాయబద్ధంగా జరుగుతున్నాయి. వేర్వేరు మతాలకు చెందినవారు అయినా హిందూ మతాచారాల పరంగా వివాహం చేసుకున్నవారూ కనిపిస్తున్నారు. భారతీయులను వివాహమాడిన విదేశీయులు కూడా మన సంప్రదాయంలో వివాహాలు చేసుకున్నట్టు వార్తలు చదివాం. కానీ ఇంత ప్రాధాన్యం ఉన్నప్పటికి భారతీయ వివాహం నెమ్మదిగా పాశ్చాత్య ధోరణిలోకి వెళుతున్న సూచనలను మాకు ఈ సంవత్సరం వచ్చిన కథలలో రచయితలు చేశారు. చాలా చిన్న చిన్న కారణాలతో స్వల్ప కాలంలోనే భార్యాభర్తలు విడిపోవడం ఇప్పుడు సమాజంలో ఎక్కువ అవుతున్నది. అదే కథలలో రచయితలు చెప్పారు. అది మంచిది కాదనే ఎక్కువ మంది భావన. కానీ కొన్ని కేసులలో అనివార్యం కావచ్చు. కాబట్టి సమస్యను సమస్యవలె చూడడం కూడా ప్రధానమే. స్త్రీపురుషులు సమానమేనన్న భావనకు బలం పెరిగిన తరువాత ఈ సమస్య కూడా బలపడడం గమనార్హం. ఎక్కువ మంది అభిప్రాయమైతే ఇది సరైన ధోరణి కాదనే. కాదు కూడా. చేసుకున్న ఆరు మాసాలకో, సంవత్సరానికో, రెండేళ్లకో విడిపోతున్నారు. అయితే కొంత సంస్కరణ ధోరణితో, జీవితాన్ని ఎందుకు మోడువార్చుకోవాలన్న దృక్పథంతో ద్వితీయ వివాహానికి వెళుతున్నవారే ఎక్కువ. కానీ రెండో భర్త/భార్య ముందుటి వారి కంటే ఉత్తములే వస్తారన్న భరోసా ఎక్కడిది? దురదృష్టవశాత్తు ఈ ప్రశ్నకు సమాధానం దొరకడం లేదు. ఈ విషయాన్ని బాగా చర్చించిన కథలు పోటీకి వచ్చాయి.



వివాహానికి వయసును పరిగణనలోనికి తీసుకోవాలా? పరిస్థితులను తీసుకోవాలా? సంప్రదాయాన్ని ముందు పెట్టి దాని మంచిచెడులు వాదించాలా? ఆదరాబాదరా విడాకులు, విడిపోవడాలు ఒక పార్శ్వమైతే, యాభయ్, అరవై పడిలో వివాహం (స్త్రీలు, పురుషులు కూడా) ద్వితీయ వివాహం/ వివాహం చేసుకోవలసిన పరిస్థితులు సమాజంలో ప్రవేశించాయా? మీరు మీ జీవితాలతో తలమునకలై ఉన్నారు. కానీ ఇంట్లో తల్లి ఉన్నదనే విషయం డబ్బు అవసరమైనపుడు గుర్తుకు వస్తుంది. ఆఫీసులకు పోయేటప్పుడు పిల్లల రక్షకురాలిగా గుర్తుకు వస్తోంది. మిగిలిన సమయంలో ఆమె ఇంట్లో ఒక వస్తువు. అంతవరకే ఆమె ఉనికి. ఈ ఒంటరితనపు శిక్ష భరించలేమంటున్నవారు కూడా భారతీయ సమాజంలోనే కనిపిస్తున్నారు. ఈ పరిణామం కూడా ఇతివృత్తంగా కథలు వచ్చాయి.

దీనికి అనుబంధంగా మరొక అంశం. చిన్న కుటుంబాలు వచ్చిన తరువాత భారతీయ కుటుంబ వ్యవస్థ లక్షణం మారిందన్నది అంగీకరించవలసిన పరిణామమే. ఇది మారు మనువు గురించిన విషయం కాదు. సంతానమంతా స్థిరపడిన తరువాత ఆరుపదుల వయసులో తల్లి లేదా తండ్రి లేదా ఇద్దరూ వేరు కాపురం పెట్టవలసి రావడం. ఈ కథలను, వాటి లోతుపాతులను పరిశీలిస్తే సమాజంలో కంటే, కుటుంబంలోనే ఎక్కువ సంక్షోభం ఉందా అన్న ప్రశ్న వేసుకోక తప్పదు. అయినా భారతదేశంలో కుటుంబ వ్యవస్థ బతకాలి. బతికించుకుంటేనే ఎక్కువ శ్రేయస్సు ఉంటుంది.


మా బాల్యం అద్భుతమని చాలా మంది గర్వంగా చెప్పుకుంటారు. పనిలో పనిగా ఇప్పటి వాళ్లకు అసలు బాల్యమే లేదు, బాల్య స్మృతులే లేవు అంటూ ఎద్దేవా చేస్తుంటారు. కానీ ఒక యువతి ఒక ప్రశ్న వేసింది తల్లిని. పొద్దుటే స్కూలుకి, సాయంత్రం ట్యూషన్లకి, వేసవిలో ప్రత్యేక తరగతులకి అంటూ మా బాల్యాన్ని కాల రాసింది మీరు కాదా అన్నదే ఆ ప్రశ్న. సబబైన ప్రశ్నే కదా! అంత రాచి రంపాన పెట్టినంత మాత్రానే పిల్లలు బిల్‌గేట్లు, సుందర్ పిచాయ్‌లు అయిపోరు.

సమకాలీన సమాజంలోని సామాజిక రాజకీయ పరిణామాలను కథలకు ఇతివృత్తాలుగా స్వీకరించడం పాత సంప్రదాయమే. ముమ్మాటికి ఇది స్వాగతించ దగిన ధోరణి. అలాంటి రెండు పరిణామాల మీద మాకు కథలు వచ్చాయి. ఒకటి ఆర్‌జి కర్ ఆసుపత్రి దుర్ఘటన అయితే, రెండు వయనాడ్ మానవ కల్పిత ఉత్పాతం. వీటిని రచయితలు సమర్థంగానే అక్షరబద్ధం చేశారని చెప్పాలి. అప్రకటితంగానే అయినా సమాజం ఒక కట్టుబాటుకు వస్తే మంచిదే. ఇలాంటి అవసరం దిగువ మధ్య తరగతి కుటుంబాలకీ, పేద వర్గాలకి మరీ అవసరం. ఇప్పుడు ఆ అవసరం మరింత పెరిగింది. వీధులను ఊడ్చేవారు, పాచిపని చేసుకునేవారి కుటుంబాలలో తెలివైన పిల్లలు ఉండరనుకోవడం పొరపాటు. కానీ వారికి ఉన్నత విద్యకు అవకాశం వస్తే వినియోగించు కునే వాతావరణం ఉందా? ఇది ప్రశ్నార్థకమే. దానికి వారే ఒక పరిష్కారం ఏ విధంగా చూసుకున్నారో చెప్పే కథ ఒకటి వచ్చింది. అలాగే మనుషుల మధ్య ఒక అవగాహన ఉండాలి. తన తల్లికి చివరిక్షణాలలో సేవ చేయలేకపోయారని ఒక దిగువ మధ్య తరగతి గృహస్థు కుమిలి పోతూ ఉంటే మిత్రుడి ద్వారా ఒక సంస్థకు పరిచయమవుతాడు. అది ఒక మంచి ధ్యేయంతో పనిచేస్తూ ఉంటుంది. మీరు మీకు వీలైనప్పుడు సమాజ సేవకు కొంత సమయం ఇవ్వండి. మీ కుటుంబానికి తరువాత అంతే సమయం సేవను తిరిగి అందించే ఏర్పాటు చేసే సంస్థ అది. రావలసిన మార్పే మరి.

ఒకటి మాత్రం అంగీకరిం చాలి. కథ వస్తువులో వైవిధ్యం పెరుగుతున్నా, కొత్తదనం కోసం ఇంకాస్త తపన అవసరమని అనిపిస్తుంది.

విజేతలకు అభినందనలు. ఏటా ఇదే సహకారం మీరు ఇవ్వాలని సవినయంగా మనవి చేస్తున్నాం.

– ప్రొ.చిలుకమారి సంజీవ, చైర్మన్, జాగృతి ట్రస్ట్


మీకు, మీ కుటుంబ సభ్యులకు
దీపావళి శుభాకాంక్షలు
RAHUL TRADERS
TURMERIC EXPORTER & COMMISSION AGENT
KAMAL KISHORE INNANI
President: The Nizamabad Merchants Association
Secretary : Sri Gowshala Committee, Nizamabad
Secretary : The Nizamabad Chamber of Commerce & Industry
Innani Complex, Gandhi Gunj, NIZAMABAD.
E-Mail : rahultradersnzb@yahoo.in, Ph : 08462 - 233848, Cell : 9399973799.



# అనంత విధ్వంసం

**చరిత్ర అంటే తారీఖులు దస్తావేజులు కాదు. ఔను నిజం, చరిత్ర అంటే ఆత్మగౌరవ పోరాట గాథ కూడా. పుట్టిన మట్టి మీద మమకారంతో మూలాలను అన్వేషించడం కూడా చరిత్రే. కానీ భారతదేశ చరిత్ర రచనలో బాధితులను, త్యాగమూర్తులను, భారతీయ ఆత్మను గుర్తించే, గౌరవించే లక్షణాలు లుప్తమైపోయాయి. ఇది ఒక వర్గం చరిత్రకారుల పని. మన చరిత్రకారులు తమ బాధ్యతను సత్యనిష్ఠతో నిర్వర్తించడంలో విఫలమైనారనే అయోధ్య వివాదం తీర్పులో భారత అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. భారతదేశం మీద దాడులు అంటే కేవలం రాజ్యాల మధ్య ఘర్షణ కాదు. రాజ్యకాంక్ష మాత్రమే కాదు. హిందూధర్మం మీద దాడి కూడా. ఇస్లాం మతోన్మాదులు, కత్తి వాదర మీద ఇస్లాంను విస్తరించాలన్న క్రూర ఆలోచన ఉన్నవాళ్లు ఆ దాడులు చేశారు.**

భారతదేశం మీద దాడి ఫలితం– ఒంటెల బారుల మీద ఎడారి దేశాలకు మన అపార సంపద తరలిపోవడం. మన విశ్వవిద్యాలయాలూ, గురుకులాల జ్ఞాన నిధులు దహనం కావడం, ఎల్లలు దాటడం. యువకులను నపుంసకులను చేసి ప్రకృతి విరుద్ధమైన వికారాలతో చరిత్రకు జుగుప్సను అద్దడం. ఇక్కడి స్త్రీలు ఉంపుడుగత్తెలుగా, సెక్స్ బానిసలుగా అంతర్జాతీయ విపణిలో కన్నీళ్లతో విలపించడం. ఇదంతా మరచిపోవాలంటారు, ఆ వర్గం చరిత్ర కారులు. అప్పటి దారుణాలను మరచిపోతే, ఇప్పుడు సయోధ్య దూసుకుంటూ వస్తుందంటున్నారు. భారత చరిత్రకారుడు ఇవాళ్టి ముస్లిం అయినా అతడిని మధ్యయుగపు ముస్లిం చరిత్రకారుడు ఆవహిస్తున్నా



దన్నది (ఒకరిద్దరు మినహా) తిరుగులేని సత్యం. వీళ్లకే మార్క్సిస్టు చరిత్రకారులు వంతలు.

హిందువులు మరచిపోవాలనే చూస్తున్నారు. కానీ 21 శతాబ్దంలోనూ ముస్లిం మతోన్మాదులలో మధ్యయుగపు ఉన్మాదమే కొనసాగుతున్నది. ఇందుకు ఇటీవలి రుజువులే కొన్ని వందలు చూపవచ్చు. ఇస్లామిక్ దురాక్రమణదారులు, తరువాత ఇస్లాం మతోన్మాదులు భారతీయతను, హిందూ ధర్మాన్ని ఘోరంగా అవమానించారు. ఇంకా, అవమానిస్తూనే ఉన్నారు. ఇది కదా గమనించాలి. చెప్పాలి.

'భారత్ మీద జరిగిన ముస్లిం దాడి బహుశా చరిత్రలోనే అతి రక్తపంకిల గాథ' అంటాడు అమెరికా చరిత్రకారుడు విల్ డ్యురాంట్. కొయెన్రాడ్ ఎల్స్, ఫ్రాంకాయిస్ గూటర్ రాసిన విషయాలు మనసును వికలం చేస్తాయి. ఇంటర్నేషనల్ జనరల్ ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ అండ్ హ్యూమానిటీస్ (జూన్ 4,జూలై, ఆగస్ట్ 2023) ఇచ్చిన తాజా వివరాలు కూడా అదే ఘోషిస్తున్నాయి.

రాణా సంగ్రామ్ సింహతో యుద్ధం (1527) తరువాత బాబర్ మానవ కపాలాల మీద స్తూపాలు నిలబెట్టాడు. చిత్తోర్‌గఢ్ యుద్ధం (1568) తరువాత 30,000 మంది రాజపుత్రుల ప్రాణాలు కోరాడు అక్బర్. ఏటా లక్షమంది హిందువులను హతమార్చాలని బహమనీ పాలకులు లక్ష్యంగా పెట్టుకున్నారు. వీళ్లకి గుళ్లు కూల్చడం ఏమంత కష్టం! 800 ఏళ్లు హిందువులు ఇలాంటి వాతావరణంలోనే జీవించారు.

ఇవి ఆరోపణలు కాదు. కల్పితం అసలే కాదు. ఇస్లాం వ్యాప్తి పేరుతో భారతదేశంలో ధ్వంసమైన ఆలయాలు ఎన్ని వేలు ఉంటాయో తెలుసుకోవడానికి మౌలికంగా రెండు రకాల ఆధారాలు ఉన్నాయి. అవి– ఇస్లామిక్ చరిత్రకారుల ప్రముఖ రచనలు. భారతదేశమంతటా ఉన్న మసీదుల మీద ఉండే శిలాశాసనాలు. దేశమంతటా ముస్లిం మతోన్మాదులు సాగించిన హిందూ ఆలయాల విధ్వంసాన్ని ఒక సాహసిక చర్యగా ఆ వర్గం చరిత్రకారులు వర్ణించారు. నిజానికి ఇదొక అంతం లేని జాబితా.

భారతదేశం మీద ముస్లిం దండయాత్రలు సాధారణ శకం 711లో మొదలయ్యాయి. మహమ్మద్ బిన్ ఖాసిం సింధ్, ముల్తాన్ ప్రాంతాలను కబళించినది అప్పుడే. మహమ్మద్ బిన్ బక్తియార్ ఖిల్జీ నలంద, విక్రమశిల విశ్వవిద్యాలయాలను ధ్వంసం చేశాడు.

'హిందూ టెంపుల్స్: వాట్ హ్యాపెన్డ్ టు దెమ్' (సీతారామ్ గోయెల్) పుస్తకం ఇందుకు సంబంధించిన ఉదాహరణలు అందిస్తుంది. ఆలయాల విధ్వంసం, దోపిడీ, ఇతర అకృత్యాలు, లైంగిక అత్యాచారాల గురించి ఆ వర్గం చరిత్రకారులు ఘనంగా రాసుకున్నారు. దేశంలో 1800 ముస్లిం కట్టడాలు, గుడులను కూల్చి కట్టినవి లేదా కూల్చిన గుడి శిథిలాలతో నిర్మించినవేనని ఢిల్లీ విశ్వవిద్యాలయంలో చరిత్ర ఆచార్యునిగా పనిచేసిన సీతారామ్ గోయెల్ తన పుస్తకం హిందూ టెంపుల్స్‌లో పేర్కొన్నారు. ఈ పుస్తకం రచనలో అరుణ్ శౌరి, హర్ష నారాయణ్,





విషయమది. దేశంలో కొన్ని మసీదుల వెనుక దాగి ఉన్న వాస్తవాలు అందులో ఉన్నాయి. అవన్నీ హిందూ ఆలయాలను కూల్చి లేదా కూల్చిన ఆలయాల శిథిలాలతో నిర్మించినవని హయి సగర్వంగా వెల్లడించాడు. అయోధ్యలో మసీదు ఉన్న ప్రదేశాన్ని హిందువులు రామజన్మభూమి అని వాదిస్తారని, అక్కడ సీత వంట చేసినట్టు చెప్పే వంటశాల కూడా ఉందని ఆ స్థలంలోనే మసీదు కట్టారని హయి రాశాడు. ఇదొక ఉదాహరణ మాత్రమే. ఇలాంటి వాస్తవాలను కప్పిపుచ్చడానికి మార్క్సిస్టు చరిత్రకారులు అనేక కుట్రలు చేశారు. ఇప్పటికీ ఒక వర్గం చరిత్రకారులు, మార్క్సిస్టు ముద్రాంకిత చరిత్రకారులు భారతదేశంలో ముస్లింలు హిందూ ప్రార్థనా స్థలాలను ధ్వంసం చేసి, హిందువులను హింసించారని చెప్పే కథనాలన్నీ వాస్తవం కాదనే వాదించడానికి సాహసిస్తారు. అయోధ్య, జ్ఞానవాపి వంటి చోట దొరికిన ఆధారాల తరువాత కూడా ఇలాంటి వారి నోటి నుంచి వాస్తవాలు రావడం లేదు. సిద్ధాంతం పేరుతో చరిత్రకీ, అసలు మానవాళికి జరుగుతున్న ఘోర అపచారమిది. ఇలాంటి వారికి డాక్టర్ కేకే మమహ్మద్ వంటివారు మాత్రం మినహాయింపు. వారు ముందుకు వచ్చి వాస్తవాలు వివరిస్తున్నారు. అయోధ్య ఆధారాల విషయంలో ప్రముఖ

జయ దుబాశి, రామ్ స్వరూప్ సహకరించారు. ఇది రెండు భాగాలు. ముస్లిం దండయాత్రలలో, తరువాత ముస్లిం మతోన్మాదుల పాలనలో ఎన్ని హిందూ దేవాలయాలు ధ్వంసమైనాయో ఇంగ్లిష్ చరిత్రకారులు రాశారు. బానిసరాజులు (1206-1526), తరువాత వచ్చిన మొగలుల (1526-1857) కంటే తామెంత ఉదారవాదులమో చెప్పడానికీ, తద్వారా ఇక్కడ పాతుకుపోవడానికి ఆంగ్లేయులు ఇలాంటి రచనలు ఇచ్చారు. రాయడానికి ప్రోత్సహించారు. కానీ ఇస్లాంను ఘనమైన, సాహసోపేతమైన మతంగా చిత్రించడానికి ముస్లిం చరిత్రకారులు కొన్ని వాస్తవాలు ఇచ్చారు. అది గుడుల విధ్వంసానికి సంబంధించిన చరిత్ర.

ముస్లిం కట్టడాల మీద కనిపించే శిలా ఫలకాలు లేదా ఇతర రాతలు అల్లాను, ఖురాన్ వాక్యాలను ఎక్కువగా పేర్కొనడం కనిపిస్తుంది. అలాగే ఎవరు ఎప్పుడు ఏ ఆలయాన్ని నేలమట్టం చేశారో కూడా వివరించారు. ఇవేమీ సంఘ పరివార్ వ్యక్తుల పని కాదు. భారత పురావస్తు శాఖ వెలువరించిన ఎపిగ్రాఫికా ఇండికాలో ప్రస్తావించినవే. ఎపిగ్రాఫికా ఇండో ముస్లిమికా పేరుతో 1907-08 నుంచి కూడా ఎపిగ్రాఫికా ఇండికాకు అనుబంధంగా ఈ వివరాలు కూడా జనం ముందుకు వస్తున్నాయి. ఫిబ్రవరి 5,1989న అరుణ్ శౌరి రాసిన ఒక వ్యాసంలో ముస్లిం వర్గంలో ప్రముఖుడు మౌలానా హకీం సయీద్ అబ్దుల్ హయి రాసిన ఒక విషయాన్ని ప్రస్తావించారు. హయి రాసిన 'భారతదేశంలో మసీదులు' పుస్తకంలో కేవలం 17 పేజీలు ఉన్న అధ్యాయంలోని


# B.L Tuff Glass

- Toughened Glass
- Laminated Glass
- Insulating Glass

bltuffglass@gmail.com
www.bltuffglass.co

# 264/A/1, A.P.I.I.C Industrial Park, Kondapalli,
Vijayawada, Dist - Krishna, A.P., India. Pin - 521228.
Customer Care : + 91 9100 95 9991

చరిత్రకారులంతా ముస్లింలను, న్యాయవ్యవస్థను ఏ విధంగా తప్పు తోవ పట్టించారో మీనాక్షి జైన్ వంటి చరిత్రకారులు దేశం ముందు ఉంచారు. హిందూ దేవాలయాల ధ్వంసం అంటే ఒక మహోన్నత సృజనాత్మకత మీద జరిగిన దాడి. ప్రకృతిని అలంకరించిన శిల్పకళ మీద పాశవిక దాడి. కొన్ని తరాల కళాకారుల శ్రమకు జరిగిన అవమానం.

సీతారాం గోయెల్ సమాచారం మీద ఒక విహంగ వీక్షణం చేయవలసిన అవసరం ఉంది. దేశంలోని ఏ ప్రాంతంలో ఎన్ని దేవాలయాలు ముస్లింల దౌష్ట్యానికి గురైనాయో కీలక సమాచారం తెలిసిపోతుంది.

దక్షిణాదిన ముస్లిం దండయాత్రల ప్రభావం తక్కువన్న వాదన ఉంది. నిజమే కావచ్చు. ఒక వాస్తవం గమనించాలి. ముస్లిం దండయాత్రలు తక్కువ అన్నచోటే దాడులకు గురైన ఆలయాలు ఇన్ని కనిపిస్తుంటే, ఇక అదే పనిగా దండయాత్రలకు గురైన బెంగాల్, ఉత్తరప్రదేశ్, గుజరాత్ వంటి చోట్ల ఎన్ని ఉంటాయి? ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గోయెల్ కొన్ని దర్గాలు, మసీదుల పేర్లు ఇచ్చారు. ఇవన్నీ కూడా గుడులను కూల్చి కట్టారు. లేదా హిందూ దేవాలయాలను కూల్చి ఆ శిథిలాలతో కట్టారు. అలాంటివి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 142 గుర్తించారు. అనంతపురం జిల్లా కదిరి జామి మసీదు, పెనుకొండ షేర్‌ఖాన్ మసీదు, పెనుకొండలోనే బాబయ్య దర్గా గుడులు కూల్చి కట్టినవే. తాడిపత్రి ఈద్గా, గుందల కుంట దత్తగిరి దర్గా గుడుల మీద నిర్మించినవే. హైదరాబాద్‌లోని ముమిన్ చప్ అలియాబాద్ దర్గా 1322 ప్రాంతంలోనే ఈ రీతిలో నిర్మించారు. రాజమండ్రిలోని జామి మసీదు కూడా వేణుగోపాలస్వామి ఆలయాన్ని కూల్చి (1324) నిర్మించినదే. ఇవికాకుండా ఇంకొన్ని కూడా ఉన్నాయి. ఇవి కొన్ని మాత్రమే.

**ఇక మిగిలిన రాష్ట్రాల సంగతి.**

అస్సాంలో పావో మసీదు, మజార్ మసీదు బానిస వంశీకుడు ఘియాజుద్దీన్ బాల్బన్ కాలంలోనే ఆలయాలను కూల్చి నిర్మించారు. పశ్చిమ బెంగాల్‌లో ఇలా కట్టిన ముస్లిం కట్టడాలు 102. బిహార్‌లో 77, ఢిల్లీలో 72 దయ్యూలో ఒకటి గుర్తించారు. గుజరాత్‌లో అలాంటి కట్టడాలు170 కనుగొన్నారు. చిన్న రాష్ట్రమైన హరియాణాలో 77, హిమాచల్‌ప్రదేశ్‌లో ఒకటి, కర్ణాటకలో 192 ఇలాంటి దురాగతాలకు సాక్ష్యాలుగా నిలిచి ఉన్నాయి. ఆంగ్లేయుల మీద పోరాడిన మైసూరు సింహం అంటూ చరిత్రకారులు పొగిడిన టిప్పు సుల్తాన్ హిందువుల పట్ల, వారి ప్రార్థనామందిరాల పట్ల ఎంత క్రూరంగా వ్యవహరించాడో దాచేస్తే దాగని సత్యాలుగానే వెలుగు చూస్తున్నాయి. కాబట్టి టిప్పు పాలన మాదిరిగా, ముస్లిం పాలన ప్రభావం తీవ్రంగా ఉన్న ప్రాంతాలలో ఆలయాల ధ్వంసం మరీ ఎక్కువే. మధ్యప్రదేశ్ 151, మహారాష్ట్ర 143, ఒడిశా 12, పంజాబ్ 14, రాజస్తాన్ 170, తమిళనాడు 175, అన్నిటి కంటే ఎక్కువగా ఉత్తరప్రదేశ్‌లో 299 కనుగొన్నారు. జ్ఞానవాపి, రామజన్మభూమి ఇక్కడివేనన్న సంగతి తెలిసిందే. ఒకటి వాస్తవం. ఇదంతా గట్టి ఆధారాలతో ఉన్న విధ్వంసం. పురావస్తు శాఖ దృష్టికి రానివి ఇంకా ఎన్నో ఉన్నాయి.

ఒక్క ప్రశ్న రాక తప్పదు. ఇన్ని హిందూ ప్రార్థనా మందిరాలు కూల్చినట్టు చరిత్రలో ఆధారాలు ఉన్నాయి. ఇంకా ఇంకా బయటపడుతూనే ఉన్నాయి. హిందువులు, హిందూ రాజులు ఎన్ని మసీదులు కూలగొట్టారో ఎక్కడైనా లెక్కలు ఉన్నాయా? గుడులు కూల్చి ఆ శిథిలాల మీద మసీదులు కట్టే విధ్వంసక దృష్టి ఏమిటి? అలాగే చర్చిలు. హిందువులు ఏనాడూ ఇతర మతాల మీద అసహనం ప్రకటించలేదు. ఇప్పుడు మతం మీద కాకున్నా, ఇస్లాం మతోన్మాదానికి ప్రతిఘటన వస్తున్నది. ఇది భారత్‌లోనే కాదు, ఇవాళ ప్రపంచమంతటా కనిపిస్తున్నది.

– జాగృతి డెస్క్





# 79 డిగ్రీల తూర్పు రేఖాంశమే (లాంగిట్యూడే) ఎందుకు?

ప్రాచీన భారతీయుల శాస్త్రీయ, విజ్ఞాన విద్యా వ్యవస్థలు మనకన్నా అత్యాధునికమైనవని మన ఆలయ నిర్మాణాలు చూసినా అర్థమైపోతుంది. ప్రాచీన కాలంలో ప్రస్తుత ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, శ్రీలంక, బాంగ్లాదేశ్, బర్మా కూడా మన అఖండ భారతదేశంలో భాగంగా ఉండేవి. ఈ ప్రాంతం మొత్తానికీ క్షితిజ లంబ కేంద్రం 79 డిగ్రీల తూర్పు. ప్రాచీన వైదిక వాస్తు గణన ప్రకారం ప్రస్తుత 79 డిగ్రీల తూర్పు రేఖాంశం అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్నది. కనుక భారతదేశ ప్రతిష్ఠను మరింత బలోపేతం చేసేందుకు ఈ క్షితిజలంబ అక్షంపై ఎరుకతోనే గొప్ప ఆలయాలను నిర్మించారు.

మన ప్రాచీన మహర్షులు, సాధువులు, మునులు అందరూ వాస్తవానికి గొప్ప శాస్త్రవేత్తలు. వారు భారతదేశ భౌగోళిక క్షితిజ లంబాన్ని ఉపగ్రహాలు, జీపీఎస్‌లూ లేకుండా ఎలా కనుగొన్నారనేది ఒక అద్భుతం. ప్రస్తుతం పాశ్చాత్య దేశాలలో పునర్ ఆవిష్కరిస్తున్న అనేక విషయాలు మనం ఎప్పుడో కనుగొన్నవే.

ప్రకృతి, లోహాలు, ధాతువులు, పోషక పదార్థాలు, మానవ శరీరం, అంతరిక్ష ప్రభావాలు, జ్యోతిష్యం, శక్తి మూలాలు తదితర అంశాలపై విస్తృతమైన జ్ఞానాన్ని ఆర్జించి వారు అనూహ్యమైన పనులను చేశారు. శబ్దాన్ని కోసేందుకు పరికరంగా, అతిభారీ రాళ్లను కదిలించడం, దూరంలో ఉన్న గ్రహాలను, అంతరిక్ష శక్తుల (అంతరిక్షం, జ్యోతిషం) ప్రభావాన్ని, దూరాలను గణించడం వంటి ఊహించలేని పనులను వారు చేశారు. నేడు పురావస్తు తవ్వకాల్లో బయటపడిన సింధు సరస్వతి నాగరికత కాలంలోని ఇళ్ల సముదాయాలు, మురుగునీటి పారుదల, మౌలిక సదుపాయాలు ఎంత ప్రణాళికా బద్ధంగా ఉన్నాయో పట్టి చూపాయి.

వారు చేసిన ప్రతి ఒక్క పని వెనుకా ఏదో ఒక శాస్త్రీయ మర్మం ఉండి తీరుతుంది. అది ఆరోగ్య లాభం కావచ్చు, ఆధ్యాత్మిక లబ్ధి కావచ్చు. మనకు మేలు చేసేందుకు వారు మన జీవనశైలిని తీర్చిదిద్ది అందించారు. – జాగృతి డెస్క్




దీపావళి
శుభాకాంక్షలు
mee seva
మీ సేవ
GOVERNMENT OF TELANGANA
REGISTRATION AND STAMPS DEPARTMENT
THE REGISTRAR OF SOCIETIES
NIZAMABAD
Certificate of Registration
( No - 147 of 2022 )
REGISTRAR OF SOCIETIES
NIZAMABAD
డా॥ కవితా రెడ్డి
నిజామాబాద్

# నారసింహ క్షేత్రాలు

నృసింహావతారం, మహాభాగవతం పేర్కొన్న 21 అవతారాలలో పద్నాలుగవది కాగా, దశావతారాలలో నాలుగవది. 'పదునాలుగవదియైన నరసింహ రూపంబున కనక కశిపుని సంహరించె' అన్నారు పోతనామాత్యులు. ఈ అవతారం కేవలం దనుజ సంహారానికే కాదు. భక్తికి గల అపరిమిత శక్తిని నిరూపించడమూ ఈ అవతార లక్ష్యం. శ్రీనృసింహుడిని 'క్షిప్రప్రసాదుడు' అంటారు. అనుగ్రహించదలచితే క్షణం కూడా జాగు చేయడని భావం.

తన భక్తుడు ప్రహ్లాదుడిని కాచేందుకు అలాగే ఉద్భవించాడు. ఆ ఉగ్రత్వాన్ని బట్టి ఆయన హిరణ్యకశిపుడినే కాదు... లోకాలన్నిటిని చీకాకు పరచగలడని దేవతాదులు కలత చెందారు. అవతారరీత్యా ఉగ్రమూర్తే అయినా కరుణాంతరంగుడు. బిడ్డను దండించిన తండ్రి ఆ

# జయ





## సింహాచలం

శ్రీ వరాహ నృసింహుని దివ్యధామం సింహాచలం పుణ్యక్షేత్రం. విశాఖ నగరశివార్లలో లక్ష్మీసమేత సింహాద్రి అప్పన్న నిలయం. క్షేత్రపురాణం ప్రకారం, కృతయుగంలో హిరణ్యాక్ష హిరణ్యకశిప సోదరుల సంహరణ అనంతరం ఈ రెండు అవతరాలు (వరహా, నృసింహ) ఒకటిగా శాంత మూర్తిగా దర్శనభాగ్యం కలిగించాలన్న ప్రహ్లాదుడి కోరికను మన్నించిన స్వామి ఈ రూపంలో ప్రభవించారు.

*'గంగధార సమం తీర్థం క్షేత్రం సింహాద్రి న సమం నారసింహ సమోదేవో త్రైలోక్యే నాస్తి నిశ్చయః'* (సింహాద్రీశుడి సేవకోసం ఉద్భవించిన గంగధార లాంటి తీర్థం లేదు. నృసింహునికి సాటిదైవం త్రిలోకాలలోనూ లేదు. సింహాచలం లాంటి క్షేత్రం లేదని స్థల పురాణం పేర్కొంటోంది.

ఒకే విగ్రహంలో మానవ, సింహ, వరాహ

## కోరుకొండ

రాజమహేంద్రవరానికి సమీపంలోని కోరుకొండ వైష్ణవ దివ్యక్షేత్రం. శ్రీలక్ష్మీనర సింహ స్వామి ఇక్కడ వేంచేసి ఉన్నాడు. ఇక్కడ 120 మీటర్ల ఎత్తయిన కొండమీద ఉన్న రెండు ఆలయాలలో ఒకటి స్వయంభువు. రెండు ప్రతిష్ఠిత ఆలయం. ఈ ఆలయంలో శిల్ప సంపదపై దాడి జరిగినట్టు కనిపిస్తుంది.



## అంతర్వేది

అంతర్వేది సాగర సంగమ క్షేత్రం. స్థల పురాణం ప్రకారం, కృతయుగంలో వశిష్ఠమహర్షి అఖండ గోదావరిలోని ఒక పాయను సాగర సంగమం చేసి తపస్సు చేపట్టాడు. హిరణ్యాక్షుని కుమారుడు రక్త విలోచనుడు, విశ్వామిత్రుడి ప్రేరణతో వశిష్ఠుని సంతానాన్ని సంహరించాడు. పుత్ర వియోగంతో విలపిస్తున్న భార్య అరుంధతిని ఓదార్చిన ఆ మహర్షి, లక్ష్మీనరసింహస్వామిని ప్రార్థించగా, స్వామి అవతరించి ఆ రక్కసునితో తలపడ్డారు. ఆతని శరీరం నుంచి పడిన ప్రతి రక్తపు బొట్టు నుంచి ఒక్కొక్క రాక్షసుడు పుట్టుకు రాసాగాడు. ఆ అసురుడు ఈశ్వర వరప్రభావితు డిగా స్వామి దివ్యదృష్టితో గ్రహించాడు. ఆయన ఆదేశానుసారం మాయాశక్తి అశ్వరూఢాంబిక (ఈ ప్రాంతంలో గుర్రాలక్కగా ప్రసిద్ధి) నాలుక చాచి రక్కసుని రక్త బిందువులు నేలబడకుండా పీల్చడం మొదలు పెట్టింది అయితే రక్తపానం దుర్భరంగా ఉందని శక్తివేడగా, ఆ రక్తధారలను అంతర్వేది నుంచి తూర్పుగా ప్రవహింప చేసి, వైనతేయ గోదావరి శాఖలో కలిసేలా చేశాడు నరసింహుడు. అలా రక్తం ప్రవహించడంతో 'రక్తకుల్య' అని పేరు వచ్చిందని కథనం. ఆ యుద్ధంలో విజయుడైన స్వామి, వశిష్ఠుని అభ్యర్థనపై అక్కడే పశ్చిమాభి ముఖంగా అతరించాడు. భావి యుగాల ప్రజలు భీతులై తనను నిషేధిస్తారేమోనని 'రక్తతుల్య'లో శంకపాదచూపగా, స్వామి ఆ రక్త స్రవంతివార కూర్మరూపుడిగా అవతరించాడు. ఆ రక్తం జలమై జాజ్వరిల్లింది. స్వామి

తరువాత లాలించడం లాంటిదే ఆయన నైజమని ఆధ్యాత్మికవేత్తలు అంటారు.

'నృసింహావతారం త్రిమూర్త్యాత్మకం. పాదాల నుంచి నాభివరకు బ్రహ్మ రూపం, నాభి నుంచి కంఠంవరకు విష్ణురూపం, కంఠం నుంచి శిరస్సు వరకు రుద్ర స్వరూపంగా ఆధ్యాత్మికులు అభివర్ణించారు. మరో కోణంలో, ద్వియరూపాలు సాక్షాత్కరిస్తాయి. పాదాల నుంచి కంఠం వరకు నరత్వం, కంఠంపై భాగం సింహత్వం నిండి ఉంటుంది. 'నర' అంటే నరుడు (జీవుడు), 'సింహ' అంటే హింసించేది (నాశనం చేసేది) అని అర్థం. అంటే అజ్ఞానం, అహంకారాది జీవభావాలను నిర్మూలించేవాడు నరసింహుడు అని చెబుతారు. తెలుగు నేల నలుచెరగులూ నరసింహ ఆరాధన విస్తరించిందనడానికి విరివిగా గల నృసింహ ఆలయాలే నిదర్శనం. వాటిలో కొన్ని చోట్ల మూలవిరాట్‌గా, సాలిగ్రామాలుగా, ఆలయాల ఉప సన్నిధులుగా, గోడలు,స్తంభాలపై శిలారూపంగా దర్శనమిస్తాడు. ఆ దేవదేవుడి వైభవాన్ని స్థాలీపులాక న్యాయంగా స్మరించుకుంటే....

# జయ నృసింహ సర్వేశా...!!

రూపాలుండటం విశిష్టం. త్రిభంగ ముద్ర ఇది. లింగాకృతిలోనే దైవ దర్శన విశేష భాగ్యశీలత. స్వామిలోని జ్వలన ఉపశమనానికి అనువుగా చందనంతో పూత. నిజరూప దర్శనం సంవత్సరానికి పన్నెండు గంటలే! అదే చందన యాత్రోత్సవం. ప్రహ్లాదుడి అనంతరం స్వామికి అర్చనాదులు లేక స్వామిపై పుట్టవెలిసింది. అటుగా వెళుతున్న పురూరవ చక్రవర్తి విమానం అగిపోయింది. ఆ రాత్రి ఆయనకు స్వప్న సాక్షాత్కారం చేసిన స్వామి,తనను పుట్టనుంచి వెలికితీసి గంధం సమర్పించాలని, వల్మీకం నుంచి వెలికితీసిన రోజునే (వైశాఖ శుద్ధ తదియ) భక్తులకు తన నిజరూప దర్శనం కలుగ చేయాలని ఆదేశించారట. ఆ ప్రకారం, చక్రవర్తి సహస్ర కలశ గంగధారతో, పంచామృతా అభిషేకంతో స్వామిని వెలికిదీయించాడట. ఏడాది పొడవునా చందనలేపనంతో నిండి ఉండే ద్వయరూపుడు ఆ రోజు ('తదియ') పన్నెండు గంటల పాటు భక్తులకు నిజరూపంతో కనువిందుచేస్తారు.

కొండపై అడుగుపెట్టగానే సంపెంగ, పనస పరిమళాలు ముక్కుపుటాల్ని తాకుతాయి. ఈ దేవాలయం తూర్పు ముఖాన కాకుండా, పడమటి వైపు ఉంటుందంటే భావం – ఐశ్వర్యంతో పాటు విజయ ప్రదాయ సూచకం. గర్భగుడి ఎదుటి ప్రాకారంలో కప్పస్తంభం. కప్పాల చెల్లింపుల స్థలమే అనంతర కాల పరిభాషలో 'కప్పస్తంభం' అనే పేరు స్థిరపడిపోయింది. ఇది సంతాన గోపాల యంత్రంపై ప్రతిష్ఠితం కావడాన్నిబట్టి, దరి చేరితే కోరిక ఫలిస్తుందని గట్టి నమ్మకం. జల సమృద్ధి గల సింహపర్వత ప్రాంతాన చక్ర, గంగ, ఆకాశ, మాధవధారలున్నాయి. సింహగిరి దిగువన వరాహ పుష్కరిణిలో ఏటా తెప్పోత్సవం నిర్వహిస్తారు.

– జంధ్యాల శరత్‌బాబు



వారి పాదాల చెంత శిలారూప కూర్మాలకు నేటికి నిత్య పంచామృతాభిషేకాలు జరుగుతున్నాయి. ఆయన కల్యాణోత్సవాలలో భీష్మ ఏకాదశి నుంచి బహుళ పంచమి వరకు ఏదో ఒకరోజు సూర్యాస్తమయ వేళలో సూర్యకిరణాలు స్వామి పాదాలను తాకుతాయి.

బెండమూర్లంకకు చెందిన కొపనాతి కృష్ణయ్య శాలివాహన శకం 1745లో ఆలయ ప్రాకారం, మండపాదులు నిర్మించినట్లు శాసన ఆధారాలు ఉన్నాయి. 1884 వరకు పెద్దాపురం సంస్థాన ధీశుల పోషణలో ఉన్న అంతర్వేది ఆలయం బ్రిటిష్ వారి కాలంలో వారి అధీనంలోకి వెళ్లగా, వారు మొగల్తూరు రాజా కలిదిండి లక్ష్మీనరసింహ బహద్దూర్‌ను ధర్మకర్తగా నియమించారు. నేటికీ ఈ వంశీయులు అజమాయిషీలోనే ఉత్సవాలు జరుగుతున్నాయి.

– గోపరాజు జవాహర్ లాల్



# నారసింహ క్షేత్రాలు



## మంగళగిరి

కృష్ణానదీ తీరంలో గజాకారంలో గల మంగళగిరి కొండకు మంగళాచలం, మంగళశైలం, మంగళాద్రి, తోతాద్రి, ధర్మాద్రి, ముక్త్యాద్రి అనీ నామాంతరాలు ఉన్నాయి. మంగళాలు చేకూర్చే లక్ష్మీనరసింహుడు కొలువై ఉండడం వల్ల మంగళాద్రి, శ్రీలక్ష్మీదేవి తపో ప్రదేశం కనుక 'మంగళ'గిరి అని పేరు వచ్చిదని చెబుతారు. ఈ పర్వత గుహలోకి ప్రవేశించిన నముచి అనే దానవుడిని విష్ణువు నృసింహ రూపంలో సంహరించాడు. ఉగ్రరూపంలో ఉన్న ఆయనకు లక్ష్మీదేవి అమృతం సమర్పించి శాంతింప చేసిందని పురాణ గాథ. అమృతంలో సగం మాత్రమే స్వామి స్వీకరించి మిగిలినది బయటకు వదిలారట. కలియుగంలో సమర్పిస్తున్న పానకం ప్రసాదం కూడా ఆ కోవ కిందికే వస్తుంది. అలా 'శేష ప్రసాదం'ను భక్తులకు తీర్థంగా ఇస్తారు. కృతయుగంలో అమృతం, త్రేతాయుగంలో ఆవునెయ్యి, ద్వాపరంలో పాలు నివేదించేవారని స్థల పురాణం చెబుతోంది. ఈ క్షేత్రంలో కొండ దిగువన శ్రీరాజ్య లక్ష్మీ సమేత నరసింహస్వామి, ఎగువన శ్రీపానకాల స్వామి, గిరి శిఖరంపై గండాల నరసింహస్వామి ఆలయాలు ఉన్నాయి. గండాల నరసింహస్వామినే గండాల రాయుడు అనీ అంటారు. అనుకున్న కోరికలు తీరిన వారు గిరిశిఖరంపై పెద్ద ప్రమిదలో నూనె పోసి దీపం వెలిగిస్తారు.

పాండవులు అరణ్యవాస కాలంలో ఈ ప్రాంతాన్ని సందర్శించి రాజ్యలక్ష్మీ సమేత నృసింహ స్వామి ఏకశిలా విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు పురాణ కథనం. శ్రీరామచంద్రుడి ఆదేశం మేరకు భక్తాంజ నేయుడు ఇక్కడ క్షేత్రపాలకుడిగా స్థిరనివాసం ఏర్పరచుకున్నారని మరో గాథ.

కొండవీడును జయించిన శ్రీకృష్ణదేవరాయలు, అమాత్యుడు తిమ్మరుసు సహా మంగళాద్రినాథుడిని దర్శించి భూరి విరాళాలు ఇచ్చినట్లు శాసనం (విజయస్తంభం) చెబుతోంది. ఈ శాసనంలోని వివరాల ప్రకారం, మంగళగిరి పురాన్ని నృసింహ ఆలయానికి దానంగా ఇచ్చారు. కనుకనే దానభూమిని 'దేవభూమి' లేదా 'దేవస్థాన గ్రామం'గా పిలిచేవారు. విజయనగర సామ్రాజ్య సామంతుడు, అమరావతి పాలకుడు నాదెండ్ల తిమ్మయ్య 1516లో ఆలయంలో మండపం, తొమ్మిది కుంభాలు, మూడు అంతస్తుల గాలిగోపురం నిర్మించాడు సాధారణ శకం 1807లో రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు రాజగోపుర పునర్నిర్మాణం చేపట్టారు. దిగువ ఆలయానికి 153 అడుగుల ఎత్తు, 49 అడుగుల వెడల్పుతో 11 అంతస్తులు గాలిగోపురం నిర్మించారు. ఈ గోపురం పనులు రెండేళ్లకు పూర్తయిన తరువాత అది ఉత్తర దిశగా ఒరిగి ఉండడాన్ని గమనించి, గోపురానికి ఉత్తర భాగంలో కోనేరును తవ్వించి ఆ లోపాన్ని సరిచేశారు. దానినే 'చీకటి కోనేరు' అంటారు. 15వ శతాబ్దంలో తంజావూరు రాజులు స్వామివారికి ఓంకార నాదం వినిపించే దక్షిణావృత శంఖాన్ని సమర్పించారు. ఈ శంఖానికి వైకుంఠ ఏకాదశి నాడు ప్రత్యేక పూజాదికలు నిర్వహించి భక్తులకు తీర్థం ఇస్తారు.

## వేదాద్రి

పంచ నారసింహ క్షేత్రం వేదాద్రి ఆలయం ఉమ్మడి కృష్ణా జిల్లాలో కృష్ణవేణికి అభిముఖంగా ఉన్న కొండ మధ్య భాగంలో కొలువుదీరింది. ఇక్కడ జ్వాల, సాలగ్రామ, వీర, యోగానంద, లక్ష్మీ నరసింహులుగా ఐదు రూపాలలో అవతరించి యోగానంద నరసింహుడుగా పూజలు అందుకుంటున్నాడు. వేదాలు ఇక్కడ కొండల రూపంలో వెలియడం వల్ల వేదాద్రి అని ప్రాచుర్యం పొందిందని పురాణ కథనం. వేదాలను అపహరించిన సోమకాసురుడనే రాక్షసుడిని శ్రీహరి మత్స్యావతార రూపుడై సంహరించి, వాటిని రక్షించాడు. సంతసించిన వేదాలు, విష్ణువును తమ శిరోభాగన అవతరించాలని విన్నవించగా, తూర్పుభాగాన కొండపై నారసింహుడు వెలిశాడు. ఇక్కడ సుదీర్ఘకాలం తపస్సుచేసిన ఋష్యశృంగ మహర్షి, దశరథ మహారాజు సంకల్పించిన పుత్రకామేష్టి యాగం నిర్వహణకు బయలుదేరుతూ, లక్ష్మీ సహిత స్వామిని ప్రతిష్ఠించి కల్యాణోత్సవం జరిపించాడని ఐతిహ్యం. కృష్ణానది మధ్య భాగంలో నారసింహుడు సాలిగ్రామ రూపంలో ఆవిర్భవించాడు. రెడ్డి రాజులు



ఆలయ ప్రాకారాదులను నిర్మించారు. కవిత్రయంలో ఒకరు ఎర్రాప్రెగడ, శ్రీనాథ మహాకవి, వాగ్గేయకారుడు నారాయణ తీర్థులు వంటి వారు యోగానందుని దర్శించి, స్తోత్రాల, తరంగాలు రాశారు.

*With Best Compliments from*

# BHARATEEYA VIDYA KENDRAM

(Affiliated to Vidya Bharathi Akhila Bharateeya Siksha Samsthan, New Delhi)
#10-1-35, Vemana Marg, Beside Sampath Vinayak Temple, Visakhapatnam – 530003
Ph: 0891-2550727 | E-mail: bvkvsp@gmail.com

Educational Institutions run by **BHARATEEYA VIDYA KENDRAM**
Committed to the all-round development of the child by implementing Physical Education, Yoga, Music, Sanskrit, Moral & Spiritual Education besides regular curriculum.

## SALIENT FEATURES

- Running 35 Schools, 5 Colleges, Two Dance & Music Schools Spanning from Srikakulam to West Godavari Districts.
- Well trained and dedicated staff.
- Child Centered and activity based learning.
- Innovative Learning techniques through Digital Classes.
- Inculcating cultural, moral and spiritual values through education.
- Running Skill Development Centers for Tribal youth.
- Running free single teacher Schools Samskara Kendras in tribal, fishermen villages and rural areas.
- Special focus on Games and Sports in Schools & Colleges.
- Job Oriented Paramedical Vocational Courses-MLT (Medical Lab Technology) & MPHW (Multi Purpose Health Workers) after 10th class only at Visalakshi Nagar Campus, Vishakapatnam.

**Prof. G.NAGESHWAR RAO**
Chairman

**Sri V.R.SATYANARAYANA**
Secretary

# నారసింహ క్షేత్రాలు



## అహోబిలం

తిరుమల నుంచి శ్రీశైలం వరకు గల పర్వతపంక్తిలో తిరుమల కొండను ఆదిశేషుని శిరస్సుగాను, అహోబిలం మధ్యభాగంగానూ, శ్రీశైలంను తోక భాగంగాను చెబుతారు. ఓబులం, అహోబిలం, అహోబిలగిరి, అహోబలం, దిగువ తిరుపతి, గరుడాద్రి, వీరక్షేత్రం, నగరి,నిధి, తక్ష్యాద్రి, నరసింహతీర్థం, గరుడాచలం తదితర పేర్లు ఉన్నా 'అహోబిలం' పేరే ప్రాచుర్యంలోకి వచ్చింది. మహా బలపరాక్రమాలతో స్వామి బిలం(గుహలో)లో దర్శనం ఇవ్వడం వలన ఈ క్షేత్రానికి 'అహోబలం', 'అహోబిలం' అనే పేర్లు వచ్చాయని ప్రతీతి. దానవశ్రేష్ఠుడు హిరణ్యకశిపుడి సంహారార్థం ఆవిర్భవించిన మహోగ్ర నరసింహమూర్తిని చూచి భీతాశ్చర్యాలకు లోనైన బ్రహ్మరుద్ర ఇంద్రాది దేవాదులు, గంధర్వ, యక్ష, కిన్నెర, కింపురుషులు, ప్రజాపతులు, రుషులు తదితరులు 'అహోవీర్యం అహోశౌర్యం అహో బాహు పరాక్రమం/నారసింహం పరందైవం అహోబిలం మహాబలం'అని శ్లాఘించారట. కాలక్రమంలో అది 'అహోబిలం'గా మారిందంటారు. మరో కథనం ప్రకారం, గరుత్మంతుడి ఘోర తపస్సుకు ప్రసన్నుడైన నరసింహుడు గుహ(బిలం)లో దర్శనమివ్వడంతో 'అహోబిలం' అనే పేరు వచ్చింది. దివిజ గంగ 'భవనాశిని'గా భువికిదిగి వచ్చి నృసింహుని పాదాలు కడుగుతూ ప్రవహిస్తోంది. ఇది భవరోగాలకు దివ్యౌషధమని, ఈ జలాలలో స్నానమాడి తనను సేవించుకున్నవారికి సకల పుణ్యాలు, సమకూరుతాయని సాక్షాత్తు స్వామివారే అనుగ్రహించారని పురాణవాక్కు. ఈ శ్రీక్షేత్రంలో ఎగువన ఉగ్ర నరసింహ, దిగువున ప్రహ్లాద వరద నరసింహ ఆలయాలు ఉన్నాయి.

**'జ్వాలాహోబిల మాలోల క్రోడాకారంజ భార్గవ:**
**యోగానంద ఛ్చత్రవట పావనానవమూర్తయ:'** అనే శ్లోకం ఎగువ అహోబిలంలోని నవ నార సింహ క్షేత్రాలను (జ్వాలా, అహోబిల, మాలోల, వరహా, కారంజ, భార్గవ, యోగానంద, ఛత్రవట,పావన నృసింహులు) తెలియ చెబుతోంది. అమ్మవారు కొండపై చెంచులక్ష్మిగా,దిగువన అమృతవల్లిగా దర్శనం ఇస్తారు. స్వామి కానుగ వృక్షం కింద కొలువై ఉన్నందున కారంజ నరసింహుడు అని పేరున వ్యవహరిస్తారు. హిరణ్యకశిపుడి వధకు స్తంభం నుంచి ఉద్భవించిన నరసింహరూపుడు ఒక పాదం అహోబిలంలో, మరో పాదం పెన్నాహోబిలంలో (అనంతపురానికి సుమారు 22 కి.మీ.దూరంలోని కొండపై) మోపి హిరణ్యకశిపుడిని సంహరించాడని స్థలపురాణం.

ఈ క్షేత్రాన్ని పురాణపురుషులు పరశురామ, రామలక్ష్మణులు, బలరామ శ్రీకృష్ణార్జునులు, త్రిమతాచార్యులు శంకర,రామానుజ. మధ్వాచార్యులు సందర్శించి స్వామిని అర్చించారని ఐతిహ్యం.

## ఖాద్రి

అనంతపురం జిల్లాలోని 'ఖాద్రి' క్షేత్రం కదిరిగా నామాంతరం చెందింది. 'ఖా'అంటే విష్ణు పాదం, 'అద్రి' అంటే పర్వతం అని, విష్ణువు పాదం మోపిన ప్రాంతం కనుక 'ఖాద్రి' క్షేత్రమై,అనంతరం వ్యవహారంలో కదిరిగా నామాంతరం చెందిందని చెబుతారు. ఇక్కడి స్వామివారు ప్రహ్లాద సమేతంగా దర్శనమిస్తూ, 'ప్రహ్లాద వరద నృసింహుడి'గా పూజలందుకుంటున్నారు. హిరణ్యకశివుని తునాతునకలు చేసినట్లు అష్టబాహువులతో స్వామివారు దర్శనమిస్తారు. భృగుతీర్థం (భృగువ వల్ల ఆ పేరు వచ్చింది) వద్ద తపస్సు చేసుకుంటున్న భృగుమహర్షికి స్వామి వారు తమ ఉనికిని చాటగా, ఆ మహర్షి వసంతరుతువులో ఆయన విగ్రహాన్ని వెలికి తీసి ప్రతిష్ఠించి 'వసంతవల్లభులు'గా నామకరణం చేశారని మరో కథనం. మూలవిరాట్‌కు అభిషేకానంతరం విగ్రహం వక్షస్థలం నుంచి స్వేదజలాన్ని భక్తులు తీర్థంగా స్వీకరిస్తారు. ప్రహ్లాదుడు సహా దేవతలు శ్రీహరిని స్తుతించడం వల్ల దీనికి 'స్తోత్రాద్రి' అని పేరు వచ్చింది. దీనినే కదిరికొండ అంటారు. నరసింహుడు ఆగ్రహావేశాలతో ఆ ప్రాంతానికి వచ్చి అక్కడి క్రూర జంతువులను వేటాడంతో వేటరాయుడిగా ప్రసిద్ధులయ్యారని, అదే జనవ్యవహారంలో బేట్రాయుడిగా మారిందని చెబుతారు. ఈయనకే 'కాటమరాయుడు' అని మరో పేరు. 'కాటమ' అంటే అడవి, 'రాయుడు'అంటే అధిపతి అని, అడవికి అధిపతి మృగరాజు (సింహం). 'ఖాద్రి' (చంద్ర) చెట్టు మూలాల్లో స్వయంభూవుగా వెలిశాడు. వేదారణ్యమైన ఈ ప్రాంతంలో ఖదిరి చెట్లు ఎక్కువగా ఉన్నందున ఆ పేరు వచ్చిందట. చెన్నకేశవ స్వామి ఇక్కడి క్షేత్రపాలకుడు. ఇక్కడి స్వామి వారి పుష్కరిణిని 'భృగుతీర్థం' అని వ్యవహరిస్తారు. ఇది కాకుండా,





ఈ క్షేత్రం చుట్టుపక్కల వ్యాస,పాండవ, కుంతీ, ద్రౌపది తీర్థాలు ఉన్నాయి. ఈ ఆలయ నిర్మాణం మూడు దశలలో జరిగిందని చారిత్రక ఆధారాలను బట్టి తెలుస్తోంది. బుక్కరాయలు పనుపు కుమారుడు కంపరాయలు 1353వ సంవత్సరంలో మొదటి దశ నిర్మాణం పూర్తిచేయగా, 1386–1418 మధ్య కాలంలో హరిహరరాయలు రెండవ దశ, 1509–1529 మధ్య కాలంలో శ్రీకృష్ణదేవరాయలు మూడవ దశ పనులు చేసినట్లు చరిత్ర చెబుతోంది.


చరిత్రలో.. ఫ్యాషన్ మైలురాయి..
కంప్లీట్ ఫ్యామిలీ
ఫ్యాషన్ మాల్..
మాంగళ్య
షాపింగ్ మాల్
Women | Men | Kids
• TELANGANA
• ANDHRA PRADESH
SATYAM
COMPUTER EDUCATION
21 YEARS OF Excellence
COURSES OFFERED
PGDCA | CPCS | DTP | TALLY
HARDWARE | PHOTOSHOP | C, C++
JAVA ORACLE | TESTING TOOLS | AUTOCAD
GRAPHIC DESIGNING | ETHICAL HACKING
Ganta Ravi Kumar
Founder & Chairman
Hind Ratan Young Entrepreneur Awardee
Golden Oak
SCHOOL
Nursery to Grade X
ADMISSIONS OPEN
Regd. Office: # 8-9-144, JPN Road, Warangal, Telangana - 506 002, India.
Ph : 0870-2440465, e-mail: info@satyamskills.com | website : www.satyamskills.com
Our Group of COMPANIES
SATYAM
Golden Oak SCHOOL
SUN Skills
AGK
Br.1 - Warangal : 7396177044 | Br.2 - Nainnagar : 9059981526 | Br.3 - Subedari : 7396966225 | Br.4 - Kishanpura : 8522834072 | Br.5 - MG Road : 8008055532
Br.6 - Mahabubabad : 9000570985 | Br.7 - Karimnagar : 9000022733 | Br.8 - Vavilalapally : 8008202340 | Br.9 - Mancherial : 9100530536

# నారసింహ క్షేత్రాలు



## యాదాద్రి


మహాజ్ఞాని విభాండకుడి మనవడు (రుష్యశృంగుడికి కుమారుడు) యాదరుషి కృతయుగంలో ప్రహ్లాదుడిని మాదిరిగానే పరమ విష్ణుభక్తుడు. నృసింహావతారం దర్శనంపై మక్కువ కలిగి, ఆయన సాక్షాత్కారం కోసం అడవిదారి పట్టాడు. అక్కడి కొండజాతి వారు ఆయనను పట్టి క్షుద్రదేవతలకు బలి ఇచ్చేందుకు ప్రయత్నిస్తుండగా, స్వామి తరపున సుదర్శన చక్రం వచ్చి కాపాడుతుంది. ఈ క్షేత్రం చుట్టూ సుదర్శనుడు రక్షావలయాన్ని నిర్మించాడని ఆస్తికుల విశ్వాసం. హనుమంతుడి సలహా మేరకు యాదరుషి చేసిన తపస్సుకు మెచ్చి నృసింహుడు ప్రత్యక్షమవుతాడు. అయితే ఆయన ఉగ్రరూపాన్ని దర్శించలేక భీతిల్లుతుండగా స్వామివారు శ్రీలక్ష్మీదేవి సమేతంగా దర్శనమిస్తారు. తనను కటాక్షించిన స్థలం(గుహలో)లోనే సామాన్య భక్తులనూ అనుగ్రహించాలని కోరతాడు. దానిని మన్నించి జ్వాల, గండభేరుండ, యోగానంద, ఉగ్రనరసింహ, శ్రీ లక్ష్మీ నృసింహ స్వామిగా సాక్షాత్కరించారు. వీరిలో జ్వాలా నృసింహుడు, యోగానంద, లక్ష్మీనృసింహులు కొండగుహలో కొలువుదీరగా, గండభేరుండ స్వామి క్షేత్రపాలకుడైన ఆంజనేయుడితో కలిసి ఉంటారు.

ఈ పర్వతం సింహాకృతిగా కనిపిస్తుంది. దట్టమైన అడవితో నిండి, నిర్మానుష్య ప్రాంతంలో వెలసిన స్వామి 'నేను గుట్టమీద ఉన్నాను. నిత్యపూజలకు ఏర్పాటు చేయించు' అని భగవానుడు గ్రామాధికారిని స్వప్నంలో ఆదేశించారట. ఈ ఆలయానికి సంబంధించి ప్రచారంలో ఉన్న మరో కథనం ప్రకారం, ఈ గుట్టకు రెండు మైళ్ల దూరంలో స్వామివారు వెలిశారు. దానినే పాత నృసింహాలయంగా వ్యవహరిస్తారు.

ఈ క్షేత్రాన్ని ఎందరో రాజులు దర్శించుకున్నట్లు చారిత్రకాధారాలు ఉన్నాయి. పశ్చిమ చాళుక్య రాజు త్రిభువనమల్లుడు క్రీ.శ. 1148లో యాదాద్రీశుని సేవించు కున్నట్లు భువనగిరి దుర్గంలోని శాసనం ద్వారా తెలుస్తోంది. కాకతీయ గణపతి దేవుడు, విజయనగర చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు స్వామి వారిని దర్శించుకున్నారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గోదావరి నదీ తీరాన గల పుణ్యక్షేత్రం ధర్మపురి హరిహరక్షేత్రం. ప్రశాంత గోదావరీ తీరంలో లక్ష్మీసమేత నృసింహుడు సాలగ్రామ రూపంలో పద్మాసనం, కోరమీసాలతో దర్శనమిస్తాడు. పూర్వం ధర్మవర్మ అనే రాజు ధర్మవర్తిగా పాలన చేసినందున ఈ క్షేత్రానికి ఆ పేరు వచ్చిందట. దీనిని బౌద్ధ భిక్షకులు 'దమ్మపురి' అని వ్యవహరిస్తారు. గౌతమి మహర్షి తెచ్చినందున గౌతమి అని, గోహత్యా పాతకాన్ని పోగొట్టింది కనుక గోదావరి అని ఇక్కడి గోదావరిని వ్యవహరిస్తారు.

శ్రీరామచంద్రుడు రామలింగేశ్వర స్వామిని ప్రతిష్ఠించారని ఐతిహ్యం. ఇది భువనేశ్వర్‌లోని లింగ రామేశ్వరాలయాన్ని పోలి ఉంటుంది. ఇక్కడే మరో ఆలయంలో ఉగ్రరూపుడైన నృసింహుని విగ్రహమూ ఉంది. ఆలయ ప్రాంగణంలో శ్రీనివాసుడు, వేణుగోపాలస్వామి, ఆంజనేయ ఉపాలయాలు కొలువుతీరాయి. అరుదైన బ్రహ్మ ఆలయం కూడా ఇక్కడ నెలకొంది. ధర్మపురి



## ధర్మపురి

సందర్శనంతో 'యమపురి' దూరమని నానుడి. యమధర్మ రాజుకు ఆలయం ఉండడం, నిత్యపూజాదికాలు నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత. దీపావళి తరువాతి విదియ (కార్తిక శుక్ల విదియ) నాడు ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఆనాడు ఆయనను సందర్శిస్తే కష్టాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. యమ ధర్మరాజును దర్శించుకున్న తరువాతనే లక్ష్మీనృసింహుడిని దర్శించుకోవడం ఆనవాయితీ. ఇక్కడి 'యమ గండదీపం' వెలిగించడం వల్ల ఆకస్మిక మృత్యువు సంభవించదని భక్తుల నమ్మకం. పితృకార్యాలు, కుజదోష నివారణకు ఈ క్షేత్రం ప్రసిద్ధి.

కుజదోషస్థులు లక్ష్మీసమేత నృసింహుడికి కల్యాణం జరిస్తారు. ఇక్కడి కోనేరును 'బ్రహ్మ పుష్కరిణి', లేదా 'వరాహతీర్థం' అంటారు. ఇతర క్షేత్రాలలో భక్తులు పుష్కరిణిలో స్నానం చేయడం సాధారణం కాగా, ధర్మపురిలో ఆ అవకాశం, అనుమతి ఉండదు. ఇది కేవలం స్వామివారికి ఉద్దేశించినది కావడం ప్రత్యేకత. భక్తులు గోదావరిలోనే స్నానాలు ఆచరిస్తారు. గోదావరి తీరంలో దత్తాత్రేయ ఆలయం దర్శనమిస్తుంది.



## పెంచలకోన

నెల్లూరు జిల్లాలోని పెంచలకోనలో వెలిసిన శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామిగా ఆరాధనలు అందుకుంటున్నారు. తూర్పు కనుమలలో భాగమైన వెలిగొండ అటవీ ప్రాంతంలో స్వామివారు అమ్మవారిని పెనవేసుకొని శిలారూపంలో స్వయంభూవుగా దర్శనమివ్వడం వల్ల ఆ పేరు వచ్చిందని చెబుతారు. ఆ అటవీప్రాంతం అరుదైన వృక్ష జాతులకు, జీవవైవిధ్యానికి, వనమూలికా సంపదకు, ప్రకృతి రమణీయతకు నెలవు. అమ్మవారిని వివాహం చేసుకునే సమయంలో 'ఆ ప్రాంతంలోని వారికి జంతువులు, క్రిమికీటకాదుల వల్ల ఎలాంటి హాని కలగదు' అని చెంచురాజుకు కన్యాశుల్కంగా వరం ఇచ్చారు. ఆ వరం మహిమతో స్థానికులు యథేచ్ఛగా సంచరిస్తారని, ప్రకృతిని ఆస్వాదిస్తూ, కటిక నేలపై పడుకున్నా క్రిమికీటకాదులు సంచరిస్తున్నప్పటికీ ఎలాంటి హాని చేయవని చెబుతారు. స్వామి వారి వెనుకభాగాన ఉన్న పర్వత సానువుల నుంచి జారిపడే జలపాతాలు ఆహ్లాద పరుస్తాయి.

– రామాచంద్ర రామానుజ

*With Best Compliments from :*

# GOKUL & CO.

Distributors for : **TIDE WATER OIL CO. (I) LTD.,**

Veedol
ENGINE OILS

ENEOS

Plot No : 3, Phase II, Auto Nagar, **Nellore** - 524 004
Ph : 0861 - 2366037, 2366048.
e-mail : gokulco@yahoo.co.in

**Branch Office :**

6-11-E-20, MRSM Complex, NH-7,
Bypass Road, Ananthapur.

భారతదేశంలోని అత్యంత పురాతన దేవాలయాలలో ఒకటి, యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాలలో ఒకటిగా గుర్తించబడిన ఆలయం హంపీలోని విరూపాక్షాలయం. హంపీకి పంపా క్షేత్రం, కిష్కింధ క్షేత్రం, భాస్కర క్షేత్రం అని కూడా పేర్లున్నాయి.

**ఆలయ చరిత్ర ఇదీ...**

యాభై మీటర్ల ఎత్తైన తూర్పు గాలి గోపురం విరూపాక్ష దేవాలయంలోకి సమున్నతమైన స్వాగతం పలుకుతుంది. ఆలయంలో ప్రధాన దేవత విరూపాక్షుడు (పరమేశ్వరుడు) అయితే పంపదేవి ఆలయం, భువనేశ్వరి దేవి ఆలయం ప్రధాన ఆలయంతో అనుసంధానించి ఉంటాయి. విజయనగర సామ్రాజ్యానికి పూర్వం నుంచే ఈ విరూపాక్ష దేవాలయం ఉన్నట్లు శిలాశాసనాలు తెలియజేస్తున్నాయి. చరిత్రకారులు దీనిని 10-12 శతాబ్దాలకు చెంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. చారిత్రక ఆధారాల ప్రకారం, ప్రధాన ఆలయాన్ని చాళుక్యులు హొయసలులు మార్పులు చేసారు, అయితే విజయ నగర రాజుల పతనం తరువాత, దండయాత్రల వలన 16వ శతాబ్దానికి వచ్చేసరికి హంపి నగరంలోని అత్యద్భుత శిల్ప సౌందర్యం నాశనం అయినప్పటికీ ఆలయంలో దేవునికి ధూపదీప నైవేద్యాలు మాత్రం నిరంతరాయంగా కొనసాగాయి. 19వ శతాబ్దం ప్రారంభంలో ఈ దేవాలయం పైకప్పు మీద ఉండే పై చిత్రాలకి, తూర్పు, ఉత్తర గోపురాలకీ జీర్ణోద్ధరణ జరిగినట్లు చరిత్ర చెబుతోంది.


**ఆలయం ఇలా ఉంటుంది...**

ఈ ఆలయానికి 3 ప్రాకారాలు ఉన్నాయి. 9 ఖానాలతో 50 మీటర్ల ఎత్తులో ఉన్న తూర్పు గోపురంలోని రెండు ఖానాలు రాతితో నిర్మించబడ్డాయి. మిగిలిన 7 ఖానాలు ఇటుకతో నిర్మించబడ్డాయి. తూర్పు ముఖంగా, విరూపాక్షాలయంలో పదకొండు అంతస్తుల ఎత్తైన ప్రధాన రాజగోపురం ఉంది. ఈ రాజగోపురంపై స్త్రీ పురుషుల, జంతువుల శిల్పాలనేకం అగుపిస్తాయి. గోపురద్వారం లోపల ఒక పక్క మూడు తలల నంది, ఇంకొక పక్క ఒక చిన్న నంది ఉన్నాయి. వీటికి ఎదురుగా మరో గోపురమున్నది. ఈ రెండో గోపురం మొదటి దానికన్నా చిన్నది. శ్రీ కృష్ణదేవరాయల వారు నిర్మించినందున దీనిని రాయల గోపురం అని కూడా అంటారు. ఈ ద్వారం తర్వాత ఉన్నదే రెండో ఆవరణం. ఇందులో మధ్యన - ముఖమంటపం, దాని తర్వాత గర్భగుడి ఉన్నాయి. గర్భగుడి చుట్టూ పాతాళేశ్వర, ముక్తి నరసింహ, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వంటి దేవతల ఉపాలయాలున్నాయి. విరూపాక్ష స్వామి వారికి పంపాపతి అనే మరొక పేరుంది. పూర్వం పంపానదిగా పిలువబడినదే ఈ నాటి తుంగభద్ర నది. త్రికాల పూజలు జరిగే ఈ ఆలయంలో దీపస్తంభం, ధ్వజస్తంభం, నాలుగు కాళ్ల మంటపం ఉన్నాయి. నాలుగు కాళ్ల మంటపంలో, మూడు' నందులున్నాయి. తర్వాత ముఖమంటపం ఉంది. ముఖ మంటపంలోనికి ఎక్కేమెట్ల పక్కన ఒక శిలాశాసనం పురాతన తెలుగులో రెండువైపులా చెక్కి ఉన్నది. ముఖమంటపం అనేక స్తంభాలతో, వాటిపై అతి సుందర శిల్పాలతో మలచబడి ఉన్నది. పై కప్పుకు సున్నంతో తాపడం చేసి అందులో రంగులతో పులిలాంటి వింత జంతువుల చిత్రాలు చిత్రించి ఉన్నాయి. కాలక్రమేణా చాలా చిత్రాలు చాలావరకు వెలిసి పోయినా ఇంకా కొంత మిగిలి ఉన్నాయి. ముఖమండపంలో నుండి గర్భగుడి లోనికి దారి లేదు. ఉగ్రరూపుడైన స్వామి వారికి ఎదురుగా వెళ్లకూడదనే నియమాన్ని అనుసరించి స్వామి దర్శనానికి భక్తులు వెళ్ళడానికి గర్భగుడికిరు వైపులా మెట్లదారి ఉంది. గర్భాలయానికి ఇరువైపులా గల గదులలో స్వామివారి ఉత్సవ విగ్రహాలున్నాయి.

గర్భగుడికి కుడిప్రక్కన కొంత ఎత్తులో స్వామి వారి బంగారు రత్న ఖచిత కిరీటం చిత్రపటం ఉంది. ఈ కిరీటాన్ని శ్రీ కృష్ణదేవరాయల వారు చేయించాడు. ప్రస్తుతం ఆ కిరీటం ప్రభుత్వ ఖజానాలో భద్రపరచబడి ఉన్నది. ఉత్సవాల సందర్భాలలో మాత్రమే ఆ కిరీటాన్ని అలంకరిస్తారు.

గర్భాలయానికి వెనుక బయటకు వెళ్లడానికి మెట్లదారి ఉన్నది. అక్కడ పదిమెట్లు ఎక్కగానే కుడివైపు ఒక చీకటి గది... ఆ గదికి తూర్పు వైపు 7 అడుగుల ఎత్తులో రంధ్రం ఉంది. అందులో నుండి వెలుతురు వచ్చి ఎదురుగా ఉన్న గోడపై పడి బయట ఉన్న రాజ గోపురం నీడ తలకిందులుగా చాలా స్పష్టంగా కనిపిస్తుంది. దానికి ఎదురుగా ఒక తెల్లని వస్త్రాన్ని అడ్డం పెడితే దానిమీద కూడా గోపురం ప్రతిబింబం కనిపిస్తుంది. అది మహాద్భుతం... చిత్రం ఏమిటంటే... అవి సూర్య కిరణాలు కాదు, కేవలం వెలుతురుమాత్రమే. ఈ వింత వెలుతురు ఉన్నంత సేపు మాత్రమే ఉంటుంది. ఈ మహాద్భుతాన్ని చూసిన వారందరూ కళ్లింత చేసుకోవల్సిందే. తుంగభద్ర నది నుంచి ఒక చిన్న





నీటి ప్రవాహం ఆలయంలోకి ప్రవేశించి ఆలయ వంటగదికి నీటిని అందించి బయటి ప్రాకారం ద్వారా బయటకు వెళ్తుంది.

విరూపాక్ష దేవాలయం దగ్గరలో 15 అడుగుల ఎత్తున్న గణపతి విగ్రహం ఉన్నది. ఈ విగ్రహం పైభాగంలో శనగలవలే బుడిపెలతో కూడుకొని ఉంటుంది. దీనిని శనగలరాయి గణపతి అని అంటారు. దీనికి సమీపంలోనే వేరొక విగ్రహం అతి చిన్న చిన్న బుడిపెలతో కూడుకొని 10 అడుగుల ఎత్తులో ఉంటుంది. దీనిని ఆవాల రాయి గణపతిగా పిలుస్తారు. ఈ నగరం చుట్టుప్రక్కల చాలా చిన్న చిన్న దేవాలయాలు ఉన్నాయి.

ఈ ప్రాంతమే రామాయణంలో సుగ్రీవుడు నివసించిన కిష్కింద అని. తన సోదరుడైన వాలి నుండి తప్పించుకోవడానికి సుగ్రీవుడు ఇక్కడే ఒక గుహలో నివసించే వాడని, రామచంద్రమూర్తి సుగ్రీవుడిని ఇక్కడే కలిసాడని స్థలపురాణం. ఇక్కడ ఆంజనేయుని ఆలయం, అంజనీదేవి, కేసరిల గుహలు ఉండేవని చెబుతారు. గర్భగుడికి వెనుక ఉన్న ద్వారం గుండా బయటకు వెళితే అక్కడ శ్రీ విద్యారణ్య స్వామివారి మఠం, ఆలయం ఉన్నది. ఈ విద్యారణ్యస్వామి వారే' విజయనగర సామ్రాజ్య నిర్మాణకర్త.

విరూపాక్షాలయానికి పక్కనే ఒక చిన్నగుట్టపై అనేక ఆలయాలు కనిపిస్తాయి.

**హేమకుటం:** రాజగోపురం వైపు నుండి వెళితే అక్కడ కోట ద్వారంలా కనిపిస్తుంది. అదే హేమకుటానికి ద్వారం. ఈ హేమకూటంలోని త్రికూటాలయాలు పిరమిడ్ ఆకారంలో ఉన్న రాతి కట్టడాలే. ఏ ఆలయంలోనూ విగ్రహం గానీ, శివలింగంగానీ కనిపించవు.

### హంపి కృష్ణుడూ ఇక్కడ ప్రసిద్ధుడే!

పాలబుగ్గల కృష్ణుడు కొలువైన
హంపీ బాలకృష్ణాలయం...

హంపి పేరు వినగానే మనకు విరూపాక్షాలయమే గుర్తొస్తుంది. అయితే, హంపీలో విరూపాక్షాలయంతో బాటు బాలకృష్ణుడి గుడి కూడా ఉంది. ఈ ఆలయాన్ని అలనాటి విజయనగర సామ్రాజ్యాధీశుడు శ్రీకృష్ణదేవరాయలు యుద్ధంలో సాధించిన విజయానికి ప్రతీకగా స్వయంగా దగ్గరుండి మరీ ఎంతో శ్రద్ధాభక్తులతో కట్టించాడని ప్రతీతి. ముద్దులొలికే మోముతో ఉంటాడు బాలకృష్ణుడు. 15వ శతాబ్దానికి

# అత్యంత పురాతన ఆలయాలు విరూపాక్ష, హంపి





చెందిన సువిశాలమైన, సుందరమైన ఈ ఆలయాన్ని ప్రపంచ వారసత్వ, చారిత్రక సంపదగా యూనెస్కో గుర్తించింది. కృష్ణాష్టమి సందర్భంగా ఈ ఆలయంలో ప్రతి ఏటా అత్యంత వైభవంగా వేడుకలు, ఉత్సవాలు జరుగుతాయి.

ఎత్తైన ప్రాకారాలు, ఆ ప్రాకారాలపై అత్యద్భు తంగా చెక్కిన పౌరాణిక శిల్పాలు ఈ ఆలయ ప్రత్యేకత. ఈ ఆలయం అంతరాళం, గర్భగృహం, అర్థమంటపం లేదా ప్రదక్షిణ మంటపం, ముక్తి మంటపం లేదా రంగమంటపం అని నాలుగైదు విభాగాలుగా ఉంటుంది. ఆలయానికి తూర్పుదిశగా ఉన్న మంటపానికే రంగమంటపమని పేరు. అత్యున్న తమైన ప్రాకారాలున్న ఈ రంగమంటపంలోనే అమ్మవారు కొలువుదీరి ఉంటారు. దక్షిణదిక్కుగా అందమైన అరటితోట. ఆ తర్వాత ఓ రాతి ఉద్యానం. వీటన్నింటినీ కలుపుతూ ఒక కొలను. అయితే, ఆ కొలనులో నీరుండక పోవడం వల్ల అది వాడకంలో లేదు. ఒక పశ్చిమానికి వెళితే దీర్ఘ చతురస్రాకారపు భవంతి. ఒకప్పుడు అది అతి పెద్ద ధాన్యపు గాదె, దానిని ఆనుకుని సువిశాలమైన వంటశాల ఉండేది. చిత్రమేమిటంటే, ఆ భవంతి మహమ్మదీయ కట్టడాన్ని తలపిస్తుంది. దాని వెనకాలకు వెళితే ఇరుకుగా ఉండే మెట్లు. ఆ మెట్లెక్కితే ఆలయం పై భాగానికి చేరుకోవచ్చు. అక్కడ నిలబడి చూస్తే, అందమైన చిత్రాన్ని చూడవచ్చు. ఇక సభామంటపంలోనికి అడుగిడితే... అక్కడి లోపలి నాలుగు గోడలపైనా చెక్కిన బాలకృష్ణుడు, హనుమంతుడు, కాళీయమర్దనం చేస్తున్న కృష్ణుడు, శ్రీ మహావిష్ణువు దశావతారాల చిత్రాలు సజీవంగా

ఎత్తైన ప్రాకారాలు, ఆ ప్రాకారాలపై అత్యద్భు తంగా చెక్కిన పౌరాణిక శిల్పాలు ఈ ఆలయ ప్రత్యేకత. ఈ ఆలయం అంతరాళం, గర్భగృహం, అర్థమంటపం లేదా ప్రదక్షిణ మంటపం, ముక్తి మంటపం లేదా రంగమంటపం అని నాలుగైదు విభాగాలుగా ఉంటుంది. ఆలయానికి తూర్పుదిశగా ఉన్న మంటపానికే రంగమంటపమని పేరు. అత్యున్న తమైన ప్రాకారాలున్న ఈ రంగమంటపంలోనే అమ్మవారు కొలువుదీరి ఉంటారు.

కనిపిస్తుంటాయి. అంతరాలయం గోడలపైన కూడా సింహతలాటాలు, వాద్యగాళ్ల బొమ్మలు కనువిందు చేస్తుంటాయి.

విచిత్రం ఏమిటంటే, బాలకృష్ణాలయంలో బాలకృష్ణుడి విగ్రహం ఉండదు. ఒకప్పుడు ఉండేది కానీ, మహమ్మదీయుల దండయాత్రలలో నాశనం అవుతుందన్న ఉద్దేశంతో చిన్నికృష్ణుడి విగ్రహాన్ని తీసి వేరేచోట భద్రంగా చేయగా, ఇప్పుడది చెన్నైలోని నేషనల్ మ్యూజియంలో ఉంది. కృష్ణుడి విగ్రహం లేదు కదా, ఇంకేముందక్కడ చూడటానికి? అనే సందేహం రావచ్చు... అయితే, ఆలయంలోని శిల్పసంపదను, ఆలయం నిర్మాణాన్ని తప్పకుండా చూసి తీరవలసిందే. ఉత్సవ విగ్రహాలకే పూజలు నిర్వహిస్తున్నారు.

బాలకృష్ణాలయంలోకి అడుగు పెట్టడానికి ఏ విధమైన రుసుమూ వసూలు చేయరు. అంతేకాదు, ఆలయం లోపల కానీ, వెలుపల కానీ మనం ఎన్ని ఫొటోలైనా తీసుకోవచ్చు. మనల్ని ఎవరూ అభ్యంతర పెట్టరు.

హంపీలో చూడదగ్గ ఇతర ప్రదేశాలు: విరూపాక్ష దేవాలయం, విరూపాక్ష గుహలు, కడలేకలులో ఏకశిలతో నిర్మించిన భారీ గణేశుని విగ్రహం, శశివేకలులో ఉదరానికి మొలతాడులా సర్పాన్ని చుట్టుకుని ఉన్న ఎనిమిదడుగుల గణేశుని విగ్రహం, హజార రామాలయం, పట్టాభిరామాలయం, కమల్ మహల్, హంపీబజార్... ఒకనాడు విజయనగర రాజుల కాలంలో రత్నాలు, అమూల్యాభరణాలను రాశులు పోసి విక్రయించిన వీధి ఇది. ఇప్పుడు ఈ వీధిలో కృత్రిమమైన నగలు, రంగురాళ్ల అమ్ముతున్నారు. అచ్యుతరాయాలయం: పూర్తిగా విజయనగర కళారీతిలో నిర్మించిన ఈ ఆలయంలో విష్ణ్వాంశ స్వరూపుడైన తిరువేంగళనాథుని విగ్రహాన్ని సందర్శించుకోవచ్చు. ఇంకా 900 ఏళ్ల క్రితం నాటి చంద్రమౌళీశ్వరాలయం తప్పక సందర్శనీయమైనది. గగన్ మహల్, ఆర్కియాలజికల్ మ్యూజియం కూడా చూడదగ్గ ప్రదేశాలు.

**ఎలా వెళ్లాలి?**

బెంగళూరు నుంచి హోస్పేటకు ఆర్టీసీ బస్సులున్నాయి. రైళ్లున్నాయి. హోస్పేట నుంచి హంపీ 12 కిలోమీటర్ల దూరంలోని హంపీ చేరుకోవడానికి ప్రైవేటు ఆటోలు, ట్యాక్సీలు, ఇతర ప్రైవేటు వాహనాలు ఉన్నాయి.

**– డి.వి.ఆర్. భాస్కర్**

# ARUN KAPITAL NETWORKS

**BUILDING RELIABLE IT SOLUTIONS**

www.akn.co.in

Arun Kapital Networks (AKN) is an ISO 9001:2015 certified company started in 2002 in Hyderabad as a Networking, Surveillance and Security system, System integrator with a mission to deliver proven technology solutions with tireless customer service.

We do "DESIGN, SUPPLY & SERVICE FOR INTEGRATION, COMMISSIONING & MAINTENANCE FOR IT NETWORKING, SECURITY, SURVEILLANCE, ACCESS CONTROL & BUILDING MANAGEMENT SYSTEMS".

Over the past several years, we have adopted several technology practices and services which have strengthened our service focus and expanded our traditional systems integration business.

**Corporate Office :** 8-2-334/K/1, Flat No. 101, 1st Floor Aditya Court Road No. 5, Banjara Hills, Hyderabad - 500034. Tel: 040-23549837, 23549838, E-mail: info@akn.co.in, Website: www.akn.co.in

**Branch** : # 21/11/68A, Railway Society Colony, Madhura Nagar, Vijayawada, Andhra Pradesh - 520011

**Branch** : # V-56, First Floor, West Patel Nagar, New Delhi - 110008.



**HAPPY DIWALI**



దీపావళి శుభాకాంక్షలు

## మెటుపల్లి ఖాదీ గ్రామోద్యోగ ప్రతిష్టాన్

మెటుపల్లి, జగిత్యాల జిల్లా - 505325, ఫోన్: 08725235044

**Khadi India**



శ్రీ కల్వకుంట్ల
విద్యాసాగర్ రావు
(ఛైర్మన్)



శ్రీ కల్వకుంట్ల
సుధీర్ రావు
(వైస్ ఛైర్మన్)



శ్రీ ఇప్పనపల్లి
సాంబయ్య
(మెంబర్ సెక్రటరీ)

భారతదేశంలో అగ్రగామి సంస్థ తెలంగాణ రాష్ట్రంలో
A కేటగిరి గల ఏకైక సంస్థ National Excellence Award,
Best Weaver Award మరియు స్వచ్ఛ భారత్ అవార్డులు
పొందిన సంస్థ నాణ్యతకు మారుపేరు మెటుపల్లి ఖాదీ...
నేటి యువతకు అనుగుణంగా డిజైన్లు
రూపొందించడం మా ప్రత్యేకత...

ఖాదీ వస్త్రములు కొనుగోలు చేయండి.
పడుగు మరియు నేత కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న
మెటుపల్లి ఖాదీ గ్రామోద్యోగ ప్రతిష్టాన్‌ను ప్రోత్సహించండి...

**ట్రస్ట్ బోర్డు సభ్యులు**











మాధవ్ గుర్రాల
జనరల్ మేనేజర్


**శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం మృదుమధురంగా మంద్ర స్థాయిలో వినిపిస్తోంది. కళ్లు మూసుకొని ప్రశాంతంగా ఆ దేవదేవుని తలుచుకుంటూ ఉన్నాను. వంతెన దగ్గరికి వచ్చామని డ్రైవర్ చెప్పగానే వంతెనకు ముందే కుడివైపునకు కారుని తిప్పమని చెప్పాను. చాలా రోజుల తర్వాత మా సొంత ఊరికి బయలుదేరాను. ఈ వంతెన దాదాపు 60 సంవత్సరాల కిందట పెన్నానదిపై కట్టారు. చిన్నప్పుడు ఊర్లో ఇంకొక చిన్న వంతెన కూడా ఉండేది. ఏరు దాటాక ఉండే కొండకింద పల్లెకి మా వూరికి మధ్య చిన్న వంతెన ఉండేది. చిన్నప్పుడు టౌన్ నుంచి సంక్రాంతి, వేసవి సెలవులకు వచ్చినప్పుడు ఆ వంతెన దగ్గర మా వీధి చివర్లో ఆంజనేయస్వామి గుడి, ఈశ్వరుని గుడిలో ఆడుకునేవాళ్లం. ఇప్పుడు టౌన్‌లో స్థిరపడి ఊర్లో ఉండే ఇల్లు, భూమి అమ్ముకుని వెళ్లిపోయాం.**

చాలా రోజుల తర్వాత మళ్లా ఊరికి రావడం కారణం మా ఊళ్లోనే గుడే. మా ఈశ్వరుని గుడి ఏటిగట్టున ఉంది. చాలా పెద్ద గుడి దాదాపు 600 సంవత్సరాల క్రితం మా పూర్వీకులు కట్టించారు. పెద్ద రాతి స్తంభాలు, గోడలు, పైకప్పు స్తంభాలపైన దేవతల బొమ్మలు, ధ్వజస్తంభం ఉండేవి. మా పెద్దోళ్ల పేర్లు, వంశ గోత్రనామాలతో సహా గుడి గోడలపై చెక్కి ఉండేవి. మా జేజబ్బ( తండ్రికి తండ్రి) ఈ గుడి బాగోగులు చూసేవాడు. ఆయన పెద్ద రైతు. ఊరికి పెద్దదిక్కుగా ఉండేవాడు. తమలపాకు తోటలు, వరిమళ్లు ఉండేటివి. తర్వాత మా ఊళ్లోకి చక్కెర ఫ్యాక్టరీ వచ్చాక చెరుకు కూడా వేసేవాళ్లం. ఊళ్లో ఉండే చిన్న సినిమా హాల్లో రామారావు, నాగేశ్వరావు సినిమాలకి వెళ్లేవాళ్లం. మా జేజబ్బకి ఆధ్యాత్మిక చింతన ఎక్కువ. తెల్లారితోనే లేచి ఏటికి వెళ్లి స్నానంచేసి అట్నుంచటే గుడికి వెళ్లి శ్రీ వేంకటేశ్వర స్వామి గుడిలో సుప్రభాతం రికార్డు పెట్టేసి పొలానికి వెళ్లేవాడు. మధ్యాహ్నం నుంచి ఇంటి ముందర కోసుకొచ్చిన తమలపాకు బుట్టలు కట్టి వాటిని లారీలు ఎక్కించి మద్రాసు, హైదరాబాద్, బాంబేలకు పంపేవారు. ఊళ్లో జరిగిన మత ఘర్షణలో కూడా జేజబ్బ గట్టిగా నిలబడి మన గుళ్లను కాపాడుకుందాం అని పోరాడాడు. కాస్త వయసయ్యాక మిగతా వ్యాపకాలు పక్కన పెట్టి సేవా కార్యక్రమాలు, గుళ్లో భజనలు, ఆధ్యాత్మిక పారాయణం చేసేవాడు. మా జేజమ్మ(నాయనమ్మ) కూడా ఆయనకు తగినామే. ఆయన,మా జేజమ్మ పోయాక మేము ఊరికి రావడం బాగా తగ్గిపోయింది. ఆస్తులన్నీ అమ్మి నేను మా ఊరికి 200 కిలోమీటర్ల దూరంలో టౌన్‌లో ఇల్లు కట్టుకొని స్థిరపడ్డాను. మా అమ్మ పోయాక మా అయ్య కూడా మాతోనే ఉన్నాడు.

-2-

దారిలో వస్తూ మా ఇంటికేసి చూస్తే చాలా బాధేసింది. చిన్నప్పుడు ఆడుకున్న ఇల్లు. ఇల్లంతా పూజలు, ధాన్యము, గాదెలతో, పనివారితో సందడిగా ఉండేది. వీధి పేరు కూడా మా ఇంటి పేరుతోనే ఉండేది. వీధి చివరన ఆంజనేయ స్వామి గుడి ఆ పక్కన పూజారులు ఉండేవాళ్లు. ఇప్పుడు మా వీధి పేరు కూడా మారిపోయి సాములోరి వీధైపోయింది. మా దాయదులు, బంధువులు కూడా ఎవరూ ప్రస్తుతం ఈ వీధిలో లేకుండా పోయినారు. ఊళ్లోనే అక్కడక్కడ ఉన్నారు. ఇలా ఆలోచనలో ఉండగానే కారు గుడి దాకా వచ్చేసింది.

ఈ గుడిని ఈ మధ్యలోనే ఊర్లో కొందరు పెద్ద మనుషులు పడగొట్టేసి కట్టారు. గుడి పడగొట్టి కట్టినోళ్లు నాకు గాని, మా అయ్యకు గాని కనీసం తెలియపరచలేదు. కారు ఆపగానే మా బంధువులు కొద్దిమంది వచ్చారు. వారితో మాట్లాడాక, ఏటిలో స్నానం చేసి బట్టలు మార్చుకొని గుడికి వచ్చాను. తెచ్చిన పూజా సామాగ్రి, మిగతా వస్తువులు పూజారికి ఇచ్చాను. ఆయన నా నామ గోత్రాలు అడిగారు.మా అయ్య పేరు, జేజబ్బ పేరు, వాళ్ల పెద్దోళ్ల పేర్లు చెప్పి పూజ చేయమని చెప్పాను. వాళ్ల పేర్లు చెప్పగానే పూజారి 'సార్! మీరు ఈ గుడి కట్టించిన వంశానికి చెందిన వాళ్లు కదా ఇన్ని ఏళ్లు రాలేదేం సార్? 'అని అడిగాడు.




ఏం చెప్పాలో తెలియలేదు. పూజ అయినాక మాట్లాడుతాను అన్నాను. పూజ అయ్యాక గోశాలలో ఆవులకు మేత వేసి, ఆ తర్వాత అన్న ప్రసాదాలు అందరికీ ఇచ్చాము. అక్కడున్న శిలాఫలకం చూస్తే ధర్మకర్తలు, పూజారులు పీఠాధిపతులు, అధికారులు అందరూ వచ్చి ఈ గుడిని మరల ప్రారంభించారని తెలుస్తోంది.

ఈ గుడిని మన పెద్దోళ్లు 600 సంవత్సరాల క్రితం హిందూ సామ్రాజ్య నిర్మాతలైన విజయనగర రాజులు పరిపాలించే కాలంలో కట్టినారు. ఇది మన వారసత్వ సంపద. తర్వాత బంధువులు స్నేహితులు

# శిరసత్త సంపద

జి.ఎస్. ప్రసాద్



భండారు
సదాశివరావు
స్మారక దీపావళి
కథల పోటీకి
ఎంపికైనది

అందరూ మాట్లాడుకుంటూ గుడిని ఎందుకు పడగొట్టాల్సి వచ్చింది? ఇప్పుడు ధర్మకర్తలు ఎవరు? గుడికి ఎంత చందాలు వసూలు చేశారు? ఎంత ఖర్చు పెట్టారు? అని అడిగాను. ఇప్పుడు చేసే పూజలు, బ్రహ్మోత్సవాలు గురించి మా స్నేహితులు చెప్పారు.'

'నాకు కానీ మా నాయనకు కాని ఎందుకు చెప్పలేదు. మాకు చెప్పి ఉంటే మేము కూడా గుడికి కట్టడానికి కావలసిన ఆర్థిక సహకారం అందించే వాళ్లం. గుడి కట్టడంలో భాగస్వాములు అయ్యేవాళ్లం కదా?' అని వారందరిని అడిగాను. 'మా పెద్దోళ్లు ఉన్నంతవరకు గుడి ఆలనా పాలన చూసేవాళ్లు. ఇప్పుడు మా నాయన ఆరోగ్యం బాగాలేక నేను ఈ ఊరికి రాలేక ఆస్తులు అమ్ముకొన్నాము. ఆయన కూడా ఊరికి రావడం తగ్గించాడు. ఇందులో మా తప్పు కూడా ఉంది. ఆలయధర్మకర్త కాని మీరు గాని ఎందుకు మాకు తెలియపరచలేదు' అని అడిగితే ఒకరు కూడా సరైన జవాబు చెప్పలేదు.

–3–

'ఆలయ ధర్మకర్తకు ఫోన్ చేయండి. ఎందుకు ఇలా చేశాడని అడగండి. మీకు తెలుసుగా మా అయ్య కూడా గవర్నమెంట్‌లో మంచి ఉద్యోగం చేసి రిటైర్డ్ అయినాడు. మా వల్ల ఏమైనా ప్రభుత్వం తరపున సహాయం కావాలంటే కూడా చేస్తాం' అని చెప్పాను. మా వాళ్లు అతనికి ఫోన్ చేసి విషయం చెప్పారు. కాని దాదాపు మూడు గంటలసేపు ఎదురు చూసిన అతను రాలేదు. జవాబు లేదు. సాయంత్రం 4 గంటల వరకు చూసి ఇక లాభం లేదని మా వాళ్లందరికీ చెప్పి 'మరలా బ్రహ్మోత్సవాలకు చెప్పండి, వస్తాను' అని బయలుదేరా. డ్రైవర్ ను కారు మరల ఊరిలోకి కాకుండా ఏటి గట్టమ్మటి వెళ్లి మెయిన్‌రోడ్ ఎక్కమన్నాను. ఎందుకంటే మరలా మా వీధి, మా ఇల్లు చూస్తే తట్టుకోలేను అనిపించింది. తిరుగు ప్రయాణం అంతా ఒకటే ఆలోచన. మన పెద్దోళ్లు కట్టించిన గుడిని పడగొట్టేసి మనకు తెలియకుండా మరల చందాలు వసూలు చేసుకుని దానిలో కూడా కొంత తినేసి ఏదో గుడి కట్టాము అనిపించారు. మా పెద్దోళ్ల పేర్లు గుడి గోడలపై నామరూపాలు లేకుండా చేశారు. మా లెగసి, వారసత్వం అనేది లేకుండా పోయింది. ఇలా ఆలోచిస్తూనే తెలిసిన లాయర్‌కి ఫోన్ చేశాను. ఇదీ విషయం అని చెప్పాను.



మా నాయన చెప్పడం మొదలెట్టాడు. 'నువ్వు చెప్పింది కరెక్టే రా. వారసత్వంగా మనదే కానీ, మనం గత పది సంవత్సరాల నుంచి ఆ గుడి బాగోగులు పట్టించుకోలేదు. నీవేమో నీ ఉద్యోగంలో బిజీ. నేను ఆరోగ్యం, వయసు రీత్యా తిరగలేక పోతున్నాను. ఊరికి వెళ్లడం కూడా తగ్గించా. వాడే ఏదో చూసుకుంటాను అన్నాడు. నేను వెళ్లినప్పుడు కొద్దిగా డబ్బులు ఇచ్చేసి వచ్చేవాడిని. ఏదో కింద మీద పడి వాడే గుడి కార్యక్రమాలు చేస్తూ ఉండేవాడు.


ఆ గుడికి సంబంధించిన భూమి డాక్యుమెంట్లు మీ దగ్గర ఉన్నాయా?అని అడిగాడు. '600 సంవత్సరాల క్రితం కట్టిన గుడి కాబట్టి ఏ డాక్యుమెంట్లు లేవు కానీ గుడి గోడలపై స్తంభాలపై మా పూర్వీకుల పేర్లు చెక్కి ఉండేటివి. కానీ అవి కూడా ఇప్పుడు లేకుండా పోయాయి 'అన్నాను. అయితే పంచాయతీ రికార్డ్స్‌లో, కలెక్టరేట్‌లోని మీ ఊరి గెజిట్స్‌లో కూడా ఉంటాయి. దాని ఆధారంగా చేసుకుని కోర్టులో కేస్ ఫైల్ పెడదామని చెప్పాడు.

'సరే నేను ఇప్పుడు తిరుగు ప్రయాణంలో ఉన్నాను. వచ్చేవారం వచ్చి మాట్లాడుతా' అని చెప్పా.

ఊరు నుంచి రాగానే మా అయ్యకు చెప్తామని ఆయన గదిలోకి తొంగి చూసాను. ప్రశాంతంగా భాగవతం చదువుకుంటూ ఉన్నాడు. ఆయన దగ్గరికి వెళ్లి కుర్చీ లాక్కొని 'మధ్యాహ్నం భోంచేసారా' అని అడిగాను.

'ఆ అయింది మీ ప్రయాణం ఎట్లా ఉంది? ఊళ్లో అందరూ బాగున్నారా' అని అడిగాడు.అప్పటికే నాకు చాలా అనీజీగా ఉంది. ఇంకా కోపం కూడా వస్తుంది. కానీ మా అయ్య ముందు నేను గట్టిగా మాట్లాడలేను.

'పొద్దున్నే వెళ్లాము కదా! వాళ్లప్పటికి అన్ని రెడీ చేసి ఉన్నారు. మేము తీసుకుపోయిన వస్తువులు, పూజాసామాగ్రి ఇచ్చాం. మనోళ్లు కూడా కొద్దిమంది వచ్చారు. కొంతమంది స్నేహితులు కూడా వచ్చారు. నిన్ను కూడా పెదనాయన ఎట్లున్నాడు, మామ ఎట్లున్నాడు అని అడిగారు. పూజ అయినాక అన్న



ప్రసాదం పంచి నాలుగు గంటలకు బయలుదేరాము. ఇప్పుడే ఇంట్లోకి వస్తున్నాను. అంతా బాగుంది కానీ మన గుడి పగలగొట్టి గుడి గోడల పైన కప్పు పైన బయట స్తంభాల పైన మన పెద్దవాళ్లు పేర్లు మన వంశ గోత్రాలను ఎక్కడా లేకుండా చేసేసినారు. మొత్తం శిలాఫలకం పైన అతని పేరు, స్వాముల పేరు, ఆఫీసర్ల పేరు వేసుకున్నారు. ఇది మన గుడి అని చెప్పేందుకు ఏమీ లేకుండా పోయింది. చిన్నప్పుడు జేజబ్బతో పోయి దేవుడికి దండం పెట్టుకొని గుడిలో ఆడుకుంటు ఉండేవాన్ని. స్వామి ప్రసాదం పెడితే తినేవాడిని. ఇప్పుడు కనీసం మన అబ్బ పేరు కూడా ఎక్కడా వేయలేదు. నీ పేరు వేయలేదు. చాలా బాధగా ఉంది' అన్నాను.

'నేను వచ్చేటప్పుడు లాయర్‌ని కనుక్కున్నాను. మన ఊరి పంచాయతీ రికార్డ్స్‌లో కలెక్టరేట్‌లోని గెజెట్స్‌లో ఈ గుడి మన ఇంటి పేరుతోనే మన పూర్వీకులకు పేరుతోనే ఉంటుందంట. కోర్టులో కేసు ఫైల్ చేద్దాం' అన్నాను.


మా అయ్య వెంటనే అందుకని 'ఆ గుడి కట్టించిన వాడి నాయన నా స్నేహితుడు రా. వాడి మీద కోర్టుకు పోవడమేంది' అన్నాడు.

నాకు ఇంకా ఏం చెప్పాలో తెలియలేదు. తర్వాత ఒక మాట అన్నారు.

'వాడు గుడి పడగొట్టి మరలా గుడినే కదరా కట్టాడు? చర్చి కాని మసీదు గాని కట్టలేదు కదా?'

నాకు ఏం మాట్లాడాలో తెలియలేదు. 'ఈ గుడి మన వారసత్వ సంపద. మనం వదిలేస్తే ఎలా' అన్నా.

మా నాయన చెప్పడం మొదలెట్టాడు. 'నువ్వు చెప్పింది కరెక్టే రా. వారసత్వంగా మనదే కానీ, మనం గత పది సంవత్సరాల నుంచి ఆ గుడి బాగోగులు పట్టించుకోలేదు. నీవేమో నీ ఉద్యోగంలో బిజీ. నేను ఆరోగ్యం, వయసురీత్యా తిరగలేక పోతున్నాను. ఊరికి వెళ్లడం కూడా తగ్గించా. వాడే ఏదో చూసుకుంటాను అన్నాడు. నేను వెళ్లినప్పుడు కొద్దిగా డబ్బులు ఇచ్చేసి వచ్చేవాడిని. ఏదో కింద మీద పడి వాడే గుడి కార్యక్రమాలు చేస్తూ ఉండేవాడు. గుడి పగలగొట్టి మళ్లీ కడతానని నాతో కూడా అన్నాడు. గుడి కట్టాడు మంచి పనే కదా? దాంట్లో ఎంతో కొంత తిని ఉంటాడు. దేవుడి డబ్బులు తింటే వాడి పాపానికి వాడే పోతాడు రా. వారసత్వం అంటే గుళ్లు గోపురాలు కట్టడమే కాదు..వాటి బాగోగులు చూసుకుంటూ మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడం. అది మనం సరిగ్గా చేయలేక పోయాం. నీవు కూడా ఉద్యోగంలో బిజీగా ఉండి చేయలేక పోయావు. ఇప్పుడు రిటైర్డ్ అయ్యాక సేవా కార్యక్రమాలు, రామకృష్ణ మఠం అంటూ తిరుగుతూ ఉన్నావు. నువ్వు చేసేది మంచి పని. నువ్వు చేసే సేవా కార్యక్రమాలను కంటిన్యూ చేసి మంచి పేరు తెచ్చుకో. పదిమందికి ఉపయోగపడు. మీ జేజబ్బ కూడా పదిమందికి సహాయం చేసేవాడు, ఆధ్యాత్మిక ప్రసంగాలు, సేవా కార్యక్రమాలు చేసే వాడు. ఆయన నుంచే నీకు ఆ వారసత్వ లక్షణం అబ్బింది అని చెప్పాడు. ఇప్పటికే ఆలస్యం అయింది. మధ్యాహ్నం ఎప్పుడు తిన్నారో ఏమో, పోయి భోంచేయండి' అన్నాడు. గదిలోంచి బయటకు వచ్చాను. ఆయన చెప్పింది నిజమే అనిపించింది. ఎనభై ఎనిమిది సంవత్సరాల వయుస్సులో కూడా ఎంత బాగా ఆలోచించి మాట్లాడుతున్నాడు అనుకున్నాను. మన పెద్దోళ్లు చేసే మంచి పనులు సేవా కార్యక్రమాలు సమాజానికి ఉపయోగపడే పనులు మనం కూడా చేస్తూ పోతే అదే నిజమైన వారసత్వం కదా. గుళ్లు, గోపురాలు కట్టడమే కాకుండా వాటిని పరి రక్షించు కొంటూ,మన ధర్మాన్ని కాపాడుకొంటూ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయడమే నిజమైన వారసత్వ సంపద అనిపించింది. తరువాత ఆలయ కార్య క్రమాలలో పాల్గొంటూ, సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తున్నాను.





# ఒకే ఒక్క ఆలయం

పరలోకంలోనే అయినా, తమ పాపపుణ్యాల చిట్టాను ధర్మబద్ధంగా లిఖించి, ఎవరికి స్వర్గం, ఎవరికి నరక ప్రాప్తి అనే అంశాన్ని నిర్ధారించడానికి కూడా ఒక దేవుళ్లని ప్రతిష్టించుకున్న వారు హిందువులు. వారే యముడు, చిత్రగుప్తుడు.

మృత్యుదేవత యముడికి హిమాచల్‌ప్రదేశ్‌లో ఆలయం ఉంది. ఆ రాష్ట్రంలోని చాంబా జిల్లాలో చౌరాసి ఆలయ సముదాయంలో ధర్మేశ్వర్ మహాదేవ్ గుడి ఉంది. ఆ సముదాయంలో 84 మందిరాలు ఉండడం విశేషం. ఈ ఊరినే భర్మౌర్ అని పిలుస్తారు. ఇక్కడికి స్వర్గం రెండున్నర మెట్ల దూరంలో ఉందని నమ్ముతారు. ఇక్కడ ప్రార్థిస్తే మనిషి 84 లక్షల జన్మలు ఎత్తవలసిన అవసరం లేదని స్థానికులు చెబుతారు. ఈ ఆలయ సముదాయాన్ని రాజా మేరువర్మ క్రీస్తుశకం ఏడో శతాబ్దంలో నిర్మించాడని చరిత్ర చెబుతుంది. దేశంలో యముడికి ఉన్న ఏకైక ఆలయం ఇదేనని ప్రతీతి.


ధర్మేశ్వర మహాదేవ్ ఆలయానికి ఎన్నో విశేషాలు ఉన్నాయి. ఇది యముడి న్యాయస్థానమని స్థలపురాణం. ఈ ఆలయానికి నాలుగు వాకిళ్లు ఉన్నాయి. బంగారం, వెండి, రాగి, ఇనుముతో చేసినవి. అయితే అవి కంటికి కనిపించవు. మనుషులు చేసిన పాపపుణ్యాలను బట్టి ఆత్మలు ఈ వాకిళ్ల గుండా వెళ్లతాయని అంటారు స్థానికులు. గుడి కింద ఒక గుహ ఉందని వాటి పాపకర్మలను బట్టి ఆత్మలు ఆ గుహలో ప్రవేశిస్తాయని కూడా చెబుతారు. ఈ ఆలయంలోకి ప్రవేశించాలంటే ధైర్యసాహసాలు కావాలని అంతా చెబుతారు. శివాలయం ముందు నంది ఉన్నట్టు, యముడి ఆలయం మీద ఒక ఆసనం మీద చిత్రగుప్తుడు ఉంటాడు.

యముడికి కొద్ది తక్కువే అయినా దేశంలో పలుచోట్ల ఆలయాలు ఉన్నాయి. కామాక్షి గుడికీ, విష్ణు కంచి, శివకంచి ఆలయాలతో ప్రపంచ వ్యాప్తి గాంచిన కంచిలో చిత్రగుప్తునికో అద్భుత ఆలయం ఉంది. బిహార్ రాజధాని పట్నాలోని దివాన్ మొహల్లాలో, మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిన్‌లో కయత, అంక్‌పత్ అనే చోట, అయోధ్యలో కూడా చిత్రగుప్తుని ఆలయాలు ఉన్నాయి. ఈ నాలుగు ఆది చిత్రగుప్త దేవాలయాలుగా ప్రసిద్ధిగాంచాయి. వీటికి కాయస్థ ఆలయాలని కూడా పేరు. అకాల మృత్యు భయాన్ని జయించడానికి చిత్రగుప్తుని ఆలయానికి వెళుతూ ఉంటారు.

# చిత్రగుప్తుని గుడుల చిట్టా

భారతదేశంలో దాదాపు 12 రాష్ట్రాలలో చిత్రగుప్తుని పురాతన ఆలయాలు ఉన్నాయి. లలితాదిత్య ముక్తాపీడ (కశ్మీర్), పాలా వంశం, చాళుక్య, శాతవాహన, చందేలా, పల్లవ, చోళ రాజవంశాలు చిత్రగుప్తుని ఆలయాలు నిర్మించారు.

చిత్రగుప్తుని జననం చిత్రమైనది. ఒకసారి శివుడు, పార్వతి జనుల పాపపుణ్యాల జాబితా రాయవలసిన అవసరం ఉందని అనుకున్నారట. ఆ సమయంలో శివుడు బంగార పళ్లెరం మీద ఇంద్రధనుస్సు బొమ్మ గీశాడట. దీనికి ప్రాణం పోయాలని కోరిందట అమ్మవారు. అలా ప్రాణం పోసుకున్నవాడే చిత్రగుప్తుడు. చిత్రం నుంచి పుట్టడమే ఆయన జన్మరహస్యం. అలా చిత్రగుప్తుడయ్యాడు. మరొక కథ కూడా ఉంది. తనకు పని భారం పెరుగుతున్నదని, తనకు ఒక సహాయకుడు కావాలని యముడు శివుడిని వేడుకున్నాడట. శివుడు ఈ విషయం బ్రహ్మకు తెలియచేశాడు. సృష్టికర్త బ్రహ్మ సూర్యుడిలోనే మరొక జ్వాలను సృష్టించాడట. అదే ఒక కన్యగా రూపుదిద్దుకుంది. పేరు నీలాదేవి. సూర్యుడికీ, ఆమెకూ జనించిన సంతానమే చిత్రగుప్తుడు. ఇతడు పుట్టుకతోనే ఎడమ చేతిలో పుస్తకం, కుడిచేతిలో బలపంతో ఉన్నాడు.


With Best Compliments from :
BHAGYANAGAR
HATCHERIES PVT. LTD.
D.No. 3-1-4, Lingojiguda,
Saroornagar, HYDERABAD - 35.
SEETHARAMA RAJU
POULTRY FARMS
(Producers of : QUALITY EGGS)
D.No. 3-1-4, Lingojiguda,
Saroornagar, HYDERABAD - 35.



## ఖజురాహో (మధ్యప్రదేశ్)

ఇక్కడి దేవి జగదాంబ ఆలయానికి ఉత్తరంగా చిత్రగుప్తుని అద్భుత దేవాలయం ఉంది. దీని నిర్మాణం ఫిబ్రవరి 23, 1023న చందేలా వంశీకులు పూర్తి చేశారు. శివరాత్రికి ఈ ఆలయంలో ప్రాణప్రతిష్ఠ జరిగినట్టు శిలాశాసనం ద్వారా తెలుస్తున్నది. ఖజురాహో ఆలయాలకు నిలయం. వీటిని పశ్చిమ, తూర్పు, దక్షిణ ఆలయాలుగా విభజిస్తారు. ఇందులో పశ్చిమ ఆలయాలలో చిత్రగుప్త ఆలయానికి ఎంతో ఖ్యాతి ఉంది. కానీ ఇందులో సప్తాశ్వ రథమారూఢుడైన సూర్యుడేఉంటాడు. జబల్‌పూర్‌లో కూడా చిత్రగుప్తునికి ఆలయం ఉంది.



## కంచి (తమిళనాడు)

కంచిలోని చిత్రగుప్త లేదా చిత్రగుప్తస్వామి ఆలయం చోళుల కాలం నాటిది. ఇక్కడ కూడా ఒకచేతిలో కలం, మరొక చేతిలో పుస్తకంతో ఆయన దర్శనమిస్తాడు. భార్య కర్ణికాంబాళ్‌తో ఇక్కడ చిత్రగుప్తుడు వెలిశాడు. మధురైలో కూడా చిత్రగుప్తుని ఆలయం ఉంది.



## పట్నా (బిహార్)

నౌజర్‌ఘాట్‌లో ఈ ఆలయం ఉన్నది. ఎంతో పురాతన చరిత్ర కలిగిన ఆలయమిది. దీనినే కాయస్థధామం అంటారు. కాయస్థులు చిత్రగుప్తుని కులదేవతగా భావిస్తారు. ఇదొక అద్భుత ఆలయం. నల్ల బస్లాత్ రాతితో 16 వ శతాబ్దంలో చెక్కిన మూలవిరాట్ ఇక్కడ ఉంది.

రాజస్తాన్‌లోని అల్వార్‌ను చిత్రగుప్తుని ఆలయం ఉంది.



## హైదరాబాద్ (తెలంగాణ)

నగరంలోని ఉప్పుగూడలో ఆలయం ఉంది. నల్లవాగు స్మశానవాటిక దగ్గర ఈ గుడి నిర్మించారు. దీనికి నాలుగు వందల సంవత్సరాల చరిత్ర ఉంది. నిజాం దగ్గర లేఖకులు లేదా గణికులుగా పనిచేసిన కాయస్థులు ఈ ఆలయాన్ని 18వ శతాబ్దంలో నిర్మించారు. రాజా కిషన్ పర్షాద్ దీనిని అభివృద్ధి చేశాడు. ప్రతి బుధవారం ఇక్కడ ఘనంగా పూజలు జరుగుతాయి. వీటికి పలు రాష్ట్రాల నుంచి భక్తులు హాజరవుతూ ఉంటారు. చిత్రగుప్తునికి ఇద్దరు భార్యలు, 12 మంది సంతానమని ఇక్కడి గుడిలో చెబుతారు. ఆయన వాహనం తాబేలు. ఇక్కడి ఆలయంలో ఉండే తాబేలు విగ్రహాన్ని కూడా భక్తులు పూజిస్తారు. మూడున్నర ఎకరాలలో విశాలంగా నిర్మించిన గుడి ఇది.


With Best Compliments From :
Satish kumar
Rahul Jhaveri
H VITHALDAS
JEWELLERS
Somajiguda-Hyderabad
Happy
Diwali
"Vithaldas Chambers" # 6-3-1090/2, Raj Bhavan Road,
Somajiguda, Hyderabad - 500 082. T.S.
Ph : 040-66103079, Cell : +91 8309116023 / 9391077403
Email : vithaldasjewellers@gmail.com
Instagram id : Vithaldasjewellers.h
Facebook : Vithaldasjewellers

# మమ్మల్ని క్షమించ



## కోణార్క

ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన ఒడిషాలోని కోణార్క సూర్య దేవాలయం ఏడువందల ఏళ్ల కిందట నిర్మితమైంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన సూర్య ఆలయాలలో ఒకటి. నల్లటి శిలతో చెక్కిన ఈ ఆలయానికి యూరోపియన్లు 'బ్లాక్ పగోడా' అని నామకరణం చేశారు. గంగవంశ పాలకుడు నరసింహ దేవుని కాలంలో ప్రారంభించిన దీనిని ఏడు గుర్రాలు లాగే సూర్యుని రథంలా రూపకల్పన చేసి నిర్మించారు. ఈ ఏడు గుర్రాలు వారంలో ఏడు రోజులకు సంకేతం కాగా, అత్యద్భుతమైన కళాత్మకతతో చెక్కిన ఆ రథపు 24 చక్రాలు రోజులో గంటలకు గుర్తు. వీటిని 12 జతలుగా విభజించి, ఏడాదిలో నెలలు అనేవారు కూడా ఉన్నారు.

ఈ ఆలయంలో మరో అద్భుతం, ఏ ఆధారమూ లేకుండా సూర్య విగ్రహం గాలిలో నిలబడడమేనని, దీనిని పోర్చుగీసు నావికులు ఎత్తుకుపోయారని అంటారు. ప్రస్తుతం ప్రధాన ఆలయం కూలిపోవడంతో సభా మంటపం, నాట మందిరం మాత్రం మిగిలి ఉన్నాయి. సూర్యోదయ సమయంలో ఈ ఆలయాన్ని వీక్షిస్తే, నీలి సముద్ర జలాల నుంచి సూర్యుని మోసుకొస్తున్న రథంలా కనిపిస్తుందంటారు.



# గలరా!

కోణార్క సూర్యదేవా లయం రాతి మీద కనిపించేది కాలగణన. ఆ ఆలయం పూజాదికాలకు నోచుకోవడం లేదు. ఇప్పుడు ఆ దేవాలయం పతనావస్థలో ఉంది. కశ్మీర్ మార్తాండ ఆలయం ముస్లిం ముష్కరుల దాడిలో ధ్వంసమైంది. గతంలో ముస్లింల దండయాత్రల కారణంగా, తరువాత దేశ విభజన కారణంగాను అది పలుసార్లు దాడులకు గురి అవుతూనే ఉంది. కంబోడియాలోని అంకోర్‌వాట్ దేవాలయం ఈ సృష్టిలో మహా అద్భుతం. వాటిని రక్షించే శ్రద్ధ మనకు లేకున్నా వాటిని నిర్మించిన నాటి పాలకులనీ, చెక్కిన శిల్పకారులనీ స్మరించుకోవడం మన ధర్మం. ఇవి నాటి మన శిల్పకళా వైభవానికి అటు ఘనమైన గుర్తులుగాను, ఇటు చేదు జ్ఞాపకాలుగాను కూడా ఉంటాయి. అన్ని శిథిల దేవాలయాల శిల్పుల ఆత్మలకు క్షమాపణలు చెప్పుకుందాం.

## మార్తాండ

అత్యద్భుతమైన శిల్ప సౌందర్యంతో దాదాపు 1200 ఏళ్ల కిందట నిర్మితమై, పలుమార్లు విధ్వంసానికి గురైన మార్తాండ ఆలయం (సూర్యాలయం)ను మార్తాండ క్షేత్రం అని కూడా అంటారు. అటు పర్యావరణ, ఇటు మతపరమైన ప్రాముఖ్యత కలిగిన ఈ క్షేత్రం స్థాన చైతన్యాన్ని కలిగి ఉండటమే కాదు అద్భుతమైన సౌందర్యాన్ని ప్రతిఫలిస్తూ ఉండేదిట. కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో స్థితమై 32వేల చదరపు అడుగులలో గల ఈ ఆలయ శిథిలాలు ఆ శిల్పకళా సౌందర్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయి.



దీనిని ప్రధాన ద్వారం పశ్చిమం దిశగా ఉంటుంది. ఆలయ ముఖద్వారంపై హిందూ దేవతలను చెక్కారు. అటూ ఇటూ స్తంభాలతో ఉన్న ఈ ప్రాంతం మధ్యలో సూర్య ఆలయం ఉంటుంది. దానికి ఆనుకుని పుష్కరిణి ఉంటుంది. అంతరాలయంలో విష్ణు, గంగ, యమున, సూర్యుడి చిత్రాలు ఉంటాయి. వరుసగా నిర్మించిన స్తంభాలకు దారి తీసే ప్రధాన ఆలయం చుట్టూ 83 చిన్న మందిరాలు ఉంటాయి. కశ్మీర్‌లోని మతపరమైన క్షేత్రాలను వివరించే ప్రాచీన బృంగేష్ సంహితలో మార్తాండ క్షేత్ర ప్రస్తావన వస్తుంది.

సూర్యరశ్మి అనేక వ్యాధులను నయం చేయగల దనే విశ్వాసంలో మార్తాండ క్షేత్రం నిదర్శనంగా ఉంది. అనేక వ్యాధులను నయం చేసుకునేందుకు పర్యాటకులు, భక్తులు దేశ విదేశాల నుంచి వస్తుండేవారని చరిత్ర చెప్తోంది. దీనిని మీర్ సుల్తాన్ సికందర్ బుత్షికాన్ 15వ శతాబ్దంలో కక్ష గట్టినట్టుగా విధ్వంసం చేశాడు. కాగా, 'మార్తాండ ఆలయంపై పలు దాడులు, అనంతరం దాని పునరుద్ధరణ కశ్మీర్ చరిత్రకారులు లిఖించారు. ఈ ప్రాంతాన్ని పాలించిన రాజు లలితాదిత్య ముక్తపిద ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దాడు. కశ్మీర్‌పై ఐదు రాజతరంగిణులు వచ్చాయి. కల్హణుని అనంతరం రాజతరంగిణిని రచించిన జౌన్ రాజా, ఈ విధ్వంసాలను, సుల్తాన్ జౌన్ అబిదిన్ వరకూ కశ్మీర్‌లో జరిగిన రాజకీయ తిరుగుబాట్లను అందులో పొందుపరిచాడు,' అని చరిత్రకారుడు మహేష్ కౌల్ వివరించారు.

## అంకోర్‌వాట్



ప్రపంచ అద్భుతాలలో ఒకటిగా భావించే కంబోడియాలోని అంకోర్‌వాట్ శిల్ప నైపుణ్యం గురించి అందరూ విన్నాం. ఖ్మేర్ కళకు రామాయణం నుంచి, శైవం, బౌద్ధం తాలూకు ఆనవాళ్లు ఈ శిల్పాలలో మనకు కనిపిస్తాయి. ప్రాచీన కాలంలో హిందూ ధర్మవ్యాప్తికి తార్కాణంగా నిలిచే ఈ ఆలయంలో సూర్యుడికి కూడా ప్రాధాన్యతనిచ్చిన విషయం చాలామందికి తెలియదు. హిందూ మత క్రతువుల కోసం కట్టడాలు, హోమగుండాలు, మంటపాలు ఒక ఎత్తు కాగా, ఈ ఆలయ నమూనా రూపకల్పనలోనే ఖగోళశాస్త్రం, విశ్వనిర్మాణ శాస్త్రం (కాస్మాలజీ) అంతర్లీనంగా ఉన్న విషయాన్ని పరిశోధకులు వెలుగులోకి తెచ్చారు. విషవత్తు, ఆయనం ప్రారంభ రోజుల్లో ఆలయ పశ్చిమ ద్వారంలో ఉదయించే సూర్యుడు సమలేఖనం అయ్యేలా దీనిని నిర్మించారుట. ఒక రకంగా చెప్పాలంటే, ఈ ఆలయం అబ్జర్వేటరీగా పని చేసిందని, రుతువును అనుసరించి సూర్య, చంద్రోదయాలను గణించేందుకు రేఖలు ఉన్నాయని పరిశోధకులు చెప్తున్నారు. ఈ ఆలయ నమూనా రూపకల్పనలో 108– 360 అన్న అంకెలు అత్యంత ప్రాధాన్యతను కలిగి ఉన్నాయని సుభాష్ కాక్ వంటి పరిశోధకులు పేర్కొన్నారు.


దీపం వినాశ సంహారం
దీపం వికాస సంతేజం ।
దీపం చైతన్య సహితం
దీపం సమస్త మహితం ॥
గత కారు చీకట్లను
ప్రజాస్వామ్య పిడికిళ్లతో హతం చేసిన
ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు
అవిరళ వెలుగులు అందించాలనే మా ఆశలు,
ఆకాంక్షలు నెరవేరాలని
దీపావళి శుభాకాంక్షలు - 2024
సత్యకుమార్ యాదవ్
రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖా మాత్యులు - ఆంధ్రప్రదేశ్

# జాతీయ సమైక్యతా 'యాత్ర'



శైవ వైష్ణవ తీర్థక్షేత్రాలు దర్శనం, పవిత్ర నదీనదాల సంస్మరణం, యావద్దేశమంతటా వ్యాపించి ఉన్న శక్తి పీఠాల ద్వారా వ్యక్తమయ్యే భారతదేశ, భారతజాతి సమైక్యత, ఏకత్వం చాలా వ్యాసాలలో ఉంది. అంటే యాత్రా విధానంతో వ్యక్తమయ్యే యావద్దేశీయ భావం. అసలు సంస్కృత సాహిత్య మంతటా తీవ్రమైన మాతృదేశ భావన వ్యక్తమవుతూ ఉంటుంది. ఉదాహరణకు – అథర్వణవేదంలో ఈ మాతృభూమి – వీర శూర యోధుల, పుణ్యమూర్తుల, సాహసుల, వర్తక, వాణిజ్య, వైజ్ఞానిక, కళా పారంగతుల, మహనీయుల, సత్పురుషుల వివరాలు ఇస్తూ, అనంతమైన అమూల్య వనౌషధుల కలిగియున్న భూఖండమని అది చెబుతుంది. సముద్రంతో ఆవృతమై, పవిత్ర సింధూనది జలాదులచేత సస్య శ్యామలమై మహోన్నతమై ఉన్న ఈ మట్టి మీద మన పూర్వులు కర్మిష్ఠులై జీవించారని ఆర్ష వాఙ్మయం చెబుతుంది. విష్ణుపురాణం కూడా అలాగే శ్లాఘించింది.

**"గాయంతి దేవాః కిల గీతకాని**
**ధన్యాస్తుతే భారత భూమి భాగే**
**స్వర్గా స వర్గా స్పద మార్గ భూతే**
**భవంతి భూయః పురుషాః మరత్వాత్"**

(స్వర్గానికి మార్గమనదగ్గ ఆ దివ్య దేశంలో జన్మించినవారు మనకన్న అదృష్టవంతులు– అని దేవతలు భారతవర్షం గురించి గానం చేస్తారు).

చివరకు రామాయణంలోని "జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి" అనే జాతీయ మహావాక్యం నేటి వరకు కూడా దేశభక్తికి స్ఫూర్తిదాయకంగానే ఉంది.

జన్మభూమి మీద ఇంతటి గాఢానురక్తిని తాత్త్వికంగా కలిగించేవి పురాణాలు. ఇక ఆ భావనను క్షేత్రస్థాయిలో దేశమంతా విస్తరించి ఉన్న పవిత్ర తీర్థక్షేత్రాలు చేస్తున్నాయి. ఇదంతా మన దేశమే, మనం ఆమె పుత్రులం అనే మాతృదేశ భావనను అందిస్తున్నాయి.

అందుకు కారణం మన సంప్రదాయంలోని యాత్రా పద్ధతి. దేశమంతా పవిత్రమన్న భావం, ప్రేమ అవి భారతీయులలో తెస్తున్నాయి. తీర్థయాత్రా మహాత్మ్యంతో ధార్మిక భావన మాత్రమేగాక క్షేత్ర ప్రశంస, కళాభిరుచి, భౌగోళిక ప్రాముఖ్యం, వాటి మీద జ్ఞానం కూడా యాత్రలతో వ్యక్తమవుతున్నాయి.. ఉత్తరాది కాశీగాని, దక్షిణాది కంచి గాని వాటి వైశిష్ట్యం, కళాసంపద, సాధుసంతుల పండిత ప్రకాండుల పాదధూళితో కలిగిన ప్రత్యేకత వలన కూడా ఆయా క్షేత్రాలు అభిమానపాత్రాలు అవుతున్నాయి. పూరి జగన్నాథం, అక్కడి సముద్ర తీర్థ సౌందర్యం వలననేగాక తూర్పు మండల నౌకావాణిజ్య కేంద్రం కావడంతో కూడా ఆ క్షేత్రం వన్నెకెక్కిందని భావించవచ్చు. ప్రయాగ మూడు మహానదుల సంగమ స్థానం కావడంతో ఖ్యాతిగాంచిందనవచ్చును.

హిందూ తీర్థయాత్రా క్షేత్రాలు– మానవుడు చొరరాని ప్రకృతి ప్రభావ కేంద్రలైన మహోన్నత గిరి శిఖరాలలోను, కీకారణ్యాలలోను, విశాల సముద్రతీరాల దగ్గర ఉండడం గమనార్హం. ఈ విధంగా హిందువు క్షేత్ర సౌందర్యానికి కూడా ప్రాముఖ్యం ఇచ్చినట్లు కనిపిస్తుంది. హిందువులు వాటిని అనుభూతించే అనుభవించు విధమే వేరు. సుందర ప్రదేశాలు అతడికి భోగ క్రీడారంగం కాదు. ఆత్మ సంయమనాన్ని, ప్రకృతి పరమేశ్వర సాక్షాత్కారం కోసం ఏకాంతంగా సాధన చేసే తపోభూమి అవుతున్నది. ఈ విధంగా ఈ యాత్రా వ్యవస్థ ప్రజానీకంలో భౌగోళిక సమగ్రతాభావం ఆసేతు శీతనగం ఒకే ఒక జీవన వ్యవస్థకు చెందినదను భావం కల్గించే మహత్తర సాధనం అవుతున్నది. ప్రతివారికి యాత్రావిధి ఉండేది. అందుకే దేశంలో యాత్రిక వాహన సౌకర్యాలు లేని కాలంలోను ఒక జాతీయ సంప్రదాయం మత విధిగా పవిత్ర కార్యంగా అన్ని కాలాలలో వయసులవారికి యాత్రలు అలవాటయినాయి. ప్రాంతాల మధ్య సంబంధ బాంధవ్యాలను నెలకొల్పి ఉపదేశం, మనమంతా ఒకటన్న జాతీయభావం వ్యాప్తి చేసినదీ యాత్రా వ్యవస్థ. ప్రాంతీయ భావాలకు, పాక్షిక భావాలకు అవకాశంలేని మాతృదేశానికి సంబంధించిన విశాలభావానికి అది దోహదం చేసింది. ఎన్నో వ్యయప్రయాలు (ఆనాడు ఒక రకం, ఈనాడు మరొకరకం) ఉన్నా కూడా ఆ మహత్తర భావన సజీవంగా నిలిచింది.

నిజానికి యావద్భారతమంతా అనంత సంఖ్యలో వ్యాపించి ఉన్న పవిత్ర క్షేత్రాలను లెక్కించటం సాధ్యంకాని విషయం. కానీ పురాణ రచయితలకు ఆ పరిమితి లేదు. మహాభారత వనపర్వంలో రెండు జాబితాలు ఉన్నాయి. ఒకటి నారదుడే చెప్పినది. మరొకటి ధౌమ్యుడు చెప్పినది. పీఠస్థానాలుగా పేర్గాంచిన క్షేత్రాల గురించి తంత్రచూడామణిలో ఉన్నాయి దేవీ భాగవతం ప్రకారం అవి 108. కుబ్జికతంత్రంలో కూడా భారతదేశమంతటా వ్యాపించి యున్న సిద్ధపీఠాలు వివరణ ఉంది. శివచరిత్రలో 51 మహా పీఠాలను పేర్కొన్నారు. 26 ఉప పీఠాలు ఇవి ఒకటి కాదు. కల్కి పురాణంలోను పవిత్ర క్షేత్రాల ప్రస్తావన ఉంది.గరుడుపురాణం ఒక పట్టిక ఇచ్చింది. ఇవన్నీ కూడా సుదీర్ఘ జాబితాలన్న విషయం విస్మరించరానిది.



– రాధాకుముద ముఖర్జీ
**(అను: విజయ, 11.9.1967, జాగృతి)**

దర్శించండి | శ్రీమతే నారాయణాయనమః | తరించండి

# అష్టలక్ష్మీ దేవాలయము

(కంచి కామకోటి పీఠమువారి ఆధ్వర్యములో)

వాసవి కాలని, హైదరాబాద్ - 102, ఫోన్ : 040-2403 0888, 82975 5888



## కార్తీకమాసములో విశేషపూజలు

02-11-2024 శనివారం నుండి 30-11-2024 శని వరకు

| | |
|---|---|
| 01-11-2024 శుక్రవారం | సా. గం. 7.30 లకు [illegible] |
| 02-11-2024 శనివారం | ఉ. గం. 6.30 లకు [illegible] |
| 12-11-2024 మంగళవారం | ఉ. గం. 8.30 లకు [illegible] |
| 13-11-2024 బుధవారం | [illegible] |
| 14-11-2024 గురువారం | ఉ. గం. 8.30 లకు [illegible] |
| 15-11-2024 శుక్రవారం | [illegible] |
| 30-11-2024 శనివారం | సా. గం.6.30 ని.లకు [illegible] |

[illegible]

FOUNDER CHAIRMAN
SRI GOWRI SHETTY CHANDRA SHEKAR

CHAIRMAN
SRI SOMA SURESH KUMAR

SECRETARY
SRI GAMPA JAGAN

TREASURER
SRI AITHA ANJAIAH

*With Best Compliments From*


# SREE VIJAYA TIMBER CORPORATION

Timber & Plywood Merchants



**V.V.RAO**
M. 93840 85666

Phone: 2815 0331, 28153283, 2815 3050 Res: 2834 2042
35, (Old No. 17), G.N.Chetty Road, Chennai - 600 006.
E-mail : sreevijayatimber@yahoo.com


లక్ష్మీదేవి అమ్మవారు
మీ ఇంట కొలువుండగా..
సంతోషం పాలై పొంగగా..
దీపకాంతులు వెలుగునివ్వగా..
మన అందరి కుటుంబాలలో
ఆనందం వెల్లివిరియాలని
కోరుకుంటూ
దీపావళి
శుభాకాంక్షలు
సామ రంగారెడ్డి
బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు
ఎల్.బి నగర్ నియోజకవర్గం



# కృష్ణం వందే జగద్గురుం

శ్రీకృష్ణుడే పరమ సత్యమని ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న కృష్ణభక్తుల భావన. దశావతారాలలో ఒకరిగా, యోగీశ్వరుడిగా, గీతా బోధకుడిగా, గోపికా వల్లభుడిగా ప్రపంచవ్యాప్తంగా పరిచితమైన శ్రీకృష్ణుడు జన్మించిన మథురకు భక్తుల మనసుల్లో ప్రత్యేక స్థానముంటుంది. శ్రీకృష్ణుడు బాల్యంలో చేసిన చిలిపి చేష్టలు, కొంటెపనులు, అనంతరం మహోన్నత జ్ఞానిగా, కరుణామయుడిగా చేసిన పనుల గురించి దేశంలో హిందువైన ప్రతి ఒక్కరికి పరిచితమే. అన్నివైపుల నుంచీ బంధించి ఉన్న కారాగారంలో జన్మించి, ప్రకృతి నడుమ స్వేచ్ఛగా పెరిగిన శ్రీకృష్ణుడు జీవితాన్ని ఆధ్యాత్మిక వరంగా చూసినప్పుడు మనుషులు భవబంధాలను తెంచుకుని, వాటన్నిటికీ అతీతమైన అత్యున్నత స్వేచ్ఛను అనుభవించేందుకు ఆధ్యాత్మికత దిశగా పయనించాల్సిన అవసరం ఉందని అంటారు. ఏమైనప్పటికీ, కారణజన్ముడైన ఆ కృష్ణుడి జన్మస్థానం నేడు వివాదాల్లో చిక్కుకోవడం ఆయన మాయాలేక మన అసమర్థతా?


ద్వాపరయుగంలో మథురలో శ్రీకృష్ణుడు జన్మించాడు. కారాగారంలో జన్మించిన ఆయన పొరుగునే ఉన్న బృందావనంలో పెరిగాడు. స్థలపురాణం ప్రకారం కంసుడు కారాగారంగా ఉపయోగించిన రాతి కట్టడంలో శ్రీకృష్ణుడి ఆలయాన్ని ఒకటవ శతాబ్దంలో నిర్మించారు. ఇది తొలి వైష్ణవ ఆలయంగా ప్రసిద్ధి చెందింది. అనంతర కాలంలో చంద్రగుప్త విక్రమాదిత్యుని పాలనలో క్రీ.శ. 400లో దానిని మరింత వైభవంగా నిర్మింపచేశాడని చరిత్రకారుడు ఎ. డబ్ల్యు ఎంట్‌విజిల్ పేర్కొన్నారు. స్థలపురాణం ప్రకారం శ్రీకృష్ణుడి ముని మనుమడు రాజా వీర్ సింగ్ బుందేలా ఆలయాన్ని నిర్మించాడు. గర్భగృహంగా పరిగణించే ఆ కారాగారంలోనే కృష్ణుడు జన్మించాడనేందుకు ఆధారాలు ఉన్నట్టు పురావస్తు శాస్త్రవేత్తలు కూడా చెప్తున్నారు. అక్కడ జరుగుతున్న తవ్వకాల్లో పురాతనమైన విగ్రహాలు, మూర్తులు కనిపించడమే ఇందుకు ఆధారం. ఆ కారాగారాన్నే అందమైన మందిరంగా మార్చడంతో భక్తులు ఆనాదిగా అక్కడ పూజలు, పండుగలు ఘనంగా నిర్వహించుకునేవారు.

శ్రీకృష్ణ జన్మభూమి మందిరంగా ప్రాచుర్యం పొందిన ఈ ఆలయానికి ముష్కర మూకల గ్రహణం పట్టించాయి. భారతదేశంలో ప్రముఖ ఆలయాలను ధ్వంసం చేసి, దోచుకోవడమనే ప్రక్రియకు మహమ్మద్ గజనీ శ్రీకారం చుట్టగా, మొగల్ పాలకుడు ఔరంగజేబు దానిని పరాకాష్ఠకు తీసుకువెళ్లాడు. ఆయన తాత బాబర్ అయోధ్య ఆలయాన్ని ధ్వంసం చేసి, అక్కడ మసీదు నిర్మించగా, తమ వంశాచారం ప్రకారం అన్నట్టుగా 1670వ సంవత్సరంలో శ్రీకృష్ణ జన్మస్థానాన్ని కూల్చివేయవలసిందిగా ఔరంగజేబు ఆదేశాలు ఇవ్వడం, ఆయన అధికారులు తక్షణమే దానిని పాలన చేస్తూ అక్కడ ఒక బ్రహ్మాండమైన మసీదును నిర్మించడం జరిగిపోయాయి. విధ్వంసం సమయంలో అత్యంత విలువైన ఆభరణాలతో అలంకృతమైన ఆలయంలోని పెద్ద చిన్న విగ్రహాలను, నగలను దోచుకొని, ఆ విగ్రహాలను ఢిల్లీకి తీసుకువచ్చి జహనారా మసీదు మెట్లుగా వాడారని, ఔరంగ జేబు చరిత్ర రాసిన జదూనాథ్ సర్కార్ పేర్కొన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మథురకు ఎదురుగా ఉన్న యమునా తటిపై ఉన్న గోవర్ధన్‌కు వచ్చే హిందూ యువతీ, యువకుల నడుమ నుదుట గంధాన్ని, ధోవతిని ధరించి, వారి మధ్యలో తిరుగుతూ ఔరంగజేబ్ దగ్గర పనిచేసిన అధికారి అందమైన యువతులను ఎత్తుకుపోతుండేవాడని కూడా ఆయన రాశారు. కుటుంబ గౌరవాన్ని కాపాడుకునేందుకు తమ కుమార్తెలకు ఏం జరిగిందో హిందువులు బయటకు చెప్పేవారు కాదంటే, ఎంతటి అరాచకపాలన కొనసాగిందో అర్థం చేసుకోవచ్చు. మొగలుల పాలనానంతరం 1803లో ఆలయాన్ని బ్రిటిష్ ఇండియా కంపెనీ హస్తగతం చేసుకొని, 1815లో కాట్రాకేశవదేవ్‌గా పిలిచే శ్రీకృష్ణుడికి చెందిన 13.3 ఎకరాల భూమిని వారణాసి రాజు పత్నిమల్‌కు అమ్మారట. ఆయన వారసులు ఈ భూమిని 1944లో జుగల్ కిశోర్ బిర్లాకు విక్రయించగా, ఆయన 1951లో ఆ ప్రదేశంలో ఆలయాన్ని నిర్మించేందుకు శ్రీకృష్ణభూమి ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి, ప్రస్తుత ఆలయాన్ని 1983నాటికి పూర్తి చేశారు. కాగా, షాహీ ఈద్గా మసీదు ఉన్న ప్రదేశాన్ని అప్పగించాలని కృష్ణజన్మస్థాన్ సేవా సంఘ్ ఆలయాన్ని పునరుద్ధరించాలని 1964లో పిటిషన్ దాఖలు చేసింది.

1968 అక్టోబర్ 2న ఇరుపక్షాల మధ్య ఒక రాజీ కుదిరింది. ఇందులో భాగంగా సేవా సంఘం ఆ భూములపై హక్కులను వదులుకొని, రెండు ప్రార్థనా స్థలాలూ కొనసాగేందుకు అంగీకరించింది. దీనితో ఈ కేసును రాజీ డిక్రీ పరంగా నిర్ణయించారు. ఈ క్రమంలోనే, ఆ స్థలంలో ఇంతకు ముందు ఆలయం ఉన్నదని, అంటే మసీదును అక్రమంగా నిర్మించారని ఆరోపిస్తూ, దానిని తొలగించాలని కోరుతూ 2017లో మథుర కోర్టులో కేసు నమోదు అయింది. అయోధ్యలోని రామజన్మభూమి కేసుపై అంతిమ నిర్ణయం అనుకూలంగా వెలువడడంతో మథుర కోర్టులో అనేక పిటిషన్లు దాఖలు అయ్యాయి. మథురలోని కోర్టు నుంచి జిల్లా కోర్టుకు చేరుకున్న కేసులన్నింటినీ అలహాబాదు కోర్టు స్వీకరించడంతో, దానిని ఈద్గా కమిటీ సుప్రీం కోర్టులో సవాలు చేసింది. కాగా, దానిని తోసిపుచ్చుతూ మొత్తం 18 కేసులను హైకోర్టు విచారిస్తుందని, వాటిని సస్పెండ్ చేయలేమని స్పష్టం చేసింది. హైకోర్టు షాహీ ఈద్గాను కోర్టు నేతృత్వంలో సర్వే చేసేందుకు అనుమతించింది.

తమ వారసత్వాన్ని తిరిగి దక్కించుకునేందుకు, ఆ విశ్వమంగళ విభుడు నివసించేందుకు అందమైన ఆలయాన్ని నిర్మించి, అంగరంగ వైభవంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని హిందువులంతా కోర్టు నిర్ణయం కోసం వేచి ఉన్నారు.

– రాంనరేష్


దీపావళి
శుభాకాంక్షలు...
పాయల్ శంకర్ ఎమ్.ఎల్.ఏ
ఆదిలాబాద్ అసెంబ్లి నియోజకవర్గం , బీజేపీ



# ఉలి ఎత్తిన కీర్తిపతాక!

దక్షిణ భారతదేశ ఆలయాలు అద్భుత శిల్ప కళకు పేర్గాంచిన ఆలయాలు అనేకం ఉన్నా బేలూరు, హళేబీడు ఆలయాలు దక్షిణ భారతదేశ ఆలయాలలో కచ్చితంగా చెప్పుకోవలసినవి. ఇవి ఒకే పేరుతో పిలిచినా ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంటాయి. భారతీయ శిల్పుల చేతిలోని ఉలికి ఎంత నైశిత్యం ఉన్నదో తెలియడానికి ఈ గుడులను దర్శించు కోవాలి. వీటిని చెక్కిన ఆ శిల్పాచార్యులనే కాదు, ఇంత కళను పోషించిన హోయసాల వంశీకులను కూడా తలుచుకోకుండా ఉండలేం. వీటికి కాస్త దూరంలోనే ఉంది శ్రావణ బెళగోలా. గోమతేశ్వరుని భారీ ఇక్కడే ఉంటుంది. బేలూరు-హళేబీడు హోయసాల పాలకుల రాజధాని నగరం. ఇవి వేర్వేరు పట్టణాలు. మధ్యదూరం 16 కిలోమీటర్లు ఉంది. అయినా వీటిని కలిపి పిలుస్తారు. చరిత్ర పుటలలో కనిపించే ద్వారసముద్రం ఇదే. ఇక్కడ హోయ సాలేశ్వర, చెన్నకేశవస్వామి వేంచేసి ఉన్నారు. మధ్యయుగాల భారతీయ శిల్పాచార్యుల నిరుపమాన ప్రతిభకు వీటిని రుజువులుగా భావిస్తారు. 12వ శతాబ్దానికి చెందిన ఈ రెండు ఆలయాల శిల్పం హోయసాల శిల్ప వైభవంలో పరాకాష్ట. కేవలం సింహాసనం మీద ఉన్నవారే కాదు, ఆ వంశంలోని పాలకులు, వారివారి రాణులు, పరివారం అంతా కూడా ఆలయాలను నిర్మించడం, కళను పోషించడం ఆ కాలం ప్రత్యేకత. వారు నిర్మించిన వాటిలో అత్యధికం భారీ కట్టడాలే.

అసలు వీరు కట్టించిన ఆలయాల రూపురేఖలే అంతుపట్టకుండా ఉంటాయి. ప్రాకారాలు, మంటపాలు, అంతరాలయం అలంకరణలు ప్రతి అంగుళం రమణీయమే. ఈ రెండు కర్ణాటకలోని హసన్ జిల్లాలో, పశ్చిమ కనుమలలో ఉన్నాయి. నదుల పక్క ఆలయాలు గొప్పగా పరిఢవిల్లుతూ ఉండడం పరిపాటి. అదే ఇక్కడ కూడా కనిపిస్తుంది. బేలూరు ఆలయం యాగాచి నది పక్కనే నిర్మించారు. ఇవి శైవవైష్ణవ ఆరాధనకు అభేదాన్ని తెలియచేసే క్షేత్రాలే కూడా. బేలూరులోని హోయసాలేశ్వర ఆలయం. హళేబేడులోని ఆలయం చెన్నకేశవ స్వామిది. వీటిని దక్షిణాసియాలోనే గొప్ప శిల్ప సంపద ఉన్న ఆలయాలుగా విమర్శకులు చెబుతారు. చెన్నకేశవ ఆలయాన్ని విష్ణువర్ధనుడు 1117 సంవత్సరంలో తాల్కాడ్ యుద్ధంలో చోళుల మీద సాధించిన విజయానికి గుర్తుగా నిర్మించాడు. ఈ ఆలయం పక్కనే కప్పె చెన్నగ్రాయ ఆలయం ఉంటుంది. దీని నిర్మాణాన్ని విష్ణువర్ధనుని భార్య, రాణి శాంతాదేవి ప్రారంభించింది. 103 ఏళ్ల తరువాత ఆమె మనుమడు వీర బల్లాల దానిని పూర్తి చేశాడు.

చెన్నకేశవ ఆలయం గురించి ఎంత చెప్పినా సరిపోదు. అసలు కర్ణాటక పర్యాటక రంగానికే ఇది తలమానికమైనది. దీని గోడల మీద రామాయణ, మహాభారతాలలోని ఘట్టాలు చిత్రించి ఉంటాయి.



బేలూరు



హళేబీడు






ఇక శంకరేశ్వర (హోయసా లేశ్వర) గుడి కొన్నివేల శిల్పాలు శివుని గాథలతో ఉంటాయి. క్రీస్తుశకం 1120లో దీనిని నిర్మించారు. వీటిని నిర్మించిన హోయసాలులు క్రీస్తుశకం 1000 నుంచి 1346 వరకు వైభవ స్థితిని చూశారు. అప్పుడే ఎన్నో అద్భుత దేవాలయాలను దక్షిణ భారతావని కీర్తిని పెంచుతూ నిర్మించి పెట్టారు. హోయసాలేశ్వర ఆలయం మీద దాదాపు వేయి శిల్పాలను మనం దర్శించుకోవచ్చు. ప్రవేశ ద్వారం వద్ద ఉంటే నృత్య గణపతి విగ్రహమే గొప్ప కళాఖండం. ఇదొక్కటే కాదు, ఈ రెండు ఆలయాల మీద కనిపించే చాలా దేవతామూర్తుల శిల్పాలు కళ్లు చెదిరేటంత సుందరంగా ఉంటాయి. అందులో ఎక్కువ నృత్య భంగిమలలో ఉండడం విశేషం. హోయసాలేశ్వ రాలయం నిజానికి రెండు గుళ్ల కలయిక. రెండు శివలింగాలు కూడా ఉంటాయి. ఒకటి హోయ సాలేశ్వరునిది. మరొకటి శంతలేశ్వరు నిది. అంటే శంతల అనే హోయసాల రాణి దీనిని నిర్మించారు. పక్కపక్కనే ఉండే ఈ ఆలయాలను ఒక మందిరం కలుపుతూ ఉంటుంది. గజ సమూహాలు, అశ్వికుల వరసలు అంతటా గోడలమీద దర్శనమిస్తూ ఉంటాయి.

ద్వారపాలకుల విగ్రహాలు సైతం కన్నార్పకుండా చూడవలసినంత సుందరంగా ఉంటాయి. మనుషులకి కిరీటానికీ తలకీ మధ్య ఉండే దూరం ఆ శిల్పాలలో కనిపిస్తుంది. ముక్కు రంధ్రాలు కూడా అలాగే ఉంటాయి. క్లోరిటిక్ షిష్ట అనే రకం రాయిని వినియోగించడం వల్ల ఇంత సున్నితంగా శిల్పించ డానికి అవకాశం కలిగిందని నిపుణులు చెబుతారు.

– లింగం ఉజ్జ్వల

SINCE 1969
GAJANAN
COMMITTED TO QUALITY
GAJANAN RICE

Evolving with Times, Rooted in Rice Since 1949

At Shree Gajanan Industries, our journey began in 1949, and with the establishment of Gajanan in 1969, we have cultivated a tradition of quality and trust in rice processing. Over the decades, our commitment to providing the finest rice has earned the trust of customers across the globe. Join us in celebrating this enduring tradition as we continue to deliver the best in every grain.

Experience Quality and Trust Tradition.

SHREE GAJANAN INDUSTRIES

Reg. Off.: 6-26-285, Gajanan Lane, Near Railway Gate,
Nizamabad - 503002, Telangana, India.
Ph no: +91 8462 220680, 221490 | Fax: 232080
Email: info@gajanan.net | Web: www.gajanan.net

# భూలోక వైకుంఠం శ్రీరంగం





అవతార పురుషులు, దేవతలతో పూజలందుకున్న పెరియపెరుమాళ్లు శ్రీరంగనాథుడు. సప్తప్రాకారాల మధ్య కొలువుదీరాడు. 'రక్ష్యాపేక్షాం ప్రతీక్షతే'... తనను ఆశ్రయించిన వారి బాధలు, భయాలు తీర్చేందుకు ఆయన అనంత శేషతల్పంపై ఒదిగి శయనించిన ఉంటాడని ఆశ్రితుల,ఆస్తికుల విశ్వాసం. 'కాంచీపురంలో ఛత్ర సౌందర్యం, మేల్కోటలో కిరీట సౌందర్యం, శ్రీరంగంలో నడక, నేత్ర, శయన సౌందర్యాన్ని చూచి తీరాలి' అని ప్రతీతి. మూర్తి పొడవు సుమారు పద్దెనిమిది అడుగులు. రంగనాథుని వాకిలిని 'కులశేఖరప్పడి' అంటారు.

వాల్మీకి రామాయణం, పద్మ, మత్స్యాది పురాణాలలో ఈ అలయ వివరాలు ఉన్నాయి.

***కావేరీ విరాజాసేయం వైకుంఠం రంగమందిరమ్***
***న వాసుదేవో రంగేశః ప్రత్యక్ష పరమం పదమ్***
***విమానం ప్రణవాకారం వేదరూపం మహాద్భుతమ్***
***శ్రీ రంగశాయీ భగవాన్ ప్రణవార్థ ప్రకాశకః'***

భూలోక వైకుంఠంగా పేరు పొందిన శ్రీరంగం తమిళనాడులోని తిరుచాపల్లికి సుమారు అయిదు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడి స్వామి వేదస్వరూపి కనుక గోపురం పేరు 'వేదప్రణవం'. సుమారు 156 ఎకరాల విస్తీర్ణంలో ఏడు గోపురాలతో అతి పెద్ద ఆలయంగా పేరు పొందిన దీని ఏడు ప్రాకారాలు ఏడు ఊర్ధ్వలోకాలకు ప్రతీకలని చెబుతారు (ఒకప్పుడు ఊరంతా ఈ సప్తప్రాకారాల మధ్యే ఉండేది). వీటి వృద్ధికి కృషి చేసిన వారి పేరిట వీటిని వ్యవహరిస్తారు. గర్భాలయానికి ముందున్న ప్రదేశానికి 'చందన మండపం' అని పేరు. పన్నెండు మంది ఆళ్వారులు దివ్యపాశురాలతో మంగళాశాసనం చేశారు.

శ్రీమహావిష్ణువును నిత్యం అరాధించాలనే అభిలాషతో బ్రహ్మ కృతయుగంలో గొప్ప తపస్సు చేసి, శేషశయనుడైన రంగనాథ విగ్రహాన్ని వరంగా పొందాడు. త్రేతాయుగంలో అయోధ్యాధిపతి ఇక్ష్వాకుడు, విధాత గురించి తపస్సు చేసి 'రంగ విమానం భూలోకంలో ఆరాధనలు పొందేలా తనకు అనుగ్రహించాలి' అంటూ బ్రహ్మ కొలుస్తున్న స్వామిని అర్థించాడు. అనుగ్రహించాడు బ్రహ్మ. అలా శ్రీరామ చంద్రుని పట్టాభిషేకం వరకు ఆ విగ్రహం ఇక్ష్వాక వంశస్థుల పూజలు అందుకుంది.

రావణవధ అనంతరం రాముడు అందరిని కానుకలతో సత్కరిస్తున్నాడు. విభీషణుడి వంతు వచ్చింది. రామచంద్రుడిని వీడి స్వదేశం లంకకు వెళ్లాలి కదా? అన్న విచారంతో ఉన్న విభీషణుడుని గమనించిన రామచంద్రుడు, తమ వద్ద గల రంగనాథ అర్చామూర్తిని ప్రేమతో బహూకరించాడు. ఆనందభరితుడైన విభీషణుడు బయలుదేరాడు. ఉభయ కావేరీ మధ్య భాగంలోని చంద్రపుష్కరిణిలో విభీషణుడు స్నానాది అనుష్ఠానాలు చేసుకుంటుండగా, అప్పటికి అయోధ్యలో రంగనాథ అర్చామూర్తిని దర్శించి, ఆనందించిన ధర్మవర్మ, తదితర రుషులు అక్కడికి చేరుకున్నారు. బయలుదేరుతున్న లంకాధినేతతో, 'మరికొంతసేపు స్వామిని దర్శించుకోనివ్వాల'ని కోరగా, 'శ్రీరంగని బ్రహ్మోత్సవానికి సమయం సమీపిస్తోంది.ఇక ఆలస్యానికి అవకాశం లేదు' అని విభీషణుడు బదులిచ్చాడు. 'స్వామి వారికి ఇక్కడే ఉత్సవం నిర్వహించేందుకు అనుగ్రహించండి. అందుకు సర్వ సంభారాలు క్షణాల్లో సిద్ధం చేస్తాం' అని విన్నవించారు. ఎటూ పాలుపోక విచారిస్తున్న విభీషణుడితో 'నేను నీ లంకాపట్టణం మీదనే చూపు నిలుపుతాను. నీవు ప్రతి దినం రాత్రివేళ వచ్చి అర్చించుకునే వరం అనుగ్రహిస్తున్నాను' ఆనతిచ్చాడు. అలా రంగనాథ పెరుమాళ్లు కావేరీతీరంలో స్థిరపడిపోయాడు. కాలగమనంలో ఆలయాన్ని ఇసుక దిబ్బలు కప్పి శిథిలదశగా చేరింది. వేటకు వచ్చిన చోళదేశపు రాజుకు స్వామి తన ఉనికిని చాటి ఆలయ ప్రాకారాలు నిర్మింపచేసుకున్నారు.

ఆళ్వార్లలో విశిష్టులు, విశిష్టాద్వైత మత ప్రవర్ధకులు రామాను జాచార్యుల చరమదేహం ('తిరుమేని') నేటికీ సురక్షితంగా దర్శనమివ్వడం ఈ క్షేత్రంలో మరో ప్రత్యేకత. సాధారణ శకం 1137లో (ఆర్ద్రా నక్షత్రం) పరమపదించిన రామానుజుల చరమదేహాన్ని ఖననం చేశారట. 'తిరుపళ్లి' (సమాధి)కి మరునాడు పాలు పోసేందుకు వచ్చేసరికి ఆయన సమాధిపై అంజలి ముద్రతో దర్శనమిచ్చారట. వెంటనే ఆలయం నిర్మించి ప్రతిష్ఠించారు. ఆ మూలవిరాట్‌కు ఔషధీ తైలం సమర్పించడం వల్ల ఆ తిరుమేని వర్ణవర్ణితమై సురక్షితంగా ఉంది వారి. వారి శిఖ, గోళ్లు స్పష్టంగా కనిపిస్తాయి. కంబకవి తమ 'రామాయణం'ను నాథముని ఆళ్వార్ సమక్షంలో స్వామి సన్నిధిలోనే అవిష్కరించారట. ఢిల్లీ పాదుషా కుమార్తె సుల్తానీ, ధర్మవర్మ కుమార్తె, చేరరాజుసుత ఈ క్షేత్రంలోనే మోక్షం పొందారు. 'రంగడే దైవం... పొంగలే ప్రసాద'ం అని నానుడి.

**– కౌశిక్**



# తల్పగిరిపై శ్రీవిభుడు

**ప్రసిద్ధి చెందిన శ్రీ రంగనాథ స్వామి ఆలయాలలో పినాకిని తీరంలో సింహపురి (నెల్లూరు)లో కొలువైన శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి ఆలయం ఒకటి. సాధారణ శకం 12వ శతాబ్దానికి చెందిన ఈ ఆలయాన్ని మొదట శ్రీ వైకుంఠంగా వ్యవహరించారు. సాధారణ శకం 17వ శతాబ్దం తరువాత శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి ఆలయంగా ప్రసిద్ధి చెందింది. ఆలయానికి పశ్చిమ వైపున పెన్నానది (పినాకిని) ప్రవహిస్తుంటుంది.**

ప్రధానాలయం పశ్చిమాభిముఖంగా ఉంటుంది. శ్రీరంగంలో మాదిరిగానే ఇక్కడా మూలవిరాట్ శేషతల్పంపై శ్రీ రంగనాథుడు భారీ రూపంలో నయన మనోహరంగా దర్శనమిస్తాడు. గర్భాలయం చుట్టూ ప్రదక్షిణకు వీలుగా ముఖ మండపం నిర్మించారు. ప్రదక్షిణ మండపంలో ఉత్తర భాగంలో శ్రీ రంగనాథుని పాదాలు, శ్రీ అనంత పద్మనాభ స్వామి దర్శనమిస్తారు.

స్కాంద పురాణం ప్రకారం, కశ్యప మహర్షి నిర్వహించిన పౌండరీక యజ్ఞం నుంచి ఉద్భవించి త్రేతాగ్ని జ్వాలలలో శ్రీరంగనాథ, జొన్నవాడ కామాక్షమ్మ, వేదగిరి నృసింహస్వామి ఆలయాలుగా వెలశాయి. ఆదిశేషుడే స్వయంగా గిరిగా వెలసి శ్రీమహావిష్ణువు పాదస్పర్శతో పులకించాడని, ఆయన పరంగానే ‘తల్పగిరి’గా ప్రసిద్ధమైందని కథనం.

సాధారణ శకం 7,8 శతాబ్దాల్లో సింహపురిని ఏలిన పల్లవ రాజులు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు శాసన, చారిత్రక ఆధారాలను బట్టి తెలుస్తోంది. అప్పటిలో దీనిని ‘శ్రీ వైకుంఠం’గా వ్యవహరించేవారు. సాధారణ శకం 1178-1216 మధ్య కుళోత్తుంగ చోళుల కాలంలో ఆలయం పునర్నిర్మితమైనట్లు ఆలయ శాసనాలు పేర్కొంటున్నాయి. 1879 వ సంవత్సరంలో యెరగడిపాటి వెంకటాచలం పంతులుగారు ఈ ఆలయ తూర్పు రాజగోపురాన్ని నిర్మించారు. పెన్నానది ఇంచుమించు ఆలయ ముఖ ద్వారం వరకు రావడంతో వెనుక భాగంలో మరో ముఖద్వారం ఏర్పాటైంది. ఈ దేవాలయంలోని అద్దాల మండపం ప్రత్యేక ఆకర్షణ.

మహాకవి తిక్కన ఈ దేవాలయంలోనే మహాభారతాన్ని తెలుగులోకి అనువదించాడని చెబుతారు. వైష్ణవ 108 దివ్యదేశాల పరంపరలో తొలుత ఈ క్షేత్రం లేకపోయినా సుమారు 180 ఏళ్ల నాటి సంఘటనతో దీనిని 109వ దివ్యదేశంగా పరిగణిస్తున్నారు.

845 ప్రాంతంలో వానమామలై పీఠాధిపతి నెల్లూరులోని చిత్రకూటంలో బసచేసినప్పటికీ .. దివ్య దేశాలలో ఇది ఒకటి కాదన్న కారణంగా స్వామి వారిని దర్శించలేదట. దీంతో రంగనాథుడు, ఆ జీయర్ కలలో కనిపించి ఆగ్రహం వ్యక్తం చేయడంతో పినాకినిలో స్నానమాచరించి స్వామి వారిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారట. నాటి నుంచి ఇది మరో దివ్యదేశంగా విరాజిల్లుతోంది. ఏటా ఫాల్గుణ శుద్ధ దశమి నుంచి బహుళ పంచమి వరకు వార్షిక కల్యాణోత్సవాలు జరుగుతాయి. అమ్మవారు ఆండాళ్, ఆళ్వారలకు వార,పక్ష, మాస, సంవత్సరోత్సవాలు వైభవంగా జరుగుతాయి. – రామానుజ కల్యాణ్

Cell : 98480 93432
Ph : 040-29803692

NANI TRANSFORMERS

# NANI ELECTRO TECHNICS PVT. LTD.

AN ISO 9001 : 2008 CERTIFIED COMPANY

Manufacturing & Repairs of

Distribution, Power, Furnace and Special type Transformers Range upto 132 kv class

*Managing Director :* RAGHAVENDRA RAO SURAPANENI

***OFFICE :***
HIG - 187, Flat No. 501, 1st Phase,
Near Dhanalakshmi Centre, K.P.H.B.Colony, Kukatpally,
HYDERABAD - 500085
Ph : 040 - 29803692
Email : nanitransformers@gmail.com,
info@nanitransformers.com
website : www.nanitransformers.com

***Factory :***
Plot No. 39/16 to 20, Sy. No. 177,
Vani Enclave,
Near Coco-Cola Bottling Co.,
Miyapur to IDA Bollaram Road,
Ameenpur (V),
Patancheru(M), Medak Dt.
Pincode : 502032





# శ్రీ వైష్ణవ ఆగమము అర్చామూర్తి ప్రాధాన్యము

దేవ, మనుష్య, తిర్యక్ స్థావరములకు ఆశ్రయణీయుడైన శ్రీమన్నారాయణుడు పర, వ్యూహ, విభవ, అంతర్యామి, అర్చా అనే అయిదు రూపాలుగా ఉంటారని శ్రీ వైష్ణవ ఆగమం తెలియచేస్తోంది.

పరవాసుదేవుడు శ్రీ వైకుంఠములో శ్రీదేవి, భూదేవి నీళాదేవిలతో ధర్మపీఠంపై సుఖాసీనుడై అనంత, గరుడ, విష్వక్సేన మొదలైన నిత్యసూరుల, ముక్తపురుషుల సేవలను అందుకుంటూ ఉంటాడు.

దేవతలకు ఏదైనా ఉపద్రవమో, ఆపదో సంభవించినపుడు బ్రహ్మదేవుని ముందు పెట్టుకొని దేవతలు చేసే ప్రార్థనను వినడానికి శ్రీమన్నారాయణుడు పరమపదము నుంచి దిగివచ్చి పాల సముద్రములో ఆదిశేషునిపై వ్యూహ వాయుదేవ రూపంలో శయనించి ఉంటాడు.

పరవ్యూహాలు అనే ఈ రెండూ ఈ శరీరంతో పొందడానికి సంభవము కానట్టివి.

సర్వరక్షకుడైన శ్రీహరిని స్మరిస్తూ, ఆయన గుణాలను, చేష్టలను తలుస్తూ ఉండే సాధు పుంగవులకు దుష్టస్వభావం కలవారి వలన ఏమైనా ఆపదలు సంభవించినపుడు సాధు సజ్జనులను రక్షించి, దుర్మార్గులను శిక్షించడానికి ధర్మసంస్థాపనకు శ్రీహరి.... శ్రీరామ, శ్రీకృష్ణ మొదలైన అనేక అవతారాలను దాల్చాడు. ఈ అవతారాను విభవ రూపాలు అంటారు. ఇవి ఏదో ఒక దేశమున, ఏదో ఒక కాలమున సంభవించినవి. ఈ విభవ రూపాలు తరువాత కాలంలో జన్మించిన వారు పొందడానికి వీలుకానివి.

ఇక అందరూ ఉపాసించడానికి వీలుగా శ్రీమన్నారాయణుడు అణు స్వరూపుడైన జీవునిలో తాను అణువుగా, అంతర్యామిగా హృదయ స్థానంలో “అంతః ప్రవిష్టః శాస్తా జనానామ్” అన్నట్లుగా అధివసిస్తూ జీవులను నియమిస్తూ ఉంటాడు. అయితే అందరిలో ఉంటే ఈ అంతర్యామి తత్త్వం కంటికి కనపడదు. ‘సాధన సప్తకం’తో అష్టాంగ యోగంతో యోగీశ్వరులు, మునిపుంగవులు మాత్రమే అంతర్యామిని మనోనేత్రంతో, (జ్ఞాననేత్రముతో) తెలుసుకోగలుగుతారు.

అందరి కంటికి కనబడే అర్చా రూపమే ప్రధానమైనది. శ్రీమ న్నారాయణుడు అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, పరాత్పరుడు (పైనున్న దేవతలకే పూజ్యుడు) అయినప్పటికీ “అర్చః సర్వసహిష్ణుః అర్చక పరాధీన అఖిల ఆత్మస్థితిః” అర్చించే, ఆరాధించే వారి అధీనంలో ఉంటూ వారి సేవలను అందుకుంటూ అర్చామూర్తిగా విగ్రహ రూపంలో కొలువుదీరి ఉంటాడు.

శ్రీరంగం, తిరుమల, కాంచీపురం ఈ విధంగా సుప్రసిద్ధమైన 108 దివ్యక్షేత్రములలో, వివిధ నగరాలలో గ్రామాలలో శ్రీవైష్ణవ ఆగమశాస్త్ర ప్రకారం ప్రతిష్ఠించిన దేవాలయాలలో, శ్రీమన్నారాయణుడు భక్తులు కోరుకున్న అలంకారాలతో, వాహనసేవలలో దర్శనమిస్తూ, వారి కోరికలను తీరుస్తూ లోకరక్షణ కార్యాన్ని నిర్వహిస్తూ ఉంటాడు. అర్చామూర్తి ప్రాధాన్యాన్ని వాత్స్యవరదాచార్యులవారు పరత్వాది పంచకం అనే స్తోత్రంలో

**“శ్రీరంగస్థల వేంకటాద్రి**
**కరిగిర్యాదౌ శతేష్టోత్తరే**
**స్థానే గ్రామనికేతనేషు**
**చ సదా సాన్నిధ్య మాసేదుషే।**
**అర్చారూపిణమర్చకాభిమతితః**
**స్వీకుర్వతే విగ్రహం**
**పూజాం చాఖిల వాంఛితాన్**
**వితరతే శ్రీశాయ తస్మైనమః॥**

అంటూ ప్రస్తుతించారు.

దివ్యక్షేత్రాలలో అర్చామూర్తిగానున్న స్వామికి ఉపచారాలు ఏ విధంగా జరగాలో తెలుపుతూ వేయి సంవత్సరాల క్రితం శ్రీరామానుజాచార్య స్వామి ఒక క్రమపద్ధతిని ఏర్పరిచారు. ఆళ్వారులు, పూర్వ ఆచార్యులు దివ్యక్షేత్రాలలో ఉండే అర్చామూర్తుల దగ్గరనే శరణాగతి చేశారు. దివ్యక్షేత్రాలలోని అర్చామూర్తి వైభవాన్ని కీర్తిస్తూ తమిళభాషలో దివ్య ప్రబంధాలను అందించారు.

విశ్వశాంతి కొరకు నిర్వహించే వైదికమైన యజ్ఞయాగాది క్రతువుల నిర్వహణ సమయంలో యజ్ఞభోక్తగా అర్చామూర్తినే సంభావిస్తూ ఆగమ పండితులు ఆయా క్రియా కలాపాలను నిర్వహిస్తూ ఉంటారు.


గర్భాలయంలో ప్రాణప్రతిష్ఠను పొందిన మూలమూర్తి నిత్యారాధనలను సక్రమంగా అందుకుంటూ; వివిధ ఉత్సవాలలో, బ్రహోత్సవ సమయంలో వివిధ వాహన సేవలలో ఉత్సవ మూర్తులు ఆయా ఉపచారాలను గ్రహిస్తూ భక్తులకు కొంగు బంగారంగా, కొండంత అండగా ఉంటూ యోగక్షేమాలను అనుగ్రహిస్తూ ఉంటాడు.

“రక్షిష్యతీతి విశ్వాసః” పరమాత్మ చరాచర ప్రాణి వర్గాన్ని రక్షించడానికే సన్నిహితంగా అర్చామూర్తిగా ఉన్నాడనే విశ్వాసం మనలో ఎంత బలంగా ఉంటే అంతటి మహత్తరమైన రీతిలో మనం ఈ సంసార సముద్రం నుంచి సులభంగా ఉద్ధరింపబడతామనే విషయాన్ని మన ప్రాచీన వాఙ్మయం, ఆగమ గ్రంథాలు సుస్పష్టంగా పేర్కొన్నాయి.

భారతీయ సంస్కృతిలో, సంప్రదాయంలో ఆగమ గ్రంథాలలో అర్చామూర్తికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు.



సముద్రాల శఠగోపాచార్య


Gangothri®
the
trilogy of
living
THE HIGH RISE COMING SOON
GANGOTHRI
TRIBHUJA
KOLLUR
at TELLAPUR
of Kollur, Exit-II
Mobile : +91 9652 233 699
E-mail : info@gangothri.org
Website : www.gangothri.org



# అవిభాజ్యులు జగన్మోహిని, కేశవులు

పచ్చటి కోనసీమ ప్రాంతంలో వశిష్ఠ, గౌతమి అనే గోదావరి ఉపపాయల నడుమ గల పవిత్ర క్షేత్రమే ర్యాలి. ర్యాలి అంటే పడటం అని చెబుతారు. అయ్యప్పస్వామి జననంలో జగన్మోహిని అవతారంలో ఉన్న విష్ణువును చూసి పరమేశ్వరుడు మోహితుడై ఆమె వెంటపడగా వారి సంభోగ ఫలితంగా అయ్యప్పస్వామి జన్మిస్తాడు. అదే సమయంలో జగన్మోహిని శిరస్సు నుండి పుష్పం రాలి కింద పడిందని పురాణం. ఆ పుష్పం పడిన ప్రాంతమే ఇప్పటి ర్యాలి క్షేత్రమని పురాణ గాథలు చెపుతున్నాయి. అదేవిధంగా మరొక చారిత్రకు ఆధారాన్ని కూడా మనం ప్రస్తావించుకోవచ్చు.

క్రీ.శ.11వ శతాబ్దంలో అప్పటి చోళరాజు విక్రమదేవుడు వేటకై వచ్చి అలసిపోయి ఒక చెట్టు క్రింద సేద తీరుతాడు. అదే సమయంలో విక్రమదేవుని రథం మేకు జారి కిందపడపోయిందట. విక్రమ దేవునికి మహా విష్ణువు కలలో కనిపించి రథం మేకు కిందపడిన ప్రదేశం వద్ద తనకు గుడి కట్టించాలని చెప్పారట. వెంటనే రాజు కలలో నుంచి తేరుకొని ఆ ప్రదేశాన్ని వెతికి తవ్వించగా అక్కడ జగన్మోహినీ కేశవస్వామి విగ్రహం బయట పడిందట. విక్రమదేవుడు వెను వెంటనే అక్కడ ఆలయ నిర్మాణం గావించారట.

ఈ క్షేత్ర విశేషం జగన్మోహినీ కేశవస్వామి, ఉమాకుండలేశ్వరస్వామి ఎదురెదురుగా ఉండడం. విష్ణుభగవానుడు ఎటువంటి అవతారంలోనైనా సులువుగా పరకాయ ప్రవేశం చేయగల దిట్ట. ఆ పరకాయ ప్రవేశ ఫలితమే జగన్మోహినీ అవతారం విష్ణువు లోక కల్యాణార్థం జగన్మోహిని అవతారం ఎత్తినట్టు శ్రీ మహాభాగవత ఇతిహాసంలో పేర్కొన్నారు.


విష్ణువు జగన్మోహినీ అవతారం ఎత్తిన ప్రదేశమే ర్యాలి. ఈ ఆలయానికి ఎదురుగా ఉమాకుండ లేశ్వరస్వామి పశ్చిమ ముఖంగా తిరిగి ఉంటాడు. శివలింగాన్ని బ్రహ్మ కమండలంచే పావనం చేసినందున పరమేశ్వరుడిని ఉమా కుండలేశ్వరస్వామి అని వ్యవహరిస్తుంటారు.

భారతీయ శిల్పకళా నైపుణ్యం ఈ విగ్రహంలో కనపడుతుంది. శ్రీ మహావిష్ణువు ప్రత్యక్ష రూపం శ్రీ జగన్మోహినీ కేశవస్వామి. ఈ విగ్రహం ఏకశిల గ్రామ శిలతో తయారైంది. ముందువైపు విష్ణువు, వెనకవైపు జగన్మోహినీ రూపం కలిగి ఉండటం ప్రత్యేకత. స్వామి పాద పద్మాల మధ్య గంగాదేవి చిన్నతల నుండి గంగ నిరంతరం ప్రవహిస్తూ ఉంటుంది. విగ్రహం ముందువైపు విష్ణువు శంఖం, చక్రం, గద, అభయహస్తం కలిగి వుండి, విగ్రహం పై భాగాన ఆదిశేషుడు పడగవిప్పి నీడనిస్తున్నట్లు ఉండడం ప్రత్యేక విగ్రహం వెనుక భాగంలో రెండు చేతులు, చక్కటి జుట్టుముడి, అందమైన శరీరాకృతి వంటివి కలిగి సంపూర్ణ స్త్రీ మూర్తి లక్షణాలు కలిగి ఉంటుంది. స్వామివారికి జరిగే అన్నపూజలు, హారతులు విగ్రహం వెనుక భాగంలో కూడా జరుగుతాయి.

డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఆత్రేయపురం మండలంలో ఈ ర్యాలి గ్రామం ఉంది. రాజమండ్రి నుండి 40 కిలోమీటర్లు, కాకినాడ నుండి 74 కిలోమీటర్లు, అమలాపురం నుండి 34 కిలోమీటర్లు ప్రయాణించి ర్యాలి గ్రామాన్ని చేరవచ్చు. ప్రసిద్ధ వెంకటేశ్వరస్వామి దేవాలయం ఉన్న వాడపల్లి కూడా ర్యాలీ గ్రామానికి సమీపంలోనే ఉంది.

చోళరాజులు హయాంలో నిర్మించిన ఆలయం జీర్ణం కావడంతో 1936లో గుడి ప్రాకారాలు తిరిగి నిర్మించారు.

**– జవహర్**


With Best Compliments from :
KD
KRISHNADAS & CO.
JEWELLERY EXPORTERS & IMPORTERS
(Appointed Jewellery Valuer, Govt. of India)
Amrutha Hills, Topaz Building, Green Lands Road,
Somajiguda, Hyderabad - 500 082. INDIA
Email : kdjewels@gmail.com
Off : 040 - 2340 7723 - 2340 3430
Res : 040 - 2354 1271
Happy Diwali

# 'చిన్ని' కృష్ణా! నిన్ను చేరి కొలుతు...

బాలకృష్ణుడు కొలువైన అతి సనాతన క్షేత్రం కన్నడ దేశంలోని ఉడిపి. శ్రీకృష్ణ భగవానుడు ఒక చేతితో చల్ల కవ్వం, మరో చేతితో తాడుతో చిన్ని కృష్ణుడిగా దర్శనం ఇచ్చే ఏకైక వైష్ణవ దివ్య క్షేత్రం. వెండితో కూడిన 'నవగ్రహ కిండి' (తొమ్మిది రంధ్రాలు) అనే కిటికీ నుంచే భక్తులు దర్శనం చేసుకుంటారు. వెలుపలి కిటికీ నాటి ప్రముఖ సన్యాసి కనకదాసు పేరుతో ప్రసిద్ధం.

జగద్గురు మధ్వాచార్యులు సాధారణ శకం 13వ శతాబ్దంలో ఈ ఆలయాన్ని నెలకొల్పారు. సముద్రంలో కొట్టుకు వచ్చిన ఒక నౌకను ఆయన కాపాడినప్పుడు దాని యజమాని కృతజ్ఞతగా వజ్రవైఢూర్యాలను కానుకగా ఇవ్వజూపాడట. వాటిని తిరస్కరించిన ఆచార్యుల వారు నౌకలోని గోపీ చందనం శిలను మాత్రమే స్వీకరించారు. ఆ శిలలో భగవానుడి దివ్య మంగళ విగ్రహం బయటపడింది. మునుపటి యుగంలో సాక్షాత్తు రుక్మిణీదేవి ఆరాధించిన విగ్రహంగా దివ్యదృష్టితో గ్రహించి మకర సంక్రాంతి నాడు దానిని ఉడిపిలో ప్రతిష్ఠించారు. నిత్యకైంకర్యాల, ఆలయ వ్యవహారాల నిర్వహణ కోసం తన శిష్యుల నుంచి ఎనిమిది మందిని ఎంపిక చేసి అష్టమఠాలను (పలిమారు, అదమారు, కృష్ణాపురా, పుత్తిగె, శిరూరు, సోదె, కణ్ణియూరు, పెజావర్) స్థాపించారు. ఇవి మందిర మాడవీధులలో ఉంటాయి. ఈ పీఠాధిపతులను కన్నడలో 'అష్ట మాతగ'లు అంటారు.

ఆ మఠాల గురుపరంలోని వారు రెండు సంవత్సరాలకు ఒకసారి అర్చనాదుల బాధ్యతలు స్వీకరిస్తారు. ఆ సందర్భంగా నిర్వహించే వేడక (ఉడిపి పర్యాయం) ఘనంగా ఉంటుంది. ఒకమారు ఆ భాగ్యం దక్కిన వారు మరో అవకాశం కోసం పద్నాలుగేళ్లు నిరీక్షించవలసి ఉంటుంది. ఆదిలో ఒక్కొక్క పీఠాధిపతి రెండు నెలల పాటు ఈ బాధ్యతలు నిర్వహించేలా కట్టడి ఉండేది. తర్వాతి కాలంలో అది రెండేళ్లకు పెరిగింది. 'పర్యాయం' బాధ్యతలు స్వీకరించే పీఠాధిపతి ఈ క్షేత్రానికి సుమారు పన్నెండు కిలోమీటర్ల దూరంలోని దండతీర్థంలో పవిత్రస్నానం ఆచరించి మేళతాళాలతో ఆలయానికి చేరుకొని, కనకదాసు కిటీకి నుంచి చిన్ని కృష్ణుడిని దర్శించుకుంటారు. మధ్వాచార్యులు ఉపయోగించిన వెండి అక్షయపాత్ర, గరిట, తాళాలను వీడ్కోలు తీసుకునే పీఠాధిపతి, బాధ్యతలు స్వీకరించే పీఠాధిపతికి అందచేస్తారు. ఈ కార్యక్రమానికి మిగతా ఏడు పీఠాధిపతులు హాజరవుతారు.

కృష్ణయ్యకు మురుకులు, చక్కిలాలు ప్రీతికర ప్రసాదాలు. ముఖ్యంగా కృష్ణాష్టమి నాడు రవ్వ, బూందీ, నువ్వులు, మరమరాలతో రకరకాల లడ్లు నైవేద్యంగా పెడతారు. బాలకృష్ణుడిగా గోకులంలో ఆరగించిన గ్రామీణ వంటలంటే అత్యంత ఇష్టమట. ఆలయంలో మధ్యాహ్న సమయంలో వచ్చిన ప్రతి భక్తుడికి ప్రసాద(భోజనం) వితరణ ఉంటుంది. దీనిని 'అన్నం పరబ్రహ్మ స్వరూపం' అని పిలుస్తారు. ఆలయ నిర్వహణకు అయ్యే ఖర్చులకు భక్తుల స్వచ్ఛంద విరాళాలు ఉపకరిస్తాయి. అష్టమఠాలు కొంతమేర భరిస్తాయి. 1975 దశకంలో వచ్చిన భూ సంస్కరణల ఫలితంగా కృష్ణ మఠానికి పెద్ద ఎత్తున భూములు సమకూరాయి.

**– జాగృతి డెస్క్**




PAIDI RAKESH REDDY
FOUNDATION
PAIDI
RAKESH REDDY
FOUNDATION
ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
గోరంత సాయం...
కొండంత ధైర్యం...
దసర,
దీపావళి
శుభాకాంక్షలు
పైడి రాకేష్ రెడ్డి గారు
ఎమ్మెల్యే, ఆర్మూర్
కుమార్తె
పైడి సుచరిత రెడ్డి గారు

# రామేశ్వరానికి రాముడి పాదస్పర్శ

శ్రీరాముడి జీవిత ఘట్టాలతో సంబంధం ఉన్న క్షేత్రం రామేశ్వరం. తమిళనాడులోని రామనాథపురం ప్రాంతంలో పంబన్ దీవిలో రామేశ్వరం ఆలయం ఉంది. రామనాథస్వామి ఆలయమని కూడా పిలుస్తారు. ఈ క్షేత్రానికి అరుదైన విశేషాలు ఉన్నాయి. ఇది వైష్ణవ, శైవ క్షేత్రాల సంగమం. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాలలో ఇదీ ఒకటి. బదరీనాథ్, ద్వారక, పూరీ జగన్నాథ్ క్షేత్రంతో పాటు రామేశ్వరాన్ని కలిపి మరో చార్‌ధామ్‌గా పిలుస్తూ ఉంటారు. ఇక్కడ ఉన్న పురాతన ఆలయాన్ని శ్రీలంక పాలకుడు పరాక్రమబాహు 12 శతాబ్దంలో విస్తరించాడని చరిత్ర చెబుతోంది. ఇందుకు సంబంధించిన ఒక శిలాశాసనం ఆలయంలో ఉంది. తరువాత పాండ్యులు, నాయకరాజులు, మధురై పాలకులు మరింత వృద్ధి చేశారు.

ఈ ఆలయానికీ, శ్రీరాముడికీ ప్రత్యక్ష సంబంధం ఉందని స్థలపురాణాలు చెబుతాయి. ఇక్కడి ఆలయంలోని శివలింగాన్ని రాములవారే స్వయంగా ప్రతిష్ఠించాడని ప్రతీతి. అంతటి శిల్ప సంపదతో, విస్తృత దేవాలయ ప్రాంగణాన్ని నిర్మించింది మాత్రం తరువాతి కాలపు పాలకులే. ఇక్కడ ఆలయంలోని శివలింగ ప్రతిష్ఠకు వెనుక ఉన్న పురాణగాథ లోతైనది. రావణుడు అపహరించిన సీతమ్మను తిరిగి తీసుకురావడానికి వానరసేనతో కలసి లక్ష్మణ సమేతుడై రాముడు స్వర్ణలంక మీద దండయాత్రకు వెళ్లాడు. రావణబ్రహ్మను రాముడు వధించాడు. తిరిగి అయోధ్యకు ప్రయాణమై వెళుతున్నప్పుడు ఇక్కడ రాముడు శివలింగాన్ని ప్రతిష్ఠించాడు. కారణం– ఆ యుద్ధంలో రావణబ్రహ్మను చంపడం వల్ల వచ్చిన బ్రహ్మహత్యా దోష నివారణకే. తన పరమభక్తుడిని వధించినందుకు పరమేశ్వరుడికి ఆగ్రహం రాకుండా ఉండేందుకు రాముడు ఈ పుణ్యకార్యం నిర్వహించాడు. దీనికి అగస్త్య మహర్షి సూచన కూడా ఉంది. లింగ ప్రతిష్ఠకు సంబంధించిన మరొక ఉప కథ కూడా ఉంది. ఇంతటి మహత్తర కార్యక్రమం కోసం శివలింగాన్ని తేవడానికి హనుమను రాముడు కైలాసానికి పంపించాడు. అయితే అనుకున్న సమయానికి హనుమ అక్కడకి తిరిగి చేరుకోలేదు. దీనితో సీతమ్మ చేసిన చిరు సైకత లింగాన్నే ప్రతిష్ఠించారు. తరువాత హనుమ తెచ్చిన నల్లటి భారీ శివలింగాన్ని కూడా రాముడు ప్రతిష్ఠించాడు.

రామేశ్వరం క్షేత్రం పేరు చెప్పగానే గుర్తుకు వచ్చేది– ఆలయ ప్రాంగణంలోని 64 బావుల తీర్థాలు. వీటిలో 14 బావుల గురించి స్కందపురాణం ప్రస్తావించింది. ఇవన్నీ ఒకే ప్రాంగణంలో ఉన్నప్పటికి దేని రుచి దానిదే. ప్రతి బావి తీర్థానికి కొన్ని ఔషధ గుణాలు ఉన్నాయి. లోపలి శివలింగాన్ని దర్శించుకునే ముందే ఈ బావుల తీర్థంతో భక్తులు స్నానమాచరిస్తారు. తద్వారా పవిత్ర మనసుతో, క్షాళన చెందిన దేహంతో లోపలికి వెళతారని విశ్వాసం. ఇందులో మొత్తం 3850 అడుగుల పొడవైన మూడు నడవాలు ఉంటాయి.

తమిళనాడుకు రాముడికీ సంబంధమే లేదని దబాయించే ద్రవిడ పార్టీల కళ్లు తెరిపించగల స్థాయిలో అక్కడ రామాలయాలు ఉన్నాయి. ఎక్కువ ఆలయాలు వందలాది సంవత్సరాల క్రితానివే. సతుర్భుజ రామర్ ఆలయం (పోన్ పధార్ కూడమ్), వల్వీల్ రామర్ కోవిల్ (తిరు పుల్లభూతంగుడి) ఇక్కడే ఉన్నాయి. రాముడికే ప్రత్యేకంగా పంచ రామక్షేత్రాలు కూడా ఇక్కడే ఉన్నాయి.

– రాచమల్ల జగదీశ్వర ప్రసాద్






ఇప్పుడు మన నిజామాబాద్‌లో మొట్ట మొదటిసారిగా.....
ఇప్పుడు సాధ్యమౌతుంది విజయలక్ష్మి హాస్పిటల్ ద్వారా
కోత లేకుండా, నొప్పి లేకుండా, మత్తు అవసరం లేకుండా, శస్త్ర చికిత్స ( సర్జరీ ) లేకుండా,
మహిళల యొక్క అన్ని సమస్యలకు చికిత్స జర్మన్ లేజర్ ద్వారా అవుతుంది.
లేజర్ ద్వారా చికిత్స యొక్క ప్రయోజనాలు
కేవలం ఒక గంట హాస్పిటల్ నుండి డిస్చార్జ్
ఎటువంటి పత్యం చేయనవసరము లేదు.
ఎటువంటి నొప్పి / మరక / మార్క్ ఉండదు.
వేంటనే ప్రయోజనం కనబడుతుంది.
ఎవరెవరు లేజర్ ద్వారా చికిత్స పొందవచ్చు
1. తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు, నవ్వినప్పుడు మూత్రము లీక్ అవడం.
2. యోనిలో ఎండినట్లు ఉండటం / తరచుగా ఇన్‌ఫెక్షన్ జరగడం
3. ప్రసవం తర్వాత యోని ద్వారము వదులుగా అవడం
4. శ్వేత జాలం ( తెల్లబట్ట ) యొక్క చికిత్స ( ల్యుకోరియా )
5. మెనోపాజ్ ( ముట్టు ఆగిపోయిన ) తర్వాత చర్మం,
కండరాలు వదులుగా అవ్వడం
6. సంభోగంలో నొప్పి కలగడం / ఆసక్తి కోల్పోవుట
Dr Bandari Sujatha MD DGO
Certified in Aesthetic and Cosmetic Gynaecology
మరలా యవ్వనంగా ఉండండి, మీ అంతర్గత ఆనందాన్ని పొందండి.
బండారి గ్రూప్
విజయలక్ష్మి హాస్పిటల్
లాపరోస్కోపి, సంతాన సాఫల్య కేంద్రము & ప్రసూతి, స్త్రీ వైద్యశాల
రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ ఎదురు సందు, డా॥ ప్రభాకర్ పిల్లల ఆసుపత్రి వెనుక, ఖలీల్‌వాడి, నిజామాబాద్
ఫోన్ : 08462-253344, సెల్ : 85002 53344

ఆలయం

# కళ, సామాజిక సేవాకేంద్రం

**ఆలయం – ఎన్నో ప్రాచీన కళలకు నిలయం. శిల్పం, నాట్యం, సంగీతం మొదలైన 64 కళల్లో ఎన్నో ఆలయం నుండి వర్ధిల్లాయి. మన చరిత్ర అంతా ఆలయాల్లో ఇమిడి ఉంది. మన దేవాలయాలను విదేశీయులు దర్శించడం, శిల్పాన్ని గొప్పగా వర్ణించడం, దాని వెనుక ఉన్న రహస్యం ఏమిటో పరిశోధించడం, దానిపై రచనలు మొదలైనవన్నీ రెండు, మూడు వందల ఏళ్లకు పూర్వమే ఉన్నాయి.**

తమిళనాడుకు చెందిన రామరాజు 1874లో హిందూ దేవాలయాలకు సంబంధించి రాసిన ఒక వ్యాసం రాయల్ ఏషియాటిక్ లైబ్రరీ సచిత్రంగా ప్రచురించడం ఆలయాలపై ఉన్న రచనల్లో తొలిది.

### ఆలయ నిర్మాణం శాస్త్రీయ విజ్ఞానం

మన దేవాలయాలు అమోఘమైన ఆధ్యాత్మిక పరిణతికి నిలయాలు. అద్భుత శక్తికేంద్రాలు. ఆలయ ని స్థలాన్ని సేకరించడం మొదలు, ఆలయ నిర్మాణ నమూనాలను రూపొందించడం, ఆలయంలో ప్రతిష్ఠించే దేవతావిగ్రహాలు ఇతర శిల్పాల నిర్మాణానికి శిలలను గుర్తించడం, విగ్రహనిర్మాణం ఇవన్నీ ఒక క్రమరీతిలో జరుగుతాయి.



ప్రసిద్ధ ఆలయాలన్నీ నదీతీరాలలో, పర్వత ప్రాంతాలలో, అరణ్యభూములలో నిర్మితమై పుణ్యక్షేత్రాలుగా ప్రాచుర్యం పొంది ఉంటాయి. దీనికి స్థల ప్రాధాన్యమే కారణం.

నదీతీరం, పర్వతప్రాంతం, అరణ్యాలలో భూమి అంతర్గతంగా ఒకరకమైన ప్రత్యేకశక్తిని కలిగి ఉంటుంది. దీన్ని స్థలభోగం శిలభోగం అంటారు. ఆధునిక విజ్ఞానం కూడా ఈ విషయాన్ని అంగీకరిస్తోంది. కాలక్రమములో రాజధాని, పట్టణం, నగరం, పల్లెలలో కూడా ఆలయాలు నిర్మాణమై భక్తులకు కల్పవృక్షంగా నిలిచాయి. లౌకికమైన నిత్య జీవితంలో ఎదురయ్యే ఎన్నో సమస్యలతో, పని భారంతో సతమతమయ్యే ప్రజలు ఆలయాలను దర్శించి, తమ జీవిత పరమార్థం తెలుసుకున్నారు.

### శాశ్వతత్వానికి చిరునామా

ఆలయాలలో విగ్రహాలను రూపొందించేందుకు వాడే శిలకు కొన్ని ప్రత్యేకతలుంటాయి. విగ్రహనిర్మాణాలకు నిర్దిష్టమైన శాస్త్ర ప్రమాణాలతో కూడిన కొలతలు ఉంటాయి. శైవాగమాలలో ఒకటైన మకుటాగమం ఇలా అంటుంది. “మానేన నిర్మితే బింబే స్వయం ఆభాతి దైవతం” అంటే “సరైన కొలతలతో నిర్మించిన విగ్రహంలోకి స్వయంగా దేవుడు కొలువు తీరుతాడు.”

కాబట్టి విశ్వశక్తి(కాస్మిక్ ఎనర్జీ)ని గ్రహించేవిధంగా మన ఆలయ నిర్మాణాలు ఉంటాయి. ఆధునిక విజ్ఞానవేత్తలెందరో ఈ విషయాన్ని సైన్స్ పరంగా నిరూపించారు.

కాలిఫోర్నియా విశ్వవిద్యాలయములోని డా.జె.డి మిల్లే అనే అర్వాచీన పండితుడు కాశీక్షేత్రంలోని ద్వాదశాదిత్యుల ఆలయాలను పరిశీలించి, అవి సౌరశక్తిని గ్రహిస్తున్నాయని నిరూపించాడు.

దేవాలయాలలో విగ్రహ ప్రతిష్ఠకు పూర్వం ఆ విగ్రహం క్రింద ఒక యంత్రాన్ని ప్రతిష్ఠిస్తారు. దేవతామూర్తులకు నిత్యం చేసే అర్చనాదులు, ఆ దేవతలకు ఉద్దేశించి చెప్పే మంత్రశక్తిని ఆ యంత్రం గ్రహించగలుగుతుంది. శబ్దానికి శక్తి ఉందనే విషయం ఆధునిక విజ్ఞానంలో కూడా ఉంది. ఇలా యంత్రం గ్రహించిన శక్తి విగ్రహానికి చేరుతుంది. ఈ విధంగా మన ఆలయాలు భూగర్భంలోని శక్తిని పొందుతున్నాయి. అలాగే దేవతా విగ్రహాలు శబ్దశక్తిని గ్రహించడం వలన ఆలయం చుట్టూ ఆధ్యాత్మిక శక్తి తరంగాలు వ్యాపించి వుంటాయి.

మనం ఆలయాన్ని సందర్శించినప్పుడు ఆలయాలలో శక్తితరంగాలు మనలను స్పర్శిస్తాయి. దాంతో మనం ఆధ్యాత్మిక అనుభూతికి లోనవుతాం.

### విగ్రహం కాదు.. సాక్షాత్తు భగవంతుడే

ఆలయాలలో నెలకొన్న అర్చామూర్తులు కేవలం విగ్రహాలు కాదు. అవి సాక్షాత్తు మనం ఆరాధించే భగవంతుని స్వరూపాలు. ఆ విగ్రహాలను పదార్థ జ్ఞానంతో అంటే శిలామయంగా,


కందుకూరి వేంకట సత్యబ్రహ్మాచార్య
ఆగమ,శిల్పశాస్త్రపండితులు


ANNAPURNA SEEDS
Quality Paddy Seeds
Prop: Chandupatla Venugopal Reddy
ANNAPURNA SEEDS & FARMS
Sy. No. 1581, Industrial Area, Vill: Madikonda, Mdl: Kazipet,
Dist: HANUMAKONDA - 506 142. Telangana State
e-mail: annapurna5059@gmail.com Cell: 98481 29208


ఆదిలక్ష్మి ఫార్మసీ
ప్రియమైన నా హిందూ బంధువులకు,కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులందరికీ హృదయపూర్వక
దీపావళి పర్వదిన శుభాకాంక్షలు
మా వద్ద 24 గంటలు 365 రోజులు అన్నిరకముల అత్యవసర మెడిసిన్,సర్జికల్స్
మరియు జనరల్ ఐటమ్స్ దొరుకును..
మీ
కొంతం. సంగీత్
ఆదిలక్ష్మి ఫార్మసీ ఎం.జి.ఎం ఎదురుగా వరంగల్..
Call : 8341740999, 9704699900



లోహమయంగా, దారువుగా చూసేవాడు నరకానికి పోతాడు. త్రేతాయుగంలో దశరథుడు వేటాడుతూ క్రూరజంతువని భావించి శ్రవణకుమారుని బాణంతో కొడితే చివరిగా ఈ మాట అంటాడు "తాను ఎప్పుడూ ఆలయంలోని విగ్రహాన్ని కేవలం శిలగా భావించలేదే? అయినా నాకెందుకీ మరణం కలుగుతోంది?" కనుక దేవతావిగ్రహాన్ని శిలా, లోహం అనడం అంత తప్పు.

**ఆలయం - మానవతావికాస కేంద్రం**

ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు మాత్రమే కాదు. మానవతా వికాస కేంద్రాలు కూడా. అంతేకాకుండా మొదటి నుంచీ ఆలయాలే మన సమాజానికి దిశానిర్దేశం చేసాయి. సామాజిక కేంద్రాలుగా, సాంస్కృతిక నిలయాలుగా అవి మానవ వికాసానికి ఎంతగానో తోడ్పడ్డాయి. నేటికీ తోడ్పడుతున్నాయి కూడా. అంతేకాకుండా మన సంస్కృతికి వెన్నెముకగా నిలిచాయి. మన ఆధ్యాత్మిక జీవనాన్ని ప్రభావితం చేయడమే కాకుండా, మన వారసత్వ సంపదను వెలుగు బాటలో నడపడంలో కూడా ఆలయాలు ఎనలేని పాత్రను పోషించాయి. సమాజంలోని పలురంగాల వ్యవస్థీకృత రూపకల్పనకు ఆలయాలే ఆధారమయ్యాయి. హైందవ సంప్రదాయంలో వేదాధ్యయనం, యజ్ఞయాగాదుల నిర్వహణ, పౌరాణిక దేవతారాధనకూడా ప్రాచుర్యం పొందింది. వాటికి మూలకేంద్రమైన ఆలయం, దాని వ్యవస్థ ప్రాచీనకాలం నుండీ అందరినీ అక్కున చేర్చుకుంది.

**ఆలయం - ధర్మసత్రం**

పూర్వకాలంలో చక్రవర్తులు, రాజులు, రాజకుటుంబీకులు, ఆలయాల నిర్వహణకు మడులు, మాన్యాలను ధారాదత్తం చేసేవారు. వాటిద్వారా వచ్చే రాబడితో ఆలయనిర్వహణతోపాటు సామాజిక కార్యక్రమాలు కూడా చేపట్టబడేవి.


ముఖ్యంగా దేవాలయాల ఆధ్వర్యములో ధర్మసత్రాలు నిర్వహించబడేవి. ఇతర ప్రాంతాల నుండి దేవాలయాల దర్శనార్థం వచ్చేవారు ఆ ధర్మశాలలలో వసతిని పొందేవారు. ఇతర పనులపై అటుగా వెళ్ళే బాటసారులకు కూడా వీటిలో వసతి లభించేది. ఎందరో నిరాశ్రయులకు ఆలయ ధర్మశాలే ఆశ్రయాన్నిచ్చేది. కాలక్రమంలో తగు రుసుముతో వసతిని కల్పించే విధానం ఏర్పడింది. నేటికీ కొన్ని పెద్ద ఆలయాలు నామమాత్రపు రుసుముతో, ఉచితంగా కూడా వసతి సదుపాయం కల్పిస్తున్నాయి.

**ఆలయం - విద్యాలయం**

గుడి, బడి అనేమాట ఎంతో ప్రసిద్ధం. పూర్వపురోజులలో ఆలయ వ్యవస్థకు అనుబంధంగా విద్యాలయాల నిర్వహణ ఉండేది. ఆలయాల కేంద్రంగా వైదిక విద్యలను నేర్పించేవారు.

కాలక్రమములో వైదికవిద్యతోపాటు లౌకిక విద్యలను కూడా గుడిలోనే కొనసాగించే వ్యవస్థలు వచ్చాయి. ఆలయ ప్రాంగణములోని మండపాలలో, అరుగులమీద, విద్యాబోధన సాగుతుండేది. విద్యా ప్రారంభానికై బాలబాలికలకు చేసే అక్షరాభ్యాసాలను కూడా ఆలయాలలోనే జరుపుకునేవారు.

ఇప్పటికీ పలు ఆలయాలు వేద,ఆగమ, శిల్ప,సంగీత పాఠశాలలను నిర్వహిస్తున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానములు, మరికొన్ని పెద్ద



ఆలయాలకు అనుసంధానంగా ఆధునిక విద్యబోధించే విద్యాలయాలు కూడా ఏర్పాటయ్యాయి.

**ఆలయం - వైద్యాలయం**

పూర్వపురోజులలో ఆయుర్వేదం, మూలికా వైద్యం, దేశీవైద్యం లాంటివన్నీ ఆలయ కేంద్రంగానే అభివృద్ధి చెందాయి. ముఖ్యంగా గ్రామీణప్రాంతాలలో కొంతమంది అర్చకులు వైద్యాన్ని కూడా చేసేవారు. వారు ప్రాచీన వైద్యవిద్యను కూడా వంశ పారంపర్యంగా నేర్చుకునేవారు. ఈ కారణంగా వైద్యం కూడా ఆలయవ్యవస్థలో అంతర్భాగం అయింది. శ్రీశైల మహాక్షేత్రంలోని పంచమఠాలలో ఒకట్కైన ఘంటామఠం, ఆంగ్లశకం 8వ శతాబ్దినాటికే ప్రసూతి కేంద్రాన్ని నిర్వహించినట్లుగా చారిత్రక శాసనాలు చెబుతున్నాయి. ఇప్పటికీ పలు దేవస్థానాలు వైద్యశాలలను నిర్వహిస్తున్నాయి.

**ఆలయం - కళానిలయం**

సంగీతం, సాహిత్యం, నృత్యం, శిల్పం, చిత్రలేఖనం వంటి కళలకు ఆలయాలే వేదికలుగా నిలిచాయి. తొలిదశలోని మనిషి తన శ్రమను మరచిపోయేందుకు ఆట పాటలను అలవరచు కున్నాడు. ఈ ఆటపాటలే క్రమంగా కళలుగా వికసించాయి. ఆలయ వ్యవస్థలు ఏర్పడ్డాక ఆలయాల మండపాలే కళావేదికలయ్యాయి.

మనిషి కళాకారునిగా రూపొందాకా, కళలన్నీ దైవం ప్రసాదించినవని భావించి, సంగీతం, సాహిత్యం, నృత్యం, శిల్పం, చిత్రలేఖనం వంటి కళలతో దైవాన్ని అర్చించడం ప్రారంభించాడు. ఈ విధంగా లలితకళలన్నీ ఆలయంతో అనుసంధాన మయ్యాయి. ఇప్పటికీ తిరుమల, శ్రీశైలంవంటి చాలా ఆలయాలు ప్రతీరోజు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నాయి. ఎన్నో ఆలయాలు కూడా పర్వదినాలలో, ఉత్సవాలలో కళా ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నాయి.

**ఆలయం - ధార్మిక కేంద్రం**

వేదపారాయణానికి, పురాణ ప్రవచనాలకు, ధార్మిక ప్రసంగాలకు దేవాలయాలే కేంద్రంగా నిలిచాయి. అందుకే మన ధార్మిక చింతనకు ఆలయాలే ఆలవాలమయ్యాయి. మనిషికి సత్ప్రవర్తనను, సత్క్రియాచరణను, దైవభక్తిని, పాపభీతిని ఆలయాలే నేర్పాయి. ఈ విధమైన ధార్మికచింతన వలన మనిషి ఉత్తమగుణాలను అలవరచుకో గలుగుతాడు. దాంతో ఉత్తమ సమాజంగా ఏర్పడుతుంది. మనది వ్యక్తి కేంద్రక సమాజం. వ్యక్తి బాగుపడితే అంటే వ్యక్తి సంస్కారవంతుడైతే జాతి, దేశం కూడా బాగుపడుతాయి. మొదట్నుంచికూడా వ్యక్తిని సంస్కారవంతుని చేయడములో ఆలయం ఎనలేని పాత్రను పోషించింది.

**ఆలయం - సహాయక కేంద్రం**


పూర్వపు రోజులలో సమాజానికి ఆలయాలు సహాయకేంద్రాలుగా కూడా సేవలను అందించాయి.

దుర్భిక్షం ఏర్పడినప్పుడు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అందరూ ఆలయాన్నే ఆశ్రయించేవారు. అప్పుడు ఆలయకేంద్రంగానే సహాయక చర్యలు జరిగేవి. అందరినీ ఆలయాలు ఆదుకునేవి.

**ఆలయం - ఉపాధికేంద్రం**

ఆలయం ద్వారా ఎందరికో ఉపాధి లభిస్తుంది. ఆలయ నిర్మాణం చేసే శిల్పాచార్యులు మొదలుకొని ఆలయం పూర్తై ప్రతిష్ఠ జరిగాక నిత్యపూజలు నిర్వహించే అర్చకుడు, పూజలకు పూలమాలలు అల్లేవారు, కావలి కాచే రక్షకభటులు, మంగళ వాద్యాలు మ్రోగించే వాయిద్యకారులు, ముహూర్త నిర్ణయం చేసే జ్యోతిష సిద్ధాంతి, భక్తులకు సేవలు చేసే సహాయకులు, మొదలైన ఎందరికో ఆలయాలు ఉపాధిని కల్పించాయి. ఆలయ కేంద్రంగా ఎంతో మంది ఉపాధిని పొందేవారు. ఇప్పటికీ ఎంతో మంది దేవస్థానాలు ఉపాధిని కల్పిస్తూనే ఉన్నాయి. అందుకే ఆలయాలు జీవనోపాధి కేంద్రాలుగా కూడా పేరొందాయి.







# 'మీరు దేవుడిని చూశారా!'

"మీరు దేవుడిని చూశారా?"

ప్రశ్నించడానికి స్వేచ్ఛనిచ్చిన మతం ప్రవాహ శీలత కలిగి ఉంటుంది. తనని తాను నవనవోన్మేషం చేసుకుంటుంది. మహనీయులని సృష్టించుకుని తనను తాను సంస్కరించుకుంటుంది. అందుకు పై ప్రశ్న గొప్ప తార్కాణం. విదేశీ పాలనలో తమవైన అన్ని వ్యవస్థలను ధ్వంసం చేసుకున్న హిందూ సమాజానికి ఒక కుదుపును ఇచ్చిన వ్యక్తి వేసిన ప్రశ్న. బానిస దేశంలో ద్వితీయశ్రేణి పౌరులుగా ఆత్మగౌరవం విడిచిపెట్టిన సమాజానికి గళమయ్యారాయన. అంతర్జాతీయ వేదిక మీద అసలు భారతదేశమేదో, అసలు హిందూత్వం ఏమిటో ఎలుగెత్తి చాటారు. ఆయన స్వామి వివేకానందుడు. ప్రపంచం దిమ్మెర పోయింది. చరిత్ర మలుపు తీసుకుంది.

బ్రహ్మ సమాజ ప్రముఖుడు, విశ్వకవి రవీంద్ర నాథ్ టాగూర్ తండ్రిగారు దేవేంద్రనాథ్ టాగూర్‌ను నరేంద్రనాథుడు అనే యువకుడు తన జీవితంలో మొదటిసారి ఆ ప్రశ్న అడిగాడు. 'మీరు దేవుడిని చూశారా?'

దేవేంద్రనాథ్ టాగూర్ ఆ ప్రశ్నని మరీ లోతుగా స్వీకరించనే లేదు. కానీ మంచి మాట మాత్రం చెప్పారు. "ఇదిగో అబ్బాయి! నీకు యోగులకు ఉండే కళ్లు ఉన్నాయి. ధ్యానం చేయి!"

ఆ తరువాతే దక్షిణేశ్వరం వెళ్లి అక్కడ భవతారిణి (కాళీమాత) గుడిలో పూజారి గదాధరుడిని ఇదే ప్రశ్న వేశాడు నరేంద్రనాథ్ – "మీరు దేవుడిని చూశారా?"

బహుశా గదాధరుడు నిస్సంకోచంగా,తడబాటు, తత్తరబాటు లేకుండా ఇచ్చిన జవాబు నరేంద్రుడిలో జ్ఞాననేత్రాన్ని తెరిపించి ఉండాలి.

"ఔను, నేను దేవుడిని చూశాను. ఇక్కడ నా ఎదురుగా ఉన్న నిన్ను ఎలా చూస్తున్నానో, అంతకంటే సుస్పష్టంగా నేను ఆ దేవుడినీ చూస్తున్నాను. దేవుడిని చూడడం సుసాధ్యమే. ఎవరైనా ఆయనతో సంభాషించ వచ్చు కూడా. కానీ దేవుడంటే ఎవరికి పట్టిందయ్యా! ఈ ప్రజానీకం వారి భార్యల కోసం, పిల్లల కోపం, డబ్బుకోసం, ఆస్తుల కోసం కన్నీరుమున్నీరవుతారు. కానీ ఆ దేవుడిని చూడాలన్న ఆర్తితో ఏడ్చేవాడు ఎవడిక్కడ? దేవుడి మీద ఆర్తితో ఎవరైతే దుఃఖించ గలరో వారు తప్పనిసరిగా ఆయనను చూడగలుగు తారు." ఈ మాటలలో ఆనాటి భారతదేశ నైతిక పతనం, ఆధ్యాత్మిక చ్యుతి, ఆవరించిన ఆత్మన్యూనత మీద తీవ్ర నిరసన వేయి గొంతులతో వినిపిస్తాయి.

గదాధరుడు తరువాత రామకృష్ణ పరమహంసగా అవతరించారు.

నరేంద్రనాథ్ దేశం నిద్ర వదిలించిన హిందూ సన్యాసిగా ఖ్యాతిగాంచారు.

ఈ కలయికకీ, తరువాత మారిపోయిన చరిత్రకి కేంద్ర బిందువు దక్షిణేశ్వర కాళీమాత ఆలయం. దేశంలో పునరుజ్జీవనోద్యమం ఆకృతి దాలుస్తున్న శుభ ఘడియలలోనే దక్షిణేశ్వర్ ఆలయంలో జేగంట మోగింది. అప్పటికి భారతదేశానికి కలకత్తాయే రాజధాని. వలసలతో కలిపి బ్రిటిష్ సామ్రాజ్యంలో లండన్ తరువాత అతిపెద్ద నగరం కలకత్తా. ప్రథమ స్వాతంత్ర్య సమరానికి భేరీ మోగించిన బ్యారెక్‌పూర్ కూడా హుగ్లీ నది ఒడ్డునే, బెంగాల్‌లోనే ఉంది.

ఇవాళ్టి పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర 24 పరగణాలు జిల్లాలోని హిందూ నవరత్న వాస్తు శైలిలో నిర్మించినదే దక్షిణేశ్వర్ కాళీమాత మందిరం. లేదా కాళీబరి. హుగ్లీ నది ఒడ్డున నిర్మించిన ఆలయమిది. మహాదేవి లేదా పరాశక్తి ఆద్య కాళి అవతారం భవతారిణిగా ఇక్కడ అమ్మవారు వెలిసింది. ఆదిశక్తి కాళిక అని కూడా ఆమెను పిలుచుకుంటారు. జమిందారిణి, వ్యాపారవేత్త రాణి రాసమణి ఈ



రామకృష్ణ పరమహంస శారదామాత రాణీ రాసమణి

ఆలయాన్ని 1855లో నిర్మించింది. రామకృష్ణ పరమహంస, ఆయన భార్య శారదాదేవితో ఈ ఆలయం ప్రతిష్ఠ మరింత పెరిగింది. వీరి శిష్యుడు స్వామి వివేకానందుడు.

రాణి రాసమణి బంధుమిత్ర సపరివారంగా వారణాసి వెళ్లి అమ్మవారిని దర్శించుకోవడానికి 1847లో సర్వసన్నాహాలు చేసుకున్నారు. 24 నావలు గంగానదిలో సిద్ధంగా ఉన్నాయి. మరునాడు ఆ పడవలు ఎక్కవలసి ఉండగా, ఆ రాత్రి ఆమెకు స్వప్నంలో కాళీమాత దర్శనమిచ్చిందని గాథ. నన్ను దర్శించుకోవడానికి కాశీ దాకా ఎందుకు? ఇక్కడే, ఇక్కడ పారుతున్న గంగ ఒడ్డునే భవ్య మందిరం నిర్మించమని ఆమె ఆదేశించిందని అంటారు. నిజానికి ఆ ప్రాంతంలో కాళీ ఆలయ నిర్మాణం అప్పటికే మరణించిన ఆమె భర్త చిరకాల స్వప్నం. ఆ వెంటనే రాణి ఆ ప్రాంతంలో గుడికి అనువైన స్థలం వెతికించి, దక్షిణేశ్వర్ అనే గ్రామంలో 20 ఎకరాల భూమి కొనుగోలు చేయించింది. అందులో జేక్ హాస్టీ అనే ఆంగ్లేయుడి 'సాహెబాన్ బగీచా' అనే పేరు కలిగిన ఖండం, మహమ్మదీయుల పాత శ్మశానవాటిక కూడా ఉన్నాయి. 1847లో మొదలైన ఆలయ సముదాయ నిర్మాణం 1855కు పూర్తయింది. రాసమణి సమర్థత కలిగిన మహిళ. భర్త మరణం తరువాత పెద్ద ఎస్టేట్ ఆమె చేతికి వచ్చింది. ఈస్టిండియా కంపెనీ ఆమెను విధానాల పేరుతో వేధించేది. వాటిని రాణి తీవ్రంగా విభేదించేవారు. కానీ ప్రజలు ఆమెకు మద్దతుగా ఉండేవారు. అయినా ఆమె తన దాతృత్వాన్ని ఆపివేయలేదు. సువర్ణరేఖ నది నుంచి పూరి వరకు రోడ్డు నిర్మించారు. ప్రస్తుతం నేషనల్ లైబ్రరీగా పిలుస్తున్న నాటి ఇంపీరియల్ లైబ్రరి ఆమె స్థాపించినదే. ఇప్పుడు ప్రెసిడెన్సీ కాలేజీ పేరుతో ఉన్న కళాశాల ఒకనాడు ఆమె నిర్మించిన హిందూ కళాశాలే. గంగాతీరంలో కొన్ని స్నానఘట్టాలను కూడా ఆమె నిర్మించారు.

స్నానయాత్ర అనే పర్వదినాన (మే 31,1855) అమ్మవారి ప్రాణప్రతిష్ఠ జరిగింది. సమీప గతం కాబట్టి నమ్మవచ్చు. దేశం నలుమూలల నుంచి లక్ష మంది బ్రాహ్మణులను ప్రతిష్ఠ కార్యక్రమానికి తీసుకువచ్చారు. ఇక్కడ తాంత్రిక సంప్రదాయం అనుసరిస్తారు. ఇదే శ్రీశ్రీ జగదీశ్వరి కాళీ ఆలయంగా ప్రసిద్ధిగాంచింది. రామ్‌కుమార్ చటోపాధ్యాయ అనే పండితుడిని పూజారిగా నియమించారు. ఆయనకు సహాయకునిగా వచ్చారు గదాయి లేదా గదాధరుడు. ఈయనే రామకృష్ణ పరమహంస. రామ్‌కుమార్ చిన్నతమ్ముడే రామకృష్ణ పరమహంస. దురదృష్టవశాత్తు సంవత్సరం తరువాత రామ్‌కుమార్ కన్నుమూశారు. రామకృష్ణ పరమహంస ప్రధాన పూజారి అయ్యారు. 1861లో రాణి రాసమణి కన్నుమూశారు. అంతకు ముందే దినాజ్‌పూర్‌లో ఈ ఆలయం కోసం సేకరించిన ఆస్తులు ధర్మకర్తల మండలికి అప్పగించారు. ఇప్పుడు దినాజ్‌పూర్ బాంగ్లాదేశ్‌లో ఉంది. రాణికి ఒక సంస్కరణ దృక్పథం కూడా ఉంది. ఆ ఆలయం లోకి అందరికీ ప్రవేశం ఉండాలని నిర్ణయించారు.

బెంగాల్‌లో ఆవిర్భవించినది నవరత్న వాస్తు శైలి. త్రిపుర, ఆ చుట్టుపక్కల చాలా ప్రాంతాలలో ఇదే శైలితో ఆలయాలు నిర్మించారు. భవతారిణి ఆలయం మూడు అంతస్తులతో ఉంటుంది. లోపల అమ్మవారు బోర్లా పరున్న శివుడి వీపు మీద నిలిచి ఉంటుంది. ఈ రెండు ప్రతిమలు వేయి రేకుల కమలం ఆకృతిలోని సింహాసనంలో ఉంటాయి. ఆ కమలం వెండితో రూపొందించారు.

ఇక్కడ శాక్తేయమే ప్రధాన ఆరాధన. కానీ ఆలయ ప్రాంగణంలోనే తూర్పు ముఖంతో ఒకే ఆకృతి కలిగిన 12 శివాలయాలు (జ్యోతిర్లింగాలు) నిర్మించారు. ఇవి ఆత్‌చాలా వాస్తుశైలిలో ఉన్నాయి. ఈశాన్యం వైపు విష్ణువు లేదా రాధాకాంత్ ఆలయం ఉంది. రాధాకృష్ణుల విగ్రహంతో కూడా ఒక మందిరం ఉంది.

దక్షిణేశ్వర్ భవతారిణి మందిరం ఆధునిక భారతదేశంలోనే ఒక అద్భుతం. మానవసేవలో మాధవుడిని దర్శించుకునే సంప్రదాయం మొదలైంది.

# వివేకానందుడు-భక్తుడు-గుడి

ఒక సందర్శకుడు స్వామి వివేకానందుల వారి దగ్గరకు వచ్చాడు.

అతడు వేసిన ప్రశ్న!

"స్వామి! భగవంతుడు సర్వాంతర్యామి అంటారు కదా! ఎందెందు వెతికి చూసినా ఆయనే అంటారు కదా! మరి ప్రత్యేకంగా ఆలయానికి వెళ్లడం ఎందుకు? అక్కడే పూజలు చేసి దర్శించుకోవాలని అనుకోవడం ఎందుకు?"

స్వామి చిరునవ్వు నవ్వారు.

సమాధానం కోసం సాయంత్రం రావలసిందని చెప్పారు.


అన్నట్టే ఆ పృచ్ఛకుడు సాయంత్రం స్వామి దగ్గరకు వెళ్లాడు.

కానీ చెప్పిన సమయం కంటే బాగా ఆలస్యంగా చేరుకున్నాడు.

"ఇంత ఆలస్యం ఎందుకు?" అన్నారు స్వామి.

సంజాయిషీ ఇచ్చుకున్నాడు అతడు.

"నా కారు టైర్లలో గాలి తగ్గిపోయినట్టు అనిపించింది. కానీ గాలి కొట్టిద్దామంటే దగ్గరలో ఎక్కడా పంప్‌లు ఉన్న దుకాణం కనిపించలేదు. మొత్తానికి నింపాదిగా వస్తూ ఒకచోట గాలి కొట్టించాను. అందుకే ఈ జాప్యం"



స్వామి వెంటనే ఒక ప్రశ్న వేశారు.


"నీ చుట్టూ ఎంత కావాలంటే అంతా గాలే కదా! నిరంతరం వీస్తూనే ఉంటుంది కదా! ఆ ట్యూబ్ వాల్వ్ తెరిచి టైరులోకి గాలి పంపించవచ్చు కదా!"

అందుకు అతడు, "అదెలా స్వామి! గాలి అలా ఎలా వెళుతుంది టైర్లలోకి! నేనెలా నింపగలను? టైర్లని గాలితో నింపాలంటే ఒక పంప్ ఉంటుంది. దానితోనే నింపగలం. ఆ పంప్ ఉంటేనే గాలి టైరులో ప్రవేశిస్తుంది" అన్నాడు అమాయకంగా.

అప్పుడు స్వామి చెప్పారు.

"గమనించావా? నీవు ఉదయం అడిగిన ప్రశ్నకు సమాధానం ఇప్పుడు నీవు చెప్పిన సమాధానంలోనే ఉంది. ఈ చరాచర జగత్తు గాలితో నిండి ఉంది. ఆ గాలి నీ చుట్టూనే ఉన్నా, దానిని పట్టి టైరులోకి పంపడానికి ఒక పంప్ అవసరం. ఆ పంప్ గాలిని ఒక క్రమంలో ఒక సాంద్రతతో తీసుకుని, పద్ధతి ప్రకారం టైరును నింపుతుంది. అలాగే గుడికి వెళితే అక్కడ ఒక వాతావరణం మనలోని వాతావరణాన్ని ప్రభావితం చేస్తుంది. మనలో సానుకూల ప్రకంపనలు తెస్తుంది. మన మనసుని ఆ భావనతో నింపుతుంది. గాలి కూడా సర్వత్రా ఉంది. అయినా నీవు గాలితో ఉపశమనం పొందాలంటే విసనకర్ర లేదా పంఖా ఉండాలి! తెలుసుకో!" అన్నారు.

భగవంతుడు అన్నిచోట్లా ఉన్నాడు. కానీ దర్శించాలంటే మార్గం ఉంది.


హిందూ బంధువులకు
దీపావళి
శుభాకాంక్షలు...
పెద్దోళ్ల గంగారెడ్డి, న్యాయవాది
భాజపా సీనియర్ నాయకులు,
మాజీ జిల్లా అధ్యక్షులు, ఆర్మూర్, ఇందూర్ జిల్లా

ఓం వేదాత్మనాయ విద్మహే
హిరణ్యగర్భాయ ధీమహి
తన్నో బ్రహ్మ ప్రచోదయాత్

# బ్రహ్మదేవుడి ఆరాధన



బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను త్రిమూర్తులుగా ఆరాధిస్తుంది హిందూధర్మం. బ్రహ్మ స్వయంభూవు. సృష్టి కారకుడు. మానవుడి జనన మరణాలను లిఖించేవాడు. కానీ ఆయన ఆరాధన తక్కువ. ఆలయాలూ తక్కువే. ఆయన పేరుతో జరుపుకునే పర్వదినాలూ పండుగలూ కూడా ఉండవు. దీనికి కొన్ని పురాణగాథలు ఉన్నాయి. అయినా చతుర్ముఖ బ్రహ్మకు కొన్ని ఆలయాలు ఉన్నాయి. శివాలయాలూ, వైష్ణవాలయాలూ ఉన్నంత విస్తృతంగా మాత్రం లేవు. పుష్కర్, అసోత్ర బ్రహ్మ, బార్మేర్ (రాజస్తాన్), బ్రహ్మపురీశ్వర్ గుడి, బ్రహ్మ గుడి (తమిళనాడు), ఆదిబ్రహ్మ గుడి (హిమాచల్‌ప్రదేశ్), బ్రహ్మ కార్మలి మందిర్ (గోవా) కొంచెం ఖ్యాతి గాంచిన ఆలయాలే.

## పుష్కర్ (రాజస్తాన్)

దేశవ్యాప్త ఖ్యాతి ఉన్న బ్రహ్మదేవుడి గుడి పుష్కర్ (రాజస్తాన్)లో ఉన్నది. దీనినే జగత్పిత బ్రహ్మ మందిరం అని కూడా పిలుస్తారు. పుష్కర సరస్సు ఒడ్డున ఉంది. కార్తికమాసంలో ఈ సరస్సులో స్నానమాచరిస్తే పాపాలు తొలగిపోతాయని నమ్మకం. ఈ ఆలయం 14వ శతాబ్దంలో పాలరాతితో నిర్మించారు. గర్భగుడిలో బ్రహ్మ, గాయత్రి విగ్రహాలను దర్శించుకోవచ్చు. ఈ ఆలయ శిఖరాలు ఎరుపులో రంగులో ఉంటాయి.

## అసోత్రబ్రహ్మ, బార్మేర్ (రాజస్తాన్)

జైసల్మేర్, జోధ్‌పూర్ నుంచి తెచ్చిన రాతితో నిర్మించిన ఆలయమిది. దీనిని బార్మేర్ రాజుకు చెందిన పురోహితులు నిర్మించారు. గర్భాలయంలోని మూలవిరాట్‌ను పాలరాతితో చెక్కారు.

## ఖేద్‌బ్రహ్మ గుడి, సబరకంఠ (గుజరాత్)

పుష్కర్ గుడి తరువాత బ్రహ్మకు నిర్మించిన ఆలయం ఇదేనని చెప్పుకుంటారు. క్రీస్తుశకం 11వ శతాబ్దంలో తెలుపు ఇసుకరాతితో, ఇటుకలతో కలిపి నిర్మించారు. ఇది భారీ కట్టడమే. 57 అడుగుల పొడవు, 30 అడుగుల వెడల్పు, 68 అడుగుల ఎత్తు ఉంది. చతుర్ముఖ బ్రహ్మగా ఇక్కడ దర్శనమిస్తాడు. ఇక్కడ ఒక సోపాన బావి కూడా ఉంది. దీనిని బ్రహ్మవవ్ అని పిలుస్తారు.

## బ్రహ్మగుడి బెంగళూరు (కర్ణాటక)

దేశంలో నిర్మించిన బ్రహ్మదేవుడి గుడులలో అతి ఎత్తయిన విగ్రహం ఉన్నది ఇక్కడే. ఇది చాలా పురాతనమైనది కూడా. 10వ శతాబ్దంలో చోళులు దీనిని నిర్మించారు. ఇక్కడి విగ్రహం ఎత్తు ఏడు


పుష్కర్


అసోత్రబ్రహ్మ

అడుగులు. దోమలూర్ అనేచోట ఈ ఆలయం ఉంది. ఈ ఆలయం స్తంభాల మీద మహా విష్ణువు దశావ తారాలు చెక్కి ఉంటాయి. ఈ ఆలయానికి ప్రాణశక్తి ఉందని స్థానికుల ప్రగాఢ విశ్వాసం.


### బ్రహ్మపురీశ్వర్ గుడి తిరుపత్తూర్ (తమిళనాడు)

నిజానికి ఇది శివాలయం. ఇక్కడ శివలింగం స్వయంభూ లింగమని ప్రతీతి. బ్రహ్మదేవుడి కోసం ప్రత్యేకంగా వేరొక ఆలయం నిర్మించారు. ఇక్కడ బ్రహ్మ విగ్రహం కమలం మీద పద్మాసనం వేసుకుని కూర్చుని ఉన్నట్టు చెక్కారు. ఇది ప్రధానంగా శివాలయం. చుట్టూ 12 శివలింగాలు ఉంటాయి. ఈ క్షేత్రాన్ని బ్రహ్మదేవుడు సందర్శించాడనీ, ఆ లింగాలను ఆయనే ప్రతిష్ఠించాడని భక్తులు విశ్వసిస్తారు. తిరుచునాపల్లికి సమీపంలోని ఈ ఆలయానికి మరొక ప్రసిద్ధి ఉంది. యోగ పతంజలి జీవ సమాధి ఈ ఆలయ ప్రాంగణంలో ఉంది.

### బ్రహ్మగుడి, కుంభకోణం (తమిళనాడు)

ఇక్కడ గర్భాలయంలో చతుర్ముఖ బ్రహ్మ విగ్రహం కనిపిస్తుంది. అయితే వెనుక ఉండే నాలుగో ముఖం భక్తులకు కనిపించదు. ఇక్కడ కూడా గాయత్రీ, సరస్వతీ సమేతుడై బ్రహ్మ కొలువై ఉన్నాడు. తమ సంతానం విజయం కోసం తల్లిదండ్రులు ఈ గుడికి వచ్చి బ్రహ్మను మొక్కి వెళుతూ ఉంటారు.

### మిత్రనానంతపురం బ్రహ్మగుడి (కేరళ)




పేరుకు బ్రహ్మగుడి అయినా ఇక్కడ బ్రహ్మవిష్ణు మహేశ్వరుల ప్రతిమలు ఉంటాయి. పద్మనాభస్వామి ఆలయానికి సమీపంలోనే ఈ ఆలయం ఉంది.

### ఆదిబ్రహ్మ గుడి, ఖోఖన్, (కులూ, హిమాచల్‌ప్రదేశ్)

హిమాచల్‌ప్రదేశ్‌లో చాలా ఆలయాలను పగోడా శైలిలో నిర్మించారు. ఈ ఆలయం కూడా వాస్తుశిల్పంతోనే నిర్మించారు. కులూ లోయ ప్రజలకు సోకుతున్న అంతుపట్టని వ్యాధులకు వైద్యం చేస్తూ ఎంతో ఖ్యాతి సాధించిన కుల్లూ రాజు ప్రార్థనలకు బ్రహ్మ స్పందించేవాడని చెబుతారు.

గఢ్ జోగిని, మణికరణ్ జోగిని ఆలయాల మధ్య ఆదిబ్రహ్మ గుడి ఉంటుంది. ఇక్కడ బ్రహ్మను గ్రామదేవతను నమ్మే రీతిలో జనం నమ్ముతారని అనుకోవచ్చు. దుష్టశక్తుల ద్వారా వచ్చే వ్యాధుల నుంచి ప్రజలను ఆయనే రక్షిస్తాడని వారు నమ్ముతారు.

### బ్రహ్మ కర్మాలీ మందిర్, పనజీ (గోవా)

ఇది 5వ శతాబ్దంలో నిర్మించిన పురాతన ఆలయం. ఇక్కడ గర్భాలయంలోని నల్లటి బ్రహ్మ విగ్రహం 12వ శతాబ్దంలో కదంబ వంశీకులు ప్రతిష్ఠించారని చరిత్ర చెబుతున్నది. కర్మాలీ అనే చిన్న గ్రామం పేరుతోనే ఈ ఆలయం కూడా ప్రసిద్ధి చెందింది.

కరంబోలిమ్ అని కూడా ఆ గ్రామాన్ని పిలుస్తారు. చిత్రంగా ఇక్కడ శివకేశవులతో కలిసి బ్రహ్మ ఉంటాడు. నాలుగు చేతుల బ్రహ్మ ఒక చేతిలో కమండలం, మరొక చేతిలో వేదరాశి పట్టుకుని ఉన్నట్టు చిత్రించారు.

– డా. ఎన్.సి. రంగాచార్యులు




## గుడిగంట

గుడిగంట మోగని ఊరు ఉండదు. ఇది వేదకాలం నుంచి వస్తున్న ఆచారమే. గంట మోగించి గుళ్లో ప్రవేశిస్తారు హిందువులు. దీని అర్థం, 'నీ సమక్షానికి నేను వస్తున్నాను స్వామి, అనుమతించు!' అని కోరడమని పురాణాలు చెబుతున్నాయి. గంట మోగించడం వల్ల చేసిన పాపాలు పోతాయని స్కాంద పురాణం చెబుతున్నది. గంట దేవతల పీఠంగా చెబుతారు. దేవుడు అనే ఆద్యంతాలు లేని భావనకు గంట ఆకృతిని ప్రతీకగా చెబుతారు. గంటలో ఉండే నాలుకను సరస్వతిగా భావిస్తారు.

ఘంటానాదంలో వినిపించేది ఓంకారమే. ఆ నాదానికి సృష్టంతా స్పందిస్తుంది. ప్రతి గుడిగంట పంచలోహ నిర్మితమే. సీసం, రాగి, జింక్, ఇనుము, తగరం కలిపి చేస్తారు. ఇవి పంచభూతాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి. ఇలా తయారైన గంటల నాదం ప్రత్యేకంగా ఉంటుంది. ఆ నాదం మనిషిలో సానుకూల ప్రకంపనలు తెస్తుంది. కనీసం ఏడు సెకన్లు ధ్వనించే ఈ ఘంటానాదం కుడి, ఎడమ మెదళ్ల నడుమ సామరస్యం ఏర్పరుస్తుంది. ఆ క్షణంలో మెదడులోని ఆలోచనలన్నీ స్తంభించిపోతాయి. ఒక విధమైన నిశ్చల స్థితికి లేదా ట్రాన్స్‌లోకి భక్తుడు ప్రవేశిస్తాడు. అంతర్లోకాలు మేల్కొంటాయి. పరి పరి విధాల ఆలోచించి మనుషులకు ఘంటారావం ఒక విరుగుడు. కాబట్టి ఆలయంలోకి ప్రవేశించిన తరువాత ఆధ్యాత్మిక స్పృహను అనుభవించడానికి వీలుగా గంట మోగిస్తారు. ఆలయంలో లేదా ఆలయం చుట్టూ, అంటే గ్రామంలో దుష్టశక్తులను పారద్రోలడానికి కూడా ఘంటారావం మార్గమని ఆగమశాస్త్రం చెబుతున్నది. కుండలినీ యోగం ప్రకారం గంటను మోగించడం వల్ల మానవదేహంలోని చక్రాలు చైతన్యవంతమవుతాయి. గుండె వద్ద ఉంటే అనాహత చక్రం అందులో ఒకటి. మానవ శరీరం పై భాగంలో మూడు, కింది భాగంలో మూడు చక్రాలు ఉంటాయి. మధ్యలో ఉండేది అనాహత చక్రం. ఇది చైతన్యం కావడం వల్ల మనలోని శక్తి ఉన్మీలనమవుతుంది. గంటను గుడిలోనే కాకుండా హిందువులు తమ ఇళ్లలో జరుపుకునే యాగాలు, పూజలు, వ్రతాల సమయంలో కూడా ఉపయోగిస్తారు. గంట మోగించే సందర్భంలో చెప్పవలసిన మంత్రం ఇది.


**'ఆగమార్థం తు దేవానాం / గమనార్థం తు రాక్షసాం
కుర్వే ఘంటారావం తత్ర / దేవతా హవన లక్షణం'**


లక్ష్మీదేవి అమ్మవారు...
మీ ఇంట కొలువుండగా...
సంతోషం పాలై పొంగగా...
దీపకాంతులు వెలుగునివ్వగా...
ఆనందంగా పండుగ
జరుపుకోవాలని కోరుకుంటూ...
దీపావళి
శుభాకాంక్షలు
ఏలేటి మహేశ్వర్ రెడ్డి MLA | నిర్మల్
శాసనసభ ప్రతిపక్ష నేత

నా పేరు శ్రీకాంత్, ప్రముఖ టీవీ ఛానల్‌లో విలేకరిగా పనిచేస్తున్నాను. నేను రిపోర్టర్‌గా పని చేయడం మా అమ్మకి ససేమీరా ఇష్టంలేదు. సరైన తిండి, నిద్రలేక నా ఆరోగ్యం పాడైపోతుందని అమ్మకు ఒకటే బెంగ. కానీ నాన్న మాత్రం నా ఆసక్తిని గమనించి చిన్నప్పటి నుంచి ప్రోత్సహించి, జర్నలిజం కోర్స్‌లో చేర్పించారు. ఆ తర్వాత రిపోర్టర్‌గా అవకాశం వచ్చింది, ఎప్పుడూ ఛానల్‌కి అందుబాటులో ఉండాలి. ఎక్కడెక్కడి వార్తలు సేకరించి తేవాలి. అవి అందరికంటే ముందే మా ఛానెల్‌లో ముఖ్యవార్తగా వినిపించాలి. ప్రతి రోజు ఎంతటి సంక్లిష్ట పరిస్థితుల్లోనైనా ఏదో ఒక విలక్షణమైన వార్త కోసం పరితపిస్తారు మా డైరెక్టర్ గారు.

# తప్పెవరిది?

## జి.వి హేమలత శర్మ



ఎప్పుడూ ఒకేచోట కూర్చుని ఒకేలాగా ఉండే ఉద్యోగం చేయడం నావల్ల కాదు. నేను ఒక ప్రకృతి ఆరాధకుణ్ణి. నాన్న తపాలా శాఖ ఉన్నతాధికారిగా పనిచేయడం వల్ల..ఇతర రాష్ట్రాలకి బదిలీ అవ్వడం, భిన్నమైన సంస్కృతులు, విభిన్నమైన వాతావరణాలు, వైవిధ్య భరితమయిన సంప్రదాయాలు నాకు తెలియకుండానే అలవడ్డాయి. అమ్మ వాళ్ళ ఊరు తమిళనాడులో కోయంబత్తూర్ దగ్గర పొల్లాచి. అక్కడ నుంచి కొంత దూరం వెళ్తే..ఎత్తయిన కొండలు, జలపాతాలు. కొండల మధ్య సన్నని నడకదారులు. అతి తక్కువ ఎత్తుగల కొబ్బరి చెట్లు, ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నా బాల్యం గడిచిపోయింది.


మా అమ్మ తరపు ఇంకా కొందరు బంధువులు తమిళనాడు, కేరళ సరిహద్దు ప్రాంతాల్లో తేయాకు వ్యాపారం చేస్తూ స్థిరపడ్డారు. నాన్న ఉద్యోగం కోసం మేము హైదరాబాదులో స్థిరపడినా ఇప్పటికీ సమయం దొరికితే, నర్సరీకి వెళ్ళి మొక్కలు కొని, రకరకాల స్వచ్ఛంద సేవాసంస్థలకు ఇంకా పాఠశాలలకు బహుమతిగా ఇస్తూ ఉంటాను. చిప్కో ఉద్యమం గురించి విన్నప్పుడు చెట్లని హత్తుకొని ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా స్త్రీలు సైతం పోరాడారని తెలిసి నా హృదయం ఉప్పొంగిపోయేది.కొంతమంది స్నేహితులం ఒక సంఘంలా ఏర్పడి.. చిప్కో ఉద్యమ భావాలని ప్రచారంచేసే వాళ్ళం. అంతేకాక పాఠశాల స్థాయి నుంచి సాంఘిక సంక్షేమ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనడం, నా చుట్టూ ఉన్న సమాజాన్ని ప్రభావితం చేయడం నాకు సహజంగానే అబ్బింది.

ఈరోజు నేను సాయంత్రానికి మా బృందంతో కలిసి కేరళలోని వయనాడు జిల్లాకి వెళ్ళాలని మా డైరెక్టర్ గారి హుకుం. అక్కడ కొండచరియలు విరిగిపడిన ఘటనలో జరిగిన నష్టాన్ని గురించి నేను రిపోర్ట్ చేయాలి. ఈ విషయం చెప్తే అమ్మ అసలు ఒప్పుకోదు. ఎందుకంటే ఆమెకి కేరళ వాతావరణ పరిస్థితులు బాగా తెలుసు. నాన్న ఎలాగో ఒకలా సర్ది చెప్తారులే అని ధైర్యంగా అమ్మకి ఫోన్ చేశాను.

"అమ్మా! నాకు ఎక్కువ సమయం లేదు, నేను ఇంటికి రాగానే బయలుదేరాలి. నాకు నాలుగు జతల బట్టలు రైన్ కోట్, గొడుగు ఇంకా తినడానికి చిరు తిళ్ళు ఏమైనా సర్దిపెట్టు" అని అంటూ ఉండగానే,

"ఎక్కడికి రా?" భయం ధ్వనించింది అమ్మ గొంతులో. విషయం చెప్పాను. "అందుకే నిన్ను ఈ ఉద్యోగం మానేయమన్నాను. చక్కగా మామయ్య వాళ్ల ఊరు వెళ్ళి, తేయాకు తోటలు చూసుకుంటూ, మామయ్య కూతుర్ని పెళ్లి చేసుకోమన్నాను విన్నావు

భండారు
సదాశివరావు
స్మారక దీపావళి
కథల పోటీకి
ఎంపికైనది



కాదు” అంటూ మొదలుపెట్టింది. రోజూ ఉండే ఆ గోల వినలేక ఫోన్ పెట్టేసాను.

* * *

మొట్టమొదట కొండ చరియలు విరిగిపడ్డ ప్రదేశం ‘ముండక్కయ్’ గ్రామం చేరుకున్నాము. పశ్చిమ కనుమల్లో స్వయంసిద్ధ ప్రకృతి ప్రసాదమైన ‘వయనాడ్’ ఎంత అందమైన ప్రదేశం. ఇప్పుడు ఎటు చూసినా విషాదం అలముకుంది. ఇంట్లో అందర్నీ కోల్పోయి ఒక్కొక్కరిగా మిగిలిన వాళ్ల అనుభవాలు కళ్లకి కట్టినట్లు చెప్తుంటే ఆవేదనను వ్యక్తం చేయడానికి భాష అవసరం లేదనిపించింది. ఊరు వెళ్లిన భర్త ఇంటికి వచ్చి భార్యాపిల్లలు ఆచూకీ లేక కొండ చరియల కింద పడిన వారందరినీ ‘తమ వాళ్లేనా’ అని వెతుక్కుంటుంటే అతని బాధ వర్ణనాతీతంగా అనిపించింది.

ముప్పై ఆరు గంటలలో ఎంతటి ప్రళయం..

ఒకే ఒక్క ఫోనుతో ఊళ్లో ఎందరినో రక్షించి తను మాత్రం వరదలో తెలియని తీరానికి కొట్టుకుపోయిన మహిళ ఆచూకీ కూడా లేదు. తేయాకు తోటలు పూర్తిగా విధ్వంసం అయ్యాయి. సముద్రతీరానికి రెండు కిలోమీటర్ల ఎత్తు నుంచి కొండ చరియలు విరిగిపడడం అంటే మామూలు విషయం కాదు. గ్రామంలో అక్కడక్కడ శిథిలావస్థలో ఉన్న పక్కా భవనాలు, పూర్తిగా నామరూపల్లేకుండా కొట్టుకుపోయిన పాకలు. అర్ధరాత్రి కాళరాత్రిగా మారి శపించింది. అయితే భారత విపత్తు నిర్వాహకదళం వారు అప్పటికప్పుడు శిబిరాలను ఏర్పాటు చేశారు.

నేను మా కెమెరామన్ ఎప్పటికప్పుడు వార్తలను సేకరిస్తున్నాము. మధ్య మధ్యలో ఆహారపొట్లాలను నిర్వాసితులకు పంచుతున్నాము. ప్రకృతి ప్రకోపానికి గురి అయిన వారి సంఖ్య తెలియకుండా ఉంది. అప్పటికప్పుడు కూలిపోవడానికి సిద్ధంగా వంతెనకు సమాంతరంగా మరో వంతెనను త్వరితగతిన

నిర్మించే పనిలో రక్షణ దళాలు ఉన్నాయి.

అయితే, నా చూపు దూరంగా కొండగుట్ట మీద సగం కూలిపోయిన పెంకుటింటిపై పడింది. అక్కడ ఎవరైనా వ్యక్తులు ఇంకా సాయంకోసం వేచి చూస్తున్నారేమో అనిపించింది. "అక్కడ ఎవరూ లేరు. అటువైపు గనుక వెళ్తే ఈ ప్రవాహానికి కొట్టుకునిపోతున్న వంతెన పైనుంచి రావాలి. కనుక వెళ్లొద్దు" అని నన్ను అందరూ వారించారు. ఒకవైపు ప్రవాహఉధృతి తగ్గనేలేదు. పైనుంచి కురుస్తున్న వర్షానికి రైన్ కోట్లు కూడా రక్షణ ఇవ్వలేక పోతున్నాయి. ఒక టీవీ రిపోర్టర్‌గా అయితే నాకు ఎటువంటి సహాయం చేయాల్సిన అవసరం లేదు. కానీ తెలియని ఏదో ఉద్వేగం అటు లాగింది.

ఎవరు చెప్తున్నా వినకుండా ఒక్క ఉదుటున ఆ గుట్టమీదకు వెళ్లాను. అక్కడ శిథిలాల్లో చిక్కుకొని ప్రాణాలు కోల్పోయిన భార్యాభర్తల శరీరాలు కనపడ్డాయి, అయితే ఆశ్చర్యంగా.. పైన కొయ్యకి వేలాడదీసిన ఊయలలో ఉన్న బాబు మాత్రం ఏమీ తెలీనట్లు ప్రశాంతంగా ఉన్నాడు. ఆ బాబుని ఎత్తుకొని ఇటువైపుకి వచ్చేయాలి. అయితే ఉన్న ఒకే ఒక్క ఆధారం ఆ వంతెన మాత్రమే. ప్రవాహం వంతెనని దాదాపు పూర్తిగా చుట్టుముట్టేసింది. ఇంకా రెండు నిమిషాల్లో వంతెన పూర్తిగా నీటిమయం అయి పోతుంది..

ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా బాబుని తీసుకొని ఒక్క ఉదుటున పరుగెత్తాను. వంతెన మీద నుంచి కింద పడేసేలా ఉన్న ఉధృతమైన నీటి ప్రవాహానికి ఎదురీదుతూ రెండవ వైపుకి వచ్చేసాను. వెంటనే విపత్తు సేవాదళం వాళ్ళు బాబుని చేతిలోకి తీసుకొని, ఆసుపత్రి వైపు మరలారు. మా కెమెరామన్ గోపి మాత్రం ఈ సంఘటనని మొత్తాన్ని వీడియో తీసి వైరల్ కూడా చేసేశాడు.

అమ్మ నుంచి ఫోన్ కాల్ వస్తోంది. బహుశా ఈ వీడియోని చూసి అమ్మ కూడా కంగారుపడి ఫోన్ చేస్తున్నట్టుంది అనుకుంటూ ఫోన్ ఎత్తాను.

"అరేయ్ కాంతూ! మీ మామయ్య మూడు రోజుల క్రితం నుంచి ఏ ఫోన్లోనూ అందుబాటులో లేడట. వాళ్ల మేనేజర్‌ని అడిగితే, ఏదో వ్యాపార లావాదేవీల కోసం వాయినాడు జిల్లాలో చాలియార్ నది పక్కన ఉన్న టీ ఎస్టేట్ కి వెళ్లారు అని చెప్తున్నారట. అత్తయ్య వాళ్ళంతా కంగారు పడుతున్నారు. నువ్వు అక్కడే ఉన్నావు కదారక్షణ దళాలు! ఎక్కడైనా మామయ్య కనపడతారేమో చూడరా.." అంటూ ఏడుస్తోంది.

"అమ్మా! నువ్వేం బాధపడకు. నేను చూస్తాను" అంటూ ధైర్యం చెప్పాను.

అమ్మకి అలా చెప్పానే కానీ, రెండురోజుల క్రితం ఇక్కడికి వచ్చిన వాళ్ళు ఎవరు సురక్షితంగా బయటపడ్డ వాళ్ళు లేరు.

భారత సైనిక దళం పగలు రాత్రి విశ్రమించ కుండా క్షతగాత్రులను ఆసుపత్రికి పంపిస్తూనే ఉన్నారు. వీళ్ళ ఆక్రందనలు కొండలంతా ప్రతిధ్వని స్తున్నాయి. నుంచో జానెడు పొట్టను నింపుకోవడం కోసం ఎక్కడెక్కడి రాష్ట్రాల ఇక్కడి తేయాకు పరిశ్రమలలో కూలి చేసుకోవడానికి వచ్చిన సామాన్య ప్రజలు పాపం! ఈ ప్రకృతి ప్రళయాలు, సునామీలు, వరదలు, కొండచరియలు విరిగిపడడాలు, నేల జారడాలు అతి సామాన్యుడి జీవితం పైనే. తన వాళ్ళను, ఊరిని వదిలి రాష్ట్రం కాని రాష్ట్రంలో ఉపాధి అవకాశాల కోసం వస్తే, ఆనవాళ్లు కూడా దొరకని పరిస్థితి నేడు. ఇంతటి ప్రకృతి ప్రకోపానికి కారణం ఏమిటి? ప్రకృతి తనను ప్రేమిస్తే తల్లిలా లాలిస్తుంది. తండ్రిలా పోషిస్తుంది కానీ ఇలా యమపాశం ఎందుకు ఝుళిపించింది.?

ధనవంతుల ధనకాంక్ష పర్యవసానం ఈ ప్రళయం. పచ్చని చెట్లను పూల రహదారులను రియల్ ఎస్టేట్స్‌గా మార్చి, ప్రకృతిని చూసి ఆనందించడానికి వచ్చే పర్యాటకుల కోసం కొండలపై రిసార్టను కట్టి, అది సున్నితమైన పశ్చిమ కనుమల్లో వ్యాపారలాభాల కోసం..అక్రమ కట్టడాలు నిర్మించి పర్యావరణహితం కానీ ఎన్నో దుశ్చర్యలకు పాల్పడ్డారు. ప్రభుత్వాలను లోబరచుకొని కొండలను తవ్వి తేయాకు గిడ్డంగులను నిర్మించారు.



> ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా బాబుని తీసుకొని ఒక్క ఉదుటున పరుగెత్తాను. వంతెన మీద నుంచి కింద పడేసేలా ఉన్న ఉధృతమైన నీటి ప్రవాహానికి ఎదురీదుతూ రెండవ వైపుకి వచ్చేసాను. వెంటనే విపత్తు సేవాదళం వాళ్ళు బాబుని చేతిలోకి తీసుకొని, ఆసుపత్రి వైపు మరలారు. మా కెమెరామన్ గోపి మాత్రం ఈ సంఘటనని మొత్తాన్ని వీడియో తీసి వైరల్ కూడా చేసేశాడు.

పదిరోజుల తర్వాత మామయ్య కొంచెం కోలుకున్నాడు. నన్ను ఒకసారి కలవాలి అన్నాడు. వెళ్లాను. ఈ విపత్తు తనకు ఒక జీవిత పాఠం నేర్పిందని తనకి ఉన్న ఆస్తులలో మూడు వంతులను ఈ విపత్తు వల్ల ఇళ్ళు కోల్పోయిన వారందరికీ పునరావసం కలిగించేలాగా.. ఇంకా పర్యావరణ పరిరక్షణకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు అందేలా చూడాలని నాకు చెక్కు అందజేశాడు. అంతేకాదు ఆరోజు నేను కాపాడిన చిన్న పసిప్రాణాన్ని దత్తత కూడా తీసుకున్నాడు. మా మామయ్యలో ఇంతటి మహోన్నత వ్యక్తిని బయటకు తీసిన ప్రకృతి ప్రకంపనలకి మనసులోనే మోకరిల్లాను.

అదేమంటే... ఎన్నో వేలమందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్టుగా లెక్కలు చూపిస్తున్నారు. ప్రభుత్వం నుంచి రాయితీలు, ఇంకా చౌకగా సహజసంపదలు, బ్యాంకుల నుంచి అధిక మొత్తంలో రుణాలు పొంది లబ్ధి పొందుతున్నారు.

ఈ పశ్చిమ కనుమలు చాలా సున్నితమైనవని, ఎటువంటి కట్టడాలు నిర్మించకూడదని, సేంద్రియ వ్యవసాయం మాత్రమే చేయాలని ఎందరో మేధావులు, విద్యావేత్తలు పర్యావరణ ప్రేమికులు చెప్తున్నా.. చెవి కెక్కించుకోక నిర్లక్ష్యం చేశారు. ప్రకృతి సహజత్వాన్ని నాశనం చేస్తే.. మనకిక వినాశనమే! మా మామయ్యకి కూడా ఇందులో పెద్ద భాగస్వామ్యమే ఉంది. ఆయన ఈ వ్యాపారంలోనే ఎంతో పేరు డబ్బు పరపతి పొందాడు. అయితే దురదృష్టకరమైన విషయం ఏమిటంటే ఈ విలయతాండవానికి వృద్ధులు, సామాన్య నిరుపేదలు, చిన్నారులు కూడా అతీతం కాకుండా ఉన్నారు.

మామయ్యని వెతకడానికి నేను మా కెమెరామన్ గోపి బయలుదేరాము. చాలియర్ నది దగ్గర క్షతగాత్రులను చేర్పించిన ఆసుపత్రి దగ్గరికి వెళ్లి అక్కడ విధుల్లో ఉన్న వైద్యులకి మా మామయ్యకి సంబంధించిన ఆనవాళ్లు చూపెట్టాం.

అప్పుడు ఆయన మమ్మల్ని కృత్రిమ శ్వాసతో, కాలుకి పెద్దగాయంతో కట్టుకట్టి ఉన్న మా మామయ్య దగ్గరికి తీసుకువెళ్లారు.

నన్ను చూస్తూనే ఆయన కళ్ళలోని నీళ్లు కారిపోయాయి. ఆయనకున్న డబ్బు, హోదా, పరపతి...ఇవేమీ ఈరోజు ఈ క్షణం ఆయనకి ఉపయోగపడలేదు. నిస్వార్థంగా సేవ చేస్తున్న అక్కడి డాక్టర్ల సేవాతత్పరత తప్ప, ఆయనను ఇంకేదీ కాపాడలేదు. ఆయనకి నన్ను చూడగానే ధైర్యం వచ్చింది. అదృష్టవశాత్తు ఆయన తలకి దెబ్బ తగలలేదు, కాలికి మాత్రమే తగిలింది. కాలు తీసివేయాలి అని చెప్పారు వైద్యులు. పెద్ద ప్రాణానికి ముప్పు వాటిల్లకూడదు కనుక సరే అన్నాను.

* * *





# పరమం, పవిత్రం కుంభాభిషేకం

భక్తులు రాజగోపురాన్ని లేదా శిఖరాన్ని భగవంతుడి పాదాలుగా భావించి, ఆలయ ప్రవేశంలోని సాష్టాంగ నమస్కారం చేసి, తమ ఇష్టదేవతను సాకారంగా చూసేందుకు గర్భగుడిలోకి వెడతారు. అంత విశిష్టత కలిగినదే రాజగోపురం – ఆలయ శిఖరం. మూర్తిని ప్రతిష్ఠించిన గుడిపై ఉన్న గోపురాలను విమానాలని కూడా అంటారు. ఇవి రాజగోపురం కన్నా తక్కువ ఎత్తులో ఉంటాయి. అందుకే, దానిని కూడా అత్యంత పవిత్రంగా భావించి ఒక నియమం ప్రకారం అభిషేకం నిర్వహిస్తుంటారు.

ఆలయ ప్రతిష్ఠానంతరం శిఖరానికి జరిగే అత్యున్నత అభిషేకం కుంభాభిషేకం. ఒక పవిత్ర స్థలపు శుద్ధి, పవిత్రీకరణ కోసం ఆగమ శాస్త్రాలు సూచించిన నిర్దిష్ట ఆచారాల సమూహమే ఈ ప్రక్రియ. ఆలయ నిర్మాణం, ప్రతిష్ఠ, ఆరాధనలకు సంబంధించిన వివరాలను ఇచ్చే ప్రధాన శాస్త్ర గ్రంథాలను ఆగమాలు అంటారు. కుంభాభిషేకం విషయానికి వస్తే, 'కుంభ' అంటే నీటి కుండ లేదా కలశం. విగ్రహాలు, ఆలయ గోపురాలు, విమానాలను శుద్ధి చేసి, శక్తిమంతం చేసేందుకు మంత్రపూరిత జలంతో చేసేదే 'అభిషేకం.' సంస్కృతంలో అభిషేకం అంటే 'శక్తినివ్వడం,' 'స్నానం' లేదా 'శుద్ధి' చేయడం అని అర్థం. అనేకరోజుల పాటు పూజలు క్రతువులతో, యజ్ఞయాగాదులతో పవిత్ర జలాన్ని ఆశీర్వదించిన అనంతరం, ఆ జలాన్ని తీసకువచ్చి ఆలయంలోని విగ్రహాలు, శిఖరంపై కుంభాకారంలో ఉండే కలశాలపై పోసి అభిషేకించడమే కుంభాభిషేకం. ఈ క్రతువు ద్వారా ఆలయశక్తిని ఆటంక పరిచే ప్రతికూల శక్తులను శుద్ధి చేసి, ఆలయాన్ని శక్తిమంతం చేస్తారు. ఈ ప్రక్రియ అంతర్గత ప్రపంచానికి ద్వారాలను తెరవడంతో, ప్రజలను ఆశీర్వదించి, తోడ్పడానికి భౌతిక ప్రపంచంలోకి వేలాదిమంది దేవతలు సులభంగా ప్రాప్యతను పొందుతారని అంటారు. ఆలయం నిర్మించిన అనంతరం గర్భ గుడి నుంచి మొత్తం ఆలయ సముదాయానికి చేసే అభిషేకాన్ని 'మహా కుంభాభిషేకం' అంటారు. ఇది మరిన్ని క్రతువులతో కూడుకున్న వ్యవహారం. దీనిని కొన్ని దశాబ్దాలు లేదా శతాబ్దానంతరం నిర్వహిస్తారు.

నూతన ఆలయాలకు నిర్వహించే కుంభాభిషేకాలను నూతన కుంభాభిషేకం అంటారు. కొత్త ఆలయాల్లో ప్రదేశ, పదార్థాల ప్రాథమిక శుద్ధిని సాధించడానికే కాదు, ప్రతిష్ఠించిన విగ్రహాన్ని పవిత్రీకరించడానికి, బాహ్య, అంతర్గత ప్రపంచాల మధ్య ఆధ్యాత్మిక శక్తుల ప్రవాహాన్ని సుగమం చేయడానికి అదనపు ఆచారాలు అవసరం అవుతాయి. దేవతలు గుప్తంగా నివసిస్తారు. వారిని తేలికగా కంటితో చూడలేం లేదా వారితో మాట్లాడలేం. వారిని ఈ భౌతిక ప్రపంచంలో చూడటం, సంభాషించడం కష్టమైన పని. ఆలయ ప్రతిష్ఠ సందర్భంగా నిర్వహించే కర్మ కాండలు, క్రతువులు అన్నీ సామాన్య ప్రజలకు సాయం చేయడానికి, ఊరట కల్పించడానికి, ఆశీస్సులను ఇవ్వడానికి దేవతలకు ద్వారాలను తెరిచేందుకు తోడ్పడతాయి. నూతనంగా నిర్మించిన ఆలయంలో తొల కుంభాభిషేకం సందర్భంగా విగ్రహాలను ప్రతిష్ఠించి, ప్రాణ ప్రతిష్ఠను నిర్వహిస్తారు. సంస్కృతంలో బింబంగా పేర్కొనే ఒక రాతి విగ్రహంలోకి ప్రాణశక్తిని ప్రతిష్ఠించి 'సజీవం చేసే వేడుకే' ప్రాణ ప్రతిష్ఠ. దీనితో ఆ రాతి విగ్రహం పవిత్రతను సంతరించు కుంటుంది. ఇలా ప్రతిష్ఠించిన విగ్రహాలనే సంస్కృతంలో మూర్తి అని కూడా అంటారు. వాటి పట్ల ప్రత్యేక గౌరవం, పూజ్యభావం ఉంటుంది. ప్రాణ ప్రతిష్ఠ కర్మకాండలను పూర్తి చేసిన తర్వాత, పవిత్ర గ్రంథాలకు అనుగుణంగా మూర్తికి నిత్యపూజలు చేయవలసి ఉంటుంది.

విగ్రహమనే పదాన్ని 'ఐడల్' (ప్రతిమ)గా ఆంగ్లంలోకి అనువదిస్తాం. కానీ, ఈ అలవాటును మనం మానుకోవాలని విజ్ఞులు చెప్తున్నారు. హిందూ సంప్రదాయాలను అవమానించేందుకే ఈ ఐడల్ అన్న పదాన్ని క్రైస్తవ మిషనరీలు ప్రవేశపెట్టారన్నది వారి మాట. ఈ ఐడల్ అన్న పదంతో పాటుగా, ఐడొలెట్రీ లేదా ఐడల్ వర్షిప్ (ప్రతిమలను పూజించడం) అనేదానికి ప్రతికూల అర్థాలు కూడా ఉన్నాయి. అందుకే మనం సంస్కృత పదాలైన మూర్తి లేదా విగ్రహం అనే వాటిని ఉపయోగించాలని పండితుల సూచన. ఒకవేళ ఆంగ్లంలో చెప్పాలనుకున్నప్పుడు, 'ఐకాన్' విగ్రహం లేదా చిహ్నం' అనే పదాన్ని ఉపయోగించడం అనేది ప్రతిష్ఠించిన మూర్తుల పవిత్ర స్వభావాన్ని గౌరవనీయంగా తెలియచేస్తుంది. తద్వారా ప్రతికూల భావనలను మనం నివారించ గలుగుతాం.

నిజానికి, సనాతన ధర్మంలో కేవలం ఆలయ విగ్రహాలనే భగవంతుడిగా భావించం, ఎందుకంటే ఈ సృష్టి మొత్తంలోనూ భగవంతుడే ఉన్నాడని మన భావన. అచేతనమైన మనస్సుపై కొంత ఉత్తేజతపూరితమైన ప్రభావాన్ని కలిగించగల కొన్ని అంశాలు ఆలయంలోని విగ్రహంలో నిబిడీకృతమై ఉంటాయి. అందుకే ప్రార్థనలు, ఆరాధనలకు కేంద్రంగా భక్తులు వీటిని పరిగణిస్తారు. ఈ భౌతికమైన రాళ్లు, మూర్తులు శక్తిమంతమైన ఆధ్యాత్మిక స్పందనలను కలిగి ఉంటాయి, సాధనా మార్గంలో ఉన్నవారు, సంపూర్ణమైన భక్తిభావం కలిగిన వారు వీటిని అనుభూతిస్తారు. వాటిని పవిత్రమైనవిగా, స్వయంగా ఆ భగవంతుడి అభివ్యక్తీకరణే అది అని విశ్వసిస్తారు తప్ప అవే భగవంతుడు అని భావించరు.


Experience
a new world of coffee!
VAYHAN COFFEE
SPRAY DRIED INSTANT COFFEE
AGGLOMERATED INSTANT COFFEE
WHY VAYHAN?
PROVEN B2B PARTNERSHIPS SERVING COFFEE IN OVER 25 COUNTRIES.
FASTEST RESPONSE TIME
PERSONALIZED SERVICE
RELIABLE AND CONSISTENT QUALITY
STANDARD AND CUSTOMIZED BLENDS
STATE OF THE ART MANUFACTURING FACILITY
EXPERIENCED TEAM
BULK & PRIVATE LABEL SUPPLIES
CERTIFICATIONS
FSSC 22000
RAINFOREST ALLIANCE
FDA
fssai
USDA ORGANIC
VAYHAN COFFEE LIMITED
#2-71/1, Kandlakoya Medchal-Malkajgiri Hyderabad - 501 401 Telangana, India.
E-mail: sales@vayhan.in | Web: www.vayhan.in
COFFEE

అన్నింటికీ అతీతంగా, ఈ విశ్వం మొత్తం భగవంతుడు వ్యాపించి ఉంటాడని సనాతనుల విశ్వాసం. భగవంతుడు సర్వవ్యాపకుడు, జీవకోటి పట్ల అపారమైన ప్రేమ కలిగినవాడు, అభివ్యక్తమైన అన్ని విషయాలకూ అతీతమైన సత్యం అని మన పవిత్ర గ్రంథాలు చెప్తున్నాయి.

**కుంభాభిషేకం, అష్టబంధనం**

ఆలయాన్ని శుద్ధీకరించి, శక్తిమంతం చేసేందుకు తొలి క్రతువులను పూర్తి చేసిన అనంతరం, తిరిగి 12 ఏళ్లకు ఆలయాన్ని పున:శుద్ధి చేయవలసి ఉంటుంది. ఒక ఆలయం సాధారణంగా ఇంతకాలం వరకు తన పవిత్రతను కలిగి ఉంటుందని, తర్వాత దాని శక్తి తగ్గడం ప్రారంభం అవుతుందట. ఆలయంలోని రాతి పీఠాలకు విగ్రహాలను జోడించడానికి ఉపయోగించే అష్టబంధనం అని పిలిచే సహజ మూలికా పూత సాధారణ జీవితకాలం కూడా ఇన్నే సంవత్సరాలు ఉంటుంది. పన్నెండు సంవత్సరాల తర్వాత ఈ అష్టబంధనం అరిగిపోవడం ప్రారంభమవుతుంది. దీనితో, తాజా అష్టబంధనం అవసరం అవుతుంది. ఆలయ శుద్ధి పూర్తయ్యే సమయంలోపే అవసరమైన ఇతర పునరుద్ధరణలను, పునర్నిర్మాణాలను పూర్తి చేస్తారు. ఆలయానికి పెద్ద పెద్ద మరమ్మతులు, పునరుద్ధరణలు అనేవి ఆ ప్రదేశంలోని శక్తిని అస్తవ్యస్తం చేసి, ఆ ఆలయ పవిత్రతను కూడా రూపుమాపే అవకాశముందనే అవగాహన ఉంది. ఈ కారణంగా, కుంభాభిషేక క్రతువుల లోపే పునరుద్ధరణ పనులను పూర్తి చేస్తారు.

**ముందస్తుగా కుంభాభిషేకం**

ప్రామాణీకరించిన 12 ఏళ్లకు ముందు కూడా ఆలయానికి కుంభాభిషేకం చేయవలసిన అవసరం రావడానికి అనేక కారణాలున్నాయి. ఆలయాన్ని, విగ్రహాలను శుద్ధీకరించి, తిరిగి శక్తిమంతం చేసే క్రతువుగా కుంభాభిషేకం చేసినప్పుడు దాన్ని 'జీర్ణోద్ధరణ కుంభాభిషేకం' అంటారు. ఆగమాల ప్రకారం, నాలుగు రకాల జీర్ణోద్ధరణ కుంభాభిషేకాలున్నాయి –

1. **అనవర్ధన – (నూతన నిర్మాణం) –** ఉనికిలో ఉన్న ఆలయానికి కొత్తగా దేవతా విగ్రహాలను, గోపురాలను లేదా మండపాలను జోడించినప్పుడు ఈ క్రతువు అవసరం అవుతుంది.

2. **పునరుద్ధరణ – (శిథిలమైన, పూజాదికాలు వదిలిపెట్టిన ఆలయాలు) –** వీటిలో మరమ్మతులు నిర్వహించి, ఇంత కాలం నిర్లక్ష్యం చేసినందుకు పశ్చాత్తాప క్రతువులను, ఆలయ పవిత్రతను పునరుద్ధరించేందుకు క్రతువులను నిర్వహిస్తారు.

3. **ఆవర్ధన – (కాలక్రమంలో కూలిపోయిన లేక శిథిలమైన వాటి మరమ్మతులు) –** ప్రతి 12 ఏళ్లకు కుంభాభిషేకం నిర్వహించే ముందే ఆలయానికి అవసరమైన మరమ్మతులు అన్నీ పూర్తి అయ్యాయా లేదా అని తనిఖీ చేస్తారు. కొన్ని సందర్భాలలో అనేక కారణాల వల్ల 12 ఏళ్లకన్నా ముందే ఆలయానికి తక్షణ మరమ్మతులు అవసరం అయ్యే స్థితికి చేరుకున్నప్పుడు, అవి చేసి, కుంభాభిషేకం నిర్వహిస్తారు.



4. **అంధరితం – (ప్రకృతి, అసహజ శక్తుల కారణంగా దెబ్బతిన్న ఆలయ శుద్ధిని తిరిగి పునరుద్ధరించడం)–** ఆలయ పవిత్రతను దెబ్బతీసే పలు అపవిత్రమైన ఘటనలు జరుగుతుంటాయి. భోరున కురిసే వర్షాల వల్ల వచ్చే వరదలు లేదా తుపానుల్లో, కొండచెరియలు లేదా పిడుగులు పడి ఆలయ భవనం దెబ్బతినడం, దొంగతనం, సైనిక దాడులు, అరాచకత్వం, ఆలయ ఆవరణలో జన హననం లేదా పశువుల వధ లేదా అనుకోకుండా పశువులు ఆలయాల్లోకి ప్రవేశించడం వంటివన్నీ అపవిత్రం చేసేవిగా భావిస్తారు. ఆలయ పవిత్రతను తిరుగులేని విధంగా నాశనం చేసే సంఘటనలు కూడా జరుగుతుంటాయి, అటువంటప్పుడు ఆ ఆలయాన్ని త్యజించాలి లేదా వేరే ప్రదేశానికి తరలించాలి.

**మొదటి నుంచి చివరి వరకూ శాస్త్రానుసారమే..**

ఆలయాన్ని నిర్మించేటప్పుడు భూసేకరణ నుంచి గోపురాల నిర్మాణం పూర్తి వరకూ ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటారు. ఆలయంలో ప్రతి ఒక్క కట్టడాన్ని వాస్తు చూసుకుని మరీ నిర్మిస్తారు. 'దేహో దేవాలయః ప్రోక్తః జీవో దేవః సనాతనః' 'దేహం దేవాలయం, దానిలో ఉన్న ఆత్మ శాశ్వతుడైన ఆ భగవంతుడి సారం,' అని అంటారు. అలాగే ఆలయాన్ని ఈ బ్రహ్మాండంలోని సూక్ష్మజగత్తుగా పవిత్ర ఆలయాన్ని పరిగణిస్తారు.

**ప్రాణ ప్రతిష్ఠ వేడుక**

ఆలయ ప్రాణ ప్రతిష్ఠ అన్నది అత్యంత ఘనంగా జరిగే ఒక వేడుక. పెద్ద సంఖ్యలో సుశిక్షితులైన వేద పండితులు, ఇతర పురోహితులు అవసరం అవుతారు. అలాగే, ఈ సందర్భంగా పెట్టే నైవేద్యాలు కూడా వివిధ రకాలుగా, విస్తృతంగా ఉంటాయి. అందుకే సమాజం మొత్తం పాల్గొనే సందర్భం ఇది. ఈ సందర్భంలో ప్రతి ఒక్కటీ గ్రంథాలు చెప్పిన దానికి అనుగుణంగా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుని, మంచి జ్యోతిష్కుడి చేత సమయాన్ని నిర్ణయింపచేయాలి. నూతన మూర్తిని ప్రతిష్ఠించే సమయంలో దానిని శుద్ధి చేసి, సజీవంగా మార్చేందుకు ప్రత్యేక క్రతువులు అవసరం అవుతాయి. ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా అప్పటి వరకూ మూర్తి కళ్లకు కట్టిన బంధాన్ని 'నేత ఉన్మీలనం' అనే వేడుక ద్వారా విప్పుతారు. మూర్తిని ప్రతిష్ఠించే పీఠానికి లోపల కొంత జాగా ఉంటుంది. ఆ ప్రదేశంలో స్థాపన యంత్రాలను, నవ రత్నాలు, సప్తధాతువులు, పవిత్ర మూలికలు ఉంచి, అనంతరం దానిపై మూర్తిని ప్రతిష్ఠిస్తారు.

**మూర్తిని శక్తిమంతం చేసే 'న్యాసం'**

అనంతరం మూర్తి శరీర అంగాలను శక్తిమంతం చేసేందుకు వాటిని సున్నితంగా స్పృశిస్తూ మంత్రాలతో కూడిన 'న్యాసా'న్ని చేస్తారు. కొన్ని సంప్రదాయాలలో భిన్న నాడులను శక్తిమంతం చేసేందుకు నిర్దిష్టమైన మూలికలనే వాడతారు. న్యాసమనేది కేవలం శరీర అవయవాలకే కాక ఈ విశ్వపు భిన్న అంశాలకు కూడా చేస్తారు. సప్తర్షులకు, తొమ్మిది గ్రహాలకు, 27 నక్షత్రాలకు, 36 తత్వాలకు సహా పలు అంశాలకు న్యాసాలు ఉన్నాయి. వైదిక మంత్రాలు, గాయత్రీ మంత్రాలు, మూలమంత్రాలు, అక్కడ ప్రతిష్ఠించిన దేవుడి బీజ మంత్రం సహా పలు మంత్రాలతో పలు హోమాలు నిర్వహిస్తారు.

ఈ మూర్తులను శక్తిమంతం చేసేందుకు న్యాసాన్ని నిర్వహించడమనేది ముఖ్యమైన క్రతువు. పవిత్ర జలాలతో కూడిన వందల లేదా వేల కలశాల్లోని నీటిని అనేక రోజుల పాటు హోమాలు, యాగాలు నిర్వహించి శక్తిమంతం చేసిన అనంతరమే, ఈ క్రతువులో కీలకమైన కుంభాభిషేకాన్ని నిర్వహిస్తారు. మానవులు చేసే ఈ యత్నానికి దేవతలే కాదు, ఆధ్యాత్మిక సాధకులు కూడా తోడ్పడతారని నమ్మకం. అందుకే కుంభాభిషేకంలో పాలు పంచుకోవడం ఒక అద్వితీయమైన, శక్తిమంతమైన ఆశీర్వచనమని భక్తులు భావిస్తారు.

– నీల


INDO-BRITISH
ADVANCED
PAIN CLINIC
Avail Cashless Facility
All leading private Insurance facilities are available
TELANGANA STATE MEDICAL
REIMBURSEMENT SCHEME AVAILABLE
Telangana State Southern Power
Distribution Company Limited (TSSPDCL)
Telangana State Northern Power
Distribution Company Limited (TSNPDCL)
టైమ్స్ నెట్వర్క్ ద్వారా
భారతదేశంలో No 1
పెయిన్ మేనేజ్మెంట్ క్లినిక్‌గా ఎంపిక చేయబడింది
సర్జరీ లేకుండా
నొప్పిని జయించండి
నొప్పి మాయం సర్జరీ దూరం
అన్ని రకాల నొప్పులను సర్జరీ లేకుండా దూరం చేయవచ్చు
మోకాలి నొప్పి
స్పోర్ట్స్ పెయిన్
క్యాన్సర్ పెయిన్
నడుము నొప్పి
ముఖము నొప్పి
భుజం నొప్పి
మెడ నొప్పి
యాంకిల్ పెయిన్
మైగ్రైన్
Dr. Vijay Bhaskar Bandikatla
Founder IBAP Clinic / Pain Physician
అపాయింట్‌మెంట్
+91 9807556789
Our Branches
BANJARA HILLS
ROAD NO. 12
MADEENAGUDA
www.ibapclinics.com
/ibapclinics

1992లో అయోధ్యలోని వివాదాస్పద కట్టడం కూలినప్పుడు ఒక కొత్త సత్యం వెలుగులోకి వచ్చింది. కూలిన ఆ శిథిలాల నుంచి హిందూధర్మం కొత్త రూపంతో అవతరించింది. ఆ శిథిలాలలో దొరికిన ఒక శిలాశాసనం ఆధునిక భారతదేశ చరిత్రను మలుపు తిప్పగలిగిన చారిత్రక సత్యాన్ని వెల్లడించింది. దాని పేరు హరి-విష్ణు శిలాశాసనం. దాదాపు 20 పంక్తులతో, గంభీరమైన సంస్కృత భాషలో అంటే దేవనాగరి లిపిలో, శ్లోకాలతో ఉన్న శాసనమిది. ఐదు అడుగుల పొడవు, రెండు అడుగల వెడల్పు, రెండున్నర అంగుళాల మందంతో ఈ శాసనం ఉంది. దీనితోనే దాదాపు 500 ఏళ్లుగా సాగుతున్న రామజన్మ భూమి వివాదానికి ఒక ముగింపు వచ్చింది. ఈ శాసనంలోని 15వ పంక్తి అసలు విషయం బయటపెట్టింది.


విష్ణు-హరి శాసనం

# ఆ గోడలన్నీ చరిత్ర పుటలే!

రమణీయమైన విష్ణు-హరి ఆలయం ఇక్కడ రాతితో నిర్మించారు. దానిని బంగారు కలశంతో (కలశ శ్రీసుందరమ్) అలంకరించారు అని పేర్కొన్నది ఈ శిలాశాసనం. నభూతో నభవిష్యతి అన్న రీతిలో నిర్మించిన ఆలయమని కూడా వర్ణించింది. సాకేత మండలంలో ఆలయాల నగరం అయోధ్యలో 'అత్యద్భుతంగా' నిర్మించారని తేల్చి చెప్పింది. గోవిందచంద్ర అనే రాజుకు భృత్యుడు అనన్యచంద్ర ఈ ఆలయాన్ని నిర్మించిన సంగతిని కూడా ఆ శిలాశాసనం వెల్లడించింది.

క్లిష్టమైన పదాలతో శాసనం రాశారు. దాదాపు 28 శ్లోకాలు అయోధ్య వివాదాస్పద కట్టడం హిందూ నిర్మాణమేనని అది తేల్చి చెప్పింది.


అంతిమంగా అయోధ్యలో కూల్చినది విష్ణు-హరి ఆలయమని ఈ శాసనం తెలియచేసింది. అందుకే ఆ పేరుతోనే ఆ శాసనం ఒక్కసారి వార్తలలోకి వచ్చింది. అంటే విష్ణు-హరి ఆలయ శిథిలాల మీద బాబర్ పేరుతో పిలిచిన వివాదాస్పద కట్టడం లేచింది.

ఇదే కాదు న్యాయస్థానాల ఆదేశాల మేరకు కాశీ విశ్వేశ్వరుని ఆలయ ప్రాంగణంలో ఉన్న జ్ఞానవాపి మసీదు కూడా హిందూ కట్టడమేనని, దానిని ఆక్రమించి మసీదుగా మార్చివేశారని సాక్ష్యం చెప్పే శిలాశాసనం అందులోనే దొరికింది. భారత పురావస్తు పరిశోధన శాఖ కోర్టుకు సమర్పించిన 839 పేజీల నివేదికలో ఈ విషయం స్పష్టం చేసింది. ప్రస్తుతం మసీదుగా ముస్లింలు చెబుతున్న ఆ కట్టడం పశ్చిమం వైపు గోడ, అక్కడ అంతకు పూర్వం ఉన్న హిందూ కట్టడానికి చెందినదేనని పురావస్తు శాఖ వెల్లడించింది. ఆ గోడ మీదే శిలాశాసనం ఉంది. అది అరబిక్, పర్షియన్ భాషలో రాసినది. దీనిని ఔరంగజేబ్ కాలంలో మసీదుగా మార్చారన్న చిదంబర రహస్యం అలా బట్టబయలైంది.

ఇవి బాగా వార్తలలోకి వచ్చిన అంశాలు కాబట్టి, చర్చకు కారణమైన వివాదాలు కాబట్టి ఆ రెండు పరిణామాలకు ఖ్యాతి వచ్చింది. ఇదే విధమైన వివాదంలో ఉన్నది కాబట్టి ఉత్తరప్రదేశ్‌లోనే మధుర కూడా వార్తలలో ఉంటున్నది. నిజానికి అవి వివాదాస్పద అంశాలనడం సరికాదు. దాచేసిన సంగతులు. మతోన్మాదం తొక్కేసిన చారిత్రక వాస్తవాలు.

మరొక వాస్తవం శిలాశాసనాలు అలాంటి అంశాలకే పరిమితం కావు. దొరికిన ప్రతి శిలాశాసనమూ దేశం మీదకు ఒక వివాదాన్ని వదిలిపెట్టదు. మతోన్మాదులు వివాదాస్పదం చేయడానికి అవకాశం ఇవ్వదు కూడా. ఒక కాలఖండంలో కీలక అంశాలకు చరిత్రరూపం ఇవ్వదలచినప్పుడు శాసనాలు ఆధారంగా ఉంటాయి. చరిత్ర నిర్మాణానికి పలు ఆధారాలు స్వీకరిస్తారు చరిత్రకారులు. అందులో సాహిత్య ఆధారాలు, నాణేల ఆధారాలు, శిలాశాసనాల ఆధారాలు ముఖ్యమైనవి. అందులో శిలాశాసనాల ప్రధానంగా ఆలయాలలోనే దొరుకుతాయి. దేవాలయాలకు వచ్చిన నాణేలు కూడా కొంత వరకు చరిత్ర రచనలో పునాదిగా ఉంటాయి.

అసలు భారతదేశంలో ఏ పురాతన ఆలయాన్ని గమనించినా శాసనాలు ఉంటాయి. చాలామంది గమనించని విషయం ఆ గోడల మీద ఉండే రాతలు. అవే పురాతన శాసనాలు. వాటిని చదివేవారే ఎపిగ్రాఫిస్టులు. అంటే పురాతన కాలం లిపి లేదా శాసనాల మీద అక్షరాలను చదవే పండితులు. నిజానికి ఇది పురావస్తుశాస్త్రంలో భాగం. తెలుగు ప్రాంతాలలో కూడా కీర్తిప్రతిష్ఠలు ఉన్న ఎపిగ్రాఫిస్టులు, పురావస్తు శాస్త్రవేత్తలు ఉన్నారు. మల్లంపల్లి సోమశేఖర శర్మ, పి.వి. పరబ్రహ్మశాస్త్రి, డాక్టర్ డి. రాజారెడ్డి వంటివారు అందుకు ఉదాహరణలు. పరబ్రహ్మశాస్త్రి ఒక్కరే కాకతీయుల కాలానికి చెందిన నాలుగు వందల శాసనాలను వెలికి తీశారు. వీటిలో అధిక భాగం ఆలయాలలోనివే. కొన్ని పురాతన చెరువులు, కట్టడాలు, సత్రాలు, రాజ ప్రాసాదాల మీద కూడా శాసనాలు దొరకడం కూడా సాధారణమే. మౌర్యులు, శాతవాహనులు, విజయనగర రాజులు, చోళులు, పాండ్యులు,


कोल इंडिया
Coal India
पर्यावरण की
सुरक्षा का संकल्प
इस संकल्प ने हमारे मन मानस में गहरी जड़ पकड़ ली है
कोल इंडिया लिमिटेड - विश्व की सबसे बड़ी कोयला उत्पादक कंपनी

రెడ్డిరాజులు అంతా శాసనాలు వేయించినవారే. ఇవన్నీ గుడుల మీదే చెక్కించారు. తిరుమల తిరుపతి దేవాలయంలో విజయనగర రాజులు వేయించిన శాసనాలు ఎంతో ప్రసిద్ధి గాంచాయి. శ్రీవేంకటేశ్వరునికి ఆ వంశీకులు ఎన్ని దానాలు చేశారో ఆ శాసనాలు వెల్లడిస్తున్నాయి. పూర్వకాలంలో శాసనాలు ఎక్కువగా సంస్కృతంలో బ్రాహ్మీ, ప్రాకృత భాషలలో ఉంటాయి. తరువాతి కాలానికి సంబంధించిన శాసనాలలో ప్రాంతీయ భాషలు కూడా కనిపిస్తాయి.

భారతదేశంలో తొలి భారతీయ ఎపిగ్రాఫిస్ట్ అని రావుబహదూర్ వి. వెంకయ్యను చెబుతారు. ఆయన కృషి కూడా ఆలయాలల నుంచే ఆరంభమైంది. 1906లో ఆయన తిరువలంగాడు అనే గ్రామంలో ఉన్న వతరనయేశ్వర స్వామి ఆలయంలో 31 రాగి రేకు శాసనాలను కనుగొన్నారు. ఇవన్నీ ఒకటో రాజేంద్రచోళుని కాలం నాటివి. ఆ గ్రామం చెన్నైకి సమీపంలోనే ఉంది. ఇందులో చోళుల వంశావళి గురించి ఉంది. తొమ్మిదో శతాబ్దానికి చెందిన విజయాలయుడు ముతుహారియర్లను ఓడించి తంజావూరును స్వాధీనం చేసుకున్న సంగతి కూడా ఉంది. ఈయన కుమారుడు ఒకటో ఆదిత్యచోళుడు. ఇతడు కంచి పల్లవులను ఓడించిన సంగతి కూడా ఈ రాగిరేకు శాసనాలు వెల్లడించాయి. చోళులు పెద్ద పెద్ద దేవాలయాలను కట్టించడమే కాదు. నీటిపారుదల కోసం చెరువులు తవ్వించి వ్యవసాయాన్ని ఆర్థికంగా పటిష్టం చేసే పనులు చేపట్టారు.పరాంతక చోళుడు, ఒకటో రాజేంద్ర చోళుడు,రెండో రాజేంద్రచోళుడు గురించి ఈ శాసనం కొన్ని విషయాలు వెల్లడించింది.

ఆ అక్షరాలు మనకు తెలిసిన భాషే. అంటే తెలుగు కావచ్చు. తమిళం కావచ్చు. లేదా కన్నడం కావచ్చు. దేవనాగరి కావచ్చు. వాటిని నిపుణులు అంటే ఎపిగ్రాఫిస్టులు మాత్రమే చదవగలరు. ఎందుకంటే అచ్చు పద్ధతి రాక ముందు భాషల లిపులు కాలంతో పాటు మారిపోతూ ఉండేవి. ఆయా కాలాలలో రాసుకున్న లిపిని బట్టే శాసనాలలో లిపిని స్వీకరించారు. గోడల మీదే కాదు, స్తంభాల మీద, ఆఖరికి కింద పరచిన రాళ్ల మీద కూడా రాతలు కనిపిస్తాయి. అది చరిత్ర. ఒక్క మాటలో చెప్పాలంటే పురాతన ఆలయాల గోడలు తమ అవి నిర్మించిన నాటి చరిత్రనే కాదు, తరువాతి కొన్ని వందల ఏళ్ల చరిత్రను వినిపిస్తాయి. అది కూడా నాలుగైదు వాక్యాల పొడి ముక్కలు కాదు. ఉదాహరణకి: తమిరపరాణి నది ఒడ్డున ఉన్న ఆలయాలలో దొరికిన శిలా శాసనాలు కొన్ని రాజవంశాల పాలనా కాలంలో అమలు జరిగిన స్థానిక పాలన, సాంఘిక జీవితం గురించిన సమాచారం ఉంది. ఇంకా ముఖ్యంగా నాటి న్యాయ వ్యవస్థ స్వరూప స్వభావాల గురించి కూడా ఆ శాసనాలు వెల్లడిస్తున్నాయి. పైగా అవన్నీ దక్షిణ భారతదేశ చరిత్రలో ఎంతో కీలకమైన భూమికను పోషించిన పాండ్య, చోళ, చేర (వేనాడ్), నాయక వంశాలు. తమ పాలనకు సంబంధించిన విశేషాలను శిలాశాసనాల మీద నమోదు చేయించడంలో చోళులు అగ్రస్థానంలో ఉంటారని పరిశోధకులు చెబుతారు. అందులో ఎక్కువ ఆలయాల గోడల మీదే కనిపిస్తాయి. ఉదాహరణకు కోలారమ్మ గుడి. కర్ణాటకలోని కోలార్‌లో ఈ ఆలయం ఉంది. ఇందులో 10వ శతాబ్దానికి చెందిన రాజరాజ చోళుడు వేయించిన శాసనం ఉంది. ఇక్కడే మళ్లీ 12వ శతాబ్దానికి చెందిన ఒకటో కులోత్తుంగ చోళుడు మరొక శాసనం వేయించాడు. ఇతడు అప్పటికి కుమలమ్మాళ్‌గా మారిన కోలారమ్మ నిత్య నైవేద్యానికి వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు తెలియచేసింది. ఇది సరళమైన తమిళభాషలో లిఖించిన శాసనం.

తమిళనాడులోనే నెల్లయాప్పర్ అనే చోట ఒక ఆలయం ఉంది. ఆలయ పునరుద్ధరణ పేరిట దాని మీద ఉన్న చాలా శిలాశాసనాలను తొలగించారు. కాని ఇంకా ఉన్న ఒక శాసనం కీలక సమాచారం ఇస్తున్నది. అదే పాండ్య రాజుల స్వర్ణయుగం. మారవర్మన్ సుందరపాండ్యన్ (1216–1238) చరిత్రను ఆ శాసనం పరిచయం చేస్తుంది. కాబట్టి శిలాశాసనాలంటే గతంలోకి నడిపించగలిగే ద్వారాలు. ప్రతి జిల్లాలోను, ప్రతి ప్రాంతంలోను పురాతన ఆలయం ఉంటే అందులో శాసనాలు ఉంటాయి. వీటిని చాలా వరకు సేకరించి, సంపుటాలుగా వెలువరించారు. ఆగస్త్య మహాముని ఉత్తర భారతదేశం నుంచి దక్షిణ భారతానికి చేసిన యాత్ర గురించి కూడా శాసనం ఉంది. అది అనంతపురం జిల్లా పెనుకొండలోని అవిముక్తేశ్వరానంద ఆలయంలో ఉంది.

ఎంతో చారిత్రక ప్రాధాన్యం ఉన్న ఐహోలు శాసనం కూడా అదే పేరుతో ఉన్న దేవాలయంలో దొరికింది. కర్ణాటకలోని ఐహోలు పట్టణంలో ఈ ఆలయం ఉంది. వంద మెట్లు ఎక్కి వెళతారు. కానీ అక్కడ ఉన్న ఒక శాసనం గురించి ఎవరికీ పట్టదు. ఇది మెగూటీ జైనాలయం. ముఖ మండపానికీ, గర్భాలయానికి మధ్య ఒకచోట ఆ శిలాశాసనం ఉంది. 19 పంక్తులు ఉన్న ఈ శాసనం రెండో పులకేశి (క్రీస్తుశకం ఏడవ శతాబ్దం) విజయాల గురించి వివరించింది. అతడు బాదామి చాళుక్యులను శ్లాఘించినట్టు అందులో ఉంది.ఐహోలు శాసనం లేదా ఐహోలు ప్రశస్తిగా పేర్గాంచిన ఈ శాసనంలోనే ‘మహారాష్ట్ర’ అన్న పదం చారిత్రక మూలం లభించింది. పులకేశి నర్మదను కూడా దాటి కనౌజ్ పాలకుడు హర్షవర్ధనుని ఓడించాడు. ఇది చరిత్ర ప్రసిద్ధమైన అంశం.





ఆయా కాలాల సాహిత్యం కూడా చెప్పని అంశాలు శిలా శాసనాలలో లభ్యమవుతాయి. ఇంకా ముఖ్యంగా ఆయా కాలాలలో ఆయా లిపులు ఎలా ఉన్నాయో, అవి ఎలాంటి రూపు సంతరించుకున్నాయో కూడా శాసనాలలోని అక్షరాలు చెబుతాయి.

తెలుగు ప్రాంతాలకు చెందిన విష్ణుకుండినుల ఆచూకి అసంపూర్ణంగానే అయినా గుంటూరు జిల్లా వేల్పూరులోని రామలింగవామి స్వామి ఆలయం ప్రవేశద్వారం వద్ద లభ్యమైంది. పాలరాతితో ఉన్న ఈ శాసనం మీద మాధవవర్మ పేరు ఉంది. గురజాలలోని వీరభద్రస్వామి ఆలయంలో నాగస్తంభం మీద ఒక శాసనం ఉంది. ఇందులో దార అనే గ్రామపెద్ద తాను నాగశేషుడి అవతారాన్ని కాబట్టి ఈ శాసనం వేయిస్తున్నట్టు చెప్పుకున్నాడు. ఇది పశ్చిమ చాళుక్యుల కాలానిది. తూర్పు చాళుక్యుల దానానికి సంబంధించిన ఒక శాసనం నరసారావుపేట తాలూకా ఏలూరులోని సోమేశ్వర ఆలయంలో ఉంది. ద్రాక్షారామ ఆలయం నిండా శాసనాలే. చరిత్ర కాకుండా పురాణా గాథలను కూడా గోడలు మీద రాయించడం కనిపిస్తుంది.

**– దువ్వూరు యుగంధర్**


FIGHTING
CORROSION
dudhani®
POLY - EXTRUSIONS PVT LTD
IDA BOLLARAM, HYDERABAD
PHONE: 9866321027
WEBSITE: WWW.DUDHANIPOLY.COM
EMAIL: INFO@DUDHANIPOLY.COM

*With Best Compliments From :*

# AKV LOGISTICS PVT LTD

Clearing & Forwading Agents, Handling & Transport Contractor

D. No. 16-261/5, Sambamurthy Nagar,
Venkateswara Nagar Area,
**KAKINADA** - 533 001. (A.P.) INDIA.
Tel : 0884-2361142, 2381666 | Fax: 91-884-2381667
E-mail : info@akvgroup.in

## Branches

KRISHNAPATNAM PORT
Elite Home, Plot No. 101,
2nd Floor, D.No. 108,
Opp.Fishries College,
**MUTHUKURU** - 524 344,
Nellore Dist
Phone: 0861 -23771 88

GANGAVARAM PORT
D.No. 19-24-25,
Neelapu Veedhi,
Opp. Aruna Picture Palace,
Pedagantyada, **GAJUWAKA**
Visakhapatnam - 530 044

“ELEVATING PHARMA MACHINERY STANDARDS”





Air Jet Mill | Micro Pulverizer | Ultra Fine Mill | Pin Mill | Turbo Mill | Flexi Mill (Comminuting Mill) | Octagonal Blender | Vibro Sifter & Powder Transfer System | Multi Mill | Air Classifier Mill | Cone Mill | Single & Double Screw or Cone Extruder with Spheronizer | Air Swept Mill | Lump Breaker | Roll Compactor Cantilever Model | Custom - Made Machines

IAF

sreenex

(50 Years of Dedicated Service)

MSME

SREENEX MACHINES PVT. LTD.

(Mfrs. & Exporters of PHARMA MACHINERY)

Office & Factory : Plot No. 6/4, Road No. 11, IDA, NACHARAM, Hyderabad – 500 076. T.S.
Cell : 9666634726 / 9849044726 | E-mail: info@sreenex.com, Website: www.sreenex.com

VIJAYA HIGH SCHOOL

Manjulapur, NIRMAL 504 106, Cell : 7396578686 E/M






28

Playway method with Modern Technology for Pre-primary & Primary


Outdoor & Indoor Activities

Integrated Syllabus I-IX Class

Well equipped Science and Computer Lab


ABACUS Training Programme

100% ఉత్తీర్ణత


WITH BEST COMPLIMENTS FROM :
THE HYDERABAD BOAT CLUB
HUSSAIN SAGAR HYD - 63
HBC
THE HYDERABAD
BOAT CLUB
The Hyderabad Boat Cl
THE HYDERABAD BOAT CLUB
CHENNADI SUDHAKAR RAO, Ex.MLC
President
T. AMARENDER REDDY
Honorary Secretary

దీపావళి శుభాకాంక్షలు...

గోమాత విశ్వమాత



అజంతా
సుగంధ వక్కపలుకులు
సంప్రదాయ తాంబూల వక్కపలుకులు

AJANTHA
SUGANTHI SUPARI
TRADITIONALTHAMBULA BETEL NUTS

அஜந்தா
சுகந்த பாக்கு
சம்பிரதாய தாம்பூல பாக்கு

SWAMY VIVEKANANDA SEVA SAMITHI EDUCATION TRUST
Since 1988

HINDU PUBLIC SCHOOL
Affiliated to CBSE
Sanathnagar, Hyderabad - 18, Phone : 040-23704355, 23711185
E-mail : hindu_pschool88@yahoo.com | Visit us : www.hindupublicschool.com
35 Years of Quality Education
| Affiliated to CBSE | NCC (Boys & Girls) | SPORTS | YOGA |
| DANCE | MUSIC | KARATE | ART & CRAFT |





HINDU JUNIOR COLLEGE FOR GIRLS 59307
HINDU DEGREE & PG COLLEGE FOR WOMEN
Sanathnagar Hyderabad - 18 Phone : 8985656194, 040-23816194. (Dost Code 11098)
E-mail : hindu_hyd@yahoo.co.in | Visit us : www.hinducollegeforwomen.com
Courses Offered for INTERMEDIATE M.P.C - Bi.P.C - M.E.C - C.E.C
Degree Courses B.Sc
MSCS (Mathematics, Statistics, Computer Science)
MPCS (Mathematics, Physics, Computer Science)
MSDS (Mathematics, Statistics, Data Science)
MBBTC (Micro Biology, Bio Technology, Chemistry)
MBCCS (Micro Biology, Chemistry, Computer Science)
MCCS (Mathematics, Chemistry, Computer Science)
B.Com (Tax Procedures & Practices) | (Computer Applications)
BBA (Bachelor of Business Administration)
P.G Courses : M.Com | M.Sc (Computer Science | Organic Chemistry)

HINDU PUBLIC SCHOOL
Regd. by Govt. of Telangana
APHB Colony, Opp. IDPL Colony, Chintal, Hyderabad-10.
Phone : 040-23089868, 23089869, 8184869869
E-mail : hindutechno1@gmail.com | Visit us : www.hindutechnoschool.com
Building Firm Foundation for Bright Future
| YOGA | DANCE | KARATE | ART & CRAFT | SPORTS |






HINDU PUBLIC SCHOOL
Balanagar, D.No:11-6-27/28,29 & 30/NR,
Survey No. 710 to 725, Opp. IDPL Factory,
Balanagar (Garg Weighbridge Lane), Hyderabad-500037
Phone : 040-29707257, 9912667257
E-mail : hpsbalanagar@gmail.com
| YOGA | DANCE | KARATE | ART & CRAFT | SPORTS |

HINDU PUBLIC SCHOOL
D.No.8-3-167, A.G.Staff Quarters,
A.G.Colony, Yousufguda, Hyderabad - 32,
Phone : 9948145059, 040-23715059
E-mail : hpsagcolony@gmail.com,
Visit us : www.hindupublicschool.com
| YOGA | DANCE | KARATE | ART & CRAFT | SPORTS |





B. Shyam Sunder Goud
B.Com., L.L.B.
Managing Trustee
Swamy Vivekananda Seva Samithi Education Trust


75
Azadi Ka
Amrit Mahotsav
SMILES
TO A MILLION
ENERGY SECURITY
TO A BILLION
MCL
Enabling Ease of Living...
MAHANADI COALFIELDS LIMITED
(A Govt. of India Undertaking & Subsidiary of Coal India Limited)
Jagruti Vihar, Burla, Dist: Sambalpur-768020 (Odisha)
www.mahanadicoal.in
@mahanadicoal

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 77 Issue : 01


# KESHAV MEMORIAL EDUCATIONAL SOCIETY

ESTD: 1940

Narayanaguda, Hyderabad - 500 029. | Ph : 040 – 2322 7009

## KESHAV MEMORIAL HIGH SCHOOL (E/M)
Himayathnagar, Hyderabad - 500 029. | Ph : 040 - 2326 4222

## KESHAV MEMORIAL JUNIOR COLLEGE (E/M)
(Recognized by Government of T.S.) Code : 61014
Himayathnagar, Hyderabad - 500 029 | Ph : 040 - 2322 6470
Courses : MPC - EAMCET | MEC - CA FOUNDATION | MPC | MEC | CEC - REGULAR

## KESHAV MEMORIAL INSTITUTE OF COMMERCE & SCIENCE'S (KMICS)
(Affiliated to Osmania University) (U.G. & P.G.)
Narayanaguda, Hyderabad - 500 029 | Ph : 040 - 2322 4651

## KESHAV MEMORIAL INSTITUTE OF TECHNOLOGY (KMIT)
(An Autonomous Institution, Accredited by NAAC with 'A' Grade)
Narayanaguda, Hyderabad - 500 029 | Ph : 040 - 2326 1407

## KESHAV MEMORIAL COLLEGE OF LAW (KMCL)
(Approved by Bar Council of India and Affiliated to Osmania University)
Narayanaguda, Hyderabad – 500 029, Ph: 040 - 2326 4945
Courses : LL.B. – 3 YDC / 5 YDC & LL.M

## NEIL GOGTE INSTITUTE OF TECHNOLOGY (NGIT)
(Approved by AICTE, Affiliated to Osmania University)
Uppal, Hyderabad - 500 088. Ph .040-2988 8261/ 2988 8262

## KESHAV SMARAK JUNIOR COLLEGE
(Recognized by Government of T.S.) Code : 61396
Barkatpura - 500 027 | Ph : 99480 75993, 91001 34136
Courses : MPC - EAMCET | MPC - JEE MAINS | MPC - ADVANCE

## KESHAV MEMORIAL INSTITUTE OF MANAGEMENT (KMIM)
(Approved by AICTE& Affiliated to Osmania University)
Narayanaguda, Hyderabad – 500 029, Ph: 040 - 2322 4651
Course : M.B.A

## KESHAV MEMORIAL ENGINEERING COLLEGE (KMEC)
(Approved by AICTE & Affiliated to Osmania University)
Uppal, Hyderabad - 500 088 Ph: 040 - 2988 8261/2988 8262

## KESHAV MEMORIAL COLLEGE OF ENGINEERING(KMCE)
(Aproved by AICTE & Affilated to JNTU Hyderabad)
Koheda Road, Chinthapallyguda (V), Ibrahimpatnam (M), RR Dist 501 510
PH : 91601 02123 / 84999 81497


Narayanaguda, Hyderabad - 500 029. | Ph : 040 – 2322 7009